UNIVERSAL
LIBRARY
OU_206071
UNIVERSAL
LIBRARY

శ్రీ రస్తు

తెలుఁగు వామనపురాణము

సహస్రకంఠరామాయణాది గ్రంథకర్తయగు

కవిభూషణ విద్వాన్

పండిత రామావధుల కొండయ్యశాస్త్రి

ప్రణీతము




చెన్నపురి:

వావిళ్ల ముద్రణాలయమున

ముద్రితము

1929

సర్వస్వామ్యసంరక్షితము



రామావజ్ఝుల కొండయ్యశాస్త్రి.

శ్రీరామచంద్రాయ నమః

సంపాదకీయభూమిక - కృతజ్ఞత.

ఆర్యమహాశయులారా !

సుజనహితోపదేశకులును శ్రీ అభినవాంధ్రవాల్మీకి కావ్యస్మృతితీర్థ బిరుదాంచితులును, నన్మిత్రులును నగుపండిత జనమంచి శేషాద్రిశర్మగారిహితోపదేశంబుమెయి సహృదయకవితామాయణమును ఉద్భటపురాణమునుండి తెలిగించివ్యయట నాయధివృద్ధిని నిరంతరమును గోరుచుండు శ్రీశర్మగారు నన్నుఁగాంచి 'సప్తసంతానములం బ్రశస్తిపఱిచిన కృతివిరచనంబె' యని నన్ను బ్రోత్సహించి వామనపురాణమును దెనుంగు సేయుమని యుపదేశించిరి గని కుపబలముగా మాగ్రామమిత్రులు మునునుండు మంగుపల్లెనివాసులును, దేవబ్రాహ్మణపూజానిరతులును, మాశ్రితజనపరిపోషణగీర్తిశోభితులును నగుశ్రీయుత అల్లంపాటి పోలిరెడ్డిగారు తమపట్టపుఁ జూపరి ఈయిరువురును నంతటలో నూరకుండకి నెచ్చరించుచు వచ్చిరి శ్రీశేషాద్రిశర్మగారు వామనపురాణంబును బొంబాయి శ్రీవేంకటేశ్వరముద్రణాలయంబునుండి దెప్పించి యొసఁగిరి నేను శ్రీరామచంద్రపాదారవిందముల మనంబుఁ ధ్యానించి గ్రంథరచనకుఁ దొడంగితిని పట్టుదలతో నునుగినమును గసత్వముఁ జొచ్చుట కిదరపోషణమునకయి యుండు శ్రమలనలసను, నించుక వైద్యవిద్య యభ్యసించినవాఁడనగుట నామగ్రామంబుల కాతురరక్షణార్థ మై చనలసినవాఁడనగుటను, నీగ్రంథము రుధిరోద్గారి సంవత్సర మాఘశుక్ల దశమినాఁడు సంపూర్తిచేయఁగలిగితిని ఇంచుమించుగ సాధ్వత్సరమునకు వ్రాయఁగలిగితిని పుస్తకరచనము నాయత్నమున నుండునట్టిది కావునఁ బూర్తియయ్యె ఇఁక నిద్దానిని నెట్లు వెలువరించి లోకముసఁగల భాషాపోషకులయంతికమునకుఁ బంపఁగలుగుదునా యన్న యూహ యఱిమిమొగ నామనంబున నంకురించి నన్ను బరివిధములఁ జికాకు పఱిచెసె నాపాలి కిల్వకంబులునా నగు శ్రీశర్మగారును రెడ్డిగారును నున్ననాయుగదా యని తలంచి ముద్రణాకార్యంబుల నెజవేర్పించుటకు శ్రీశర్మగారిని, ముద్రణకార్యంబునకు వలయుధనంబు నిప్పించి సాయంబుగావించుటకు శ్రీపోలిరెడ్డిగారిని నాశ్రయించి నాకృతికావ్యకం బరిగ్రహించి బుధజనులసేనకుం బంపుఁ మీభారమని విన్నవించితి శ్రీ అల్లంపాటి పోలిరెడ్డి

గాను తనుకుఁ గార్యంబు లెన్నిచున్నను వాని నవలకుం ద్రోసివైచి గ్రంథము
ద్రణకార్యంబె తనకార్యంబుగా భవించి వెంటనే నావెన్వెంటవచ్చి తమమిత్రుల
కీయత్నంబుంతయు విశదఁ అచి ద్రవ్యసహాయ్యంబును జేయు నారలను నాలుగు
తెగలుగా నేర్పాటుగావించి పృష్ఠారకులు, నిర్వాహకులు, పోషకులు, చందాదా
కులు వనునామంబుల వ్యవహరించుశ్లోకం బగినరీతిం గావింపుఁడని మెచ్చు
రించిరి గ్రంథనిర్మాణమునకుఁ జేయుతోడ్పా టనంతమని తెలిసిచెంటనే తమతమ
శక్తిననుసరించి యథోచితానుములవారు సాయముంజేసిరి వారినామధేయంబు
లను కృతజ్ఞతతో నిందుఁ బొందుఁపఱచియున్నవాఁడ విలోకింపఁ బ్రార్థనులు
ఈగ్రంథమునకు ద్రవ్యసహాయ్యముంజేసినవారికి నాకృతజ్ఞతఁ దెలుపుచున్నాఁ
డను ఇఁక ముద్రణకార్యంబు మిగిలియుండె పుణ్యంబంగాయును భద్రముగఁగీసి
కొని కరహరపురంబున నున్నవాల్మీకిమిత్రులు సర్వవిధముల నాకాధారభూతులుగ
నుండుచున్నారును, నాయం ప్రోత్సాహము గల్గించిన శ్రీ జాజుంచి శేషాద్రిశర్మగారి
నగ్గఱకుఁబోయి యీగ్రంథమును వీక్షించి యవతృత్తింపఁ బ్రార్థించితిని వారు
మిగుఁ నావృద్ధులయి నన్నుఁ గారవించి నాయూహ్యసమూ కియ్యకొనిరి పిమ్మట
భాషాపోషకులై నిరంతర ముద్గ్రంథముద్రణముం గావించుచు లోకమున కుప
కారమునుగావించు బ్రహ్మశ్రీ చెన్నాపురి వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారు
ముద్రణమున కియ్యకొని నాకు వసతికిల్లిపు డిచ్చినధనమును గైకొని ముద్రణం
బును సంపూర్ణంబుగావించిరి కాబట్టియు నిరంతరోపకృతిఁ గావించు శ్రీ వావిళ్ల
వేంకటేశ్వరశాస్త్రులుగారికిని, నోపికతోనయి బుద్ధికంబుగాంచియుఁ బరిం
కిను వ్రాసియిచ్చి, యవతృత్తించునపుడు రిచూచుచుఁ దోడ్పడిన కడుఁ పురము
నైనూక్తులుగందుఁ దెలుఁగుగుఁ గవితలుగిరుగున్న కావ్యపురాణతీర్థ విద్వాన్
బ్రహ్మశ్రీ జాజుంచి వెంకటసుబ్రహ్మణ్యశర్మగారికిని, మొద నుండి గ్రంథపరిసమా
ప్తియగు వఱకు నిరంతరము నా కన్నివిధములఁ దోడ్పాటుగావించుచుండిన అభిన
వాంధ్రవాల్మీకి కావ్యకంఠతీర్థ బ్రహ్మశ్రీ జాజుంచి శేషాద్రిశర్మగారికిని నిరంత
రము కృతజ్ఞతతో వందనము లర్పించుచున్నాఁడను

అభ్యర్థనము.

ఆప్యమహాశయులారా! పుణ్యమూ నాశ్చర్యకరం చెప్పడా నాకుఁ గలఁగండి త్యాపూ యల్పము ముద్రణముచేయునప్పుడా నేను దగ్గఱనుండుటకు వలనుగాని పయ్యెను ఇందుఁ జెక్కుచోటుల దోషములు యుపపాదవ్యాకరణాద్యంశముల యందుఁ గల్పట్టుట సహజము ప్రసూకపతితములును, బుద్ధిపూర్వకములుగను దోషములుంగ నోపు ఎందైనఁ దప్పు లుగపడిన చెలిమిన వంసినములతో శిరసావహించి దిద్దుకొనుచున్నాఁడను ,ంతకంటఁ నెక్కువగఁ బండితాఖండలులవేఁడుట కన్న నాచేయఁ కొన్య మేమిగల్గదు తమమ్మహాపూర్వకాశీఃప్రభావబలంబునఁ బున స్సంద్రణముచేయుభాగ్యంబుగల్గిన నపుడు దిద్ది యుపోత్తింపును నాయందుఁ దమ యాదరణము పిలసిట్లుఁగాక "కిం వా ప్రస్థాయా పరోక్షకృతిషు సాధ్వాభావికి _ర్ధ్వనాః"

వాపులపల్లి,
ఆత్మకూరులాలూకా,
నెల్లూరుమండలం.

వెట్లు,
వీన్నపెంచు మురినపా ; వశంవదుఁడు,
రామావధుల కొండయ్యశాస్త్రి

శ్రీరామచంద్రాయ నమః

శ్రీ కైలుగు వామన మహాపురాణ

కృతిసమర్పణమహోత్సవప్రశంస.



మహాశయులారా!

చిరంగాయాగ్రచేసినవిధముగ మెలమెల్లగ బెద్దలకరుణవలనను భగవత్ప్రసాదంబుకలిమివలనను మొట్టమొదట ననుకొనినవిధముగ బురాణంబు తెలుంగునసేయుటయు ముద్రించుటయుం బూర్తియయ్యె ప్రాచీనాచారము ననుసరించి యీమహాపురాణంబును దైవసాన్నిధ్యమున సమర్పించుటయు, బ్రాహ్మణసంతర్పణమును, బెద్దలగుండిగలకు వస్త్రసహితముగా బరించుటయుం బండితజనాంగీకరణంబును గొఱతపడినవిడదా యిపు డెట్లుసాగునా యన్నియుంహా మహియందుం బొడమెడు సమస్తకార్యములు నెఱవేఱుట యంగగ్రాహ్యకారణ మనుమాట నిజమయిన నాకు మరపురాని యందుకు హేతువైన నాకు మేనమామగనుమధీయులు, చింతామణిమహానాశ్రితులు వ్యాఖ్యాతృసిద్ధాయులును నగు నిమ్మపురిమహాశయులు గడపు వారవ్వకైయుండుటయని తా రూహింపనేల? బ్రహ్మశ్రీ పండిత జనమంచి శేషాద్రిశర్మగారును, శ్రీయుతులగు అల్లంవారు పోలిరెడ్డిగారును నీమహాసుభావులే వీరలయాదరంబున నెగ్గకార్యంబయిన గట్టుకెక్కునుగదా యిని తెలంగి వారందఱంజేరి యాకతి మొఱ్ఱుకాగ్రహించునుంబు నిన్నపించితి రభూసురోత్తమాగ్రేసరులగు శ్రీమాన్ వేంకటేశ్వరప్రతిగ్రహులే నెల్లకార్యంబులును నిర్విఘ్నంబుగ సాగి గలవని భక్త్యాగ్రహంబులను, సత్కార్యధురంధరులునగు నీక్రిందఁ బేరొక్కనఁబడిన వారిం బరియొకయూహావ్యవసంఘవసు నిర్మించిరి

బ్రహ్మశ్రీ, జనమంచి శేషాద్రిశర్మగారు
మ-రా-ం -శ్రీ, అల్లంపాటి పోలిరెడ్డిగారు
" గంగచరిము వెంకటసుబ్బనాయనింగారు
" చల్లా వేంకటనరసారెడ్డిగారు
" నాగిరెడ్డి వెంకిరెడ్డిగారు
" పున్నపు కేశవయ్యగారు

గిరినుండి వేంకటగిరిమహారాజాగారి యున్నతపాఠశాలప్రధానాధ్యాపకులును అష్టావధాన నిపుణులునగు బ్రహ్మశ్రీ అల్లాడి జగన్నాథశాస్త్రులుగారును విజయం చేసియుండిరి మఱియును గొందఱు పండితులును, న్యాయవాదులును వచ్చిరి వారికందఱికిను శ్రీయుతులును, న్యాయవాదులును, కరంధమాగతాన్నదానని రతులును నగు మ-ర-శ్రీ, ముంగమూరు వెంకటసుబ్బారావు, బి ఏ, ఎల్ ,గారు నానాదేశాగతపండితనంకలికాతిథ్యము గాంచి సత్కరించిరి ఎల్లరును బాష్పశకటంబు నధిరోహించి కలువాయపురంబును జేరిరి కలువాయపురంబుం గత్యంతోత్సాహంబుగ నగరు తమగృహంబుల నలంకరించిరి, అంతోషముతో నిండినవారై యెల్లరికిని పవిత్రాంగుచుండిరి శ్రీచెన్నకేశవాలయంబున మంటపనిర్మాణముచేలువందిరివింతవింతగరంగులతోనును కంభాస్తంభంబులతోడను జూతపల్లవతోరణంబులతోడను జూరక వేసుకర్తయు యిష్టానట్లు నిర్మింపజేసిన కలువాయపురవాస్తవ్యులను కార్యనక్షులునైన వారికార్యం బంతయుం బొగడదగియుండిరి కార్యములన్నియుం బూర్తియైనవి ఎవలసినవారెల్లరును వచ్చిరి నాయం గల్గిన యుత్సాహమునకు మేరయేలేదు సూర్యుశుక్లసప్తమీ స్థిరవాసరమునయమున మంగళవాద్యములతో దేవాలయంబులం దర్చనలును నభిషేకంబులును జరిగినపిదప మ్మిదిగంటలకు శ్రీతెలుఁగువామనమహాపురాణమును, సంస్కృతవామనమహాపురాణమును, శ్రీచెన్నకేశవస్వామివారివిగ్రహంబులతోడ బురంబునందు మంగళవాద్యంబులు మోరుకలంగ నుత్సవంబు చేయంబడియెను పదుఁగొండుగంటలకు దేవాలయంబున నెల్లరుఁజేరిరి దానాపురి రెండువేలమంది పాడిరి గ్రంథము మూలవిగ్రహపాదారవిందములకిం జయజయధ్వానములతో సమర్పింపఁబడియె దేవుఁడును గృతికిని సంతోషించి జనంబులో నగపడియె ఆవలఁ బండితప్రకాండులును సభాధ్యక్షులునుగను నాగపూడి సుబ్బస్వామయ్యగారు గ్రంథాదిపర్యమును షష్యంతములును బరిచిరి శ్రీకవిరాజు శ్రీపాణకృష్ణమూర్తిశాస్త్రులుగారు గొన్నిభాగములును, శ్రీయునుపాఁ యేనాఁరెడ్డిగారును, శ్రీపాణకేశవరెడ్డిగారును నందందుఁ జదివిరి గ్రంథసమాప్తమయిన వ్మట సభముగించి యెల్లరు గృహంబులకుఁ జనిరి చుట్టుపట్లు రెండామడలదూరమునుండి జనంబు లిమ్మహోత్సవంబు సందర్శింపవచ్చియుండిరి బ్రాహ్మణులకు మృష్టాన్నంబులు సంతుష్టిగ సమారాధనను శ్రీపోలిరెడ్డిగారును, శ్రీజనమంచి లక్ష్మీనారాయణయ్యగారును, శ్రీపాటూరి వీరరాజుగారును జరపిరి వైశ్యులకు ప్రతిగుమూర్తిశ్రేష్ఠిగారును శ్రీసోమిసెట్టి సుబ్బయ్యశ్రేష్ఠిగారును భోజనంబులఁ బెట్టించిరి పరిజనులకును సోదరులకును

శ్రీతోట సుబ్బయ్యగారును, శ్రీదర్శి లక్ష్మీనారాయణయ్యగారును సంతృప్తిగ భోజనములొనర్చి వీడ్కోలు ప్రకరణము పద్మనాయుడుగారును, నాగిరెడ్డి కొండారెడ్డిగారును, అల్లంవారి బ్రహ్మారెడ్డిగారును, సక్కుబాయగల కార్యదర్శులును అన్న దానముం గా ంచిరి దానాపురు రెండువేలపిందిబీదలు భుజించిరి బీదల కన్నదాన ము గానించుటకోటి బోసిన యన్నదాని చూచుట కాశ్చర్యముగొల్పుచుండెను శ్రీమానుగుంట చిన్నచెంచయ్యగారు సమస్తపదార్థంబులను శ్రమంబుగ కోర్చి నెల్లూరుపురంబునుండి గొనితెచ్చిరి వచ్చినయెల్లవారికిని నన్నదానము మిక్కిలి మహోన్నతముగ గానొందబడియె మధ్యాహ్నానంతరము 4గంటల కొకగొప్పసభ శ్రీచెన్నకేశవాలయంబుం జూడెను ఇసుకచల్లిన నేల వాలనిరీతిగ జూడులు లెక్కకు మిక్కుటంబుగ నుండెనంచిరుండిరి నాలుగువేలకుమించినదని కొందఱు చెప్పకొనుచుండిరి దేవాలయావరణమున బోటుచాలమి ప్రాకారంబులమీద నెక్కియు నచటను తావుదొరకనందున విన్నబోయినవారు దేవాలయబహి ర్భాగంబున నిలువబడియు నుండిరి సభ్యులు మున్నగుపెద్దలను నన్నును సుం గళవాక్యంబులతో దేవాలయంబునకు గొనితెచ్చిరి ఎల్లరును సుఖాసనాసీనులైరి నెల్లూరమండలనివాసవ్యక్తులును సుధారధారతగ్రంథకర్తయు నష్టావధానియునగు తెంగిరాల రామనాథశర్మగారు వేదప్రార్థనముం గావించిరి అవల శ్రీజనమంచి శేషా చార్యగారు మృదుమధురంబులగు వాక్కులచే స్వాగతోపన్యాసముం గావించిరి ప్రథమమున శ్రీ అభినవాంధ్రవాల్మీకి కావ్యస్మృతితీర్థ బిరుదాంచితులగు జన మంచి కేశవాచార్యగారు లిఖితపుస్తకంబునుండి పచ్చిన శ్రీ పండితాఖండలులగు బ్రహ్మశ్రీ నాగపూడి వీరేశ్వరస్వామయ్యగారిపాండిత్యము మున్నగునిషయంబులం దెలి యుచెప్పియగ్రాసనాధిపతిగా నుండ నంగీకరింపఁగోరిరి శ్రీకవిరాజబ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రులుగారుబలపరచిరి శ్రీగుంటూరితాతాకృష్ణయ్యగారు ప్రోత్సహిం చిరి జయజయధ్వానములతో శ్రీనాగపూడికు ప్పన్నావయ్యగారు సభాధిపత్యమును గొని యగ్రాసనమునుపైనలంకరించిరి అగ్రాసనాధిపతి కార్యప్రారంభోపన్యాసము ముగిసిన యనంతరమున అగ్రాసనాధిపతిగారు యిసుమతిచేఁ గడిపినుండివచ్చిన పండిత కావ్య పుష్పమాలికను ద్వారా బ్రహ్మశ్రీ జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మగారు పురాణప్ర శంస యనువిషయంబునుహర్షి గంభీరవాగ్గుంభనల నుపన్యసించిరి పురాణము లను దెల్లుగావించుటలోఁగలలాభము, పురాణములందెల్లున రచించినవారి నామం బులను దెల్పి సభ్యుల రంజింపఁజేసిరి అంతట గుజమహేంద్రవరమునుండి యరు దెంచిన పండితశ్రేష్ఠులు, కవితల్లజులునగు బ్రహ్మశ్రీ కవిరాజు శ్రీపాదకృష్ణ

మూర్తిశాస్త్రులుగారు తమమహాజగంభీరములగువాక్పుంజములచే నిప్పటికాలపుఁ
గవిత్వమునుగుఱించి యుపన్యసించుచుఁ బ్రాచీనకాలపుఁగవిత్వమును దానివిలు
వను వెల్లడింపఁజేసిరి పిమ్మట బళ్లారినుండివచ్చినపండితులగు బ్రహ్మశ్రీ కావ్యతీర్థ
రావాడ వేంకటరామశాస్త్రులుగారు వామనపురాణప్రశంసనుగుఱించియు నన్ను
గుఱించియు నీక్రింపిపద్యములఁ జదివి బహుళాకరించిరి

తే॥ యజ్ఞసూత్రంబు దండ మృగాజినములు,వింతచెలువంబు దన కొదవించుచుండ
వైద్యనాథునిఁ జేసాచి॥దానమడుగు,గుజ్జువడుగోముఁ గవివర్యు॥గొండయార్యు

సీ॥ పరఁగు నొక్కఁడిటఁ॥ బరిమళోల్లాసాఖ్య సరళాంధ్రవివృతి సత్సురభిళుండు
కలఁ డొక్కఁడిటఁ॥ గమలగర్భాండాభిపురాణాంధ్రకృతి వి॥ఖ్యాతయశుండు
నెసఁగు నొక్కఁడిటఁ॥ గృష్ణగారతకృతి కవిరాజవిరుదంబు॥ గనినఘనుండు
వఱలు నొక్కఁడిట॥ వామనాంధ్రపురాణ రాజంబు రచియించు॥ రమ్యకీర్తి

తే॥ మతేయు నీశుభ నెంకతో॥మహితమతులు, వారినందఱ వర్ణింప॥వశమెయరయ
మగనిఁ దలపించు మోహంపు॥మందిరమ్ము,వాణి కిదె సుమ్ము వేయూఱు॥వలుకనేల

చ॥ సురుచిరవామనాఖ్యకృతి॥ శోభిలు రామకథాంబుజచ్ఛాయిక్
స్థిరతరభక్తి నర్పితము॥నేయు మహోత్సవ మెంచి చూడఁగా
వగకని తిక్కయజ్వ॥ తనభారతకావ్యము సాదరంబుగా
హరిహరనాథుఁ॥ డాదరము॥ కర్పణసేయువిధంబు తోఁచెనో॥ 3

ఉ॥ వ్రాయఁగవచ్చునే యయురకృ॥ భవ్యపురాణచయంబు నేస్తునం
దాయతపాండితీవిలసి॥ తాత్మలశక్తియె లేకయున్న నీ
లాయితశబ్దచాతురి సులక్షితవామనమహ్॥ పురాణ మో
హాయని మెచ్చఁజేసి తిక॥ నొప్పగ నిన్ను నుతింప॥ శక్యమే॥ 4

తే॥ ఉద్యదర్థంబు లర్పించి॥ రంకజాతు, మెప్పుఁ బడసితి సుకవీంద్ర॥మిగుల నీవు
నెట్టిపూజయొ ఫలమును॥ నట్టిదబ్బుఁ, గానఁబద్యంపురత్నాల॥బూనికొనుము

కావ్యతీర్థ రావాడ వేంకటరామశాస్త్రి,
లెక్చరరుపండితుఁడు, మునిసిపల్ హైస్కూల్లు, బళ్లారి.

పిమ్మట రాయచోటినుండివచ్చిన బ్రహ్మశ్రీ పండిత వెల్లలూరు వేంకటాద్రి
శర్మగారి క్రింపిపద్యములను జదివి నను గారవించిరి:—

పంచరత్నములు

క॥ శ్రీరామావల్లభకుల, వారాకర పూర్ణసోమ!॥వరగుణధామా!
ధారుణిఁ గొండయనామా! శ్రీరామపదారవింద॥సేవానియమా!

ఉ భారత మాంధ్రభాషగను బండితవామన రంజకంబుగా
సారకదార్థగుంభనలఁ జక్కనిశైలి రచించి మించు న
త్యారి గురుండు తిక్కవిసోముఁడు సన్మము నొందినట్టి నె
ల్లూరి సమీపగ్రామమున నుద్భవ మొందితి వింత యొప్పనే! 5

ఉ వ్రాసితి ముక్త సహస్రగళారామచరిత్ర త్రిలింగ ధాత్రిఁ
బాసినిఁగం బిప్పటి వాఁడ పుణ్యపురాణ మాంధ్రభా
షా సరసంపుఁ గావ్యముగ సారకవిత్వమహత్త్వ మొప్పగ
జేసి కృతిఁ రఘుపతివునిచేతి కొసంగితి పున్నె మెట్టదో! 6

సీ పరిమళోల్లాసమ వ్యాఖ్యాన మొనరించి పండితమాన్యుఁడై పరఁగు నాకఁడు
కృష్ణభారత మనుకృతిఁజేసి "కవిరాజ" విరుద మంగినబుధ వరుఁ డొకండు
ఆంధ్రబ్రహ్మాండ రామాయణాదులప్రాసి యాంధ్రసాల్మలి"నానలరునొకఁడు
కావ్యశాస్త్రపురాణ కళలవిత్వత్పట్టమును బొంది వెలసినఘనుఁ డొకండు
తే ఇట్టిమహనీయు లెందఱో యిచటఁజేరి,యుండుశుభవేళమివులమహోత్సవంబు
గాఁగ శ్రీరామవరపదాకమలములకుఁ,గృతి సమర్పించిమహిఁగృతకృత్యుఁడైతి

క నరలోకపూన్యుఁడయి సుస్థిర యశము గడించి హరిని సేవించుచు బం
ధురకావ్య రచన సేయఁగఁ, జిరవిధిఁ గొండయార్య! చెలఁగుపరమహిలోకా.

వెల్లలూరు వేంకటాద్రిశర్మ,
తెలుగుపండితుఁడు,
బోర్డు స్కూలు, రాయచోటి.

ఫాల్గుణ
16-2-1929

అంతట నుత్తరభారతగ్రంథకర్తలను బ్రహ్మశ్రీ అప్పావధాని తంగిరాల రామనాథశాస్త్రులుగారు రచించిపద్యరత్నముల నొసంగిరి:—

తే శ్రీమన్నందకటాతపీతపటముల్ జెల్వొందు లేనవ్వుతో
ప్రేమఁ జైదలిఁ గౌఁగిటఁ జొనిపి సంప్రీతిఁ విడంబించు నా
రాముం డాఘనుఁడా రమారమణుఁ డారాజీవపత్రాక్షుఁ డీ
రామావర్ష్ముల కొండయార్యునిని నాశ్రాంతంబుఁ గాపాడుతన్

సీ ఇయ్యఁగాఁ దలఁచి పంపఁడిగిలించు కల్పకంబునకున్న విఖ్యాతిఁబోవఁ దెగడి
యియ్యఁగాఁ బొడసూపియింతలో వెలవెలఁ బాఱు నీరదము దర్పంగఁద్రోచి

యియ్యఁగాఁ బలఁకడిరొయింతయు నూడిగం బాసించు సురభిఁ బోనాడి మించి
యియ్యఁగా నెలకొనిరొయిగుసుచుఁ బడుచుండు కలశాంబునిధి యేపుగాకునేసి
తే నిరఁగనిర్భరనిశ్చలనిష్ఠలనిఁ బహుమాన, దానప్రమానమానితాగ్రనూనపీన
పయోధియుండైనచెన్నకేశవుఁడుఘనుఁడు, కొండశాస్త్రికిశుభములుగూర్చుగాత.

మ అలఘుస్థానమునై గురూత్తమమునై యత్యంతగణ్యంబునై
విలసద్భావయుతంబునై యతికలావృత్తంబులై ఘంబులై
విలసిల్లున్ భవదీయ సత్కృతులు భావింపంగి భాషావధూ
టలినాలంకరణక్రియాకరణమేఁ థాశక్తితోరంబుగన్

తే బత్తి వెల్పులు వేడుకోఁ డిత్తగించి, యటవటపు బాపఁడై బలిసినఁగద్రొక్కి
న్న వామనచరితంబునారా తెనుఁగు, బాసఁ గల్పించు సంతయుభవ్య మాఘు

సీ అమృతాంశుఁడే కానిరయట పదాబ్జాతీయలౌటయెఅంగఁడాశశిటక్కు-సుమ్ము
రసభంగియే కానిరహి నూఅతినియగౌట యెఅంగ డాతమ్మిటక్కు- సుమ్ము
తలయెత్తుఁ కాని లలి పెయ్యిపక్కలౌట యెఅంగఁ డాభోగిటక్కు-సుమ్ము
నవిగంగయే కానిచివరకుపాయగౌట యెఅంగి డాగంగటక్కు- సుమ్ము

తే వరుస నని యిట్లు బాహ్మనీవాసుకిప్ర,ధితసితాంభోజశశిరూపవిగతిఁ గ్రిందు
మీఁదుగాఁజేయ నీకీర్తిమిహిరచంద్ర, తారకంబుగ వర్ధిల్లుధరణియందు

నిమ్మగుంట
తుమ్మలపల్లె
16-2-1624

తంగిరాల రామనాథశర్మ,
అష్టావధాని ఉత్తరభారద్వాజకర్త.

ఏమిటి శ్రీపోలిరెడ్డిగారు స్వర్గస్థులకంబును, రెండుకాశ్మీరశాలువలను బహూకృతిం గావించిరి అధ్యక్షులవారినిం దమహస్తములతో నాకొంగిరి మఱి కొందఅసభ్యులు రజతముద్రికలును వస్త్రంబులను సమర్పించిరి ఒకానొకభక్తుఁడు కార్యదర్శిగానుండుమహానీయుఁడు నన్ను గారవింప స్వర్ణకటకంబుల బహూకరిం గావించె

తర్వాత శ్రీవేదవ్యాసకృతభారతం బవాచ్యగ్రంథంబనియు దూషణములఁ గావించుచు నెల్లయెడల బోధించుచున్న శ్రీపెండ్యాల వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి గారి చర్య నిరసింపవలయు నసుతీర్థానము పు-రా-శ్రీ పొణకా శేషారెడ్డిగారు తెచ్చిరి. శ్రీకవిరాజు శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రులుగారు తమయంగీకారమును దెలిపిరి శ్రీయుతులగు నెల్లూరు జిల్లాబోర్డున కధ్యక్షులును శాసనసభాసభ్యులునునగు

మ ఎ ర శ్రీ చెజవాడ రామచంద్రా రెడ్డిగారు తీర్థానము నామోదించుచు నిట్ట గొప్పవిద్వాంసులుగలసభలలో నిట్టగర్వనీయవిషయంబును బర్చించుటకంటె సుపేక్షించుటయే పాడియనియు, లోకవిరుద్ధచర్యగానుండు శ్రీశాస్త్రిగారిచర్య నిరసిం చదగినదనియుఁ బల్కిరి తీర్థం మెల్లరచే నంగీకరింపఁబడినది

పెద్దూరు గ్రాసనాధిపతిగారులేచి హితోపదేశమును గావించుచుఁ బఠితి గ్రంథమునకును దత్కర్తకును గారవంబునెఱిగిన కార్యదర్శులకును, ఆహ్వానసంఘ సభ్యులకును నెల్లూరిమండలవాస్తవ్యులకునుగల గొప్పతనంబును దెలిపి యిట్లులే యిటకుముందుగూడ భాషను పోషింతురుగాక యని ఘోరి యుపన్యాసమును ముగిం చిరి కరతాళధ్వనులతో జయజయశబ్దనినాదములతో సభ జయప్రదముగా నెఱి వెఱెసె అప్పు డొకనిమిషగంటలరాత్రియయ్యెను ఎల్లవారును వసతినివాసంబుల కరుగిరి మఱునాఁటిసమయమునకు నెల్లవారలఁ దగురీతి సత్కరించి యాహ్వానసంఘసభ్యులు వారి వారిపురంబులకు వారి ననిపిరి

ఈకార్యమునకుఁ గారణభూతులగుసుండి సమస్తభారమును దానే వహించి నిర్వహించిన శ్రీయుతులగు అల్లంపాటి పోలిరెడ్డిగారిని బ్రశంసించుచు శ్రీయుతులపాటి ఏనాఁదిరెడ్డిగారి కీక్రింది పద్యములను జదివి తమసంతోషమును వెల్ల బుచ్చిరి

క ప్రాలయ వేమన్నపాలునిఁబోలిన యీపోలిరెడ్డి బుధకవివరుఁడా
లీలమెయిఁ జర్చి పిద్యాలోలతసుఖ మొసఁగెపుధరలోకము మెచ్చఁగ

క కృతులు రచించియు సత్కవి,కృతులంచయు రెడ్డిదొరలు కీర్తిప్రభులై
హితముల నొనరించిన లో,గతు లెల్లను పోలిరెడ్డి,జ్ఞప్తికిఁ దెచ్చుఁగ

ఈవిధంబున నాచేసినయీకృతికిఁ దగినవిధంబగు మహోత్సవంబుఁగాఁ జేసిన నామిత్రులకెల్లరకుఁ గృతజ్ఞతఁజూపుటకంటె నేఁజేయఁజాలిన చెడ్డిగలదు' నేవకుఁడ నగు నన్నుఁ గరుణించి మరలనిట్టికృతిరచనకు ననుఁ బురికొల్పుఁడని వేఁడుచు వంద నము లాచరించుచున్నవాఁడను

'పత్రిన్నసాహ్యానానా ముపచారః క్రియావిధి భవతి' యన్నట్లుపచారవాక్య ములేల' నాకృతజ్ఞతాపూర్వకవందనములను మరలఁ దమకుఁ గావించుచు నింత టితో విరమించుచున్నాఁడను

చాపరాళ్లపల్లి
నెల్లూరుజిల్లా

విధేయుఁడు,
రామావధుల కొండయ్యశాస్త్రి

ఇటీవలవచ్చినయభిప్రాయము

శా శ్రీమద్రామజయంబు మున్దెలుగునన్ సృష్టించి శ్రీవాసు
స్వామిప్రాభవసత్పురాణమును విద్వద్వేద్యతుల్యంబుగా
భూమిం గ్రన్ననఁజేసి గౌరవమునం బొల్పారుచున్నట్లు యో
రామావరుల కొండయాఖ్యసుకవింద్రా! కీర్తి భాసిల్లుమీ

సీ శ్రీకరంబై తీతిఁ జెలఁగెడి విభవాబ్ద మాఘు ప్తమియందు మహితదిప్తి
గలువాయ యనువేర జెలఁగు గ్రామం బందు బరిగినయండితి సభకువచ్చి
నట్టికవీంద్ర లీ వాంఛీకరించిన గ్రంథంబునందును గ్రాలుకొన్ని
పద్యగద్యంబులఁ బరియించి నీమీఁదఁ బంచరత్నోపమోపన్యములను

ఆ గౌరవార్థముగనుఁ గల్పించి సభ్యులు, పెనఁగఁ జనవి యిడిరి వేడ్కఁ గనక
హస్తభూషణముల నందితి ఎటఁ గొండయాఖ్యకవివరేణ్య! యద్భుతముగ

తోఁట సుబ్బయ్యశెట్టి,
నల్లపిగ్రామము,
నల్లూరుమీద్లా

చ పరమమునీంద్రవర్యుఁడగు వ్యాసుముసీకుని భాష మెంతయుఁ
సరవిని బద్యఁజాలములఁ జక్కఁగ నిల్పి యనూనరీతి నీ
వరయఁగ వామనంబు జన మబ్బుర మందఁగఁ జెల్లుఁజేసి యీ
ధర సుయశంబుఁ గొంటివి బుధప్రకరస్తుతిఁజెసి సత్కవీ!

ఉ. నాసుకృతంబు పెంపునను నిర్మలినీదుపురాణ మాధృతిఁ
జేసి మదీయమిత్రగృహసీమను జూచిపఠించితిఁ సభ
వ్యాసమునం గ్రమంబుగను వ్రాసిన త్వత్కవితాపటుత్వముఁ
వాసిగఁ గొండయాఖ్యకవివర్య నుతింపఁ దలంపుఁ బెంచెడిన్.

కీ రామవరుల కులవార్ధిరత్నమా య, శేషసత్కీర్తిశోభిత! శేముషీని
ధాన! నానుమివెపద్యరత్నములనిత్తు, గొండయార్య! మనంబునఁగూర్చిమ్రొక్కి.

కడప
27-3-20

గౌరి పెద్దిరాజరాజేశ్వరశర్మ.

శ్రీమత్త్రిపురసుందర్యైనమః

పురాణసమాలోచనము.

చదువఁదొడంగుచుఁ బండ్రెండవశీర్షమునఁ బలసిల్లు నాకథం
దగవరు సూర్యపుత్త్రి తనయధ్వయసేవితయై చెలంగు జే
న్నగు నాగుమోముతోడ సుశీతలహారము లొప్పఁగ శంకరుండు సొం
పుగఁ గనుపట్టుఁగాక కను మూసినయప్పుడు విచ్చినప్పుడున్

సజ్జనవరేణ్యులారా! భక్తమదగ్రగణ్యులారా! పండితశిఖండులులారా!

శ్రీహరిమేళ్వీకుఁడసదృశమహిమాంచితుఁడు సమస్తచరాచరములందు నిండి వెలుంగువాఁడు. ఈప్రపంచంబంతయు నామహామహానిసంకల్పసంభవము తన యిచ్ఛారూపంబు సృష్టిస్థితిలయంబులఁ గాఁదలంచుచు నాపరమేశ్వరుండు లోకజా లంబుచేఁ గ్రీడించుచుండు బ్రహ్మాదిపిపీలికమొదలు బ్రహ్మపర్యంతముగలప్రాణులు పరమా త్మయధీనంబులు ఇం దించుకేనియు సంశయములేదు ఆబ్రహ్మాండంబపర్యంత మాపు హాత్మునిసంకల్ప ముదయించినయంతనే యుప్పతిల్లు ఎపుడాదేపుఁడు తలంపుమా సునో యెల్లలోకంబులు నణంగు ఒక్కొక్కసృష్టి కొక్కొకని నధికారిగాఁ గావించుచుఁ గర్తృత్వంబు వారలకుఁ గల్పించి తానే కర్తయై మాయామయుఁ డై భ్రాంతిని జగంబునందు వ్యాపరఁజేసి తాను జిన్మయుండై సచ్చిదానందమున వెలసిల్లుచుండును అట్టి పరమాత్మవిభూతులే ప్రాణులు. వాని కాభగవంతుఁడే వృత్తులం గల్పించి ధర్మాధర్మవిచక్షణాజ్ఞానంబు నొసంగి వానికిఁ దగినకర్మముల నేర్ప అచి తపనుగుణంబుగ నడిపించుజ్ఞానంబును గలిగించి యెల్లవానిని నడిపించుచుం డును ప్రాణులన్నియు భగవంతునిచే సృష్టింపఁబడినవై సమానధర్మంబుల నొం దియున్నను బుద్ధిమదగ్రగణ్యత్వంబున మానవులు మొదట లిక్కపెట్టఁదగినవా రైరి ఆహారనిద్రాదులు సకలప్రాణులకును సమానధర్మంబులే. జ్ఞానముమాత్రమే మానవుల కెక్కువయగుటంజేసి మానవుల కుత్తమత్వంబుగలిగె జ్ఞానములేని మానవుఁడు పశుతుల్యుఁడేయగు. ఈవిషయంబు వేదంబులందును, స్మృతులయం దును, పురాణంబులఁదును, నితిహాసంబులందును విశదంబుగనుండుట యెల్ల రెఱింగినయదియె జ్ఞానమసు నొక్కపదార్థంబువలనఁ గాఁదగినయుపకృతి యేమిగల దని మనము ప్రశ్నింపరాదు. అమేయంబగులాభంబు దాననే యొదవుచున్నది. లోక

మునందు మనుటకు జ్ఞానమే ప్రధానమగునని దాన యుక్తాయుక్తవిచారణ శక్తి యుదయించును ఆశక్తివలన గామక్రోధాదికంబు లగునరిషడ్వర్గనిజయం బును, దానంజేసి సద్ధర్మాచరణంబును, నక్కారణంబున గురుజనసహవాసంబును, దాన ముముక్షుత్వంబును, నంత నపవర్గప్రాప్తియుఁ గలుగుటయు సంభవించు ఈ యపవర్గప్రాప్తియే మనుజునిజన్మమునకు గణింపఁదగినకార్యము

మొదట మనకంటఁ బూర్వులు మనకు మేలుసేయఁగోరి యెన్నియేని నియమంబులను మనమనుగడయందుఁ గలిగించిరి వారిట్లు కలిగించుటకుఁ దగినయాధారము లెయ్యవియని మనము చర్చింపఁదొడంగిన మనకు ముఖ్యముగ గోచరించునట్టిది వెక్కులుకలవు అట్టివాని కాధారమాయన్న భగవంతునిపత్యక్ష మొక్కటిదప్ప వేఱులేదు ఆసత్యవాక్కే వేదము దానినే శ్రుతియందురు శ్రుత్యర్థము నెఱింగినవాఁడే శ్రోత్రియుఁడు. శ్రుతి సృజింపఁదగినహేతువెయ్యదియో యిఁక నొకటియో ఁదమ పిపీలికాది బ్రహ్మపర్యంతము గలప్రాణిసముదాయము నేపర్తనమునకునుంచిన శాసనమునకునుండునో యద్దాని నేస్థలమునలోకమునవ్యాపింపఁజేయఁగలదా యని మనంబున భగవంతుఁడు యోజించి తనవాక్కునుండి వేదములనిర్మించి చతుర్ముఖుకొసంగె చతుర్ముఖుండు తనవదనచతుష్టయంబున నుచ్చరించుటఁజేసి యాశ్రుతికిఁ జతుర్విధత్వంబుగలిగె వానిని వ్యాసాదిమహర్షులు పరమశ్రేయస్సునుగోరివారగుటంబట్టియు పదేశంబునంచి లోకంబున శిష్యప్రశిష్యమూలంబున బోధించి ప్రాణుల, నందులో మానవులధర్మాచరణంబున కుస్తుఖులఁగావిం సాగిరి స్వేచ్ఛచేసకార్యాచారులయి కామక్రోధాద్యరిషడ్వర్గస్తులయిన మానవులకు నిరయంబు గలుగుచుండుటయు, దానికిం గారణంబు ధర్మములు కానమములు లేమండుటయు గారణంబులనియు నట్టివానిని జక్కఁగఁ దెలియఁజెప్పుట పెద్దలకుఁదగినకృత్యంబనియుఁ దలఁచి భగవదంశసంభూతులగుమహర్షులు వేదవాక్యంబులు సులభంబుగ నెల్లరకును గ్రహింప ననువుకాని వనియుఁ దలంచి వేదార్థోపబృంహణము లగుస్మృతులను నిర్మించిరి అవియును నించుకకినంబులుగ నున్నవనియు, సుసులభబోధకంబులుగావనియుఁ దర్కించి లోకోపకారార్థంబుగా నష్టాదశమహాపురాణంబులను నష్టాదశోపపురాణంబులను నితిహాసంబులనురచియించి లోకంబున వెలయింపఁజేసిరి ఇట్లు కొంత కాలంబరుగ నల్పబుద్ధుల గుజనంబుల యునికి నిరీక్షించి బుష్యంశసంభూతులగు మహాకవులు శ్రుతిస్మృతిపురాణేతిహాసాగమంబులఁగల ధర్మపుంజంబులను విన్నంతమాత్రమునానే మాయిని గల్పించునట్టివియుఁ జూచినయంతనే తాదాత్మ్యంబును బొందించునట్టివియును నగు శ్రవ్యకావ్యంబులు దృశ్యకావ్యంబులునాఁ జనుకావ్యపుంజంబులను భువనంబుల

నిండించి కృతకృత్యులైరి ఇప్పటికి వారికార్యంబంతయుఁ దీరినది మొత్తముమీఁద నివియన్నియు మానవసమాజ శిక్షకుఁ బాత్రంబులై ధర్మాచరణబోధకు వీజఁబులై యున్నవనుటలో నేసంశయంబును లేదు.

ఇట్టివే శాసనంబులుగా భగవంతుఁడు తనయంశభూతులుగా నుండువారిచే నేర్పాటుగానించి ప్రవృత్తికిఁ దోడుపడినవాఁడయ్యె వీనిని ముత్తెఱంగులుగా విభజించి మహాస్మృతులు ప్రభుస్మృతంబులనియు, సుహృత్స్మృతంబులనియుఁ, గాంతాస్మృతంబులనియు నామకరణంబులఁ గావించిరి పెద్దలవాక్యము లక్ష్యము గనునరించియుండుదురు వాఁడు నవ్యజ్ఞానముకలవాఁడు కాంచుఁడు వారివిభజనం బెంతసమంజసముగ నున్నదో!

ప్రభుస్మృతములనఁగా రాజు సేవకునిఁగాని తనప్రజనుగాని యేవిధముగా నియమించి యిటునటు కదలనీయక తనయాజ్ఞానువర్తునిఁ గావించునో తద్విధముగ జనంబులను ధర్మవిచ్యుతులను గాకుండునట్లు గట్టిగాఁజెప్పి నియమించునట్టిశాసనంబులు (చట్టములు) వేదములు

సుహృత్స్మృతములనఁగా బంధుమిత్రాదులు తగువిధమగుమర్యాదతోఁ దమకుఁ గావలసినవానికి నచ్చఁజెప్పి యొప్పించి సాధుపథంబునకు ప్రత్యుపకారముగ హిత ముపసన్మార్గమునకుఁ బ్రేరణఁజేయుశాసనంబులు పురాణములును, నితిహాసంబులును నయియున్నవి

కాంతాస్మృతములనఁగాఁ బ్రియమగుకాంత తనకాంతునిస్వాంతమ్మునకు సంతసమ్మొకలుగువిధమున బ్రియోక్తులచే నెమ్మదిగ వశపఱచుకొని హితవుగఱపి మంచితోవకుఁ బ్రేరణఁ బెనినంతనే వాఁడుగలిగించి తన్మయత్వమునుబొందించి హితవచనంబునకు వర్తిఁపఁజేయునట్టి చట్టములు కావ్యంబులు

'కిమేతాఃకర్మకావ్యత్వ'మని పురాణంబులను గావ్యకక్ష్యలోఁ జేర్పవచ్చునుగాని పురాణలక్షణమ్ములకును గావ్యలక్షణమ్ములకును నెక్కువ భేదము గలదు ముందు ముందావిషయము చర్చింపఁబడును

'పురాభవం,' అనికాని, 'పురాసీయతే' అనికాని పురాణశబ్దమునకుఁ బెద్దలు వ్యుత్పత్తినిఁజెప్పుదురు దీనికి వివరణమును "వ్యాసాదిమునిప్రణీత దేవతార్థవర్ణిత పంచలక్షణాన్వితశాస్త్రమ్" అనివిశేషీకరించిరి అనఁగా వ్యాసాదిమునులచే రచియింపఁబడినదై దేవతార్థము విస్తృతముగా నివరింపఁబడిన పంచలక్షణములతోఁ గూడినశాస్త్రమని నిర్వచనము

పురాణములందుఁ గలవిషయంబు లెవ్వా రాన నగులాభము లేవియన్న నిందు ధర్మాత్ములనిర్మలచరిత్రములును, వారికిఁ గలుగువైభవంబులును,తన్మహత్త్వంబులును, దుర్మార్గులజీవితేములును, వారికిఁగలుగు విపర్యయంబులును, దన్నీచప్రవర్తనానుసరణమగు దురదృష్టవైభవంబులును, నుదాహరణపూర్వకంబుగ నర్థిఁబడి నీతిబోధకంబైనవిషయంబు ముఖ్యంబుగ నుండును దేవతాభక్త్యుద్దేశము, సన్మార్గబోధ ఇవి మానవసమాజశిక్షకుఁ బ్రధానసాధనమ్ములై వెలయుటంజేసి చక్కఁగ వానియందు వివరింపఁబడియుండును

అనంతమహిమాన్వితంబులైన యీ పురాణవిషయచర్చ శ్రుతులయందే చేయఁబడియుండుటంజేసి నీనిగమత్త్వంబు నెన్న శక్యంబుగాదని మనము తలంపనగును వేదములపిమ్మట వచ్చినపురాణములప్రశంస వేదములయందుఁ జేసియుండుట విరుద్ధముగ భావింపరాదు భగవంతుడు త్రికాలజ్ఞుడు ఆమహామహానుఁ దెలియనియర్థం బుండఁజాలదుగదా!

"ఋగ్వేదో యజుర్వేదః సామవేదోఽథర్వాంగిరస ఇతిహాసః పురాణం విద్యా ఉపనిషదః శ్లోకాః సూత్రాణ్యనువ్యాఖ్యానాని వ్యాఖ్యానాని"

శతపథబ్రాహ్మణము ౧౪-౬-౧౦-౬

"అస్యమహతో భూతస్య నిశ్వసితమేత ద్యదృగ్వేదో యజుర్వేద స్సాను వేదోఽథర్వాంగిరస ఇతిహాసః పురాణమ్"

బృహదారణ్యకము

ఇదం వా అగ్రేన కించిదాసీ న్మృత్యునైవేదం మృత్యుర్వా ఇదమాత్మానమన్నాద్యేన సర్వమాప్నోతి మృత్యుర్హ్యేవాప్తిరాప్తిర్హ్యేవ మృత్యుర్మనోవాగ్వా అస్యైతా స్తనూర్యత్పురాణం యదేవేదం మనో వాచం ప్రవదతి తదేవేదం పురాణమ్"

బృహదారణ్యకము

ఇట్టి మహిమగలవేదప్రతిపాద్యములయిన పురాణపఠనంబున శ్రవణంబునఁ బారనంబునఁ బాపంబులెల్లఁ బటాపంచలగుటయు, దాన ధర్మాధర్మవిచక్షణజ్ఞానంబు గలిగి శీలంబలవడి, భగవంతునియందు భక్తిశ్రద్ధలు మిక్కుటములగుటయేగాక మోక్షంబును గరతలామలకం బగుచున్నది నిశ్చలగురుభక్తి, పితృభక్తి, దేవతాభక్తి దేశభక్తి, రాజభక్తి కలిగించి యాస్తికులఁగావించుటకుఁ బురాణములే యాధికారణములు మొదటినుండియు సత్యము, ధర్మము, ఫలసిద్ధులు మనంబులందుఁ బ్రతిఫలింపఁజేయుట కీపురాణములే హేతువులు సంసారంబను పెనుచీఁకటియందుఁబడి దిక్కుతెలియక యనన్యగతికు లైనమానవులకు విజ్ఞానభానూదయంబును గావించుట కీపురాణంబులే యాగ్యసాధనంబులు విషయైకలోలుఁడై పరమేశ్వరతత్త్వం బెట్టిదని యెఱుంగఁజాలక యుక్కిరిబిక్కిరియై యల్లాడుమానవులకు నిదమిత్థమ్మని

నిర్ణయించి ఘంటాపథంబున ప్రతిపాదించుచు వివేకముగల్గించుచున్నవి పురాణములే యని మనంబున బాగుగ నమ్మవలయును ఎంతచదివినను గ్రొత్తగ నిప్పుడుచు నభిరుచినిగల్గించుచు నత్యధికాస్తిని బరమపురుషార్థములు పెంచుచున్నవి

"ఆగమత్యస్యోదయస్తాతసౌఖ్యం భారతీకథా, ఇష్టా భార్యా సుమిత్రం చాప్య పూర్వాణి నవనీనే"ఇత్యుక్తముగా సూర్యోదయంబును, బంగారంబును, భారతకథయును, ప్రియురాలగుభార్యయు, ఒక్కనిమిత్తంబును లేకుండినంబును గ్రొత్తవిగనే యగపడుచుట్లును నెంతటి రచయంబు గలిగియుండినను దినుగుజనిం నిరీతిగ నగుబడునట్లును బురాణములును నిరుపమాన నూతనములుగ దోచుచుండున్నవే యాసంద సంధాయకంబుగ్రే యనేకవిషయ మన్నిబద్ధంబుల్రే యలరుచుండును

లోకజ్ఞానంబు దెలియనలయునన్న బురాణంబులే చదువవలయును గణితము, సాముద్రికము, స్వప్నము, శకునము, వ్యాకరణము, ఖగోళవిజ్ఞానము, యోగము, శారీరకము, మొదలగునానేకవిషయంబులు పురాణాంతర్భూతంబుల్రే గురువర్యునికగి నంశయవిచ్ఛేదముంజేసి నివ్యాకులంబు నొసంగి సమర్థంబుల్రే యున్నవి

ఇట్టిపురాణంబు లెన్ని? వానియందుఁ గలలక్షణంబు లేయవి యనువిషయంబు నించుక నించుక విమర్శింపవలసియున్నది ఈచర్చయం దిన్నిపురాణములొకేలక్షణయు క్రిము కలయఁ రచియించుటకు హేతు వెయ్యది? ఒక్కపురాణమునందుఁ గలకథయే మఱొక్క పురాణంబున నించుఁ బూర్వాపరగలిగియుండఁనేల? యనుసంశయం బొందఁదగియుండుఁగదే

పురాణములు పదునెనిమి ఇవిగాక యుపపురాణములు పదునెనిమిఁ

"మద్వయం భద్వయం చైవ బ్రత్రయం వచతుష్టయం
అనాలింగకూస్కాని పురాణాని పృథక్ పృథక్"

అనఁగా మత్స్యమార్కండేయములు, భవిష్యభాగవతములు, బ్రహ్మ బ్రహ్మాండ బ్రహ్మవైవర్తములు, వా హవాసునవాయువైష్ణములు, అగ్నినారద పాద్మలింగగారుడస్కాందములు లసునని యష్టాదశపురాణములని పెద్దలు వచింతురు ఇందుఁగలచతుష్టయములో వాయుపురాణము నుపపురాణములందు జేర్చి యాస్థానంబున శివమహాపురాణంబు నుం గొనుటని పల్కుదురు ఈనిర్ధారణమునకుఁ బెద్దలే ప్రమాణాస్తులు

సామాన్యముగఁ బురాణలక్షణము:—"సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణి చ, వంశానుచరితం చేతి లక్షణానాంతు పంచకమ్" అనఁగా సర్గము=సృష్టి

ప్రతిసర్గము మరీచ్యాదినవబ్రహ్మలచే జేయఁబడినసృష్టి, వంశము- సూర్యచంద్రవంశ ములయుత్పత్తి, మన్వంతరము- స్వాయంభువు మున్నగుమనువుల కాలమునందుఁగల సర్వసంధి, వంశానుచరితము పూర్వవంశస్థుల సుప్రసిద్ధములగుచరిత్రముల సముదాయము ఇట్టిలక్షణములతో నొప్పునదే పురాణమునాఁబరఁగు

మహాపురాణము దశలక్షణసమన్వితము దీనికిం బ్రమాణము

"సర్గశ్చ ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరాణిచ,
వంశానుచరితం విప్ర పురాణం పంచలక్షణమ్
ఏతాదృపపురాణానాం లక్షణంచ మదుచ్యతాం,
మహతాంశ్చ పురాణానాం లక్షణం కథయామి తే
సృష్టిశ్చాపి విసృష్టిశ్చ స్థితి స్సంహారచ పాలనం,
కర్మణాం వాసనావార్తా గుణానాం ప్రకృతీనాచ
పర్వణాం ప్రళయానాంచ మోక్షస్యచ నిరూపణమ్,
ఉత్కీర్తనం హరే శ్చైవ దేవానాంచ పృథక్పృథక్,
వర్ణాశ్రమికం లక్షణంచ మహతాం పరికీర్తితమ్"

(ప్రకృతి స్మరింపుము)

పురాణములు ప్రాయుటకుఁ గలకారణము దానికింబ్రమాణము

"నిస్తారాయతు లోకానాం స్వయం నారాయణఃప్రభుః,
వ్యాసరూపేణ కృతవాన్ పురాణాని మహీతలే
వేదానా వ్యుపకారం స్త్రీశూద్రాణాం సాధుతాయో భవేత్,
ధర్మాధర్మపరిజ్ఞానం సదాచారప్రవర్తనం
గతిశ్చ పరమా తద్వద్బ్రహ్మర్భగవతి ప్రభౌ,
తాని తే కథయిష్యామి సప్రమాణాని భూతలే"

(పాతాళఖండము)

పృథ్వీమహీకుంబును బురాణంబు లాద్యంతకూ రంబున వెలువరించుచుండును దీనికిం బ్రమాణము:—

"అష్టాదశైవపురాణాన్యేతాని గాథాభిః కల్పశుద్ధిభిః,
పురాణసంహితాం చక్రే పురాణార్థవిశారదః.
ప్రఖ్యాతో వ్యాసశిష్యో భూత్సూతో వై లోమహర్షణిః,
పురాణసంహితాం తస్మై దదౌ వ్యాసో మహామునిః

ఆఖ్యాన మనఁగా నుపాఖ్యాన మనఁగాఁ బ్రపూర్ణము

స్వయం దృష్టార్థకథనం ప్రావీణ్యాఖ్యానకం బుధాఃశ్రుతస్యార్థస్యకథన ముపాఖ్యానం ప్రచక్షతే"

(ఇయం యుక్తి ఎఱ్ఱాప్రగడ మూడవయుంశమున నాఱవయధ్యాయమున కలదు)

పురాణ పఠనఫలము —

"అష్టాదశపురాణానాం నామధేయాని యఃపఠేత్,
త్రిసంధ్యం జపతే నిత్యం సోఽశ్వమేధఫలం లభేత్"

(మార్కండేయపురాణము)

మహాపురాణములు దశాధికలక్షణసమన్వితము లనిగదా తేలిన

అవి 1 సృష్టి, 2 ప్రతిసృష్టి, 3 స్థితి, 4 పాలనము, 5 కర్మవాసన, 6 మన్వాది, 7మన్వాదివర్ణనము, 8 ప్రళయను, 9 మోక్షము, 10 హరిభక్తిస్తోత్రము ఇవి ముఖ్యములైనయంశములు

ఈపురాణము లన్నిటియందును వక్తయు శ్రోతయు నుందురు ని మాన్య మిగ ఏ కొనుబ్రదేవీ పురాణమునో కాయానామ ముంచఁబడినట్లు తోఁచుచున్నది. ఈక్రింద నష్టాదశమహాపురాణముల నామంబులును వానియందు వక్తృబోద్ధవ్య స్వరూపంబులును, చత్సంఖ్యానంబును దెలుపుచున్నాను

1 బ్రహ్మపురాణము —, పదివేలగ్రంథము ఇందు బ్రహ్మవక్త శ్రోత మరిచి
2 బ్రహ్మవైవర్తపురాణము — పండ్రెండువేలగ్రంథము అంబరీషుఁడు పృచ్ఛకుఁడు వసిష్ఠుఁడు, బోధకుఁడు
3 బ్రహ్మాండపురాణము — పండ్రెండువేలగ్రంథము బ్రహ్మ వక్త
4 మత్స్యపురాణము — దునాలుగువేలగ్రంథము మత్స్యమూర్తి మనువునకుఁ జెప్పినది
5 మార్కండేయపురాణము — ముప్పదిరెండువేలగ్రంథము ధర్మపక్షులచే క్రౌంచమునికిఁ జెప్పఁబడినది
6 భవిష్యపురాణము — ముప్పదియొక్కవేలగ్రంథము శతానీకుఁడు బోధకుఁడు సుమంతుఁడు పృచ్ఛకుఁడు బోద్ధవ్యుఁడు
7 భాగవతపురాణము — పదునెనిమిదివేలగ్రంథము శుకమోగి పరీక్షన్మహారాజున కుపదేశించినది
8 విష్ణుపురాణము — ఎనుబదివేలగ్రంథము. పరాశరుఁడువక్త మైత్రేయులు శ్రోతలు.

9 వరాహపురాణము—ఇరువదినాలుగువేలగ్రంథము భూదేవికి వరాహమూర్తి చెప్పినగ్రంథము

10 వామనపురాణము—పదునాలుగువేలగ్రంథము నారదునకు బులస్త్యమునీంద్రుడుపదేశించినది

11 శివమహాపురాణము—ఇరువదినాలుగువేలగ్రంథము వాయుమూర్తిచే జెప్పబడినది

12 అగ్నిపురాణము—ఎనుబదివేలగ్రంథము భృగువు యాగసమయమున బోధించినది

13 నారదీపురాణము—ఇరువదయేడువేలగ్రంథము కలియుగమును గుఱించి నారదునిచేఁ జెప్పబడినది

14 లింగపురాణము—పదునొకండువేలగ్రంథము జీవునకు నంగిరచెప్పిన గ్రంథము

15 స్కాందపురాణము—లక్షగ్రంథము ఈశ్వరుఁడు స్కందునకుఁ దేశించినది

16 గరుడపురాణము—పదునాఱువేలగ్రంథము విష్ణువు గరుడునకుఁ జెప్పినగ్రంథము

17 కూర్మపురాణము—ఆఱువేలగ్రంథము కూర్మమూర్తియగువిష్ణువుచేఁ జెప్పబడినది

18 బ్రహ్మపురాణము—ఏబదివేలశ్లోకములుగలది బ్రహ్మదేవునిచేఁ జెప్పబడినది

ఈపదునెనిమిదిపురాణములును మూఁడువిధములుగ విభజింపఁబడినది

అనఁగా సాత్త్వికములు, రాజసములు, తామసములు అని ఇందుకుఁ బ్రమాణము

1 సాత్త్వికములు:—"వైష్ణవం, నారదీయం, చ తథా భాగవతం స్మృతం,
సాత్త్వికాని పురాణాని విజ్ఞేయాని శుభాని వై"

2. రాజసములు:—"బ్రహ్మాండం బ్రహ్మవైవర్తం మార్కండేయం తథైవచ,
భవిష్యం వామనం బ్రాహ్మం రాజసాని నిబోధత"

3 తామసములు:—మాత్స్యంకౌర్మం తథా లైంగం, శైవం స్కాందం తథైవచ, ఆగ్నేయంచ షడేతాని తామసాని నిబోధత"

పద్మపురాణము, ఉత్తరఖండము 263 అధ్యా.

ందుఁ గాంచగాఁ గొన్ని తక్కువగ నగుపడుచున్నవి అవివారాహపాఠ్యా
గాపుడములు

ఈకి నుఁ బురాణములు పదునెనిమిది యొప్పియుఁగాఁ:—

"ఆద్యం సనత్కుమారోక్తం, నారసింహ మథాపరం,
కౌర్మీయం నాలందమష్టం సుపూర్వేణ భాషితం
చతుర్థం శివధర్మాఖ్యం నారదోక్తంతదీరితం,
దుర్వాసస ప్రోక్తమాశ్చర్యం నారదోక్తమతఃపరం,
కాపిలం వామనం భార్గవం తథావోశన సంజ్ఞితం
బ్రహ్మాండం వారుణం చాథ కాళికాహ్వాయ మేవచ,
మాహేశ్వరం చథా సాంబం సౌరం నంద్యుపసంచయం
పరిశిష్టం సుపరం మారిచం భార్గవాహ్వాయం"

(గరుడము, ఖండ ఆధ్యాయము)

ఇవి యుపపురాణములు.

పురాణములందును సుపపురాణంబులందును గథలు వచ్చినవె వచ్చియున్న ప్పుడెకిని యత్కించిద్భేదమున నుండును దానఁ బున్ని మఱియొకదానిని భావింప రాదు వీనియందు శివమహిమను జెప్పనవియే యొక్కువగఁ గన్పట్టుచున్నది శ్రీనాథుఁడు దనకాశీఖండమునందుఁ:—

"వరుస నెనిమిది యన్యదేవతలఁ జెప్పు.
బరిపురాణంబు శీశ్వరుఁ బ్రస్తుతించు" అని నిరాభూటముగఁ జెప్పియున్నాఁ
కు పేరుమాత్రమే చూచి యిది విష్ణుపురాణమనియు నిది శివపురాణమనియు
నిర్ణయించుటకు వీలుపడదు బార్హస్పురాణేతిహ్యా మెల్ల దెలిసినవిషయంబే ఇఁక
నీయనవసరపుమాటలను వదలి ప్రకృతమనుసరింతము

మనము చేతఁబట్టుకొనియుండు నీపురాణము వామనమహాపురాణము.
దీనినివేదవ్యాసులవారు సంస్కృతమున రచియించిరి పులస్త్యుఁడు నారదమహర్షికి
బోధించినయుపదేశముగల గ్రంథరాజము

ఇందుఁ:— "శృణు వత్స! ప్రవక్ష్యామి పురాణం వామనాభిధం,
త్రివిక్రమచరిత్రాఢ్యం దశసాహస్రసంఖ్యకం
హార్మకల్పసమాఖ్యానం వర్ణత్రయకథానకం,
భాగద్వయసమాయుక్తం వక్ష్యశ్రీర్యశోభావహం

... ...

పులస్త్యేన సమాఖ్యాతం నారదాయ మహాత్మనే ౧౬
తతో నారదతః ప్రాప్తం వ్యాసేన సుమహాత్మనా,
వ్యాసాత్తు లబ్ధవాన్ పుత్ర శ్చిప్యాస్యా రోమహర్షణాం ౧౭
సచాఖ్యాస్యతి విప్రేభ్యో నైమిషే యేభ్య ఏవచ,
ఏవం పరంపరా ప్రాప్తం పురాణం వామనం శుభమ్ ౧౮
యే పఠంతి చ శృణ్వంతి తేపి యాంతి పరాంగతిం,
లిఖి త్వైతత్పు[illegible]యం యః శరద్వాధువేఽర్పయేత్ ౧౯
విప్రాయ వేదవిదుషే శ్రుతధీనుపకారిణం,
సముద్ధృత్య నరకా న్నయేత్పుర్వం పరత్రాత్మకాన్ ౧౦
నేహాంతే భుక్తభోగోఽసౌ యాతి విష్ణో: పరం పదం"

([illegible] బ్రహ్మ పాద్మాఖ్యా [illegible] అధ్యాయం)

ఇట్లుగొక్కొక్క పు - ణావిషయంబునందు సవిస్తరంబుగ నారదంబున వివరింపఁబడియున్నది

ఇందుఁగల ముఖ్యములగునితిహాసములు, విషయసూచికయందు విశదీకరింపఁబడియుండుటంజేసి గ్రంథవిస్తరభీతి నిందుఁ బొందుపఱుపలేదు

ఇట్లమహిమగల యీపు[illegible]రాణంబులను మనశుభాశంసు లగుపెద్ద లెల్లు శ్రుతిస్మృతులనుండి సంగ్రహించి లక్ష్యలక్షణపురస్సరంబుగ సులభబోధకై నిర్మించిరో యట్లే కొంతకాలముక్రింటనుండియు పూర్వాపరకాలమహిమను జూచి నీ సర్వశాస్త్రాశయంబున్నయర్థంబును ఎఱిదంబుగ నెల్లరకుఁ దెలియఁజేయఁ గోరి భాషాంతరీకరణముం గావిం దొరకొనిరి పు[illegible]ణాములన్నిభాషలయందును బరివర్తనముచేయఁబడినవి సునిర్లింగభాషయందును సాధారణముగ నన్నిపు[illegible]ణాములును బరివర్తనముచేయఁబడినయట్లు కాంబడుచున్నది ఈసందర్భమున నేయేపురాణము నేయేకవిచేఁ బరివర్తనము తెలుఁగునకుఁ గావింపఁబడియెనో వ్రాయుటయు మంచిపనియని తోఁచి వ్రాయుచున్నాను చిత్తగింతురుగాక

ఈపరివర్తనమునకు మొదట మార్గదర్శకులు కవిత్రయమువారే యని గట్టిగాఁ జెప్పఁదగు పంచమవేదం బనుబరఁగు భారతమును తెలుంగునకు వ్యాసి దారిఁజూపిరి, దాన సంస్కృతమునుండి తెలుఁగునకు వ్రాయుట ప్రారంభమయ్యె.

సం॥	కవి	పురాణము	అంకితము
1180	మడికి సింగన	బసవపురాణము	
1325	మారన	మార్కండేయపురాణము	నాగయగన్నమంత్రి
1340	ఎర్రాప్రగడ	నృసింహపురాణము	నృసింహస్వామికి
1400	పాల్కురికి సోమనాథుడు	1 భీమఖండము 2 కాశీఖండము } సాంగము	వీరభద్రారెడ్డికి అన్నయమంత్రికి
1400	తిరుగ రాజాకవి	నాగరఖండము	
1350	కమలనాభుడు	పద్మపురాణము	
1420	మడికి సింగన	పద్మపురాణము	కాటమనాయునకు
1490	పిల్లలమర్రి వీరభద్రుడు	నాగరపురాణము	
1600	వల్లభరాయ నరసింగకవి		
1180	నందిమల్లయ, నాగ సింగయ	వరాహపురాణము	నరసింహదేవరాయలకు
1500	వెన్నెలకంటిసూరన	విష్ణుపురాణము	రాచవేటిరెడ్డికి
1900	సీతారామసిద్ధాంతి		
1500	తిరుగమనంటి తిమ్మకవి	మత్స్యవామనపురాణములు	
1508	వెల్దయమంత్రి	వాయుపురాణము	దాసరి చినగంగయ్యకు
,,	తెనాలిరామకృష్ణకవి	గరుడపురాణము	
1530	పింగళిసూరన	గరుడపురాణము	
1550	ఎసిరాజు రామన్న	నాగరోత్తరము	
1800	పుట్టలరమ్మకుమారుడు		
1900	సోమనాథుడు	మూలసంహిత (సాంబము)	రామారెడ్డికి
,,	కోడూరి వేంకటాచలపతి	నరసింహస్వామిఖండము	మధురవాళిగరు ప్రభునకు
,,	పైగరమల్లె వేంకటరామకవి	బ్రహ్మోత్తరఖండము	శ్రీశైలునకు
1850	పోనాము వేంకటకవి	శ్రీకృష్ణజన్మఖండము	
1908	అల్లపాటి రామానుజకవి	కల్కిపురాణము	
,,	చుండూరి మేళేశ్వరకవి	కూర్మపురాణము	
1910	నమ్మంటి శేషాచలకవి	బ్రహ్మాండపురాణము	శ్రీవేంకటేశ్వరునకు
1928	,,	బ్రహ్మపురాణము	

ఇవికాక మహాపురాణములలోని తెలుగునకుఁగావలసినవి శివ, భవిష్యోత్తర, అగ్నిపురాణంబులును, స్కంద, బ్రహ్మవైవర్తంబులందుఁ గడమఁదినభాగంబులును నైయున్నవి తెలుఁగుకవితామతల్లి యీపురాణాజాంబులనేకాక యెన్నింటినో సంస్కృతగ్రంథములను తెలుఁగునకు దనపుత్త్రులచేఁ జేయించినది. ఇఁకను జేయించుచున్నది

మనవామనపురాణమును దెలుంగునకు లింగమగుంటమిక్కిలి యనుమహా కవి యొకరు పూర్వకాలమున వ్రాసిరికాని, యప్పుడు ముద్రణాదిసౌకర్యములులేక తాళపత్రములయందే వ్రాసికొనవలసియుండుటంబట్టి నశించినదని చెప్పవచ్చును ఇట్లు మఱియెన్ని పురాతనగ్రంథములు నంతరించెనో తెలుపఁజాలము

ప్రస్తుతము మనవామనపురాణమును దెనుఁగునకు వ్రాసినవారు నెల్లూరు మండలమున నాత్మకూరనుపట్టణమునకుఁ జేరిన చాపురాల్లపల్లి గ్రామనివాసియుఁ, బండితమహాకవియునగు బ్రహ్మశ్రీ రామావధుల కొండయ్యశాస్త్రులుగారు వీరి వంశావళి గ్రంథాదినిగాంచనగు వీరు బాల్యమునఁ గడుపురమున శ్రీ శేషాద్రి శర్మగారితోఁగూడ శ్రీమాన్ దాసాచార్యులుగారియొద్ద విద్యాభ్యాసముగావిం చి సాంసారికవ్యాసంగములకు లోనయి విద్యంజాలించి తమస్వగ్రామమునకుఁ బోయిరి వీరికి బాల్యమునుండి కవిత్వమునందు నభిరుచి యనియు నాకుఁ దెలిసినఁ వీరు యయాతినాటకమును నొకయక్షగానమును వ్రాసి దానిం దనశిష్యులకుఁజెప్పి పల్లెలలో వారిచే నాడించి మెప్పుగాంచిరనియు, నాసమయమున నీకవీంద్రుని మిత్రులగు శ్రీశేషాద్రిశర్మగారు "నెచ్చెలీ! నీకవితను గ్రంథముల వ్రాయుటయందు వినియోగింపుమా" యని ప్రోత్సహింపఁగా సహస్రకంఠ రామాయణమును బద్మపురాణాంబునుండి తెలుఁగుఁజేసి రనియు, నంతట నీవామనంబును బద్యకావ్యంబుగా వ్రాసిరనియు నాగురువర్యులును, నీమహాకవిమిత్రులును నగు శ్రీశేషాద్రి శర్మగారొకానొకసమయంబున సందర్భవశంబున దెలిపిరి నాయందు బాల్యంబునుండియు నీకవీంద్రునకుఁ బ్రీతియెండు ఈపురాణం బామూలాగ్రంబు శ్రవణంబొనరించి పురాణతీర్థపరీక్షోత్తీర్ణుఁడ నయియుండుటంజేసి న న్నీసమూలోచనంబు వ్రాయ నాదేశించిరి పెద్దలగువారియనుమతి నుల్లంఘింపఁజాలక సముద్రమున శేతము నెత్తినరీతి నిమ్మహాకార్యంబుఁ గావిం నే నల్పుండనయ్యును వారియాజ్ఞాప్రోత్సాహబలంబుగలవాఁడనై పూని వ్రాసితి నందలిదోసములను మన్నింతురని పిఱ్ఱులగు మిముం బ్రార్థించుటయే నా కుచితకార్యము తమింపఁ బ్రార్థితులు

ఇక నీవామనపురాణంబునందలి కవితాశైలి మిక్కిలి సరసమై హృదయంగమమై ద్రాక్షాపాకంబున నొప్పుచున్నయది దాని కుదాహరణంబుఁ జూపఁబూనిన గ్రంథమంతయుఁ జూపవలసివచ్చును పిష్టపేషణ మదలుచున్నాఁడ

భాషాంతరీకరణపద్ధతియుఁ బెద్దల ననుసరించుచుఁ బ్రాచీనపద్ధతిని వదలకయున్నది సంస్కృతగ్రంథమున ముద్రణమునంబడిన దోషంబులుండినను నీకవీశ్వరుండు వానినన్నింటని దనవిద్యాబలంబున సవరించుకొని తగినరీతిఁ దెలుఁగుఁగావించినవాఁడు అందందుఁ గొన్నిభాగంబుల నెత్తిచూపుట యుపోద్ఘాతము వ్రాయువానిలక్షణంబుగా నుండినను నాకార్యమును గ్రంథస్థగతిచే వదలితిని. ఎల్లయెడల సంస్కృతంబునందలి భావంబునకు నించుకేనియుఁ దీసిపోవకయున్నది

కవి యుండండుఁ బ్రాచీనులభిప్రాయంబులను గైకొనినాఁడు. కాని, యది దోషంబుగాఁ బరిగణింపఁ బడదు

(2)	10	సారహరంబ	డొరకచుట్టుకొన్న యుత్తరరామాయణము
(3)	21	సత్పక్షిబంధంబు	సప్తసంతానములలో మనుచరిత్ర కీనుకృతి
5)	3	వలికెడిది	భాగవతమున కీనుకృతి.
(125)	350	రంగిదభంగి	రంగదరాతిభంగ (దాశరథిశతకము)

గ్రంథమాత్రముచేతనే కవి చేతఁగాని వాఁడనరాదు గ్రంథగ్రంథము నెట్లు వ్రాసెనో యూహింపుఁడు మాటలా? చదువుపుఁ గింపుగానుండుపద్యములం గాంచుఁడు

82 పుట	నిందుఁగలపద్యములమనోహరత్వముంగాంచుఁడు
83 పుట	393—399
108—111పుట	యుద్ధవర్ణనము
114, 115	పద్యములఫక్కీని చిలకింపుఁడు
121, 184, 185,	నిందిలిశైలిని గనుంగొనుండు
246, 334	వివాహసంబంధములు సొంపు నింపుచున్నయవి

గ్రంథమ్ము దాహరింపఁబూనినఁ బుస్తకమునంతయుఁ జూపఁవలసివచ్చును అందఁ దచ్చుతప్పులు కానంబడుచున్నవి గ్రంథాభిమానులు రెండవముద్రణమునకుఁ బ్రోత్సహింతురేని యపుడు సవరింపఁబడుననుటలో నంతలేదు

మహాశయులారా! ఇట్టిగ్రంథములవ్రాయించి లోకంబునకును భాషకును ఋణంబుగలిగించినవారిని కీర్తింపఁగను శ్రీకొండయ్యశాస్త్రులుగారు గావించిన లోకోపకృతి యెన్నుటకు సాధ్యముకాదు వీరిట్లే సుతతియొడ్డియేనిపురాణమును దెలుంగునకు వ్రాయుచు నీత్రిలింగదేశజనులకును నాంధ్రులకును దోడ్పడి భాషను బోషించుచు శాశ్వతారోగ్యవంతులై చిరకాలము వీరసిల్లుదురుగాక యని కోరుచు నాలేఖనికి సెలవువేఁడుచున్నాఁడను

"శ్లో పుంసః స్వరూపపరిచర్యన మేవ కార్యం
తజ్జన్మభూమిగుణదోషకథావృథైవ
పరాన్నకరోత్థ మభినందతి కో విషంవా
కో వా న పద్మ మభినందతి పంకజాతమ్"

ఇట్లు, విన్నవించు, విద్వజ్జనవిధేయుఁడు,
కావ్యపురాణతీర్థ విద్వాన్
జనమంచి వేంకట సుబ్రహ్మణ్యశర్మ,
తెలుఁగుపండితుఁడు మునిసిపల్ హైస్కూలు.

కడప,
15-3-1929
ఏభవ ఫాల్గుణ శుద్ధపంచమి

ఇటీవల తోడుపడినవాసు.

పోషకులశేషము

మ-రా-శ్రీ, వీరేచెర్ల జగన్నాథశ్రేష్ఠి, గోకులపల్లె

క ఘనవీరేచర్లాన్వయ, మునఁబుట్టి జనోపకారమునఁ శౌర్యమునం
చనరు జగన్నాథ,శ్రేష్ఠిని- గాచుచు రంతతంబు శ్రీకుఁడు వేర్మిన్

మ-రా-శ్రీ, తోఁట చలమారెడ్డిగారు, చాపురాల్లంక లే

క వినుతంబగుతోఁటకులం, బునఁగల్గి విశిష్టమార్గమునఁదేజవునం
బొనరినచలమారెడ్డిని, ఎనజదళాక్షుండునై న శ్రీవామనుఁడెల్లన్

మ రా-శ్రీ, కాహారు నాగిరెడ్డిగారు, అనంతసాగరం, నెల్లూరుజిల్లా

క కాహారువంశమున సు, శ్లోకులు మెచ్చుంగఁ బొడమి శ్రీసొంపుగుల్కం
గాఁగొన్ననాగిరెడ్డని, శ్రీకమలానాథుఁ డేలుఁగాజెలఁగెడిఁ గరుణన్

మ-రా-శ్రీ, నాగిరెడ్డి వెంకిరెడ్డిగారు, కలువాయి, నెల్లూసుజిల్లా

చ విలసితనాగిరెడ్డి సమధిక్యఖ్యవాన్వయమందు నీప్తితో
గలిగి రమావిలాసమున శ్రీగ్రాలుచు భూసురదేవభక్తితో
జెలఁగుచు శౌర్యధైర్యములఁగాజెన్నువహించిననాగిరెడ్డినిన్
జలజదళాక్షుఁడైనహరి శ్రీహస్తాబ్జిలిఁ బ్రేమచెలంగఁ గావుతన్

క తనయూరఁ దమినిఁ జరిగిన ఘనవిచ్ఛిత్తిభకుఁడగినకార్యసహాయం
బునుఁజేసి కీర్తిఁగాంచెను, జనులంచఱు సైయటంచుఁ జాల సుతింపన్

క పరరూపాయల నచ్చుకుఁ, బరిలం బగుభక్తి బుద్ధిఁ వారల నోసగెన్
బదివెక్కుల నీసుజనుఁడు, విదితం బగుగౌరవమున శ్రీవెలయుహరిదయన్

మ-రా-శ్రీ, శింగమల కొండారెడ్డిగారు, వోబుళాం, కడపజిల్లా

క శింగమల వంశమందును, రంగార జనించి కీర్తి రాణించి తమిన్
బొంగెడికొండారెడ్డి నభంగదియన్ రామముఁ డెలు శ్రీసుధాస్థలిఁబ్రోచున్

బ్రహ్మశ్రీ, విశ్వనాథ శ్రీనివాసయ్యగారు, ఆత్మకూరు, నెల్లూరుజిల్లా.

ఆ కరమవిశ్వనాథ శ్రీవంశోదీపకుఁడునై
వెలయు శ్రీనివాస శ్రీవిప్రనాథుఁ

గరుణతోడనేలుఁ గమలాక్షుఁ డెపుడు
సంతసమున ధాత్రి సంతతంబు

మ-రా-శ్రీ, చింతంరెడ్డి సుబ్బారెడ్డిగారు, రంగంపల్లి, కడపజిల్లా

క ఘనచింతంరెడ్డికులంబునఁ గల్గి జనోప కారమునఁ శాంతమునఁ
బొనరెడ్డి సుబ్బారెడ్డిని, మనసారఁగఁ బ్రోచుఁగాత మానాథుఁ డిలఁ


మ-రా-శ్రీ, మడకల మారారెడ్డిగారు, మలినేనిపట్టణము, కడపజిల్లా

క లిలోన వెలయుమడకల, కులపుండమునఁ బుట్టిమేటి గుణములవలనఁ
బొలఁగిన మారారెడ్డిని, జలజాక్షుం డెనశౌరి సంతత మేలున్

చందాదారులశేషము

మ-రా-శ్రీ, అన్నపురెడ్డి వోబుళరెడ్డిగారు, గ్రామమేజర్‌స్థిటు, పొంగూరు
కాళిదాసు వెంకటసుబ్బయ్యగారు, నెరజనంపాడు
నూన్నూరి వెంకటకృష్ణయ్య, గోగులపల్లె
చల్లా వెంకటరెడ్డిగారు, పాతాళ్లపల్లె
పన్నా వెంకటరెడ్డిగారు, చాపరాళ్లపల్లె
చౌడూరు చిన్నయ్యగారు, పోస్టుమాస్టరు, బంగమిట్ట, కడపజిల్లా.
రామావధుల లక్ష్మీనరసయ్యగారు, కోటపాడు, కడపజిల్లా
చింతంరెడ్డి సుబ్బారెడ్డిగారు చిట్వేల్లె, కడపజిల్లా
రామావధుల గోవిందయ్య, నగరిపాడు, కడపజిల్లా
వధుల సుబ్బనరసయ్యగారు, బుక్కాయపల్లె, కడపజిల్లా
చవనా పెంచలయ్యగారు ,, ,,

శ్రీ రస్తు.



శ్రీ కొనుఁగు వామనపు రాణమునకు సహాయమొనర్చిన పుణ్యజనులగు
ఉద్ధారక, నిర్వాహక, పోషక చందాదారులనాముంబు లిందుఁ
గ్రిందఁ బేర్కొనంబడుచున్నవి.

ఉద్ధారకులు.

మ-రా-రా శ్రీ ; అల్లంపాటి పోలిరెడ్డిగారు, మంగుపల్లె, నెల్లూరుజిల్లా

సీ శ్రీకరనిజకీర్తి శిష్టలతాంకూర మమరవృతుఁంచెల్ల నల్లుకొనఁగ
వరనిజదానజి వన మనుపమకంథి పూరణప్రావీణ్య భూతి నలర
సంతతనిజగుణ సరసవుచ్చముదీప్తి శ్రీపతితోఁ బేరి చిందులాడ
నిజదైవగురుభక్తి నిర్మలమణిహార మలవాణిపీఠపై నమరి వెల్ల
తే నాస్తివారధైకదతుండు నర్థిబృంద, చాతకాభ్రోపముండును సద్యవాక్యఁ
డనఘుఁడును సర్వభూతహి తాత్ముఁ డైన, పోలిరెడ్డిని శ్రీహరి ప్రోచుఁగాత

క ఖేటులు మెచ్చుఁగ నల్లం, పాటికులంబెల్ల వెలుఁగఁ బ్రభవించి ప్రజా
కోటులు మెచ్చ ధరిత్రి, వాటిల్లెనుఁ గడలజయము వరుసం బ్రాకెఁ

చ. అనిశము బీదసాదలను నాదట నేలుచుఁ బండితాదృతిం
దనరుచు శాంతభావమునఁ దద్దనటించుచుఁ బుణ్యలిఖ్యసే
వనమునఁ బుణ్యగాత్రుఁడయి భర్గునిఁ గొల్చుచు భక్తి నుండి శ్రే
ష్ఠను సురవిప్రకార్యరతి నాఁ థారుణిరాటిలు నాఘనుం డొగిఁ

సీ ఒకతతి సీఘనుఁ డుత్సాహ మేపారఁ బలికెను ననుఁగాంచిభక్తి నీవు
కొనిఁగించినట్టి వా మనవురాణం బొగి నవనిపై శాశ్వతఁ మై చెలంగ
ముద్రించుటకుఁ బుణ్య పురుషులకడ శక్తి కొలఁది ధనంబునుగార్చుకొనుము
చాలనివి త్తంబు సమకూరఁ జేసెదఁ జింతింపవలదు నీ చిత్తసీమ
ఆ ననుచు రెండునూఱు లగు ధనంబునుఁ బ్రోగు
చేసి యిచ్చి కీర్తిఁ జెంచె నిట్టి
పురుషునకును శివుఁడు బుధులెన్నఁ గైలాస
గణ్యవాస మిచ్చి కాచుఁగాత

మ-రా-రా-శ్రీ, కలిసెట్టి వెంకట భూట్లుగారు, చుంచులూరు

సీ శ్రీమించు కలిసెట్టి శిష్టవంశంబందు జనియించి దీప్తితోఁ జాలవెలిఁగి
వెంకటభూట్లనుఁ వేరుతో రాజిల్లి ధైర్యసాహసములఁ దద్దనలరి
వైద్యగణంబుల ఖ్యాసిల్లి సురవిప్రపూజాపరుండనై పుణ్యతీర్థ
ముల మున్గి గతపాపములఁ నలరారుచుఁ దమి బీదలకు నెల్లఁధనమొసంగి
తే జ్ఞానియై ముక్తికన్యతో గాఢకేళిఁ, దేలి సంసారవార్ధిని దీప్తిదాటి
పెద్దలనుఁగన్న భక్తితో విస్తరిల్లె, నార సీఘనునెన్న శక్యంబె ధరణి.

క పదిపదుల సంఖ్యధనమును, సదయుండై యచ్చుఁ గార్పస్వయముగ నొసఁగె
బడిల మగుమోక్షపదమును, ముదమున నిడుఁ జక్రి యట్టిపుణ్యాత్మునకున్

మ-రా-రా-శ్రీ, గ్రంధే చెన్నయ్య శ్రేష్ఠిగారు, నాయునిపల్లె

సీ శ్రీసతీకరుణతో నెన్నుమీఁ తెనఁటన్న వాక్సమక్కారంబు వలన వెల్లు
విజయాభిరాముఁడై విజ్ఞుఁడీఁగెనఁటన్నఁ బరహితవృత్తితోఁ బ్రజ్వరిల్లు
ధీగణ్యబుద్ధితో వేదరిల్లెనఁటన్నఁ బుణ్యకార్యాసక్తిఁబొలుపు మీఱు
సత్కర్మపాలనసారజ్ఞుఁడు నఁటన్న సాధుసంగతితోడఁ జాల నలరు
తే ధర్మమార్గప్రవిష్టుఁడై తనరె నన్న, నిత్యశాంతమ్మువలనను నెగడసాఁగె
నాఁడ! గ్రంధేకులాబ్ధిశశాంకుఁడైన, చెన్నయ్యశ్రేష్ఠి భువి నిట్టిచెలఁగెఁదమిని

క ఈసుజనునకునుఁ దమ్ముఁడు, నై సోమయసెట్టి భూసురామరసేవో
ద్భాసితుఁ డచ్యుతపదయుగ, శాసక్తస్వాంతుఁ డగుచు నలరును కీర్తిన్
క అచ్చునకై శతరూప్యము, లిచ్చిరి సమకూర్చి భక్తి నీయుఁడు వీరిన్
ముచ్చట లూరం గాచును, సచ్చరితులు మెచ్చుచుండ నిట్లాస్థలిలోనన్.

మ-రా-రా-శ్రీ, గోపవరం గోపాలరెడ్డిగారు, గోపవరము, కడపజిల్లా

సీ శ్రీగోపవరగోత్రసింధుచంద్రుండు నై పృథివీశశక్తితోనెసఁగి తమిని
సాధుపోషణమున సంతతయాచకవాంఛాప్రదాసక్తివలన మిగిలి
సజ్జనగోష్ఠితో సతతంబు భాసిల్లి కవులసంతుష్టులఁగా నొనర్చి
వాక్సమక్కారంబువలన ధైర్యంబునఁ బ్రబలవిక్రమమున సొబగుఁగాంచి
ఆ పరులగర్వ మడఁచి భక్తి నిర్జరవిప్ర, కార్య కరణదీక్షఁ గ్రాలి కీర్తిఁ
గామరుచి గలునట్టి గోపాలరెడ్డిని, బ్రోచు రామచంద్రభూపుఁ డెలమి.

తే. వామనపురాణ మిల నచ్చు పడుటకొఱకు
భూనముగను విత్త మొనఁగూర్చి గణ్యులెన్న

నిచ్చె నీపుణ్యాలోకి నీశ్వరుండు
కడిమి సుఖభోగముల నిచ్చి కాచుఁ గాత

మ-రా-రా-శ్రీ, కీర్తిశేషులగు అల్లంపాటి పెంచలరెడ్డిగారు,
ముంగుపల్లె, నెల్లూరుజిల్లా

ఉ వంచనలేనివాఁడును విభాసితుఁ డుల్లము పాటివంశజుం
డంచితవిత్తశాలియు మహామతియుం గురుభోగవంతుఁడుగా
మించిన కీర్తిశేషమున మేదినిపై విలసిల్లువాఁడు నా
పెంచలరెడ్డిఁ బ్రోచు హరిప్రీతిని నాత్మపదంబునం దొగిన్

నిర్వాహకులు.

బ్రహ్మశ్రీ, లోకా పెంచల సుబ్బయ్యగారు, సోమశిల, నెల్లూరుజిల్లా

సీ అనిశమ్ము శాంతమ్ము వినయమ్ము రాజిల్లఁ బొల్చారు నేవానిబుద్ధిసీమ
సకలభూతకృపాలతాంకూరరస్నంబు భాసిల్లు నెవ్వాని భావసీమ
దాతృత్వదానాదిధర్మసద్గుణములఁ జెన్నారు నేవానిచిత్తసీమ
వరదైనగురుమునిపదభక్తిఁ నెపు డాలవాలమౌ నేవానిస్వాంతసీమ
తే యట్టి సుజనుఁడు లోకాన్వయార్ణవాబ్జుఁ
డైనపెనుశిలసుబ్బయ్యనృపవరాజ
పుత్రికాలోలుఁ డైనట్టి పురహరుండు
కరుణ సుఖభోగముల నిచ్చి కాచు గాత.

క. తనధనము నచ్చుగొఱకై, ఘనముగ నిడి కీర్తితోడఁ గాశ్యపిలోనం
దనరారె నీనరోత్తము, మనసార నుమేశ్వరుండు మాటికి నేలున్

మ-రా-రా-శ్రీ, చల్లా చెంచుసాపిరెడ్డిగారు, రాపూరు చెంచువోబళరెడ్డిగారు,
చంద్రపల్లె, కడపజిల్లా.

సీ. పరఁగఁ జల్లాన్వయప్రభవుండు భూసుర భక్తుండుఁ బరహితపరుఁడు మనుజ
పతిమాన్యుఁడౌఁ జెంచుసాపిరెడ్డిని దమిఁ బాలించు శ్రీరామభద్రుఁ డెలమి
శ్రీకరచరితుండు శిష్టగుణాఢ్యుండు రాపూరుకులజుఁడై రహిఁ జెలంగు
చెంచు వోబళరెడ్డి మించినకరుణతో నలరినవాఁడు నై యభవ్యుఁ డేలు
ఆ వేడ్క నచ్చునకును విస్తృతభక్తితో
నైజధనము నిడిరి నాల్గుదులుఁ

గానఁ బుణ్యలోకగతియునుఁ గీర్తియు
వీరి కొనరుచుండు ధ విష్ణుదయను.

వ-రా-రా-శ్రీ, బిజివేముల రామిరెడ్డిగారు, ఆ చెన్నారెడ్డిగారు,
చవుటపల్లె, కడపజిల్లా

సీ శ్రీబిజివేముల శ్రేష్ఠవంశంబునఁ బిచ్చిరెడ్డి జనించె ధ విశ్వమందు
నాపుణ్యధనునకు ధ ననఘాత్ము లగురామిరెడ్డి చెన్నారెడ్డి ధ ప్రీతి గుల్కఁ
బుత్రులై వితరణ బుద్ధిభావంబుల నలరారి పుణ్యకార్యప్రవర్త
నంబున యశమున ధ నల్దిక్కులందునఁ గడిమి శోభిల్లి యీగ్రంథముద్ర
తే ణార్థమై రెండుపదులసంఖ్యనుఁ జెలంగు
విత్తమును నిచ్చిరటుకాన ధ వీరిఁ జక్రి
కరుణఁ చిగురొత్తుచుండఁగాఁ ధ గాచు సర్వ
విబుధు లరుగుదెంచుండ నీ ధ విశ్వమందు

మ-రా-శ్రీ, చిట్లూరు రాచయ్యశ్రేష్ఠిగారు, మంగుపల్లె, నెల్లూరుజిల్లా.

తే కొమరు మిగిలిన చిట్లూరు ధ కులమునందు
వేంకటశ్రేష్ఠి జన్మించి ధ విపులకీర్తిఁ
జెలఁగె నతనికి రాచయశ్రేష్ఠి పుత్రుఁ
డగుచు ధరఁబుట్టి దీప్తితో ధ నలరి యతఁడు.

తే కాశిమొదలగుచున్నట్టి ధ గణ్యపుణ్య, తీర్థములనెల్ల సేవించి ధ కెంపుతోడ
దానము లొనర్చి నిజవంశధర్మవృత్తిఁ, బరఁగి శాంతస్వభావంబుభాసిలంగ
నీ సుకవితఁజెంగిణిఁబోలి ధ మోముఁ బినాకిని తనరుఁ; దదుత్తరతీరమందు
నభ్రపుఁడా సోమేశుఁ ధ డలరును; నట ధర్మసత్రంబుఁ గట్టించి ధ శ్రద్ధతోడఁ
గరకంఠితికుణాళ్ల ధ కాలంబులోఁ బ్రలివల్సరఁబున బంధువర్గమునకు
నన్యులకునుఁ దమి ధ నన్నదాన మొనర్చి పొరిఁగీర్తి నలరు నీపుణ్యపురుషుఁ
ఆ డిచ్చ నచ్చొఆకు ధ నేబదిసంఖ్యతో, నలరుచుండు ధనము ధ నధికభక్తిఁ
గాన శంకరుండు ధ కళ్యాణములనెల్లఁ, గరుణ నితని కిచ్చి ధ కాచుఁగాత

మ-రా-రా-శ్రీ, రామిరెడ్డి వోబుళ్లకొండారెడ్డిగారు,
కదిరినాయనిపల్లె, నెల్లూరుజిల్లా

కం ఇలఁ జెలఁగుజనులు పలుదెఱఁగులఁ బేర్కొన రామిరెడ్డి ధ సోత్రం బందు
జ్జ్వలగుణగణమణియై యొ, బుళ్లకొండారెడ్డి పుట్టి ధ పొంగారురుచిన్.

చ ధరణిని బాలచంద్రుగలిఁ । దద్దయుఁ బెంపును జెంది కీర్తితోఁ
బరఁగుచు శాంతచిత్తమున । బ్రాహ్మణులన్ సురల న్భజించుచున్
నిరతమ్ము బుణ్యకార్యముల । నేర్పునఁ జేయుచు నుండునట్టి య
ప్పురుషుని మామనోహరుఁడు । పూర్ణదయారసదృష్టి నేలుతన్

మ-రా-శ్రీ, రాచపల్లె నాగిరెడ్డిగారు, కుంటనెల్లిపాడు, నెల్లూరుజిల్లా

చ అవనిని రాచపల్లెకులతిమం దురుదీప్తిని గంగిరెడ్డి భూ
ధవులు నుతింపఁ బుట్టి బహు । ధార్మికవృత్తిని ప్రజ్ఞచేతా
నివహముల న్భజించుచును । నిత్యము బీదలఁ గాచునట్టి మా
నవునకు నాగిరెడ్డి యను । నర్మిలిపుత్రుఁడు కల్గి సొంపునన్
ఆ. పెరిగి పాధువృత్తిఁ । జెలయుచు శాంతభా
వమ్ముతోడ మిగుల । వఱలునట్టి
పురుషవరుని రామ । భూపాలచంద్రుండు
రాచు సుతులధనముఁ । గడిమి నొసఁగి

మ-రా-శ్రీ, కీర్తిశేషులగు దరిశి వెంకటసుబ్బయ్యగారు, నెల్లూరు

క ఘనుఁడు యశోశేషుండును,
జనమాన్యుఁడు దరిశి వంశ । సంభవుఁడు దయా
ధనుఁడౌ వేంకటసుబ్బ
య్యనుఁ బ్రోచును ముక్తి నొసఁగి । యచ్యుతుఁడు దయన్

మ-రా-శ్రీ, బుట్ట వెంకటరామిరెడ్డిగారు, రామిరెడ్డిపాడు, నెల్లూరుజిల్లా

ఉ పొంకముమీఱ రాజిలెడి । బుట్టి కులంబునఁ బుట్టి దీప్తి నే
ర్పాంకునిరీతి భాసిలుచు । నార్యధరామరదేవభక్తితో
శంక యొకింతలేని దగు । స్వాంతమునం దనరారువాఁడు నా
వేంకట రామిరెడ్డికిని । విశ్వవిభుం డొనఁగూర్చుభద్రముల్

మ-రా-శ్రీ, పాతపాటి వరసారెడ్డిగారు, వరికుంటపాడు, నెల్లూరుజిల్లా.

క. వరపాతపాటికులజుఁడు, సరసుఁడు భూదేవదేవ । చయభక్తుండౌ
వరసారెడ్డిని శ్రీహరి, కరుణ న్గాపాడు ధాత్రిఁ । గరుణామతితోన్

మ-రా-శ్రీ, తోఁట సుబ్బయ్యగారు, కుల్లూరు, నెల్లూరుజిల్లా.

ఉ శ్రీకరతోఁటవంశవర ! సింధుశశాంకుఁడు శౌర్యవంతుఁ డ
స్తోకయశోవిలాసుఁడును ! దుర్జనదూరుఁడు వైద్యగణ్యుఁడుం
బ్రాకటదైవభక్తుఁడును ! బంధురతుండుఁ గవీశ్వరుండు సు
శ్లోకుఁడు ధర్మశాలి యగు ! సుబ్బయ నేలును రాముఁ డెప్పుడున్

మ-రా-శ్రీ, మానుగుంట చిన్నచెంచయ్యగారు, కొత్తపల్లె, నెల్లూరుజిల్లా

చ మనుజశశాంకుఁడై సకల ! మానవకోటిహితుండు శాంతుఁడున్
వినయవివేకశీలుఁడును ! విప్రబుధామరపూగభక్తుఁడున్
ఘనుఁడును మానుగుంటకుల ! కంధిశశాంకుఁడుఁ జిన్నచెంచయా
ఖ్యనుఁ జెలువొందుసజ్జనునిఁ ! గంజదళాక్షుఁడు బ్రోచు నిత్యమున్,

మ-రా-శ్రీ, పున్నపుకేశవయ్యగారు, నెల్లూరుజిల్లా

ఉ పున్నపుగోత్రజుండు బుధ ! పుంగవపాదయుగార్చనాపరుం
డున్నతకీర్తిశాలియు గు ! ణోత్తరుఁ డచ్యుతభక్తియుక్తుఁడున్
సన్నుతమార్గుఁడున్ సతత ! సత్యరతుం డగుకేశవాఖ్యునా
పన్నశరణ్యుఁ జైనహరి ! భావము రంజిలఁ బ్రోచు ధాత్రిపై

మ-రా-శ్రీ, పాలోకువేంకటరాయలుగారు, గోగులపల్లె, నెల్లూరుజిల్లా.

ఉ దాతయు మిత్రకార్యహిత ! తత్పరుఁ డార్యగణార్చనుండుఁ బా
లోకులప్రదీపకుఁడు ! భూరియశోండును శేషయాత్మజుం
డాతతధైర్యశక్తి నల ! రారిన వేంకటరాయనిం దమిన్
శ్రీతరుణీమనోహరుఁడు ! చిత్తము రంజిల నేలు భూస్థలిన్

క రెండగుపదులధనంబును, దండిమతు ల్సెలఁగ నిడిరి ! తమి నచ్చునకై
చండాంశుకులజాఁ డగురా, ముం డొసఁగుశుభమ్ము నిత్య ! మును వీరికిలన్

పోషకులు.

మ-రా-శ్రీ, కాళిదాసుసుబ్బాశాస్త్రిగారు, నెల్లూరు.

క వరకాళిదాసకులజుఁడు, గురుధర్మాయనుఁడు శాస్త్ర ! కోవిదుఁడు దయా
పరుఁడౌ సుబ్బాశాస్త్రిని, సరసీరుహనేత్రుఁ జేలు ! హృత్సరిలోనన్

మ-రా-శ్రీ, రామావధుల నారాయణయ్యగారు, ఎప్పిరాలగ్రామము, కడపజిల్లా

క శ్రీరామావధులకుల, వారిధిసోముండు ధీరభావాన్వితుఁడౌ
నారాయణయ్య నేలు న, పారదయాదృష్టి శౌరి ప్రత్యవమందున్

మ-రా-శ్రీ, కంచి సుబ్బయ్యశ్రేష్ఠిగారు, చాపురాళ్లపల్లి, నెల్లూరుజిల్లా

క. భువనకంచివంశజాతుఁడు, మనుజశ్రేష్ఠుండు ధైర్య మహితుండు యశో
ధనుఁడగుసుబ్బయ్యశ్రే, ష్ఠినిఁ గాచును జక్రపాణి చిత్తం బలరన్

మ-రా-శ్రీ, ముకుకూటి కొండారెడ్డిగారు

క ముకుకూటిగోత్రజాతుఁడు, బరహితకార్యుండు ఎంచుపరివృతుఁడు గుణా
కరుఁ డగుకొండారెడ్డిని, పరసిదభవజనకుఁ డేలు సంత్రప మలరన్

మ-రా-శ్రీ, సన్నపురెడ్డి రామిరెడ్డిగారు.

క సన్నపురెడ్డికులంబున, జెన్నలరం బుట్టి పెరిగి కీర్తిపైఁ గీర్తిం
గన్నట్టి రామిరెడ్డిని, వెన్నెలదొరబావమఱిది వేడుకఁ గాచున్

మ-రా-శ్రీ, పెద్దిసెట్టి చలమయ్యగారు.

క. కరివరదచరణసేవా, పరచిత్తుఁడుఁ బెద్దిసెట్టి వంశజుఁడుఁ గృపా
పరుఁడగుచలమయ్యను శ్రీ, ధరుఁ డోముతె సంతతంబుఁ దయదళుకొత్తన్.

మ-రా-శ్రీ, మద్దిసెట్టి కొండయ్యగారు

తే మద్దిసెట్టికులంబందు మాన్యులెన్నఁ
బుట్టిపెంపొంది కీర్తితో భువినిఁ గ్రాలు
కొండయశ్రేష్ఠి ననిశముఁ గువలయమున
జానకీనాథుఁ డేలును మానితదయ

కీర్తిశేషుఁడగు కంచి రామయ్యగారు.

ఆ కంచివంశమందు ఘనులెన్నజన్మించి, మంచివాఁడటంచు మనుజులనఁగ
బొనరి కీర్తిశేష మునుసున్న రామయ్య, నచ్యుతుండుకాచు నాదరమున.

మ-రా-శ్రీ, గుట్టపల్లె నరసప్పనాయుఁడుగారు, ఏకరపాడు.

క. ధర గుట్టపల్లె కులజుఁడు, పరసుఁడు బంధుప్రియుండు సాధుహృదయుఁడౌ
నరసపనాయుని రాముఁడు, నిరతముఁ గాపాడుఁ బెర్మి నెగడుచు నుండన్.

మ-రా-శ్రీ, కోటి గంగిసెట్టిగారు, గోగులపల్లి, నెల్లూరుజిల్లా.

ఆ కోటవంశజుండు । గుణశాలియును దయా
పరుఁడు సత్యరతుఁడు । బంధుహితుఁడు
విప్రదేవభక్తి । విలసితుఁడౌ గంగి
సెట్టిఁ గాచు నెపుడు । శ్రీధరుండు

మ-రా-శ్రీ, తోఁట చిన్నసుబ్బయ్యగారు, గోగులపల్లి, నెల్లూరుజిల్లా

ఆ. తోఁటవంశమందు । వాటిల్లు వన్నెతో, గలిగి వెలిగి కీర్తిఁ । గ్రాలు చిన్న
సుబ్బయాభిధాన । సుజనుని గోపాల, బాలుఁ డేలుఁ భేర్మి । పరిధవిల్ల

మ-రా-శ్రీ, సుసర్ల అంకయ్యగారు

క శంకారహితుం డపగత, సంకటుఁడు సుసర్లవంశ । సంజాతుండౌ
నంకయ్యనుఁ గమలేశుఁడు, పొంకమునన్ ధాత్రిమీఁదఁ । బ్రోచుచు నుండున్.

మ-రా-శ్రీ, చందలూరి కేశవయ్యగారు

క ఘనచందిలూరివంశం, బునఁ బుట్టి విశిష్టమూర్తి । మున వేడుకతోఁ
దనరారు కేశవయ్యను, వసుధోదరుఁడైన చక్రి । బాగుగ నేలున్

మ-రా-శ్రీ, యిరుకుమాటి కొండప్పశ్రేష్ఠిగారు

క పండితజనరంజకవా, క్ష్మండనుఁడాఢ్యుండు నికుకు । మూటి కులజుఁడౌ
గొండప్పశ్రేష్ఠిని వరి, దండిమతిం గ్రాలి మిగుల । ధరఁ గాపాడున్

మ-రా-శ్రీ, పర్ణా బుడ్డయ్యగారు

క. వరపర్ణావంశంబున, గురుకాంతి జనించి మించి । కూరిమిఁ బ్రజలం
గరిమనుఁ గను బుడ్డయ్యను, బరమాత్ముం డైనరామ । భద్రుం డేలున్

మ-రా-శ్రీ, కంచె పుల్లయ్యగారు, కొత్తపల్లి, నెల్లూరుజిల్లా.

క. వినయమ్మున శాంతమ్మునఁ, గనికరమున సాహసమున । ఘనలను మిగులన్
దనరిన కంచే పుల్ల, య్యనుఁ గాచును మాసలీకుఁ । డతిమోదమునన్.

మ-రా-శ్రీ, దూబిసెట్టి నాగయ్యగారు.

క. ఘనదూబిసెట్టి కులమున, జనియించి సుశీలవృత్తి । చాతుర్యములం
గొనకారిన నాగయ్యను, మనసారఁగ నేలుఁ ధాత్రి । మాసలి కరుణన్.

మ-రా-శ్రీ, కాసా సూరప రెడ్డిగారు, అగ్రహారము, నెల్లూరుజిల్లా.

జనితము నైనమార్గమున కసంభవ మొందెను మూఁడుధారలున్ 124

క నారద! యాధారలలోఁ, దారాపథమం దొకండు కతగ భాసిల్లెఁ
ధార యొకటి పృథివీస్థలిఁ, బేరను రాఁ జూచి మదినిఁ బడిముడిపడుచున్.

ఆ. తేపమె ధనముఁగాఁగఁ కదనరాదు నత్రినందనుని గ్రహించె దాని కనతనివలనఁ

గలిగె శంక రాంశ కలితుఁ డై దుర్వాసుఁ, డనెడు మానినాథుఁ డతులశ క్తి
తే పరఁగ మూఁడవధార కపాలమందుఁ, బడియెఁ బ్రావృషినంబుర పటల మెలమి
వడిని గర్జించుచున్నట్టి పగిది నెవని, నిలనుఁ దాళిఫలక్రియ నివుఁ డై కూల్తు.

మ అని గర్జించుచుఁ దత్కపాలమున నుగ్రద్దీప్తితో నందకుం
డనువాఁ డస్మతనుత్రచాపధరుఁ డై యత్యంత తారుణ్యుఁ డై
ఘుననీలాసితగాత్రుఁ డై కలిగె నుత్కంఠ న్వి బృంభించుచుం
దనదేహచ్ఛవి దిక్కులందు గడిమిం దళ్కొత్తి దీపింపఁగాన్. 128

సీ ఆయెడ నారాయణాత్మజుఁ డగునరుఁ గాంచి హరుం డాడెఁ గార్య మొప్ప
నోనరవర! వారిజోద్భవుఁడును దుష్టవాక్యుఁడు రవిశతప్రతిభుఁ డైన
సీనరుఁ బడగొట్టుమనవుఁ డాపురుషుఁ డాద్యము సుప్రసిద్ధ మైయజగవాఖ్య
నలరువిల్లునుఁ దాల్చి యయుతయుగాణీరములతోడ నినిఁ జేయ మోహరించెఁ
ఆ గడిమి బ్రహ్మసుతుఁడు గర్వంబుతోఁ బోరఁ, బ్రతిఘటించె వారు బలిమి వేయిఁ
దివ్యవత్సరములు ధృష్టశ కిమై పోరి, రంత హరుఁడు నలువ కనియె నిట్లు
వ పరమేష్ఠీ! పరమాద్భుతకర్తఁ డగునానరుఁడు దురమున నీనరుని వేడి కోలల
నొప్పించి త్రోసినఁ బడి పరాజితుఁడయ్యె ననిచెప్ప నామాటవిని యతఁడు
నవ్వి, గిరిశా! త్వదీయమదీయపురుషు లీజన్మమునఁ బరాజితులుకా రని నుడు
వుచు నిజాంశజుం డగునరుని సూర్యునియం దంతర్హితునిఁజేసె నంత హరుఁడు
తననరుని ధర్మపుత్రుఁ డగునరునియం దైక్యముఁజేసె ఇట్లు బ్రహ్మేశులకు వివా
దంబు కలిగి నివర్తించె నని చెప్పి వెండియుఁ బులస్త్యుఁ డిట్లనియె 130

క నారద! వాస్తలంబున, ఘోరం బగుపునుక హరుఁడు కొని బహళించితా
భారాకులేంద్రియంబుల, వారినిసంతాప మొదవి వర్తింపంగాన్ 131

బ్రహ్మహత్యపీడితుఁ డై శివుఁడు తెరుగుట.

తే. నలుపుకాటుకగుమిచవినలిఁ జెలంగ, రక్తమూర్ధజ యయి మహారౌద్రభంగి
బ్రహ్మహత్యవాంతికభాగమందు, వచ్చినిలిచినఁ గనుఁగొని భర్గుఁ డనియె
క. వికరాలిని నీవెవతెవా, వికటిగతిన్ రాఁ బనేమి వివరింపు మనన్
వికవిక నవ్వుచుఁ బలికెను, సకలేశునితోడ నదియు సంయమిచంద్రా! 133

తే. బ్రహ్మహత్యను నేఁబర బ్రహ్మరూప
వచ్చితి నటంచు వాక్రుచ్చి వడిగ నతని
కాయమందుఁ బ్రవేశించెఁ గడఁగి దాన
గర్వితుఁడు నయి హరుఁ డంతఁ గలఁతమిగుల 134

తే బదరికాశ్రమభూమికిఁ బరమభక్తి
నరిగి నారాయణుని నరు నచటఁ గాంచి

జాలకయొ చింతచేఁ గుంది । సత్వరముగ
యమునలోఁ గ్రుంకఁ బోయిన । నదియు వెఱచి. 135

చ జలరహితస్థితి న్వఱలె । శంకకుఁ డంతటఁ బ్లక్షజాసరి
జ్జలమున స్నాతుఁ డౌటకునుఁ । బయ్యనఁ బోవ నిరస్తనీర మై
పొలిసినఁ గాంచి సిగ్గుపడి । పుష్కరమాగధసైంధవాటవీ
స్థలమున సంచరించి విగ । తశ్రమ ముఁ డై వఱి మౌనినాయకా 135

క నిమిషారణ్యస్థలికిం, గ్రమమున ధర్మాటవికిని । రయమునఁ జని తత్,
ద్విమలాంభస్సుల మునిఁగినఁ, దెమలక యా బ్రహ్మహత్య । తిరముగ నుంటన్

తే దేవగృహములను బవిత్ర । దివ్యనదులఁ
దీర్థముల నాశ్రమంబులఁ । దిరిగి మునిఁగి
పరమయోగంబుతోఁ నున్నఁ । బరుని నడివ
దలియుఁ జనకుండె నత్యంత । దారుణముగ. 138

ఉ పిమ్మట గట్టువిల్తుఁ డతి । భీతుఁడు నై కురుజాంగలమ్ము నొ
క్కుమ్మడిఁ జేరి చక్రధరు । నుజ్వలపత్రపలిష్టుఁ గేశవుం
దమ్ములఁ బోలునేత్రములఁ । దాల్చినదానవవైరిఁ జక్రిఁ దా
నిమ్ముల గాంచి కేల్మోడ్చి । యెంతయు వేఁడఁ దొడంగె భక్తితోన్ 139

మాధుఁడు భగవంతుని వేడుకొనుట

క. శ్రీకర! భక్తశివంకర, పాకారిప్రముఖవినుత । భాసురసారా!
భీకరదానవహర సు, శ్లోకా! జోహారు నీకు । శుంభద్ధీరా! 140

తే శంఖచక్రగదాధర । సర్వదేవ, నాథ! గరుడధ్వజానంత । నామ! వాసు
దేవ! నిర్గుణ! వైకుంఠ । దివ్యగర్భ!, వందనము నీ కొనర్చెద । వాంఛ మిగుల

శా జ్ఞానాజ్ఞాననిరావలంబ సకలా । కారా! జగద్రక్షకా!
ధీనిష్ణాతుఁడ వై విరాజసగుణో । ద్దీప్తిం బరబ్రహ్మ వై
నానాస్థావరజంగమాత్మజగతి । న్నానావిచిత్రంబులం
గాన వ్వచ్చెడురీతిఁ జేయు నిను నేఁ । గాంక్షించి సేవించెదన్ 142

ఆ సత్వగుణముఁ దాల్చి । జగదీశ! విష్ణురూ
పమున సర్వలోక । పాలనంబు
సేయునీకు నతులు । చేసెద గురుహ్ర
దివితవిషయజాత! । విశ్వవేద! 143

క సకలవ్యాపక! నిర్జర, నికరాధిప! తిమిరకాయ! । నేనుఁ ద్వదీయాం
శకుఁడను రోషోద్భవుఁడను, వికలగుణాన్వితుఁడఁ బ్రోవు । విశ్వేశ! హరీ!

క వామన! మాధవ! మునిజన, కామితసద్ధామ రత్న । కాంచనదామా!
సోమానలరవినేత్రా!, కోమలనీలాభ్రగాత్ర! । గుణరత్ననిధీ! 145

సీ శ్రీకరశుభగాత్ర! శృంగారచారిత్ర పావకాంబరమనోవాయుబుద్ధి
జలశోర్వులును నీవ! జన్నంబు శౌచంబు ధర్మమహింసయు! దానమార్జ
వము నీవ యక్కటికము నీవ లక్ష్మియు బ్రహ్మచర్యం బీవ! భద్రశాంతి
సత్యమార్గము నీవ! సాంగము శాస్త్రాల్లు తొలిచదువులు నీవ! తోయజాక్ష

తే వేదపారగ! యుపవేదవేద్య! నాదు, కాయమున బ్రహ్మహత్యచేఁగలిగినట్టి [ప
దోసమునుఁ బాపి రక్షింపు! దుఃఖమొదవె, దగ్ధుఁడను నష్టతనుఁడను! దరమెనై

క దీనులకష్టముఁ దీర్పను, దీనులఁ బాలించి కీర్తిదిక్కుల నింపఁ
దీనావన! నీ కమరును, దీనుఁడ ననుఁ గావవయ్య! దివిరినకరుణన్. 147

ఆ దుర్నిరీక్ష్య మగుచుఁ! దోఁచుచున్నది దీనిఁ, బాపి నన్బునీతభావుఁ జేయు
భక్తబృందలోల! భర్మనిర్మితచేల, భావకలుషహారణ! భాగ్యకరణ! 148

చ అని మునివర్య! శంకరుఁడు హర్షము దూలి వచింపఁ గేశవుం
డనఘుఁడు చక్రపాణి మనఃసారఁగ నాశివుఁ జూచి బ్రహ్మహా
త్యను వదలింపఁజేయఁగలదై కలనాదశుభప్రదంబు నై
తనరెడుమాట చెప్పెదను! దాన జయం బగు నీకు నీశ్వరా! 149

చ కలదు ప్రయాగ, గాంగజలగాహననిర్ధతసర్వలోకని
స్తులకలుషాతివేగ, సురతోషితభాసురనవ్యరత్నతో
మలరుచిసౌధపూగ, బుధమండలమండితభాగ, భామినీ
కలకరకంకణక్వణనకమ్రవిరాగయు నై వసుంధరన్ 150

తే అట్టిపుణ్యంపుఁజోట మహాత్మయోగ, శాయి నానాప్సదేవుఁడస్మత్కులాభి
జాతుఁడు వసించుచున్నాఁడు సరవినతని, దక్షిణపదంబుననుఁబుట్టిధరణిమీఁద

తే సరగఁ బ్రవహించుచున్నది చారువర్ణ
సర్వజనపాపహారణ! విస్తారపుణ్య
భాగ్యకరయగు వరుణ తేజ్వరదుసవ్య
చరణమునఁ బుట్టి పాయుచు శ్రుతియులేక 152

క ఆసీనావకమగునది, భాసిలె నారెండునదులుపాపహరము లై
వాసిఁగనె సర్వభూతా, వాసునిచే వానిఁడుమ వలలినచోటన్. 153

క త్రిభువనములశ్రేష్ఠంబయి, శుభములఁ జేకూర్చఁజాలి సుకృతప్రదస
ద్విభవమున నుండుతీర్థము, సుభగకరుణా! కలదొకండు శుభఫలదంబై 154

తే భోగివగు నీకు దోసంబుపోవునట్లు, చేయఁజాలిన దై పుణ్యసీమ యగుచుఁ
దనరు వారాణసీపురిదానిమహిమఁ, బలికెదను వేడ్కతో వినుభావజారి

కాశీపురవర్ణనము.

తే విప్రులశుచిస్వకర్మంబు వినివాసించి
వలఁపుగతులమొలనూళ్ల వలనఁ గలుగు

గవముచేనైనవేదస్వ । రముసై వినఁగఁ
జాలఁ గోరిరి గురువులు । సారె భర్గ! 155

చ. చెలువలు నాల్గుదిక్కులను । జెన్నలరారెడుతోవలందమై
లలిఁ జరియించుచుండఁగను । లత్తుకచే నెఱుపైనకాళ్లతో
వలివెలుఁగంతఁ జూచి స్థల । పడ్డని పోవుచునున్న దేమొకో
తెలియదటంచు విస్మయముఁ । దేఱువలేక చెలంగె నీశ్వరా! 157

తే. తుంగసురమందిరమ్ములు । తుహినకిరణు
న్నగించుచునున్నవి । యామినులనుఁ
బొడవులగుచెక్కములు గాలిఁ । బొదలి తూలి
మఱుఁగుపఱచి వర్ధిల్లు । మహితశక్తి 158

చ తరుణులతేటమోమునులనుఁ । దమ్ములుచందురుతాలగోడలన్
సరసుఁగ సంక్రమింపఁ గని । షట్పదసంఘము లెల్ల భ్రాంతి మై
స్ఫురదరవిందవధ్యమును । జొచ్చుట కెంతయు నెమ్మనంబులన్
గరముఁ దలంపవచ్చి నతి । కాండ్ర ఘనంబుగఁ బూని శంకరా 159

సీ. లేదు పరిశ్రమ । లీల సంమోహనశ్రేణిజితుఁగ । జాలము లకు
తీరదాశ్ర గృహస్థ । దీర్ఘికాజలకేళిఁ దేలుచునుండిన । శ్రేణివలకును
నడ్డగింపఁ డొకండు । హరితోడఁ గలిసియుఁబరగృహంబులఁదమి । బాలి మెఱసి
చూపఁడు శక్తి స్వ । సుందరీసురతంబుఁబోనాడి మఱియొక । పొలఁతియందుఁ
తే. గోరి రొరులధనము । గూటసాక్ష్యంబులుఁ, జెప్ప రెవుడు సత్య । చిత్తులగుచుఁ
జేయ రెవరిశ్రేణిఁ । జెడుఁనని నాపురి, జనులు నాగభూష! । చతురభాష! 160

ఆ జవ్వనంపువేళ । జనులందుఁ గరులందు, మానమదమునుదము । మానువేళ
ఁనభేదనంబు । దంతిద్రములయందుఁ, ద్రాటి ముడియుఁ గలదు । దైత్యభేది!

క కుయివెట్టుకాశికములుం, ద్రియదోషము లగుచునుండుఁ । బెంపారంగఁ
ద్రియదోషలు కాకాపురి, నయముఁగ నున్నట్టి జనులు । నాగాభరణా! 162

క సారెకుసారెకుఁ జూచిన, వారిదగణమందు గలిత । వర్తనమటులే
కారాగణాకుటీనల, వాక వర్తించుచుండు । వరవృషరూఢా! 163

చ పరఁగ మహాభిజంగరతి । వారిత లైవరభూతిలుబ్ధలై
కరము సుచంద్రదేహ లయి । క్రమ్మవిలాసిను లైనభామలా
పురవరమందు నీవలెనె । పొల్పుగనుండుదు వింతనోపఁగా
సుకుచిరగాత్ర! జీవతతి । సూత్ర! పవిత్రచరిత్ర! శంకరా! 164

ఉ ఆపురిలో మదాశ్రయము । నం దొగినిత్యములోలభాస్కరుం
డేఁపునసుండుఁ బాపహరుఁ । డీడ్యతముం డయి కాంతిఁ గుల్కుని

ప్పాపదళాశ్వమేధమునఁ జక్రమదంశిఁ జైనకేళువుం
డాపదఁ బాపుదేవుఁడగు నిచ్చటికిం జను నిశ్చయంబుగన్ 165

ఉ పాపనివృత్తిఁ జెందఁగల వాఁడవు భామ్మని చెప్పె వేఁడినా
శ్రీపతికంత మ్రొక్కి నుతి సేసియుఁ జిమ్మటఁ గాశికిం బ్రయా
ణాపవిమోచనార్థమయి బంధురభక్తినిఁ బూని దీక్షతో
గోపతియై మహేశ్వరుఁడు గొబ్బునఁ బోయెను దార్ష్ట్య కైవడిన్ 166

క నారదశివుఁ డట్లులె చని, వారణసీసచటితీర్థవరములలోలుఁ
డై శ్వమేధఫలమున్ గని,పోరికిదత్తీర్థములనుఁ గ్రుంకి సభకుఁ జనెన్ 167

ఆ వినతపావుఁ డగుచు వి శ్వేశుఁ గొనియాడి
జూడ నరుగుదెంచి సుభగుఁ జనటఁ
గాంచి వందనములు గావించి నుతియించి
పలికె నతనిఁ గార్చి భయముగదుర 168

మ భువనేశా! హితదానవేశ! సుఖదా! పుణ్యప్రదా! నీప్రసా
దవిశేషత్వముచేతఁ గాసి తొలఁగెం దధ్యంబుగా బ్రహ్మహా
త్య వడిఁ బోయెను గాని యీపునుకమున్ స్పృచ్యతిం జెంది యీ
యవనిం గూల దిదేమి కారణమొ నాఁ గారీతి డెందంబునన్ 169

చ లియదు కాన తద్విధముఁ దెల్లముఁగా వచియింపుమంచునా
వలిమలవల్లువాఁ డడుఁగ వారనిప్రేమను గేళ్కి యనెఁ
గలదు విచిత్రకారణము గాసిల నేటికి నీకు నేర్పుడిం
దెలియఁగఁ జెప్పువాఁడ విను తీఱును సంశయ మింక నీశ్వరా! 170

తే కమలకహ్లారములచేతఁ గ్రాలి దివ్య, పుష్కరవిరాజమానమై పొలుపు మిగిలి
నాదుముంగల సురతతినరసుసేవ్య, మైనమడుగొక్కటియుఁ గలదదియుజగతి.

తే తీర్థరాజము కావునఁ దివిరి దాని, యందు శ్రద్ధను స్నాతుండ వైనయెడల
నంతఁ ధరమీఁదఁబడును నీహస్తగతకి, పాల మద్దాన నీకుఁ గపాలి యనఁగ.

క ఖ్యాతిగను పేరు రాఁగల, దాతతముగ నెల్లవార లానందింపఁ
భూతలమున నాయది వి, ఖ్యాతిఁ గపాలప్రమోచనాఖ్యఁజెలంగున్ 173

క. అని సురపతి యగుకేళువు, డనఘుం డగుశివునితోఁ బనిచిన వేడ్కం
జని తత్కపాలమోచన, మున శాస్త్రవిధిన్మునింగి మునివరతిలకా! 174

క. మునిఁగినఁ ద్రిపురాంతకుచే, తని భాసిలుపునుకి వదలి స్థిరమై ద్వరఁగఁ
జనులెల్లఁ జూడఁ బడియెను,మనసిజహరుఁ డంత మోక్షమహితుం డయ్యెన్ 175

క. వనమాలి సుప్రసాదము, ననుఁ బ్రతిర్థంబునకును నలుఁగడలందు
న్నునొని కపాలమోచన, మనునామము సార్థకము గ నలరెం జుండీ 176

ఆ దేవసూని! హరుఁడుగతివిరి యీరీతిఁ గపాలి యయ్యె నందువలన దక్షుఁ
డితనిఁ బిలువఁ డయ్యెనధ్వరమునకును,గర్వితుం డటంచుఁ గరుణ వదలి 177

వ అట్లైతిరుణమం చెల్ల వారిలు కుతుకంబున దక్షయజ్ఞమున కిరుగుచుండి రంతే.

మందరగిరిపై నన్నవలెని జయ చూడవచ్చుట లు

క సుందరవఁ కిందర మగు, మందరనగమందు హరుని గుగువనుఁ జూడఁ
జందువను వచ్చెఁ గౌతమ, నందిని యగు జయ కడిం నర్మిలి మించన్ 179

క ఱయొడ నొంటరిగా జయ, దాయుటయును దక్షపుత్రి దానిం గని యో
తోయజముఖ! నీవొకతవె, రాయత్నం బేమొ లేలియరా దయ్యె మదిన్ 180

సీ విజయాఖ్య నలరారువెలఁదియు నీవెంటరా,దేవిపలుకు మోరమణి! యనఁగ
నాదేవిమాటల నానారమేశ్వరి విని పల్కె నొయమ్మ! వినుము తమినిఁ
దల్లి తండ్రియునైన దక్షునిచేత నావాఁతలై యజ్ఞంబుఁ బ్రీతిఁజూడ,
నరిగిరి నేఁదల్లిదయైనయహల్యతోఁ దండ్రియా గౌతమ తెంసితోడ,

ఆ యజ్ఞవాటమునకు యత్నంబుతోఁ బోవు,చుండివారివిడిచి యుండిద! నిన్నుఁ
జూచుటకును వేడ్కసొంపార వచ్చితి, నరుగుదేరవా! శుభాంగి నీవు 181

క. హరుఁ డచటికిఁ జనఁడా య, ధ్వరమునకును దక్షుఁ డిపుడు తరుణీమణిరో!
కరుణను రమ్మని పిలుచుట, కొఱ కెవ్వనిఁ బనుప లేదెకోరికమీఱఁగ 182

తే తాతపిలుపింపకుంట నాత్యంతవిస్మ, యావహం బయ్యె నాఁగలవా లతాంగి.
సకలసుమానులునువారిసతులుసుతులు,రోహిణీదేవిచంద్రుఁడురూఢిగుల్క

వ పదునాలుగులోకముల నున్నచరాచరజంతునికరములు మలల్గికలగుపినతల్లులు
ను దక్షాధ్వరమునకామంత్రణమ్ము వడసి, జన్నమునుఁ గన్నులారఁ జూడ
విన్నాణము గఁ జనుచున్నవారు నీవు నియుంత్రితవు కావా! రావా యని
జయ వాక్యాణించె నంత 184

క అమ్మాట వజ్రపాతని, భమ్ముఁ గ నాలించి దక్షవరపుత్రి వెసం
దిమ్మవదుచ్చ్వాసమతితో, నుమ్మలికము కలిగి కూలెనూపిరి వెడలన్ 185

చ మృతసతిఁజూచిచూచి జయ ముంచినదుఃఖమునందు మున్ని వి
స్మృతజల మత్తియుగ్మమునఁ జెచ్చెఱ జారుచునుండవేగ హా
సతి యని సుస్వరంబుగనుఁ జాలఁగ నేడ్చె ధరిత్రి వ్రాలి భూ
తతతివిచిత్రమంచుఁ గడు దల్లడమందెను సంయమీశ్వరా 186

క ఆక్రందనరావమువిని, విక్రమమున శూలిరైన విషకూతుఁడు బ
ల్వక్రగతి నేమి యిది యని, సక్రోధతను జయకడకుఁ జనుదెంచి వడిన్.187

తే గండ్రగొడ్డలిచే నరగంగ మ్రాను, వదలి పుడమినిఁ బడుతీఁగవలెను మిగుల
శిథిలమైనట్టి యంగము గ్రిచ్చదఱి నేలఁ,బడిన నిజసతిఁ జూడఁగాంచి పండ్లుగొఱికి.

క ఎలికి నజయనుఁ గనుంగొని, లలనా! వేదింపఁబడిన లతగతి నీనా
కులసతి యీ సతి హరి లేనుఁ, బలుకవె యన నాపెలం భాషించె ముసీ!189

తే. లీలభర్తలఁగూడి చెల్లెండ్రు సకల, దేశములవార లాదిత్యదేవమునులు
సవనమునుఁ జూడఁజనఁగని జగుకుఁడిట్లు, తెలికివజ్జతఁ బయఁగ ధర్మమూనె

చ అని పలుతల్లి యైనసతి యాత్మఁ దలంచి విపన్నయై వెలం
గనులనుబొమ్మలు ల్దారఁగ గాసిలి కూలెను బట్టిచింతనో
సని వచియింప భీతిదము నా పలుకు నిన్ని రోషమొగ్గు డై
కనఁబడె రుద్రుఁ డాయెడనుఁ గార్యము శౌర్యము పిచ్చలింపఁగన్ 191

ఉ. రుద్రుఁడు క్రుద్ధుఁడైనతఁ డరూ నిఁ దత్సకలాంగకంబులన్
ఛిద్రములేక పావకుని చిత్రపురోచులు నిగ్గుమించె సం
భద్రులు వీరభద్రముఖవర్యగణంబులు కేసరిముఖుల్
రుద్రులు గాత్రరోమజులు రోషమునోఁ జనించి రంతటన్ 192

తే తద్బలంబులఁ గొండి గంధర్వసేవ్య, మానమందరగిరినుండి సుహితి కాంతి
కిలుగు తుహినగిరిం దెరి కిసఖలమ్ము, దాఁటియొచ్చెటదమ్ముఁడు ధ్వనిమునఁ బెట్ట

—ఈ మారుపేరిచ్చులు దక్షయజ్ఞధ్వంస మొనర్చుట—

ఉ. చేయుచు నున్న చోటికినిఁ గ్రొచ్చొరవచ్చెనుఁ గార్య మొప్పఁగా
నాయెడ వీరభద్రుఁడు మహాబలశాలి కుబేరదిక్కునం
బాయక నిల్చె శూలమును బాహులపున దగఁదాల్చి యిద్ధతిం
దోయజనేత్ర యైన జయ దుస్సహమైన తదధ్వరంబునన్ 194

క. ధరియించి పూర్వదక్షిణ, ధరశేష్ఠలమందు నిలిచెఁ దన్మధ్యమునన్
హరుఁడు త్రిశూలధరుం డై, గురుకోపముతోడ నిలిచె ఘోరాకృతియై

వ. అట్టియెడ 196

క నారద! శక్రపురోగము, లైరహిదేవతలు సర్వయతులు మానున్
ధీరు లట వీరభద్రుని, వీరుని హరివదనుఁ జూచి విస్మయపడుచున్ 197

క ఇదియేమని హేతువో యని, మదిఁ జింతిలుచుండి రపుడు మహినుజ్జ్వలభా
ప్రదనీలదేహకాంతులు, విదితంబుగ సర్వదిశలవెలుఁగుచు నుండన్. 198

క. చిలువల కైనయగుతూపులు, విలుదొనలును వేగ దాల్చి పితరులదొరవా
కిలిఁ గాచుచుండి వెడలెను, బలవిక్రమగణనాథుఁ డల్ప భావించి వడిన్ 199

ఆ వచ్చుచున్న జమునిఁ గా వారిఁ బొడఁగాంచి, వీరభద్రుఁ డంత బృధులతోడ
నొక్కకరమునందు నుజ్జ్వలపవినిభ, శూలమును ధరించి సొరిది మించి 200

క. విలుఁగొని రెండవచేతను, బిలుకుల మూఁడవదియైన చేఁదాల్చి గదన్
నలి నాల్గవకేలం గొని, బలుఁడగుయముతోడఁ బోరఁ బాటించి మదిన్. 201

వ ఎడరించినిలిచిన గణేశునిఁ గాంచి సపాంపక కినుక నప్పభుజుం గనుదక్కినంపు సామి పెక్కునారసములను ఖండించి ప్రాసచాపముఖసా నమ్ములఁ గరంబు కరమ్ములఁ దాల్చి యాతని వధియింపఁ బూని నిలిచినఁ గని వీరభద్రుఁడు రౌద్ర రసోల్లసితమూర్తి యై మహోర్వంబునం దిరుగు మందరనగమ్ముచందమ్మునఁ గద నమ్మునఁ జెలరేగి తిరిగి సనాతనుఁ డగుజమని సమయింప సమకట్టి మత్త వేదండ శుండా దండ సన్నిభ మ్మగునిజభుజదండమందు మండితమ్మగుకోదండమునఁ దండోపతండములగు బాణకాండముల నరివోసి యొపినఁ జూచి కాలుఁడు లయకాలునిభాతి తోఁగి లద్బాణములను నడుమనె ఖండించె నిట్లు మహాత్ములు శరచాపధరులై పరస్పరజయకాంక్షఁ గలిగి పోరిపోరి రక్తిసిక్తాంగులగుచుఁ బూచినమోదుగులవలెఁ బిల్లి రపుడు వీరభద్రుఁడు విజృంభించి నాగ నాకాచములఁ బొద్దుకొమరుని. చిట్టలక్కగొట్టిన నతఁ డట్టె సొమ్మసిల తూలి వ్రాలి చిన్నపోయినమనంబునఁ బెడమొగమువెట్టుకొని దురమునఁ జెయుట వదలి నిలిచె నంత గణేశుఁడు నిరాటంకముగ యజ్ఞవాటంబు సొచ్చెనని ఫుల స్త్యుఁడు చెప్పి మఱల నిట్లనియె 202

చ సవనఁపుశాలఁ జొచ్చినవిశాలయశేసుఁని నగ్గణాధిపుం
దివిజులు చూచి బాణములఁ జేఁకువఁగైకొని నిల్వ రంతి భూ
దివిజులు వాసవాదులునుఋషిసులు పన్నగ సిద్ధసాధ్యులున్
భవనఁతు ల్లగాధిపులు పుణ్యులు చక్రధరు ల్లసీశ్వరుల్ 203

సి గంధర్వవసువులు కదనశూరులు నవగ్రహము లాదిత్యరుద్రులు యక్షు
లును సూర్యకులజాతమనుజేశ్వరులు చంద్రవంశపురాజులుభాసు రాంగు
లగుయక్షు లేకాదశ ఖ్యాతి రుద్రులు కింపురుషులు భోజకీర్తినృపులు,
భవ్యవిశ్వేదేవభద్రులు దితిజులౌ దానవులును మఱేదక్షుయజ్ఞ
తే వాటమున కేగుదెంచిన భవ్యులెల్ల, నుద్ధతి నుదస్త్రపాణులై యొక్క మొగిడ
మూఁగి యిరించి నిలిచిరిభూరిశక్తిమానికులచంద్ర! విమల విజ్ఞానసాంద్ర! 204

ఉ అయిడ వీరభద్రుఁడు మహాసురముఖ్యులఁ జూచి విస్ఫుర
త్సాయకచాపధారియయి చయ్యన వారి నెదిర్చి గాయము
ల్లాయము నందు నేర్పుడఁగఁ గాండములం బఱగించి యార్వనా
తోయము వారు ధీరులయి దోర్బలశక్తులు పెంపుసెందఁగన్ 205

తే. వీరభద్రుని నెదిరించి వివిధఘోర, శస్త్రవర్షంబు గుఱిపింపఁజంచలింప
కతఁడు తద్బాణములనెల్ల నతులతీక్ష్ణ,తరశరంబులఁ బొడిచేసి ధరణిఁ గలిపి 206

క వెంటనె శస్త్రాస్త్రంబులు, వింటను సంధించివ్రేయ వెఱచి సురాదు
ల్లంటించి యతనినోడను, దంటా జేయంగలేక తహహపడుచున్. 207

వ మన మితనిచేఁ జంపఁబడినవార మైతి మని యెంచి యూరక నిలిచి జచివ్వచేయఁ
గోరరై రంత జిహ్వామాను లగుమహర్షు లెచట హవిస్సును భాగించి దేవతా
ర్థమై హోమముగావించుచుండిరో తద్యజ్ఞమధ్యభాగమునగణనాథుఁడు నిలిచె
నయ్యెడ 208

హరిపీరభద్రులతోఁ బోరుట.

క హరివదనుని గణనాథునిఁ, బరమాద్భుతవేషుఁ జూచి భయమున మును లా
వరహోత్రమునూనుచు శ్రీ, హరిశరణముఁ జొచ్చి రపగ తానందులునై 209
క దిగులొందిన మునులం గని, ఖగవాహనుఁ డైనచక్రి కరుణదలిర్ప
వగచేలఁ జూడుఁ డిపు డా, ఎగతునిఁ బరిమార్చువాఁడ బంధురశక్తిన్ 210
మ అని వారందఱ నూరడించి హరియు ద్యచ్ఛోర్యగాంభార్యుఁడై
ఘనదేహావరణప్రదారణభుజంగస్ఫార ఘోరాస్త్రముల్
దొని శార్ఙ్గంబునఁ గూర్చి యార్చి గణపుం గ్రోధంబుతోఁ జూచి వై
చెను వక్షస్థలిఁ దాకునట్లు పెలుచం గీజేలు మోదింపఁగన్ 211
క. మునినాథ! యమోఘముగా, వనజాతుని తూపు లతని వరదేహముఁ దా
కి నిరస్తశక్తితోఁ బఱచెఁ, గనినా స్తికువలన నర్థి గణములమాడ్కిన్ 212
క అది కని చిట్టల్కఁ హరి, గదవైచిన శూలమునను గణపుఁడు దానిం
జిదియఁ గొట్టెను ధరఁబడ, విదితంబుగ నెల్ల రంత విస్మయపడఁగన్ 213
ఘ ఘోరాస్త్రంబులు వ్యర్థమాటఁ గని బాలోక్రోధంబుతో శౌరి యా
వీరాగ్రేసరు దివ్యశాణతతుల నేవేగ నొప్పించినన్
ధీరత్వంబున వీరభద్రుఁ డొకటన్ దీక్ష్ణాంబకశ్రేణులన్
సారానేకశరత్రిశూలగదలం జక్కాడె నత్యుద్ధతిన్ 214
క గదభగ్న మైనహరితాఁ, బొదలినకినుక న్వలంబు బొతీఁ బొతీవై వం
బదరక గదచే దానిం, బదఁ పడి నుగ్గాడె నతఁడు బలమునీం దా! 215
ఆ హలము విఱిగిపడిన హలధరుఁ డగుశౌరి, ముసలసాధనమును మోహరించి
వ్రేయ హలముకరణి వెస వీరభద్రుఁడు, దానిఁ ద్రుంచి త్రోసె ధరణిమీద
క ఆరెండుచదియుట న్గని, వారిజనాభుండు గరుడవాహనుఁ డంతం
గూరతఁ జక్రము వైచెను, వీరునిఁ జెండాడుటకును విశ్రుతశక్తిన్ 217
మ మునినాథా! హరిమానరూపధరుఁడై పొల్తారుశక్తిన్మథుం
డనువానిం గబళించినట్లు గణపుం డావేళఁ జక్రస్థితిం
గని శూలం బటవైచి దానిగడియిం గాంక్షించి మ్రింగెన్మహా
ఘను లౌరా! యని చూడ నుద్ధతిమెయిం గౌర్యంబు పెంపొందఁగన్ 218
తే చక్రమును మ్రింగఁ గనుఁగొని శౌరి రోష
తామ్రనయనద్వయుండయి దర్ప మొప్ప

వచ్చి యవీ్వరుభావాలఁబలిమి నదిమి
భూస్థలంబునఁ బడఁద్రోసెఁ బొదలుశక్తి. 219

సీ గణనాథుఁ డచ్యుతుఁకరములఁ దొడలనిమ్మేషణుఁడైయుండఁబిత్ర మొప్పఁ
దద్వక్త్రమువనుండి నతరుధిరోద్ధారసహిత మై చక్రంబు నఁ జారిపడినఁ
గని దానిఁ గైకొని నఁ కైటభసంహారి కదనంబునను వాని నఁ వధలె నంత
సిగ్గునొ గణపుఁడు నఁ శివుసన్నిధినిఁ జేరి దైత్యారిచేతనుఁ నఁ దనకు సంభ
తే వించిన ప్రాజయముఁ జెప్ప నఁ విని హరుండు
రోషతామ్రాయతాక్షుఁడై నఁ రుధిరసిక్త
కాయుఁ డగువీరభద్రునిఁ నఁ గాంచి నిశ్వా
సించు నాగంబుకైవడిఁ నఁ జెలఁగి యపుడు 220

క ఉద్దవిడి నతనిసోరుం, దద్దయుఁ గావించి యూనఁ నఁ దగనిడి వడిఁగా
నుద్దిష్టస్థానంబున, నద్దికమున నునిచె శూరు నఁ లీలా యనఁగన్ 221

ఆ శూలధారి యగుచు నఁ ఁఁఅకుఁజూపులకోడఁ, గాలివెంటఁగాఁగ నఁ గార్య మొప్ప
యజ్ఞవాటమునకు నఁ హరుఁడు వచ్చినఁ జూచి, వెఱచిరచటిమునులు నఁ వినుతచరిత

క శిరమునఁ చెంజెడ లొనరఁగ, నురురు ద్రక్తాంబికముల నఁ నుగ్రం డగుశం
కరుఁ జూచి కుబ్జచూతాం,తరమున హరి దాఁగి నిలిచెఁ నఁ దర్భలగతుఁడై 223

తే అష్టవసువులు హరుఁజూచి నఁయతులభీతిఁ,జనిరి సరిదాశ్య యగుసర నఁస్వతి జనించె
సీతనా నొప్ప ప్రఖ్యాతి నఁచేత నపుడు, మానికులచంద్ర! సద్దు ణమహితసాంద్ర!

క. భీకరనేత్రత్రయముల, వీఁకను వృషకేతనములఁ వెల్లిపివాఁకై
యేకాదశరుద్రులు హరుఁ, దాకి డిగుల్వలన వెడలి నఁధరఁగూలి రొగిన్ 225

తే ప్రవిమలవిశ్వేదేవులు, పవనాశ్వినులనలసాధ్య నఁభాస్కరముఖ్యుల్
నవనార్కప్రాపంబుల, నవఘళముగ మ్రింగుచుండి నఁ హరుఁ జెం ఁభువిన్ 226

శివుఁడు దక్షయజ్ఞధ్వంసము చేయుట

తే పడిరి తమ్ములపగవాఁడు నఁభయమువలనఁ, జొక్క లనుఁగూడి ఁతిరిఁ నఁజూపుచున్న
వాఁడు నయి పైకి వడిలేచి నఁవచ్చి, మింటఁ జేరితనచోట నిలిచెను నఁశిష్టచరిత 227

క అతులితకళ్యపముఖమును, లతిభక్తిదలిర్పఁబుష్ప నఁహస్తులు నగుచుఁ
శతరుద్రీయజపంబును, మితిమీఱుఁగఁ జేసి మ్రొక్కి నఁ మెలఁగిరి భీతిన్ 228

క మాటికి మాటికి దక్షుని, బోటి బలుం డైనహరుని నఁ బొడఁగని భీతిఁ
ఖాశేళాదిమహాసుర, కోటులకడఁ గృపణ యగుచుఁ నఁ గాయుచు నేడ్చెన్ 229

వ అయ్యెడ ముసీంద్రా! కోపావేశుఁ డగురుద్రునిచేతఁ గొందఱు తలప్రహారు
లగుచుఁ బడిరి కొందఱు పాదతాడితులై కూలిరి మఱికొందఱు శూలహత
కోర్వఁజాలక మ్రగ్గిరి బెసికంటిమంటచేఁ గొందఱు నీల్గిరి ఇక్కవడి వర్తించు

చుండఁ, బూషుఁ డనుసూర్యుఁడు పెక్కండ్రసురక్కసులను దేవతలనుఁ
జక్కాడుచున్నముక్కంటిం గని వెక్కసపడి చక్కఁగఁ జేతులు చాచి మిక్కిలి
వడి నతనిఁ బిక్కించుకొని స్రుక్కించు సమకట్టి వచ్చుచుండ విలోకించి కఱి
కంఠుఁడు కనలి నలిరేగి పూషునిహస్తముల నొక్కికేల నొక్కిపట్టి యతని పళ్లు
తుదలనుండి రక్తధారలవ్వారిగ వెడలుచుండినను విడువక సింగము మృగ
శాబకమునుఁ బట్టి యవలీలఁ గ్రిప్పివై చినకరణి మహావేగమునఁ గాంతిమంతుఁ
డగు దివాకరుఁ జిరజిరఁ గ్రిప్పివేసిరఁ దద్బాహువులు లేగిన సన్ననరముల
ముడులుకలిగి కుఱుచవయ్యె మాయుఁ బంతట రక్తముందు దోఁగిన వేడివెలుం
గునుఁ గని వదలిపెట్టి మఱియొకచోఁకిరగ నని చెప్పి పులస్త్యుఁడు వెండియు
నిట్లనియె 230

చ. పురవారుచేత భంగపడి పూషుఁ డు వండ్లగిలించి నవ్వి యో
పురుషవరేణ్య ! చివ్వకునుఁ బొందుఁగ రమ్మని సారెసారెకుం
బరుషపుమాటలం బిలువ భర్గుఁడు రోషసమన్వితాత్ము డై
యురవడిఁ దద్రదంబుల మహోత్కటముష్టినిఁ గొట్టె వారదా! 231

ఉ కొట్టినతోడ దంతములు నొబ్బున కాలెను భగ్నదంతుఁ డై
నెట్టన నెత్తు రొల్కఁగను నిర్గతసంజ్ఞ నతండు శీఘ్రమే
గుట్టుగఁ గాలె వజ్రవతిగోత్రము శ్రీవడి వింతదోపఁ బల్
దిట్టరి యాభగుం డనెడుదివ్యదివాకరదేవుఁ గుద్ధలిన్ 232

తే శోణితము మేనఁ గారఁగా స్రుక్కిపడిన
పూషుఁ గని ఘోరరూపుతోఁ బొదలి మండు
నట్టికన్నుల వృషభవాహనునిఁ జేతి
చూడు నాగోపపతి వానిచూడ్కి లణఁగ 233

క. కరతలములనఁ గన్నులపై, నురవడిదాటించి యతని నుర్వినిఁ ద్రోసెన్
సురలకు భీభ మొనర్చుచు, బరమాద్భుతశక్తితోడఁ బరమమునీంద్రా

తరువోజ సకలమరుద్గణపావకనిర్జరసంఘము శక్రపురస్సర మై
ప్రకటితభీతిని బంధురదుఃఖ మవారిగఁ బుట్ట దిగంతరభూ
మికి వెసఁ బోయిరి వారలు పోఁగని మించినభక్తిని గోవులె
చకితసుకారులు చక్కఁగ నిల్పిరి సన్నుతిచేయుచుఁ బ్రాంజలులై 235

చ. వారుఁ గుటమివాఁ గోపపడి యధ్వరశాలను దైత్యదేవతా
వరులనుఁ గాల్వఁ జూడఁ గని బాధను పీరులు కొంద రాయుధ
వరుసఁగఁ గూడుచు న్నతులువారక చేయుచు నేగి రన్యు లా
పురహరుఁ జూచి పెంగులుఁ బొందుచు నిల్చిరి సంయమీశ్వరా! 236

తే. అపుడు భర్గుఁడు నేత్రత్రయమునఁ బావ
కులనుఁ జూడఁగఁ దద్భారిఘోరదృష్టి
వలన నవి భస్మమయ్యెను వడిని నగ్ను
లెల్ల సమయుటఁ గని భీతి యొసఁగుచుండ 237

ఉ యూగము దివ్యరూపమృగమై యమరిగ్యుతపుష్కరంబునం
దీఁగయొలుంగు విక్లబగతిస్థితి నుల్లసిల న్వడిందనం
గాఁ గని కాలరూపమునఁ గ్రాలుచు నున్నమహేశుఁ డుద్ధతిం
బాగుగఁ జాపమం దపుడు పాశుపతం బతివోసి కిక్కతోనే 238

ఆ. అనుసరించి వెడలె నందుపై నర్థము, చేబటూధర్యశివుని కధ్వ
రంపుశాలనడుమ రాణించె మింట న, ర్థమునఁ గాలరూపతనుఁ జెలఁగి 239

క. చెప్పఁబడుచున్నవాఁడని, యప్పరమమునీంద్రుఁ డాడ నాలించి ముదం
బుప్పతిల నలినితో ననె, నప్పుడు నారదుఁడు విస్మయావహుఁ డగుచున్ 240

శ్రీ కాలస్వరూప నిర్ణయము.

చ. పరమమునీంద్ర! నీవిపుడు భర్గుఁడు కాలతనుండు వ్యోమగో
చరుఁ డని నాకుఁ జెప్పితివి చక్కఁగఁ దద్ధ్యానతిలక్ష్మణంబులన్
గురుతయుఁ జెప్ప నర్హుఁడ వకుంఠితతేజ! యటంచు వేఁడ సు
స్థిరమతి యీపుల స్త్యమునిశేఖరుఁ డిట్లనిచెప్పె నాదృతిన్ 241

మ. కర మెవ్వాఁడు జగద్ధితేప్సుఁ డగుచున్ గ్రాలెన్ను భోవ్యాప్తిలో
బురనాశుండునుఁ గాలరూపియును నై పొల్వాగుతచ్ఛర్వభీ
కరరూపంబు వచించెద న్వినుము వీఁ కఁ దాన నిస్సంశయం
బు రహిం గల్గును నీకు నిత్తతి మహాపుణ్యాత్మ! సత్యంబుగాన్. 242

వ. ఆశ్వని నాల్గుచరణములు భరణి చతుష్పాదములుఁ గృత్తికాప్రథమాంశము
గలిసి కుజక్షేత్రమై రాణిల్లుమేషరాశికాలరూపుఁ డగుహరునకు శిరం బని
చెప్పంబడును కృత్తికాంశత్రయము రోహిణి నాలుగుపాదములు మృగశిరా
ర్ధంబుఁ జేరి శుక్రక్షేత్ర మగువృషభరాశి శివునకు ముఖమని పలుకఁబడును.
మృగశీర్ష రెండంశలు కాద్రర్ధచతుశ్చరణములుఁ బునర్వసు మూఁడుపాదము
లుఁగూడి బుధాలయమై వెలుఁగొందుమిథునము గగనస్థుండగుశివునకి భుజద్వం
ద్వమని వక్కాణింతురు పునర్వసుతృతీయాంశము బుష్యమి నాలుగుపాదములు
సర్పనక్షత్రచతుశ్చరణములు మిళితమై చంద్రసత్తమగుకర్కటకమధ్వరధ్వంసికిఁ
బార్శ్వద్వయమని నుడువుదురు మఖ నాల్గంశములు పూర్వఫల్గునీచతుష్పాదము
లుత్తరాప్రథమాంశము దివిరి రవిగృహమై రాజిల్లుసింహరాశి పరమేశ్వరునకు

వ్యాదయమని భావింతురు ఉత్తరాత్రిపాదములు హస్తచతురంశములుఁ బిత్రా
ర్థముఁ బొలిచి బుధుని ద్వితీయస్థానమైన కన్యారాశి శంకరునకుఁ గుఱీయని
భాషింతురు చిత్రానక్షత్రార్ధము స్వాతి నాలుగుపాదములు విశాఖ మూఁడు
చరణములుఁ గలిసి శుక్రునకు రెండవయిల్లై తనరారు తులారాశి రుద్రునకు నాభి
యని యాడుదురు ద్విదైవత్యాకాంశము ననూరాధ నాల్గుపాదములు జ్యేష్ఠా
చతుశ్చరణములుఁగూడికుజునికి ద్వితీయహోత్రమై భాసిల్లువృశ్చికరాశి శివునకుఁ
బురుషాంగ మని వచియింతురు మూలపూర్వాషాఢాపాంశములు ధనుర్ధ పా
ధప్రథమచరణముఁ గలిసి గురునికి గృహ మసుధనుస్సుమహోక్షునకు నూరు
ద్వయమని తలంతురు ఉత్తరాషాఢాత్రిపదములు శ్రవణచతురంశములు ధనిష్టా
ర్ధముఁ గూడి శనిహోత్రమై శోభిల్లుమకరరాశి భూతేశునికి రెండుజానువులని
యెన్నుదురు శ్రవిష్ఠాద్వితీయాంశములు శతతారాచతుష్పాదములుఁ బూర్వా
భాద్రమూఁడుచరణములుఁగూడి ఛాయాపుత్రునికి రెండవగృహమై యుల్లసిల్లుఁ
గుంభరాశి మృత్యుంజయునకు రెండుజంఘులని వినఁబడుచున్నవి. ప్రోష్ఠపదాం
శము నుత్తరాభాద్ర నాలుగుచరణములు రేవతీచతుష్పాదములుఁ జేరి గురు
నికి ద్వితీయహోత్రమై వన్నె కెక్కినమీనరాశి గిరీశునకు రెండుపాదములని
వక్కాణింతురు నిక్కమని చెప్పి వెండియు నిట్లనియె 243

ఉ. నారద! కాలరూపమును నాగవిభూషణుఁ డిట్లు తాల్చి తా
దారుణకోప మొప్పఁ గదు నర్పితుఁడై సవనాగ్ని నత్తఱిన్
ఘోరము నైనశస్త్రమునఁ గొట్టిన స్రుక్కుచు బుట్టి సన్నిధా
కారముతోడ మింట నది నాలిఁ దయిల్యను భీతిఁ బెన్గొనన్ 244

క. అనిపలుకు పులస్త్యునిఁ గని, మనసారఁగ నారదుండు మరల నడిగె నో
మునినాథచంద్ర! యిత్తఱి, ఘనమతివై నీవు నాకు గాంక్ష తలిర్పన్ 245

క. ద్వాదశరాసులఁ గ్రమమున, నాదటఁ దెలిపితివి వాని నాకారంబున్
ఆదరువును సంచారము, సాదరమతిఁ జెప్పవలయు నర్హభణితులన్. 245

క. అని ప్రార్థించిన విని ముద, మునఁ దద్రూపాదివిధము మోనసెడుభక్తి
న్వినిపించెద నెమ్మది విను, మని వక్కాణింపఁ దొడఁగె నాతని కిలవిన్ 247

ద్వాదశరాసులరూపక్రమము.

సీ. కాంతిమేషమజావిఁ కాధనాదిసమాన మూర్తియౌ దానికిఁ బూర్ణధాన్య
రత్నాదులందును రమ్యనూతనశాడ్వలచ్ఛన్నకలితేష్ట లములనుండు
చోటది నిత్యంబు శోభితకాసార పుల్లాబ్జసైకత లతభూములందుఁ
దిరుగును; వృషభంబు లివిరి సన్నిధిఁ దేనుకులములఁ జరియించుఁ గూర్మిదాని
తే కెలసి కృషికుల నేలయొ యిక్కయుగ్మ
మమలశయ్యాసనపరిగ్రహంబు నైన

కామిని పురుషరూపంబు ధరించి వీణఁ
బుట్టువాద్యంబు ధరియించి పొలుపు మిగిలి 248
వ గీతనృత్తనాట్యాలల నెవుడు వసించుచుండి యది వెండియు 249
క. భోగారతిమై నిత్యము, వాద్యము తిరుగుచుండు భర్గుం డిట్లో
లీలను దేవోత్తకుఁ డై, పాలి న్వెలుఁగొందుచుండుఁ బరితుష్టుం డై. 250
తే కటకరూపంబు కలది కి ర్కటకరాళి
వారినంస్థితి వెలసి కే దారహూప
పులినభాసురభూములఁ బొలుపు మిగిలి
యది చరించును నిత్యంబు హర్ష మొదవ 251
క హరియుతకాననదుర్గమ, గురునగతలములవిశేష ఘోరపుగుహాలం
గర మొప్పుచుండఁ బోయల, కిర వగుపల్లియలఁ గరుగు హృష్టస్థితిలోఁ 252
శా భావారూఢని స్రీహిదీపికకరప్రఖ్యాతయా కన్యకా
రీవిన్నిత్యము స్త్రీరలిష్టలమునఁ దేవఁ జరించుఁ గమిఁ
సావిం దప్పక వెల్గునడ్వలముతో స్థానంబులందుండి తా
వే వీథ్యాపణకర్తయా నరుగతి న్వీన్నాణ మేపారఁగన్ 253
ఆ త్రాసుఁ గార్తిఁబట్టి తతపురాయన వ్య, వాటముల వసించు కీటరాశి
తోకకీటరూపశోభితమై గర్త, ములనుఁ బుట్టలందు ముదముతోడ 254
క తిరుగుఁ దమి విషనోమయ, పరిమితకీటాదిదీర్ఘ పాషాణములం
గరకరనుండును నిత్యము, భరితతపోవిఘ్నసాంద్ర ! పరమమునీంద్రా! 255
తే వాడిజఘనంబుపోలిక వలిలునట్టి
కార్ముకము సింగిణిఁ దాల్చి కాంతి గుల్క
వాజిపూంస్త్రవేధమై వన్నెకెక్కి
గజనఖాదులస్థాయియై క్రాలుచుండు 256
ఆ మకరముఖము కలిగి మకరాఖ్య నలరారి
యెద్దుమూపురమున నెలమిఁ గణము
గలిగి నదులఁ దిరిగి కడలిలో వర్తించు
మకరరాశి యిపుడు మహితశక్తి 257
ఆ. కుంభపురుషుఁ డెపుడు నొనకొని భుజశీర్ష, క్షితవాలయములఁ గ్రాలి తిరిగి
సీటఁ గ్రుంకి పొదలి నేర్పుతోఁ గల్లమ్ము, వారియిండ్లపొంతఁ జేరియుండు.
ఉ. మానముమానయుగ్మతను మించినకాంక్షఁ జెలంగుచున్మహా
జానపదాభితీర్థముల సౌఖ్యముతో విహరించుచుండి స
న్మానితపుణ్యదేశముల థార్మికభూసురవేశ్మభూములఁ
మానక స్థాయియై మెలఁగు మంజులలీలఁ జెలంగి నారదా! 259

సీ కడుభక్తినోఁ జీకుఁ గ్రమమున మేషాదు లైనట్టిరాసులఁ గలరునట్టి
లక్షణంబుల నెల్ల నలివిమాఱఁ జెప్పితి భవుఁ డిధ్వరాగ్నినిఁ బట్టి సర్వ
భువనంబులకు హితంబునుఁ జేసినట్టి యీపరమపవిత్రంబుఁ బావనులర
బలికితిఁ గావునఁ బాపహరంబునై పుణ్యప్రదంబునై పొలుపు మిగిలి,
తే భద్రములు నిచ్చి పాపంబుఁ బాఱఁదోలి, పరమపుణ్యప్రదంబునై పరిఢవిల్లు
నట్టి దీనిని నెవ్వనిఁ గైకొఁ జెప్పఁ, గూడుదు నిజంబుఁగా నీవు నివలయమును
క తోయజసంభవసుత! తమి, నీయొనింగొకవిశేష మెఱిఁగించెదనీ
తోయము విని ముదమొందుము, పాయునునెఱసులనుబుణ్యపదమబ్బునొగిన్

పులస్త్యుఁడు భారద్వాజునకు నరనారాయణులజన్మక్రమముఁ జెప్పుట.

తే. భవ్యతనుఁడైనబహ్వృచబ్రహ్మమునకు
ధర్ముఁడనుపుత్రుఁ డుదయించెఁ దాల్మిమిగుల
నతనికి నహింస యనుపేర నలరునట్టి
భామినీమణి భార్య యై పరిఢవిల్లె 262
క. ఆరమణీగర్భంబున, మూరిమి హరికృష్ణు లనెడి మొగమరులు మతీయుఁ
నారాయణనరనాము ల, పారపరాక్రములు పుట్టి భాసిల్లి రిలన్ 263
క. వారలలో హరికృష్ణులు, సారపుసంసారసరణిఁ జరించి ముదం
బారఁగ మోక్షాభ్యాసులు, నై రహిఁ జెన్నొందిరంత హర్షముతోడన్. 264
క నారద! పురాణబుషు లగ్ర, నారాయణనరులు లోకనాథహితేచ్ఛం
గోరి తపంబునుఁ జేయుట, కై రయమున హిమనగికిఁ గదలిరి పూన్కిన్ 265
క చేరి కని రచట గంగ న, పారభవత్రాసభంగిఁ బావన విలస
త్తీరంగమహస్తమస్తక, సారస్థలసంగ నతులచారుతరంగన్. 266
క గంగావిస్ఫుతలతలతల, మంగళకర బదరికాశ్రమవగతీర్థమునం
బొంగుచు వసించి పరు మది, సంగతునిఁగఁ జేసి తపము సల్పిరి భక్తిన్. 267
తే తపనసములైనవారిట్లు తపము మొనర్ప
జగములన్నియు వెఱపుతోఁ జాలఁ గలతఁ
జెందె నింద్రుఁడు దానిచేఁ గుంది కంది
చెందమునఁ గొంతవడిఁ దంత డిగొనంగ 268
క ఇది యేమివింతయో యని, పదపడి కారణము నెఱిఁగి భంగ మొనర్పం
గుగిగొనుతలఁపున నచ్చర, ముతలలో మేటి యగుచు మొనసినరంభన్ 269
మానిని అయ్యెడఁ బంపెఁ దదాశ్రమభూమికి నంతనె కంతుఁడు దుర్దమాత్ముఁడై
చయ్యనఁ జూతకిసాలయసాయక సంపద మిత్రవసంతుఁడు రా

నెయ్యమునం జనె నేర్పున వారలు నీటొదవం గుమిగొనాడి యటగా
అయ్యెరె నాఁగ యధేచ్ఛవిహారము నత్యధికంబుగ సల్పి రొగిగా 270

వసంతర్తువర్ణనము

క. భాసిలె నంతి వసంతము, భాసురశుకశారికాకలబహుళరవో
ద్భాసంతము సుమపరిమళ, వాసితదిగ్వంత మగుచు నవసుధాస్థలిపై. 271

ఉ రాలినయాకు లొప్పి కడురమ్యరవిప్రభకల్గి భూస్థలిం
జాల వెలుంగఁజేయుచును సంతతము న్వెలసిల్లె మోదుఁగుల్
లీలను గోయిల ల్మగుల లేఁతచిగుళ్లను మెక్కి నిక్కి బ
ల్సొలుచుఁ గూసెఁ గామురులు చొక్కియు సోలియుఁ బింత సెందఁగన్.272

క నారద వసంతసింహము, వారని కింకరిని శిశిరవారణమును గం
భీరతఁ గింశుకనఖముల, ధారుణి వెసఁ జీల్చి పాలిచె దర్ప మెలర్పగా 273

క బలిమిగ దుషారనాగము, నిలఁగూల్చితి ననుచు నవ్వె నెలమి వసంతుం
డలలోధ్రకుందకుట్మల, సలలితహాసములచేతఁ జతురత్వముగన్ 274

క తనపుత్రుఁడు తనకంటెను, ఘనుఁడై యామ్యాశనుండఁ గని నే నిచటం
జనరా దనినటువలెఁదా, ధనదునిదిశ సంచరించెఁ దరణి యధేచ్ఛన్ 275

సీ కాంతిమైఁబూచినకర్ణికారవనంబు లవనీశపత్రము లమలహేమ
రమ్యభూషలవలె రాజిల్లె నీపము ల్పార్థివసన్యాస్యభవ్యరాజ
సుతకింకరులమాడ్కి శోభిల్లెఁ బుష్పితోజ్వలరక్తవంజులశ్రీచారువనులు
రహిని వసంతభూరమణుని కడఁ గ్రాలు సంగ్రామశోణితరక్తులునైన
తే. భటుల శ్రీవడి కాణించె వనములందుఁ,దేబరిల్లెడితేటులు తివిరి పింజ
రితములై సఖురాకను సతత పులకి,తాంతరంగా త్తమా సజ్జనాళీ బోలి.
ఆ. ఏటియొడ్డులందు నెసఁగు ప్రబ్బలితీఁగ,లిలను మత్సమానవృత్త మేది
యనుచు వ్రేళ్లఁ జూపి యాడెడికైవడిఁ,బువ్వగుచ్ఛపటలిబొలుపు మిగిలె
వ. దేవముసీంద్రా! బదరికాశ్రమమునందు రక్తపలాశకిరణసంకాశదేహయును, గిం
శుకచరణయును, వికసితాబ్జవదనయును, బిల్వఫలకుచయును, వికసత్కుందదం
తయును, మంజరీకరవిరాజితయును, బంధూకాధారయును, సింధుకనవాం
కురయును, బురుషకోకిలదివ్యనాదయును, గంకోలవస్త్రయును, మయూర
వారభూషణయును, సారసారావమంజీరయును, భాగ్వంశరసనయును, మద
హంసగమనయును బువ్వమాలాంశుకయును, సంసర్గరోమరాజివిరాజితయు
నైన వసంతలక్ష్మి సంప్రాప్తం బయ్యె నంత 278

క నారద! నారాయణుఁ డిం,పారఁగ నావేళ బదరికాశ్రమభాగ్యో
దారము నఖిలాశలఁ గని, శోకాస్త్రం డైనమరునిఁ జూచెఁ బిదపన్. 279

ఆ. అని పులస్త్యుఁ డాడ ననియె నాతఁడు వెండి,సంయమీంద్రసర్వజగములకును

నాథుఁడై వెలుంగు నారాయణుఁడు గాంచె, బకరిక్షయమునఁ బాలిఁనెవని.

మత్త వానిసంస్థితి నాకుఁ జెప్పు మవార్యతేజ యటన్న నా
మాని యిట్లనె చక్రివృత్రుఁడు మన్మథుం డొగి శంభుకో
పానలమ్మున దగ్ధుఁడై భువి నంగహీనత నొం బ
ల్దినుఁడయ్యె నటన్న బల్కెను దేవమాని ముదంబునన్ 281

ఆ దేవదేవుఁడైన దివ్యశంభునిచేతఁ, గామదేవుఁ డేమికారణమునఁ
గాల్పఁబడెనో నాకుఁగరుణతోఁ దద్దానిఁ, జెప్పుమనఁగ నతఁడుఁజెప్పఁదొడఁగె

క దాక్షాయణి యూసతి ముఁ, దీక్షన్మృతిఁ జెందఁజూచి లేసువఁ గాని పా
లాక్షుఁడు దక్షుని బర్మము, నాక్షణమునఁ జెఱిచి తిరిగె నవసీస్థలిపై 283

వీరుఁడు మదనోన్మాదశరపీడితుఁడై తెలుపుట.

తే అలరుతూపులుకలచూరు డావృషధ్వ
జుని నపత్నీకుఁ గని రోష మొనరఁ దనదు
విలుగుణధ్వనిఁ గావించి వేడ్క మించి
పొంచి యున్మాదశరమును బూనె వాఁడు. 284

చ. పిదప వాఁడుం డన్మథుని చెట్టగుతూపులఁ దాడితుండు నై
పదరుచు బాణవిగ్ధకరిభంగిఁ దపించుచు భార్యయౌ సతిఁ
మదిఁ దని స్మరించుచును మాటికి వీతిడి రైమి వనంబులఁ
విదితసరోవరోపవనవీథులఁ గ్రుమ్మరెఁ దాపశాంతికై 285

క కాలిందీనదియందుం, దూలుచు బడఁ దానిలోని తోయము లెల్ల
న్నీలత్వగతము లై వఁతి, మాలిన్యము సెంది వేగ మలసె ముసిం ద్రా 286

క. అదిమొదలుఁజేసి తజ్జల, ము దగం భృంగాంజనంబు పోలిక నుండెం
గుదియక నది ప్రవహించును, విదితావనికేళిశాశ్వతవిధము తలిర్పన్ 287

ఆ పుణ్యకూపతీర్థభూసురకానన, సరసులందుఁ బులినసానుతీర్థ
నిఖిలభూములందు నిటలాక్షు డిచ్ఛోఁ, జేరి తిరిగి సుఖముఁ జెందఁడయ్యె

క క్షణకాలము దుఃఖించుం, క్షణకాలము పాడుచుండు నవరసభణితిం
క్షణ మాత్మపత్నిఁ దలచుం, క్షణకాలము నిదురఁబోయిస్వప్నముఁ గాంచున్

ఉ ఆకలయందు నాత్మరమ నైనసతీమణిఁ గాంచి ముద్దరా
లా! కరుణావిహీనవు దాయని యిట్లనిపల్కి భ్రాంతితో
నోకలకంఠి! నన్నిచట నొంటిగ నుంచి చనంగవచ్చునే?
పో కిఁక నైన నిల్వ నగుఁ బూర్ణదయారస మొప్పుచుండఁగన్ 290

క చెలి నీచే విడువంబడి, వలరాజనుగన్నిలోనఁ బడి దగ్ధుఁడ నై
కలతనుఁ జెందితిఁ గావున, వల దిఁకఁ గోపంబు నీకుఁ బాలింపు మనున్ 291

చ ఆతివరో! నీకుపాదముల కంజలిజేసి వినమ్రబుద్ధిమై
సతతము సంచరించెదను సత్యము వేడుకఁ బల్కనోఁదమిం
జతురత మీఱఁజెచ్చి విని చయ్యనఁ గన్నడి తాఁకి మ్రొక్కి స
మ్మతమునఁ గౌఁగిలించుచును మాటలు చెప్పవ దేమి యిత్తఱిన్ 292

క విలపించు నరునిఁ గనుఁగొని, కలుగఁదె దయ యెవనికైనఁ గాళ్యపిలోనఁ
గలఁగెడిపతిఁ గననిర్దయ, కలదాఁ నీ కడ్డికలదు కాంతామణిరో!. 293

ఉ కన్నెరో! నీవు తొల్లి ననుఁ గన్గొని మోదముమీఱ నాయకా!
నిన్నెడఁబాసి లోకమున నేమనఁజాలను నిక్కమంచు నా
కున్నతిఁ జెప్పి తప్పితి వి దొప్పునె వేగమె వచ్చి తాపమిం
దిన్నఁగ దీర్చి ప్రోవు మిఁక దివ్యసుఖాత్ముఁడ నాదు నీదయన్ 294

క వేఱుగ నాసంతాపము, లీఱిది శపథంబు నిజము విరినపూన్కిం
బాఱఁ దోలుము కంతుని, వేఱేడి రైనట్టివాఁడ వెలఁదిరో! కనుమా 295

తే అటుల విలపించి స్వప్నాంతరమందు బుద్ధుఁ
డగుచు డగ్గుత్తికనుసారె నడవిఁ గాయ
చున్నవారుఁ గాంచి మరుఁ డంత నోర్వలేక
వింట నారిని సారించి విక్రమించి 296

క సంతాపనశరము న్వడిఁ, బంతంబునఁ గూర్చి మగలఁ బరశివుపైన
న్వింతఁగ వైచెను దానఁ, సంతాపితుఁ డగుచు మగుడసాంబుఁడు మిగులన్.

క వెగడొందుచు భూతాకారము, జగమంతటఁ జేసి చేసి జడమతి యగుచుఁ
వగపున వసింపఁ బొడఁగని, మగఁటిమితో మరుఁడు మగుడమహితస్ఫూర్తిన్.

చ. కరము విజృంభణాస్త్రమున గాసిలఁగొట్టి విజృంభితుండు నై
పరఁగుచునుండ దన్నిశితబాణవితుణ్ణుఁడు నా మహేశ్వరుం
డరతిని బూని యంతటను హా! యని మిక్కిలి సంచరించుచుం
బరిభవ మొంది కుంది కడుబాధనుఁ జెందెను సంయమీశ్వరా! 299

క అంతట జగత్ప్రతిష్ఠానుని, సంతతపాంచాలికాఖ్యు సమరసు నలకా
కాంతసుతుఁ గాంచి యాతని, చెంతకుఁ జని వానితోడ శివుఁడాడెఁ దగన్

సీ. ఖ్యాతివ్యవ్య! యొకమాటఁ బాటించి యిప్పుడు చెప్పెద నద్దానిఁజేయు; మమిత
విక్రమశాలివై వెలయుచున్నావన విని వాఁడు పలికెను విశ్వనాథ!
పనియేమి చెప్పుమా పని యెవరించెద నది దేవతాభేద్య మైనదైన
నతులవీర్యుఁడ వగుహర నీకు దాసుఁడ భక్తియుక్తుఁడ నని పలుక; సంత
ఆ సించి శివుఁడు పుత్ర! చెప్పెద నాసలి, నాళిమొందఁ జూచి నన్ను మరుఁడు
సమయ మిది యటంచు సంతాపనోన్మాద, వరవిజృంభణాస్త్ర వహ్నిఁగాల్చి.

క. కట్టా! తద్విరహా ముచే, నట్టి ట్టా ంనినోటు ! లంతట వెట్టిం
బట్టి చరించితిఁ గంతుఁడు, ట్టరివాఁ డనుచు మదికిఁ ! దెలిసెను వత్సా! 302

క. కామాగ్నిదగ్ధదేహుఁడ, నై మహితోన్మాదశస్త్ర ! హతి సృక్కి సుళో
ద్దామరతిధైర్యములులే, కీమాడ్కిం బిక్కినాఁడ ! నిత్తఱిఁ జుండీ! 303

క మదనప్రణున్నములు నై, పొదలెడిసంతాపనాది ! భూరిశేరతలి
న్వితమునఁగఁ దాల్చుశ క్తిమూ, బదిలంబుఁగ నీకు దప్పఁ ! బకునికిఁదరమే 304

ఉ కావునఁ గోరు మీవనుచుఁ ! గాళగళుండు వచింప వాఁ డొగి
వావిరిఁ దల్పికాండములఁ ! బంధురశి క్తినిఁ దాల్చి వెట్టిమై
పోవుచునుండఁ జూచి మదిఁ ! బొంగుచు శంకరుఁ డాడె వానితో
నీవు మదీయవాం ఛితము ! నియ్యెడఁ దీర్చినవాఁడ వందుచే 305

వ మిత్రపుత్రా! నీకుఁ బ్రతిపూజనము కొఱకు వరము నిచ్చెద నఖిలలోకహాస్య
కారి వగునినుఁ ద్రైత్రమాసమం దెపుడు బాలతరుణవృద్ధయువతులలో నెవ్వ
రతిభ క్తిఁజూచి కాఁకి పూబింతురో వారంద ఱాయున్మాదమునుఁ దాల్చి నీచెం
గట నాడుచుఁ బాడుచుఁ గ్రీడించుచు వాద్యములఁ బోరుకొల్చుచు హాస్యవ
చోనురక్తులయి మెలంగుచు నుండి తుదకు మోగరతు లయ్యెదరు నీవు
మన్మామమునఁ బాంచాలికేశ్వరుఁడ వని జగత్ప్రసిద్ధుఁడ వయ్యెదవు ఇంతియ
కాక మదనుగ్రహమునఁ బూజ్యతేముఁడవయి సకలపురుషులకుఁ గోరినకోర్కె
లిచ్చువాఁడవు కాఁగలవు పొమ్మని యానతిచ్చిన విరూపాక్షునకు నమస్కరించి
యతఁడు డాఁకిణమున దీఱితోఁ గదలి వృత్తవనత్రిభృన్నగ్నదేశములఁ దాఁటి
కాలంజరమున కుత్తరమం దుండునదియును, హిమవద్గిరికి దక్షిణమునఁ బొద
లుచున్న పుణ్యప్రదేశమునుఁ జేరి యచట నివసించి రుద్రప్రసాదమునఁ
బూజ్యుఁడై రాజిల్లుచుండె నని చెప్పి పులస్త్యుఁడు వెండియు నారదున
కిట్లనియె 306

మదనుఁడు మరల హరునిచే గాయుట.

చ ధనదునిపుత్రుఁ డేఁగఁ గని ! ధైర్యముతోడఁ ద్రినేత్రుఁ డాయెడ
మన మలకాఖ్య వింధ్యగిరి ! మంజులభాగముఁ జేరె వెంటనే
మనసిజుఁ డంత వేగమున ! మానక యచ్చటి కేగి శంకరుం
గని చిగురాకుఁదూపులనుఁ ! గాసిలఁ గొట్టుతమిం జెలంగఁగన్. 307

తే చూచి యతివేగమునఁ బాతి ! సొంపుతోడ
భామలనుఁగూడి మోసీంద్ర ! పటల మెచట
నుండె నాభీమదారు వ ! నోర్వఁ జేరె
నంగజాతానుసృతుఁడయి ! హరుఁడు భీతి 308

ఉ చేరినఁ జూచి సంయములు । శీఘ్రమె నమ్రశిరస్కులై నమ
స్కారముచేసి నిల్వఁ గని । శంభుఁడు భిక్ష మొసంగుఁ డంచు వే
సారులు వారితోఁ బలుక । సంయము లంతట నూరకుండఁ ద
ద్భూరిసుపుణ్యదాశ్రమపు।భూములఁ గ్రుమ్మరె నాతఁ డీశ్వరన్ 309

సీ వర్ధించు శంభుని । వారకిఁ బోఁడఁగాంచి భార్గవాత్రేయుల।భార్య లెల్ల
మునిపత్నులును మోహా।మున మున్ని నిర్గతసత్త్వులై తో।భముఁ।జాల జెంది
రపు డరుంధతియు న।హల్యయు శ్రద్ధతో నాత్తశ్రపూజాప।కాత్మతత్త్వ
మొప్పారుచుండఁగ । నుండిరి వలఁపునఁ జెలఁగి తక్కి।నచెలులు ఁ ము

తే. బాతికినిఁ బిక్ష తమతమ।పతుల సుతుల
నాశ్రమంబుల విడనాడి । హరుఁడు చనిన
సరణిఁ జేరిరి కరిణులు । కరి మెలంగు
చోటులకుఁ జేరుచందాన । సుభగచరిత! 310

మునులు హరలింగము బుడమిపై బడునట్లు శపియించుట.

చ తమసతు లేగఁ జూచి కడుఁ।దల్లడ మొందుచు భార్గవాదిసం
యములు విశేషకోప మడ।రార మహేశునిఁ జూచి పీని లిం
గము పడిపోవ నిక్క మని । ఖండితవాక్కుల నాడి రందుచేఁ
త మహిని వ్రచ్చి దూరె వడిఁ । దచ్ఛివలింగము సంయమీశ్వరా 311

తే భవుఁడు తనలింగ మవనిపైఁ । బడినఁ దాఁగె
ధరణి నగి వ్రచ్చి చని రసా।తలముఁ జేరి
పిదప బ్రహ్మాండమంతటఁ । బెఱిఁగి పైన
వెలిఁగె నిజకాంతి దిక్కుల । వెలయుచుండ 312

క ఆవేళఁ గిరిగెఁ గొండలు, భూవనధులు నదులు వృక్ష।పుణ్యస్థలముల్
స్థావరజంగమములతలో, కావళికల్లోల మొంద । నగణితతేజా! 313

తే బాధపడులోకములఁ జూచి । బ్రహ్మ వడినిఁ
బుండరీకాక్షు దర్శింపఁ । బూని పాల
కడలి కడకేగి యచ్యోటఁ । గ్రాలుచున్న
హరికి వలఁగొని మ్రొక్కి యి।ట్లనియె భక్తి. 314

క శ్రీవత్సాంకితవక్షా!, దేవారిధ్వంసదీక్ష! । దీనసురక్షా!
భావజ్ఞ! సర్వలోకము, లీవేళ గలతఁ జెందె । నేలొకొ చూడన్ 315

చ. అని వచియించు బ్రహ్మఁ గని । యచ్యుతుఁ డిట్లనె చారుకావసం
బున విహరించుశంకరునిఁ । బోలఁగఁ జూచి మును లృషింపఁగా
ఘనతరశంభులింగ మిల । గ్రక్కునఁ దున్ని పడఁ । దదార్తిచే
తను ధర యిట్టికంపమునుఁ । దాల్చి నన న్భరమేష్ఠి భ్రాంతితోన్. 316

తే. అవిచిత్రము విని భ క్తినాథ సర్వ, దేవతాధీశ! మన మింకఁ గవిరి యుచటి
కేఁగుద మటంచు సాకెకు గనిట్లుచెప్పె,వినయ మింపారుచుండఁ గ విను తచరిత

పరమేష్ఠికోశలు శివలింగాద్యంకముఁ గన వరుగుట.

ఉ అంతట బ్రహ్మదేవుఁ డఖలాతతలోకపుఁ డైనశౌరియున్
సంతనకట్టి యాయెడనుశంకరలింగము వెల్గుచోటి కి
త్యంతరయంబునం జని విధయస్థలి మాతినదైనతచ్ఛివా
కాంతుని లింగమూర్తిఁ గని గాఢతరాద్భుతు లైరి పిమ్మటన్ 318

వ మారి దానిమూలమునుఁ గనఁ దలఁచి 319

క. వినతాసుత వాహనుఁడై, ఘన మగుబలిగృహముఁ జేరి కలవిహఁడుచుం
డిన బుద్ధిఁ దిరుగుచుండెను, వనజాసనుఁ డాక్షణంబ వడిదానిఁ గనన్ 320

తే అంచపై నెక్కిదానిదా నంత మరయఁ
గడఁగి పైనుండుసప్తలోకముల కేగి
వెదకి తుదిఁ గానఁజాలక విసిగి మరల
వచ్చె భూలోకమునకు విభగ్నవృత్తి 321

ఉ క్రిందట నేడులోకములఁ గేశవుఁ డాశివలింగమూలమున్
బొందఁ నశక్తుఁ డై మఱలి భూస్థలిఁ జేరెను నంత భక్తి బ
ల్కిందుకొనంగ వారపుడు గాఢమహేశ్వరలింగసన్నిధిం
జెంది నమస్కరించి నుతి చేయఁ దొడంగిరి సంయమీశ్వరా! 322

సీ శ్రీకర శంకర శివ మహేశ్వర శర్వ సురవైరినాశక శూలహస్త
భీమూతవాహన శితకంఠి పరమేశ సర్వేశ కనకాక్ష సత్యదీక్ష
కవివర్య దక్షయాగధ్వంస వృషకేత నాభ్రకేశాభవహార త్రినేత్ర
అహిరాజకేయూర హాలాహలాహార బాలేందుభూషసర్వకృత్తపోష

తే పుణ్యచారిత్ర యి జగంబునకుఁ జూడ, నాదిమధ్యావసానము లరయ నీవ
దేవదేవ మహాదేవదివ్యభావ, జోత నీకును సన్నుత సుభగచరిత! 323

వ. అని వినుతింపుచుండి రంత. 324

తే. ఇటుల సంస్తూయమానుఁ డై హితవుగదుర
వాగ్మి వరుఁడునుఁ దద్దారువనగుఁ డైన
హరుఁడు నిజరూపమున వారి కనియె నపుడు
మానికులరాజ! సద్గుణమహితతేజ. 325

క. సురనాథులార! పరిభవ, పరివిభుఁడను గామతప్తబంధురలేనుఁడం
గరమస్వస్థుఁడ నగునను, విరామ మే లేకయుండ వి స్మృతభక్తిన్ 326

క. పొగడెద రేలొకొ తెలియదు, వగఁగుంటక పల్కుఁ డనిన వారని రపు డో

జగదీశ్వర! నీలింగము, జగతిం బడినందువలనఁ గ జనముల కెల్లన్ 327
క ప్రాకటభారంబై యది, వీఁకను జెన్నారె దానిఁ గ బ్రతి స్మరలం
గైకొనఁ దగు నని వేఁడెద, మీకరణినిఁ బూన్కి మీఁదఁ గనెలమి మహేశా!.
చ అనుటయు శర్వుఁ డిట్లనియెఁ గ నబ్జజమాళవులార! దేవత
ల్మనములఁ గా నెపుడు గ మామకలింగముఁ బూజఁజేయుచుఁ
దనరెడివార లైనయెడఁ గ దప్పక దీనిఁ గ్రహింతు నట్టుకా
దనిన గ్రహింప నెన్నటికిఁ గ దథ్య మటం చని పల్కె సంయమీ! 329
క. అనవిని కేశవుఁ డప్పుడు, యని తమి వాక్కుచ్చె నంత గ నబ్జజుఁడు మహీ
వినయమున హేమపింగళ, ఘనలింగము న్వయముఁగానె గైకొనె వేడ్కన్.
క పిమ్మట భగవంతుఁడు నా, బమ్మ చతుర్వర్ణమార్గభవపూజల నా
కుమ్మడినిఁ జేసి భక్తిం, గ్రమ్మఱ నవి దెలియుటకును గ గాంక్ష లిగ్వన్. 331

నలువ నాలుగాశ్రమములకును లింగపూజావిధానముఁ గల్పించుట.

క నానావిధరీతులఁదగి, జ్ఞానానందప్రథనకరశాస్త్రములన్
మానుగ వానికిఁ జేసెన, నూనము గాకుండునట్లు గ లురుతరభక్తిన్ 332
తే అందు మొదటిది శైవమగ్న్యంబు పాశు
పతము మూఁడవయదియు నై గ పరఁగుచుండుఁ
గాలదమనంబు సారిది కగపాలికంబు
నాల్గవదియౌను మునికులగనాథ వర్య! 333
సి శక్తినాముఁడు వసిష్ఠప్రియపుత్రుఁడు శివుఁడయ్యె స్వయముగఁ గ జీతినిఁ దొల్లి
యతనికిఁ బ్రియశిష్యుఁ గ డాయె గోపాయనుఁ డని వినఁబడుతపోధనుఁడు నైన
వరభరద్వాజుండు గ వర్ష్యమహాపాశుపతుఁడయ్యె నతనికిఁ గ బార్థివముఖి
జాతుఁడౌ సోమకేశ్వరుఁడు శిష్యుం డయ్యె నరవినాపస్తంబసంయమీంద్రుఁ
తే డెలమిఁ గాలాస్యుఁడయ్యె గ్రోధేశ్వరాఖ్యుఁ
డతనికిని ఛాత్రుఁ డాయె నగత్యధికబలుఁడు
ధనదుఁడు మహోగ్రవ్రతంబునఁ గ దనరె నట్టి
దివ్యచారిత్రునకు మహాదీప్తిగులుక. 334
ఆ శూద్రజుండు నగుచు గ సొంపారి సంతత, వీర్యవంతుఁ డగుచు గ వెలసి భూరి
యన్న! లపసి యైనగయర్షోదరుం డను,వాఁడు శిష్యుఁ డయ్యె గ వాసి మిగుల
క. నారద! భగవంతుఁడు నా, సారసభవుఁ డభవపూజ గ సల్పుటకొఱకై
చారుచతురాశ్రమస్థితి, నీరీతిగ జేసి తనదు గృహమున కరిగెన్ 336
చ నలువ నిజాలయంబునకు గ నర్మిలి నేగ హరుండు హాటకో
జ్వల నిజలింగరూపు ముపసంహృతిఁ జేసి విచిత్రకాటవీ

స్థలమున సూత్మలింగముఁ బ్రసన్నముఁగాఁగఁ బ్రతిష్ఠచేసి వి
చ్చలవిడి నంతబా దిరిగె శ్రాంతి సుఖంబును గోరి సంయమీ! 337

వ అని పులస్త్యుఁ డాడిన విని నారదుండు తరువాతివృత్తాంతం బానతిమ్మని యడిగిన. 338

క థాకాథరరుచివారా!, వారణసంతాపహరణవర్ణితధీరా!
ధీరజనకార్యకారా!, కారణపురుషావతారా! కరుణోదారా! 339

ఉ. శ్రీమదితప్రభావ! మునిచిత్తకుశేశయదామ! సద్గుణ
స్తోమ! సుగంధకాంతసుమశోభితదామ! వినూత్ననీరద
శ్యామ! నిరస్తకామ! పటుసారదితీక్ష్ణరభీమ! ఘోరసం
గ్రామ వికర్తనాన్వయని! రాజితసాగరసోమ! రాఘవా! 340

మాలిని. నిరుపమహితవిద్యా నిత్యభావానవద్యా
పరమసుగుణహృద్యా భవ్యవేదాంతవేద్యా
గురుతరపటుసారా గోనుతాఖ్యప్రచారా
భరతభువనభారా పాపసంఘోపహారా 341


గద్యము ఇది శ్రీమద్రామచంద్రకరుణాసమాసాదితకవితావైభవ, హరితసగోత్ర సంభవ, శ్రీరామవర్ధులదుగ్ధపారావారిసుధాకర, కొండయకుమార, నయగుణ విధేయ, కొండయనామధేయవిరచితం బగుశ్రీవామనపురాణంబునందుఁ బ్రథమ స్కంధము

శ్రీ ర స్తు.

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రాయ నమః.

తెలుఁగు వామనపురాణము

ద్వితీయ స్కంధము.



సీతావ్యాకారస
వాసా! శశికోటివిశద భాసురహాసా
వాసవభోగవిలాసా
దాసా వనతీవ్రకామ దశరథరామా. 1

తే. అవధరింపుము మునిగణాగ్రధ్యుఁ డమలలలితభాషణుఁ డైనపులస్త్యుఁడంత
నబ్జభవునికుమారుండు నైన నారదునిఁగనుంగొనిపలికెసంతోష మొదవ. 2

వారునికంటిమంటచేత మన్మథుఁడు కాలిపోవుట.

ఆ. లేటియల్లివాఁడు లెరుగుఁడుఁబడుగట్టువిల్తునచటఁ జూచి విసిఁగి మఱలఁ
జెంత నిలిచి ముందుఁ జేరి శింగిణిఁ దాల్చి, గాసిచెట్టుగడఁగెఁ గడిమిమెఱసి.

మ. హరుఁ డగ్రస్థితుఁ డైనకందుఁ గని కోపాత్మాశదృష్టి న్మిర
శ్చరణాగ్రంబులదాఁకఁ జూచె నపుడాశార్వత్రినేత్రాగ్నిదు
స్తరవేగంబునఁ గాముపాదయుగముధ్వప్రాంతపర్యంతమా
తరుణం బందునఁ గాల్చె మేలని బుధు ల్దర్పించి భాషింపఁగన్ 4

ఆ దర్పకుండు తనదుపదగ్ధపాదంబులఁ,గాంచి మేటిఁడైన కార్ముకంబు
విడిచె నంత నదియు విస్మయ మొప్పార, నైదువిధము లైనర నరిగె నపుడు.

వ ముసీంద్రా! వానియందు. 6

ఉ. ఏయది ముష్టిబంధమున నేర్పడి హేమమయాతిశోభతో
నాయది భూరిదీధితుల హర్షదమై సుమనోభిరామమై
పాయని మేటితావులకుఁ బాళి సుపూజ్యమునై ధరిత్రిలో
నాయుడఁ జంపకాఖ్యతరువై జనియించెను వింతమాఱుగన్. 7

తే. వజ్రభూమితలోత్తరూపభాసురంబు నైన నాభీస్థలంబు పెంపారునట్టి
పకుళ నామనగంబు నై వాసికెక్కి కేసరారణ్యమునఁ బుట్టి తీలిని మాని

ఉ. నీలమణిప్రభూమితవినిర్మలకార్ముకకోటిమత్తభృం
గాలిసుశోభితస్థితినిఁ గన్పడు పాటలమయ్యె సోమకిం
ద్రాలఘుకాంతిఁ గల్గి తనరారుచు నాభికి ముట్టికూర్ధ్వమై
క్రాలెడి దైనచోటు శశికాంతకరంబులశోభితంబునై 9

సీ పంచగుల్మంబులఁబరఁగుచూలతియయ్యె మొనసిక్రింది౦సు నై
మొనసెముట్టి కెలమినూర్ధ్వంబు గా నెఁగివిద్రుమభూమితం బగుస్థలముసంతతమ్ము చెక్కు
తీరులుకల మల్లెతీఁగయై జన్మించె నొడలు కాలెడితెఱఁడిసి మరుఁడు
విడిచినతోలులు వేలకొలందిరమ్యనులు దేవాచరితములు జాతి

తే కలితములుఁ దానితావులుఁ గమ్రపుష్ప
వినుతఫలములు భోజ్యంబులునగుచూత
నగముఁ బుట్టెఁ బార్వతీనాథుఁ డైన
హరుని కృపలోడ మానికులాబ్ధిచంద్ర 10

ఉ. ఈగతి శంకరుండు మరునీర్ష్యనుఁ బొందినబుద్ధిఁ దగ్గునిం
గాఁగ నొనర్చి భీష్మమగుకాయముఁ దాచి విశేషపుణ్యభూ
భాగముఁ గోరి శీతగిరివాసముఁ జేరెఁ దపం బొనర్ప బల్
రాగిలుభక్తితోడ సురరాజి నుతింపుచు నుండఁ జెచ్చెఱన్. 11

ఆ సాస్రచాపుఁ డైనస్మరుఁ డభవునిచేత, దగ్ధుఁ డయ్యెఁ దొల్లి గాన వలన
వాఁ డనంగుఁ డగుచుఁ బటుధనుర్ధారియై, దేవపూజ్యసరణిఁ జేజరిల్లె 12

వ. అనిచెప్పి మఱియు నిట్లనియె 13

క నారద! నారాయణుఁడు, ధీరుం డగుమదనుఁ జూచి ధృతి నగి మారా!
శూరా! యిటుండు మని యీ, తీరున భాషించె నపుడు దివిజులు చూడన్

క ఆతని సుస్థిరవృత్తినిఁ, జేతోభవుఁ డంతఁ జూచి చిత్రగుఁ డయ్యెఁ
ఖ్యాతిని వసంతుఁ డాతఁడు, నాతత మగుచింత నొందె నత్యధికముగన్. 15

శా రంభా సుందరి తత్పురాణమున సంరంభోక్తిచాతుర్యముఁ
జుంభత్తేజముఁ జూచి స్వాగతమునఁ సొంపారఁ బూజించి ని
ర్దంభత్వంబున నుండె నంతట జగత్సంతాపనానంగవి
స్రంభప్రక్రియతోడ నుండినవసంతున్నిర్దయాక్రాంతునిన్ 16

క. నారాయణుండు కని నగి, రారా! నిలు మింక టంచు రహిసుమయుతమా
సారప్రసూనమంజరిఁ, గోరికఁ జేబట్టి వారు గుదికొని చూడన్ 17

ఆ మిహిపసిండిమేన మించినబాలిక, నొకతెఁ దొడలయందు నుజ్వలంపు
నీటుగుల్కునటుల నిర్మించెఁ దనరహో, మహిమవలన ముందు మహితతేజ!

నారాయణాశ్రయనమూర్యనిఁ జాచి మదనుఁడు భ్రమసి రతిగాఁదలంచుట.

క కుసుమునఁ బుట్టినదియు నై, నెఱిఁగలసర్వాంగములను నెగడెడు లేఁబ్రా
వితీవినిఁ గని మరుఁ డీసతి, యజీముఖీ నారతియ యేమొ యని భావించెన్.

క మాటలు కన్నులు దృగ్గతి, నీటగుకుటిలాలకములు నెఱి కన్బొమలుగా
వాటంపు ముక్కు వాలెఱి, దీటగు నారతికిఁ జూడఁ దెల్లముఁగాఁగన్. 20

సీ చేరిన సజ్జనశ్రేణిచందంబున మగ్నచూచుకములై మహితపీవ
రావిరళంబులై యలరారు దీనిగుబ్బలు దానినన్నెల్లి పాళిఁ జెలఁగె
వళులమూఁడిటిచేత వఱలెడియీచెలి సన్ననియుదర మాసకియ దనఁగఁ
బొలుపొందెఁ దేటులు పులినముకడనుండి సరసికిఁ బోయిన సరణిఁగులక్క

లే జఘనమునునుండి నూఁగారు స్తనతటద్వ
యమునుఁ గన నేగుచున్నదో యనఁగ వెలసెఁ
గనుల కానంద మగుచు సీకాంతకాయ
మబ్జకింజల్కసన్నిభ మయ్యె నారఁ! 21

ఆ. పాలకడలిఁ దఱచు పట్ల వాసుకిచేత, నలరు నట్టిమంద రాద్రికరణి
దివ్యరశనచేత దీప్తమై యీనాతి, వెడఁదనడుము వెలసె వింతఁ గులుక. 22

క విరి బోడిదొండలు కదళీ, తరులా యననొప్పెఁ జూడఁ దథ్యముగాఁ గం
దరతుల్య మగుచుఁ బొక్కిటి, కర మరుదున వెలసె నారఁ! కమనీయంబై. 23

ఆ. మఱుఁగుపడిన చీలమండచేనొప్పారు, జానువులు విలోమజంఘికలును
లత్తుకలు రహించు లలితపాదంబు లీసొగసుకత్తె కమరెఁ బోద్యమగుచు.

క. నెలరా మొగ మది నునువె, న్నెలరా వాల్గంటినవ్వు నీలపురుచిచే
నలరారె మేలుకీల్జడ, నెలరాలసరాల మించె నెలతనఖంబుల్ 25

క ఖ్యాతిగ మారుం డీగతి, నాతన్విని నాత్మపత్ని యనిపేర్కొని కా
మాతురుఁ డయ్యెను మనుజ, వ్రాతస్థితిఁ బలుకవశమె వసుధ న్దాసీ!. 26

క. అత్తతి మథుఁ డూర్వశిఁ గని, తత్తరపా టొదవుచుండఁ దహతహపడుచుఁ
బిత్తజునిదై మెలంగెడు, పత్తనమా! యేమి దనుచు భావించె మదిన్ 27

ఆ. రాత్రిపోవుచుండ రహితమౌనీచంద్ర, శోభసూర్యకిరణసుప్రతాప
పీడితంబు నగుచు భీతితో నీతన్వి, శరణుఁ జొచ్చె నేమొ సత్య మరయ.

క అని యిట్లు తలఁచి యచ్చర, వనితలకడఁ జేరి మౌనివరి ధ్యానముతోఁ
దనువు న్మఱచి వసించెను, జనుఁ డెవ్వఁడు పొగడనేర్చు జగతిఁ దానిఁ 29

క. అంతట నానారాయణుఁ, డంతిమభాగమున విస్మ యాక్రాంతులు నై
మంతన ముండినమదనవ, సంతాడులఁ జూచి పలికె సస్మితుఁ డగుచుఁ 30

ఆ. మన్మథాదులార! మానుగ నాయూరు, జాత యైనదీనిఁ జారుతన్వి

నిపుడె స్వర్గమునకు నింపుతోఁగానిపోయి, దేవపలికి నిదుఁడు తెవిరిమారు

చ అని వచియింప భితి పెనుపారఁగ వా రలిరూపరేఖలం
దనరుచు యౌవనాంగి యగు తత్సతిఁ గైకొని స్వర్గభూమికిం
జని దివిజాధినాథునికిఁ జారువిలాసిని యైనమూర్వశిఁ
వినయము మీఱ నిచ్చి ముని వీరులసంగతి నాడి రింపుతోఁ 32

ఉ నాకవిభుండు చిత్రపడె నాఁటనె పట్టి బలీంద్రలోకభూ
నాకములుండు నీకథ ఘనంబయి చెన్నలరారె దీనిన
స్తోకమనీషచే నెవఁడు శ్రీనిధి వినుఁ దమి నాతఁ డచ్యుత
శ్రీకరపుణ్యధామమును జేరి సుఖంబున నుండు నాగదా!. 33

ప్రహ్లాదకథాప్రారంభము

సీ మునినాథ యొకనాఁడు బుధమి హిరణ్యకశిపుఁ డనుపేరుతోఁ జెలఁగునట్టి
ఘోరాసురుని వారి పూల్చఁగాఁ దత్సుతుఁ డైనప్రహ్లాదుఁ డాయవనియందు
నభిషిక్తుఁడై బ్రాహ్మణామరభక్తితో రాజ్యంబుఁ బాలింప రమణ నృపులు
వేదోక్తవిధితోడ వివిధయాగంబులుఁ జేయుచు నుండిరి తీతిసురారి
తే తీర్థయాత్రాతపఃకామ దీప్తు లైరి, వైశ్యులందఱు నిజవృత్తి వరులు నైరి
చెలఁగి శూద్రులు బ్రాహ్మణ సేవచేసి, వాసికెక్కిరి సత్కీర్తి వఱలుచుండ
తే ధర్మకర్తార్థమంబులఁ దగిరి నాల్గు, వంగడమ్ములవారలు వాసిఁ గాంచి
రవుడు నిజవృత్తియుక్తులై యమరవరులు, సంతసించుచు నుండిరి సంతతంబు.

చ్యవనమునిచరితము.

క. అగణితదివ్యతపస్వియు, నిగమాంతవిచారపరుఁడు నిష్కాముఁడు నా
భృగుపుత్రుం డగుచ్యవనుఁడు, మగఁటిమితో నొక్కనాఁడు మహితస్ఫూర్తిన్.

వ. మునీంద్రా! స్నానార్థమై నర్మదానదికిని వైనాకులేశ్వరతీర్థంబుకుఁ జని మహాదేవు నట దర్శించి మునుఁగుటకొఱకు నదీజలమందు దిగిన నెఱుపగుకడకన్నులు కల పామొకటి యతనిగ్రహించిన భయపడి మనంబున వనజాతుని నుతించె దాని వలన నా విషములేనిదై భయంకరముగఁ బాతాళలోకమునకుఁ గొని చని విషహీనతఁజేసి తన్ముని విడిచిపోయినదయ్యెనంత నతఁడు పాముచేత విడువఁ బడి యంతటఁ బూర్వరూపుండై నాగకన్యలందోడి ముచ్చటలరఁ గిరిఁగి దానవేం ద్రపురంబుఁ బ్రవేశించి తదర్చితుఁడై పిదపఁ బ్రహ్లాదుని కగపడె ననిపలికి పుల స్త్యుఁడు వెండియు నిట్లనియె. 37

క. నారద! ప్రహ్లాదుం డా, భూరితపోధనునిఁ జూచి పూజించి మునీ!
కూరిమి నిక్కడి కేలా, చేరితి రన నతఁడు పలికెఁ జిత్తం బలరన్ 38

క. ఏనర్మదలో మునుఁగం, గాఁ గనియొకపాము నన్ను ∫ గ్రహొని యిటకుం
బూనికఁ దెచ్చినవచ్చితి, దానవవర! యన నతండు ∫ తతభక్తిమెయిన్ 39

మ. మునినాథా ! బలిసద్మమందు మతియుఁ ∫ భూమ్యంతర్గతిఁజొంబులఁ
వినుతింపందగి పుణ్యదాయకములై ∫ వెల్లొందుతీర్థంబుల
న్మనసాప్యారఁగ నాకుఁ జెప్పి కరుణ ∫ న్మన్నింప నర్హుండ వీ
వన హర్షంబునుఁ జెంది దైత్యపతితో ∫ నామానివర్యుం డనెన్ 40

క ధర నైమిషతీర్థము పు, ష్కరమునఁ బుష్కరము నాగ ∫ పురిఁ జక్రాక్షం
బరఁగినతీర్థము మేలని, నిరతముఁ గొనియాడుచుండ్రు ∫ నిరుపమతేజుల్. 41

చ అన విని సంతసించి యతఁ ∫ డత్తతి నైమిషతీర్థసేవఁజే
యను మఁనెంచి రాక్షసుల ∫ నందఱఁజూచి మునీశ్వరుండు చె
ప్పినగతిఁ దజ్జలంబుల న ∫ పేక్షనుఁ గ్రుంకి మురారిఁ బీతవ
స్త్రునిఁ గని పూజసల్పుటకుఁ ∫ దుష్టిజనం దగుఁగాన మిారొగిన్ 42

ఉ. సంతస మొప్ప లెం డనిన ∫ సాధుమనంబుల దైత్యదానవు
ల్సంతన కట్టి భక్తిని ర ∫ సాతలము న్వీడనాడి భూస్థలా
భ్యంతరనైమిషాటవికి ∫ నత్తఱిఁ జేరి తదీయతీర్థమం
దింతనరాని భక్తి జని∫యింపఁగ స్నానముచేసిరో మునీ! 43

క. శ్రీమంతుఁడు దైత్యకుల, స్వామియు నై ఖ్యాతిఁ గనిన ∫ ప్రహ్లాదుండా
భూమిని వేఁటను సొచ్చుచు, సామీప్యమునం దిరుగుచు ∫ సంయమినాథా!.44

మ. ఉరుపుణ్యప్రద యీచు వారియుత యై ∫ యుద్వృత్తవేగంబునఁ
ధరపైఁ బాఁఅసరస్వతీనదిని హృ∫ద్యం బౌట వీక్షించి చెం
త రహిం గొప్పసుతోమ్మలం దనరి వి∫స్తారాన్వయశ్రీతో త్తఫీ
కరమా సాలనగంబు దానికిడ బ∫ల్లాళప్రభన్మిక్కిలిన్ 45

క పెనుబాములవలె విస్మయ, మును జేయుచు నొకటి కొకటి ∫ ముఖలగ్నము లై
తనరినోరములఁ గన్గొని, ఘనకోపముఁ జెంది దైత్య∫గణపతి పిదపన్ 46

ఆ. పొడుగుజడలబరువు ∫ పొలుపొంద నల్లని, బింకతోళ్లుఁ దాల్చి ∫ స్థిరతపోధి
లామమానసముల ∫ లలినొప్ప మునుల నిర్దయునిఁ గాంచి వారి∫దనీని మతియు.

క. లక్ష్మణయుతకార్ముకముల, నక్షయతూణీరముల మ∫హాజగవంబు
దక్షం బగుశార్ఙ్గంబును, వీక్షించి మహాసురాళి∫విభఁ డావేళన్ 48

కే చాంఛికులు వీ రటంచని∫లలఁచి పురుష, వర్యులగువారితో ననె∫వా స్తవముగ
ధర్మనాశన మనునట్టి ∫ దంభ మెల్లఁ, దాల్పఁబడె నద్ది ద్విజులకుఁ∫దగదు తగదు.

క బరువగు జడ లెట తప మెట, వరబాణాసనమహాస్త్ర ∫ వారం బెట దు
ర్ధర మని తోఁచెను మీవిధిఁ, బరికింపఁగ నాకు నిపుడు ∫ పరమాద్భుతమై. 50

క అని పలుకఁజున్నప్రహ్లా, దునిఁ జూచి నరుండు పల్కె నీదోరఁపుఁదలఁపే
లను శక్తి నీకుఁగలిగిన, దనుజేశ్వర! దానిఁజూపు నీతలఁగని పూన్కిన్. 51

క అన విని దైత్యుఁడు ధర్మం, బనుసేతువుమీఁద నేన హారిశమందుం
బనిఁగొని తెరుగుదు గావున, ఘనశక్తియు నాకుఁ గలఁడు నీకలదా మాకున్. 52

శా. ఈరీతి న్వచియింపఁగా విని నరుం డీర్ష్య న్విజృంభించి బ
ల్దీరత్వంబునఁ బల్కె నూర్జితము నై నీదిపించె మాశక్తి వి
స్తారోద్యత్పటుత్వశాలి యగుచుఁ ధైర్యంబుతో మమ్ము నే
శూరుం డోర్వను శక్తుఁ డౌనె యనిలో నీతోనిష్ఠురిం దానవా 53

ఆ నీవు లెలియు కిట్లు నీకుఁ జను బలికితి, వనిన దైత్యనాథుఁ డాగ్రహించి
యొట్టు లైన మిమ్ము నెదిరించి పోరి నే,జయముఁ గాంచువాఁడఁజగతి ననుచు

నరప్రహ్లాదులయుద్ధము.

చ పలికి ప్రతిజ్ఞఁ బూని గుణవంతుఁడు నైన దితీశ్వరుండు వి
చ్చలవిడి నున్న సేనలనుఁ జారువనాంతములోన నిల్పి ని
స్తుల మగువిల్లుఁ జేతఁగొని లోఁడనె నారినిఁ గూర్చి తద్వన
స్థలమద్రువంగఁజెసె గుణశబ్దము నాయెడ సంయమీశ్వరా! 55

క. అంతట నరుఁ డజగవమును, బంటంబున వంచి నిశితబాణములన్
నింతగ విడిచిన దైత్యుం, డింతిం తనరానికోప మేర్పడ నంతన్. 56

సీ. భర్మపుంఖోజ్వల బవనాశ్మములతోడ నాబాణములఁ ద్రుంచె నంత నరుఁడు
తనకోల లతనిచే ధరఁగూలుటనుఁ జూచి క్రమ్మఱి విల్వంచి కఠినభూరి
శరములసంధించి సరగునవైచె నీచందాన రెండేసి సరవి నరుఁడు
మూఁడస్త్రముల నేసె మెనసి దానవఁజు నరుఁడంతటను ప్రేసెనాల్గుశస్త్ర

ఆ. ములను విడిచి మరల మోహారంబుగఁ బంచ
బాణములనుఁ బఱపు బాహాశ్మ క్షి
నంత దానవేంద్రుఁ డా బుసిపైఁ దీవ్ర
శరము లాఱుఁ బఱపె సత్వరముగ 57

క. వడి నరుఁ డెనిమిదితూఁపుల, జడియఁగ దితిపుత్రుఁ గొట్ట శౌర్యస్ఫూర్తిన్
గడిమినిఁ దొమ్మిది చిలుకులు, విడిచెను నరుమీఁద దైత్యవిభుఁ డావేళన్ 58

క ముప్పదియా మ్మ్రుల గుఱిఁ, దప్పక నరుఁ డతని ప్రేసె దైత్యుఁడు వానిం
దప్పించుకొని రయంబున, నప్పుడు పెనుకోప మడర నమితోద్ధతి మై 59

క. పెబ్బది రెండుశరంబుల, నబ్బలునిన్ దూల నేయ నతఁ డల్లి వడిన్
నిబ్బరమున శతశస్త్రము, లబ్బురమునుఁ జెంద విడిచె నసురేశుని పై. 60

ఉ. దితిజుఁడు మున్నూరస్త్రముల, గతికోపముతోడ నరుని నాగటఁ గొట్టన్

జతురతఁబట్టుతేకాండము, లతఁ డసురునిమీఁద నేసె ! నా రాయణఁడన్ 61

ఉ వెండియు వేయిగోలలను ! వేగమె ధర్మజుమీఁగ దైత్యుఁ డు
ద్దండత నేసెఁ బిమ్మటను ! దర్పముతో నిలిలేనితీరులఁ
భండనమం దొకం డొకని ! పైఁ బడవైచిరి కింకిరి వ్యహో
ద్దండపటుత్వబాహుబల ! దార్ఢ్యులు నై మునివంశశేఖరా!. 62

క నరుఁ డోవాటించి యుద్ధతిఁ, బరినితి లేనట్టిశస్త్ర ! వారంబులు పు
ష్కరభూదిశేలు న్నిండనుఁ, గర మరుదుగ విడిచె భూత ! గణ మదరి చనన్.

క గురుబలుఁ డగుప్రహ్లాదుఁడు, పరువడి నరుఁ డేసినట్టి ! బాణౌఘములఁ
వరహోమపుంఖశరములఁ, ధరఁ బిండిగఁజేసె మిగుల ! దర్పం బలరన్ 64

ఉ అంతట ! మహాపులయి ! హర్షముతో నరదానవేశ్వరుల్
పంతముఁబట్టి యొండొరుల ! పైఁ నతితృష్ణను మార్గణాళి న
త్యంతము నాట నేసికొని ! రాయిడి దానవు డాగ్రహించి బ
ల్సంతనకట్టిచాపమునఁ ! జయ్యన బ్రహ్మశరంబుఁ గూర్చినన్ 65

క కని ధర్మజుండు పెలుచను, ఘననారాయణశరంబుఁ ! గార్ముకమందున్
గనలుచు సంధించినఁ గని, దనుజుఁడు సింగిణిని సునిచె ! దహనునిశరమున్ 66

క పురుషోత్తముండు నగునరుఁ, డురవడిఁ గోదండమందు ! నుగ్రాస్త్రంబున్
నిరసించుచు సంధించెను, సురలందఱు చోద్యమొంద ! సురుచిరలీలా 67

వ. ఇట్లిరువురు శరాసనంబులఁ బిరాణఁ గఱుకుటమ్ముల నతివోసి యార్చి ఱర్చి యొక్కుమ్మడిఁ జక్కఁగ విడిచిన నవి జాజ్వల్యమానము లై పోరిపోరి శాంతి నొందె నంత సజ్జనాహ్లాదకరుం డగుప్రహ్లాదుండు తనబ్రహ్మాస్త్రము వ్యర్థం బగుటఁ గని మండిపడి వేదండశుండాదండతుల్య మగునిజభుజదండమందు గదాదండ మునుఁ దాల్చి రథమునసనుండి భూమండలికి దూఁకి వచ్చుచుండె; నపుడు నా రా యణుండు కినుకుం గదాహస్తుఁడై వచ్చునట్టిదానవాధినాథుఁ నాలోకించి స్వయ ముగఁ దనవెనుకి నరుని నునిచి ముందుఁ దాను యుద్ధకామ మగుచి త్తముకలిగి వచ్చుచుండె; నాదిలిజుఁ డంతటఁ దపోనిధియును శార్ఙ్గపాణియును బ్రహ్మ్యా తుఁడును బురాణఋషియును గురుపరాక్రముఁడును లోకపాలుఁడు నగు నారాయణదేవుని నపు డెదురింపఁ జనె ననిచెప్పి వెండియు ని ట్లనియె. 68

నారాయణుఁడు ప్రహ్లాదునితోఁ బోరుట.

క నారద! శార్ఙ్గముఁ జేఁగొని, నారాయణుఁ డగ్రమందు ! నడువం గని దు
ర్వారం బగుగద ద్రిప్పుచు, ఘోరస్థితి నతనితలనుఁ ! గొట్టెం బెలుచన్ 69

తే తద్గదాపీడితుండు నై ! తనరుధర్మ, జునికనుంగవనుండి ని ! శ్చ్యుతము నగుచు

వహ్నివర్షసమం బగు వారి పాతె, నంత దానవుఁ డేసిన శైనగదయు 70
క వరదుని తలఁదాఁకినదై, విరిసిశకాకృతులతోడఁ బృథివినిఁ గూలెన్
ధరణీధరశిఖరంబునఁ, గరకరఁబడుపిడుగురీతి గాంభీర్యనిధీ! 71

చ. దనుజుఁడు వీరుఁడై మఱియు ధైర్యముతో రథ మెక్కి చాపముం
గొని వెస వంచి తూణమున ఘోరశరంబులఁ దీసి సార్ధపత్రసం
జ్ఞునుఁ దనరారుబాణములఁ గ్రక్కునఁ గూర్చి సాధ్యమోద నే
సెను ప్రతిఘాతకారితవిశేషమనంబునఁ గల్గి సంయమీ! 72

ఆ రూఢి నర్ధచంద్రరూపము లై వచ్చు, వాఁడిబాణముల నివార్యబలుఁడు
తనదుదివ్యశస్త్రతతులచేనుగ్గాడి, వాని నొవ్వఁజేసెఁ బటిమతోడ 73

ఉ. వింతగ దైత్యవల్లభుఁడు వీరుని నాతని నేసెఁ గోలలం
బంతముఁబట్టి ధర్మజుఁడు బాగుగ దైత్యునిఁ గొట్టె శక్తిమై
నంతట మర్మభేదితము లైనశరంబులు వైచి యార్చుచుం
బొంతఁ బరస్పరంబుగను బోరిరి నీవిధి వార లుద్ధతిన్. 74

తే అలఘులఘుచిత్రసమరంబు నరయ దేవ
గణమునకుఁ బుట్టెఁ గలయిక గగనమందు
దేవదుందుభిరవములు దివిఁ జెలంగె
నతులసుమవృష్టి వారిపై నపుడు కురిసె. 75

సీ గగనస్థులై తమిఁ గ్రక్కుభుజా లీక్షింప ఘనశస్త్రులై ప్రేక్షకప్రమోద
వర్ధనంబుగ నని బటుశక్తిఁ జేయుచు దీవ్రాశుగంబుల దిశలవిదిశ
లను మతిమోహితలఁ జెల్లఁ గప్పిరి ధర్మజుఁ డామోద ధనువుఁ దాల్చి
దారుణాస్త్రములచేఁ దనుజుని సర్వాంగసంధులఁ జెండఁ జడియ కతఁడు

తే. కోపమున వేగవంతుఁడై ఘోరధనువుఁ,బట్టి కడిమిని సాధ్యుని వదనహృదయ
భేదనమొనర్చె బిలుకులఁబిలుకుతోడ, నంత గోపంబుమీఱి నారాయణుండు.

చ. దనుజుని ముష్టినిఁ బొలయు దారుణధన్వము నర్ధచంద్రరూ
పానలతోలతోఁ దునిమె నుద్ధతి దైత్యుఁడు భిన్నచాపముం
గని మతిమొక్కమేటివిలుఁ గ్రక్కునఁ గైకొని లాఘవంబునం
గనలుచు నెక్కువెట్టి శితకాండసువృష్టి జెలంగఁ జేసినన్ 77

ఆ. సాధ్యుఁ డాత్మశస్త్రచయమునఁ దాఁకొండ, ములను బిండిచేసి పుడమిఁ బల్లి
మత్సరమున వానిమహితతోదండంబు, విఱిచె నర్ధచంద్రవిశిఖమునను. 78

ఆ. ధనువు లెన్ని విఱిగి ధరఁబొలుచున్నను, వెగడుపడక దైత్యవిభుఁడు వేఱు
విండ్లఁ దాల్చుచుండ వీరుఁడు వీక్షించి, విఱిచెవానినెల్ల విపులశక్తి. 79

కి. దనుజుఁడు శింగిణి లడఁగిన, మనికితుఁడై సర్వలోహమయమై భృశతిం

దనరారుదీర్ఘపరిఘముఁ, గొని త్రిప్పుచు నతని వైన గొబ్బున వైచెన్ 80

ఉ. క్రన్నన దాని నొక్కవిశిఖంబున ద్రుంచె నరాగ్రజుండు వి
చ్ఛిన్ననిజాయుధంబుఁ గని శ్రీయుతుఁ డౌ దనుజుండు వెంటనే
పన్నుగ ముద్గరంబుఁ గొని బాహుబలంబునఁ ద్రిప్పి సాధ్యులై
నన్నువలేనికోపమున నత్తతి వైచెను సంయమీశ్వరా! 81

చ వినుతచరిత్ర ధర్మజుఁడు వేగమె వచ్చెడిముద్గరాస్త్రమున్
గని పటుశక్తితోడ దశకాండములన్ దశరీతు లేర్పఱం
గనుబడఁ గొట్టఁ దున్నిపడెఁ గాశ్యపినాయది దైత్యుఁ డుద్ధతిం
ఘన మగునొక్కచాళమును గైకొని సాధ్యునిమీఁద వైచినన్ 82

క సరగణ్యుఁడు తత్చాళము, సరవిని ఛేదింప వాఁడు శక్తిం గొని భీ
కరగతి నేయఁ దపోనిధి, ధరనర్ధేందవ్రస్త్రము ననుఁదానిం గూల్చెన్. 83

క. పటిపినశస్త్రము లన్నియు, వితతిగి ధరం బొలయుచుండ వేఱొగుధనువున్
గటికరిఁ గైకొని తూపుల, నటమునుతేఁ గాడెంచె నతని నసురుఁడు బలిమిన్ 84

లే. భువనగురుఁడును దైత్యేంద్రభూరితాప
నుండు నైనట్టి నారాయణుండు కినుక
నస్త్రమునఁ గొట్టె మృత్థనలమందు డాన
భగ్నహృదయుఁడు నై వాఁడు భ్రాంతిచెంది 85

క. అరదముపైఁబడ సారథి, బిరబిరఁ దొలఁగించె నతని వెలిఁగా నంతన్
గురుబలుఁడు లేచి క్రమ్మఱి, గరమున దృఢకార్ముకంబుఁ గైకొని కడిమిన్.

మ. అని చేయం బనిఁ బూని రాఁ గదితిపుత్రాధీశుని స్వీకునిం
గని సాధ్యుండనె దైత్య! పోరెదము పో కాఁపించి సూర్యోదయం
బునఁ జేయం దగునట్టికార్యమును సమ్మోదంబుతోఁ జేయుమీ
వనఁ బ్రహ్లాదుఁడు నైమిషాటవికిఁ దా నాయం బోయి సద్భక్తితోన్ 87

ఉ. ఆయెడ నాహ్నికక్రియను యత్నముతో నొనరించి యుద్ధముల్
జేయఁదొడంగె ధర్మజుఁడు జెచ్చెఱ నట్లనె వచ్చిపోరె నా
తోయముఁ జూచి దానవుఁడు తోరపుదాంభికు నెట్లు గెల్తు నీ
తోయమునం దటంచు నిశితోద్ధటచింతనుఁ జెందె సంయమీ!. 88

లే తపసిచంద్రమ! యీరీతి దైత్యవిభుఁడు, ధర్మపుత్రుని నెదిరించి ధైర్య మొప్ప
దివ్యవర్షసహస్రంబు దివిరి పోరి, ఘనునిఁ గెల్వంగఁజాలక కలఁగి పిదప. 89

— ప్రహ్లాదుఁడు నరనారాయణులఁగెల్వలేక వేఱొకవానికి విన్నవించుకొనుట —

సీ. ధర్మవాసునిఁజేరి భక్తితో దైత్యేందుఁ డరిగెను దేవేశ భవదినాళ
హరియు నారాయణుఁడగుసాధ్యునిఁ జయించుశక్తి నాకేలొకో చాలదయ్యెఁ

దశాకారణముఁదెల్పు ; దయనన్నుఁ బీతవాసుండు ప్రహ్లాదునిఁ ; జూచిపలికె
నురుభుజ! నీచేత ; నొగినిర్జరులచేత నాసాధ్యవిప్రుఁ డసాధ్యుఁ డాది
ఆ ననఁగ నసురుఁ డనియె ; నాతఁడు నాచేత, నని నజేయుఁ డైన ; నవని నేను
జేసినట్టిప్రతిన ; చెడి యసత్యం బౌను, సకలలోకపాల ; సత్యశీల! 90
క పీనప్రలిఙ్జాలై భువి, మానసములు తల్లడిల్ల ; మాదృశు లెట్టూ
దీనస్థితి మై మనుదురు, కాన భవన్నికటమందుఁ ; గరదలని పూన్కిన్ 91
ఆ కాయశోషణమ్ముఁ ; గావింపఁగలవాఁడ, ననుచు నిర్జరేశ్వ ; రాగ్రమందు
నిట్టు పలికె దైత్యుఁ ; డెలమి శిరఃస్నాతుఁ డగుచునుండె నజుని ; నాత్మఁ బేర్చి.
ఉ పిమ్మటఁ బీతవాసుఁ డగువిష్ణుఁడు దైత్యునిఁగార్చి పల్కె నీ
వమ్మహనీయు నెన్నటికి ; నైనను యుద్ధమునఁ జయింప కీ
విమ్మగుభక్తినిం గెలుతు వీ ; విపు డేఁగు మటన్న ఖన్నుఁడై
సమ్మతిలేక దానవుఁడు ; వయ్యనఁ బల్కెను విష్ణుమూర్తితోన్ 93
శా. దేవా! సువ్రత! మూఁడులోకములలో ; దీపింప నీధర్మజుం
డేవంకం గనఁగా నజేయుఁ డగుచో ; నే నీప్రసాదంబుచే
భావింపంబడి కీర్తిఁజెంది తుగ ; నిర్బంధప్రతాపుండ నై
యీవేళ న్వసియింప సాధ్య మగునే ; బృందారకాదుల్లనన్ 94
తే శ్రీశ! నాచే జగంబులు ; జితములయ్యె, ధర్మపుత్రుఁడు నీప్రసా ; దమున విఁకుఁ
డయ్యెనేని శచీపతి ; యనఁగ నెంత, వాఁడనంగను విని పీత ; వాసుఁ డనియె.
తే. అసురపంచాస్య! నేనె నా ; యణుండ, భువనములమీఁద దయఁజల్లి ; భూరిధర్మ
సత్ప్రవర్తనశైత ; శ్చర్యయందుఁ, దత్స్వరూపంబుతో ; నుందుఁ ; దథ్య మరయ.
క దానవ జయమునుఁ గోరితి, లేనిమహాభక్తి నామ ; హేశు ననంతుం
గానం జని సేవింపు మ, నూనజయం బలరు నీకు ; నుత్కృష్టులై 97
మ అని పీతాంబరుఁ డాడి వ్యాప్తుఁడయి దైత్యాధీశ్వరుం డంధకా
ఖ్యను జెన్నారినదానవోత్తముని వేఁడ్కం బిల్చి యావేళ ని
ట్లనె నాచేత విసృష్టమై తనరు రాజ్యశ్రీనిఁ గాఁపుంపు ప్రే
మను దైత్యాదుల నేలి కీర్తి గనుమా ; మర్యాదనో నంధకా!. 98

ప్రహ్లాదుఁడు నరనారాయణుల శరణుఁజొచ్చుట.

క మునివర ప్రహ్లాదుం డిటు, లన విని కనకాక్షుఁ డైన ; యంధకుఁ జెలమిన్
ఘన మగుభద్రాజ్యంబును, మన మలరఁగఁ దాల్చి నపుడు ; మహిలసిష్ఠన్.
తే సరవి నాయొడ బదరికా ; శ్రమమునకును
మంతు కెక్కినప్రహ్లాదుఁ ; డంత నరిగి
సాధ్యనరులనుఁ గని వారి ; చరణములకుఁ
గరములు మొగిడ్చి వలఁగొనెఁ ; గడిమిఁ బికవ. 100

క ఘనతేజుఁ డజుఁడు నా, వనజోదరుఁ డలని కనియె నీ బలిమి న్నను నీ
వనిలో జయింప కిటు ప్రణు, తిని జేసెద వెందుఁబోఁగ కుఁ దెలియ దటన్నన్.

క వినయముతో ద్రైవిక్రముండనె, నిను నెవ్వఁడు గెల్వఁగలఁడు నీ కంటె ధరం
గన దివ్యపురుషుఁ డెవ్వఁడు, వనజోదర పరమపూరుషా! వినుమా. 102

వ దేవా! నీవు నారాయణుండవు బీతవసనుండవు, జనార్దనుఁడవు, దేవుఁడును విష్ణుఁ
డవు, శార్ఙ్గచాపధరుఁడవు, నాశరహితుండవు, మహేశానుఁడవు, శాశ్వతుఁడవు
పురుషోత్తముఁడవు కావె యోగనిష్ఠాగరిష్ఠులు సతతము నినుఁ దలంచుచున్న
వారు బుద్ధిమంతులు నినుఁ బూజించెదరు స్నానశీలవ్రతులు సదా జపించుచు
న్నారు యజ్ఞము నడుపువారు నిను యజించుచుండెదరు చ్యుతములేనివాఁడ
వును, హృషీకేశవుఁడవునుఁ జక్రహస్తుఁడవును, విశ్వంభరుండవును, మహా
మీనరూపుండవును, హయమస్తకుండవును, దివ్యకమఠరూపివియును, హిరణ్యా
క్షునికిఁ బగవాఁడవును, మాతండ్రి యగుహిరణ్యకశిపుని వధించిన నృకేసరి
వియుఁ గారాద్ధమై వరాహ మైనవాఁడవును జేవదేవ్యుఁడ వగునీకు వందనం
బులు సర్వనాథుఁడవు విభుఁడ వగునట్టి యోగగరుడకేతనా! బ్రహ్మరుద్రేంద్ర
పావకయమసై ఋతివరుణవాయుకుబేరశేషసూర్యచంద్రచరాచరాదులు నీవె
కావే జగదీశ్వరా పరమేశ్వరా యని వేఁడి వెండియు నిట్లని స్తుతించె 103

సీ మాధవ భక్తసంరక్షయనివారరక్షపా వశభూమి జలనభో వాయురూప
ధరుఁడవై వేయివిధమ్ముల నిఖలలోకములందు వ్యాపించి క్రాలు నిన్నుఁ
గదనంబులో గెల్వఁగలఁ డెవ్వఁడో హృషీకేశ నిశ్శేషగనాశరహిత
పూర్ణభక్తినిఁ దోషమును జెందెదవు చూడ నితరభక్తి జయింపనెట్లు నీవు
లేశక్తుఁడవు కాన దేవేశ జగదధీశ, సంతతంబును నామగిఁ జాలభక్తి
వేఁడెదను నామొఱాలింపు వివుధదయను, భక్తమందార నతజనపాపదూర

క. నారద! ప్రహ్లాదు డు పెం,పారినసద్భక్తి నిట్లు ప్రార్థింప మహా
కారుణ్యంబున హరియమ,రారాతినిఁ జూచి పలికెఁ నతితోషమునన్. 105

నారాయణుఁడు ప్రహ్లాదునకు వరంబు నిచ్చుట

క అనుపమ మా నీస్తుతిచే, తను హృష్టుఁడ నైతి ముఖ్యతమ మగుభక్తిం
దనరిన నీవలననుగాం,చిన వాఁడఁబరాజయంబు జీతివై లేఖా!. 106

క. చితుఁ డైనకుఁడు దండము, దతఱుప్టి నొసంగుచుండు దండార్థంబై
కుతుకమున వర మొసంగెద, నతివేడ్కఁ గోరు దితిసుతాగ్రణి పూన్కిన్. 107

చ. అనవిని దైత్యకాండ జగదన్వయ! కోరినకోర్కి దీర్ప నీ
కును దగుఁగానఁ గోరెద నకుంఠితభక్తి చెలంగుచుండు నే
ననితరసాధ్యు లైనమిముఁనాజినిఁ గాతియఁ జెట్టినందుచే
లేను జనింపఁ గాయదురితంబుల నెల్లనుఁ బాపు మీశ్వరా!. 108

క. అని ప్రహ్లాదుఁడు వేఁడిన, వనజోదరుఁ డతనికల్లవరము నొసఁగి యా
దనుజేశ్వర! రెండవవర, మును దయ నిచ్చెదను గోరు పూర్ణేచ్ఛ ననన్. 109

ము. విని ప్రహ్లాదుఁడు సంతసించి పలికెన్ నిత్యశ్వేత! యేరీతి నా
మనసోప్పారినయుష్మదాశ్రయమహామార్యదనేవాపరా
యణవృత్తిం దనరారు నిత్యమనదైత్యధ్వంసి యట్లైన వీఁ
కను వేఱొక్కవరంబు నిచ్చెదను వేఁడఁగోరు దైత్యోత్తమా 110

చ అన విని దానవేశ్వరుఁడు హర్షముతో ననె నన్నికోర్కులుం
ఘనమగు నీప్రసాదమున గాంచితి సత్యమదొప్పఁగా! ముదం
బున భవదీయపాదరతిపూర్ణముఁ గా నగురీతిఁ జేయుమీ
వనఁగ రమేశుఁడప్పు డటులాతని పల్కఁ వచించెఁ గ్రమ్మఱన్. 111

తే. విబుధు లా నానానంగ నీవేళ నొక్క
వరము నిచ్చెద మద్భక్తివశులె యెపుడు
జరయు మృతియును లేక నిర్జరుఁడ వగుచు
ననని నుండఁగఁగలవు నీవార్య లెన్న. 112

ఉ. దానవసింహ! కార్యరతి దాల్చి పురంబున కేఁగి ప్రీతితో
మానుగ దైత్యశేఖరులమానసము ల్వికసింపఁజేయుచుఁ
బూనిక నిత్యరాజ్యమునుఁ బొందుఁగ నేలుము మత్పదాంబుజ
ధ్యానుఁడ వైననీకు భవమండలి బంధము లేదు ధాత్రిపై 113

క ఉత్తమనిజకులధర్మముఁ, జిత్తంబున మఱవ కెపుడు చేయు మనంగా
నత్తతఁ బ్రహ్లాదుండనె, నుత్తముఁ డగుశౌరితోడ ననుజ్ఞలమతియై. 114

క. వదలినరాజ్యము నాచేఁ, బదపడి యేరీతి దాల్చుఁబడు నీవేళ
సదయాలోకగురూ! యన, ముదమున హరి పలికె దైత్యముఖ్యునితోడన్

ఆ. అసుర! నీకు నట్టులాత్మలోఁ దోఁచిన, నాత్మపురికిఁ బోయి యత్న మొప్ప
దైత్యదానవులకుఁ దగునీతిఁ బోధించు, వాఁడ వగుము ధాత్రివన్నెగుల్క

క. నారద! యీచందంబున, నారాయణుఁడంత దైత్యనాథుఁడు భక్తిం
శ్రీరమణునకును వలఁగొని, చేరెను తనపురికిఁ గోర్కిచెలువారంగన్ 117

సీ. ఆసమయంబున నంధకాసుర దైత్యవరులు సభాస్థానవర్తులుండు
నైనప్రహ్లాదదైత్యాధీశుఁ బొడఁగాంచి పలికిరి పుణ్యాత్మభవ్యరాజ్య
మున కధీశుండవై ముదమొప్పఁ బాలింపు మని వేఁడుచుండిన వినకదానిఁ
గామంబు దిగనాడి కర్బుదేశుల సవ్యమార్గస్థులనుఁ జేసి మదినిన్ప్ర

తే. మేయుఁ డగుశేషవుని భక్తి మిగులఁ బొగడి
సారిది ధ్యానించి యోగవిశుద్ధకాయుఁ

డగుచు నిర్వాతదీపంబు / పగిది నతఁడు
మహిని వర్తించె సద్గుణ / మణివిభూష! 118

క. ఈరీతినిఁ బ్రహ్లాదుఁడు, శౌరియు సకలేశుఁడు నగు / చక్రాయుధుచే
ధారణిఁబతియై రాజ్యము, గోరకమది నజునిఁదలఁచి / కూర్మి వసించెన్ 119

అంధకసురుని వృత్తాంతము

ఉ. నావిని నారదుండనె స / నాతనభూపతి ధర్మమేదియై
వావిరినుండు ; దైత్యకుల / వల్లభుఁ డంధకుఁడైన యంధకా
నీవిని రాజ్యమం దెటుల / నేవను నిల్పె నవం బులస్త్యుఁ డా
భావవిదూరుతో ననియె / భావము చెన్నలరారుచుండఁగన్ 120

తే. విను హిరణ్యాక్షుఁ డవని జీవించుచున్న
సమయమున సంధకుఁడు లబ్ధ / చతుఁడై
కతన నాతని నభిషిక్తు / గాఁగఁజేసె
నాత్మపదమందుఁ బ్రహ్లాదుఁ / డాత్మనలరి. 121

చ. అని వచియింపఁ బ్రేరపడి / యమ్మని పల్కెను మౌనినాథ! యా
దనుజుఁడు రాజ్యభారమునుఁ / దాల్చి ధరాతలమందు నేక్రియం
బనులనుఁ జేసె నెట్లు సుర / వర్యులఁగూడి వసించెఁ బేర్మితో
ననఁగ బులస్త్యుఁ డిట్లనియె / నామునివర్యునిఁ జూచి క్రమ్మఱన్ 122

క. నారద! సైరణ్యాక్షుఁడు, ధారణిఁ బాలించుచున్న / రతి సంధకచే
వారితపంబున శూలిని, సారెకుసంతుష్టుఁజేసి / సజ్జను లలరన్ 123

సీ. పన్నగమునిసిద్ధబర్హిష్మతులచేతఁ / జావులేక జయంబు / చాలఁగల్గు
నవియును వెండి వాఁ / కాళనుశోఁ జిక్కి కాలకవారిచేఁ / గాసిఁబడక
యుండునట్టివి యైన / యురువరంబులఁ గొని సంతుష్టుఁడై వచ్చి / సంతసమునఁ
గవినిఁ బురోహితు / గాఁజేసి రాజ్యంబు భాసురగతి నేలె / బ్రౌఢి మెఱయ

తే. బిదప నమరులఁ గెలువఁ దా / బ్రీతి నెంచి
వసుధ నెల్లను వ్యాపించి / వసుమతీశ
వరుల నిర్జించి దైత్యుఁడు / వారిఁగూడి
చిత్ర మగునట్టి కనకాద్రి / జేర నరిగె. 124

క. అరుదెంచు శతమఖేంద్రుని, బురువాహితుఁడు చూచి సురలఁ / బోరొనరింపం
బురికొల్పి వేడ్కతో మద, కరిని గదిష్కించి యుద్ధ / కాంక్ష న్మానీ 125

తే. పోయి యమరావతినిఁ గుప్ప / ళించి
మగుడఁ జనుదెంచె నావేళ / మహితబలులు
నైన లోకేశ్వరులు శక్ర / ననుసరించి
నిజరథంబులపై నెక్కి / నేర్పు మిగుల 126

క తమలమశస్త్రాస్త్రంబులఁ, దమితోఁ గరములనుఁ దాల్చి ధైర్యస్ఫూర్తిం
గనుఁగొలికదన మొనర్పఁగ, సమధికతోషమున లేచి చనుదెంచి రొగిన్ 127

వ. అట్టిసమయంబున. 128

క. సురసేనశక్రయుత మై,కరివాజిరథాభముఖ్యగణములతోడం
గురువేగంబున వెడలెను, కరమరుదుగ భూతరాశి కంపింపంగన్. 129

వ ముసీంద్రా! పిదప నాయోధనబద్ధబుద్ధితో ముందఱి ద్వాదశాదిత్యులు, నడుమ సాధ్యాశ్వీమరుద్గణములతోఁగూడిన వసువిశ్వేదేవతలు, వెనుకవైపున ముక్కంటియుఁ దదనుచరులై విద్యాధరాదులు తమతమవాహనంబుల నెక్కి వేడ్క వెడలి రని చెప్పిన నారదుఁ డతని కిట్లనియె మునివర్యా! దేవాదులు కలహమొనర్ప సమకట్టి వాహనారూఢులై వెడలి రని వాక్రుచ్చితివి ప్రతాపశాలురగు దేవతలలో నెవనికి నేవాహనం బైనది విన నాత్మయలరుచున్నది కరుణించి వచియింపవే యని ప్రార్థింపఁ బులస్త్యుఁడు చెప్పందొడంగె. 130

పులస్త్యుఁడు నారదునకు దేవదానవు లెక్కెడువాహనంబుల నెప్పుట

సీ. వినవయ్య! చెప్పెద విబుధాదు లెక్కినవాహనంబులరీతి వరుసఁగాను
దనుకరతలజమై తతవీర్యసత్త్వమై తనరిన దగుశుభ్రదంతియొక్క
వాహన మగునీరు వరతేజమునఁ బుట్టి నలుపైనవన్నెతో నలరి మనసు
గతికల్గి పౌండ్రకాఖ్యను వెల్లుమహిషంబు యమునికి వాహన మగునురుద్ర
తే. కర్ణమలజంబు నై నీలకాంతి నొప్పి
చతురగతి కల్గి జలనిధిసంజ్ఞకంబు
నైన మొసలి జలేశువాహనము నగుచుఁ
బుడమిఁ బెరొక్కనఁబడుచుండుఁ బుణ్యచరిత 131
తే. అంబికాపదసంభూత మైనదియును
రౌద్రనక్రస్వరూపమై క్రాలునదియు
శకటచక్రాంబకంబునై సరవిఁ గుల్కు
రుచిరనరవాహనము కుబేరునికిఁ గలదు. 132

క. లేకువ గలగంధర్వులు, భీకరు లగుభుజగవరులు పృథుబలయుతులౌ
నేకాదశరుద్రులు శు,భాకృతిజవవృషభవాహు లగుదురు మానీ 133

క. శరశతహంసల నొప్పెడి, యరదము పాల్కడలిపట్టి దై చెన్నొందుఁ
దురగోష్ట్రరథులు సూర్యులు, వరవసువులు కరుల నెక్కి వర్తింతు రొగిన్.

క. నరవాహనసంస్థితు లై, చరియింతురు యక్షు లెలమిఁ జర్చింపంగా
నురగారూఢులు నై కిన్నరు లుందురు మానివంశ నాయక! వేర్మిన్. 135

తే. అశ్వినేయులు తురగవాహనులు భీమరూపు లైయుండునట్టి మరుద్గణమ్ము

మేటిదంకలపై నెక్కి నీటుకుల్క, మెలఁగుచుందురు మోదంబు మించియుండ
క తొకములమీఁదఁ గవీంద్రులప్రకటితముగఁ గాలిబంట్లపై గంధర్వుల్
సుకరస్ఫటి వర్తింతురు, సకలాశాస్థలములందుఁ జతురత్వముతోన్ 137
చ. అనవిని నారదుం డనె మహాత్మ! సురేశులవాహనంబులఁ
వినితిని దానవాధిపులు వేడుక నెక్కెడిస్యందనాదులం
గనికరమొప్పఁ బల్కుమనఁగా మనసారఁ బులస్త్యుఁ డాడెనో
మునివర! తచ్ఛతాంగవిధమున్ రథమిఁ జెప్పెద నాలకింపుమా. 138
క రెండాఱునూర్లమూరల, నుండుకొలండిఁ గలశిఖర మొనరన్నులపై
దండి నలుఁగడలవెలిఁగెడి, చండరథం బంధకునికి సరవిం బరఁగున్ 139
సీ. చంద్రవర్ణాష్టాశ్వసత్తమసహితమై భద్రనివ్యంబునై పరఁగి శుభ్ర
రమ్యహాటకమయరథము ప్రహ్లాదునిదా విరోచనునికి హస్తి యగును
రహిఁ గుజంభునికిఁ దురంగమా హయకంధరానవ్వునకు దంతి తనకుచుండుఁ
గనకతుల్యాశ్వసంకలితదివ్యరథంబు జంభనికై యుండుఁ జారుకాంతి
తే శంకునికి వారువం బగుజతురుఁ డైన, మయసురారికిఁ దనరారు మంచిలేరు
డుండుభాఖ్యనుఁ జెలువొందుదుష్టదైత్య,పతికిఁ బటుతరసర్వంబు సిద్ధవిల్లు.
క వినులోహకర్షనకు వాహన మగుసింగంబు శంబరాఖ్యధరిత్రిం
దనరిన దైత్యేశ్వరునకు, ఘనమైనవిమాన మొనరుఁ గాంతిస్ఫూర్తిన్. 141
వ. ముసీంద్రా! దైత్యవరు లీతాదృశవాహనములనెక్కి సమరోన్ముఖులై వెడలి
రింకఁ దత్సమరవిధివిశేషంబులఁ జెప్పెద వినుమని యిట్లనియె 142

దేవదానవుల ద్వంద్వయుద్ధము.

క గురుబలు లగుబలివృత్రులు, పరువడిఁ బవరంబుసేయఁ బజఁ బెంచిరి ని
ర్జరసేనలు పదచరులై, పురుణింపఁగ వెడలి రపుడు పుణ్యనిధానా! 143
ఆ. పిదపఁ ద్రిదశదైత్యవితతికిఁ దుములసం,కులరణంబు కలిఁగెఘోర మగుచుఁ
గపిలవర్ణధూళికలితమై జగమెల్లఁ, గానవచ్చెఁ బ్రాణిగణమునకును 144
క జనకుఁడు సుతుఁడని తలఁపఁడు, జనకుం డని సుతుఁడు తలఁచి చనఁ డాయిడలం
చెనఁకువఁ గొందలు లేమవా,రినిఁ గొందలు పరులఁగొట్టిరి కడురుషమెయిన్.
క. ఒకదానిమీఁద నొక్కటి, వికటస్థితితోడ నపుడు వెడలె రథంబుల్
కకవికలై కరిపాదా,తికులును జనిరట్లు వడిని దీప్తి న్తానీ. 146
క లేటపడ నొకని నొక్కఁడు, వాటంబుఁగఁ దెలిసికొనుచు వడిఁ బదగులు బల్
పాటించి కొట్టుకొనిరనిఁ, బాటవమునఁ జయము గోరి పరముసీంద్రా.
క. తరువాయి సురలు దైత్యులు, వరవిక్రమశౌర్యధైర్యబలసంయుతు లై
నిరతిమ గెలుపుం గోరుచుఁ, గరికరి పోట్లాడుచున్న కాలములోనన్. 148

వ. మునీంద్రా! నెత్తురునీట వన్నెకెక్కి తేరులనుసుడులచే మిాఱి కాలిబంట్లయొ
అపిడినఁ బుట్టినమ్రోత కలిగి గజకుంభము లనెడిశ్రాఁబెళ్లలో నాణించి యొడలె
గక పారుచు వాఁడిమొనలు కలఖడ్గమకరంబులం గూడి మహాసిగ్రాహవాహిని
యై ప్రేఁగులనునాఁచుతీఁగల నల్లిబిల్లిఁగ నల్లుకొని చక్కింపునురుగుదండ
లతో శోభిల్లి గృధ్రలోహపుష్టఘనహంసరాజిత యగుచు డేఁగలనుచక్ర వా
కములచే నలంకరింపఁబడి దివ్యకాలకంఠకాదంబ యగుచు నక్కలనుక్క
లచే నాకులతేఁ జెంగి పిశాచసంయమిశ్వరులచేఁ గలిసి సామాన్యులకు దాఁట
రానిదైన దారుణరణమహానది ప్రవహింపఁ దొడంగెనని చెప్పి వెండియు
ని ట్లనియె. 149

క. నిరతము నెత్తురుఁజేరును, వరశూరులు తేరులనెడి పడవలచేతం
ద్వరితమునఁ దాఁటుచుండురు, దుర మొనరింపంగఁ దలఁచి తోడ్తో శక్తిన్ 150

క. మోఁకాటిబంటఁ డడియుచు, వీఁకంద న్నడినిఁదాటి వేగమె యోధు
ల్సాకటజయకావంబున, భీకరుఁ డై చంపుకొనుచుఁ జెనఁగిరి పెలుచన్ 151

ఉ. అంతట రౌద్రభీరుగృహమై నసురాసురఘోరయుద్ధమం
దంతము లేక యత్తపిశితాశనఘోరపిశాచబృందము
ల్వింత జనింపఁ జేరి భటవీరులరక్తముఁ గ్రోలి మాంసముం
బంతముఁబట్టి వేగమున బాగుఁగ మెక్కియుఁ గౌఁగిలించుచున్ 152

క. పలుచనిపారల ధరపైఁ, బలుతీరులఁ జల్లిచల్లి బహుతోషముతోఁ
జెలఁగుచు ననోన్యంబుఁగఁ, బలుకుచు వర్తించుచుండెఁ బరమమునీంద్రా!

క. ఆయొడఁ గూసెను నక్కలు, పాయనిశేరవేదనార్తిఁ బడి భటులిల న
య్యో యని యేడ్చిరి యొరు లా, తోయముఁ గలవారిఁబట్టి త్రుంచిరి పెలుచన్.

తే. భూరివంచకఘోషము పాసఁగుచుండ
వైర్యసురు లాడుభీకరద్వంద్వసమితి
నూపిరులె యొడ్డుఁగా నట నుంచఁబడిన
శాస్త్రవిధికలజాదంబు చాల వెలిఁగె. 155

ఉ. ఆరణరంగమందుఁ గనకాక్షసుతుం డగునంధకుండు వై
శ్వారిపలిత మహాజసుని దర్పితమత్తకరీంద్రపుష్టగా
వీరుని శక్రునిం గవిసె వేగమె దుంతిను వేడ్క నెక్కిబ
ల్వీరతదక్కినంపుఁబతి లెంపున రాఁగని క్రోధయుక్తుఁ డై 156

క. జను లడరనుఁ బ్రహ్మాండం, డను రాట్సుఁ డప్పదివ్యహాయయుతరథమున్
మనసార నెక్కి భీకర, ఘనశస్త్రుం డగుచు నెదురుఁ గా నడిచె వడిన్ 157

సీ. సంయమిశ్వర! వికోచనుఁడు జలేశుని నెదురింపఁ జనె జంభఁడెలమి ధనదు
డానఁ గుజంభుండుశ్వసనునిఁ గవిసెను మయుఁ డగ్నిహోత్రుపైఁ మార్కొనంగ

నరిగెను బలవంతు ఁ డైనహయగ్రీవముఖ్యదై త్యేశులు ఁ దొనసి దనుజ
వరులు విక్రమమున ఁ దసురభ్రభాస్కరచంద్రార్కనిర్జర ఁసమితినెల్లఁ
దే లొంది కడువడి ననోన్యముగనుఁ గూడి
గర్జనంబులు కావించి ఁ కార్ముకములుఁ
దాల్చి యుద్ధతి వేయివిధస్తు లొప్పి
చుండ బలశౌర్యములఁగడు ఁ నొప్పి యపుడు. 158

క ఏరా రారా పోరను, ధీరతతో నుండుమెదుటఁ ఁ దెంపరివైనం
బీరము చెడెనా నీ కని, వారని నొండొరులు నిట్లు ఁ పలికిరి కడిమిన్ 159

వ. ముసీంద్రా! త్రైలోక్యవిభవముఁ గోరుచున్నవారును, సంప్రబుద్ధులును, గురు
వేగు లగుదేవదానవులు వాడికోలలఁ బీడింపంబడి ఘోరాయోమోఘశరతాడితు
లై మిన్నువాఁకవేగమునకంటి మిన్నఁగఁ బాతి భయంకరం బై భూతప్రేతపి
శాచగణంబులకుఁ దుష్టి నిచ్చునట్టిశోణితనదిఁ బ్రవర్తింపఁజేసి తెన్నది
దాఁటుచుఁ బోరుచు నుండిరి గగనస్థులై దేవమునిసంఘములు వారినిం
జూచుచుఁ ద్వరితముఁగ సుశబ్దములఁ గావించుచు నెగడమునఁ జచ్చినశూరు
లకు రంభాద్యప్సరలంగార్చుచు సంతోషించుచుండి రని పలికి మరల
ని ట్లనియె. 160

—ఇంద్రుఁడు దంధశాసుతు నెదిరించుట.—

క. మునివర! తత్సంగ్రామము, గనభీమభయంబు నగుచుఁ ఁ గ్రాలఁగ సంక్రం
దనుఁడు ధనువెత్తి శరతతి, దనుజేశునిమీఁద వైచె ఁ దర్పం బలరన్ 161

చ గురుబలుఁ డైనయంధకుఁడు ఁ ఘోరతరం బగుదివ్యచాపముం
గరమునఁ దాల్చి యింద్రుపయిఁ ఁ గ్రన్నన బర్హ్మణాస్త్రకాండముల్
విరివిని వైచె వాఁడు మఱోవి స్మృతశక్తిని భర్మపుంఖదు
ర్భరనతపర్వవేగశిత ఁ బాణహతాంగులు నైరి సంయమీ. 162

తే. అపుడు శక్రుఁడు కోపించి ఁ హస్తమందుఁ
గులిశమునుఁ బూని వెసఁద్రిప్పి ఁ ఘోరదనుజు
మీఁద వైచినఁ గనివాఁడు ఁ మిగుల నలిగి
దానిఁ బొడిచేసె శస్త్రాస్త్రతతులవలన. 163

క. తమిఁ బలి తచ్ఛరముల భ, స్ముగాఁ గావించె నగ్నిసర్వంబుల వే
గముతోఁ గాల్చినకైఁగున, సుమనస్సంఘమ్ము లెలమిఁ ఁ జూడఁగ నంతన్ 164

తే. బలవదగ్రీయుఁడును వేగవంతుఁడైన
యంధకుఁడు వజ్రమునుఁ జూచి ఁ యత్నమొప్పఁ
జేరుపైనుండి డిగివచ్చి ఁ దీనుఁ డగుచు
నవని నుండెను హస్తసహాయుఁ డగుచు. 165

ఉ. ఆయది వానిసారథిని నశ్వమునున్ ధ్వజకూబరంబులన్
వేయివిధంబులం దునిమి వేగమె యాదనుజేశుచెంతకుం
డాయఁగఁ జూచి వాఁ డపుడు దానిని ముష్టినిఁ గొట్టితోసి యా
తోయము వారు భేదపడఁ దోరపుఁగర్జనచేసె నాయెడన్ 166

సీ. కని శతక్రతుఁడుమార్గణము లాతనిమీఁదఁబఱగింప దనుజేంద్రుఁ డాశ
వానినిఁ బోఁదోసి వాసవుఁ గాతీంప వాంఛించి వడివచ్చి వారణంబు
ఘనకుంభమధ్యంబుఁ గట్టిగా నజిచేతఁ గొట్టి మోఁకాలిచేఁ గూలఁ బొడిచి
సరవివిషాణంబుఁ జక్కాఁ రెండుపార్శ్వంబులపై గ్రుద్ది బాధపఱచి

ఆ. వసుధమీఁదఁ ద్రోయ వడిఁబడుచున్నట్టి, దంతినుండి శక్రుఁ డంతలోనె
నేలఁ దూఁకి పనిని నేర్పుతోఁ గైకొని, యమరసేనఁ దూఱె నను వుదక్కఁ. 167

యముఁడు బ్రహ్లాదుని వెక్కిరించి పోరుట.

క. నారద! పరాఙ్ముఖుఁ డై, ధీగతఁజెడి శక్రుఁ డరుగ నీపించి వెసన్
వారక సురసైన్యములన, కారుణ్యంబునఁ గలంచెఁ గరపదపాతులన్ 168

వ. పరమమునీశ్వరా! వినుమత్తఱి నమరశ్రేష్ఠుఁ డగుబ్రహ్లాదుఁడు కరము కరంబున దండమునుఁ బూని బిరబిరఁ ద్రిప్పి దితిజోత్తముఁ డగుప్రహ్లాదునిఁ జంప నెంచి వానిపైకి నుఱికి వచ్చుచుండె, హిరణ్యకశిపుసుతుఁడు వానిరాకనుఁ గని విలుఁ గైకొని గుణధ్వనిఁ గావించి బిరాన శరంబుల నరివోసి వ్రేసి యార్చి వేర్చినఁ గడునలిగి రవిసుతుఁడు వానిబాణకాండములనెల్ల దండమున ఖండించి మరల నిజభయంకరదండమునుఁ బ్రయోగించిన నది తత్కరమునుండి వెడలి కాలాగ్నివలె భూనభోంతరములనెల్లఁ జొచ్చి భువనత్రయంబులఁ గాల్చుచు వచ్చుచున్నఁ గని రక్కసులు దిక్కుఁ జెడి స్రుక్కి యమదండమువలనఁ బ్రహ్లాదుఁడు మడిసె నని యార్భోరించిన నంధకాసురుఁడు తదాక్రందనధ్వనిని విని దానవులారా! నేనుండ మీరేల భయపడెదరు సురాధముఁ డగువాఁ డెవ్వాఁడు మిమ్మేమిఁ జేయఁగలఁ డని వాక్రుచ్చి వేగమునఁ జని యపసవ్యకరమున దానిఁ గ్రహించి మరల సవ్యహస్తమున దానిఁ ద్రిప్పుచుఁ బ్రావృట్కాలఘనంబు మాడ్కిఁ గర్జించుచుండె. అంత దైత్యదానవులు తర్జితుఁ డగుప్రహ్లాదుని విలోకించి మేలని పొగడిరి పిదపఁ గాలుఁడు మహాదండము ద్రిప్పుచున్నయంధకుని నరసి వీడు దుస్సహుఁడును, దుర్ధరుఁ డని తెలిసికొని యంతర్ధానుండయ్యె ననిచెప్పి పులస్త్యుఁడు వెండియు నిట్లనియె. 169

క. అంతటఁ బ్రహ్లాదుఁడు యముఁ, డంతర్హితుఁ డగుటఁ జూచి యమరశ్రేణిం
బంతముఁబట్టి ధరంబడ, సంతసమునఁ గొట్టె నపుడు సంయమిచంద్రా. 170

వ. ఆసమయంబున. 171

వరుణచంద్రులు దైత్యులమీఁదికి వరుగుట.

క. అప్పతి మకరస్థుండై, తప్పక పాశమున మేటిదైత్యుల నెల్లం
గుప్పలుగఁ గట్టి గదచే, నప్పుడు ఖండించి వైచె నత్యుద్ధతియై. 172

క. ఆయెడ విరోచనుఁడు తమి, దోయాధీశ్వరునిఁ దాఁకి తోమరనానా
సాయకశక్త్యాదులతో, వేయివిధంబులుఁగ బాశవితతినిఁ ద్రుంచెన్. 173

చ. జలపతి హస్తమందుఁ గదఁ జయ్యనఁ బూని విరోచనుఁ డరం
జలమునఁ గొట్టి త్రోసి జవసంయుతుఁడై యరుదెంచి నాగముం
బలిమినిఁ బాశజాలమున బాగుగఁ గట్టిన నాతఁ డాఘనుం
గలిసి తదీయపాశములఁ గ్రచ్చఱఁ ద్రెంచెను సాహసంబునన్. 174

ఆ. నాశమును లేని దైవత్నాగ మపుడు, దర్ప మెప్పార రెండుదంతములవలన
వరుణదేవుని మర్దించె నడి నతండు,వధ్యమానుఁడు నై యున్నవరుణుఁజూచి.

ఉ శీతకరుండు నైనళిన శీఘ్రమె వచ్చి తెనుప్రభేదమా
ఖాతశరాళితోడఁ గరిసత్తమముం బడఁగొట్టెఁ దచ్ఛర
వ్రాతనిపీడ్యమై గజము రాయిడిఁ జెందియు వారినాథునిఁ
భూతలమందుఁ గూలఁదనభూరిపదంబులఁ దన్ని నంతటన్. 175

సీ మదకరిచేఁ బిక్కి మసలక వరుణుండు నలిగేసి తత్కరి నాల్గుపాద
ములను హస్తములతో మోహారంబునఁ బట్టి కడఁగి వెనుకటిరెండుకాళ్లగొప్ప
పాశమునను గట్టి బలమునఁ జెకలించి వడిఁ ద్రిప్పి మిన్నంది పడఁగనేయ
నాత్మయంత్రార్గళవార్ష్యభూమిని నొప్ప వరసుకేశిపురంబు వడినిఛాను

తే విద్ధమై స్వర్గముననుండి పృథివిఁ గూలు
పగిది వరుణోరితుండు నై వాఁడు నాగ
సహితుఁడై కూలె దానవచయము విస్మ
యాకులస్వాంతతనుఁ జూడ నపుడు మిగుల 177

సీ అటువీఁడ జలనాథుఁ డాగ్రహంబున గదా పాశసమేతుఁడై బలిమి నసురుఁ
జంప నాత్మదలంచి సత్వరుఁడై రాఁగ వెఱచి దైత్యులలో వీర! జంభ
రాహుసులార! దుర్భరదైత్యసైన్యరక్షకుఁడు మహాబలకలితదనుఁ
డైనవిరోచనుఁ డనిలోనఁ బాశిచే నయ్యెనో వినిహతుఁ డగుచుఁ గూలె

ఆ నంధకునిఁ గూడివచ్చి మీరంద తీతని, నేలుఁ దురుబుద్ధిశిక్షల నెసఁగు పాశి
వామనాసురభటుల నీవార్యపాశ, గదలచేఁ జంపెఁ బ్రత్యంగుగలుగ నపుడు.

క ఈరీతిని ధారాధర, భూరినినాదోపమానపూర్ణము నై దుః
ఖారావము దితిజేశ్వర, వారకృతం బగుచుఁ జెలఁగె వసుధ న్నాసీ! 179

క. ఆరవమును విని యుద్ధతి, సారామోఘాస్త్రశస్త్రసంయుతు లగుచూ

వారకబంభాదిమహా, ధీరాసురవరులు సమర ధీక్షితులైన్ 180

క. పక్కులు దీప్తానలు పై, గ్రక్కునఁ బనుపరిచి వరుణుఁ గదియం బని రా
రక్కసులఁ జూచి జలపతి, పక్కునఁ బ్రాహ్మాది విడిచి పటుశౌర్యమునన్. 181

వ. అంత నతితీవ్రంబుగఁ బాశంబును గేలఁగొని గదను జేత ధరించి బిరబిరఁ
ద్రిప్పుచు జంభనికుంభ రాక్షసవీరులపైఁ గవిసి దర్పయుక్తుఁ డగుజంభునిఁ
గొట్టి కట్టివేసి దర్పితుఁడై సాహసంబున 182

క. అరచేతఁ దారదైత్యునిఁ, జరణంబున వృత్రదనుజుఁ జవమున జంభుం
గరిమపుఁ బిడికిటబలునిం, ధరణితలం బందుఁ గూల్చె ధర్పంబలగన్ 183

తే అమరవరుఁ డగువరుణుఁ జే ధనుర లధిక
కోపమునుఁ జెంది శస్త్రము ధాల్చఁ జాచి
యదిరి దిశలకుఁ జని రంత నంధకుండు
వేగి యై వారికంటె గెల్వ వెడలె మూఁకి 184

చ ఘనజలనాథుఁ డాయెడను గర్వముతోఁ నరుదెంచునంధకుం
గనుఁగొని వానిపాశమునఁ గట్టి మహాగదతోడఁ గొట్టినన్
దనుజవరుండు పాశమును ధైర్యముతోడ గ్రహించి తద్గదం
గొని యమృతేశుపై మఱలఁ గొబ్బునఁ దానినె వైచె సంయమీ. 185

తే మొనసి వచ్చుగదాపాశములనుఁ జూచి
యపుడె దాఁటొయణీసుతుఁ డైనవరుణు
డంబునిధిఁ జొచ్చె నంతట ధరంధకుండు
ధరణిఁ గూల్చెను సురసైన్యహతులఁ గడిమి. 186

ఉ. పిమ్మట వీతిహోత్రుఁ డతిభీషణగంధవహావధూతుఁడై
మమ్మర మొప్ప దానవసమూహబలంబులఁ గాల్చుచుండఁగా
నమ్మహనీయమూర్తి పయి నల్గి సురారులవిశ్వకర్మ యొ
క్కుమ్మడి నుగ్రవిక్రమభుజోన్నతశక్తి చెలంగి మారొకొనన్ 187

తే శంబరునితోడఁ గూడి నిశుంభుఁ బిగుల
వచ్చుచుండినమయుని నావహ్ని చూచి
కరువలినిఁ గూడి తచ్ఛైత్యకంబములను
శక్తిచేఁ గొట్టి కల్చెను శౌర్య మొప్ప 188

వ అత్తఱి 189

చ కనలుచు శక్తి తద్దనుజకంరము నుద్ధతి ద్రుంప దగ్ధమా
తనువున వాఁడు ధాత్రిఁబడి తద్దయుఁ గాలెను వహ్నిదీప్తితో

గనలుచు శంబరుం డవని గ్రక్కున వ్రాలి హరిప్రతర్దనం
లినదతుల్యరావమును దీర్ఘముగా వెసఁ జేసె సంయమీ 190

వ నారదా! తదాకర్ణనంబు నాకర్ణించి యంధకుఁడు కోపరక్తనేత్రుఁడై ఆ! యిదేమి మయశంబరు లని నెవనిచే విజితులై వనుచు వానింగూర్చి బలికి మిమ్మట సీయగ్ని దేవరరక్కసులదండునుఁ బరాక్రమంబున నుక్కుమిగిలి చక్కాడుచున్నవాఁడు రణాగ్రమం దితనిఁ గెలుచుట సాధ్యముకాదు కనుక నోయంధకా! నీవిపు డరుదెంచి మమ్ముఁ బాలింపు మని యీరీతిం దైత్యులచేఁ బ్రార్థింపఁబడి బంగారువంటికన్నులకలయాయంధకుఁడు వడిఁ బరిఘముఁ బూని నిలునిలు మని బిగ్గర నఱచి హుంకారుని పైకిఁ బోవుచుండె నవ్వ్యయాత్ముఁ డగువైశ్వానరుఁ డాయసురునిమాట నాకర్ణించి క్రుద్ధబద్ధబుద్ధి యై యెదురేగి వానింబట్టియొత్తి పుడమిపై నట్టి పడవైచిన నసురాధినాథుఁడు లేచి మేటిపరిఘముచేఁ దెమ్మరచెలిని గొట్టిన కల్పీడితుఁ డై నీటఁబడ్డ శంబరాంధకుల విడిచి వారియీఁదికిఁ గదువడిఁబోయినఁ గని దనుజుఁ డతనినెత్తియీదఁ గ్రమ్మతీఁ దశాస్త్రధనమ్మునఁ గొట్టి విజృంభించె నపు డగ్నితదసురపరిఘహతుఁ డై భయమువలనఁ గదన భూమి వెలుపలికిఁ బాఱె నంత నంధకుఁడు పరాక్రమమున నలిగి యుద్ధమందుఁ జిలుకులచేఁ దన్నుఁ బీడించుచున్నవాతచంద్రభాస్కరాశ్వినసుమరుద్గణంబులనెల్ల సమరపరాఙ్ముఖులనుఁజేసి పిదప నుదగ్రదేవసైన్యంబుల గెలిచి యింద్రాదిదేవగణంబులం బాఱఁ దరిమి రక్కసులచేఁ బూజింపఁబడుచుఁ బుడమికి నేఁగుదెంచి సకలరాజాధిరాజులఁ గప్పముల నిచ్చువారిఁగఁజేసి చరాచరమయ జగంబులనెల్ల వశపఱచుకొని దీవంతుఁ డై పాతాళలోకమం దశ్మకాఖ్యఁ జెన్నొందు మేటిపురంబు సొచ్చి సుఖంబున నుండె ననిచెప్పి వెండియు నిట్లనియె. 191

తే అచట వాఁ డుండెను నిత్య మమరతతులు
వాని సేవించుటకు మహాభయముతోడ
గుంపు లై యచ్చరలఁ బాడుకొని రయమ్ము
మీఱఁ బోవుచు నుందురు మేలొనంగ 192

వ ఇట్లు పులస్త్యుఁడు చెప్పిన నారదుం డామునింజూచి 193

తే అలసుకేశిపురంబు సప్తాశ్వుఁ డైన
కమలమిత్రుఁడు త్రోయ స్వర్గముననుండి
వసుధ నది ఱొట్టుపడుచును బడె నటంచుఁ
జెప్పితివి దాని విన వేడ్క చెలఁగె ననఘ!. 194

క. భవహర! సుకేశి యనువాఁ, డెవఁ డతఁ డెవ్వానివలన నెట్టివరములం

ధ్రువముగఁ గొనె రవి వానిని, భువి నేలఁగ త్రోసెఁ బలుకు పుణ్యనిధానా!

క అన విని పులస్త్యుఁడిట్లనె, మును నే విన్నఁ బ్రీతి నీకు నమునపటి దగునా
ఘనపుణ్యకథనుఁ జెప్పెద, మనసును సుస్థిరముఁజేసి మానుగ వినుమీ 195

సుశీలచరిత్రము

సీ అనఘ! విద్యుత్కేశి యని వినఁబడునట్టి దానవనాథుఁడు ధరణినుండె
నతనికి వరగుణుఁడగుసుకేశి జనించి తపమున నంబికాధవునిఁ బ్రీతుఁ
గావింప నతనికిఁ గరళకంఠుఁడజేయతను మతివైరిసంతతులచేన
వధ్యత్వమును వ్యోమవర్త్మయా పురమునుఁ గరమర్థి నిచ్చినఁ గౌతుకమున
ఆ భవునిచేత నట్టివరములఁ గైకొని, నిత్యధర్మమార్గనిరతుఁడగుచు
గగనపురమునందుఁ గర్కుశేళులతోడ, వెలుఁగుచుండె వాఁడు విపులకీర్తి. 197

క. ఒకతఁడు వాఁడలివేడ్కం, బ్రకటితమగధాటవికిని బనిఁ గొని చని త
న్నికటమునఁ జూచె వరమును, నికరంబుల వారివైన నిలయములమునీ 198

చ కని ప్రణుతించి వారిపదకంజయుగంబుల ముట్టి మ్రొక్కి త
న్మనిచయదత్తపీఠమున మోదముతోఁ గసియించి నామనం
బునఁ గలశేంక దీరుటకుఁ బూనికతోఁ మముఁ బ్రశ్నచేసెదం
బనిఁ గొని పల్కుఁ డీపరమపద్ధతిఁ జెప్పను ధాత్రి నేర్కిన్ 199

తే ఐహికాముష్మికములందు నధికమైన
మంగళం బెద్ది? దేనిచే మాన్యుఁ డగును?
పురుషుఁ డెద్దానితోఁ బుణ్యపురుషులందుఁ
బరమసుఖమునుఁ జెందునుఁ గొంత మెఱయు? 200

క అని యిట్లాతం డాడిన, విని పరమమునీంద్రులపుడు వినుపీథిని మే
దినిఁ గలపుణ్యార్థంబును, ఘనముగ వివరించి చెప్పఁ గడఁగిరి ప్రీతిన్ 201

మ సురవైరిశ్వ! భూనభస్థలములఁ సాంపారుధర్మంబు సు
స్థిర మై దానిసమాశ్రయించి నరుఁ డుద్దీపింప సచ్ఛీలతో
వరపూజ్యుం డగుదానశౌర్యయుతుఁడై భాసిల్లు నట్లాటఁదే
గర మొప్పారఁగ దానిఁ జేయఁదగువేడ్క న్మానవు ల్భక్తిమై 202

ఆ. ఇటుల మానులాడ హితముగ ననె వాఁడు, లలిని ధర్మ మెట్టిలక్షణములఁ
జెలఁగు దాని నెట్లు చేయనౌ ధర, దేని,వలనఁ బ్రీతి సురలు వఱలుచుండ్రు

బుషులు సుశీలి జేవాదులధర్మంబుఁ దెల్పుట.

సీ. అట్టిదు దానిమహోదయఁ జెప్పుఁ డన నాముని లాడి రాయనఘుతోడ
వేదతత్త్వజ్ఞర్షినిష్ణపూజలు నిత్యయజ్ఞాదిక్రియ లమరులకును

బుమధర్మములగుఁ గ బటుశై క్తి మత్సరకలహాకార్యములు శం కరుని భ క్తి
దైత్యనాథులకెల్ల గ ధర్మమై యొప్పారు వనిశము సుస్థిర గ మైనయోగ
తే దివ్యసిద్ధియు హరిమహా దేవపాద
భ క్తియును వేదపా నంబు గ పరమసిద్ధ
గణములకు మేటిపుణ్యా మై గ్రాలు ననుచు
బలుకఁబడెఁ బండితులచేత గ భావ్య మగుచు 204

వ దానవేంద్రా ! సంగీతనృత్యవాద్యవిశేషములఁ జక్కఁగఁ దెలియుటయుఁ బలు
కులవెలంగఁగాఁ జలనములేనిభ క్తియు శ్లాఘ్యాత్కృష్టోపాసనంబు గంధర్వ
లకుఁ దగినధర్మము లని చెప్పంబడియె 205

కి గురువిద్యాశాలిత్వము, వారుపతివై భ క్తి యమిత గ మగు శీలివి మహా
పురుషోద్యోగము విద్యా, ధరులకుఁ దగినట్టి వైన ధర్మములు సుమీ 206

తే సకలగాంధర్వవిద్యావిశారదత్వ, మునుఁ బ్రభాకరభ క్తియుఁ గ బూర్ణశిల్ప
కౌశలము కింపురుషులకుఁ గ గ్రాలునట్టి, ధర్మపద్ధతు లివి మహా ధర్మచిత్త 207

కి సవిన మానిత్వము సు, స్థిరయోగాభ్యాసరతియు గ స్వేచ్ఛాగతులం
దిరుగుటయుఁ బౌత్రికం బగు, వరధర్మ మటంచు పలుకఁబడె దైత్యేశా 208

కి జ్ఞానము ధర్మవిదిత్వము, మానుగ సద్బ్రహ్మచర్యగమహితనియమము
ల్మానసజప్యము సత్యము, మానులకుం దగినధర్మ గ మార్గము లరయన్ 209

వ దానవేశ్వరా! స్వాధ్యాయబ్రహ్మచర్యములు, దానయజనములు, నిర్లోభా
సము, సర్వభూతసమబుద్ధియు, విగతలోభత్వము, దయాహింసాత్మమార్దులు,
జితేంద్రియత్వము, సదాచారశుచిసంపత్తిభద్రంబులు, కేశవశంకరదేవీభాస్కర
పదభ క్తిభజనంబులు మానవధర్మంబు లని చెప్పి వెండియు నిట్లనిరి. 210

క. ధనమత్వగర్వసుఖములు, ఘనశౌండీర్యంబు గరళగతిఁ దలఁచి నీ పదసే
వనము గురువేదపఠనము, కన ధర్మము లౌను గుహ్యగతిశ్రేణి కిలన్. 211

తే. అన్యదారాదమర్మిత్వ గ మభవపాద, భ క్తిభావంబు పరధనగబద్ధయు క్తి
వేదపా నంబు రాక్షసవీరులందు, నుండఁ దగుధర్మము లటంచు గ నుడువఁబడియె.

కి అవివేకాజ్ఞానంబు, ల్వ్యవిమలచైన్యం బసత్యపద్ధతి దుస్సం
భవమాపిశగృధ్నత్వము, భూవిధర్మము లౌ పిశాచములకును వశ్యా! 213

క. సదయుం డగువిధిచేతను, విదితంబుగ నిట్టిపుణ్యవిధములు తోలుతం
గదితములయ్యె సుగతికిని, బదునాలుగులోనులంకుఁ గ బాటింపంగన్. 214

క. నారద! యీచందంబున, వారాడిన దైత్యవిభుఁడు గ పలికెను భ క్తిం
గూరిమి మీరాడిన వి, స్తారద్వాదశసుపుణ్యసరణులయందున్. 215

క. నరధర్మంబులఁ గ్రమ్మఱఁ, గరమర్థిం జెల్వుఁ డనఁగఁ గరుణామతు లై
పరమమునీంద్రులు వలికిరి, సురవైరినిఁ జూచి యపుడు సురచిరతేజా. 216

సప్తద్వీపవరిమూణాముఁ జెప్పుట

సీ. భూపుష్టతలమునఁ బొలుపారుచున్నట్టి యేడుదీవులయందుఁ గూడియున్న
ప్రజలకుఁ దగినట్టి పరమధర్మంబుల నాలింపు మేబది యైనకోట్ల
కోలఁదియోజనములఁ గొనుచారునట్టి వై వ్యాపినీజలమందు నమరుచున్న
కలముచందంబునఁ గమలమం దీభూమి పటిఁగుచున్న ది దానిపైన దేవ
ఆ. నాథుఁ డైననలువ నగపతి యై తమ్మి, దుద్దువంటికూపుతోడ వెలుఁగు
కొండ నొకటి నునిచి కూర్మి నల్లడిల నీ, పుణ్యనరులనెల్లఁ బుట్టఁజేసె 217

క. వ్యాపింప మరల సప్త, ద్వీపంబులు సృష్టిచేసె వీపింపఁగ నా
ద్వీపములలోన జంబూ, ద్వీపముఁ బుట్టించె మంచిదీవియుఁ గానన్ 218

క. అది లక్షయోజనంబుల, బొదలునుఁ దద్విగుణ మగుచుఁ బొరి బాహ్యమునం
గదిసికొని యుప్పుసంద్రము, వితతంబై వెలుఁగుచుండు వివ్రుతచరితా 219

క. దానికి రెండంతలు నై, గానంబడుఁ బ్లక్షనామకద్వీపము ని
ర్వ్యానతమై యిక్షూదధి, దానికి రెట్టింపుఁ గలిగి తనరుచు నుండున్ 220

సీ. పదియాఱులక్షల పరిమితిగలయోజనంబులచే నీజగంబునందు
దీపించుశాల్మలీద్వీపంబు వెలుపల దానికి నినుమడిఁ దనరుఁ గల్లు
కడలి యాయుదధికిఁ గన నిబ్బడియు నగుఁ గుశమనుద్వీపంబుకొమరు మిగులు
నాదీవికంటె రెండంతలనిడివితో నాజ్యపారావార మలరుచుండు
ఆ. దివిరి దానికన్న ద్విగుణ మై క్రౌంచాభి, ధాన మైనదీవి తనరునట్టి
దాని కినుమడింపఁ దగునట్టికొలఁతతో, దధిసముద్ర మొదవు దైత్యనాథ!

క. ఆకడలికి నిబ్బడి యై, శాకద్వీపంబు చెలఁగు సత్తమ మగుచుం
బ్రాకటమగు నాదీవికి, వీకన ద్విగుణత్వ మొప్పి విష్ణుని కెలమిన్. 222

తే. స్థాన మైనట్టి పాలసంద్రంబు వఱలు
నాయతంబునఁ దద్ద్విగుణాత్త మగుచుఁ
బుష్కరద్వీప మొప్పారుఁ బుష్కరాబ్ధి
యలరు దానికి రెండంత లగుచు బెరసి 223

సీ. తివిరి యీసాగరద్వీపములే పదికోట్లయోజనముల కొలఁదిఁగలుగుఁ
బొడవున ననోన్యముగ మీఱియుండునుఁ బాలకుంధినిఁ జుట్టి పంచకోటి
పరిమితిఁ బొడవునఁ బాటిల్లుచును లక్షమండకటాహ సమ్మితమగుచుఁ
బుష్కరద్వీపంబు పొదలు నీకైవడి ద్వీపంబు లీయేడు వివరుచుండు
ఆ. వీనియందు ధర్మవిధులు సత్క్రియలన్ని, వేఱువేఱుఁగానె వెలయుచుండుఁ

గాన వాని నీకుఁ ♪ గరమర్థిఁ బలికెద, నాలకింపు చిత్త ♪ ములర నిపుడు 224

వ దితిజాధిపా! ప్లక్షాదిశాకాంతద్వీపముల నుండుపురుషులు వీరులుఁ జిరకాల జీవితులు నై యుగప్రళయంబు నొందకి జేజేలవలె సంతసించుచుందురు తద్ధర్మంబు లత్యుత్తమంబు లై యుండు వారికి. గల్పాంతమందుఁ బ్రళయంబు కలుగు భయదర్శనం బగుపుష్కరద్వీపమందు నివసించు ప్రజలు వైశాచధర్మాశ్రితు లై కల్పాంతమున నశించెద రన నతఁ డిట్లనియె. 225

క ఆదీవి శౌచహీనము, నైదుర్గళవలనఁ జెలఁగి ♪ యతిభీషణ మై
మేదిని నేలోకాఁ కర్మాం, తోదితనాశకమయ్యె ♪ నోమునులారా! 226

ఉ. నావిని మానుఁ లాడి రసు♪రాధిప! రాజసయుక్త మైన నా
తీవిని రౌరవాదు లగు♪లిగ్మపుదుర్గతు లుంటచే మహా
ధావసమానతేజ దనరి ♪ తద్దయు బుద్ధినిఁ జూడఁ బుష్కరం
బీవసుధాస్థలంబున నహీనపుదుర్గళమయ్యె దానిచేన్. 227

చ అనిన సుకేళి యిట్లనియె ♪ నామునివర్యులతోడ నెన్ని యై
తేనరును ఘోరదుర్గతులు ♪ తథ్యముగా నవి యెంతదవ్వునో
నొనరును వానిరూ పెటుల ♪ నొప్పు నటన్న ముసీంద్ర లాడి రిం
పున వినుఁ తత్ప్రమాణమును ♪ బొల్పగురూపును దానవేశ్వరా! 228

నరకనిర్ణయము

క గురుఘోరదుఃఖసంతతి, భరితాఖిలనిరయసంఖ్య ♪ పరికింపంగా
నిరువదియొక్కటి చెలఁగును, బురుణింపఁగ వానియందుఁ ♪ బుణ్యనిధానా. 229

సీ ద్విసహస్రయోజనవిస్తృతికలఁ డై ప్రజ్వలితాంగారపరివృతంబు
నై రౌరవం బను♪నరక మొప్పారును దద్ద్విగుణంబు నై ♪ తప్తతామ్ర
మయభూమితోఁ ♪ గ్రిందిమంటతో గలిసి మహారౌరవంబు పో♪ల్చారుచుండు
దానికి నినుమడి ♪ దర్పించి తామిస్రనిరయ మొప్పారు దా♪నికిని ద్విగుణ

ఆ తనుఁ జెలంగు నంధ♪తామిస్రదుర్గతి, దానికంటె ద్విగుణ♪మాన మగుచుఁ
గాలసూత్ర మొప్ప ♪ గడిమిఁ దద్ద్విగుణమై, యప్రతిష్టనరక ♪ ములరుచుండు

వ పూర్వోక్తనరకమునకంటె నిబ్బడికొలందిని ఘటీయంత్ర ముండును ముప్పది రెండు వేలయోజనంబులపరిమితి నసిపత్రవనము వెలయు. ఇట్లొకొత్తరవృద్ధిసంఖ్యపరిమాణము లై క్రమముగఁ దప్తకుంభ, కూటశాల్మలి, కరపత్ర, శ్వానభోజన, లోహపిండ, కరంభ, సికత, తోరవనదీ, కృమిభోజన, వైతరణీ, శోణితపూయసంశోషణ మనుపేరులతో నరకము లిరువదియొకటి యై యుండు నని చెప్పంబడెను

చ అన విని దైత్యుఁ డామునుల ♪ నందఱతో ననె నెట్టిదా క్రియా
జనుఁ డురుదుర్గతిం బడును ♪ సత్కృప దీనినిఁ బల్కఁ డింపుతో

వినుటకు నామనంబు కడు వేడుకఁ జెందె నటన్న మానుఁ లా
ఘనునికిఁ దద్విచారమునుఁ గాదిఁక శెప్పఁ దొడంగి రాయిడన్ 232

క నరు లెట్టికర్మముల నే, నరకంబులఁ జేరుచుండ్రు నని నిజకర్తా
కరఫలభోగముఁ బొందఁగ, పొరిఁబొరి విను వానినెల్లఁ బురుషశ్రేష్ఠా! 233

తే దేవభూసురనిందచేఁ దివురువారు, మొగిఁ బురాజేతిహాసార్థములఁ నత్పృ
థ్వైనజనములు మతి గురు యజ్ఞ ధర్మ, నాశకులు చేరుచుండురు నారకముల

క యాజ్యాధ్యాపకజననీ, ప్రాజ్యసువాహ్యజనక రాజభృత్యసుహృత్స
త్పూజ్యాత్మజులకునిష్కృ, వ్యాజ్యముఁ గావించు నరుఁడు నరకమునఁ

చ ఒకనికిఁ గన్య నిచ్చి మతిఁ యొక్కని కాలిడనిచ్చుదుర్జన
ప్రకరముఁబట్టి క్రూరకరపత్రముతో యమభృత్యు లుగ్ర లై
తికమకలాడుచుండ వడిఁ దెంపున రెండుఁగఁగోసి కోసి బ
ల్లకవికలై పడఁ ధరణిఁ గ్రక్కున ద్రోతురు దైత్యశేఖరా! 236

తే పరమచందనశీతలవ్యజనములనుఁ
శీర్యముఁగఁ గొన్నక్రూరులు సర్వమనుజ
తాపకరు లైనచెడుఁగులు తతకరంభ
సికతమనుదుర్గతినిఁ గూలి చెడుదు రనఘ! 237

మ. ధరలో నెవ్వఁడు శ్రాద్ధదైవకమహావైవత్యకార్యంబులం
దు రహిఁ జూడనిమంత్రితుండు నగుచుఁ దుర్బుద్ధియై యన్యమం
దిరమందుఁ భుజియించెనేని కినుకఁ దీక్ష్ణంబులౌ ముక్కులఁ
గరుడు ల్వానిని రెండుముక్కలుగ వేఁడ్కం బిల్చి వైచు న్వడిన్ 238

ఉ దాసబుధేంద్రమర్మముల దారుణవాక్కులఁ గ్రుచ్చి నొవ్వఁగాఁ
జేసినవారిమాదఁబడి చేవనుఁ బత్తులు వాఁడిముక్కులఁ
గాసినిఁ జెందఁ బల్చుచును గ్రక్కునఁ ద్రొక్కి ధరాస్థలంబునం
ద్రోసి వసించుచుండుఁ దగఁ గ్రూరమనంబుల దైత్యశేఖరా! 239

సీ పండితశ్రేణికిఁ బ్రై శున్య మొనరించునట్టి దురాత్ముని దైనతిహ్వా
నశనికుల్యాస్యముఁ వాయసంబులు పట్టి లాగుచునుండుఁ బౌరుషమునఁ
బితృమాతృగురులకు బ్రీతితోఁ దెగడికఁ గావించుపురుషులు కడఁగి చర్మ
పూరితం బగుమూత్రపూయవిణ్మారకంబునందుఁ గ్రుంకుచు నుండుఁ రధికముగను

తే దేవతాఖ్యాగతాతిథి దివ్యమాతృ
పుత్రజనకాగ్నిభృత్యాదిభూతలతులు
కుడువకుండిన తతి వారి విడిచి తినిన
చెడుగు లెల్లరు యమపురి చేరి మిగుల 240

క పూయాసృగ్విస్రంబుల, నాయెడఁ దిని మ్రుత్తురేఁగ నద్రితనువులై
సాయకశిఖరాననముల, దాయుచుఁ బుట్టుదురు ఘోరదానవనాథా! 241

తే. పంక్తిగాఁ గూరుచుండిన ప్రజల కెలమి, భేదమున భోజనంబునుఁ బెట్టినట్టి
ఖలుఁడు విడ్భోజనంబు నై క్రాలునట్టి, దుర్గతినిఁ జెందుచుండును దురితదూర! 242

క చేరి చని యన్న మడిగెడు, వారినిఁ బొడఁగాంచి వేఁడుపఱుపకఁ దారే
కోరి లియజనులు శ్లేష్మో, దారాశననరకమందుఁ దగ నుందు రొగిన్ 243

వ సుకేశి! నీ బ్రాహ్మణాగ్నులపై నెంగిలివస్తువులఁ గోరి చల్లినపాపిజనులచేతులు మిగుల వేఁడ్రమగు తప్తకుంభనరకమందు నుండుపఁబడు సూర్యచంద్రనక్షత్రముల మోఁదఁ గామించి యుచ్ఛిష్టముల వైచుదుర్జనుల కన్నులందు యమకింకరులు లగ్నిఁ బ్రజ్వలింపఁ జేసెదరు మిత్రపత్నిని, జ్యేష్ఠసోదరునిఁ, జెల్లెండ్రను, జనసీ జనకులనుఁ, బతివ్రతలను, గురువృద్ధులను, గాళ్లఁదన్నిన భేదకర్తల నర్కపుత్ర దూత లగ్నితప్తము లగునినుపగొలుసులతోఁ గట్టి మోఁకాళ్లవరకుఁ గాలునట్లు చేయుచు భయదమగురౌరవనరకమునఁ ద్రోయుదురు పాయసమునుఁ, బులగ మును, మాంసమును వ్యర్థంబు గ్రహించి భక్షించు మందప్రజ్ఞులనోళ్లయందుఁ బెతరులదొరదూతలు విచిత్రము లగుతప్తాయఃపిండముల నునిచెదరు దేవ గురుబ్రాహ్మణవేదముల నిందను వినుదుర్జనులచెవులయందుఁ బ్రోద్దుపట్టి పరి చారకులు పావకతప్తారుణము లగునినుపమేఁకులతోఁ బలుమాఱులు పొడుచు చుండురు విప్రగృహంబులను, సభాలయంబులఁ, బావులనుఁ, జెఱువులనుఁ ద్రవ్వి చెఱుచునట్టి బాలిశులమేనులనుండుఁ చర్మముల గాలకింకరులు వాఁడి కత్తెరలతోఁగ త్తిరించెదరు నీ బ్రాహ్మణార్థాగ్నులం దేమూఢులు గోరి వీర్య సేచనంబుఁగావించెదరో వాఁకుదద్వారమ లనుండి కాకులు ప్రేఁగులను వెలుప లికి నీడ్చుచుండును స్వపోషణార్థమై వేదపడినపుత్రమిత్రకళత్రాదిబంధువర్గ ములఁ బరిత్యజించిగమానవులు సాశ్వదోనియు నంగ్రనుయు దుర్భిక్షయు ననుదుర్గతియందు నివసించెదరు 244

తే శరణుఁ జొచ్చినదీనుఁ డై జనునిబంధ, కత్వ మగుపాలనంబునఁ గ్రాలఁజేసి
విడుచు జనములు పడుదురు విపులయంత్ర, పీరనారకమందు వివేకధుర్య! 245

క భూసుర హోమక్రియలను, భాసురవతిఁ జెఱుచునట్టి వారి యమభటుల్
వేసరుచుండఁగ తాళ్లం, ద్రోసియుఁ జూర్ణంబు చేయుదురు క్షేత్యేశా! 246

క న్యాసాపహారులర్కజ, దాసోఘకరస్థనిగుడఁ దాడితతను లై
గాసిల్లుచు మ్రుత్తిక్షా, వాసులు తొట్టోక్షతాలుభరితులు నగుచున్ 247

తే వృశ్చికాసనములమోఁదఁ బృథులదుఃఖ
మున వసింతురు ధరఁ బర్వముల రమించు

చెనటి మనుజులు మతి పరస్త్రీలఁగూడు
వారిగతులను విను దైత్యపార్థివేంద్ర 248

సీ. మలయుచుఁ గూటశాస్త్రములఁ గొంగిటనుఁ జేర్చి వర్తించుచుండురు బహుళగతులఁ
గురుతరస్కారంబుఁ గొమరొప్పఁ గావించి వేదమ్ముఁ జదివెదు విషమవిప్ర
తతులకు గురుఁడు నై తనరారుదుష్టుండు శిరముపై బరువగుశిలనుఁ బూని
పారిదుఃఖపడుచుండు మూత్రవిష్ఠాస్థి కుంభులు వారిలోఁ జల్లు నతఁడు
తే ఘాయపూరితదుర్గంధమూత్రనరక, సహితులై బాధపడుదురు శ్రాద్ధలిఖిత
నీదుఁగాఁ దిన్నమానవు లెల్లవారి, పలలముల రెండు రనొక్యభావసరణి

క. శ్రుతిజననీజనకులపై, సతతము విరసమున వఱలు జడమతి నైవ
స్వతుభృత్యవితతిచే వడిఁ, బతితుం డగుచుండుఁ గొండపయినుండి ధరన్ 250

ఆ మారుమనువుతోడ మహినొప్పమగువల
మగలుఁ గన్నెఁ జంపి కులయు నరులు
మొనసి వారిగర్భములఁ బోనొనర్చిన
జనులు క్రములఁ దినుచు జడియుచుండ్రు 251

క. చండాలాంత్యజు లిచ్చిన, దండిధనంబులు గ్రహించుదాతయు బుత్వి
గ్మండనుఁడును రాపులుఁగై, చండశ్రమమున జనించు సౌజన్యనిధీ 252

తే పృష్ఠపలలాశనులు పరభృతసుజీవు
లైనమర్త్యులు వృకభక్షణాత్తనరక
మందుఁ గాలునిదూతలు కుంది క్రోయఁ
గష్టములు చెందుచుందురు కర్బరేశ 253

సీ. కనకాపహారు లగుకిష్టచరిత్రులు బ్రహ్మఘ్ను లైనట్టి బాలిశులునుఁ
గల్లుఁ ద్రావెడిదుష్టకర్ములు గురుదారతోషండ రతిపర్వు దురితమతులు
గోధూమవాక్కాకుజనులు స్త్రీబాలగోఘ్ను లై వెలసిన కుటిలజనులు
గోవిక్రయులు గురుకూటసత్యులు సోమవిక్రయులును వేదవితతి నమ్మి
తే. విప్రులును శౌచహీనులు విమలనిత్య, కర్మనాశులు కూటసాక్ష్యముల నిచ్చు
నట్టివా రగుమర్త్యులకుగుఫలంబుఁ, బలికెదము రాజసేశ్వర భక్తి వినుము

వ పరివేలవత్సరములదాఁక రౌరవనరకమందునుఁ, బదివేలయోజనంబులవఱకు
దా మిస్రనారకమంకును, నల్లె యంధతామిస్రమందున నక్కొవడిఁ బీడప నసి
పత్రవననరకమునఁ దద్విధంబున ఘటీయంత్రదుర్గతియందునుఁ, దద్రీతిం దప్త
కుంభమందును గ్రమక్రమంబున నొకదానివెనుక నొకదానిఁజేరి నారాచరించిన
దుష్కృతములకుఁ దగినఫలంబుల ననుభవించుచుండురు సీవడిగిన నరకములస్థి
తుల నెల్ల వివరించి చెప్పితి మని వెండియు నిట్లనిరి 255

క. అంగదనిరయస్థితి యీ, సంగతిమై నుండఁబనులు సడమతితోడన్
వెంగలు లగుదురు మతిమొఱ, భంగినిఁ బలికెదము వినుము భావం బలరన్

సీ అమరులలోన శ్రీహరియుఁ గొండలయందు నచలాధిపతియాయు థారియందుఁ
జక్రంబు బట్టుంచయమందు భగవతి కుండలితతులందు గుండలీశుఁ
డఖిలభూతములందు నవనియు నదులందు స్వర్ణదియును జలజంబులందుఁ
బక్షంబు నాఁటసవరులలో హంసపక్షియుం భూస్థలిఁ బరఁగు వాస

తే. ములనుఁ గురుజాంగలంబనుఁ బుణ్యభూమి
తీర్థములలోనఁ బృథుజలతీర్థవరము
సరసులం దొగిమానససరసు సకల
లోకములలోనఁ బరమేష్ఠి లోక మఘపు 257

తే వృక్షములయందు సత్యంబు సూరియజ్ఞ
భాగముల నశ్వమేధంబు పుత్రులందు
నారసుండును మానుల యుం దగస్త్యుఁ
డాగమంబులలో శ్రుతి యధిక మరయ 258

క. తారలలోఁ జంద్రుండును, భూహ్రదంబుల సముద్ర మును విబుధులలో
నారయఁ బురువాతుండును, వారక లేజస్వివరుల భానుఁడు సుండీ! 259

వ పురాణములయందు మాత్స్యంబును, సంహితలలో బ్రహ్మసంహితయు, స్మృతు
లందు మనుస్మృతియు, శ్రేష్ఠంబు లైయుండు మతియు 260

క. సురవైరులందు నీవును, వరపాశములందు నాగ పాశము గురు సు
స్థిర మొందు బంధనంబును, ధరఁగలధాన్యముల శాలి ధాన్యము వినుమీ

వ మనుష్యులయందు బ్రాహ్మణుండును, నాలుగుకాళ్లజంతువులలో ధేనువును,
మృగములందు సింగంబుఁ, బుష్పముల జాజియు, నగరంబులందుఁ గాంచి
నగరంబును, సుదతులలో రంభయు, నాశ్రమములందు గృహస్థాశ్రమంబును,
బురములలోఁ గుశస్థలియు, దేశములందు మధ్యదేశంబును, ఫలములఁ జూత
ఫలంబును, మొగ్గలలోఁ గోశంబును, సకలౌషధులందుఁ బథ్యంబును, దుంప
లం గనకయు, రోగములలో నటిక్కంబునుఁ, దెల్లనివస్తువులయందుఁ బాలును,
వస్త్రములలోఁల నూలుగుడ్డయుఁ, గాలములో గణితజ్ఞతయు, విచిత్రజ్ఞాన
ముల నైంద్రజాలంబును, శాకములయందుఁ గాచమాచియు, మద్రసములలో
లవణంబును, ఫలంబులందు దాళిఫలంబును, సరోవరంబులఁ బంపయు, వాన
రులలోపల జాంబవంతుండును,వృక్షములయందు వటవృక్షంబును, విజ్ఞానులలో
శంకరుండును, సతులలోఁ బర్వతరాజపుత్రియు, ధేనువులందు గపిలధేనువు,
వృషభములఁ గృష్ణవృషభంబును, శ్రేష్ఠంబు లైనమాడ్కి దుస్సహంబులును

దుర్గములు నగురౌరవాదినరకములలో వైతరణియు మిగుల గురుతరంబయి యొప్పచుండును సకలపాపిష్ఠజనంబులందుఁ గృతఘ్నుఁడు గొప్పవాఁడు గోబ్రాహ్మణహత్యఁ గావించినవారికిఁ బ్రాయశ్చిత్తంబు కలదు కాని మిత్రకార్యద్రోహికి నెన్నఁటికైనఁ బ్రాయశ్చిత్తంబు కలుగదని నొడువు మునులకు సుకేశి యిట్లనియె.

జంబూద్వీపవర్ణనము

క. మునులారా! మీచేతను, ఘనపుష్కరఘోరతతులు గడమట్టగ వి
ంటిని జంబూద్వీపస్థితి, వినియెదఁ గర్ణేంద్రియముల వేడుఁ డనుచున్. 263

క. అని విని వారాదనుజునిఁ, గని ముదమునఁ బలికి రపుడు కరుణాయత్తులై
విను జంబూ ద్వీపస్థితి, మనమును నిర్మలము సేసి మాన్యచరిత్రా. 264

క. భువికాకరమై కడిమిఁ, బ్రవిమలస్వర్గాపవర్గ ఫలదం బగుచు
న్నవవిధి వైశాల్యంబున, భువి నది యొప్పారుచుండుఁ బుణ్యనిధానా. 265

సీ. ఆదీవిఁ బ్రాగంత్యనం దద్భుతం బైన భద్రాశ్వవర్షంబు పరఁగుచుండు
వలి నగ్నిదెస హిమ గ్మాయవర్ష మలరారు దక్షిణంబున భార తంబు చెలఁగు
నసురదిక్కున హరి వావణించుచుండుఁ గీ లాలేశుదెసఁ గేతుమాల మొనరుఁ
గరువలిదిశఁ జంప కం బొప్పు నుత్తర దెస గురువర్షంబు తేజరిల్లుఁ

తే బొసఁగు నీశాన్యమందుఁ గిం పురుష వర్ష
మతులకాంతి నిలావృత మంతరమున
నింపుగోనుండు నీతి నెసఁగి యొప్పుఁ
రమ్యగుణసాంద్ర రాజసరాజచంద్ర! 266

క. ఈతొమ్మిదివర్షంబులు, చేతఃప్రీతిచయము లగుచుఁ జిరపుణ్యము లై
ఖ్యాతిగఁ బరస్పరం బొగి, నీలీరున వెలయుచుండుఁ బృథుదీప్తిమెయిన్. 267

వ. సుకేశి! భారతవర్షంబు దప్ప దక్షిణభద్రాశ్వాదివర్షములందు యుగావస్థయు జరామృత్యుభయంబులును లేవు వానికి సుఖప్రాయ మగుస్వాభావిక సిద్ధియు శ్రేష్ఠమధ్యమాధమ భేదంబు లేమియునుఁ గలుగవు నవద్వీపయుక్త మగు భారతవర్షమం దింద్రకశేరుతామ్రపర్ణగభస్తిమన్నాగ కటాహసింహలవారుణము లనునామంబులతో నొప్పు నీయొనిమిదిద్వీపములు కడలి నడుమ నున్న వగుటంజేసి పరస్పరమగవ్యము లై చెలంగెను తొమ్మిదవది యగుభారతంబు సముద్రముచే జుట్టఁబడికుమారాఖ్యనలారి దక్షిణోత్తరవిస్తృతం బై రాజిల్లుచున్నది దానియందు వినుము. 268

ఆ. తివిరి తూర్పుతుదను దృఢవీర్యు లైనకి
రాతు లుండ్రు పడమ రను విశేష
ధీరు లైనయవన వీరులు కల రాంద్ర
లధివసింత్రు దక్షి ణాశయందు. 269

క ఉత్తరమండుఁ దురుష్కుల, మొత్తం బొప్పారుచుండు ! ముద మొదవఁగ వి
ప్రోత్తమ నృపవిట్శూద్రక, సత్తములునుఁ గలరు నడువ ! సౌజన్యనిధీ 270

క ఈనాలుగుజాతులు కల, మానవు లిజ్యాదిపాల్య ! మానితసేవా
ధానత్వవృత్తు లొప్పఁగ, మానుగ వెలఁగుదురు మైత్రి ! మహితాత్ములు నై.

క నా కాపవర్గగతియుం, బ్రాకటముగఁ బుణ్యపాప ! ఫలభోగత్వ
శ్రీకరసుఖములు వారికిఁ, జేకూరు నటంచు నమ్మఁ ! జెల్లు సురారీ 272

ఆ మలయవింధ్యసహ్య ! మాహేంద్రఋక్షమం
తములు పారి యాత్ర ! తతనగంబు
భూతధాత్రి మనఁగ ! నివె కులగిరు లని
తలఁతు రమలకుతులు ! దైత్యనాథ 273

ఉ కులగిరిపార్శ్వభాగములఁ ! గోటికి మించిన కొండలుండు ని
ర్మలజలధారలం దనరి ! మానవవైభవకారణంబు లై
సలలితసానుసంహతులఁ ! జక్కఁగఁ జిన్నలరారి సుప్రభం
గలిగి మహోన్నతత్వమును ! గాంచి సురాళుల కాలయంబులై. 274

సీ మైనాకదుర్ధర ! మందరవైద్యుత వైభ్రాజవైవత ! వాతధూమ
కోలాహలజయంత ! కుధరము లారుష్య మూకపుష్పగిరులు ! బూబ్యచిత్ర
కూటంబు గోమంత ! గోవర్ధనాద్రులు సరసతుంగప్రస్థ ! శైలములును,
చిత్రకోకణములు ! శ్రీపర్వతము ధాత్రి విఖ్యాతిమీఱఁ గా ! వెలయుచుండు

తే మతీయు మిక్కిలిఁ గలవు ! మాధరమ్ము
లవియుఁ బొడవుగఁ బఱపున ! నధికమైన
వేరునుఁ బ్రతిష్ఠయును లేక ! పృథివిలోన
బరఁగుచుండును నిత్యము ! భవవిదూర 275

చ జనపదసంఘ మీగిరుల ! సన్నిధి నార్యులమ్లేచ్ఛజాతులం
దనరును భూరిభూధరవి ! తానవినిర్గతసత్తరంగిణీ
వనములఁ ద్రావి సల్లలిత ! భావులు నై జను లుండు రానదు
ల్వననిధిఁ జేరుచుండు విను ! వానిని వేడ్కను దైత్యశేఖరా. 276

సీ. జమ్మున్నకన్యాసర ! స్వతులు కాళిందియుఁ జంద్రకేతావతీ ! సరయువులును
బావనదాశాశికు ! ల్పరఁగును సీరయుధాలికీయమునలు ! తగదృషద్వ
తియు శతద్రువ సోమ ! తియు గండకియు ననఁ బడునదు లొగి భవ్య ! పర్వతేశ
పార్శ్వస్థపర్వత ! ప్రసృతములునుఁ బుణ్యకరములుపానయోగ్యములు నగుచు

ఆ నఖలపాపహారము ! లై తనరారుచు, గమనమహిమవలనఁ ! గడలియందుఁ
గలియుచుండు నెవుడు ! గడువడితో మీతీ, దనుజలోకపాల ! ధర్మశీల!

సీ॥ వేదసినివిదిశ॥ వేదస్మృతియు సింధుపర్ణాసశరములు॥ వైణుమలియుఁ [రయును
గరతోయయుఁ బళాచి॥ కయు మహానగయు వృ॥ త్రఘ్నినందినులుచ॥ర్మణ్వతి
సంతతసీరయుఁ॥ జాలుఁ॥ స్రానది పారియా॥ త్రాద్రిసం॥ భవము లయ్యెఁ
బిత్రకూటక్రియా॥ చిత్రోత్పలంబులు శోణమహానద॥ సురగదేవి

ఆ॥ కలును మతియు ద్రిదివ॥ కమ్రవిపాశలు, నర్మదయు గళార్ణ॥ నదియుఁ దమస
మధురసలిలవ్య॥ మందాకినులు బుధు, గోత్రజములు సగుచు॥ గువలయమున

క॥ వరవల్గువాహినులు నై, పరిపరివిధములను బాతి॥ వసనిధిలోన
సరగునఁ జేరుచు నుండును, గరమరుదుఁగ నెపుడు చూడఁ॥ గలుమవిదూరా.

సీ॥ విశేయుఁ బయోష్ణిని॥ ర్వింధ్యలు తాపియు వైతరణియు రేవ॥ వాసిలాన
దియు సినీవాలాన॥ దియు వేణినిషధలు, తోయగౌరి ఘన॥ దుర్గనదులు
వరకుముద్వతియను॥ బదినాల్గుతటినులు, విధ్యాంస్థిజంబు లై॥ వెలయుచుండు
వాహ్యయు మతిసరి॥ ద్వతియు గోదావరి, దుగ్ధోదయయు లస॥ త్తుంగభద్ర

తే॥ భీమరథి కృష్ణవేణి కా॥ వేరి సుప్ర
యోగ విశే లనునదు లతి॥ యోగ్యజలము
కలిగి సహ్యాద్రిలోఁబుట్టి॥ గాఢగతిని
వసుధపైఁ బాతి కంధిలోఁ॥ బడును దైత్య 280

క॥ కృతమాల, తామ్రపర్ణియుఁ, దతవంజుళ తునిసుదామ॥ తటనులు మతివి
స్తృతి నుత్పలావతియుఁ దగ, సతతము భక్తియనుకొండ॥ సరవిఁ జనించుఁ

ఉ॥ ఈనదులన్నియుం జగతి॥ నింపగుతల్లులు నై సుపుణ్యవి
జ్ఞానఫలప్రదంబులయి॥ కమ్రజలంబుల నొప్పి కంధిసం
థానవిశేషమార్గములఁ॥ దద్దయుఁ జెన్నలరారి విస్తృతిం
బూని విరాజమానలయి॥ భూమిని బాజును దానవేశ్వరా 282

క॥ మతికొన్నియేరు లచ్చట, వితివిఁగఁ బ్రవహించుచుండు॥ వేలకొలఁదిగాఁ
బతికింపఁ గొన్నివానను, విఱుఁగడ లేకుండఁ బాఱు॥ వింతఁ దలిర్వఁ. 283

క॥ ఇవి మధ్యమజనపదసం, భవములు నై మనుజతతకిఁ॥ బానార్హము లౌ
భువనములఁ గ్రాలి దీప్తిం, భువిలో నలరారుచుండు॥ బుణ్యనిధానా 284

సీ॥ ఆనర్తకీరంబు॥లండుఁ గుశూద్రంబుఁ, బాంచాల, కాశిక, ॥ బర్బరకురు,
మర్మక, వృక, శాక॥ మాత్రేయములుఁ గలిం, గాంగ, వంగంబులు॥రంగుమీఱు
మధ్యదేశంబు లై॥ మలయ నాభీరంబు, బాహ్లీక, పల్లవ, ॥ వాటధాన,
శార్యకానక, భవ్య, ॥ సౌవీర భద్రక, కాలతోయద, ఖేట॥ కములు భూరి

తే॥ శూద్ర, గాంధార, యవనులు॥ సారిది మిగులు
విలసదపరాంత, మాళవ, ॥ విపులసింధు

కమ్రపారావతకమూషి । కములు, దరద
దివ్యశాతద్రవములును । దివిరి మతీయు. 285

వ లలిత్థో, దకథార, కేకయ, దంశేనులును, బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్రజన పదంబులును, గాంధోజా, ంగ, లోలిక, వేణు, తుషార, బహంధబాహ్యతో ద, రాత్రేయ, భరద్వాజ, ప్రస్థాల, దశోరక, లంపాక, వక, రామ, చూడి కా, లసా, విభద్రులనుఁ, దామసకర్మమార్గములు కలకిరాతజాతిదేశంబులును, గణక, కులూత, కుహిక, తూర్ణపాద, కుక్కుట, మాండవ్య, పాణీయ చూర్ణ లనునివి యుత్తరదిక్కున నుండుదేశము లని తెలియుము; అంగ, వంగ, మద్గు, రాంతర్గిరి, బహిర్గిరులునుఁ బ్రవంగ, వంగేయ, మాంసాద, బలదంతిక, బ్రహ్మోత్తర, ప్రావిజయ, భార్గవాం, గేయ, మర్షక, ప్రాగ్జ్యోతిష, వృషఘ్ను, విదేహ, తామ్రవిప్తక, మాళేవ, మగధ, మానందినులను నివి తూర్పుదేశము లై భాసిల్లును పుండ్ర, కేరళ, చోళ, కుల్య, జానుక, మూషికాద, కుమార, దామహాశైక, మహాంధ్ర, మాహిషిక, కలింగా, భీర, వైసక్య, శబర, పులింద, విదర్భ, వింధ్యశైలేయ, దండక, పౌరిక, సారికా, శ్మక, భోగవర్ధన, నైమిక, కుంతలాంధ్ర, కులింద, నల, మారిషాదులు దక్షిణభాగంబునుండి పశ్చిమ ప్రాంతవ్యాప్తంబు లగుదేశంబు లై యొప్పారును. తూర్వార, వారిధాన, దుర్గా, వికట, పుష్కరా, సినీల, తాపస, రామస, కారస్కారంబులు, భీమినీ, నాసికాదినర్మదాదక్షిణభాగస్థదేశంబులును, వారుకచ్ఛ, సుమాహోయ, సార స్వత, వాల్మీయ, సురాష్ట్ర, వంత్య, ర్బుదంబు లనుజనపదంబులు పడమరదెస నుండునవి యని భావింపుము కారూ, షైకలవ్య, మేకలో, త్తమర్ణ, దశార్ణ, గోప్త, కికరవ, తోశల, కోశల, త్రైపుర, ఖల్లిశ, తురగ, తుంబుర, నైషధా, నూప, తుండికేర, వీతిహోత్రా, వంతు లనుజనపదంబులు వింధ్యమూలస్థంబు లై యుండు మతీయుఁ బర్వతాశ్రయంబుఁ గలిగి నీరాహార, హంసమార్గ, కుపథ, తంగణ, ఖశలకుపథలును, అప్రావరంబు లగునూర్ణా, ప్లక్ష, సుహోవాక, త్రిగర్త, కిరాత, తోమర, శశిఖాద్రులాద్యాంతస్థము లై ప్రతిభాసిల్లుచుండును.

క. దనుజ! కుమారద్వీపము, ననుగలవిషయంబు లివియొ । నర్మిలి నింకన్
మునుకొని లద్దేశంబులఁ, దనరెడిధర్మముల వినుము । లద్దయు భక్తిన్. 287

క మానుగసత్యాహింసలు, దానాస్తేయములు తొంతి । దమశౌచతపో
దీనకృపణతలు పది యివి, మానవులకు- దగినధర్మ । మార్గములు సుమీ. 288

లే ఆశ్రమచతుష్టయంబిది । యవనియందు
విప్రులకు మాత్రమే కల్గు । విహిత మగుచు
ననఁగ వైక్యుఁడు పల్కఁ ద । దాశ్రమత్వ
సరణి నెఱిఁగింపుఁ డన వారు । సంతసమున. 289

చతురాశ్రమములవర్ణన

చ మన మలకార నిట్లనిరి । మూనుఁగ విప్రుఁడు దీక్షమైఁ గృతో
పనయమునుఁ జై తమింగురుని । వాసమునం దొగి బ్రహ్మచారి యై
వినయముమీఱ నుండఁదగు । వేసట లేకటవాఁడు నిత్యముం
బనిఁ గొని చేయుకార్యములఁ । బాగుఁగఁ బల్కెద మాలకింపుమా 290

ఆ. మొదట గుర్వనుజ్ఞ । బదిలంబుఁగాఁ గొని
స్నాతుఁ డగుచు నగ్నిఁ । జాలఁ గొలిచి
తిరిపె మైనకూడుఁ । దినియు నధ్యయనంబుఁ
జేయు చుండవలయు । స్థిరమనీష 291

చ. కరమెదభ క్తితోడ గురు । కార్యములందుఁ బ్రయత్నయుక్తుఁ డై
నిరతమునుండి లెద్దురుఁడు । నెమ్మని రమ్మని నంత వచ్చి సు
స్థిరమతి నాల్గువేదములఁ । దృప్తిమెయిం బఠియించి దక్షిణల్
పొరిబొరి నిచ్చి పిమ్మటనుఁ । బొందుఁగ నాజ్ఞను జెంది పూన్కితోఁ. 292

క విమలగృహస్థాశ్రమకా, మముతో గార్హస్థ్య మూని । మహిం నుండఁదగున్
సుమహితవానప్రస్థా, శ్రమమందు ద్విజుండు పిదపఁ । జరియింపవలెన్ 293

క తన కిష్టమైనయిండలం, బనిఁ గొని చతురాశ్రమత్వ । పర్థతినుండం
దనరునుఁ దానిం గొనుఘనుఁ, డునికిం గురుగృహమునందు । నొగిఁ జేయనగున్

తే. గురుఁడు లేకుండెనేని త । ద్గురునిపుత్రుఁ
డతఁడు లేకున్న దచ్ఛిష్యుఁ । డగును గురుఁడు
కాన వారినిఁ బూజించి । గర్వ ముడిగి
థాత్రిపై బ్రహ్మచారి యై । తనరు టొప్పు 295

క సారెకు విప్రుం డీగతి, దారుణవృత్త్యువును గెలుచు । ధరపై దానన్
భూరిగృహస్థాశ్రమకాం, క్షారతికోఁ జెలఁగి నోమ । సహితుం డగుచున్ 296

క అతులార్ష కులజకన్యనుఁ, గుతుకంబునఁ బెండ్లిచేసి । కొని నిజకర్మా
ర్జితధనమునఁ బితృగణముల, గతిఖులఁ బ్రీతులను జేయ । నా సక్తి గ్గన్. 297

తే అనిన వాఁ డాడె మునులతో । ననఘులార!
లలితమైన సదాచార । లక్షణంబు
వినుటకును నోరె్క కలిగెను । వేడ్క దానిఁ
బలుకుఁ డన వారు నుడివిరి । ప్రమద మలర 298

మునులు సుశీల సదాచారవిధినిఁ జెప్పుట.

క తనరెడి నడవడికను నీ, కునుఁ జెప్పితి మింక వానిఁ । గుణముల నెల్లం
బనిఁగొని పలికెద మాయిడ, వినుఁ సుస్థిరమనమునఁ । వి । వేకనిధానా 299

తే మొనసి నేస్తు సదాచార మును నిరూఢిఁ
గానుఁ బాలింప నగునట్లు కానియొగల
నుభయలోకంబులందు శు భోన్నతత్వ
సరణి కలుగదు వానికి జతురధిషణ! 300

క నడవడిక లేక మెలఁగెడు, జడునికి నేరితిఁగల్లు జగతిం జూడం
గడిమిఁ దపోసుఖదానము, లుడుగని కిల్మియును మతియు నుత్సాహంబుల్

క కోరిక నాచరణంబును, వారనిగతిఁ జేయవలయు బనిఁగొని మనుజుం
డారయ నది దుర్లక్షణ, భారకుఁ దొలగించు నిజము భావవిదూరా 302

క కావునఁ దల్లక్షణమును, భావించియుఁ బలుకుచున్న వారము దానన్
భావం బలరఁగ వినుమది, పావన మగుపదము నొసఁగు భాసురమూర్తి 303

ఆ. పుణ్యభోక్త యైన పురుషునిచే సదా
చార మనెడికల్ప శాఖసేవ్య
మగును సుకుఁడు రేయి యరిగెడుతఱిఁ బ్రబు
ద్ధకుఁడు నగుచుఁ దొలుత వైరిఁ నాథ 304

ఉ దేవతల స్తుసీశ్వకుల దివ్యుల వేఁకువవేళ నిత్యముఁ
భావమునఁ స్మరింప నగు భావజవైరి వచించినట్లు తా
వారిభక్తితోడనుఁ బ్ర భాతికముం బరియింప నా నరం
గా విని దైత్యుఁ డిట్టులనె గాఢతరప్రమదంబు మీఱఁగన్ 305

చ నరుఁడు ప్రభాతకాలమున నర్థిలిఁ దేనిఁ బరించి ఘోరమా
దురితమునుండి త్రోయఁబడి మోక్షముఁ జెందునొ శంకరోక్త మై
పరఁగినతత్ప్రభాతమును బాగుఁగఁ బల్కుఁడ టంచు వేఁడ నా
పరమమునీంద్రు లద్దనుజ పాలునితోఁ వచియించి రత్తఱిఁ 306

సీ కర్బురేశ్వర! వినుఁ గరళకంరోక్త మై యొనరుప్రభాతంబు నుత్సవమున
దాని భక్తిని విన్నఁ దద్దయుఁ దలఁచినఁ బలికినఁ బాపంబు పాఱిపోవు
వారివారబ్రహ్మలు హరి దశ్వేచంద్రులు కుజ బుధశుక్రులు గురుఁడు శనియు
గాతమాంగిరసులుఁ గ్రతువసిష్ఠపుల స్త్యరివుర్వైభ్యకణ్వమరీచి పులహా
తే లాసురి సనత్కుమారులు వాసి భృగుఁడు
భవ్యసనకసనందను ల్వరసనాత
నాఖ్యఁ గలమానియుఁ బ్రభాత సౌఖ్యఫలము
నొసఁగుదురు గాత వీరు మ హోన్నతిఁగను 307

వ మతియు భూజలాగ్నిపవనాకాశమహత్తులును సప్తద్వీపసప్తసాగరసప్తార్ణవ
సప్తకులాచలసప్తర్షిసప్తద్వీపసప్తలోకాదులు ప్రాభాతికకర్మఫలంబు నా కొసఁ
గుదురుఁగాత! 308

క అని మదిని శ్రద్ధమీఱఁగ, ననఘుంబును బావనంబు నగు నీనుతి భ
క్తిని వేఁకువఁ జదివిన విని, ననుభగవత్కృపను స్వప్న నాశము కలుగున్.

మ నకుఁ డామోదను శయ్యనుండి కడువి న్నాణంబుఁగా లేచి సు
స్థిగధర్మంబును నర్థముం దలపుచున్ శ్రీనాథ! దామోదరా!
పరమానందకరా! పరాత్పర! హరీ! పాలింపుమం చాడుచుం
బొరి విణ్మూత్రవిసర్జనంబు సలుపఁ బో నాను దైతోత్తమా! 310

క భూసురగురువైశ్వానర, భాసురసుర రాజ పద్మభూలండున్
భాసిలుఁ జతుష్పథంబుల, దాసజనాదులు వసించు దారులయందున్ 311

క తారుపు పడమరదిశలుం, జేరిన భువిమీఁద నాలుచేరెడుపట్లం
గోరి యఁ తన్నగంబును, వారిక యెవ్వాఁడు చేయ వల దని రార్యుల్ 312

తే. సంతతాచారవిదుఁ డైన జనునిచేత, నెలమి వహ్నిక మృత్తు గ్రహింప నగును
మానికబిలా భూములఁ బొదలునట్టి, వలదు శుద్ధికి నెప్పుడు వాస్తవముగ

తే మూఁడుతడవలు గుహ్యాంబు నేడుసార్లు
కాళ్లు నొకతేఁప లింగంబుఁ గడిగి హస్త
ములను బదితూర్లు మృత్తుచేఁబొసఁగఁ జేసి
శుద్ధిఁ గావించు టొప్పు వి శుద్ధచరిత 314

తే బుధుఁడు పనశుద్ధిఁ గావించి భూతలమున
నుత్తరప్రాఙ్ముఖుండు నై యుపవసించి
నురుగు లేనట్టి నీటిచే నోరుఁ గడిగి
నలిఁ ద్రిరావృత్తి నాచమ నంబుచేసి 315

సీ తనహస్తమునఁ దలఁ దాఁకి వెండ్రుకలనుఁ బడిఁ ద్రిప్పి దంతధా వన మొనర్చి
దర్పణంబునుఁ గని తల తడియుఁగఁగాని కంఠంబువఱకును గాని నీటఁ
మునిఁగి సంధ్యను వార్చి పవనుకొని జలమునఁ బితృదేవపూజఁ గావించిహోమ
మునుఁ జేసి పిమ్మట మోదంబుతో శుభకారణకరము లై క్రాలుచున్న

తే ధేనుదూర్వల లాజలఁ దృప్తి గోమ, యమును మఱి స్వస్తికోదక విమలకుంభ
విప్రకన్యాకుతారుల వృషభపుష్ప, చందనాశ్వత్థమధువాంతాశనుల ననఘు

ఆ నెమ్మి దర్శించి పిమ్మట నిజకులోచి, తంబు నా ధర్మమునుఁ జేయఁ దగును దేశ
మం దనుష్ఠింపఁ దగినవై యలరు గాత్ర, వంశధర్మంబులను విడు వంగరాదు

వ సుకేశి, సాధుజను గట్టిధర్మమ్మున ధనార్జనముఁ జేయందగు నెన్నఁడేనియుఁ దురా
లాప మగునదియు, సత్యము కానిదియు, శాస్త్రాగమహీనమైన కఠినపుమాట
నాడరాదు, ధర్మధ్వంసమునుఁ బరనిందయుఁ జేయఁదగదు దుర్జనసోపికూడదు.

క తగదు రతి నీటియందును, వెగటుగ వెలుపల వసించు వెలఁదులయందుం

బగలందు సంధ్యలందును, నగుమొగములఁ దెగడు పరుల । నారులయందున్

క. ఇమ్మహిఁగేస్తుఁడు ఒకఁడు నా, శమ్మును స్వేచ్ఛావిహార । సద్ధర్మముల
వమ్ముఁగ జేయంచగ దని, సమ్మతిఁ బలికిరి బుధేంద్ర । సంఘములసురా!. 320

లే వ్యర్థసంచారమునఁ గీడు । వచ్చు, వ్యర్థ
దానమున విత్తమంతయు । ధ్వంసమగును
జీవహింసనుఁ గావించు । చెనటి నరుఁడు
దుర్గతినిఁ బొంది బాధతోఁ । దొట్రుపడును 321

సీ. పరకళత్రంబుల । బట్టి భోగించిన నరయఁ జిత్తవ్యమై । నట్టి వర్ణ
సంకరభయ మొక్క । జగతి దాన జనించు సంతానమెల్లన । ఘ్లాఘ్య మగునుఁ
బరకళత్రంబులు । పరవిత్తములు మృత్యునిరయప్రదంబు లై । నెగడుచుంట
వానిఁగోరిన కీడు । వచ్చు నిక్కముగాను మతిగగంబర యగు । మగువఁ జూడఁ

ఆ దగదు దొంగనడతఁ । దనరాదు నరునికో, నాడరాదు ముట్టు । ద్రైన బోటిఁ
దాఁకరాదు దాని । దర్శింపఁగూడదు, మూటలానఁ దగదు । మహితచరిత

ఆ. చేరి పుట్టినట్టి । చెల్లెల్ంబ్రతోఁ బిన, తల్లితోడఁ బుని । దారతోడ
నాత్మ దుహితతోడ । నైకమత్యంబుగా, నొక్కపీఠమందు । నుండఁదగదు

క. ధరణిఁ దిగంబరు డై పు, ష్కరములఁ దోఁగుటయు మతియుఁ । బొలుపుగ నట్టే
నిరతాటనశీయనస్థితిఁ, బురుషుఁడు వర్తింప దగదుఁ । బూర్వనిధానా 324

వ. అక్కారణంబునఁ బరిశుద్ధికి భిన్నశయ్యాసనభాజనంబులు వర్జనీయము లై
యుండు ఆదిభౌమవారములయందును, జిత్రాహస్తశ్రవణనక్షత్రములందును,
నందతిథులయం దభ్యంగముగూడదు శుక్రవారమందును రిక్తతిథులలోనుఁ
జిత్రావిశాఖాభిజిత్పుష్యులక్షోరంబు గనికి దు శనివారమందును జయతిథు
లను మూలవ్యతీపాతవ్యతీపాద్రాకలందును నుపాసు గిన దగదు
బుధవారమందుఁ బూర్ణతిథులందు నుభాకృత్తికోత్తరనక్షత్రములయందు స్త్రీసంగ
మంబు త్యజింప నగును సోమగురువారముల భద్రతిథుల నన్ని కార్యము లాచ
రింప నగును 325

లే పశ్చిమోత్తరశీర్షుఁ డై । వసుధ నెప్పుడుఁ
బవ్వళించుట సరికాదు । పాళి మెఱసి
పరఁగఁ బశ్చిమదక్షిణ । వదనుఁ డగుచు
నరుఁడు శయింపరాదు దానవకులేశ 326

క గురువిద్యాధికుఁ డగుస, ద్గురుసంభరవసనచైత్య । కుటుంబులు ని
క్షరగృహములు శుద్ధాన్నము, ధర్మపై బుధవకులచేత । ధార్యంచులు సుమా
క తలఁ దడియునట్లు నిత్యము, జలమున స్నానంకుటయు నా ని । శలలోపల వెం
గలి గై నిషాగ్నముఁగ, జలకముఁ గావింపఁదగదు । సౌజన్యనిధీ!. 328

తే విధుఁడు జన్మక్షగతుఁడైన వేళఁదప్ప
జనుఁడు గ్రహణంబులందు స్వ జనవినాశ
కాలములయందు దైలంబుఁ గాయకేశ
ములకు రాచి జలంబుల మునుఁగఁదగదు 329

చ వనములఁ గ్రుంకి గాత్రముల వస్త్రముతోఁ దుడువంగరాదు గో
మనుజవరేశ యూష్మగు నుంచినివాసములందు పుణ్యులై
తనరెడిపండితోత్తముల దాపున సాధుల చెంత నిత్యము
జనుఁడు వసింపఁగా నగును సారెకుఁ గాశ్యపి దైత్యశేఖరా. 330

సి అవిమత్సరులు మతి యక్రోధనులుక్లీవలులు సత్యాత్ములు పరమబుధులు
సజ్జ కౌషధిజాతి సంచయంబులు వైద్యధనికులు శ్రోత్రియు లుగవసించు
పల్లియలందుండఁ బాడియా విను మెట దండించుకోరెక్తోఁ దనరి సంత
తోత్సవబద్ధవై రోన్నతిచిత్తుఁడై విజిగీషు డై బల విరహితుండు
తే నైన రా జుండుదేశంబుసందు నుండఁ, దగదు, నద్వర్జ్యనీయతఁ దనకు వానిఁ
దినఁదగినవాని నిత్తతిఁ గవిరి నీకుఁ, జెప్పెదము భక్తితో విను శిష్టచరిత 331

మనుజులు సురేశ్వర భక్ష్యభక్ష్యపదార్థములెట్టి వెట్టిపట్టు.

క తైలాక్తాన్నము భోజ్యము, వాలిసి సంభృతము నగుచు బర్యుషితం బై
క్రాలెడియన్నము విడిగిన, పాలొగి భోజ్యములు కావు పరికింపంగన్ 332

వ అన్నేహములై సన్నగిలినవడ్లు వర్జ్యంబులు శశశల్యకసమే+గోధామత్స్యకచ్ఛ
పంబులును, ద్విసంవత్సరాతిక్రాంతములు భోజ్యంబు లని మనువు వచించెను
మణులు, వస్త్రములు, పవడములు, ముక్తాఫలములు, శైలదారుమయము లైన
వస్తువులు, తృణమూలౌషధులు, గట్టివలువలు, శౌర్పధాన్యము లన్నివిధము
లగునారవస్త్రములు నీటఁ బరిశుద్ధిఁ బొందును చమురువస్తువు లధోగ్నిచే నిర్మ
లము లగును బ్రతినే నైనవలువలకు వేఁడినీటఁ బరిశుద్ధి కలుగుచున్నది
ఏనుంగులదంతాస్థిశృంగము లపుడె శుద్ధినొందుచున్నవి పునఃపాకముతో
మట్టిపాత్రలకు శుద్ధి యేర్పడును శ్వేతులహస్తములు పణ్యాంగనా లగుస్త్రీల
మొగములు పరిశుద్ధములై యుండు 333

సి. రహిం నవజ్ఞాతమా రథ్యాగతంబును భక్తాళికృతమునై కరఁగునటియుఁ
దతబహిరాంతరి లమునిరానీతము తెనువైనవాక్యపూ తంబు మఱియు
బాలవక్త్రము వృద్ధబాలకచేష్టలు శుచితోఁ జెలంగును ఖ్యాతి నెపుడుఁ
గర్తాంతిమములును నై కన్నట్టు నీతిపాపనిమేటిశాలలు పాయుఁ ద్రావు
తే బాలకులు గల్లుకాంతలు పాఱువిప్ర
మములు సంతప్తజలబిందు చయముఖాత

దానమార్జనగోక్రమ । ధరణి లెలమి
దోషములు లేని వగుచుండు । దురితదూరు 334

క. నిలయము సేచనమార్జన, ములను ల్లేఖనవిలేప । ములచేత నొగిం
దిలకింప విమల మగుని, శ్చలముఁగ భావించి చూడ । స్థ్రోస్థలియందున్. 335

తే. కేశమతీక్ష్ణగోఘృత । కీటసహిత
మైనయున్నంబు తొరిమ్మ । దంబువులను
శుద్ధి యగునామ్లమున రాగి । సారిది సత్తు
సీసములు తొరమున శుద్ధిఁ । జెందుచుండు 336

తే. కంచు భస్మాంబువులశుద్ధిఁ । గాంచు, సీరు
కాచినందున శుద్ధితోఁ । గ్రాలు; గంధ
హరణమృత్తోయముల శుద్ధి । యగు నమేధ్య
యుక్తవస్తువు లవనిపై । యోగ్యచరిత 337

క. తక్కినవస్తువు లెల్లను, జక్కఁగఁ దద్ద్రవ్యగంధ । సమహరణతతో
నక్కజమున సంశుద్ధిని, చిక్కటిలుఁ । సంతతంబు పృథ్వినిఁ జుండీ 338

క. జననీప్రసూతియందును, దనయుఁడు ఫలపాతనమునఁ । దగళాకునియుఁ
ఘనభారవహనమున శుద్ధినిఁ బొందుఖరంబు నిజము । ధీజాధీళా 339

సీ. సరణియందలి ధూళి । సంచయంబులు ఫేనుగణములు రథ్యాప్ర । కీర్ణమాక్తి
జలములు పక్వేష్ట । సంహతు ల్లకువలిచేత శుద్ధినిఁ । జెందుచుండుఁ
బక్వాన్న మొగిద్రోణ । పరిమితి కధికమై పొనరినయెడ దూష్యరాము వహించు
నటు కాన మొదటిదా । నన్నంబుఁ గొని త్యాజ్యమైనట్టిదానికి । నంబుసేచ

ఆ నంబుఁ జెప్పఁబడెను । నది దూషితాన్నంబుఁ
దెలియకయొ భ్రమింపఁ । దెగువ మూఁడు
దినము లుపవసింపఁ । దీఱు దోసము, దానిఁ
దెలిసి కుడువ శుద్ధి । తెలియ దెవఁట 340

వ. దిగంబరలై జలమునఁ గ్రుంకుచున్న ముట్టయినచానలనుఁ బ్రసవించిన లేఁబాలవల
చెంగటనున్న వారిని శవవాహకులను దాఁకినఁ బరిశుద్ధిగోఁజాలి స్నాన మొన
ర్చుట నొప్పును స్నేహస్థులఁ దగిలిన సచేలస్నానముఁ గావించి యాచమన
మొనర్చి గోవునుఁ దాఁకి నూర్యునిఁ బిలోకింపవలెను నరునిఁ దాఁటరాదు.
మఱియు రక్తశరీరోద్వర్తనము నొనర్పఁగూడదు గృహములనుండి నిత్యము
మలమూత్రోల్లిష్టజలంబులు వెలుపల విసర్జింపనగుఁ; బంచపిండములఁ గ్రహిం
పక పరజలమందు మునుఁగరాదు దేవళాతములందును నదులలోనుఁ గొలఁ
కులందును స్నానముఁ గావింపఁదగును. పూలతోఁటముంగల నకాలమందుఁ
బ్రాజ్ఞుం డుండరాదు. కరవిదిష్టుని వీరుఁడు లేనిచోటినిఁ గూర్చి భాషింపఁ

గూడదు విబుధపితృసచ్ఛిష్టభోగాదినిందకు లగుదుష్టులతోఁ జేరి మాట
లాడినఁ గలుగుదోషము సూర్యునిఁగన్నతోడనే పోవును సూతికి, షండ,
మార్జా, రాఖు, పతిత, పవిత్ర, నగ్న, ధను, చండాలాన్నంబులు భుజింపఁ
దగినవి కావనిన విని సుకేళి మునుల కిట్లనియె 341

క పరమాత్ములార మీచే, బుగుణింపను బడె నబోజ్యభోగములు పితృముల
గురుతల్లక్షణముల వి, స్తరమతి వినవలతుఁ జెపుడు దయ తళుక్కొత్త

సుకేళి మునులు సుకేళికి దుష్టాన్నపదార్థములఁ జెప్పుట

చ. అనుటయు మాను లాయసుకు నాయెడఁ గన్గొని పల్కిరో మహా
దనుజవరేణ్య! బ్రాహ్మణియుఁ దద్దయు బ్రాహ్మణుఁ డెంతకాలముఁ
ఘనత నశేషతం జెలఁగి క్రాలుదు రట్టిదు లెల్లసూతికు
ల్లనఁగఁ దదోగిరంబు కిడు గర్హిత మై తనరారు ధాత్రిలోన 343

అ. ఉచితకాలమందు నుదకంబులోఁ గ్రుంకి
కయి విదానుఁ డగుచుఁ గడఁగి యగ్ని
పైతృదైవతుష్టి భక్తిలోఁ జేయని
జనుఁడు మండుఁ డగుచు జగతి నొప్పు 344

క. నరు డెవఁడు ముక్తిఁ గోరక, ధరఁ గపటముతోడి జపము దమముం దమితో
విరివిగఁ జేయునో పలుకునో, పొరిమాలారుం డంట్రు బుధులు మానరునిఁ

క. ధనతతికూడినవేళలఁ, దినక దరిద్రులకు నిడక తెల్లముఁగా న
న్నిని వ్రేల్వ కున్నమనుజుని, ఘను లాఖుం డతఁ డంచు గణుతింతు రొగిన 347

వ. తదన్నభక్షకుఁడు సాంతపనాదివ్రతానుష్ఠానతఁ బరిశుద్ధుండు గాఁడు

తే. సభ్యుఁడే వాఁడు వచ్చెడి జనులలోనఁ, బతితపాత మొనర్చినఁ బరమబుధులు
పలుకుదురు కుక్కుటం బనిఁ వాని నెపుడు, గర్హితం బన్న మతనిదాఁ గర్బుఁ డేశ. 348

ఉ. ఆపదలేనికాలమున నన్యపతిన్ స్వకులాభిధర్మముం
బాపుచు నన్యధర్మమునుఁ బాగుగఁ జేసెడుదుష్టమానవుం
డేపునఁ బెరొక్కనంబడుఁ బురందరులచేఁ బతితుం డటంచు దు
ష్పాపితమౌ తదీయసవ చర్యయుఁ జూడ మహాసురాధిపా. 349

క. జననీజనకుల గురులను, బనిఁ గొని సేవింపకుండు పాపిష్ఠులు స్త్రీ
జనవిప్రగోగణఘ్నులు, కనుఁగొన నపవిద్ధు లగుచు క్రాలుదు రనఘ! 350

వ దైత్యశేఖరా! మతిలోనిధర్మంబులు వక్కాణించెదము సావధానచిత్తుఁడవై
వినుమని యిట్లనిరి 351

సీ. అనఘ! యువ్వరికుల మందు దైవతపాత్ర్యసత్యవ్రతంబులు సమయునేని
యట్టివారలు నగ్ను లగుదురాదుష్టులకూడు గర్హితము నాఁ గుడువరాదు

కోరివచ్చిన జన ।కోటికిఁ జెట్టక దాతలకడఁ జేరి దానమేలఁ
చేసెద రని చెప్ప ।జెనఁటియుశీరణాగతునిఁ బాఱఁదోలెడి ।జనుఁడు మిగుల

తే నధమనరకుఁ డైనచండాలుఁ ।డగును బంధు
సాధువిప్రుల విడనాడు ।జడుఁడు కుండ
శీయుఁ డగువానియన్నంబు ।భీతినిఁ దినిన
వాఁడు చాంద్రాయణముఁ జేయ ।వలయు శుద్ధి 352

తే నిత్యనైమిత్తి కక్రియా ।నిరసనంబుఁ
గోరెఁ తోఁ జేయుమనుజుని ।కూడుఁ గుడిచి
నిరశనవ్రతుఁడై మూఁడు ।నిశలనుండ
శుద్ధుఁ డగుచుండు నగుఁడు వి ।శుద్ధచరిత 353

వ. జాతమృతదివసములందు నిత్యకర్మానిఁ జేయరాదు నైమిత్తికం బెటులైనఁ
గావింపనగు 354

క జనునకు భృగుఁడు విధించెనుఁ, దనయుఁడు జన్మించినపుడుఁ ।దనబంధువు లె
ల్లను నీల్గ సవస్త్రుం డై, చను స్నానం బాడ దైత్య ।నత్తమ భక్తా. 355

◄ ఆశౌచనియమాశ్రమవిధులక్రమము. ►

క దాయలు జ్ఞాతిని వెలుపలఁ, బాయనిశ్రద్ధను దహించి ।పరమప్రీతిం
దోయముల నీయఁదగు నా, తోయమువారికిని భక్తి ।తో దైత్యేంద్రా. 356

చ సరసిచతుర్ధస్థానన ।సంబులఁ బ్రథమామందు భూ
సురముఖులస్థిసంచయము ।శుద్ధిగఁ జేసి తెదంగసంగముం
గర మొనరింప ధర్మమగుఁ ।గ్రమ్మఱ సోదకు లైనగోత్రజుల్
పొరిఁబొరి నూర్ధ్వకర్మమును ।బూనికతోడ నొనర్పఁగావలెన్ 357

క జ్వలనవిశోద్భంధనముల, జలశస్త్రాదులఁగారి త్రి ।సమసిన నరమం
డలమందు బాలసన్యా, సులయఁ దగుశౌచ మవుదె ।చొర దామాఁదగా 358

ఉ ఆయది నాల్గుచందముల ।నౌనని చెట్లన గర్భభిన్నమం
దేయెడఁ బూర్వమార్గమున ।నేర్పడు నొక్కట మూఁట నాఁటిం
బాయును విప్రభూమిపలి ।వైశ్యుల ద్వాదశవాసరంబులం
మాయును శూద్రజాతులను ।మానుగ శౌచము దైత్యనాయకా. 359

ఉ దాయల దైనశౌచవిధి ।ధర్మముఁ జెప్పెద సద్ధి విప్రులం
దాయఁ బదింటి రాజులకు ।ద్వాదశవారము లౌను వైశ్యులం
బాయునుఁ బక్షమం దవర ।వర్ణులకెల్లను మాసముండు నీ
తోయమునాల్గుజాతులకు ।దొల్లి విధించిరి మానిపుంగవుల్. 360

క. తమకైన కాలములలోఁ, దమవారికిఁ జేయు టొప్పు దగ వసుపనులగా
సమతతితో నేకోద్ధి, ష్టము జేయుదగునుఁ బ్రేతచయముల కెలమిగా. 351

సీ. రహినిసపిండీకరణము సంవత్సరాంతంబునఁ గావింపఁ దగును నరులు
పిదపఁ బితృత్వంబు పెంపొందుదర్శపూర్ణాగ్నిహోత్రములందు నధికభక్తి
జలతర్పణము శ్రుతిసందర్శనంబుగ పార్వణ. గావింపవలెఁ దదర్థ
మునుఁ గార్చి స్వయముగ సూనుఁడానాదులు కావింపఁ బ్రీతులై కడఁగి పితరు
లే లేగుచుందురు గృహామందు నిష్టతమము
నైనదానిని గుణవంతుఁ డైనబుధున
కతఁడు మురమొందుటకు సీయ నగును మోక్ష
కామి యగుమానవుఁడు ధరఁ గర్బుచేంద్ర! 352

క తోలి చదువులమూఁడింటిని, విలసితమతి జదువవలయు విపులశ్రద్ధం
బోలిపుచ్చక నిజధర్మము, వలన ధనార్జనముసేసి వాంఛాస్ఫూర్తిగా. 353

లే. చెలఁగి తనశక్తికొలఁది యజ్ఞముఁ దగును
జేయుచుఁ జొగుప్స నొందనిచిత్త మలర
సందియము లేక పనులెల్ల నమధికతను
గోప్యవిధిఁ జేయవలయు వి కుంఠితాత్మ! 354

క ఈక్రైవడి జగమందుం, బ్రాకటముగ మెలఁగుబుధుని వాసము లోనం
జేకురు ధనాదు లొగిఁ బర, లోకసుఖం బలరు ధర్మ మేలురు మెచ్చన్. 355

క కావున గార్హస్థ్యం బొగి, నీవసుధఁ బ్రశస్తమగుచు నింపారఁ దగన్
భావించి నొడివెదము విను, మావానప్రస్థవిధము నసురశ్రేష్ఠా 356

వ. విద్వాంసుఁడు సుతుని సంగతినిఁ గాంచి శరీరం మనిత్య మని యెంచి యాత్మ
శుద్ధికిఁ గారణం బగువానప్రస్థాశ్రమంబుఁ జెందఁదగు నందు మెలఁగెడిపూరు
షుండు సతతమరణోత్థభోగములఁ దనియుచు భూశయనంబుఁ గాంచి
బ్రహ్మచర్య మూని త్రిసవనస్నాతుఁడై దేవాతిథిపితృవర్గంబులఁ దృప్తినొందఁ
జేయుచు నగ్నియందు హోమ మొనర్చుచు జడలుఁ దాల్చి నారచీరలుగట్టి
విపినములఁ గలిగినన్నేహవస్తువుల భక్షించుచు నాత్మదర్శనంబుఁ గోరి తపస్సు
చేయందగుఁ దురీయాశ్రమమందు వర్తించు వ్రజుఁ డమానియై సర్వసంగపరి
త్యాగం బొనర్చి జితేంద్రియత్వంబుననుండి బ్రహ్మచర్య వ్రతానుష్ఠానుఁ డై
యొకరియింటఁ బిరకాలముండక యనారంభుఁ డై తదీయాహారం డగుచు
భిక్షాన్నంబుఁ గుడుచుచు నాత్మజ్ఞానావభోధాపేక్షితఁ జెలఁగుచుఁ బరుని
దర్శింపఁ గమకించుచుండనగు నాజేంద్రా నృపవైశ్యశూద్రధర్మములఁ జెప్పె
ద మాలకింపుము బ్రహ్మచర్యగృహస్థవానప్రస్థాశ్రమము లీమూఁడు రాజుల
కును, వైశ్యానసత్వగార్హస్థ్యములు వైశ్యులకును, గృహస్థాశ్రమ మొకటియు

శూద్రులకుఁ జెల్లుఁగాన నాలుగుజాతులవారు వారి కనుగుణ్యము లగునట్టి
యాశ్రమంబులనుఁ దద్ధర్మంబులను విడువరాదు 367

ఆ బ్రాహ్మణుండు ధర్మపద్ధతి విడనాడి, పరులధర్మ మూనఁ బరఁగనేని
వేదవాసిఁజేసి వెలసినవాఁడౌను, దాన భానుఁ డడరి దర్వ మొనర 368

మ కులనాశత్వము రోగవృద్ధిసి మహోపంబుతో నిచ్చు భూ
స్థలిలో వానికి నిక్క మాత్మకుల పద్ధర్మంబుఁ బోనాడి వెం
గలి యై గోత్రపుహానిఁ జేయునను నాకాంక్షించి ధర్మోన్నతిం
దిలకింపం దగుసర్వమానవులచే నీపింప దైత్యేశ్వరా 369

చ కరుణ ముసీంద్ర లిట్లు పలుకఁ నివని ద్వైత్యుఁడు నా సుకేశి యా
పరమతపోధనాన్వితులపాదయుగంబు శిరంబు సోక సు
స్థిరమతి మ్రొక్కి యాజ్ఞఁగొని శీఘ్రమె పైకిని లేచి వేగ్గతో
సురుచిరమైనయాత్మపురిఁ జొచ్చెను ధర్మవిచారుఁడై తగిన్. 370

సుకేశి రాక్షసులకు నీలగఱపుట

చ. పరమమునీంద్ర దానవుఁడు భాసురనూ స్వపురంబుఁ జేరి దు
ర్భరబలసర్వదైత్యులను బాలినిఁ బిల్చి నిజాటులార యీ
తరుణమునందు నేఁబలుకు ధర్మహితోక్తుల నాలకించి సు
స్థిరగతిఁ జెందుఁడీ యనుచుఁ జెప్పఁ దొడంగె దయాసమేతుఁడై 371

సీ సత్యమస్తేయంబు శౌచమహింసయు నఖలేంద్రియములసంయమము బ్రహ్మ
చర్యంబు దానంబు త్యాంతియు దానమహానిత్య మాచార సుహితవిధియు
శుభదమై వధురమై శోభిల్లువాక్యంబు సత్క్రియారతిదయ లంతతంబు
పరశర్మదంబులై భాసిల్లు నని నాకుఁ బరమమునీంద్రులు ప్రతనమైన

తే ధర్మగతిఁ జెప్పి రటుకాన దాల్మి మీకుఁ
గరుణ నాజ్ఞప్తి నిచ్చితిఁ గలఁతలేక
సగ్గధర్మంబులనుఁ జేసి చాలశుభము
బొందుఁడు రటంచు వచి యుంపఁ బొంగి యిరుల 372

క పిమ్మటఁ దద్వచనంబున, నిమ్ములనసురౌఘమెల్ల హితమని మదిలో
నెమ్మిఁ ద్రయీధర్మము, నిమ్మహిఁ గావించుచుండి రెంతయు భక్తిన్. 373

ఆ అందువలన దైత్యులధికప్రవృద్ధినిఁ, గాంచి పుత్రపౌత్రకలితు లగుచు
విత్తభోగమహిమ వెలసి సదాచార, కలితు లగుచు నచటఁ గ్రాలి రంత

సుకేశిపురవర్ణనము.

చ అనఘ! మహాత్ము లైనదితిజాళులభాసురసత్యదీప్తితో
ననళశితారకాగణము వేగ నశక్తము లయ్యె దానిచే

తనుఁ ద్రిజగంబులందు నగి । తద్దయు చేయనిఁ జండమూర్తి
లినిఁ బగలందుఁ బ్రొద్దుగతిఁ । దెల్లముగా విలసిల్లె నాయెడఁ. 375

తే. తెలియఁబడదయ్యె రవిగతి । దీప్తివలన
మింటఁ జంద్రునివలె దాని । మిగులఁ దలఁచి
రంబరంబుఁ జేయియుం । దాత్మకాంతి
విడిచి చింతించుచున్నట్లు । వింతతోఁప 376

క. కమలాకరమందుండిన, కమల లమి న్మిత్రుఁ జెంది । కామవిభూతిఁ
సమత నిడఁ దలచి చేయిని, సమధికమతిఁ బ్రజ్వరిల్లె । సంతతము మునీ! 377

ఉ. ఘూకములెల్ల రాత్రి యని । హర్షిఁ దలంచుచు సంచరింపఁ గాఁ
గాకులు వాని నాయెడను । గన్గొని కింకిరిదన్నసాగ సు
శ్లోకులు నైనస్నాతకులు । స్రోతసులందు మునింగి దీప్తునుం
గైకొని జప్యమార్గమునఁ । గ్రాలిరి రాతిరిఁ గాఁ దలంచుచున్. 378

తే ఆపురినిఁ జూచి చక్రాహ్వ । యములు దాని
చెంతఁ జేరక పొరిఁబొరి । శీఘ్రగతిని
దివస మిగి యని తలఁచుచు । దృఢముగాను
బలుకుచున్నని పలుమాఱు । భ్రాంతిఁ బొంది 379

చ పొరి నొకకోకమాత్మ చెలి । పొందెడఁబాసి వితూన్యనూ నదీ
గురుతటమందు చెగ్గడిలి । గొబ్బున భూత్కృతిజేసి నీల్గ భా
స్కరుఁడు కృపన్మహోష్మకర । కాండములం జగమెల్లఁ గాల్చుచుం
గరకతి నస్తమానమును । గాంచఁ డొకప్పుడు నైన నారదా! 380

మ ఒకచక్రాహ్వము కూలఁ దత్పతి విచా । రోత్థార్తిచేఁ బొక్కుచుం
బ్రకటస్ఫూర్తిఁ దపంబుచేయఁ గృపతో । భానుండు జాబిల్లినిఁ
వికలుంజేసి పకాబ్ధిఁ జేర కలప । ద్వీరుండు నై యుండె భా
ర్మికత న్నిక్క మటంచుఁ గోకములు వే । ర్మిగ బల్కసాగె న్తుసీ 381

ఉ. జన్న మొనర్చునట్టి జన । స్తత్తము లందఱు హోమశాలలం
దన్నవతోడ వధ్వరములం దొగి ఋత్విజయుక్తులై తమిం
గ్రన్నన సర్వకార్యముల । రాతిరులందె యొనర్చుచుండి ర
త్యున్నతభక్తిభావముల । నొప్పెడిరీతులతోడ నాయెడ 382

ఉ శ్వానము సారె భాగవతులు చేరి । చాలభక్తిమీఱఁగా
వారిజాతుఁ డైనహరిని । భావములనుఁ జేర్చి వి
స్తార మైనపూజ నపుడు । తొంతిఁ గుల్కఁజేసి పెం
పారుచుండి రతులమోద । వాసకాము లై ధర 383

క. గొందలు శశిభాస్కరులనుఁ, గొందలు బ్రహ్మేందుధరులఁ గూర్చి సభక్తిం
జెందినమనసులఁ బూజనుఁ, గొంకిఁగా సలిపి రపుడు పుణ్యనిధానా! 381

ఉ. వెన్నెలచేతఁ బూసుకొని వేడ్కఁ జిగిర్చెడిచై చెలంగు నీ
వన్నెలఁగుల్కుకాంతి హిమభానునిచేతి సృజింపఁగాఁ బడెఁ
గన్నులతీకెకుంకీతి నిది చాల వెలుంగుఁట మించిచంచు సం
పన్నమనస్కులై తలచి వచ్చులుచుండిరి కాముకుల్దగన్. 385

సీ. మునికులాంబుధిసోమ! ముదమునఁ గోడనకూన్యశయనం బటంచుఁ బ్రశస్తినొంది
యఖలకాపట్యదవ్యాపదవ్యాప్తిలోఁ గురుఁ డగుచక్రినిఁ గూర్చి భార్గ
వీసమేతునిఁ గాగ వివులమహాగంధభద్రపుష్పముల నవ్యాజముగను
మేము పూజించిన మెచ్చి శ్రేష్ఠంబైన శాశ్వతశయనంబు సరవి నొసఁగె
తే. నందుచే నీప్రభాకరుఁ డాదియైన
చదువు గలయుంటిపై యోగసహితుఁ డగుచు
నస్తమింపక స్థిరతర మైనవిభవ
పదముఁ జెంచె నటం చని పలికి రొరులు. 386

ఉ. తమ్ముల వైరినాశమునుఁ దాఁ గని రోహిణి యశ్రుయంబు పు
ణ్యమ్మగునట్టియష్టమిని నాగవిభూషను వేఁడ సుస్థిర
త్వమ్మగునోర్కె నాశశికిఁ దా దయమెచ్చి భవుం డొసంగె స
త్యమ్మని కొంద ఱాడి రిల నత్యధికాద్భుతచిత్తులై ధరన్ 387

తే. కమ్మవిలుకాని మాఁచేఁ గంజనేత్రుఁ
డొనర నాగాధితుం డయ్యె నోజ బూన్ప
మైనశక్తియుతమునఁ జంద్రుఁ డధికపూర్ణుఁ
డయ్యె మింటను నిక్కచం చాడి రొరులు 388

మ. గురుతేజుం డగుశౌరిపాదయుగముంగోకారి యర్చించి త
త్కరుణ న్వీపిని బెంది భాస్కరుని వేఁడ్కం గెల్చి మాబోంట్లకున్
వరతోషప్రదుఁ డై హరి ప్రతిగఁ డై భాసిల్లి స్వద్రక్షితం
బరఁగెం గారణవృద్ధిచే ననిపరుల్శ్లాఘించి కీర్తింపఁగన్. 389

సీ. లోవలఁ గాయనిచేతఁ దొల్లి ప్రభాకరుం డోఁడి నిష్కాంతిమై నుండెనేని
కమలాకరము లెట్లు కాంతిఁ దొలంగక సద్రత్నోష్ణదీసంచయమ్ము
లై విచ్చి విలసిల్లు నంబుజమిత్రోదయమునకెట్లె గ్రువమని యాడి రొరులు
కుముదాకరములల్లి గూర్మితోఁ విలసిల్లె నందుచేఁ జంద్రుఁడు వారుకిదిగి
ఆ పరిష్కవిల్లై నను చాభావించి పలికెడి, వారివాక్యములను భాస్కరుండు
విని మనుష్య లిట్లు వివిధరీతులనేల, బలుకుచుండి రనుచుఁ బరితపించి 390

సూర్యుఁడు సుకేశినికర్పూరంబనఁ జేలంగూలఁజూడుట.

క మలయుచు నంతట నారవి, కలలెజఁ గెఱుఁగంగఁగోరి ? కడునిర్మలమై
విలసిల్లునట్టిచిత్తము, కలవా డై ధ్యాననిష్ఠ ? గడఁగె న్నాసీ. 391

క. రవి యోగ మూని కనుఁగొనె, భువనత్రయభాగమెల్ల ? పొరిఁబొరి రహో
నివహముచే గ్రస్తంబయి, నివసించెడిరీతి నంత ? నిర్మలతేజా 392

క మఱియొూర్వరానిదై దివి, వఱలెడి దితిసుతులవృద్ధి ? భాసుగదృష్టిం
గఱకఱలేక కనుంగొనె, వితతివిగ భాస్కరుఁడు యోగి ? విధమున నొూసీ. 393

ఉ. పిమ్మట బ్రాహ్మణామరులఁ ? బ్రీతి భజించుచు ధర్మయుక్తులై
సమ్మతితో సదాచరణ ? శాలురు నై రుచితోఁ జెలంగుచుఁ
బమ్మెరపాటులే కట వి ? భాసితు లౌ దనుజాధినాథులం
బమ్మిన తెల్వితోఁ గనియె ? భానుడు వేగమె యోగదృష్టి కో 394

ఆ పిదప రాహుసేంద్ర ! ? భీకరుఁ డతితమో, గజమృగారిసృధుల ? కిరనఖుండు
నైన సూర్యుఁ డప్పు ? డసురవిభూతంబుఁ, జేయునట్టిబుద్ధి ? చేఁ జెలంగి 395

ఆ ఆత్మదివ్యధర్మ ? మానిఁ గావించుచు, సకలధర్మములను ? సమ్మతునట్లు
చేయునట్టి దైత్య ? శేఖరచిద్రంబు, భావమందు నెఱిఁగి ? భాస్కరుండు 396

వ అంతటఁ గోపాంధకారితుండు నై యాసుకేశిదివ్యనగరమును విత్రస్థచిత్తయు
వినాశయు నగు నట్లొనరించె నాయెడ ససుకేశుఁ డగుసుకేశి దివాకరకోపా
విష్టదృష్టివృష్టుఁ డై నష్టపుణ్యగ్రహంబుగతి మింటినుండి పడుచుఁ దలక్రిందై
పడు నిజపురంబునుఁ జూచి హా ! శ్వ ! నీకు నమస్కార మని భక్తి నిట్లు
బిగ్గర నాక్రోశించె నంత దదార్తరావమునుఁ జవలఁ జరించుచారణులంద తా క
ర్ణించి యయ్యయొూ ! శివభక్తుఁ డగుసీసుకేశి హతుఁ డై పడె నని చెట్టుగ నభ
చరి ఆచారణులదీనాలాపంబుల సర్వనాశియు నాశరహితుఁ డగుమహాదేవుఁ
డాలించి సుకేశిపురంబు నెవఁడు పుట్టింప బడఁజేసెనని కొంతవడి విచారించి
దేవప్రభుఁ డగుభానునిచే సీపురం బిట్లొనర్పఁబడెఁగదా యని తలంచి 397

ఈశ్వరుఁడు సూర్యుని గగనపాతునిఁ జేయుట.

చ. మనికితుఁ డై మహేశ్వరుఁడు ? మండెడిమూఁడవకంటిచూపుచే
తను రవిఁ గాంచ నాతఁ డొగిఁ ? దల్లడ మొందుచు మింటనుండి క్ర
న్ననఁబడె యంత్రసంగళితగ్రావమురీతి విభీషణంబుగా
ననిలనికేవితోరుపథమందు యథేచ్ఛ వికంపితాత్ముఁ డై.
398

చ. మారుతమార్గవిచ్యుతుఁడు ? మంజుళకింశుకసన్నిభాంగుఁడుం
ఘోరనసిద్ధయుక్తుఁ డగు ? చాయమగండు నిజాంశుదీప్తి పెం

పాదోదకంబుతోడఁ బరిపక్వముఁ జెందిన శాళివిచ్యుతం
బై రసఁ గూలు శాళిఫలమా యనురీతిని వెల్లఁ బయమిా! 399

సీ. పడుచున్న భానునిఁ బరికించి మునివరు ల్బలికి రోకిమలా స్తి! భర్గవాంఘ
కలదేని మాసతీ! కాంతుని హేత్రంబునందు వ్రాలు మటంచు నాడ నర్కుఁ
డధికతపోధను లయినట్టిమునులనుఁ బరికించి పలికెను భవ్యులారి!
పుణ్యాకరస్థితిఁ బొనరువారి హేత్ర మెట్టిదియొ దాని నా కేర్పడంగ
ఆ పలుకుఁ డనిన వారు భాషించి రర్కుని, గాంచి యోమహోత్మ! గాఢపుణ్య!
పూర్ణమైనశౌరి పురవారహేత్రని, ధంబు వినుము చెప్పె దము సుభక్తి
ఆ. యోగశయనునుండి యోగ్యకేశవదగ్ధ,నాంత మగుచు నదుమ నెంతవఱకు
నొనరునట్టివాస ముర్వి వారి హేత్ర, మనఁగ వెలయుచుండు ననఘు! చూవె.
క. అని మాను లాడ విని రవి, ఘనభవనేత్రాగ్నితప్తకాయుం డగుచున్
వినుతాశీవరుణలనడు, మన నుండినభూమిఁ జేరె హానిలలామా! 402
తే. మఱియు భానుఁడు సంతప్తమానుఁ డగుచు
నసినిఁ గ్రుంకియుఁ దిరుగుచు నంత వరుణఁ
జేరి స్నానంబు దానిలోఁ జేసె నిచ్ప
వచ్చురీతిన గురుతర బాధ నలసి 403
క. సుందరవరుణాసీనదు, లందును మఱి యసినివరుణు లయందును భానుం
డిందుధరునేత్రవహ్నిని, గుందుచు మఱి లిరిగెఁ దిరుగు నొ అవిగతి మునీ!
వ. తత్సమయంబున జగంబులు చీఁ కాకునొండె వినుఁ 405
ఉ. ఆకమలాప్తదివ్యరథమందుఁ బిశాచగణాదు లెల్ల నెం
దాఁక వసించుచుండెనొ సాదర్భముతోఁ దమి నంతలో వెస
న్నాకపురాప్సరోవిబుధనాగులు సాధ్యులు బ్రహ్మచెంతకుం
జేఁకువఁ జేరి తద్గతిసిఁ దెల్పిరి భీతిని సంయమీశ్వరా! 406
వ. అ త్తఱి బ్రహ్మదేవుండు దేవగణంబులువెంట నంటి నడుచున తరణికారణంబు
మనంబున నిడి యీశ్వరు నివాసం బగుమందరపర్వతంబునకుం జని దేవాధీ
శుండును, దుర్జయుండును నగుశ్రీశంభునిం గాంచి భక్తిగదుర శ్రద్ధతో నంద
లోక్కుమ్మడి. 407
చ. కరములు మోడ్చి మ్రొక్కి భవకాలవిభీషణ! భక్తపోషణా!
పరమదయాకరా! విబుధపాలనతత్పర! చంద్రశేఖరా!
సురవర! భూరిపాపహర! సూరిమనోబ్జవికాశకరా! హరా!
పురహర! సత్యవాక్యపరిపూర్ణమహేశ్వర! పాతుమాం విభూ! 408
క అని వేడి దేవదేవుని, ఘనతుష్టునిఁ జేసి సూర్యుఁ డదురతిం పం
గను థాత కాశిఁ బేర్చెను, మినుసిగదయ్యమును బుధులు మేలని పొగడన్.



ఆ. పిదప శంకరుండు ప్రీతి చెన్నారఁగ, నబ్జవైరి నాత్మహస్తమందుఁ
బూని లోలనామమును వియన్మణి కిడి, రథకుఁ జేసె మరలఁ బ్రథితతేజ.

చ అరదమునందు భాస్కరుఁడు హార్వున నుండ విరించి రాఁగనే
శ్వరుఁ డగుతత్సకేశిని సపత్నబాంధవయుక్తుఁ జేసి పు
మ్కరమున నుండఁ జేసెను జగంబులు మెచ్చుచు నుండ గ్రమ్మఱిం
గర మటమీఁద శంకరుఁడు గాదిలిదైత్యుని బంపి భక్తితోన్ 411

క. హరిచరణములకు వలఁగొని, సురుచిరనిజగృహమునకును సారిదినిఁ జనె నీ
కరణిం బూర్వము వారల, చరితము రాజిల్లె ధాత్రి సంయమినాథా 412

క. ఈకథను వినినఁ జదివినఁ, జేకూరును మనుజులకును స్థిరపశుసంపా
ర్థాకరసరణులు నిత్యము, కాకోదరరాజశయను కరుణన్మానీ! 413

వ అని పులస్త్యుఁ డాడిన విని యంతసించి నారదుఁ జేప్రతంబులఁ దొల్లి పరమేశ్వర
పూజకొఱకై కామిజనులు కువలయాప్తుఁ గూర్చి పలికిరో వానిని విస్తరించి
భాషింపు మనుటయు 414

క. కరుణారసభరితాంతఃకరణా! సత్కార్యకరణ! కమ్రాభరణా!
నరదేవమానిపూజిత, చరణా! లోకావనైక సాధననిపుణా! 415

క. ఘనకోటిధామ! సజ్జన, జనకామ! గుణాభిరామ! సన్నుతనామా!
ఘనరత్న హేమధామా!, దనుజాధిపచక్రభీమ! దశరథరామా! 416

కలహంసోత్తానవృత్తము కలుషదూర! భవవిదూర! కార్తకోజ్వలత్కా!
కలితదివ్యసుగుణధీర! కామకోటిసుందరా!
లలితసీర నిధిగభీర! లసదుదారకీర్తి ని
ర్దలితవీర! విశ్వభార! రామచంద్రభూవరా! 417

గద్య ఇది శ్రీరామచంద్రకరుణాసమాసాదితకవితాప్రభవవారితసకులాన్వయప్రభ
వరామవజ్జలవంశేదుగ్ధసాగరసుధాకరకొండయకుమారబుధజనవిధేయ కొండయ
నామధేయవిరచితంబగు లేలుఁగువామనమహాపురాణమందు ద్వితీయస్కంధము.

శ్రీ ర స్తు

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రాయ నమః.

తెలుఁగు వామనపురాణము

తృతీయ స్కంధము



శ్రీకాంకరీశ కార్తుకి
నాశ ! వికర్తనకులాద్రి నవ్యనిశేఖా!
క్లేశా ! దుర్జననాశా!
శ్రీశా ! గుణసన్నివేశ! సీతాధీశా! 1

క. అవధారు యోగనిష్ఠుం, డవిరళచిత్తుండు నిత్యహర్షుఁడు లక్ష్మీ
ధవపాదరతుఁడు బ్రహ్మో, ద్భవుఁ డైనపులస్త్యమౌనివరుఁ డావేళన్. 2

మ. ఘనభక్తిన్ వినుతించునారదుని వేడ్కం జూచి యాపౌని యి
ట్లనియెన్ శంకర ! విష్ణుపూజనొనరై యత్నంబుతోఁ గాముకు
ల్లనుభాషించిన వ్రతంబులనుఁ దత్పుణ్యాంబులం జెప్పెదన్
వినుఁ దానన్మది నుండుచింతవెడలు న్నీ మానివంశోత్తమా! 3

సీ. మార్తండుఁ డాషాఢమాసంబు నేతెంచినొండిపెంపొందుచు నుత్తరాయ
ణమునఁ జరించునో నిలి నవు డజుఁ డైనహరిమహాభోగిపర్యంకమందు
నిదురించుచుండును నెలకొ నంతఁ గ్రమముఁగ నమరగంధర్వకిన్నరవ్యాకుల మేటి
జేజేల తల్లులు సిద్ధవిద్యాధర సాధ్యకింపురుషులుసకలమునులు
ఆ నెమ్మిఁ గులుకుచుండఁ నిదురింతు రన వినితోడ మొప్ప నారదుఁడు పుల స్త్య
సంయమీంద్రుఁ జూచి సద్భక్తితో నంత
నాడె వినయసహితుఁ డగుచు నపుడు.

క. హరిదేవాదులపుత్రుల, గురుశయనస్థితిని వినుటకును నాచిత్త
స్ఫురణము చెలఁగెను బలుకుము, వరుస నన నిన్ని పులస్త్యవరమునిపలెన్.

పులస్త్యుఁడు నారదునికి దేవాదులశయనస్థితులఁ జెప్పుట.

తే రవియుఁగాభిముఖుండు నై నరహిఁ జెలంగ
విశదపక్షస్థమై చాల వెలయురుద్ర

వాసరం బందు శ్రీహరి భవ్యశయన
మునుఁ బ్రకల్పన చేయును మొనసి మానిఁ. 6

క కావున నఖిలజనంబులు, నావిశేషాభోగపర్యంకమ్ముం
గావించి తొడ్తుఁ డౌ నా, దేవునిఁ బూజింపఁ దగును దృఢమగుభక్తిన్ 7

చ. పదఁపడి బ్రాహ్మణోత్తముల బాగుగఁ దృప్తులఁజేసి వారిచే
తఁ దగ ననుజ్ఞనొంది తమి ద్వాదశియందు విశుద్ధచిత్తులై
నిదురను జెందఁ జేయ నగు నీరజలోచనుఁ డైనశౌరినిం
బదిలపుభక్తి నెంపొదవఁ బల్మఱు మానవు లోమునీశ్వరా! 8

ఆషాఢాదుల నిద్రాకాల నిర్ణయము.

తే. మేటిశావులు కలవిడ్తు మెఱయు కడిమి
పూలసెజ్జను వలరాజు పొందుమీఱఁ
బవ్వళించుఁ ద్రయోదశీ భద్రదివస
మందు ముదమొందుచును భోగ యుతిశయిల్ల 9

తే. శర్కశీతలసౌవర్ణసారసాళు, నిర్మితం బైనశయ్యపై నిఖలదివ్య
యువతులు చతుర్దశియందు నిద్ర, జెందుచుందురు సుభగులై చెలఁగువేడ్క-

శా. ధ్యేయుండౌ శివుఁ డన్యచర్మమున నుద్వేల్లద్జటాభారముం
బాయఁ గ్రంధిగఁ గట్టి పున్నమను భాస్వత్కర్ణసంయుక్తమౌ
వైయాఘ్రోత్తమచర్మసంస్తరముపైఁ బాలిం బిసాళింప నా
తోయం బందు సుషుప్తిఁ జెందును మహాతోషంబుతో నాకొడన్ 11

క ఆలోఁ గలీరరాశినిఁ, బాలిఁ భాస్కరుఁడు సొచ్చుఁ బదపడి సుమనో
జాలమునకు రాతిరి యై, పోలుఁ యామ్యాయనంబు పుణ్యనిధానా! 12

తే ఆట్టిశతతేఁ బద్మయోని లోకాలిదివ్య
సరణి నరయుచు నసితలసత్పువర్ణ
కుముదమయతల్పమందు విశ్రుంతిచాత్మఁ
డగుచు నిద్రించుఁ బాద్మమి నతులదీప్తి 13

సీ. విశ్వకర్మచెలంగి నవియను నగసుత లెదియను గణపతి తగఁ జతుర్థిఁ
గాలుండు పంచమిఁ గడఁగి స్కంధుఁడు షష్ఠి నక్కుండు సప్తమి నంబయష్ట
మిని హరి ప్రియనవమిని వాతభక్షకదంతశూకేళులు దశమియందు
సాధ్యు లేకాదశీ సద్వాసరమునందు నిద్రించుచుందురు నియతిమాఱి

తే. నిట్లు భాద్రపదాదిని నెలమిఁ దల్ప
గతులు నై నిద్ర సెందెడి ఘనులవిధముఁ
జెప్పితిని వారు శయనింపఁ జెలువు మిగిలి
వానకాలంబు వచ్చును వరగుణాఢ్య! 14

క. కొంగలు కొక్కెరతుమ్ములఁ, బొంగారంగాఁడి వృక్షపుంజములందుఁ
రంగు చెలంగ వసించెను, నింగి ఘనావృతము నగుచు నెగడెనుఁ దీప్తిన్ 15

ఆ. కాకు లవుడు గూండ్లుఁ గరమర్ధిఁ గట్టిన, వయ్యెఁ బెంటిపఱుఁ లమితగర్భ
భారమునను డస్సి పవలించ నాబుతు, వందు నీడలందు నమలతేజ! 16

ఆ. ఎట్టి తిథియందు నిదురతోఁ నెఱఁగె విశ్వ
కర్మనామప్రజాపతి కాతుకమున
నద్ది శేయన ద్వితీయ యం చవని విబుధ
సత్తములు పల్క నెగడును సత్య మరయ 17

ఆహూన్యశయనద్వితీయావ్రతపద్ధతి

వ. మౌనీంద్రా! తాదృగ్వాసరమందుఁ బద్మాలయాపేతుఁడును, దివ్యపర్యంకగతుఁ
డును, శ్రీవత్సాంకితవక్షుండును, జతుర్భుజుండు నగువారిని సుగంధపుష్పాది
లచేఁ జాలఁ బూజించి కోవిదు డగువాఁడు క్రమ్మఱఁ గేశవునికొఱకై శయ్యా
యందు మనోజ్ఞఫలంబుల నునిచి నివేదించి జగన్నివాసా, అనంతా, త్రివిక్రమ,
నీవిపుడిందిరతోనీయశేషాన్యశయనమందుఁ బాడవేని మాకిట భవదనుగ్రహము
వలన స్థిరతల్పము పొసఁగదు దేవా నీ కిపుడు లక్ష్మితో నీశయనంబు లబ్ధంబ
య్యెనేని సత్యముగ దాన మాకు గార్హస్థ్యనాశము లేకపోవును దయతో
మత్కృతతల్పమును గ్రహింపు మని పలుమాఱు ప్రార్థించి వారినిఁ బ్రసన్నుని
జేసికొని రాత్రియందుఁ దైలక్షీరహితాన్నంబు కుడువఁదగు 18

క. రెండవనాఁడు సభక్తినిఁ, బండితుఁ డగుజనుఁడు విప్రవరునకు ఫలముల్
దండిమతి నీయఁదగు ముని, మండలి నర్చించు టొప్పు మానితభక్తిన్ 19

క. మానాథుఁడు ప్రీతుండౌ, మానుగ ననిఁ బ్రి దివ్యమానస మొప్పం
గా నై వేద్యము వారికి న, నూనం బగు శ్రద్ధ నిడఁగ నొనరు న్వాసీ 20

క. చాతుర్మాస్యవ్రతమును, భూతలమున నిట్లు జేయఁబోలుఁ భక్తిం
జాతకహార మగుసీవ్రత, రీతిం జెప్పితిని నీకుఁ బ్రీతి తలిర్పన్ 21

ద్వాదశమాసవ్రతవిధి.

క. ఎందాఁక ద్రోణరాశిం, బొంది దివాకరుఁడు వెల్లుఁ బొరి నందాఁకఁ
బృందారకులు క్రమంబున, జెందిన నిద్దురను విడిచి చెలఁగుదు రంతన్ 22

సీ. వణిగుదయస్థుఁ డై భానుఁడుండఁగ వారి ముందెప్రబుద్ధుఁడౌ మొనసి వెనుకఁ
గందుఁడు లేచియును గడిమి నిద్దురనుండి దీపించునట్టి ద్వితీయయందుఁ
జేసినదానంబు శ్రీపతిప్రియమగుఁ దల్పసంయుక్తమై తనరు శయ్యా
నిజవిభవమునకు నిలయమౌ సీమహావ్రతము నాచే నీకుఁ బలుకఁబడియె

పులస్త్యుడు కాశ్యపమాత్రతిథినెఱుక.

తే. పుణ్యమునివర! యింకొక పుణ్యసరణి
కలదు దానిని భాషింతుఁ గాంతు వినుము
మహిని నెవ్వనికైన నే మాసమందుఁ
గలుగకుండ విధోగంబు కనఁగ నెపుడు 23

వ. అట్టి భాద్రపదమాసం దేశుభకృష్ణాష్టమిమృగశీర్షనక్షత్రయుక్తమై తనరునో యట్టి పుణ్యతిథికాలామని యని చెప్పంబడు నానాఁ డన్నిలింగములయం దభవుఁడు నిద్రించి సన్నిధానుఁడగుఁ గావున నాతిథియందలి పూజ నాశములేని దని నిగదితంబయ్యె 24

తే. అట్టి తిథియందుఁ బ్రాజ్ఞుఁ డవ్యధికభక్తి
శర్వు గోమూత్రజలముల స్నాతుఁజేసి
తుద్ధుఁడై ధూర్తసుమనుల సుస్థిరాత్ముఁ
డగుచుఁ బూజింప నగు నుర్వి నధికభక్తి 25

సీ. ద్విజవర! ధీరుఁడు విపులచూ శ్రేష్ఠతోఁ జంపక వృక్షసం జాతగంధ
నిర్యాసధూపంబు నిర్మలమధుఘృతనై వేద్యదక్షిణ న్యాయరీతి
జెలఁగి సమర్పణఁ జేసిన వీనిచే హరుఁడు సంప్రీతుఁడౌ నను నిట్లు
పలికి నై వేద్యంబు బ్రాహ్మణునకు నిడ నగు మఱి నాశ్వినమందు నట్టి
ఆ. విధముఁగానె బుధుఁడు విజితేంద్రియుఁడు నుప
వాసి యగుచు నవమి వాసరమున
గోమయోదకములఁ గూడినస్నానంబు
చేయవలయు మదిని శివునిఁ దలఁచి 26

క తమ్ములచేతనుఁ బూజను, నెమ్మినిఁ గావించి సర్జనిర్యాసంబున్
సమ్మతి ధూపముఁగా నిడి, కమ్మని మధుమోదకములఁ గమనీయముగన్ 27

క హరునకు నై వేద్యం బిడి, పరి నష్టమి నుపవసించి పొందుఁగ నవమీ
వరతిథిని స్నాతుఁడయి నా, కొఅలై శివుఁ డధికతుష్టిఁ గొనుగా కనుచున్

తే. సతిలదక్షిణభూదేవసత్తమునకు, నీయ నగుఁ గార్తికం బందు నెలమి భవునిఁ
బాలతో స్నానునిగఁజేసి పరమభక్తి, బుణ్యకరవీరసుమములఁ బూజచేసి.

క. శ్రీవిటపిజనిర్యాసము, పావన మగుధూపముఁగను బాయసమధువుల్
నై వేద్యమ్ముగ నిడి గురు, భావం బలరారుచుండఁ బాయనిభక్తిన్ 30

క. మానధ్వజారిప్రీతుం, డౌ నాకొఅి కనుచుఁ బలికి హర్ష మ్మొదవం
గా నై వేద్యము రాజత, దానం బిడఁ దగును భక్తి ధరణీసురునకున్. 31

క. వాసిని నష్టమియం దుప, వాసముఁ గావించి భక్తిభావం బలరం
గా సలిలమందు నవమీ, వాసరమున జలక మాడవలయుం జుండీ. 32

వ ముసీంద్రా! కోవిదుఁడు మార్గశీర్ష మాసమం దభవునికి స్నానంబును సరళపుష్పా
ర్చనంబును, దేవదారుబంకతోఁగలిసిన గంధద్రవ్యధూపమును, మధుమిశ్రి
దనంబును దామ్రదక్షిణను సమర్పించి శర్వుఁడు ప్రీతుఁ డగుంగాకని నమస్కా
రింపఁదగుఁ, బౌషమాసమం దిందుశే ఖరుని గాజ్యజలస్నానునిఁజేసి నందివర్ధన
పుష్పములతోఁ బూజించి యిప్పబంకతోఁ జేసినగంధద్రవ్యమున ధూపమొసంగి
మధుపక్వైవేద్యమిచ్చి, జగద్గురుఁ డగుధూర్జటి ముదన్వితుఁ డగుటకై సము
ద్రదక్షిణ నిచ్చి, త్రినేత్రా! దేవదేవా! నీకు నమస్కార మనుచు నుతింప
వలెను మాఘమాసమందు భర్గుని. గుగ్గిలధూపాభిక్తునిఁ గావించి కలువలఁ
బూజించి కదంబనివ్యాసధూపకలితుంజేసి పతిలక్షీరభక్తాన్నంబుఁ గనకపాత
రాంబూలంబును సమర్పించి పార్వతీనాథుఁ డగుమహాదేవుఁడు సుప్రీతుం
డౌనని వాస్రవ్యుండగు నిట్లి చారణమునాఖుమాసములందుఁ జేయ నొప్పును.

ఆ. పారణాంతమందు భక్తపాలనపగ, చిత్తుఁ డైనచంద్రశేఖరునకుఁ
జెలఁగు భక్తితోడఁ జేయింప నగుస్నాన, నంబు భక్తుఁ డైనవరుఁడు చూవె!

సీ. సోరోచనంబుతోఁ గూడినగుగ్గిల ధూపమున శివునకు లేపనఁజేసి పూజఁ
గావించి దేవ! నేఁ గడుదరిద్రుఁడ నైతి బ్రీతుఁడవై నీవు చెడఁగు సెందు
మద్దుఃఖములఁ బాపి మమతతోఁ బాలింపు మని వేడ నగుఁ బాల్గుణాఖ్యమాస
మందు యత్నంబు లందఱు నీతోఁ నుపవాసయుక్తు లై యుండవలయుఁ

ఆ చొరి ద్వితీయమందుఁ బురహరుఁ బంచగవ్యమున స్నానుని గనుపవఁజేసి
గంధకుందకుసుమకలితధూపమ్మిడి, రాగిపాత్రయందు రమణఁగుల్క- 35

క ఘనఘృతగుడయుక్తోదన, మును నైవేద్య మొసంగి భూసురులకు భ
క్తినిఁ దనైన్నవేద్యము ద, క్షిణలం దగ నిచ్చు టొప్పుఁ దరుగనిభక్తిన్ 36

క పరమేశ్వర కరుణాకర, వరదా! యని యుచ్చరించి వస్త్రయుగంబుఁ
గురుభక్తుఁడగు భూసుర, వరునకు నర్పింపవలయు భావం బలరన్ 37

ఆ చైత్రమాసమందు శివుని నా దుంబర, నీరముననుస్నానునిఁగ నొనర్చి
మానుగాను దివ్యమందారసుమముల, వలనఁ బూజచేయవలయు భక్తి 38

ఆ మహిమనామ మొప్పు మంజిష్ఠకాక్తను
గ్గులను ధూపమొగనుఁ గూర్చిజేసి
ఘృతసమేతమోదకతతి మృగాదిన
దక్షిణాళి నెల్ల దాల్చిదాల్చి 39

క ధనదాప్త! నీకు వందన, మని తమి నిట్లాడి త్రిపురహారునకు వానిఁ
ఘనభక్తి నిచ్చు టొప్పు, న్మనసార సుధీవవరుండు మాన్యచరిత్రా! 40

సీ. మంజుళ వైశాఖమాసమందు సుగంధబంధురసునువారివలన భవుని
నభిషిక్తు నొనరించి యలరారు సహకారసుందరమంజరీస్తోమములనుఁ

జక్కఁగాఁ బూజించి గంధనివేద్యసధూపంబు సద్ఘృతయుక్తపాలనివేద
నము సమర్పణచేసి నానావిధంబుల శాలఫ్ను! యని కవిశిస్వజపము
తే. నిర్మలం బగుభక్తితో నెగడఁజేసి, భవుని కర్పించినట్టి స న్నవ్వారి
కుంభములఁ బూటమిఁ గ్వజకుంజరులకు, విమలమైనట్ట బుద్ధి నర్పింపఁదగును

ఆ. జ్యేష్ఠమానమందు శివుని నామలక సు, స్నాతునిఁగ నొనర్చి నరవి నర్క-
పుష్పకలితుఁజేసి పౌరి వృషాంకమువృద్ధి, కారకంబు నగుచు గ్రాలుచున్న

క హరనేత్రము నర్పించియు, వరదధిఘృతయుక్తసక్తు ఫలములఁ బ్రతిం
బురహరునకు నైవేద్యము, గురుభక్తి నొసంగు టొనరు సుధారత్ననిధీ! 43

తే భక్తి కలిగినపురుషుండు పాదరక్ష
యుగళమును ఛత్రమును మహార్హోష్ణీషమైన
భూమిసురునకు దానంబుఁ బోల నిచ్చి
పూర్ణదంతఘ్నభగనేత్రపుష్టిహరణ! 44

క అని భవునిఁ దుష్టిఁబొందఁజేసి, వినులెనిఁ గావింప నగును వినయముతోఁ బ్ర
పనిఁగొని యీచందంబున, జనవర్యుఁడు చేయఁదగును సౌజన్యనిధీ! 45

సీ ఆషాఢమందు శ్రీహరుని బిల్వఫలోదకంబున సుస్నాతుఁగా నొనర్చి
బిల్వదళంబులఁ బ్రీతితోఁ బూజించి పాండురకేతవపుష్పప్రధూప
మిడి సఘృతాపూపహితసర్పియవదధీనులనివేదనఁజేసి నాగభూష
దధియజ్ఞవినాశ! దయ నేలు నీకు నమస్కార మని యిట్లు మంజుభణితిఁ
తే బలుకఁ దగుభృంగరాజంబు భక్తి శ్రావ
ణమున స్నానంబు శివునికిఁ నమరఁజేసి
వరుస నర్పించి శ్రీవృక్షభవ్యపత్ర
ధూప మర్పింపవలయును ధూర్జటికిని. 45

క ఘృతదధిమిశ్రితమోదకి, హితనైవేద్యంబు శివున కిడఁదగుఁ బూర్వా-
స్మృతిమంతుఁడైనమానవుఁ, డలిభక్తివెలుంగుచుండ నమలమనీషా. 74

వ పిదప దధ్యోదనంబునుఁ బులగమునుఁ బక్వలములను శుభకపిలధేనువును శ్వేత
వృషభంబును రక్తవస్త్రంబులను విప్రునకు సమర్పించి గంగాధరా! యని ఖం
డపరశునినావ జపంబు చేయవలయు నిట్లొనర్చుచు నీయాఱుమాసము
లందుఁ బారణ నొనర్పందగుఁ బూర్ణసంవత్సరం బీమాడ్క వృషభధ్వజునిఁ
బూజించినమానవుఁ డమృతలోకములఁ జెందు ననుచు భవుఁడు ఖండించె నని
పలికి మఱల ని ట్లనియె. 48

ఉ పాపహరంబు మోక్షదము భాసురశంకరభాషితంబు నా
నీపరమవ్రతంబు భువి నెప్పుడు శోభనపుణ్యభోగిన

త్కాపిక మై చెలంగుచును ; భాసిలు సత్యము వేఱుకా దొగిం
గోపన మీవ్రతం బనుచుఁ ; గూర్మిఁదలంపుము మౌనిచంద్రమా! 49

బ్రహ్మకులవలనఁగలినకరుసంభవము

క శ్రీసమధికమౌ నాశ్వీన, మాసమున స్నగ్విహ్నాభిమధ్యచ్యుతే మై
వాసిఁగను పుండరీకము, భాసురసత్కాంతితోడఁ ; బ్రభవించె మునీ 50

వ అత్తతి దేవాదు లన్యప్రవర్తకులు కారైరి. 51

కి అంగజావాస్తాగ్రంబున, శృంగారం బగుకదంబవృక్షముకలిగెఁ
బొంగెడిప్రీతి జనించెను, రంగారెడుదానివలన ; రహిఁ గంతునకున్ 52

ఉ. యక్షులకెల్ల నాయకుఁడు ; నౌ మణిభద్రునికిం జనించె స
ద్వృక్షము నౌ ఎటం బితని ; కీపా చెలంగెనుఁ దద్ధ్రీమంబుపై
నక్షయు డౌ మహోశ్మయం దొకథూర్తనగంబు పుట్టఁగా
నక్షయకాంక్ష శంభునికి ; నాతిరువందునె కల్గె సంయమీ! 53

మ అనఘా! బ్రహ్మశరీరమధ్యతలమం ; దాపచ్చడా ల్కల్లి ముం
ట్లనుఁ జెన్నొందినచంద్రచిట్టదవె వేఁడ్క నిశ్వేశ్వకర్మప్రజే
శుని కావృక్షముమీఁదఁ గోర్కె మిగులఁ ; శోభిల్లె సాంశాంశ జనిం
చినదా హేతువుతోడ నాయెడ మునిశ్రేష్ఠు ల్ప్రశంసింపఁగన్. 54

సీ. దాక్షాయణీహస్తతలమందు సుందరకుందగుల్మముపుట్టెఁ ; గొమరు మిగిలి
హైరంబుకుంభస్థమై సిందువారంబు సంజనితంబయ్యె ; జమునియామ్య
భాగమందుఁ బలాశ ; పాదపమాదఱిణో తరమందసితోరుజంతు
ఫలరుద్రవృక్షము ; ల్ప్రభవించె నవ్యయత్రోభకరంబు లై ; చోద్యముఁగను
తే శరజానకు మంకెన జనించె ; జలజసఖుని,
వలన సంజాతమయ్యె న ; శ్వత్థతరువు
పర్వతేశాత్మజకుఁ బుట్టెఁ ; బాళిఁ జెలఁగు
జమ్మి నానొప్పు చెట్టు భా ; స్వద్భుణాఢ్య! 55

క సిరి చేతియందు బిల్వము, కరమరుదుగఁ గల్గె రెల్లుగంట జనించెఁ
వరశేషాహిముఖంబున, సురభియుతం బగుచుఁ జూడఁ ; సురుచిరతేజా! 55

ఉ. వాసుకి పృష్ఠపుచ్ఛముల ; వావిరిఁగల్గె సితాసితంబు లా
భాసురదూర్వ లెంతయును ; భాసిలు సాధ్యులచిత్తమందు మే
ల్వాసనవెల్లునట్టి దగు ; పచ్చనిచందన ముద్భవింపఁగా
వాసిలె వాంఛ దానిపయి ; భావములం దసురారికిం దమిన్ 57

వ అనఘా! తాదృక్షుభరవ్యదివసమగుశుక్లాదశినాఁడు సుగంధవర్ణరసాన్వితము
లగుపుష్పపత్రఫలంబులతోడను ముఖ్యోపధులచేఁ గేశవుని శరదాగమపర్యం

తేముఁ బూజింపఁదగు దానివలన నది యఖండమై పెంపొందు నంతటఁ గిలాజ్య
ప్రీహాయవలునుఁ గనకాదిపాత్రాణ్యము వివిధవస్త్రమణిప్రవాళము క్షాఫలాబులు
స్వాదురసవంతము లగుఫలంబులు కటూమ్లకషాయము లగుసీయఖండ నైవేద్య
వస్తువులు సంవత్సరము పూర్ణమగువఱకు నిజగృహంబున మహోత్సుఁడగుమాధ
వునకు నర్పింపనగు మహర్షీ! పిదపఁ గృతోపవాసియై నియతితో స్నానోచిత
ము లగుతిలాజ్యసిద్ధద్రవ్యములచే నబ్జాంతముదాఁకఁ బద్మనాభునికి నలుఁగిడి
శుద్ధోదకముల నభిషిక్తునిఁగ నొనర్చుటొప్ప నావలఁ దద్ద్రవ్యములతో హోమం
బుచేయవలెను నిజశక్తికొలఁది దానమియ్యనగు బిదపఁ బువ్వులవలనఁ బాదా
దిగఁ గేశవుని నలంకృతునిఁ గావించి దివ్యవిధధూప మిడి కనకమణిస్థగితభూషణ
భూషితుఁజేసి రాగఖాండవచోష్యము లగులావిస్సుల నివేదనచేసి మంత్ర
పుష్పాదు లర్పించి 58

శా శ్రీనారీహృదయేశ్వరా! మురహరా! శృంగారహేమాంబరా!
పారావారగభీర! క్షీరసుకరా! భక్తాళివ్యాఘ్రాగసం
చారా! భూరివిభాకరా! సురవరా! చక్రాత్తదివ్యత్కరా!
సారాచారవిచార! నీకును నమస్కారంబుఁ గావించెదన్. 59

తే నాకు ధర్మార్థకామము లాగశేయన
పూర్ణములు నై ధరిత్రిఁ బొందుఁగాక
నీదయ నని విజ్ఞప్తి నెగడఁజేసి
భక్తితో నిట్లు ప్రార్థింపవలయుఁ నియతి 60

ఉత్పలా ఫుల్లకమలపత్రనేత్ర! భువనములసుదీప్తి
వెల్లయొడల నిండియుందు వెట్లఖండమూర్తివై
కల్ల కాదు కనఁగ నట్లఖండధర్మమోక్షము
ల్వల్ల వించునట్టి సత్యప్రపద్ధతిగ రమేశ్వరా! 61

తే. ఈవిధంబున వత్సర మెల్ల నిండు, వఱకు విజితేంద్రియుఁడు నుపవాసి యగుచుఁ
బండితుం డీవ్రతంబు నఖండవస్తు, వితతి సనుకూర్చిచేయ నా విపులభక్తి 62

క అనఘా! యిది పూర్ణస్థితిఁ, దనరినస్పష్టముగ దేవతలు వేడుకతో
డను జెలఁగుదు రర్థాదులు, ఘనముగ నక్షయము లగుచుఁ గడురాబిల్లున్. 63

క. మానుగఁ గామితనోక్తము, లా నీవ్రతములను నీకు నాడితి నింకన్
దానవరిపుపంజరమును, నే నాదెద భక్తి వినుము నిశ్చలమతివై. 64

నారాయణపంజరము

చ జలరుహపత్రనేత్ర! సురసన్నుతిపాత్ర! రమాకళత్ర! నే
బలుమరు మ్రొక్కెద స్వపులభక్తిలిర్చు సుదర్శనంబునై

చెలఁగెదుచక్రముందయనుఁ జేతొని కావుము తూర్పుదిక్కునం
దెలమి నిజంబుఁగా శరణ మిత్తఱిఁ జొచ్చితి దార్ఢ్యబుద్ధితోన్ 65
క కౌమారకనింగదనుం, ప్రేమం గొని నన్ను నేలు మీ పతిరులదోర ది
గ్భామి న్మరణాగతుఁడను, బామరుఁ డెనుఁబద్మనాభ మీ బవారుచిశౌరి! 66
క నవవర్ష! సగదకమలముఁ, గరుణం గరమందుఁ బూని మీ కాపాడుము న
న్వరుణాశి యందు నీకుం, గరకిశోరణార్థి నైతిఁ గడుభక్తిమెయిన్. 67
క శాత మగుముసలమ్ము గొని, చేతోమోదంబుతోడ మీ శ్రీదనికడన
న్నీతెఱ రక్షింపుము జల, జాతాక్షు భువనరక్ష మీ సత్యసుదీక్షా!. 68
క. ఘనశార్ఙ్గచాపనారా, యణశరములఁ దాల్చి హరుని మీ దాదెసయందు
న్ననుఁగావు మీ శరణుఁజొచ్చితి, వనజోదర దితిజనాశ మీ వందనము హరీ 69
లే పంకజంబునుఁ జేఁబట్టి మీ పాంచజన్య, మైనచందంబుఁ బూరించి మీ యగ్గిదెసను
నన్నురక్షింపునిత్యమ మీనాథ!, యజ్ఞసూకర! గురు!మురమీహర!సుధీర 70
క. ఇనశేతసమకవచంబును, ఘనఖడ్గము కేడెమును సమీకరుణ గొని న
న్ననయము నేలుము రక్షో, జనపతిదెసఁ బిత్పతీకాశ! మీ చటుల! నరహరీ! 71
లే వైజయంతిని శ్రీవత్సభద్రచిహ్న
కంఠభూషణములుఁ దాల్చి మీ గాలికడనుఁ
బ్రోవు నను వేడ్కతోడినుఁ బొందుఁగాను
వాది సంకాశముఖ! భక్తమీవారసుముఖ! 72
క వరద! జనార్దన! దుర్జయ! గరుఁడునిపై నెక్కి మింటఁ మీ గరుణన్ననున్నుం
బరిపాలింపుము మ్రొక్కెద, నిరుపమ మగుభక్తితోడ మీ నిశ్చలమతినై 73
క. గురుమీనరూప! దండము, సరిదధిపా! నీకు నతిరమీసాతలమందుం
బరమేశ! నన్ను నేలుము, వరద! విశాలాక్ష! గవనమీవైదర్భ్యముతోన్ 74
ఉత్సాహ మస్తకాదిసకలభాగమీహితతలమునందుసం
శస్తమైన యష్టబాహుమీసత్యపంజరం బొగిన్
సిస్తుఁ గుల్కఁబొందఁజేసి మీ తీతిని నన్ను నేలునిం
బ్రస్తుతించెదను మహానుభావ! దేవ! శ్రీహరీ!. 75
క నారద! ము న్నీవిధముఁగ, గౌరికి శంభుండు సెప్పెఁ మీ గరుణామతితో
శ్రీరమ్యమైన నీకథ, నారాయణపంజరంబు మీ నరకాంతకా 76
క. హైమవతి మహితమదనుజాని, భీమాసురవితతి, రక్తబీజాని వరుసం
గామించి దీనిచే రణ, భూమినిఁ బరిమార్చెఁ దొల్లి మీ పుణ్యనిధానా. 77
సీ. అన విని నారదుఁ డాపులస్త్యునిఁ జూచి పలికె నోమునివంశ మీ భవ్యదీప
క్తబీజాదుల మీ రాడుసు లెవ్వరో మహితపాసురుఁ డెవండొ మీ మహితబలులు

నైనవారలనెల్ల నడఁగించినట్టి కాత్యాయని యీదేవి యవనివార
లెవ్వారికినిఁ బుట్టి రెలమిఁ బూర్వము వారిచరిత మంతయు నాకుఁ సత్య మొప్పఁ
ఆ బలుకు మనుచు నిట్లు ప్రార్థింపఁ తతేఁ డాడె, బాపహారము నగుచుఁ బరఁగునట్టి
పుణ్యకథను దీనిఁ బూనివచించెద, భద్రద మిది వినుము పరమతేజ 78

మహిషాసురాదిరాక్షసోత్పత్తివిధము.

చ గురుబలవీర్యసంపదలఁ గూడినరంభకరంభులన్మహా
సురవరు లిద్దఱుం గలరు మోదిని వార లపుత్రవంతులై
గురుతరచింతతో మదినిఁ గుందుచు సంతతిఁ గోరి శ్రీధరుఁ
వరదునిఁ గూర్చి సత్తపము బాగుగ సల్పిరి సంయమీశ్వరా! 79
క కోరికఁ బంచనదస్థిత, వారిని వారుండి రధికవత్సరగణమం
దారూఢ మయినతపమున, ధీరులు వెర వొందుచుండ ధృతి తప్పి తత్తఱన్ 80
సీ అంత వా రిర్దఱు యందుఁ గరంభుండు చేయు మండెఁ దపంబు చెలఁగినీట
నంత జలాంతస్థు డైనకరంభుని పదములఁ బెంటిని వాసవుండు
గాఢనక్రాకృతి గ్రహియించి స్వేచ్ఛమై తిగిచి చంపెను వానిఁ బృతితలిర్ప
నన్న చూచి గరంభుఁ డాగ్రహాగ్నుతుఁడు నై తనతలఁ గండించి దహనులోనఁ
తే గురుబలుఁడు హోమ మొనరింపఁ గోరి సూర్య
కాంతియుత మగుఖడ్గంబుఁ గరమునందుఁ
దాల్చి కేళా త్త మయినట్టి తలనుఁ ద్రెంపఁ
బూనెఁ దెంపున గాఱుసు లొప్పఁగులుచుండ 81
ఉ వాయుసఖుండు సత్కృపను వాని నివారితుఁ జేసి పల్కెఁ నీ
తోయము ధర్మమౌనె కడుఁదోషము కాదె నిశాచరేశ్వరా
మాయురె శత్రుదావధము మానుగఁ జేయుట కుస్తరంబు నాఁ
జేయకు మాత్మహత్య నది చేయుట మిక్కిలి కష్ట మేరికిన్ 82
శా పీరా! నీ విపు డేకికోరిన దయ నీవ్వెల్ల ప్రశంసింపనే
సారోదారతనోడ నిచ్చెదను రాచావఁగ నా నొక్కొ ని
స్సారుం డై మృతినొందువానికథ నట్టిం బొనుఁ జాల్చాలు నీ
శూరత్వం బని పల్కువిన్నఁ గని యాశూరుం డనెన్ భక్తితోన్. 83
కవిరాజవిరాజితము కరువలిమిత్రవరంబు నిడన్మఁ గాంక్షాపాసంసిగలహాములో
సుర లకజేయుఁడు సురుచిరయుష్మఁ చోళాధిక్యుఁడు భవనములఁ
గరము జయించెడివాఁడుం గనువలిఁ గైవడి నిత్యమవాబలుఁడౌ
వరసుతు నిమ్మిక భక్తిని మ్రొక్కెద భద్రముఁగామళరీరుఁదమిన్ 84
చ. అని వచియించు దానవబలాధిపుతో ననె నగ్ని దేవుఁ డో
దనుజవరేణ్య! నీ విపుడు తద్దయుఁ గోరినకోర్కె సత్యమై

తనరును దేనియందు మది నత్పరభూ తగ నీకు దానిచే
జనితుఁడు నాఁ గుమారుఁ డన నా జాలఁగ సంతస మొంది యంతటన్. 85

క జలజోనిచేత వా డిటు, పలుకఁబడి యష్టబ్రంద్రపరివృతమాలా
కలితవరయష్టివాసము, దిలకింపం జనియెఁ గాంచ నా దీపింపంగన్ 86

క చని తత్పద్మాకరమం, దనితరచి త్రంబుతోడ నటనుండి మహా
వనమహిష ధేనుగజచయ, ఘనశుంగాజాదిగుణము నగనుఁగొని పిదపన్ 87

తే భావయుక్త మగుచుఁ బరఁగినదై మూఁడు, వత్సరములచేత నన్నె కెక్కి
నట్టి మహిమిమాఁద నసురేశ్వరుం డలి, మోహాచిత్తవృత్తి నొనసె నంత

క బలముకలమహిమిదనుజా, వలనొప్పఁగఁ జూచి మోహవార్ధినిఁబడి తా
మలయుచుఁ దన్నికటంబున, కెలమిం జనుదెంచి నిలిచెఁ బృథుకామముతోన్.

తే కాఁదగినకర్మమున నాఁడు నకడిమిఁ బ్రేరి
తుండు నయి దానితోఁగామ నత్తి నెల్లఁ
దీర్చుకొనె దానిచే నది నతివిరి గర్భ
మును ధరించిరదనుఁజూడు ముదితుఁ డగుచు 90

క అనఘా! దానిం గైకొని, పొనరారెడినాగలోకమునకుం జని సొం
పున నున్ననిజగృహంబును, మన మలరఁగఁ జేరెనంత మమతదలిర్పన్. 91

క. అంతేట సకలసురారులు, మంతనముం జేసి వింత మల్లడిగొనఁగన్
సంతనకట్టి హసించుచుఁ, బంతంబున వానితోడఁ బలికిరి మాసీ 92

క. వహీఁగుల్క మహిమిఁగానీ, మహిమినిఁగొని నీవు పురికి మహితోద్ధతితో
నహహా! చనుదెంచితివి దు, స్సహమై తనరారె నీదుచరితముఁ జూడన్ 93

క. వలనొప్ప నీవు మాతోఁ, బలికితపలు కేమి యిట్టి పనికై విపిన
స్థలమునఁ దప మొనరింపఁ, బలదే జనితివొ ధరణి నీకు లజ్జయు లేదో? 94

సీ. పొమ్ము నీ వింటనుండ నబుద్ధికాదని పల్కివాస్యంబు గావించి రతనిబంధు
గణములు నిష్కార్యకరుఁ డని భాషించి వెడలఁ గొట్టిరి వాని నీ చేగ యంత
సిగ్గుతో రంభండు నీ చేరె మూలవటంబు చారుదర్శనయును నీ శ్యామయైన
మహిమి యత్తతోఁ దనుఁమగఁ డగుదనుజాతోఁబుణ్యయష్టిస్థానమునకు నరిగి

ఆ సాధువనమునందు నీ సరగునఁ బతితోడఁ
గలసి మెలసి యుండి నీ కాంచెఁ గామ
తనుఁడు నైనమహిమ నీలేనయుని నొక్కఁ డని
ముదమునోడ నవుడు నీ మునివరేణ్య! 95

వ అట్టిసనుయంబున 96

చ బుత్తుమలి యైనతన్మహిమి నీ నేర్పడఁ గన్గొని యొక్క దుంతమో
హాతఁబయి దూఁకఁగా నది నిజాధికశీలము గాచుకొంచు ద

తృతీయసుదైత్యనాయకుని దాపునఁజేరి నిజేశ! మున్నపో
తు తమిని వచ్చె నాపయికిఁ ద్రుంపు మటం చని పల్క నత్తఱిన్. 97

తే॥ ఉన్నమితనాసికం బొప్పు చున్నమహిష
మునుఁ గనుంగొని దైత్యుండు మోహరించి
నిశితఖడ్గంబు నంకించి నేర్పుతోడఁ
జంప సనుకట్టి వెడలెను సంయమీంద్ర! 98

క॥ తనుఁ జంప వచ్చుదానవు, గని మహిషముకోప మొప్పఁగడుఁ గ్రూరముతోఁ
దనవాడిశృంగముల నా, దనుజునివక్షంబుఁ గ్రుమ్మఁ దహతహపడుచున్. 99

ఉ॥ ఘోరరవం బొనర్చి భువిఁ గూలెను రంభుఁడు భిన్నవక్షుఁ డై
ధారుణిఁ దైన్య మట్టిపతిఁ దద్దయు గన్గొని గేదె దీన యై
హారమణా! యటంచు మది నార్తినిఁజెంది భయంబుతోఁ వెఱ
నారుచు యజ్ఞధివ్యశరణంబునుఁ జొచ్చెను సంయమీశ్వరా 100

క॥ శరణుం జొచ్చినమహిషినిఁ, గరుణామతు లగుచు యజ్ఞగణములు వేర్మా
సరవిఁ సంరక్షించిరి, గరువపుమహిషంబుఁ ద్రోసి కర మర్థి వెసన్. 101

ఉ॥ అంతట యజ్ఞవారితము నైనతురంగమవైరిడింభమం
దంతము లేనిదై వెలయుఁగట్టి మనోజుని ధాక కోర్వలే
కెంతయుఁ దల్లడిల్లుచు నరీహతతోడనుఁ గ్రాలి దీర్ఘమూ
చింత నిజాత్మలో నిగుడి చేవ దలిర్చుచు నుండఁ దెంపులోన్. 102

క॥ ఉత్తమకాసారంబున, నత్తఱిఁబడి చచ్చి విక్రమాధికబలసం
పత్తికల నమరదానవ, సత్తముఁ డై వెలసె ధాత్రి శౌర్యస్ఫూర్తిన్. 103

సీ॥ మునివరయిను వెంటి భుజబలాధికయజ్ఞపుంగవాశ్వితయు నై పొగిలి పొగిలి
కాలంబు వనమందుఁ గడుపుచుండినతఱి మాలవటస్థులై మలయు యజ్ఞ
వరులు రంభాసురవరుని నంతటఁ జితి నారోపితునిఁ జేయనలనివహిసి
నాథుతో సహగమనంబుచేసెను భక్తి నాయిడ నన్నిమధ్యస్థుఁ డగుచు

తే॥ భీమదర్శనపురుషుండు వెడలివచ్చి
ఖడ్గపాణియు భీషణాకృతుఁడు నగుచు
యజ్ఞులనుఁ బాఱఁదోలి సంరక్షితుండు
నైన రంభాత్మజుని మహిషాఖ్యు వదలి 104

క॥ తక్కినమహిషంబుల చెం, చెక్కినదోశ్శక్తివలనఁ బృథ్వీని గూల్చెన్
గిక్కుచెడిమృగములన్నియు, దిక్కులకుం బాఱె భీతి దెప్పర మగుటన్ 105

ఉ॥ నారద! మారుతాదిసురనాథుల నెల్ల జయించినట్టి యా
వీరుఁడె రక్తబీజుఁ డనువేఁడె జలంగెను దైత్యవల్లభుం

ద్రై రహిఁగాంచుకాసరసు నారినిమండలనాథుఁడేసి రిం
పారఁగతారకాదితిసుగాత్మజు లందఱు సంతసంబునన్ 106

తే. అత్తఱిని హీనశక్తి సహాయులగుచుఁ
జంద్రసూర్యాగ్నిపురుహూత సకలలోక
పాలకులుపీడి రాత్మీయ వాసములనుఁ
బాల్వో చీఁకటిదిశలందుఁ బలసి మాని! 107

— దేవకలుఁ వైశంరమున కగి కాంతి మహిషాసురనిగ్రహావంబుఁ జెప్పుట. —

క అనఘా! మహిషాసురుచే, తను నిర్జితు లైనదేవతలు నిజగృహా
వానశగములు విడిచి భయం, బున వెడలిరి బ్రహ్మలోకమున కట్టిరతిన్ 108

క చని నలువఁ బురస్కృతుఁగాఁ, గనుచేసి రమాకళత్రుఁ గమలసునేత్రున్
వినుతు గదాచక్రాన్వితుఁ, గనసే గి ఖగేంద్ర పీఠిఁ గడుసుఖమొప్పన్ 109

సీ అన్యోన్యమైత్రితో నమరి సురోత్తములైన శ్రీలక్ష్మీశవారులఁ గాంచి
భక్తినోఁ బ్రణమిల్లి వరసిద్ధసాధకు లగువారికిని మహిషాసు రేంద్రు
శక్తినంతయుఁ జెప్పి శశిసూర్యపావకపవనాశ్విజలపతి వాసవాది
బర్హిర్ముఖులఁబట్టి బాధించి మోదించి యంత దీధితుల సొంపారు నాక,

ఆ తలముఁజేరి మమ్ముఁ దమఁగొట్టిన నిరా
కృతుల మగుచువచ్చి పృథివియందు
నధికకీర్తివలన నడలుచునుండెడు
వార మైతి మిపుడు వాస్తవమున. 110

క. శరణాగతు లౌ నిర్జర, వరులాడిన మరల దీనవాక్యము లిట్లో
హరిహరులారా! దయతోఁ, బరమహితం బయినపలుకుఁ బ్రాపింపుఁ డొగిన్.

క. సరగున మీరాహితమునుఁ, గరుణ న్వాక్కున్వచేని కర్కురువలనన్
దురమున వికలాత్ముల మై, పొరివడిఁ బాతాళమునకు బోయెద మాత్రిన్.112

చ అని యిటు దీనభావముల నాయెడ నిర్జరు లాడువాక్కులన్
మనసిజవైరియుక్తుఁడును మంజులభావుఁడు కాలహవ్యవా
వాననిభుఁ డవ్యయాత్ముఁడగు నామురసూదనుఁ డాలకించిమో
చి నిలుపులేని లీవ్రరుషఁ జే నన శౌర్యము పిచ్చలింపగన్ 113

చ పరమునీంద్ర! పిమ్మటను బ్రహ్మహరాన్వితుఁడౌరమాసతీ
వరుని సకోపవక్త్రమున వావిరిభాసురభూరిసత్వ మా
తరుణమునందు వెల్వడి సుదర్శనులో నొకపై చెలంగి భూ
ధరవరకూటసన్నిభతఁ డాల్చి రయంబున మించి క్రన్ననన్ 114

తే అనఘుఁ డైనట్టి కాత్యాయ నాఖ్యమౌని,విలసదాశ్రమభూమికిఁ వేగపోవ

నతులతన్మునివర్యపీఠార్ఘ్యంబుచేత, నద్ది కుబెయింపఁబడినవై ధయలరి పెదఁ 115

క. అమ్మునిసృష్టోత్తమపీ, ర్యమ్మునవ్యాపింపఁబడినధైర్యంబుతత్తేజం
బిమ్మహిం వెలిఁగెఁ జూడను, సమ్మతి లసదర్కకోటిసన్నిభమగుచున్ 116

కాత్యాయనీజన్మక్రమము.

సీ. తివిరి తన్మునిచంద్రతేజస్సుతో నట విలసదాయతనేత్ర పిశంగదోగ
గాత్రయై తనరారుకాత్యాయని జనించెఁ గడంగి యాదేవిముఖంబు భవ్య
శివశక్తితో నయ్యె శిఖవలనను గల్గె మూఁడునేత్రంబులు మొనసి జమున
దైనవీర్యంబున నమరెఁ గేశంబులు చక్రిచే నష్టాదశంబులైన

ఆ. చేతులొదవె బుధునిచేత సుసంహిత, స్తనయుగంబు పొసఁగె శక్రుశక్తి
వలనఁ గలిగె నడుము ఖాసిల్లు వైఖరి, బుష్కరంబురీతిఁ బొలుపు మిగిలి

వ వరుణప్రభావంబునఁ బిఱుఁదులతోఁగూడినగొప్పతొడలుఁ జిక్కులును నలువవ
లనఁ బద్మకోశప్రతీకాశము లగుపాదంబులు ద్వాదశాదిత్యులవీర్యంబువలనఁ
జేతులవ్రేళ్లు వసుప్రభావమునఁ బాదములవ్రేళ్ళు, నవబ్రహ్మలతేజస్సువలన దం
తంబులు యమునలచే నాసికయుఁ గరువలిశక్తిచే జెవులు, సాధ్యప్రభావంబు
వలనఁ గడుఁజెలువంబున నలరి వలరాజుసింగిణుల కాయగురెండుకనుబొమలు
కలిగి రాణించె జగత్ప్రసిద్ధిఁగాంచిన తదుత్తమవీర్యంబె కాత్యాయని యనుపేర
వాసిఁగాంచె నాదేవి కత్తఱి 118

క. వరదుఁడు ముక్కంటియు నా, హరుఁడు త్రిశూలంబు నిచ్చె ధారిచక్రంబుం
గరమర్థి నొసఁగె, సరిలే, శ్వరుఁ డిచ్చెను శంఖమపుడు ధాత్తతరిర్వన్ 119

ఆ. అగ్ని శక్తి నొసఁగె ధనిలుఁడు చాపతూ, ణముల నిచ్చె నత్యయములు నైన
బాణతతుల నిడె విభాకరుఁ డమరేశుఁ, డిచ్చె ఘంటతోడ ధనిసఁగుపవిని 120

క ప్రాద్దుగొమకుండు దండము, నొద్దిక ధనదుండు గదను ధొసగిరి ద్రుహీణుం
డిద్ధకమండలవరగుణ, బద్ధాక్షయమాల నొసఁగెఁ ధరమప్రీతిన్ 121

క. కత్తినిఁ గేడెముఁ గాలుఁడు, బిత్తరి యగుచందమామ ధృథుహారంబుం
బత్తినిసంద్రముచామర, ముత్తమ మగుమూల నొసఁగె ధనోమునిచంద్రా! 122

ఆ. కడఁగి దేవశిల్పకర్తచూడామణి, కుండలార్ధచంద్ర ఘోరపరశు
సాధనముల నిచ్చె ధరవి గంధవ్వాధి, పతియొసంగె రజత ధానపాత్ర 123

శా. వ్యాళాధీశ్వరుఁ డిచ్చె సర్వమయమా ధారంబు నమ్లానతా
లాలితోన్నతగంధసారసుమమా ధాలన్నిద్ధ చెన్నారఁగా
బాళిఁ బద్మర్తువు ల్మహోత్సవము మై ధాసిల్లఁగా నిచ్చె నా
కాళీదేవి మహట్టహాసమును వేధడ్కుఁజేసె నంతఁ ముసీ! 124

ఆ. వాసవాదిదేవవర్యులు హరివారి, పవనమారుతాగ్ని ధానుముఖ్య

లతులభక్తి నంతి కానదేవిఁ గొనియాడఁ, దొడఁగి రవుడు వేడ్కఁ దొంగలింప.

క. మోగవినిర్మలతినువున, బొగుగ భువి నిండి తుల్పిపాసాళాప్రీ
డాగురుభయదయము నగుసుర, పూగార్చితదేవికి నతిపుంజములగుతన్ 126

వ శ్రద్ధా, కాంతి, క్షాంతి, స్మృతి, పుష్టి, క్షమా, ఛాయా, శక్తి, లక్ష్మీ, మేధా, కాంక్షా, మాయా, మయరూపంబులతో రాణించుశుభదాయిని యగుకాత్యా యనీదేవికొఱకు వందనంబు లొనర్చెదము 127

క ఈక్రైవడి సురవర్యుల్, ప్రాకటముగఁ బొగడ దేవి బహుమోదంబుం
జేకొనిన దగుచు నత్తతి, ఫీకరసింహంబు నెక్కి పృథువేగమునన్ 128

తే. మహిం నగస్త్యునిచేత నిమ్నతెనుఁజెంది
ఘోరవిపినాభ్యమును దీర్ఘకూటము నగు
వింధ్యశైలంబునకుబోయి వేడ్కతోడ
నతులగుణధామ! మానివంశాబ్ధిసోమ! 129

అగస్త్యుఁడు వింధ్యనగర్వంబుఁ బాపుట.

సీ. అనుటయు నారుదుం డనె భగవానుఁడౌ కలశసంజాతుఁ డెహునునికొఱకు
ము న్నేమికారణమున వింధ్యగిరి నేల హ్రస్వకూటములతో నమరియుండఁ
జేసెఁ బల్కుము దానిస్థిరబుద్ధివృత్తి మై యలరు నీవనఁబల్కెనతఁడు తొల్లి
నారద! వినువింధ్యనగి మడ్డిగించెను ఎంట ఱరించెడి మహిరుగలిని

తే భానుఁ డంతటఁ గుంభసంభవునికడకు
నరిగి హోమావసానమం దనియె దూర
మందు నివసించు నినుఁజూడ నరుగుదెంచి
తని జగం బుద్ధరింపుము ద్విజవరేణ్య! 130

క. వినువీథియందు సుఖనై, చనునట్టుల మదిని నాకు జనియించినదై
తన రెడుచానము నిమ్మా!, యని భానుం డిట్లనుటకు నాలించి తవిన్ 131

క. విలసితగుణగణమణి యగు, కలశోద్భవుఁ డనియె నాదు కడవిషలుండై
యిల నేయాచకుఁ డేగునె, వలచినకోరికను నిత్తు వారిజమిత్రా! 132

క. అని లోపాముద్రేశుఁడు, మన మలరనుఁ బల్క ద్యుమణిమహితామృత మై
పొనరెడు మునివరుమాటను, విని శిరమునఁ గేలుమోడ్చి వేడ్కం బలికెన్.

సీ ఈవింధ్యనగవర్య మితతీఁ బూనికతో నడ్డగించెను దారి నతులశక్తి
నిమ్ననూఁగ దీని నేర్పుతోఁజేసెడి పనియందుఁ బూనుతపస్వి యనుచు
మా ర్తండుఁ డిట్లాడ వతియగస్త్యుఁడు పలికె నీకొండ నాచేత నిపుడె హీన
శిఖరి యగానట్టుల చేయఁగా బడు నని తెలియుము మది నీదుదివ్యకిరణ

తే. విదిత మగునీమహీధ్రమ్ము విశ్వవంద్యు, నస్మదంఘ్రిసమాశ్రిత నమరు నీకు

నేమిదుఃఖమటం చని । పృథులభక్తి, నతని వినుతించి సంతోషమతిశయింప
తే. వృద్ధదేహుఁడు మునిగణావృత్రహుఁడగు
కుంభసంభవుఁ డామోద । ఘోరదండ
కావనముఁ బాసి వింధ్యనగమ్ముఁజేరి
పలికె నాగిరిఁ గనుఁగొని । పరమశాంత! 135
తే. వింధ్యనగవర్య! నామాట । వినుము తమిని
జమున నైదోడు దెసయందు । సకలపాప
హరము పుణ్యప్రదంబు నా । నట్టితీర్థ
వరమునకు నేఁగ మగినెంతొ । వాంఛకలిగి 136
ఉ. వావిరి వచ్చితి స్తుసలి।వాఁడను నీపయి నెక్కి గీర్తనం
బోవుదృఢంబు లే వపుడు । భూమి నణంగు మటంచుఁ బల్కినా
గ్రావము నీచకూటమయి । క్రాలె నగస్త్యుఁడు వేడ్క నంతటన్
వావిరి దానిమాటి చని । పలెక్కను వింధ్యనగంబుతో మునీ! 137
ఆ తీర్థమందుఁ గ్రుంకి । గివ్యదేహుండ నై
స్వాశ్రమమున కెపుడు । చనుట కేను
వచ్చునంతవఱకు । వసుధ నీగతినుండు
మట్లు కానియెడల । నద్రిరాజ 139
క నీలెగడికితో శాపం, బాతఁడొ నొసఁగెద నటంచు । నాఁడయమాళా
భూతలభాగమునకుఁ జనఁ, జేతోమోదంబు జయము । చెన్నారుమతిన్ 139
చ కలశెజాఁ డట్లు పోయి । తనుకాలమునం దిటవచ్చువాఁడ నే
నెలమి నటంచుఁ జిత్తమున । నేర్పుఁ జింతనుజేసి పుష్కర
స్థలమున కేగి రమ్యమును । దప్తసువర్ణసుతోరణాంతమున్
గలిగినపర్ణశాల నటఁ । గౌతుక మొప్ప నొనర్చి క్రన్ననన్ 140
క. అచ్చట విదర్భపుత్రిని, మచ్చికతో ననిచి తాను । మహితోత్సుకుఁడై
వచ్చి నిజాశ్రమమునకుఁ, ముచ్చటతో మరల మాసి।ముఖ్యుం డనఘా! 141
సీ పరఁగుబుతావృత్తి । పర్వదినంబులయం దంబరస్థనా । శ్రమమునఁ
గడక నామునియుండి । కడమవేళను దండకావనభూమిలోఁ।గడిమి నిష్ఠఁ
దప మొనర్చుచునుండెఁ । దరుగనికాంతితో వింధ్యాద్రివినువీథి । వెలయుచున్న
పర్ణశాలనుఁ గాంచి । పరమర్షి భయముతో వృద్ధినిఁ జెందక । వృద్ధమౌని
ఆ. మరలి రాఁ డటంచు । మదిలోనఁ దలపోసి, నీచశిఖరి యగుచు । నిలిచె నిట్లు
కుంభజుండు వింధ్యకుధరమ్ము నీచల, రమ్ముఁగా నొనర్చి । ప్రథితశక్తి 142
క. ఘన మగుతద్గిరిశిఖరం, బున మునిజనవినుత యగుచు । ముదము తలిర్పం
గను దుర్గ నిలిచె రాజ్ఞస, జనులం బరిమార్చుటకును । శౌర్యముతోడన్ 143

క. సురవిద్యాధరకాంతో, దరసురవేశ్యాభుజంగతతులాదేవిం
గరమర్థిఁ గొలిచి యుండిరి, పొరిఁబొరి దుఃఖంబుమాని పుణ్యనిధానా! 144

ఆ చండముండులు మహిషాసురునకుఁ గాత్యాయని రూపశేషులఁ జెప్పుట.

తే. అట్టియెడఁ జండముం డాఖ్య నలరునట్టి
యసురు లిద్దఱు విస్మయాయత్తు లగుచు
నమలవింధ్యాద్రిశిఖరాగ్రమందు మోగ
నిష్ఠ నలరారు కాత్యాయనిని ముసీంద్ర! 145

చ. కనుఁగొని శైలము న్విడిచి గ్రక్కునఁ గ్రింకివచ్చి స్వాలయం
బున కిపు డేగి శౌర్యబలదుర్జ్ఞుఁడు నా మహిషాసురేంద్రునిం
గనుఁగొని భీతితో ననిరి కర్బురనాయక! నీవు సొంపునం
బొనరినవాఁడ వేమి నిజబుద్ధిఁ దలంపుము నిక్క మారయన్. 146

క. ధీసురగణనాయక, నీ కిడువడిని మనము రమణీయముగా
సారెకు వెలిగెడివింధ్యనుఁ, జేరుద మాకొండ నలరు శిఖరమునందున్. 147

తే. సురనారీరూపంబునఁ, బరిఁగి మహత్త్వమున వెలసి బంధురలీలా
భరితాంగంబుల నడరెడి, తరుణీమణి కలదు దానిఁ దరమే పొగడన్ 148

తే. ఆమె ముంగురు లిలగెల్చెనభ్రసమితి
మోము సోము జయించెను మూఁడుకన్ను
లగ్నులను మూఁడిటిని నోర్చె నధికదీప్తి
గళము శంఖము నోడించె కడఁగి నియతి 149

చ. ఘనసకలావనీవిజయుఁ గా నిను నెంచి మరుండు మించి చే
సిన పటుభూరిదుర్గముల చెన్నువహించుచు వర్తులంబు లై
తనరి కరీంద్రకుంభములదర్పము మాపి మనోహరోన్నతిం
గనఁబడు నాతిచన్నవలు కర్బురవంశపయోధిచంద్రమా! 150

చ. నిరతము సీపరాక్రమము నేర్పు నెఱింగి వరిప్రియాత్మజుం
డరముడిఁజేసినట్టి వగుయంత్రములో యన నొప్పి మిన్నగా
పరిఘులఁబోలి పీనలను భాసిలి శస్త్రసమన్వితంబు లై
సరిఁగొని రెండుతొమ్ముకుల సంఖ్యను నున్నవి తన్వి హస్తముల్ 151

తే. రాజశేఖర! త్రివళీతరంగ మగుచు
స్నిగ్ధమై సుందరంబయి చెలఁగు నడుము
వైకిఁ గానసాగుటకు నీకు భయమువలన
నలనుఁ దునిచినసోపాన మనఁగ నెపుడు 152

ను దనుజాత్వద్భయకాతరుం డగుచుఁ గందర్పుండు వైకెక్కఁ బు
ట్టినదా స్వేదపునీటఁ దెల్లు వనఁగా నీవిం దగం గుల్కుచుం

ఘనతం గైకొని తీరగేహముల వీగ్గకందాకి రాజిల్లి నా
వనితాభాసురరోమరాజి నిగులం బాళిం బిసాళించుచున్. 153

తే భవ్యమై వర్తులంబయి పరమభాగ్య, సూచకం బయి పద్మంపు సొంపుగులుకు
నాభికరధ్వజుని శ్రీలనంపు సరసి, గాగఁ జెలువొందు సురవైరి కాండనాభ.

చ. మంతు వహించి సంతతము మానుగ మంజుళమై సుదీప్తితో
నంతట మేఖలావృతము నై నడు మల్లసిలె న్మృగాజీకి
వింతగనేఁ దలంచెదను విస్తృతసాలసుగుహ్యదుర్గమా
క్రాంతమనోజరాజవరకమ్రపురం బన దీని నాత్మలోన్ 155

సీ విగతవాలుకముల్ నై వెలసి వృత్తంబులై సమును త్తవస్థితిజాల నొప్పి
కడుమృదుత్వముకల్గి కాంతయూరుద్వయివిలసిల్లుఁగామభూనిధిఁదుజనులు
నివసించుటకుఁగాను నేర్పుతో ననిచిన దేశంబొకోయనుతీరు చెలఁగ
నత్యున్నతంబులై యలరి భాసిల్లె నాకలకంఠిజానుయుగ్మంబు మిగులఁ
తే దానిఁ బొగడొంది శ్రాంతుఁడై తమ్మిచూలి
తలఁచి తాకాణముగను వాస్థలమ్ము
లాచకోరాక్షి కిడె గదా యనుచు నేను
మదిని మోదించెదను ఘోరమహిషదనుజ! 156

ఉ. లోకములెల్ల మించి నిను లోలత గెల్వను మారుఁ డించి సు
శ్లోకర మొప్ప నీకరణిఁ జేసె ననం గలకేళవర్తులా
స్తోకవిపక్షదంబులయి సిస్తున శోభిలె నారి చూడ నా
కోకిలవాణి జంఘ లొగి నూరిమి నీనెడివై దితీశ్వరా! 157

ఉత్సాహ ధీరనలువవాంఛబుద్ధిఁ దేఁబరిల్లుచుండ నా
పారసాతీపాదయుగము సారసోదరప్రభా
చారుతరముఁ గా సృజించె సర్వదేవనాయకల్
సారె సన్నుతించుచుండ స్తోస్థలంబులోఁ దనిఁ 158

ఆ. ఆనతియ్యఁదగిన దైనట్టిబింబోష్ఠి, నఖరరత్నమాల నభమునందు
వెలయుబుుుమాల విధము నై చెలువొందె, దాని నెన్నఁదరమె దనుజనాథ

మ దనుజేంద్రా! యిటువంటిరూపమునఁ దత్తన్వీలలామం బొగిఁ
ఘనబాణాసనశస్త్రపాణి యగుచుఁ గమ్రాంగయై యుండ మే
మునుఁ గన్గొంటిమి ధాత్రిమీఁద నది యోపుణ్యాత్మసత్పుత్రి మో
వనితారత్నము గుత్తెఱుంగ మనుచుఁ వారిట్లు భాషించినన్ 160

క ఆదైత్యులవాక్యంబుల, నాదేవీరూపవృత్తియత్నస్థితులన్
సాధరముగ విని మహిషం, డాదట నెనఁగొనుచు నుండ నాకాలమునన్.

క. కలదా విచార్య మిట నని, వలనొప్పగఁ దలఁచె మహిషవల్లభుఁ డోలిం
దొలి దుష్కర్మం బీగతి, వలపించుచు నుండ మోహవశుఁడై యంతన్. 152

ఉ భూసురవర్య! పూరుషులు మముగఁ బొందుదు రబ్జమోనిచే
వ్రాసినపుణ్యపాపములఁ వారక స్థానమునందె నెవ్వఁ డే
వాసములోన నెట్లు చనుఁ బ్రాణిని నట్లతఁ డట్టిచోటికిం
ద్రోసినమాడ్కి మేఁ జనుదుఁ దోడనె తాఁ జనునట్టికానిచోన్ 153

వ వినుఁ, బిదప నారదుఁడేఁగుదెంచుట మోహంబుతో చండ, ముండ నమరబిడాల నేత్ర, కపిల, ఘోరాయుధ, బాష్కల, విష్ణుర, రక్తబీజాదులఁ గాంచి సమర సమర్థు లగుమీరిపుడు మిక్కుటముగ రణభేరిమ్రోయించి నాకమునువదలి విం ధ్యనగంబుఁ జేరి యక్కొండ నోలిదండయం దండంబుగఁ బొందుపఱచిన శిబిర మందు వసించి కవచంబులు ధరించి బాణబాణాసనపాణు లై మెలఁగుచుండుఁ డని యాజ్ఞాపించె నంతట విరోధిహంతయును దుందుభిరవుండును రాజసనే నానాయకుఁడును మయునిసుతుఁ డగుదుందుభిమహిషాసురప్రేరితుఁ డై పోయి మింటనుండి కాత్యాయనీదేవిఁ గని 154

దుందుభికాత్యాయనికి మహిషాసురశక్తిఁ బలుకుట.

క పరమకుమారి! వినుమా, నిరుపమభుజబలముతోడ నెగడి మహాభీ
కరదైత్యపుఁ డగుమహిషా, సురదూత నటంచుఁ బలికెఁ జోద్యం బలరన్

సీ. అంతఁ గాత్యాయనియాదుందుభినిఁ గాంచి రారమ్ము దైత్యనిర్భుఁడవగుచు
మహిషుఁడు చెప్పిన మాట నిక్కముగఁ బలుకుమీవన సురవైరిదేవి
వాక్యంబువలన నంబరమును విడిచి కాళ్యపిఁజేరి తరువాయిఁ జారుపీరి
పైసుఖంబుననుండి పలికె రంభాత్మజుఁ డాడినమరుల నాయంబతోడ

ఆ వసురుఁ డమరవైరి యగుమహిషాఖ్యుఁ డి, ట్లాజ్ఞ నిచ్చె నీకు నమరవరులు
తనకు నోడి విగతధైర్యులై భ్రమతోడ, నవని మెలఁగుచుండి రధికచింత

తే మర్త్యపాతాళపవమానమార్గదేవ, వాసములు మర్త్యనాథాదిపంచజనులు
నాకు వశులైరి స్వర్గాధినాథ దివ్య, నీలగళభాను లొగి నేనె నీరజాక్షి!

క. బాలా! సకలజగంబుల, నేలెదు మన్నించడభువినిఁ బృథుపుష్కరపా
తాళసురలోకములలో, నాలమునం దెవఁడు సమత నందును నాకున్ 168

తే అఖిలములు నన్నుఁ జెందె వీర్యార్జితంబు
లగుచు నిత్తజే నీభూమియందు నేనె
దివ్యభోగాలయుఁడ శౌర్యకీర్తనుఁడఁ
జారుగుణజాలపాత్ర! విశాలనేత్ర! 169

మ. వరనారీమణి వౌదు వీ వనుచుఁ బల్వాంఛించి యీవింధ్యభూ
ధరముఁ జేరితి నీనిమిత్తమయి మోదం బొప్ప నీధారణీ
భరముఁ బూనిన నన్నబింపు తగ నీ ప్రాణేశు గా నీకు నే
గరమర్థింతును రాజభర్త నగుదుఁ గంజాతపత్రేక్షణా! 170

శాత్యాయని దుందుభితో రణశుల్కముఁ బలుకుట

చ. అని యిటు లాశ్రేజ్యుఁడనై నంచు మయాత్మజుఁ డాడ దేవి త
ద్దనుజునితోడఁ బల్కఁ జిత్రైవతుఁడై భువి దానవేశుఁడై
మనుట యథార్థమే యతఁడు నీ మాట లీకేటికి వాని భర్తఁగాఁ
గొను మని నీవు పల్కుదువొ నీ కూర్మినిఁ జెప్పెద నాలకింపుమా! 171

మ. సతిజా! మాకులమందు శుల్కమని ఖ్యాతిన్ గాంచుధర్మంబు సం
తత మొప్పారుచు నుండుదానిఁ బటుదైత్యస్వామి నా కిచ్చునే
ని తమి న్వాని వరింతుఁ బ్రాణపతిఁగా నీ నేనంచు భాషింప వా
డతిమోదంబున నాలకించి పలికెన్ హర్షంబు సంధిల్లఁగన్ 172

ఉ ఆయతపత్రనేత్ర! మనసారఁ వచింపుము శుల్కమెట్టిదో
పాయనికూర్మితో నతఁడు నీ బల్మి శిరంబును నైనఁ దెంపుతో
నీయెడ నిచ్చుశుల్కమన నెంతటిదాతని కే బలభ్యమై
పోయినదానె సారెకును నీ భుజమిని నింగిని నెంచి చూచినన్ 173

సీ. మయుపుత్రుఁ డీరీతి నీ మందలించిన విని శివయట్టహాసంబు నీచేసి నవ్వి
సర్వచరాచరసంహితార్థం బగువాక్యంబు నాడివెనుఁ బ్రా మెఱయ
మానుషాశన! విను మీ మాకులంబునఁబుట్టి నట్టికుమారిని నీ నని నెవండు
దర్పించి గెలుచునో నీ ధవుఁడౌను దానికి నతఁ డని పూర్వమం నీ దస్మదీయ
ఆ కులజు లిట్టిశుల్కమ్ముగురుధర్మ మొనరించి
రనుచుఁ దేవి చెప్ప నీ నాలకించి
మహిమదనుజుఁ జేరి నీ మానినీమణి చెప్పి
నట్టిదెల్లఁ బలికెన్ నీ నతఁడు మాని! 174

వ. అంత నధికతేజస్వి యగురంధునిపుత్రుఁ డతిమోదమున వింధ్యనగకూటంబు నాక్రమించి సరస్వతినిఁ గెలువఁగోరి సమరసన్నాహసంరంభా త్తచిత్తు డగుచు వెడలె వితురుఁ డనురాజసుఁడు దీనితోఁ బ్రతిపక్షులనెల్ల నీతితెఁ గూల్చి నెంచి నమరదానవుని రాణువకు ముందు నడుచునట్లుచేసె నంత నమరాసురుఁడు బలాధిపత్యమును వహించి ధృఢాశ్వమునెక్కి దండుండినచోటుఁ జేరి సేన లేన వెంటనంటి రాఁ జనుచుఁ గాత్యాసీదేవి నెదురింప వేగంబునఁ బోయి యంత యుద్ధబద్ధబుద్ధితో నరుదెంచు నమరుని నాలోకించి బ్రహ్మపురోగము లగువేలు పులు పరమేశ్వరితోఁ గవచంబుఁ దాల్చుమని ప్రార్థించిన నాదుర్గ విని దేవగ

లారా! నేఁ దనుత్రాణమ్మును ధరింపను నా ముందఱి నారాఁటసాధనముఁ దుండి
భండనమ్ముఁ గావింపఁగలఁడే యని భాషించుచు శేషనివారణకరం బగువర్మ
మునుఁ బూనకున్నం గని త్రిదశవరేణ్యుఁ డగుముక్కంటి తద్రక్షణార్థమై
దేవికి హరిపంజరం బుపదేశించె గౌమారి తత్ప్రభావమువలన సకలదేవతా
ధ్యుఁడును దనుజవరుఁ డగుమహిషాసురునిఁ దనపాదములతోఁ దన్ని పుడమిఁ
గలిపె నిట్టి మాహాత్మ్యముకల యీ విష్ణుపంజర మంతట నధికమైన దని
యెన్నఁబడె. 175

తే. బ్రాహ్మణోత్తమ! యేవానిప్రభావముందు
శౌరి వసియించునో యట్టిబీజమున కెవఁడు
దర్పహాని నొనర్చునే ధాత్రి నట్లు
చేయఁ గమకించెనేని తాఁ జెడును నిజము 176

సీ. ఇటుల పులస్త్యమునీంద్రుఁ డాడిన విని నారదుం డనె మునినాథ! దేవి
పరమవింధ్యమహీధ్రవప్రగుఁడును వాహానాన్వితుఁ డగుమహిషాసురేంద్రుఁ
బటుబాణతతులుండఁ బదవాతునిఁగఁ జేసెనేలనో యని మఱి నిపుడు శంక
కలుగుచున్నది దానిఁ గరమర్థి వివరించి పలుకుమన్న నతండు పలికె భక్తి

తే వెలయ దేవయుగాదిప్రవృత్త మగుచు
నతులపుణ్యప్రదమ్ము భూయోహమ్ము
నైన నీపుణ్యకథను నీవవహితుండ
వగుచు నిత్తఱి వినఁదగు ననఘు లెన్న 177

నారదానుగ్రహంబు వ్యాసాయని వైశంపాయనుఁడు జనమేజయునకుఁ జెప్పుట

క నారద! నమరాసురుఁ డా, తీరునఁ గోపించి మించి దివ్యాస్త్రమహా
వారణరథుఁడై వచ్చెన, వారితదేవీజయాభివాంఛ చెలంగన్ 178

ఉ అంతట దేవి దేవయుతయై సురవైరులఁ దాఁకి కార్ముకం
బంతనె నేర్పుతోఁ దిగిచి యస్త్రవితానముతోడ వారినిం
బంతముఁ బట్టి ముంచె జలవాహము నింగిని వృష్టిధారలన్
వింతగఁ గప్పుమాడ్కిఁ దనవీర్యము శౌర్యము పిచ్చలింపఁగన్. 179

క. ఆకార్ముకంబు శివచే, నాకర్షిత మగుచు మెఱసె హాటకసుముఖా
లోకనదగి జలదగతై, ప్రాకటముగ వెలయు మెఱుపుభంగిన్ దానీ! 180

చ సురరిపులైనరాక్షసుల క్షోణినిఁ గొందఱిఁ గూల్చి గోలలన్
గురుముసలంబునన్ బరులఁ గొందఱి మొత్తి గదాయుధంబుతోఁ
బరువడిఁ గొందఱి న్నిగుల స్వస్థలభగ్నులఁజేసె దేవి యీ
కరణినిఁ జెక్కురక్కసులఁ గ్రక్కున నుక్కడఁగించె నా యెడన్. 181

క. ఆకేసరి యొకపైనను, భీకరలయకాలుమాడ్కి నవలసిల్లి జటా
ప్రాకటసటల విదిర్చియు, వీఁకగ నురుదైత్యనాగవితతి వధించెన్ 182

వ అంతఁ గాత్యాయనిచే నసురులు కులిశవిదారితులును, శక్తినిర్భిన్నవక్షులును, నాగళ్లచేఁ జిల్పఁబడినసుత్తుకలుకలవారును, గండ్రగొడ్డండ్లతో రెండుతుండె ములుగాఁ జేయఁబడినవారును దండాభిహతులు నైరి. కొందఱు కంపించిరి కొందఱు మోహితులై వడిరి, మఱికొందఱు సమరవిముఖులై చనిరి ఇట్లాదే విచే దైత్యదానవులు చంపఁబడినవారును రుద్రానలులు నై భయోత్తచిత్త మొప్పఁ గాళరాత్రినిఁగా నా పరదేవిని భావించి పోయిరి పిదప నమరదానవుఁడు విజేసి చనినబలంబును బలాధిపతినిఁ గాంచి రణాగ్రమందు భీతభీతాసనపాణి యై నిలిచియున్నదుర్గ నాలోకించి మత్తమాతంగాధిరోహుఁడై వెడలివచ్చి దేవిపై శక్తిని సింగముమీఁదఁ ద్రిశూలంబును వైచిన నవి జ్వలనోపమానములై రాఁగని దుర్గవానివహంకారరవంబుతోఁ ద్రుంచిసేసె. 183

క అంతట మత్తకరీంద్రము, పంతంబున దేవి వారినిఁ బట్టిన నది పై
కొంతయు వైళమునం జని, సంతస మొప్పారుచుండ శౌర్యస్ఫూర్తిన్. 184

క దనుజునిఁ బాదతలంబున, ఘనశక్తిం గొట్టి పట్టి గతజీవునిఁగాఁ
గనుఁ జేసి దంతి మూపుర, మున నుంచి కుమారి కపుడు ముదమునఁ దెచ్చెన్.

ఆ దేవి దైత్యు నంతఁ దీవ్రకోపంబున
నెడమచేతఁబట్టి పృథులశక్తి
రణమునందుఁ ద్రిప్పి రయమున నిస్సాణ
భంగి మ్రోవఁజేసి ప్రౌఢి మెఱయ 185

సీ. పటహూరునాదనిభం బగుహాస్యంబుఁ గావించె నాయోడఁ గడఁగి యట్టి
హాసంబువలన నత్యద్భుతం బొనఁగూడ శస్త్రపాణులు మహాశౌర్యధనులు
వికసమరూపులు వివిధరగంధర్వకిన్నరోరగనైంధవాళి
మూర్ఛితాజావికముఖులు గోవదనులు నానాస్యగుహపాదనయనచరణు

ఆ. లైనభూతవీరు లటఁబుట్టిగుమిగూడి
రందు మ్రోవఁజేసి రన్యు లెలమి
నఱచి రొగులు వేడ్క నలరి పాడుచు నవ్వి
రన్యు లంబఁ బొగడి రంత మానిరి 187

క. ఖ్యాతిమహాశనిహృణసం, ఘాతంబునుఁ గూల్చుకరణిఁ గాత్యాయని త
ద్భ్రాతాలిఁ గలసి విసుగుచు, దైతేయుని వానిసైన్యవితతిఁ జెండాడెన్. 188

క. సేనాపతియగు నమరుఁడు, హీనప్రాణుండు నగుచు నిలఁగూలంగా
సేనాపురోగతులు వడి, తో నీటున వెడలి రంత దూర మొనరింపన్. 189

కాత్యాయని చిక్షురాసురుని వధించుట

చ రథికులలోన మేటియయి రాజిలువాడును సైన్యపాలుడుం
బ్రథితుడు నైన చిక్షురుడె ప్రాణినిఁ గర్మము దాఁక వింటినిం
బృథుగతిలాగి దేవతతిఁ బెల్లుగఁ గప్పె శిలీముఖంబులం
బృథివిని వృష్టిచేఁ బొదువు వారిదము న్వలె నంత నోమునీ! 190

మ సురతిస్వీమణి యైనదేవి ధరపై శోభిల్లఁ దద్వీరుఁ డ
కరశస్త్రంబులుఁ బిండిచేసి దనుజా ల్కంపింపఁగా దేవతా
శర సంధానసువర్ణపుంఖశితభాస్వత్ఖడ్గాస్త్రంబులం
గరపం క్తి ధరియించి మించి మెఱసెఁ గార్యంబు మిన్నందగన్ 191

ఉ పిమ్మట దేవి యాదనుజుఁ బీచ మడంచెను నాల్గుములుక్కులం
బిమ్మిటశక్తితోడ నొకబాణమునన్ వసుయించె సారథిం
గ్రమ్మఱ నొక్కశస్త్రమునఁ గాల్చెను బొక్కము నొక్కతీవ్రబా
ణమ్మున సాస్త్రచాపమును నాశముచేసెను సైయనన్ వెఱన్. 192

ఉ సింగిణి నాశమైనఁ గని చిక్షురుఁ డాగ్రహ మొప్పఁ గేడెముఁ
రంగదభంగఖడ్గముఁ గ రమ్మునఁ దాల్చి విరాన వైవ నా
భంగిని జూచి దివ్యసురభామిని సాధ్వససైన్యపాలనా
చంగుని చర్మఖడ్గములఁ జయ్యనఁ ద్రుంచెను నాల్గుతూపులన్. 193

శా కాత్యాచార! విచార! నారద! మహాసంతోషియై లోష్టకుం
డత్యాశ వరసీంపిఁ గాడఁజను నట్లాహ్లాద మొప్పంగ నా
కైత్యుం డంతట శూలముం గొని లసద్ధర్మాతిరేకంబుతో
నిత్యశ్వాసహయునొ కుమారిఁ గవిసెఁ స్నేహప్రపూర్ణుఁడై నా యెడన్ 194

చ ఎదురుగ వచ్చుదానపు మహాహేశ్వరి కన్నుల క్రోధయుక్తయై
పదముల నైదుచేతులును బల్మినిఁ బట్టి శిరంబుఁ గోలలన్
గుదియఁగఁ గొట్టఁ జిక్షురుఁడు కుంభిని వేగమె కూలె నంతటన్
మదమున నుగ్రవక్త్రుఁ డనుమానముఁ బొందక దాఁకె దేవినిన్. 195

కాత్యాయనిఁ బాశ్చాలాదిరాక్షసులఁదంపి వారిచే నృత్యంబుఁ జేయుట.

సీ. ఘోరకరాళవక్త్రులు నైనదానవు లుద్ధతపటుబాహ్యులోగ్రవదన
దనుజులు దుర్ధరదర్పితదుర్ముఖమార్జారనేత్రులా మాంసభక్షు
లతిబలు లైనట్టి యసురులఁ గొందఱు బాణాస్త్రపాణులై పరమశివునుఁ
దాఁకుటకై రాఁగ దర్శించి లీలతోఁ గాత్యాయనీదేవి కరమునందుఁ
తే దమినిఁ డమరుకనీణలఁ దాల్చి నవ్వి, వివిధరీతులవాయింప వేడ్క భూత
గణము లెల్లను వదాన్యగతికి సమము,గాఁగ నాడుచు నవ్వుచుఁగ్రాలె నంత.

ఆ అసురులస్త్రధరులు గైసరస్వతిని నొప్పింప దేవి దనుజవితతి కేళ
పాశములనుఁ బట్టి గపంచాస్యమువనునుండి, పైకి నెగిరి వేడ్క గపరిధవిల్ల. 197

చ. సురుచిరవింధ్యసానువున గసొంపున నృత్యముచేయుచుండ భీ
కరబలతద్దితీశ్వరులు గబాహువికంపితశీర్ణదర్పతా
విరహితశస్త్రజీవులయి గవిశ్వముపైఁబడి; రట్టి దానవో
త్కరమును జూచి రోషమున దానవనాథుఁడు తామ్రనేత్రుఁ డై. 198

మహిషాసురుఁడు కాత్యాయనిపై యుద్ధముఁ జేయుఁ బోవుట.

చ ఖురములచేత భూతలములఁ గొబ్బున ముక్కులఁబుట్టుగాఁచే
నొరులను దుండపుచ్ఛముల గసూర్జితతేజముతోఁ గొందఱఁ
గురుతరశాతశృంగములఁ గొందఱి భగ్నముసేసి సింగముం
గరకరిఁ గూల్చి నెంచి చనెఁ గమ్మనిశాటుఁడు సంయమీశ్వరా! 199

ఉ. అంతట నంబికాసతి మహాగ్రహ మొప్ప చిరాన వాని బ
ల్వింతఁగఁబట్టి పైకొనుర గవేసిన దైత్యుఁడు తీక్ష్ణశృంగుఁ డై
పంతమునన్ ధరాభ్రములఁ గబాలినిఁ ద్రవ్వుచు వితతకంధులం
బంతముమీఱఁ జేఱి చెఱచి గపారెఁ గుమారినిఁ గెల్వఁ బూనికతోన్. 200

క. అరుదెంచు మహిషదానవు, బరికించి విశేషకోపపరివృత యగుచుం
బరదేవిపాశమున నా,సురవైరినిఁ గట్టె సురలు గచోద్యము నొందన్ 201

సీ కడఁగి దైత్యుఁడు భిన్నగకటహస్తిరూపుఁ డై కదిసినదేవి తగ్గఱముఁ ద్రుంచె
నతఁడు క్రమ్మఱ మహిషాసురుఁడై రాఁగఁ బరదేవి వానిపైగవడిఁ ద్రిశూల
మును వైవ నగి శీర్ణగమూలమై పడఁగని, జ్వలనాస్యమైనట్టి గశక్తి వైచె
నది కుంతికాగ్రమై గయవనిఁ గూలినదైత్యవీర మైనచక్రంబు గనంత ద్రోసె
ఆ నపుడు భిన్నరూపగమై యది ధరఁ ద్రాల, ధనదుగదను ఘోరదనుజమీఁదఁ
బరపె నద్ది మిగుల గభస్మమై కాశ్యపిఁ, బడినఁ బరమదేవి గప్రౌఢిమెఱయ.

వ. మునీంద్రా! మహిషాసురుని వారుణపాశములతోఁగట్టిన నది తచ్ఛృంగకుం
డాగ్రఖురచూర్ణితంబైపడిన విలోకించి భవాని కోపించి యామ్యదండముఁ
బ్రయోగించెఁ; నదియు బహుదండహస్తముఁ జెందె, నంత నమరపతి వజ్రముతో
వానిం దేవి చదిమిన నదియు భగ్నహస్తముం గాంచె, బిదపఁ గాత్యాయని సిం
గమునువడలి సత్వరంబున నసురవీరునిపీఁపుపై నధిష్ఠింపఁ గని వాఁ డతివీర్యశ
క్తితో నవనింబడి పొరలాడం దొడంగిన నాబింబోష్ఠి నిజమృదుకోమలపదము
లతోఁ దడిచర్మమువలె వాని మర్దించిన; నగాభుఁడును సమున్మత్తుఁడును
బలశాలియు నగురంభసుతుఁడు తత్పదప్రహారితుం డై పీనశక్తినుండె నప్పుడు

కాశ్యపుని మహిషాసురుని వధించుట.

ఉ దానవనాథుకంఠమును ధగ్ధిలఖడ్గముతోఁడ ద్రుంపఁగా
దాన సఖడ్గపాణి యగు దారుణమర్త్యుఁడు పుట్టి నంతలో
వానియురంబుఁ ద్రొక్కి పటు వైఖరిఁ గేశము లెల్లఁ బట్టి స
మ్మానితమానసిం దునిమె మానుగ మానిని మచ్ఛరంబునన్ 204

తే దనుజబలమంత హాహాకృతంబుతోడ
వెలసెఁ జండుఁడు ముండుఁడు వీరతార
సారమయ, హాసిలోమ్నాఁ ద సకలదైత్య
పతులు ప్రమథులచేతనుఁ బవరమందు 205

క. పారిబోరిఁ దాడితు లగుచుం, బిరబిరఁ బాతాళమునకు భీతిఁ జని రా
సురవితతిజయంబునుఁ, బరికించి భవాని నిట్లు ప్రార్థించి రొగిన్ 206

ఉ. పాయనికర్తి లోకములఁ బర్వవిదారుణవక్త్రదృష్టితో
నీయెడ నుండినట్టి జగదేకశరణ్యునుఁ జారురూపనా
రాయణకిన్నవామలికి రాజసమాంత్రికి సత్యవాక్యకా
ర్యాయని కేమొనర్చెదము ధన్యతఁ మ్రొక్కులు భక్తి నీయెడన్ 207

తే. శ్లిష్టలాదేవి దేవతాధీశవినుత, యగుచు సురతతి కొఱకు నై యవని మరల
జన్మమందెద ననిపల్కి శేర్ష్యోపాద, జలజముల నాశ్రయించె నిర్జరుల వదలి.

క. భూసురవర్య! పులస్త్యా!, భాసురరుచియా భవానిభవము న్మఱలన్
వాసిఁ బలుకుము వినమది, నాసక్తి చెలంగె నాకు నతివిస్తృతిఁగన్ 209

సీ అనిన నారదుతోడ నాపులస్త్యుఁడుపల్కె సంయమీశ్వర! దేవి సంభవంబు
ఖ్యాతింతు వినుము శుంభుఁ బరిమార్చి సకలలోకములకుహితమునుఁగడిమిఁజేయ
రుదిలోనఁ దలపోసి మహితతపోధన యగుదేవి హిమగిరియందుఁ బుట్టి
భవుని దేవేరియై భాసిల్లి యువ, యనుపేరుతోఁ జెన్నొందిపృథివియందుఁ

ఆ. గౌశమందుఁబుట్టి కాశికి రై వింధ్య, భూధరంబుఁ జేరి భూతవితతిఁ
గలిసి శుంభదైత్యుఁహునుని శుంభాసురు, నుగ్రవిశిఖవృష్టి నుర్వీ సూల్చి

కి అనిపల్క నారదుం డనె, ననఘా! దనుజునికిఁ బుత్రి యగుసతి మృతినిం
గని హిమవద్గిరిసుత రై, తనరినదని పల్కి తీవ్ర దయ నెంపొందన్. 211

క. నీ వీయెడ ననితరమగు, భావం బొప్పారఁ దానిఁ బల్కుము నాతో
భావింప నర్హుఁడవు ధర, పావనమునివంశదీప! పరిహృతపాపా! 212

తే ఎలమిఁ బార్వతిరోషం బెట్లుపుట్టెఁ, గౌశికియు నై ముదంబునఁగర్భకోశ
మై నశుంభనిశుంభుల నాశ మెట్లు, చంపె నీవీరు లెవరికొఁచంగసుతులు? 213

చ. సమధికశీల! దీనిఁ గడుఁ బ్రత్యముఁగా వచియింపు నీప్రసా
దమునఁ దదీయపుణ్యచరితంబును వింటిని విస్తరించి యీ
సమయమునందు హైమవతీసంభవముఁ గృపఁ బల్కుమన్న సం
యమివరుఁ డౌపులస్త్యుఁ డనె నా మునివర్యునితోడ నాయెడన్ 214

పులస్త్యుఁడు నారదునకుఁ బార్వతీకల్యాణక్రమంబు చెప్పుట.

చ చతురవచోవిలాస! విను త్రిస్రోధరనాయకుపుత్రియైనపా
ర్వతిభవముఁ బ్రహ్లాదనుని భాసురజన్మవిధిక్రమంబు నే
నతిముదమొప్పఁ జెప్పెదఁ బ్రయత్నముతో విను దక్షపుత్రి యీ
సతి మృతిఁబొంద శంకరుఁడు సంతస మేమియు లేక దీప్తితోన్. 215

లే బ్రహ్మచర్యవ్రతాచారపరుఁడు నగుచుఁ
బొరి నిరాశ్రయభావముఁ బొంది కుంది
దారుణం బగుతపమున ధరణినుండె
భూరిలేఖోభిరాముఁడై పుణ్యమూర్తి! 216

క ఆశర్వుఁడై సురసేనా, ధీశుఁడు నై దైత్యవరులధృతి, నడఁగించెఁ
శ్రీశవరూపుఁడు నై నా, కేశబలంబులను బడిచె నీర్ష్యాతురుఁడై 217

లే అంత శంభునినాకృతు లగుచు చేవ
పతులు వర్తింపఁ గని దైత్యపతియు నగుని
శుంభుఁ డానాకవాసులఁ జుట్టుముట్టి
చివ్వ నోడించె నిజశక్తి సిద్ధిఁ జూపి 218

దేవతలు కాశికడ కరుగుట.

క దితిసుతపతినిర్జితసుర, లతిదుఃఖంబుతోడఁ దదాతపవారణచుం
గుతుకముఁ దొలఁగి రయంబున, నతివల దిగనాడి భీతి నాయెడ మానీ! 219

శా. శ్వేతద్వీపసన్నిధాన మగుచుఁ జెన్నారి దేవేశుఁడై
ఖ్యాతిఁ గాంచి గదోరుచక్రములవేడ్కఁ బట్టి విన్నాణియై
చేతోమోదమునొఁ లంగెడి మహాశ్రీవిష్ణునిం జేరి యో
భూతేశా! మము నేలు మంచు శరణంబు న్వేఁడి రాదేవతల్ 220

క. శక్రపురస్సరు లగుచుఁ, వక్రగతి న్వచ్చు దేవవరులను భీతిం
జక్రియు నరవరుఁ డగుహరి, సక్రమముగఁ జూచి నవ్వి చతురత్వమునొన్ 221

లే అభ్రగంభీరతనుఁ బల్కె నమరులార!, కుటిలచిత్తుఁడు వేల్పులగుమికిఁజేఁదు
నగునిశుంభునిచేత మీరాజిలోన, విజితు లైతిరి కాఁబోలు నిపులభీతి 222

మఱి దేవతలుఁ బార్వతీకల్యాణార్థము శివుఁ గొల్చుట.

నీ కడిమి నెద్దానిచే నగవపడి యిట్లు చనుదెంచితిరి నాదుసన్నిధికినిఁ
బొరి భవద్భీతమున బురుడింతు జయనిధి నాచరింపుఁడు దానిహర్ష మొదవ

విలసదగ్నిష్వాత్తవిబుధసంజాత యై । మేనాఖ్యతో భువి । మెఱయునట్టి
దేవత కలదు లే । ద్దేవి నతిశ్రద్ధ నలరి మహాతిథి । యందు భక్తి

తే. స్తోమగిరికయి ప్రార్థింపుఁ । డామెయందు
దక్షుఁ । డాపంబుతో జీవి । తేము మలంబు
రీతి విడనాడి తపమునఁ । బ్రీతిఁ జెలఁగు
సతి మనోహరరూపయై । సంభవించు 223

ఉ భావము పొంగ నాసుదతి । భర్తనివీర్యవరాంశయుక్తి సం
భావితుఁ డౌకుమారు ననవద్యునిఁ గాంచును వాఁడు ప్రౌఢమై
దేవ సపత్ననాథుఁడును । దీపితసైన్యగుఁడౌ నిశుంభునిఁ
వావిరిఁ బట్టి చంపఁగల । వాఁడు సురోత్తములార! యాతిలోన్ 224

తే కాన గురుఫలయుక్త యై । కలితపుణ్య, శేఖరం బైనయాకురు । క్షేత్రమునకు
నరిగి తత్పుణ్యదేశము । నందు వెలయు, నట్టి పృథుజలతీర్థమం । దమలమతిని 225

క భవ్యకార్యపరులు నై పితృ, నివహంబులఁ బుణ్యతిథిని । నిశ్చలభక్తిం
దవిలి భజించిన యెడ రిపు, నివహరాజయము కలుగు । నిజముఁగ మీకున్.

న ఇట్లు చక్రిపలుక భీష్ముపురోగము లగుక్రతుభుజులు వాసుదేవుని దివ్యోక్తుల
నాలించి నిటలతటఘటితాంజలిపుటులై నుడివిరి బరమేశ్వరా!, కురుక్షేత్ర
మున నెద్ది యెడఁ బుణ్యమగుపృథూదకతీర్థంబు కలదు? తత్తీర్థరాజం బెట్లు కలిగె?
ఏపుణ్యతిథియందుఁ బితరులు ప్రయత్నముగ జలములచే సంతుష్టు లగుదురని
చెప్పంబడె నట్టి వారోత్తమతిథి యెయ్యది? మాకు నానతియ్యఁదగు నని
వేఁడ్కలు ప్రార్థించి పలికిన విని పాటభారి కురుక్షేత్రోత్పత్తినిఁ బృథూదకతీర్థ
ప్రభావంబును బుణ్యతిథివిశేషంబును బకాంగీపఁదోడంగె 227

కపలీసంవరణోపాఖ్యానము.

ఆ కృతశుచాదియందు । మృగచిహ్నకులజుఁ డై
వెలసె బుత్తుఁ డనెడి । విభుఁడు భూరి
బలుఁడు వానివలనఁ । బ్రభవించె సంవర
ణప్రభుండు జగతి । నవ్యకీర్తి 228

సీ. అంతట బుత్తుఁ డా । త్మామోదమును జెంది పిన్నవాఁడైననుఁ । బ్రియకుమారు
నభిషిక్తునిఁగఁజేసె । నాత్మరాజ్యమునందు బాలుఁడై యుండి యా । పార్థివుండు
సర్వధర్మంబులఁ । జక్కఁగ నడపుచు మద్భక్తుఁడయ్యెను । మాన్యులెన్న
నతనికి వరుణజుఁ । డగువసిష్ఠుఁడు పురోహితుఁడు నై వెలసిభూ । మీశ్వరునకు

ఆ సాంగవేదములనుఁ । జదివించె సత్కృప, వాని నెల్ల రాజు । పతి గ్రహించి
సర్వకర్మవిధుల । సత్తపోనిధియు నావరుణసుతుని నునిచి । భావ మలర. 229

క రాజన్యుఁడనథ్యాయము, గాఁ జను తిథియందు ఘోటకంబొక్కి వనిం
దేజము దగ వేఁటాడం, గాఁ జతురత నొంటిఁజనియెఁ గడుజవమొప్పన్. 230

క. వననగవైభ్రాజము నై, పొనరుచు సర్వర్తుజనితపుష్పంబులతోఁ
దనరెడి వసిష్ఠమునివరు, వనముఁ బ్రవేశించె వాంఛ వలయులు నుండన్. 231

క ఆవనభూమినిఁ దిరుగుచుఁ, దావులకుం దృష్ణ గడుచుఁ దత్పరమతితోఁ
నావేళ మెల్ల మెల్లన, భూవరసుతుఁ డేఁగి చూచెఁ బూర్ణోత్కర్షన్. 232

సీ ఫుల్లకల్హారాబ్జపుష్కలేందీవరకుక్తపద్మసుమాళిరంజితంబు
నగు నానానాంతంబు నరసి యచ్చటఁ నచ్చరలు వేల్పుకన్నెలు రమణశ్రీఁ
మలయుచుండిరి వారిమధ్యమునం దధికయు నైన యొకకన్యఁ గాంచి తేఁడు
కామునికోలలఁ గాసిల్లి నాసతిసంవరణునిఁ జూచి స్మరుని వాఁడి
తే తూపులకుఁ జిక్కి ప్రక్కెనుఁ దొఱక నిరువు
రతను శకపీడితాంగులై యతులమోహా
వార్ధి మొచ్చిరి నూఁతి వాఁబినుండి
జారిపడె మేను దెలియక జగతి నంత 233

ఆ దివ్యమతులు కామదేవాగ్ని గంధర్వ, లవనిమీఁదఁబడిన యధిపు జేరి
శీతజలము మేన సేచన మొనరింప, నతఁడు లబ్ధసంజ్ఞుఁ డయ్యె నపుడు. 234

తే వేల్పువెల్లాటకత్తెలు వేగ మట్టి, చెలిని నిజతాతగృహమునుఁ జేర్చి యంత
దీపుకలతేటమాటలఁ దేల్చి చాని, నూరడించిరి ప్రీతితోఁ నురుగుణాఢ్య! 235

ఉ దీనత నంత భూవిభుఁడు తేజని నెక్కి విచిత్రహేమకూ
టానతరత్నకోటిరుచిరాయతసౌధమనేతమాప్రతి
స్థానపురోత్తమంబునకుఁ జయ్యన నే గెను గామచారి నై
మానితమేరుహాటమును మానుగ జెందెడివేల్పుపోలికన్ 236

క మనుతేజోఁ డెప్పుడు నిరి దగ, తిని గనె నానాటనుండి దినియందును రే
యినిఁ గుడువక నిద్రింపక, మనుచుండెను మదనువహ్నిఁ మల్లడి వెట్టన్ 237

వ అట్టియెడ 238

క స్థిరచిత్తుండు సకలజ్ఞుఁడు, గురుతపసియు నైన వసుఁ డొకమరుండు సరా
వరుఁ డగుసంవరణుని గతి, వరియింపఁగ నుడుగణము వలన నరికించి వెసన్ 239

క వినువీథి కెగిరి సూర్యుని, ఘనమండలమందుఁ జేరి కమనీయరథం
బున నుండుతీక్ష్ణభానుని, గని ద్విజపత్నుఁడు మ్రొక్కెఁ గడుభక్తి మెయిన్

ఉ క్రమ్మఱి వేడివేల్పు బుధిరాంతుఁడు నైనవసిష్ఠమౌనికిఁ
బమ్మిన భక్తి మ్రొక్కి మునిపాదిరి డాయుడ వచ్చి పన్నిధిఁ

సమ్మతినుండి తా వెలిఁగెఁ గారుతరప్రభ మింట దంట యా
లమ్మున నేస్తకానివలెఁ దద్దయు దివ్యజటాకలాపియై 241

సీ. రవి యంతటను మునిప్రవరునితో ననె నీవేమి పనిఁగోరి యిచటి కిపుడు
వచ్చితి వన విని వారుణి భాషించె నావరణప్రయోజనముఁ దొఱకు
నిను నేను యాచింప నే డరుదెంచితి దయను నీసుత యైన తపతి నిమ్ము
కేవేళ యనుచు ప్రార్థించిన దపనుఁడు పార్థివార్థమునకై స్వగృహసీమ
తే. కెలమిఁ జనుదెంచినట్టి మునీంద్రవర్యుఁ
డగువసిష్ఠుని కాత్మజ యైనతపతి
నిచ్చిన గ్రహించి మునివరుఁ డినునియాజ్ఞఁ
జెంది నిజపర్ణశాలకుఁ జేరె నంత 242

క. వారిసుత సంవరుణుని వ, బోరిఁ బోరిఁ దలపోసి మానిపూజ్యునకు నతిం
గురుమతి నొనర్చి పలికెను, నిరుపము మగుభక్తినోగ నియాత్మయునై 243

చ. విమలచరిత్ర! నేను సురవేశ్యలఁ గాంచిమహాటవీస్థలిన్
సమధికతుష్టనై వెలసి చారుగతి న్విహరింప దేవతా
సముఁ డగురాజపుత్రుఁ డట సారెకు నన్నని కామతప్తుఁడై
శ్రమఁ జనె నేనెలుంగుదునుఁ జక్కఁగ నాతనియాపుఁ జెప్పెదన్ 244

కరతి వసిష్ఠునకు సంవరణునిదివ్యాముల నుపపుట.

తే. అతనిపదములు చక్రగదాసిచిహ్న
తములు జంఘలు గుంగతరదంతివాస్త
సన్నిభంబులు నడుమతరతొమ్మమగుచు
ద్రివళులను గాడి వారిమధ్య రీతి వెలయు 245

క. పొందికకలచిందమువలె, నందం బగునతనికంఠసంబులు బ
ల్సుందరములు బీనాయత, సుందరదృఢతరము లగుచు శోభిలు మానీ 246

క. వనజోదరవాంకములు నై, పొనరెడిహస్తములు చత్రగమునుఁబోలు శిరం
బును నీలవక్రలోమము, లును సమనాసికయు జెల్లు లోకేశునకున్ 247

క. పరిశుభ్రకంతపం క్తియు, బొరి దీర్ఘములై సుపర్వములు కల్గినవై
కరపాదాంగుళు లొనరును, ధరణీశ్వర సుతున కెపుడు రాపసవర్యా! 248

సీ. మునినాథ! యా రాజపుత్రుండు దశపద్మ భాసితుండును మహాబలధనుండు
షడ్గుణోన్నతుఁడును సప్తాంగరక్షుండు త్రైగుణాసతుఁడు ప్రశాపశాలి
విపులత్రిశక్తిగరిష్ఠుఁడు గీరుఁడు త్రిప్రలంబుఁడు సమాధీప్తితను డు
నాల్గుటఁ గృష్ణుఁడు నాల్గుట సురభియు, శ్వేతుఁడై చాలఁ దివురువాఁడు
ఆ. కాన నతనిఁ బలినిఁగా నేనుఁ గోరితి, మానసమున ముందు మమత నరసి

మానుగాను సుగుణమాన్యుఁడో నతనికి, నిమ్ము నన్ను నిష్ప క్షిద్ధచరిత! 249

చ. కులధనరూపభాగ్యములఁ బూజితవానికిఁ గన్యకామణిం
శీలిమి నొసంగ మే లనుచుఁ బెద్దలు నన్ను నిర్దయా
కలితుఁడవై పరేశునికిఁ గాంక్ష నొసంగకి చిత్తమందు నే
వలఁచినపార్థివేంద్రునకు వాసి నొసంగుము మానిశేఖరా! 250

క. అని యిట్లినసుతపలికిన, మునివరుఁ డామోద ధ్యానమునుఁ బూని మహీ
శునిగతిఁ గని ముదమున నా, వనితామణితోఁ బలికెఁ వారనిపేర్మిన్. 251

తే. సుదతి! నీచేత నోయుత్సుతుఁడు తొల్లి
చూడఁబడి కామతప్తుఁడై సాలసె మిగుల
నట్టి రాజేంద్రపుత్రుని నమలయోగ
దృష్టితోఁ జూచి తెలిసితి దివిరి యిపుడు. 252

క. నీ వెవనిఁ గోరి నాతో, భావం బలరారుచుండ భాషించితి వా
భూవిభుఁ డగుసంవరణుఁడు, వావిరి నాశ్రమమునకును వచ్చుఁ బుత్రీ! 253

చ. అని యిటు మానిసత్తముఁడు నైనవసిష్ఠుఁడు పల్క నంతటఁ
జనపతిపుత్రుఁ డాయెడ ద్విజప్రముఖాశ్రమభూమిఁ జేరి యా
మునివరుఁ జూచి మ్రొక్కి యట మోహినికైవడి నున్నకంజనే
త్రనుఁ గని దృష్టపూర్వ యిది తథ్య మటం చని యించి క్రన్ననన్ 254

తే. వేడ్క చిగురొత్తుచుండ భూవిభుఁడు పలికె
విప్రకులవార్ధిచంద్ర! యీవెలఁది యెవ్వ
రనఁగ వరుణాత్మజాం డిట్టు లపుడు రాజు
తోడఁ బల్కెను సంప్రీతితోఁ జెలంగి 255

క. నరవర! తపతి యటం చని, పురుణింతురు పేరుచేత భువి బుధవర్యుల్
హరిసుత! యిది నీకొఱకే, నరవిందాప్తుని భజింప నాతం డోలిన్. 256

క. సారోదారవిచారయు, సారపరిపుసన్ని భాస్యసహితయుధవ్యా
చారసుశీలయు నగునీ, చారుతరాంగిని నొసంగె సంతస మొప్పన్. 257

ఉ. ఇచ్చినశ్రమస్థలము నింపుగ జేర్చితిఁ గాన లేచి యీ
సచ్చరితాధ్యయా తపతి చారుకరంబును శాస్త్రపద్ధతిం
మచ్చికమీఱఁ గైకొనుము మానవనాథ! యటంచుఁ జెప్పఁ బ
ల్లుచ్చుట లూర దాని చెయి భూపతి సవ్వడిఁ బట్టి నత్తఱిన్. 258

ఉ. భానునిపుత్రి యీ తపతి వాసవభోగసముజ్వలుండు స
మ్మానితుఁ డాధ్యుఁడుఁ సకలమానవరక్షకుఁ డైనతద్విభుఁ
మానసనాథుఁగాఁ బడసి మంజులసద్మములందు నిత్యముఁ
జానుగఁ గ్రీడసల్పె శచిశక్రునితో విహరించుపోలికన్. 259

పురుకుత్సచరిత్రము

క ఆనవలయందుఁ బిమ్మట, మానవపతి లబ్ధుఁడుండు నా మాన్యుఁడు కురువ
సూనుఁడు జనించె లక్ష్మికి, సూనశరుం డుద్భవించు నా సొబగునఁ జూడన్ 260

తే జాతకర్మాదిసత్క్రియాసంస్కృతుండు
నగుచు నతఁ డాజ్యమున వహ్నుఁ డై నయగ్ని
మాడ్కిఁ జెలువునఁ బెంపొందె నా మాన్యు లెన్న
నాత్మగృహమందు నిత్యము నా హర్ష మొప్ప 261

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుఁ డగు రాజపుత్రునకు బ్రాహ్మణశ్రేష్ఠుఁ డగునగస్త్యుఁడు చూడాకర్మం బొనరించె నంత నవసీశాత్మజుఁడు తొమ్మిదవయేఁట నుపనీతుఁ డై బ్రహ్మచర్యాశ్రమత్వియుఁ బూని గురుశుశ్రూషఁ గావించుచు వేదవేదాంగ శాస్త్రేతిహాసాదివిద్యలనెల్ల హృద్యంబుగ నేర్చుకొని పదియవవత్సరం బగు లక్ష్మీడయి పుడమియందుఁ బురుషోత్తముం డగుచు రాజిల్లి కురు వనునామం బునఁ బ్రఖ్యాతిఁ గాంచెఁ, బిమ్మట నతఁ డి యగునంపరణు డు షోడశవత్సరప్రాయుఁ డగుసుతుని విలోకించి శుభవంశమం దుద్వాహ మొనర్పఁ బ్రయత్నించి

సీ సద్భూసురయు సుదామజనపతివు త్రి యాసౌదాసునీకన్య నా నాదరమున
నిమ్మన సుతునకు నా సమ్మతించి సుదాము డింపుతోఁ దనకూఁతు నా నిచ్చె దానిఁ
గూర్మితోఁ బెండ్లాడి నా కురుఁ డాజసతిఁగూడి రాజసలాచారతఁ డగుచు
భాసిల్లె శశితోడ నా వాసిఁ గాంచిన పాకశాసనుఁ కైవడి నా జగతియందు

ఆ. జనకుఁ డంత రాజ్యసంభారవహనానిఁగాఁ, దనయు వదిని నించి నా తగవిధాన
మునను యూవరాజ్యమున కిఁకిఁ కిక్కునిఁ, జేసె జనులు జూచి నా చిత్ర మొంద

ఆ తండ్రవలన నిట్లు నా తనరాజ్యమం దధి, షిక్కుఁ డగుచు నతఁడు నా ఖ్యాతిని వెలయు
జనుల సుతులమాడ్కి నా సంతసంబున నేలె, జనకుఁ డనుచు వారు నా సంస్తుతింప.

క ఆపార్థివుండు సకల, త్రిస్థాపాలుఁ డజాదిజీవగణపాలుఁడు సం
ద్భూపాలపాలుఁ డగుచున్, బ్రాపింపనుఁ జేసె ధర్మపద్ధతి జగతిన్ 265

వ ఇట్లు కురుపతి యూవరాజ్యంబు నేలుచు నొక్కనా డాత్మగతంబున. 266

క ఎందాఁకఁ గీర్తి లోకము, నం దింపొందంగ నుండు నా నందాఁక మహా
నందము దానితోఁ జెలు, వందుచు నవ్విభుఁడు బ్రతుక నా నగు నవనిఁ దగన్.

మ. అని రాజేంద్రుఁడు చిత్తమం పటులు తా నా లోచనం బొప్ప వే
డ్కను గీర్తస్థిరబద్ధముగా మహీధ్రసహితత్రిస్థాభాగమం దంతటి
న్ననసోపారను సంచరించి పిదప నా న్యాన్యప్రపుణ్యంబు పా
వనమా దై వలవనంబుఁ జొచ్చెఁ దమితోఁ భావంబు సొంపారఁగన్. 268

ఉ అంత విభుండు తత్సవయ నామందు సముజ్జ్వలమైనతద్వనా
భ్యంతరసీమఁ జేరి సము దంచితుఁ డై కనె బ్రహ్మపుత్రియా

సంతతపాపనాశనియు । సద్ధరిదివ్యయుఁ బ్లక్షజాతయుం
గాంత సుగాత్రియుఁ । సకలగణ్యయు దేవియు నా నరస్వతిన్ 269

సీ. కని విస్తృతంబు నై । క్రాలుహ్రదంబును గావించి తన్నదీ । కాండములను
గ్రుంకి హృష్టత నీరుఁ । గ్రోలి బ్రహ్మోత్తరదిగ్వేదిపైఁ జాలఁ । దేజరిల్లి
సర్వంసహాభాగ । సమదశయోజనాయతవిశాలసమేత । మయి శమంత
పంచక మనువేరఁ । బరఁగుధర్మస్థానమునుఁ జేరె నరస త్తృముఁడు నసంగ

ఆ. విబుధు లనిరి పురుష । వీర! నీచే సర్వ, పంచకోత్తరస్థపరమవేది
పలుకఁబడెను బ్రహ్మ । పరవేదు లెన్నియో, విస్తరించి చెపుమ । విశ్వనాథ! 270

చ. అన వారి వారితో ననియె । నాఁ డట లోకవిభుండు దేవతా
ధనపతి యైనశంకరుఁడు । శాంతుకి యై మును నెట్టివేదులం
దానర యడించె నట్టి పర । మోత్తమధర్మవిరించి వేదు లిం
పొనరుచు నుండు నైదు త్రిక । శోత్తములార! ధరిత్రి నెన్నఁగన్ 271

వ. వానియందుఁ బ్రయాగమధ్యమువేదియనియు, గయాశీర్షమునుపూర్వవేదియనియు, మహాపుణ్యఫలప్రదం బగువిరజ దక్షిణవేదియనియు, మూఁడుకుండములతో రాజిల్లుపుష్కరము పడమరవేదియనియు, శ్యామంతపంచకస్థ మగునట్టిది యుత్తర వేదియనియుఁ బ్రశంసింపఁబడె, నట్టి క్షేత్రమును గురుపితృదేవ మహాఫలదం బని యొంచి కోరినట్టికోర్కుల నిటఁ గృషిఁ జేసెద నని ప్రయత్నించి యంతట 272

తరువాత ఇష్టాంగసంసిద్ధికై నేలం దున్నుట.

చ. పరమరథంబుఁ బోవిడిచి । పార్థివవర్యుఁ డసంతకీర్తికా
తిరమగుచో టొనర్చుకొని । దీప్తిఁ జెలంగెడిభర్మసీరముం
బొరి సమకూర్చి శైవవృషభము న్నమవాహన మైనదుంతెనుం
సరగునఁ బూన్చి భూతలముఁ । జక్కఁగ దున్నుచు నుండె నత్తతిన్ 273

చ. సురపతి దానిఁ గాంచి మగిఁ । జోద్యము నొందుచుఁ గర్షకుండుగాఁ
బరఁగెడు నమ్మహీశ్వరుని । పాలికివచ్చి వచించెఁ బార్థివా
కర! యిట నేమిచేయ సమ । కట్టితి వీవని యేమటన్న భూ
వరుఁ డనె శక్రుతో నపుడు । భావము రంజిలుచుండ ధీరతన్ 274

తే. దయయు నిత్యహుమాశౌచ । దానయోగ
సత్తపోబ్రహ్మచారిత్వ । సత్యములను
జాలఁ గృషిఁ జేయుచున్నాను । సర్వదేవ
నాథ! యన శక్రుఁ డనియె భూ । నాథుతోడ 275

ఉ. భూవర! యిట్టు బీజమునుఁ । బొందెద విందొగిఁ జూడ నేనితో
సీవని నవ్వి స్వర్గమున । కింద్రుఁడు పోవ నహర్నిశంబులం

దావిభుఁ డోలి నాపాలము గ హర్షముతోఁ గొని తెక్కుచోట బల్
దానవు డున్నచుండెఁ గడుగ్రవిని నంతట నేడుక్రోసులు. 275

క పిమ్మట నే జని పలికితి, నిమ్మనుజేశ్వరునితోడ గ నధిపా! యిట నీ
యిమ్మహి దున్నెద వేటికి, నిమ్మళముగ బలుకు మనిన గ నృపుఁ డావేళన్ 277

తే పలికెఁ నష్టాంగధర్మంబుఁ గ్రౌర్య నిగుడ
నంతనే బీజ మెక్కడ గ నను చతని
నడుగఁ దనదేహమందున్న గ వది యటంచు
నాడ నాలించి నే నపు గ డతనిఁ జూచి 278

చ జనవర! నేనె దేహినయి గ చక్కఁగ దున్నుచు నున్న వాఁడ భూ
మిని విభవంబులఁ హలము గ మిక్కిలి దున్నుచు నుండుఁ గాన నీ
తను వెటు బీజ మౌ ననుచుఁ గ దాలిమి బల్కితి నంత తోడ తెం
పునఁ గుడిచేయి నా గటినిఁ గ బూనియుఁ బూన్కిని దున్నె నొక్కటన్ 279

క కొనసాగి పెరుగుహ స్తము, గని నే జక్రంబువలనఁ గడువడి దానిం
దునిపితి వేయి లెఱింగులఁ, మనుజేశుం డంత దానిఁ గమిహితోత్సుకతన్. 280

క రెండవకరమునఁ గొనఁ గని, ఖండించితి దాని నేనుఁ గ గాశ్యపిఁబడ భూ
మండలపతి క్రమ్మఱఁ దన, కుండినసక్థిద్వయంబు గ నొసఁగెం గడిమిన్. 281

నేవానిద్రుంచితిని వడి, నావేళ నృపాలుఁ డెలమి గ నాత్మశిరంబుఁ
దావిరి నిడఁ గని యొడయని, భావస్ఫుటవృత్తిఁ జూచి గ పరమప్రీతిన్ 282

మఱి కురుపతికి వరంబు లిచ్చుట.

సీ. పలికితి వానితోఁ గ బార్థివ! భవదీయసాహసంబున కేను గ సమ్మతించి
వరదుఁడ నైతిని గ వరము గోరు మటన్న విని కురుపతిపల్కె గ వేడ్క నెట్టి
వసుధ నాచే దున్నఁబడె నట్టిఁ తా వెల్ల వధికధర్మక్షేత్ర గ మగుచు నెపుడు
చచ్చినవారికి గ స్వాతులఁ జనులకుఁ బుణ్యప్రదంబు నై గ పొసఁగు టొప్పు
ఆ స్నానదానజపోగ్రజపోధరవాసాదు, లితరకార్యవితతు గ లెల్ల నిందు
నధికయంబు లగుచు గ హవణింపఁగా నగుఁ, బరమధర్మశీల! గ భర్మచేల! 283

తా శౌరి! శంకరనిర్జరాన్వితుఁడ వై గ సంప్రీతిమై నీవు నా
పేర జెన్నలరారు నీస్థలమున గ నిఖ్యాతితో నుండుచుం
చారాజేంద్రుఁడు భక్తిమీఱ ననఁగ నాలించి భూపాలునిఁ
గారుణ్యంబునఁ జూచి పల్కితిని నేఁ గమ్రోక్తు లొప్పారఁగన్ 284

ఉత్సాహ ధీర! నీవు వలచినట్టి గ దివ్యవరముల స్తుతం
బారుచుండ నీకు నిడితి గ నధికవరము లొసఁగెఁగ

సారదేహి వగుము మరల నీ సమయునట్టివేళలో
జేరఁగలవు దీప్తి నన్ను నీ సిద్ధసాధ్యు లెన్నఁగన్ 285

ఆ మానవేశ! చంద్రుఁడీ సీసపద్యాల్ వెలయు జగములందు నీ వితరరితి
సోమయాజి వగుచు నీమంబుతో వేయు, క్రతువరములఁజేయఁగలవు నీవు

వ నారదా! పురుషోత్తముఁ డిట్లు వరమ్ము లొసగి కురుక్షేత్రముఁ బాలించుటకై చంద్రనాముఁ డగుయతుని జక్రినాథుఁ డగువాసుకిని, శంకుకర్ణుఁ డనువిద్యాధరుని, నసురేశుఁ డగుసుకేశుని, నజావనుఁ డనురాజునుఁ బావకదేవుని నిచ్చెఁ; దదాజ్ఞఁ బూని వారరుదెంచి కురుజాంగలమ్ముఁ బాలించుచుండిరి తదనుచరులును శరచాపధరులును బలశాలు రగునెనిమిదివేలవీరు లతిదురితముల నెపుడు నివారించుచుండుఁడు దానినడుమఁ బెక్కుపుణ్యములతోఁ గూడి నదియుఁ బాపహరయు మంగళప్రదం బగుపృథూదకంబు కలదు పృథూదక జనిత క్షేమ జలాశ్వ యగుచుఁ దూర్పుముఖముగఁ బాఱు నొకపుణ్యనది కలదు ధౌలుత మహాభుజుఁ డగునలువచే సకలభూతగణములలో నీనది సృష్టింపఁ బడియె దానఁ జరాచరస్థమహోగ్రవీరులంద ఱిందుఁ గ్రుంకఁ బ్రయత్నింతురు సృష్ట్యాదియందుఁ బృథ్వ్యాపస్తేజోవాయ్వంబరపృథూదకములు సకలసాగరములు గొప్పసరస్సులు నిరంతరజలప్రవాహపూర్ణము లగునదు లిట జతుర్ముఖనిర్మితంబులయ్యె వానియందలి నీరితి పుణ్యదంబై యుండు నాక్షేత్రము దేవసరణియై వెలయుచుండు సరస్వతీదృషద్వతులకు నడుమనుండుచోటు కురుజాంగల మని వాసిఁ గాంచె 287

నీ అట్టి కురుక్షేత్రమందు నాసీనుఁడై రాజిల్లువాఁడు పురాణనుండు
ఘనతపస్వియు మునిగణగణ్యుఁడౌ రోమహర్షణుఁ గనుగొని నీ యమరతుల్యులగుబుధసత్తము లాడిరి మునినాథ! రమ్యకాసారతీర్థప్రమాణములను దేవమహత్త్వములను శ్రీవామనదేవునిచరితంబుఁ జేటపడఁగఁ

ఆ బలుకు మనుచు నిట్లు నీ భాషింప విని యతఁడపుడు వారిమాట లాలకించి
కరయుగంబు మోడ్చి నీ కరమర్థితో మ్రొక్కి పలికె బుధులఁ జూచి నీ భక్తి వెలయ 288

— రోమహర్షణుఁడు మునులకు సరోమహత్త్వము వెలుపట —

క మునులారా! తొలుతఁ గమలా, సనుఁ డగుబ్రహ్మను సరోజసంభవనాపతియై
వనమాలిని, శ్రీకంఠుని, వినుతించి వచింతు వినుఁడు నీ విస్పష్టభక్తిన్. 289

ఆ అమలతీర్థరాజ నీ మగుబ్రహ్మసరసిని, నాడితను విభుద్ధుఁ డైనరంతకుండు మేటికాంతిఁ గూడినవాఁ డైన్ల్గు, మొగము లొనరి చాలనొగసు కలిగి,

క. వెలసెడి కాసారంబును, విలసితముగఁ జేసె ననుచు ధీబుధాధ్యుండౌ
జలజాసనుండు నతిముదఁ, బలికెను మోదంబు వెలయఁ బ్రథమమునందున్

వ ఋషివరులారా! కలి ద్వాపరమధ్యమందు మహత్తుఁ డగువ్యాసమునిప్రవరుఁడు కొలఁకులకొలఁతను, విశ్వేశ్వరున్ని హితము లగుహస్తినాపురవరస్సులను, నిరంతరజలప్రవాహ యగునద్యాజకర్గవిధమును, వామనుచరితంబును నాకుం జెప్పెఁ బుణ్యకరము లగువాని నేను మీకుఁ బలికెద నాలకింపనగు దేవవరుఁ డగు విశ్వేశ్వరునివలనఁ బొవని యగుసరస్వతీనదియు, నఁతట నర్థయోజనపరిమితిగల కాసారంబు సన్నిహితమూయొ నని చెప్పియుంటి, నట్టి సరసికి ఋషులకుఁ దెంచి ముక్తిగోరి దాని సేవించుచుందురు కొందఱు స్వర్గసులకాములై భజించుచుందురు 292

తే. మృష్టికాముఁడు దొమ్మగియొ ధీశ్రీసరస్వతీశ్వరుం డీపరస్సునుఁ బృథులభక్తి
నమర సేవించె స్థితికాము డగుచు విష్ణుఁ డెలమి హరిరూపుఁడై దీనిఁ గొలిచెఁ బెర్మి 293

సీ. సేవ్యతీర్థంబు నై చెలఁగుబ్రహ్మధ్యమునదొల్లి శంఖిండు మొనసి మునిఁగి
దివ్యప్రభావుఁడై దీప్తితో స్థాణుత్వమునుజెందె నిఁ బ్రహ్మ ముందు వేది
యగుచుండు దానికి నావల రామహ్రదం బుండుఁ జిమ్మట ధరణివిభుఁడు
నగుకురునాథుండు యత్నంబుతో దున్నిపట్టి కురుక్షేత్ర మమరు ననుచుఁ
ఆ. గడఁగి పలుకఁబడెనుఁ గమనీయరంతుకా, రంతుకంబులకును రహిఁ శమంత
పంచకమునినుండి భాసిల్లు రామహ్రా, దంబునకును నడుమ ధరణి మిగుల,
వ క్రాలునీకురుక్షేత్రశమంతపంచకము బ్రహ్మోత్తరవేది యని వక్కాణింపఁబడె ననిపలికిన సంతసించి 295

క. మునివరులు రోమహర్షణుఁ, గని పలికిరి మానినాథ కర్కుటపతియై
తనరెడుబలిదైత్యుఁడు శ, క్రునిరాజ్యము నెటుల గ్రహించెఁరూఢిగఁ జెపుమా!

తే. వామనోత్పత్తి దత్పరిభావములఁ జెప్పు మనుచుఁ బ్రార్థింప విని రోమహర్షణుండు
ఋషులతో ననె మునులార! ప్రీతు లగుచు నిర్మలస్వాంతములఁ గొప్పి నియతితోడ 297

అనువర్తవంశక్రమము.

క. ఘనుఁ డైనవామనేశుని, జననముఁ దచ్చక్తిసంగతులను దు
ర్జనదనుజాన్వయరీతిని, వినిపించెద నేను మీకు వినుఁ డీవేళన్ 298

క. బలిదైత్యుం డేలుమున, నిలఁబుట్టినొ పూర్వమందుఁ బృథుశక్తిని ర
క్తుకులమున హిరణ్యకశిపుం, డలరెనుఁ దొలిపురుషుఁ డగుచు నసురేశ్వరుఁడై

క. వానికిఁ బ్రహ్లాదుఁ డను, సూనుం డుదయించె నట్టిసురవైరికి బ
ల్జానుగఁ బుట్టె విరోచన, దానవుఁ డాత్మజుఁడు నగుచు ధారణిమీఁదన్

సీ. అవిరోచనునకు నాత్మజుఁడై బలి జన్మించి పెంపొంది సారసాక్షు
చేత హిరణ్యకశిపుఁడు హతుండైనఁ దత్కాలమున దేవతలఁ దమమి
సకలచరాచరసహితమౌ త్రిలోక్యరాజ్యంబుఁ జేయుచు గహియించె
నసురులు క్రతయజ్ఞు లై లిరి బలీశ్వరమయశంబ నసుగమహితనిజయ

ఆ. మున సమస్తజగంబులు పూగ్వదేవ
వశములై వెల్లి నామాడ్కి బరఁగె మిగుల
నఖలదిశ లెల్ల శుద్ధంబు లగుచు నెప్పుడు
దర్శకర్శంబు లేపారె దైర్ప్య మగుచు. 301

ఆ. సంప్రవృత్తమగుచు జాల నంతట వెల్లి, నితఁడె బటిమదైత్యనితతిపథము
శంబరాదిదైత్యసత్తమ గ్రక్తితో, నయవసంస్థ డగుచు నర్కుఁ డలరె 302

క దనుజావనమై గగనము, తనరెఁ గుఁబంబు లగుచు దశదిశ లమరెఁ
కనఁబడె వేదము లధ్వర, ఘనశోభను నింట మిగులఁ గ్రాలఁ జూపెన్ 303

క పిమ్మటఁ బ్రకృతిస్థితితోఁ, బమ్మినలోకంబు సస్యవర్తాయుతమై
సమ్మతి నొప్పెను ధర్మము, నెమ్మి జనింపంగఁ బాపనిహతియుఁ బొ లఁగెన్ 304

ఉ ధర్మము నాల్గుపాదములఁ దద్దయు నొప్పెనుఁ జూడఁగా నస
ద్ధర్మము పాదమాత్రమయి సారొక్కిన సాఁగె నిజాశ్రమస్థు లై
నిర్మలచిత్తము ల్గలిగి నిత్యము సోచితధర్మవృత్తినిం
చేర్మి వహింప బాసిలిరి హృద్ధ్వని మానసులెల్ల దీప్తితోన్ 305

చ బలితతిజేశ్వరుం డ్రుడు భాసురదానవరాజ్యమందుఁ గాఁ
జెలువము మీఱి నిర్జరుల చేఁ నభిషిక్తుఁడు నయ్యె, రక్కసుల్
విలసితభావు లై చెలఁగి విస్తృతశబ్దము భూనభోంతర
స్థలముల నిండఁ జేయుచును ధైర్యముతోఁ జెలఁ జేఁగ నంతటన్ 306

శ్రీ శ్రీ బలిం జేయుట.

క కమలాంతరసమకాంతి యుఁ, గమలోద్యత్కారయుఁ గమలకలితయు దివ్య
శ్రీవిమలాంతరంగయును నగు, కమలబలిం జేరి పలికెఁ గమ్రోక్తులతోన్. 307

చ విలసితవీర్య! భూరిబల! వీర! మహాసురరాజ! యాజిఁ ద్వ
ద్బలభితుఁ డై శచీవిభుఁడు పాతేన నీదగు నవ్యసత్వముఁ
లిఁ గని సంతసించి జయలక్ష్మీయుక్తుఁడ వైననిన్ను నే
వలచి వసింపవచ్చితిని భాసురభావనిరూఢి నిత్తఱిన్ 308

క వినుతహిరణ్యకశిపుకుల, మునఁ బుట్టిన నీకు నిట్టి పూర్ణజయశ్రీ

భువరాజ్యయుక్తకార్యమునఁ, గనఁ బిత్రమై యించుచూడఁ గర్బురసింహా! 309

వ దానవేంద్రా, నీవు శాశ్వత మగుత్రైలోక్యరాజ్యమును జెంది దైత్యనాథుఁ డగుయుష్మత్పితామహునిఁ బ్రతిష్ఠాధికునిఁగఁ జేసితి వని భాషించుచు నఖిల దేవమనోరమయు సేవింపఁదగినదియు నగునాకలుములజవ రాలు సురవైరిడ్యుఁ డగుబలిచక్రవర్తినిఁ జెంది నంతటఁ గీర్తిప్రభాద్యుతిహ్రీ శక్తిబుద్ధిమహామతిశ్రుతివిద్యాస్మృతిశాంతిపుష్టిక్రియాది సకల దేవీకదంబము మంజునృత్యగీతవిశారద లగువేల్పు వెల్లాటకత్తెలు త్రిభువనరాజ్య మేలుచు సంపూర్ణైశ్వర్యయుక్తుఁడును బ్రహ్మాదియు నగుబలిదానవేంద్రునిఁ బొం

యుండి రని పలికిన విని మునులు రోమహర్షణున కిట్లనిరి 310

క లలితతపోవిభవాఢ్యా! బలినిర్జితు లగుచు విబుధవరు లేక్రియచేఁ
మెలఁగిరో తదవస్థాస్థితి, బలుకుము వినఁ గుతుక మొదవె భావములందున్

క దేవాధిదేవుఁ డజరుఁడు, భావాతీతుండు నైన పరమాత్ము డిలం
బావనవామనరూపము, నేవిధమునఁ దాల్చెఁ దొల్లి హితమతిఁ బ్రమా!

క అని ప్రార్థించిన మునివరు, డనె నోమునులార! వినుఁడు హర్షముతోఁ ద
ద్దనుజేశలబ్ధమై త్రిభు, వనరాజ్యము వెలయఁ జూచి వారనిభీతిన్ 313

ఇంద్రాదు లదితికశ్యపులకడ కరుగుట

చ సురపతిమేరుగోత్రమున సుందరమై విలసిల్లుతల్లిమం
దిరమునుఁ జేరఁబోయి కడుదీనుఁడు నై జనయిత్రిఁ జేరి సు
స్థిరమతి మ్రొక్కి నాఁటిసునిశ్చేత వినిర్జితులైరి సర్వని
ర్జరు లని పల్కఁగా నతి శకునితో ననె నంతఁ జిర్మితై 314

క లేనయు, విరోచనసుతుఁ డై, పొనరెడిబలిదైత్యనిభుఁ డు పోగున మీచే
దునుమ నశక్తుం డనిఁ జదు, పును మానినిఁ గేశవుండు పొరిఁ దానొకఁడై

ఆ దేవనాథ! నీకు దితిజేంద్రు గెలువంగ, శక్యమగునె వేగ చని మసీమి
యైనకశ్యపునకు నభవంచెనముచేసి, వినయమొప్ప నిలిచి వేఁడవలయు 316

మాలినీ ఆనఘభోజనాయకుఁ డై బలి నాజిని మీరు పరాజితు లై
దీనత నుండినపట్టున నీయంతయుఁ దెల్పుచు నాసుఁ జేక్రియతో
హీనపరాక్రముఁ డౌనని భక్తిని నేర్పుఁ గోరుమన స్వని వే
యానతి శక్రుఁడు పిమ్మటఁ గశ్యపు నంతికి మొందెను గార్యరతిన్. 317

వ మునులారా! క్రతుభుజులు చని యట సురీచిపుత్రుఁడును, దేవగురుఁడును, శ్రేష్ఠుఁడును, బ్రహ్మతేజోవిలసితుఁడును, దీప్తతపోనిధియును, భృగ్వాద్యగ్ర దేవుఁడును, స్థితానలశిఖోపముఁడును, దొలివాఁడును, గృష్ణాజినవస్త్రుండును, వల్కలాజినపరివృతుండును, ద్యుతిమంతుఁడును, భృతగంధపురస్కృతాగ్నిసన్ని

భుఁడును, స్వాధ్యాయపరుఁడును, దేవావహానలుండును, బ్రహ్మవాదియుఁ
బ్రకటితతత్త్వప్రభావోగ్రుఁడును, సకలచరాచరగురుఁడును,సర్వజగత్సృష్టి
కర్తయు నాత్మభావవిశేషమునఁ దృతీయప్రజాపతియు, జనకుఁ డిగుకశ్యపుని
సందర్శించి పిదప నాదిత్యాదిదేవోత్తమ లాపుణ్యగణ్యునికిఁ బ్రస్కరించి నిటల
తటఘటితాంజలిపుటులై వినుతించి దైన్యంబున ని ట్లనిరి 318

తే॥ జనక! బలశాలియగు బలిశక్రునలన
ననిన జేయుఁడు నై యొప్పె నట్లుకాన
నమరు లగుమాకుఁ బ్రీతిని మైనశుభము
గడిమి నొనగూర్చుఁగాసగుఁ గరుణతోడ 319

చ॥ అని యిటు దీనభావముల నాడెడుపుత్రులభాషణంబులఁ
విని గుణయుక్తనిర్గుణాధిపుఁడు విశ్వతతత్త్వుఁడు నైనకశ్యపుం
డనె సురలార! మీరు చనుఁ డన్యలోకగమనంబునందు బు
ద్ధినిఁ దమిఁ జేయుఁ, డానలువ దివ్యవతిం దనరారి పిమ్మటన్ 320

క॥ బలి దానవుని జయింపఁ, గలిగిన తెఱఁగును విశేషకారుణ్యము మో
బలుకఁగలండు నయంబున, నిలసిల్లెడు మీకు నిపుడు విపులోత్కంఠన్.

కశ్యపాదులు బ్రహ్మసదనమున కేగుట.

సీ॥ శక్ర! బ్రహ్మకుఁ బరాభవయముఁ జెప్పుటకు నై సమకట్టితిమి కానఁసరవి నలువ
యిల్లుచేరుద మని హితమతిఁ బలికిన విమ్మట నాదిత్యవితతితోడఁ
గలిసి నిర్జరవరు లక్షశ్వపాశ్రమమున కరిగి సంప్రస్తుతులగుచుఁ గదలి
సుమనోబలంబు లై శోభిల్లి కామగములు యథార్థంబుగఁ జొనసి యాన
ఆ॥ ముల ముహూర్తమాత్రమునను బితామహు
భువనమునకుఁ బోయి ముదితు లగుచు
నహితమానిసేవ్యమానచూ తద్దివ్య
చిత్రమందిరంబుఁ జేరి పిదప 322

క॥ వినుతతపోరాశియు నై, ఘనుఁడై నాశంబులేక క్రాలెడు నలువన్
గనుఁగొనెడిదోక్క మనముల, జనియింపఁ దలఁచుఁ జనని యట మిగులన్.

తే॥ పట్టదోద్దీప్తమధురమై చతురసాము
వేదపాఠకరవముల వెలసి శత్రు
విదళనము మంగళంబు నై వెలయు నలువ
సభనుఁ గని నాకవాసులు సంతసించి 324

క॥ క్రమవరపాదాక్షరముల, విమలస్థితి బలుకఁబడిన వినుతశ్రుతులన్
సమధికపృథుసత్క్రియలం, దమరులు విని మరల మోద మలరుచు నుండన్.

సీ అయిడు యాగవిద్యావేదములఁ బదక్రమముల నెఱిఁగినఘనసుపర్వ
వు లుత్తమక్రమపదయుతాహరసహితోక్తుల నతిశుచి నొప్పుచుండు
వేదభాగంబుల విమలమునీశ్వరస్వరనాదితంబును స్తుతంబు
సంస్తవశిష్టుల సర్వవిద్యలనెల్ల దవిరి నందస్సులఁ దెలిసినట్టి
తే. పూర్ణలోకాయతికసత్త్రములు చెలంగి
హర్షమునఁ బల్కుమాటల నాదరమున
గర్ణపాత్రంబుగా విని కాంక్షమీఱి
నక్కడక్కడి నిన్న పెంపారుచుండ 326

చ అమరి సుసంశితవ్రతులు నై జపహోమపరత్తచిత్తులై
క్రమమున నున్ననూనులనుఁ గాంచి తదీయవిభాంతరంబునం
దమలవయోజపీఠమయి హార్దమున న్వసియించి సర్వలో
కములకుఁ దాలయై నలువ క్రాలుచు నుండె నగణ్యకాంతితోన్ 327

వ అట నమరమాయ యగువిద్యయుఁ బ్రజాపతులును, ఋజమ్యు లగుదక్షవరు
ణాదులుఁ, బులహావరీచిభృగ్వత్రివసిష్ఠగౌతమనారదాగమనులునుఁ, బృథ
వ్యాప స్తేజోవాయ్వాకాశములును, శబ్దస్పర్శరసరూపగంధములుఁ, బ్రకృత్య
వికారకారణమహాదహంకారములును, సాంగోపాంగము లగునాలుగువేద
ములుఁ, దపోలోకతపులును, షణ్మృత్యువులును, ధర్మార్థకామక్రోధమోదము
లును, రవిచంద్రకుజబుధగురుశుక్రశనిరాహుసంవర్తగ్రహంబులు మరుద్గణం
బులు విశ్వకర్మయు దినరాత్రులును, వసుపట్టంబును, నక్షత్రమాసపక్షములు,
భక్తితోఁ జరాచరగురుఁడును, శ్రీమంతుఁడును వన్నియఁడు నగుబ్రహ్మనుఁ
గొలుచుండఁ నపుడు కశ్యపుఁడునుఁ దత్తనయుఁడు ధార్మికోత్తముఁ డగు
నక్రూరుఁడును, దేవతలును సకలవాఙ్మయుల నొసఁగుచు మిగుల శ్రేష్ఠం బయి
నదియు, సర్వతేజోవిరాజితమైనదియు, బ్రహ్మర్షిసమన్వితమైనదియు, భాస్వశ్రీ
సేవితమైనదియు సచింత్యమైనదియు నపగతశ్రమకలదియు నగుచతుర్ముఖసభనుఁ
దత్సభామధ్యపరమాసనస్థుఁడు సర్వాతీతుఁడు నగువిరించినిఁ గని యవుడు 328

క పరమర్షి యయుతులు నై, శిరసులతో వందనములుఁ జేసి యజుని
చ్చరణము లనియతి నందఁ, గరమర్థి స్పృశించి విగతకల్మష లగుచున్. 329

తే వెలసి కశ్యపుఁడోఁగాడి విపులభక్తి, వచ్చియున్నట్టి సర్వదేవతలఁ జూచి
భూతలేజుండు నిర్జరపుంగవేంద్రు, డగుశతానందుఁ డనెఁ గృపయలితోడ.

బ్రహ్మ శ్వేతద్వీపమందు హరిఁజూచి తపంబొనర్చుఁ డని కశ్యపాదులకుఁ జెప్పుట

తే తివిరి నామాట వినఁడగు విశ్వపతిని
దానవోత్తముఁ డగుబలిఁ దాఁకి యెవఁడు

సమరమునఁ గెల్వ నేర్చెదుఁ / జక్రివలనఁ
గాఁగలదు మీకు సర్వమా / కాంక్షితంబు 331

క. ఆవిశ్వకర్తుఁడు గతి కా, డావిబుధారులకు నాకు / నతఁడే గతియా
దేవతలకు నతఁ డధిపుఁడు, భావింపఁగ లోకములకుఁ / బ్రభుఁ డగుచుండున్. 332

క. ఏశౌరి జీవలోకా, ధీశుం డయి విశ్వరూప / మిపిత మగుచుఁ
నాశ మెఱుఁగక విభావ్యుఁడు, నై శాశ్వతుఁ / డగుచు నెప్పు డలరుం జూడన్. 333

చ ఎవఁడు సమస్తలోకము ల / కీశ్వరుఁ డెవ్వఁడు ధర్మసత్యరూ
పవహుఁ డపూర్వజుం డనుచు / బాగుఁగ నెవ్వనిఁ బల్కఁ గార్యులా
భవహారుఁ గన్గొనన్విబుధ / వర్యులు శక్తులె యెవ్వఁడోపు మా
ధవుఁడగుచక్రిసా దెలియ / ధాత్రిని నిర్జరులార! యూరకున్ 334

ఉ. నాకపురస్థులైనమిము / నన్నును సర్వము వేడ్కఁ జూచువా
డాకమలేక్షణుండు జగ / దాఖ్యునిసత్కృపలోడనట్లతి
మీకిపు డేనుఁ జెప్పెదను / మించినభక్తిచెలంగుచుండఁగా
నాకధనాలకింపనసు / నాత్మల శ్రద్ధ యనూనమైతగన్ 335

సీ. ముక్కంటిచెవిదెస / మొనసినచాలసంద్రంబున కుత్తరతటమునందుఁ
గశ్యపుఁడుయజ్ఞ / కలితుఁడై దుశ్చరణపము శ్రీహరిఁ / జూర్చికాల్మి జేయ
నగునట్లు మీరు నిష్టార్థులై యుండిన నఘగతకల్మ / షధికసత్య
మభ్రగంభీరర / వాన్వితశుభయుద మనిశకల్యాణము / నమలపుష్ట

తే. వర్ణయుక్తంబు నోపరి / బ్రహ్మయొగి
గణ్యభాషణమునువినఁ / గలరు పిదప
విశ్వకరుఁ డవ్యయుండును / విబుధవంద్యుఁ
డైనహరి తుష్టిలోఁగను / నడరు నిజము 336

ఉ క్రమ్మఱఁ దదర్థకాంగమయి / క్రాలెడియోగవిసర్జనంబునం
దమ్మహనీయమూ ర్తి జగ / దాకృతిపీర్య మమోఘమైన నై
క్రమ్మునతండు వెండి సుర / గణ్యునిఁ గశ్యపుఁ జేరఁగోరి తా
నిమ్ముల మెచ్చి వచ్చి వర / మిచ్చును వేడ్క చెలంగ నయ్యెడ 337

క సురలార! శౌరివలనన్, వరముఁ గొని పిదప మీరు / బంధురభక్తిన్
వరదుని నెన్నుచు నాకిఁ, బరుదేరం దగును భద్ర / ములరార నాగిన్. 338

క. అదితియుఁ గశ్యపుఁ డాయిడ,ముదితుఁడు ధీమంతుఁ డైన / మురహరుదివ్య
త్వకముల కెరఁగి వరంబును, బడిలంబుగఁ గొనుచు వెండి / పరుఁగని భక్తిన్.

తే. వడ్డుకైశ్వర్యముల నొప్పి / చాల వెల్లు, సీవు మాకాత్మజుండవై / నెగడునట్లు
వరమొసఁగి మమ్ము బాలింపు / భక్తలోల,వినుతగుణజాల! కాంచన/విమలచేల

చ అని గురుభక్తిఁ బల్కి వారి నా హర్షితుఁడై యటులొ నటించు వా
రిని. గని పల్కఁగాఁగలఁడు నా ప్రీతిని మీరవు డట్లుచేయుఁడం
చని వినుతింప నాఁ గరుణ నంతట నట్లొనరించువాఁడనే
ననిచయ మీకుఁ జెప్పఁగలఁ డాయెడ లోకవిభుండు ప్రీతితో. 341

క నాకేకులారా! యిటులా, నైకుంఠనివలన మీరు వరసంసిద్ధిం
జేకొని కృతకృత్యులు నై,ప్రాకటకుచిఁ జేరుఁ డాత్మభవనంబులకున్ 342

క అని బ్రహ్మపలుకి న ట్లొ, నని పల్కి సురౌఘమెల్ల నా యెడభక్తిం
బనజాసనునకు వలఁగొని, వినుతులు గావించి మించి నా వేడుకఁ బూరన్ 343

లే సత్యవాక్యుఁడు సద్గుణసహితుఁ డైన,బ్రహ్మలికినరీతి జేవతలు పుణ్యా,
కరనదీనర్మదానగణ్యశిఖరి, జలధియుతెఱంగునేని దాటి నా సత్వరమున. 344

క భూతాధివాసవాసము, నై తనరెడిదుగ్ధసాగరాంతస్థం బౌ
శ్వేతద్వీపముఁ జేరి, చేతోమోదంబుతోడ నా శ్రీవారిఁ గొలువన్. 345

వ పిమ్మటఁ గశ్యపుఁ గలిసి వేలుపు లటఁ జటులతరభీషణం బఖిలసత్వగహితంబ
భాస్కరంబ మరాదరం బధికాంధకారబంధురవ్యాప్తాశాభాగాంతరం బగున
మృతస్థానంబుఁ గని రత్తఱి 346

కశ్యపాదిసురులు హరింగూర్చి కవనముఁ జేయుట.

సీ బ్రహ్మవిదుండు నై భాసిల్లు కశ్యపబ్రహ్మధీమంతుడు వాసుదేవుఁ
డమరేశ్వరుండు నా నారాయణుండు సహస్రనేత్రుఁడు దేవుఁడు నిర్మలుండు
భూతియోగస్వరూపుఁడు నైనహరిఁ గూర్చి తదనుగ్రహార్థమై దశశతాబ్ద
వర్షప్రమాణమా వ్రతమును శ్రద్ధతో స్థానవీరాసన సత్యమాన
ఆ సనవిలన బ్రహ్మ చర్యంబుతో దీక్షఁ, బూని చేయఁగడఁగె భూర్ణభక్తి
నఖలదేవవర్యు లటఁ దపోయోగాధి, నిష్ఠవలన మిగుల నెగడి రంత 347

క. ఘనుఁ డైనకశ్యపుం డట, వనజోదరు నాత్మ నిలిపి వారనిభక్తిం
వినుతామ్నాయోక్తస్తవ, మున నొగడఁ దొడంగె భక్తి మొనయుచునుండన్.

వ. అని పులస్త్యుఁడు సంభాషింప నాలించి నారదుఁడు కశ్యపకృతవేదస్తవంబు
నుడువు మనుటయు. 349

ఉ. రంగదభంగసారయుతరాజసభంగ, మహర్షివేటికో
త్తుంగతమఃపతంగ, సుకృతోపవనంగ, పవిత్రకీరస
త్సంగ, కృపాంతరంగ, భవసంచయదుర్గరఘోరకూపమా
తంగ, మునీంద్రచిత్తవరహారామరసోజ్జ్వలభృంగ, రఘువా! 350

క శ్రీరత్నహోమమందిర, నీదాసత్యప్రచార, నీదీనోద్ధారా,
కారుణ్యాకర, ధర్మా, ధారా, సద్గుణవిశాల నీదశరథబాలా 351

తరల పరమకాంచనరత్ననిర్మలభావిరాజితభూషణా!
సరసిజేక్షణ ధర్మధారణ సత్యసంగతభాషణా!
వరశరాసనబాణసంతత భక్తపాలనకారణా!
ధరణిజారమణాసురౌఘవిదారణా! సుగరక్షణా! 352


గద్య. ఇది శ్రీరామకరుణాసమాసాదితకవితాప్రాభవ, హరితసకులాన్వయప్రభవ, రామ వర్ధులవంశేదుగ్ధసాగరసుధాకర, కొండయకుమార, బుధజనవిధేయ కొండయనామధేయప్రణీతం బగు తెలుఁగువామనమహాపురాణమందుఁ దృతీయ స్కంధము

శ్రీరస్తు

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రాయనమః.

తెలుఁగు వామనపురాణము

చతుర్థస్కంధము



కాకుత్స్థకులాబ్ధిసు
ధాకర! పితృవాక్యసంగతవనివా
శ్రీకర! జగదాధారా!
రాకాధీశాంశుశీల! శ్రీ రామనృపాలా! 1

కశ్యపుఁడు హరిని స్తుతించుట.

క అవధారు పులస్త్యముని, ప్రవరుఁడు నారదునితోడ శ్రీ భాషించెను నీ
వవహితుఁడ వగుచు వేద, స్తవమును వినుమనుచుఁ జెప్పెఁ దానూలోకనిధిన్

సీ ఏకశృంగవృషాకపీశ్వరవృషసముద్రాత్మయజ్ఞరుద్రపశుత్వహా
సురవృషసురుచిరసుందర బంధుర సర్వభూతేశ్వర శ్రీ చారుహార
భాస్వదనాదిసంభవ ధర్మ వైకుంఠ కపిల విశ్వక్సేన శ్రీ కలుషవారణ
ధ్రువ వృషావర్త భూధ్రువరగణాధీశ బహుయజ్ఞగతపాప శ్రీ పద్మనాభ.

ఆ పురుషవీరదమన శ్రీ పురుహూత పృశ్నిజ! లోభిరామ భూసురాధినాథ
ముండికేశ హంస శ్రీ మురహర భవహర, భర్మవాస సత్యభవనవాస! 3

వ ప్రణమనమశ్శబ్దపూర్వకవాసుదేవానంతమద్భనిధన,ధనంజయ,శుచిశ్రవోనిజజ
యసంతతామృతేశయ, సనాతన, త్రిసదన, తుషిత, మహాసత్వ, భూసురజ్యేష్ఠ,
పరశునామదానవహర, మహాదక్షిణ, మహానియమధర, నిత్యరూప, లోకస్థ
లిష్ఠ, ధర్మజ, గ్రజ, ధర్మనాభ, గభస్తీశ, వాసవేశ, చంద్రరథ, సూర్యవీర్య,
సుధాసాగరశయన, జన్మనాశన, గరుడవాహన, మాంపాలయ అనియు 4

ఆ భాసురాంగ సర్వశ్రీవందారుమందార, భవసహస్రశీర్షశ్రీపాదహస్త
లసనదివ్యభవనశ్రీలక్ష్మినోంబుజ, భాస్వత్ప్రమేయశ్రీభక్తగేయ 5

క. పురుషోత్తమ గురుసత్తమ, పరమమహాపురుషవేష శ్రీ పావనభాషా
మురహర పరమదయాకర, సురుచిరతేజోభిరామ శ్రీ సుందరధామా. 6

క విశ్వేశ్వర నినుఁ బ్రాజ్ఞులు, విశ్వం బని పలుకుచుంద్రు శ్రీ విస్తృతభక్తిన్

విశ్వజ్ఞ విశ్వభావన, శాశ్వత భవాంభోనిధాత! సత్యసమేతా! 7

సీ అనఘ! నీవు వషట్కారవై యుండు వజ్ర్యయాగంబుల నిను వషట్కార మనిరి
శతసహస్రకథారతసపాతుఁ డద్యు నటించుఁదలఁతురు మదిమహాతత్త్వవిదులు
భూవంద్యభృగుపుత్ర! భూనాథ భవమిత్ర సద్బ్రహ్మశయ వేద! సరణివేద్య
పుణ్యావతారాంబరపుష్కరంబులు నీవె గురుశిష్యులును నీవె! గుణము నీవె
తే. జలధికాననపర్వతస్వర్గమేరు
నాకపాతాళములు నీవె! నయవిశేష
శమతపోదానములు నీవె! సామవేద
చరమములు నీవె ని న్నెంచ! శక్య మౌనె 8

క. హోతవు పోతవు హంతవు, నేతవు మంతవు సమస్తనిపుణుండవు ని
ష్పాతకుఁడవు నీవే సా, కాతరభయభంగ, భక్తగణసత్సంగా! 9

క యజ్ఞకర హోమకారణ, యజ్ఞేశ్వర యజ్ఞరూప! యజ్ఞాధీశా
యజ్ఞవంత యజ్ఞఫలదా, యజ్ఞాంగమహానుభావ! యజ్ఞనిధానా! 10

తే. ఋగ్భిభావాభిరామత! నెసఁగి మిగుల
భవ్యుఁడవు నై ప్రకాశించువాఁడ వైతి
విజ్యయును సృక్కుభాండంబు! నీవ ఋక్కు
సమిధలును మేథయును నీవ! స్వామివీవ 11

క సతతము సమస్తమునకుం, బలివై గతివై చెలంగి! వర్తింతువు స
న్మతి శక్తియుతుఁడ వయి భూ, పలివై తనరారు దివు! పావనమూర్తి! 12

క. హోమము సమధికభోగ, త్యాగంబులు మోక్షమీవె! ధాత్రంశముతో
రాగమున లోకసమితిని, బాగుగ సృష్టించు చున్నవాఁడవు శౌరి! 13

క. నిశలుఁ దారాగణములు, పశు, తృణ, జల, కాష్ఠ, దీర్ఘపాషాణంబుల్
పశుపాల, చంద్ర, దీక్షిత, శశిధర, దక్షిణలు నీవె! సౌజన్యనిధీ. 14

వ. దేవా! నీవు విశ్వకరుఁడవు హిరణ్యగర్భుఁడవు, నారాయణుండవు, ప్రథమవ
ర్ష్ణుండవు, రవితేజుఁడవు, మహాపురుషుఁడవుఁ, బురుషోత్తముఁడవు, నిరంజనుఁడ
వాదిదేవుఁడవు, భూక్రముఁడవు, త్రివిక్రముఁడవుఁ, బ్రభాకరుఁడవు, శంకరు
డవు, సోద్ధివుఁడవు, భూతాధిమహాభూతుఁడవు, విశ్వభూతుఁడవు, విశ్వరూ
కుఁడవు, నిత్యోర్ధ్వకర్తుఁడవు, నివస్పతివి, వాచస్పతివి, ఘృతరుచివి, బహు
కర్మవంతుఁడవు కావే! పరార్ధవరకరా, దామోదరా, సంసారభారహరా! నామొ
రాలించి పాలింపు మని వెండియు 15

తే యాజకులు యజ్ఞములలో నసాగమోక్త
రీతి నాల్గింట నాల్గింట! రెంట మతియు

నైదిటను రెంట నినుఁ బిల్తు రట్టి నీకు
వందనము హోత్రైకూప విధ్వస్తపాప! 16

క. మునులార! యిట్లు బాడబ,ఘనుఁడుం బ్రహ్మాజుఁడు నైన కశ్యపుచేఁ బెం
పొనరఁగఁ బలుకం బడుఁ శ్రుతి, వినుతస్తుతి నాలకించి రవిపులాకాఁడున్ 17

క. శ్రీమద్దేవుఁడు ప్రభుఁ డగు, దామోదరుఁ డంత హర్షతత్పరుఁ డగుచుం
బ్రేమం బుట్టపదాఱున, ధామం బయు వెలయు మాటఁ దద్దయుఁ బలికెన్.18

ఆ. కశ్యపాదులార! కరమర్థి నేసుప్ర
సన్నబుద్ధి నైతి సకలశోభ
లమరు మీకు వరము నడుగుఁడీ యనుటయుఁ
గశ్యపుండు శౌరిఁ గని యిఁచె 19

సీ అమరశత్తమ! నిశ్చయంబుఁగ నందజి యందుఁ బ్రసన్నుఁడ వైతి వీవు
పురుహూతునకుఁగూడఁబుట్టినమేటితమ్ముఁడవు గోత్రజులకుఁముదముఁ గలిమిఁ
బలిమి నొసంగెడి వాఁడవు శ్రీమంతు డవు మహాభగవంతుఁ డవును నదితి
తనయుఁడ వగు మని తద్దయుఁ బ్రార్థింప వరఫలార్థినియు దేవతల్లి

ఆ యైన యదితి దాని నాత్మఁ గోరుచునుఁ బు
త్రార్థముగను వరము నడిగె దాస
హృదయకమలవాసు నిదయావిలాసుని
నధికభక్తి మిగుల నంత సురలు 20

క దామోదర! సర్వసుర, స్తోమతేజుంబొలుకు సుగుణాతత్వమైతి
స్వామివి త్రాతవు దాతవు, నై మద్గృహకుఁడ వగుచు నలరుము దేవా! 21

ఉ అని సకృష్టని వేడుచుండఁ గరుణాయుక్తాత్ముఁ డై మాధవుం
డనె నావేల్పులతోడ మీకు రిపులై హారోంగి యేపాటుపెం
పునవర్తింతురో వారు నాయెదుట సమ్మోదంబునొ నిల్తురే
కనఁగా నొక్కముహూర్తకాలమయినం గాంక్షించి యుద్ధంబునన్. 22

తే యజ్ఞభాగాగ్రభోజను లైనరాత్రి, చరులఁ బరిమార్చి పారమేష్యంబు నైన
కర్మమునఁ బితృలోకులఁ గవ్యవాహ్య, భాగకలితులఁ జేసెదఁ బ్రీతిమెఱయ. 23

క కావున నిర్జరులారా!, భావం బలరార మీరు వచ్చిన త్రోవ
నే వనుఁ బోనము నని శ్రీ, దేవుం డగుపట్టుఁ డాడఁ దివిరెదువేడ్కన్ 24

క భావంబు లలర విశ్వే, దేవులు కశ్యపుఁడు సకలదేవతలు మహా
దేవి యగుదేవమాతయు, దేవేశుం డైనవిష్ణుదేవునకుం దగన్. 25

ఉ. పూజయొనర్చి మ్రొక్కి సురపుంగవులంతటఁ దూర్పుదిక్కునన్
రాజిలునట్టి కశ్యపుని రమ్యమహాశ్రమభూమిఁ జేరి స

దూర్వాజలతాధ్యపుష్పఫలపుణ్యమునీశ్వరవేదనాదవి
ఖ్యాతమై ద్విజాలిరవబంధురమై తనరారి సొంపుతోన్ 25

తే వఱిలునట్టి కురుక్షేత్రవనముఁ జేరి, తదనంబున నదితినిఁ గడుమునందు
నిలుప నాదేవి ఘోరమై నెగడుతపము, జేసెఁ బదివేలయేడులు చిత్తశుద్ధి.

ఉ పిమ్మటఁ దదనం బదితిఁ జేరఁ జెలంగుచు సంతతోరుభ
ద్రమ్ము సమస్తకామఫలదమ్ము శోభిలఁ గృష్ణపూజకై
బమ్మినభక్తిఁ దెమ్మెరను భాసుఁగ స్రుంగుచు మానమూని ని
ర్మమ్మసురారికిఁ బెఱిచిపందడిఁజెందెడుదేవవారమున్. 28

క వినయతపోధన యగుచుఁ, దనరెడిసురమాత చూచి తతతపమపడి నా
తనయులు దుఃఖాంబుధిలో, మునిఁగిరి దైత్యార్తి లగుచు భూభాగమునన్.

తే వ్యర్థసుత నైతి నేనని యగచి భక్త
వత్సలుండు శరణ్యుండు వాసుదేవుఁ
డాదిమధ్యాంతరూపుండు హరియు దేవ
దైత్యమయుఁ డగుశ్రీజనానార్దనునిఁ దూర్చి. 30

—ఆదితి హరినిఁ బొగడుట.—

సీ. వినుతించె భక్తిని విశ్వేశ మంగళకర దివ్యమంగళ కలుషభంగ
పంకజదళనేత్ర భవాబ్ధితతిసూత్రపూర్ణలోకేశ్వర భూరిసార
రవికోటిసన్నిభ రాజీవనాభ పంకజభూతిసంభవాకమ్రభావ
పద్మాలయాధీశ భవనాశ సర్వేశ శాంత హృద్యాకరదాంతసుకర
తే చక్రధరసంతతాత్మసంజాతిసర్వ, దేవపద్మాదియుతకరదివ్యభర్మ
వసన కృతార్తిపరిహరపద్మధామ, నీకు మ్రొక్కెద సద్భక్తి నెగడుచుండ.

తే. ఆత్మవిజ్ఞాన సవనయోగాధ్యచింత్య, యోగధరనిర్గుణామలయోగసార
హార విశేషయశస్కరసురుచిరబ్ధ, సంభవాకార మ్రొక్కెద శ్రద్ధతోడ.32

ఉ ఏవిభుకుక్షియందు జగమెల్ల వసించె సమస్తలోకమే
దేవునిచేతఁ జూడఁబడి దీపితమై తనరారె నట్టిస
ద్భావుని స్థూలసూక్ష్మతను భాసితు శార్ఙ్గిని నామనంబులో
వావిరినిల్పి మ్రొక్కెద నవారితభక్తి చెలంగుచుండఁగన్. 33

చ. పురుషులు సర్వలోకములఁ బూనికిఁ గర్తొనుచుండి యేరమా
వరుఁ గనఁజాల రేవిభుఁడు పాళినిభూతవ్యాదంతరస్థుఁ డై
నరులకుఁ గానరానిభవనంబులఁ జూచునొ నిత్య ముట్టి శ్రీ
ధరునకు భక్తి మ్రొక్కెదనుఁ దద్దయు నామదియందు నిత్యమున్ 34

క. వలనొప్ప నెవఁడు వెలుపలి, వెలుఁగై కనఁబడక వెలుఁగువెలి వెలసి రుచిఁ,

విలసిల్లునట్టి హరికే, వలఁగొని ప్రార్థింతు మిగుల వాంఛా ప్తికి నై 35

ఉ ఏకారణమున దేనికి, నై కడువాటిల్లె నెవనియం దఖలం బౌ
లోకం బాలోకేశుఁ, బ్రాకటముఁగఁ దలఁచి మ్రొక్కి భావింతు మదిన్ 36

సీ ఆద్యప్రజాపతియయ్యె నెవ్వఁడు పితృవరపతి యయ్యె నెవ్వఁడు దేవ
పతి యయ్యె నెవ్వఁడు భావింప దత్కృష్ణదివ్యపరబ్రహ్మదేవునకును
పలుమరుఁ గావింతు బహువందనంబు లోవాఁడు ప్రవృత్తినివర్తనముల
పంక్తిచే సంతోషపరుఁడు నై స్వర్గాపవర్గఫలంబులఁ బాలి నిచ్చు

తే. సతత మట్టిగదాధరస్వామి కెలమి
వందనం బాచరించెద భక్తి నాత్మ
చింత్యుఁడై యెవ్వఁ డపుడె విశేషపాప
కోటులనుఁ బాపుచుండునో కూర్మతోడ 37

క పరిశుద్ధుఁడు పరముఁడు శ్రీ, కరుఁ డగునా బ్రహ్మమునకు గాఢాదృతిచేఁ
గరయుగము మోడ్చి వినుతిం,తు రహిం మన్ననమునందుఁదోఁచెదు పూన్కిన్.

తే అఖలవిశ్వాస్పదుం డజుఁ డవ్యయుండు
నగుచు నలరారు నేవిభుఁ డరసి జన్మ
మరణములఁ బొందకుందురో మగుడ నట్టి
హరికి నిల్యము మ్రొక్కెద నధికభక్తి 39

సీ సవనపూరుషుఁడు యజ్ఞస్థుఁడై యేవాఁడు శ్రేష్ఠాధ్వరముల యజింపఁబడునో
యజ్ఞేశ్వరుఁడు విష్ణుఁ డఖలేశ్వరుం డగు,నట్టిశ్రీహరికి మ్రోవారు సకల
విబుధసద్గతియు నై వెలసి యెవ్వఁడు వేదవిదులచే నామ్నాయవీథులందుఁ
బలుమరుఁ కీర్తింప బడి వాసిఁ గాంచునో వేదవేద్యుఁడు మహావిష్ణుఁ డాద్యుఁ

ఆ డబ్బపత్రనేత్రుఁ డగునాముఁ డరికిఁ, బ్రణతు లాచరించి ప్రస్తుతింతు
సకలభూతమయుఁడు సర్వేశ్వరుం డగు, చక్రి గొలుతు మిగుల సంతసమున.

ఆ ఎవనివలన విశ్వమెల్ల సంభవమయ్యె, విశ్వ మెవనిచేత వృద్ధి నొందె
నఖలవిశ్వ మెవనియందు లీనతఁజెందె, నట్టిహరికి నతుల నాచరింతు 41

వ బ్రహ్మాది స్తంబపర్యంత మగుచరాచర మేదేవునిచేత వ్యాప్తమయ్యెఁ బ్రకృతికి
రుఁడును; సమున్నద్ధుఁ డగునట్టియుపేంద్రునికి వందనంబు సంతతమే సర్వేశ్వ
రుఁడు త్రిమూర్త్యాత్మకుఁడై సకలమును భరించుచున్నవాఁడో మాయాజా
లుఁడు విశ్వమయుఁడు విశ్వపతియుఁ బ్రజాపతియు నగునావిష్ణునిఁగూర్చి నమ
స్కరించెద నని వెండియు 42

చ. అసురమయప్రమూర్తియగు రాత్రుఁడు కాక రవిస్వరూపుఁ డై
పాసఁగెడు నేపరాత్పరుఁడు భూరినిశోద్భవ మైనచీకటిం

గసి వెసఁ ద్రుంచునో సకలగణ్యుఁ డుపేంద్రుఁడు దుష్టఘోరరా
క్షసహారుఁ డైన నాహరికి నాఁగిలి మ్రొక్కెద నిష్టసిద్ధికై 43
ఆ. భానుచంద్రమూర్తి భాసిల్లునే శౌరి, కినులు సకలలోకకష్టకలిత
కర్మములను మిగులఁగాంచునో యాదైత్య, నాశనునకు వందనము లొనర్తు
క. పలుమరు నేఁబలికిన యీపలుకే జగదీశునందు బహుసఖ్యము నై
లలిఁజెలఁగెనేని నిత్యం, బలఘుఁడు నగు నమ్మురారి నభవర్ణింతున్ 45
క. జలరుహనేత్రుం డాడిన, పలుకు నిజం బైనయొడలఁ బదఁపడి నాకుం
గలలోఁ కెల్ల దానఁ, వెలయుం బూర్ణంబు లగుచు వినుతింపంగన్ 46
క. అని యిట్లదితి నుతించిన, విని భగవంతుండు భూతవిపరాధ్యక్ష్యం
డనఘుఁ డగుశౌరి యామెకుఁ, గనఁబడి భాషించె నంతఁ గమ్రోక్తులతోన్

అదితికి హరి వరంబు నిచ్చుట

క. ఓయదితి నీమనంబునఁ, బాయని దగుకాంక్ష లెల్లఁ బడయంగల వీ
తోయమున మత్ప్రసాదవి, ధాయక మగుసరణిలోఁడఁ దథ్యముఁగాఁగన్ 48
తే. ఓమహాభాగ! నీమది నొనరునట్టి, కాంక్ష నొసఁగెద నాలింపు కడిమి నాదు
దృష్టి యొన్నటికైనను నష్టఫలము, కలది యౌనె విచారింపఁగా ధరిత్రి 49
క. ఎవఁ డీనావనమందున, నివసించి త్రిరాత్రము గడునియతిం దపమున్
బ్రవిమలమతిఁ గావించునో, భువి నతనికి సర్వకామములు పెంపొందున్ 50
క. దూరస్థుండైయుండియు, సారెకు నీవనము నెవఁడు స్మరించుం
గూరిమిఁ దలఁచునో సద్గతి, కారయఁ జను మరలఁ జేరఁ డాతఁడు పుడమిన్
సీ. భక్తితో నెవ్వఁ డీవనమందు నొకవిప్రునకుఁగాని మఱి యిద్దఱికినిఁగాని
కడఁగి యొదుగురికిఁగాని మువ్వురికినిఁగాని భోజనమును బూని భక్తిఁ
బెట్టునో వాఁడు సంప్రీతితోఁ బరగతిఁ జెందు సత్యమటన్న నీ చిత్తమలర
నదితి వచించె నాహరిఁ జూచి దేవేశ! భక్తవత్సల! నాదుభక్తి మెచ్చి
ఆ. సరవి నీవు సుప్రసన్నుఁడవైనది
నిక్కమైనయొడల నిజసుతుండు
నైనవాసవుండు నారాయణుఁడ త్రైలోక్య
పతియు నై సుకీర్తిఁ బరఁగు టొప్పు 52
క. వరదా! సురపతిరాజ్యా, ధ్వరభాగము లసురసంహృతము లయ్యెను వా
వికివానిఁ జెంద నగునతఁ, డిరవగు నీకరుణవలన నీయొడ మరలన్ 53
క. వాసవుకష్టముఁబాపుచు, భాసురరాజ్యంబు దైత్యపతివ్రాత మసుటం
జేసి ప్రపన్నతఁ గనునా, కీసమయమునందుఁ దుఃఖ మేర్పడె నభవా! 54
మ. అని భాషించెడిదేవమాతఁ గని సారాధీశుఁ డౌ శౌరి యి
ట్లనె నో దేవి! త్వదీప్సితం బొసఁగితిన్ నీ స్వాంశంబుచే గర్భమం

దున నేఁగశ్యపునుండిచేరి విబుధస్తోమంబు కీర్తింప వే
డ్కఁను సీపుత్రుఁడ నై జనించి పిదపఁ గౌక్షూహలం బొప్పఁగన్ 55

క భవనందిని! నిర్జరిపు, నివహముఁ బరిమార్తుఁ గాన నిజగృహమునకున్
బ్రవిమలమతిఁ బొమ్మనఁగా, నవికల మగుభక్తితోడ నదితి పఁచించెన్ 56

తే. దేవగతభావ కేశవ దేవదేవ
విశ్వభావన బుధజనవినుతసదన
సంతసింపుము మ్రొక్కెదఁ జాల నాదు
విన్నపము నాలకింపు మీవేళఁ గూర్మి 57

ఆ సకల మెవనియందు సంప్రలిప్సితమయ్యె, విశ్వమోహని యగుచువేడ్క నెవ్వఁ
డలరె నట్టి నిన్ను నాత్మోదరంబునఁ, దాల్పఁజాల సర్వాధరుఁడ వగుట 58

క అని వేఁడ శౌరి పలికెను, నిను ననుఁ నేఁ దాల్పఁగలను నిజముఁగ నీకా
ర్తినిఁ బోయ, భద్రమగు; స్మృతిఁ బనుచున్నాఁడ నాత్మమందిరమునకున్ 59

చ మునివరులార! శ్రీధరుఁడు మోదముతోఁ బలికి దేవతా
జననికిఁ గానరాక చనెఁ జయ్యన నయ్యెడ నామె గర్భము
ఘనులు నుతింపఁ దాల్చెఁ దనిమిగ్రన్ననఁ దజ్జఠరాంతరస్థుఁ డై
వనరుహనేత్రుఁ డైనహరి వారిధివెల్లుచు నుండ దీప్తితోన్ 60

క ధారుణి గిరగిరఁ దిరిగెను, సారెకుఁ గంపించె భూధరశ్రేణము లె
ల్లన్ నీరధులు క్షోభమొందెను, దారలు వినువీథినుండి తద్దయు రాలెన్. 61

క. సురుచిరముగఁ గశ్యపసతి, కర మేయేచోట్లఁ దిరిగి కాంక్షతలిర్పన్
చరణమువెట్టునొ తత్క్షితి, గురుదుఃఖముతోడఁ గ్రుంగె ఘోరధ్వనియై 62

క. హరి తద్గర్భగతుం డై, సరవిన్ రాబిల్ల దైత్యసంహతి కెల్లన్
మురవైరి పలికినట్టుల, గురుతేజోహాని యొదవెఁ గుంభిని నంతన్ 63

తి అటి రాక్షసతేజోహానిఁ బ్రహ్లాదు నమగుట.

సీ. అరగతతేజుఁ డై యలరెడి సర్వదైత్యుసుల విలోకించి కర్కుశేషుఁ
డైనబలీంద్రుఁడు పూని పితామహుఁ డైనప్రహ్లాదునతోఁ గనియె నంత
తాత! యీదైత్యులు దవానసంరబ్ధులవలె మతిభ్రాంపఁ బ్రహ్మాండ
నిహతులపోలిక నిస్తేజులై రతలక్షితిమగ నిప్పు డరిష్టమసుర
లే. వీరులకు సంభవించునొ విబుధవరుల, చేత సీనాశకృత్యంబు చేయఁబడెనొ
తెలియకున్నది రక్కసు లైనివలన, విగతవీర్యులు నై యిట్లువెగటు గనిరొ.

క. అనియిట్లు మనుమఁడౌ బలి, దనుజాధిపుఁ బ్రశ్నింప నతఁడు తనమది దానిన్
ఘనముగఁ జింతించి బలీంద్రునిఁ జూచి వచించె నపుడు తోఁచినరీతిన్ 65

క. గురుగిరులు కదలె విశ్వం, భర నిజసంస్థితిని వదలె వార్ధులు నదులున్

నిరతము తుభిలము లయ్యె నసురు లపగతతేజులైరి సురవిద్వేషీ! 66
తే. వేడివేలుపు పాడిచెడి వేయండ్లు, భూర్యమం దెట్లు గాములు పోక యతని
నాశ్రయించునొ యట్లె సురారిఁ గూర్చి, చేరుచున్నది వరలక్ష్మీచిత్తమలర
క. దనుజేశ! యిట్టిహేతువు, ఘనమై వర్తించె దీనిఁ గడుస్వల్పముగా
మనమున నెంచకు తగవగు, బని వెసఁ గావింపవలయుఁ బటుయుక్తిమెయిన్
తే. అసురవరుఁ డైనప్రహ్లాదుఁ డాతనికొడు, డైనబలితోడ నీరీతి నాది వెనుక
నమరదేవుఁడు నారాయణాత్మకుఁ జేర్చి, మొదట ధ్యానంబుఁ గావించి పిదప భక్తి
క పరమజనార్దనదేవునిఁ, బరిపరివిధములనుఁ దలఁచి వామనమూర్తిం
బరికించె దేవజననీ, వరగర్భమునందు దైత్యవరుఁ డట్టితఱిన్ 70
సీ. ఆవామనునికుక్షియందు మరుద్వివగంధర్వవసురుద్రగణము నాశ్వి
నేయులసాధ్యుల నిఖలవిశ్వంబుల ఘోరగాఢసనాయకులను దితిజ
జంభకుజంభ లపర్వ్యాసుల దనతేనయుఁ డైన నవిరోచనుని బలీంద్ర
నరకుల బాణుని నానాసురేశులఁ దనునాకసంబును దహన వారి
ఆ. పవనచిత్తకంధి పగ్వతద్వీపద్రుమములఁ బక్షితతుల మనుజభూమి
విశ్వకరులకరుల వివిధగ్రహప్రజా, పతులభవమునీంద్రపతులఁ గాంచి 71
క కడువిస్మయపడి ప్రహ్లాదుఁడుమాయఁ జెంది యవుడె దుష్టాసురనా
థుఁడు వైరోచనుఁ డగుబలి, జడదానవుఁ డాడఁ బలికె సంయములారా! 72
తే వత్స! సకలంబుఁ గంటినే భావమందు, నిట్ట నిస్తేజ మీరయిడనెందుఁ బోయి
పుట్టె మీకును దానినే పూర్ణముగను, దెలియఁజెప్పెద వినుమది తేఁటపడును.
వ. హే తాతా!, దేవదేవుఁడును, విశ్వయోనియు జగదాద్యంతరహితుఁడును, జగ
దాద్యుఁడును, జన్మగహితుఁడును, శ్రేష్ఠుఁడును, వరదుఁడును, బరానరపరముఁ
డును, గార్యస్థితి నోసర్పుటకొఱకై యదితిగర్భస్థుఁ డైనవాఁడును, జగన్నా
థుఁడును, రాజరాజైనవాఁడును, ముఖ్యప్రవరుఁడును, నిరంజనుఁ డాదిమ
ధ్యాంతరహితుఁడును, మహత్తుఁ డగువారి తా నొక్కఁడయ్యును నిజాంశం
బువలనఁ ద్రిభువనరాజ్యమునుశచీపతికి నోసంగుటకై కశ్యపురాణికి సుతుఁడై
యవతరింపఁగలఁ డని పలికి వెండియు నతనిఁ గని యిట్లనియె 74

ప్రహ్లాదుఁడు బలికి దనుజలోకోహాని కారణముఁ జెప్పుట.

క ఏవానిరూప మక్కుఁడు, పాపకపురువాతరుద్రపరమేష్ఠిముఖుల్
వావిరిఁజూతురొయావసు, దేవాత్మజుఁ డాత్మకళను దిగె దైత్యేశా! 75
సీ. ఎవ్వనిశ్రుతివిదు లీక్షించి యజ్ఞుఁగాఁ బల్కుచుందురొ యెవ్వనిఁ బొందినట్టి
పుణ్యులు క్రమ్మఱిబుట్టకుందురొయాద్యుఁడయి చెలంగుచు నుండుఁగట్టి వాసు
దేవునిఁ గూర్చి నేఁ దివిరి మ్రొక్కెద సంద్రముననుండి నిత్యముఁ ఘనతరంగ

ఆ. చయము పుట్టుమాడ్కి నిఁ సకలభూతంబులే
వానియుండె పుట్టి నిఁ ప్రళయమందు
లయముఁ గనునో యట్టి నిఁ లక్ష్మీశ్వరున కేను
వందనం బొనర్తు నిఁ భక్తిమిగుల 76

సీ. గంధంబు గానునట్టి నిఁ ఘ్రాణంబు స్పర్శముఁ దెలిసెడిచర్మంబు నిఁ దివ్యరసముఁ
గాంచెడినాలుక నిఁ కడఁగి రూపంబులఁ గనుఁగొనుకన్నులే నిఁ కమలనయను
వకు లేవో యట్టి శ్రీనారాయణుఁడు యుక్తిచే వేదితవ్యుఁడై చెలఁగు నెపుడు
సకలేశుఁ డనఘుండు సత్యచారిత్రుఁ డీశ్వరుఁడు శారుఁడు భవభయహరుండు

ఆ మలినహరుఁ డనాదిమధ్యుఁ డాద్యుం డజుఁ
డఖిలలోకనాథుఁ నిఁ డజుఁడుండు
వేదవేద్యుఁ డగుచు నెలయు నాహరినాత్మఁ
వలఁచి మ్రొక్కువాఁడ నిఁ దైత్యనాథ! 77

ఉ సతత మెవండు విశ్వమునుఁ నిఁ జక్కఁగఁ దాల్చి చలించునట్టి యీ
క్షితి నొకతోఁ నెత్తి వరకీర్తి వహించె నెవండు సర్వలో
కతతిని సంహరించె లయకాలునికైవడి నీశుఁ డీద్యుఁ డా
తతబలుఁ డైనహరినిఁ నిఁ దద్దయు భక్తి నమస్కరించెదన్ 78

తే స్వాంశమున గర్భమందుండి నిఁ భాసమానుఁ
డైన నెవ్వానిచే దితిజాలి వీర్య
నాశమయ్యెనో భవపటునగకుఠారుఁ
డీశు డగు నాయనంతు నేనెలమిఁ గొలుతు 79

మత్తకోకిల లోకమోహనియుఁ దాపసోత్తమలోకుఁ డీమహనీయుఁడ
స్తోకసద్గుణశాలికశ్యపసుందరీమణిగర్భగుం
డై కడంగి భవచ్ఛరీరబలాధికోన్నతు లెల్లఁ దా
శ్రీకరం బగుపోడశాంశముఁ నిఁ జెంది చేఁగొనె దానవా! 80

బలి హరిని తిరస్కరించుట.

క అనిపలికిడి బ్రహ్మాదులనిఁ, గని నుడివెను బలివిభుండు నిఁ కడుఁగోపమునం
గనులం దగ్నికణంబులు, వెనఁగొని భగభగలుచుండ నిఁ భీషణగతితోన్ 81

ఆ రాత! యీవనివలనఁ నిఁ దద్దయు మాకును
నేఁగి కలిగె నట్టి నిఁ బిష్టుఁ డెవఁడు
వారిని మించినట్టి నిఁ యసురేశ్వరులు నాకుఁ
గోట్లకొలఁదిఁ గలరు నిఁ కూర్మి వినుము 82

ఉ శంభుఁడు విప్రచిత్తియుఁ గు నిఁ జంభుఁడు దుర్జయుఁ డశ్వశీర్షుఁడుఁ
జంభుఁడు భంగకారకుఁడు నిఁ సాహసుఁ డౌశిబిదానవేశుఁడుఁ

కుంభుఁడు శుంభుఁడుగా గురుర/ఘోరవినేత్రమహాహనుల్లలా
రంభులు వీరు వేఱయిన రా/క్షసు లుండరు కొంద అుద్ధతిన్. 83

చ గురుబలవీర్యసంపదలఁ గూడినవారును భూమిభారముగా
బొరిబొరిదాల్వ శక్తులయి/పొంపిరి జెందెడివీరియందు శ్రీ
హరి కొక వీరుఁడేభుజబ/లాతిశయంబుల నీకుకాఁడె నీ
వరిని నుతింప ధర్మమగునా? ఘనమా? దనుజాధినాయకా! 84

ప్రహ్లాదుఁడు మరిని శపించుట.

క మునులార యిట్లు వైరో, చని పలికిన విని మహానిశాచరవరుఁడై
పొనరిన ప్రహ్లాదుండనె, పనజాతుని నిందచేయు/వాఁ డగుబలికోన్ 85

సీ మనుమఁడా! నీయట్టి/ముందాత్ముఁడును జ్ఞానరహితుఁ డౌనృపతియే/రక్కసులకు
దొరయయ్యెనో యట్టి/దుష్టదానవవైత్యవూగమ్ము నాశమ్ము/పొందఁగలదు
వాసుదేవుఁడు మహా/భాసుఁడజేశుఁడు దేవదేవుఁడు జగద్ధితవిభుఁడు
పరుఁ డగుహరియాదు/రాపసంకల్పుఁడైతివినీవలె/ నరయ నెవఁడు

ఆ పలుకఁగలఁడు నీక్ష/ భాషించినట్టి యీ, దైత్యదానవులనుఁ/ దత్వవిదులు
దేవ సిద్ధసాధ్య/విద్యాధ్రబ్రహ్మక, స్థావరాంతభూత/తతులు మతియు 86

ఆ తరుసరిత్సహీధ్ర/తతివనసాగర, ద్వీపవిష్టపములు/ దివ్యలతలు
పుట్టి గిట్టకుండఁ/ బొనరునే యిట్లు యదం, తయునుఁ దలఁచి చూడ/ దైత్యనాథ!

వ. వంద్యవందకుఁ డగుపరమాత్మని సైవ్యకైకాంశకలోద్భవములగు; నెవఁడు
నీవలె నిట్లు చెప్పనేర్చు/ జ్ఞానశూన్యతయు, దుష్టబుద్ధియు, వృద్ధాజ్ఞోల్లంఘనం
బున జనించి త్వవృత్తియు, సకలదైత్యదానవలయాభిముఖుఁడ వగు నీయొకని
యందె సత్యంబుగ విలసిల్లుచున్న వని నుడివి క్రన్నన నిట్లనియె 88

ఆ నీకుఁ దండ్రి యగుచు/నెగడు విరోచన, పాపదానవుండు/ స్వగృహమందుఁ
గలిగె వాని కెపుడు/ కింపారి నిందించు, నట్టివాఁడ వగుచు/ నలరు నిట్టి 89

క తనయుఁడు పుట్టుటచే నా, మన మతిదుఃఖాబ్ధియందు/ మల్లడివడె నే
మని నీకుఁ జెప్పఁగలనో, ఘనముగ రోజంచిచూడఁ/ గర్కురనాథా! 90

తే సకలసంసారనివహనా/శకుఁడు నగుచు, శౌరి రాజిల్లఁ దత్పాదసరసిజముల
యందు నేభక్తరతుఁడ నై/ యలరుచుండ, నట్లు నీవేల వర్తిం/చ వైతివకట!

క వనచూలికంటె నస్మ, త్తను వధికము కా దటంచుఁ/ దగ నీలోకం
బనయము తలఁచుచు నుండును, గన నాప్రాణంబు శౌరికంటెనుఁ బ్రియమై.

క పొనరినది కాదు కాదని, గనుజాధిప! నీ వెఱింగి/ దర్పముతో నా
కు నగౌరవంబుఁ జేయక, వనజాతుని దూరుచున్న/వాఁడవు వెలుచన్ 93

ఆ నీకుఁ దండ్రి యగుచు/నెగడు విరోచనుఁ
డతని కేనుఁ దండ్రి/ నగుదు నఖిల

లోకమునకు నాకు లోకేశుఁ డైనను
రాయణుండు జనకుఁ డగుచు నుండు. 94

క. గురు గురుగురుఁడై చెలసిన, హరియుండే భూతివలన నతిగర్వాణముం
బొరిబొరిఁ జేసితి వందునఁ, గర మైశ్వర్యంబు తోలఁగఁ గలదిఁక నీకున్. 95

క. దనుజా! నీతండ్రికి నేఁ, గనగురుఁడ జనార్దనుండు భూసురదేవుఁడు నా
వనమూలి నాకు గురుఁడై, పొనరుఁ భువిమోద నెపుడు పురుణింపంగన్ 96

క నిరుపాధికుఁడు నిరంజనుఁ, డరిమర్దనకరు డు ప్రత్యగాత్ముఁడు దేవే
శ్వరుఁ డాదేవుఁడు మూఁడవ, గురుఁ డని చూడంగవలదె కుత్సితచిత్తా! 97

సీ. ఈరీతి నాకడ నీవు జగద్గురునిందాకరుండవై నెగడితేని
వలనఁ శ్రీనాథుని వాంఛింప వైలివొ తత్కారణంబున దైత్య నీకు
నేశాప మిచ్చెద నిక్క మచ్యుతునిందయం దీవుపాగరున నాడినట్టి
కలుకాత్మశీర్షంబుఁ బట్టి చేదించిన దానికంటెను భూరితరము కాన
ఆ భూతి లక్ష్మి తోలఁగి భువిపైనఁబడు నెట్లు, పరుఁడు శౌరికంటె భవసముద్ర
పాలకుండుకాఁడొ, పరువడి రాజ్యవి, చ్యుతునిగాను నిన్నుఁ జూతు నట్లె

బలి బ్రహ్మోదుని కే కుగొనుట.

తే. అనఘమతులార! యిట్లు ప్రహ్లాదుఁ డాడి
నట్టి కఠినోక్తి నాలించి యసురవిభుఁడు
సారె కభివందన మొనర్చి సన్నుతించి
పలికె నాతనిఁ గన్గొని భయముతోడ 99

ఉ తాత! యనుగ్రహింపు మతిదర్పితమోహముతోఁ హతుండ నై
ఖ్యాతిగ నుండు నాపయిని గాధపుఁగోప మొనర్పనేల నే
నీతతశక్తి గర్వమున నిట్టిదురుక్తులఁ బల్కితి న్మహా
పాతకుఁడ న్వినీమోహహతబంధురచిత్తుఁడనైతి బ్రోవుమా 100

క ధీరా! సురేశ! దుష్టా, చారుఁడ నై యిట్టు లేను శిష్టుఁడ నైతిఁ
గూరిమినట్లే శాపని, వారణము నొనర్చు టొప్పుబడు నీచేతఁ 101

క. వరరాజ్యకీర్తిహానిం, ధరఁ బొందంగల నటించుఁ దలఁచి విషాదో
ద్ధరచిత్తుఁడ నగుదును మతి, పొరి నవినయకృతుఁడ నగుదుఁబుణ్యనిధానా!

సీ తాత వేఱగునట్టి త్రైలోక్యవిభవంబు పొందశక్యంబొనె బుద్ధి నెంచ
సంసారమందు యుష్మత్సన్నిభులు నైన భవ్యులుండుట దుర్లభమ్ము చూడఁ
గావున దానినిఁ గరుణించి యొసఁగుము నాయందుఁ గ్రోధంబుఁ జేయఁదగునె!
తతభవత్పాదాస్పదమండ నై యిట్టు పరితపించుచు నున్నవాఁడ నైతి

తే. ననఁగ బలితోడఁ బ్రహ్లాదుఁ డాడె మరల
వత్స! కోపంబుతో నాకు బవలుఁ జేసి

మొదవె నందున జ్ఞానంబు గ చెదరె దాని
వలన నిచ్చితి నిపుడె శాపంబు నీకు 103

ప్రహ్లాదుఁడు హరినిమ్మియుండుమని బలిఁ జెప్పుట

క. దానవనాథా! యస్మ, జ్జ్ఞానము మోహంబుచేతఁ గడపు విధిస్థం
బైనది కా కెటు లది పో, నా నెరమానాథనిందఁ గయిం దూహింపన్ 104

ఆ. ఘనుఁడు సర్వగుండు గ కమలాసనోహరుఁ
డగుచు వెలయుచున్న గ హరినిఁ దెలిసి
కొన్న వాఁడ నగుచుఁ గ్రోపంబుతోడ నె
వ్వని శపింతు దైత్యగపాల! చెపుమ 105

క నే నొసఁగినశాపము నీ, చే నలి భావ్యంబు నగుచు గ మితి నొప్పారుఁ
గాన విషాదము నాత్మను, మానుము నామాట వినుము గ మాటలిఁకేలా? 105

ఉ గొప్పగుశాపముఁ బడసి గ ఘోరభయంబునుఁ జెంగియుండి నీ
విప్పటినుండి దేవవిభుఁ గ డీశ్వరుఁ డచ్యుతుఁడైన శ్రీహరిఁ
దప్పని భక్తితోఁ దలచి గ రాత్రి వసించిఁ జూచి వేర్మితో
నప్పర మేఱుఁ జేలు నిను , నంతట నిర్భయమా దైత్యవల్లభా! 107

క దేవేశుఁడు నీచే నిఁక, వావిరిఁ బొగడంగఁ దగినవాఁ డెట్లు శుభం
బీవసుధ నీకుఁ గలుగునొ, భావించి వచించినాఁడ గ భక్తిని బ్రౌఢా! 108

క. అని యూఱడించి పలికిన, విని బలి తనదెందమందు గ విస్మయపడుచుఁ
వనమాలినిఁ జింతించుచు, ననయము వర్తించుచుండె గ నతిభక్తిమెయిఁ 109

తే అనఘునుతులార! శౌరిచేనడితి మిగుల
నధికకామసమృద్ధిద గ మైనవరముఁ
బొంది గురుకీర్తిశాలి గ్రపాసఁగెఁ జక్రి,
గర్భమున బాహ్యవృద్ధినిఁ గాంచె నంతే 110

వామనమూర్తిజన్మక్రమము

చ. పదియవమాసమందుఁ బ్రసవస్థితికాలము రాఁగఁ గాంతితో
సదయుఁడు మామనోహరుఁడుఁ గ జక్రియు నౌహరి వామనాకృతిఁ
బొదలుచుఁ గల్గె నాసతికిఁ గ బుణ్యలచిత్తము లుల్లసిల్లఁ బ
ల్తుదమునఁ బొంగె వార్ధులిలఁ గ బూర్ణతరంగములొప్ప నత్తఱిఁ 111

తే. సర్వకీర్వాణనాథుఁడు గ సకలలోక
పతియు గోవిందుఁడును భగ వంతుఁ డైన
హరిజనించినవేళయం గ దదితి సురులు
వేడ్కఁ జెలఁగుచు దుఃఖంబు గ విడిచి రపుడు. 112

చ సుకుమునుఁగాఁకుడుఁ గలిగి సొంపునఁ బయ్యెర వీఁచె నింగి భూ
లికలితహీనమై తనరి లీల వెలింగెను సర్వభూతి వే
టికిలమనీషధర్మమున దివ్యవిలంగెను జూడ మానుష
ప్రకరశరీరసాధ్వసము వానెను వామనుఁ డుద్భవింపఁగన్ 113

తే. సంభవించినమాత్రన చక్రి కప్పు, డబ్బయోనియు భగవంతుఁ డప్రమేయుఁ
డఖిలలోకపితామహుఁ డైననలువ, జాతికర్మాదినత్క్రియ లర్దరపి పొగడె

త్రిష్ణ వామనునిఁ బొగడుట.

సీ జయభువనాధార జయమామనోహార జయసత్యసంచార జయసువార
జయనిజయాచ్యుత జయహరి జయసర్వగురువర జయధర్మ గుణవిచార
జయమహోన్నత జయ జయ జయజనిమృత్యుసమతీత జయభూరిసారకలిత
జయనిత్యకల్యాణ జయభక్తిసంత్రాణ జయదయాసాగర జయసుధీర,

తే జయసమగ్రజయావ్యక్తసంస్థితేశ, జయపరార్థవిజ్ఞాన జయవిధాన
జయసురక్షితసమర్చిత చరణయుగళి, కరుణఁ జోడుతి నన్నేలు కనకచేల! 115

క జ్ఞానజ్ఞేయార్థంబుల, చేనలి నిశ్చితుఁ డవగుచుఁ జెన్నారెడ ల
క్ష్మీనాథ! నీవు జయమున, మానుగ వర్తింపు మెపుడు మాన్యులు మెచ్చన్

ఉత్సాహవృత్తము భూరిసకలవిష్టపేశభూతనాథ సంగతా
చారురత్నభర్మఖచితసారభూషణాంచితా
ఘోరకలుషదూర సర్వగురువర మహేశ్వరా
వారివాహశరీర వారణార్తినివారణా 117

క లోకాలోకస్థితినిం, బ్రాకటముగఁ బ్రోచునట్టి పార్థివ! నీవీ
లోకమున జయముతోఁ బు, శ్రీకరగతి వెలయు టొప్పఁ జేసెద వినుతిన్. 118

సీ. జయజయాఖలధార జయభక్తసుందార సర్వభూతావాసచారుహాస
మహితాత్మమధ్యాంతరామయ,జయసుజ్ఞానమయవర్య,జయముక్తిమార్గవిబుధ
నిర్దేశ్యసంపీన నిత్యవాఙ్మయజయేశ, ముక్తికాముకయోగి ముఖ్యసేవ్య
సత్యశాంతదమాదిసద్గుణభూషణ, జయసూక్ష్మదుర్జ్ఞేయ చారుగేయ

తే జయజగన్మూల జయజగజ్జాలవీర, జయసుసూక్ష్మాతిసూక్ష్మవిపాదరహిత
జయమహాయోగినాయక జయజితేంద్రి, యప్రభాకరకోటిసమప్రతేజ! 119

క నిజమాయామాయోగస్థితి, సుజనాభ్యర్థనసక్త శోభనశయనా
కుజనవిదూరాత్మరనిజ, భజనోత్సుక,భక్తజాలపాలననిపుణా! 120

క. ఒకకోఁజి యగ్రవందన, సకలోర్వీ దాల్చినట్టి శౌరీ! జయమా
సకలేశ పాపనాశా! ,సుకవీశా ! నీకుజయము శ్రీరాం బొసఁగున్. 121

క మురవైరి! హిరణ్యకశిపుని, గురువక్షము బీల్చిచంపి గురుతరకీర్తిన్
స్మరణముఁ గన్ననృసింహా, కరము జయోస్మనినిఁ జెంది క్రాలుము శ్రీశా. 122

క. మాయావామన పావన, మాయామయవిశ్వరూప! మాధవ శౌరీ
మాయాదూర జనార్దన, పాయక సతతంబు జయము! భాసిలు నీకున్ 123

క. ఏయెడ వర్తించెడి నీ, మాయ్ గప్పంగఁబడుచు! మనుజానివలె ని
ర్భీయమున నుండు నీకిల, వేయివిధంబులను జయము! వెలయు రమేశా! 124

క. బహురూపైకనిధీజయ, బహుళప్రభవవ్యపాయ! భంజన పుణ్యా
వహ నిర్వికారభావన, సహచర జయ నిర్విచార! సకలాధారా 125

ఆ. భూరిపటువికారపూర్ణమాయోత్కర, వర్ధిష్ణుప్రమేయ! వాసుదేవ
పెంపుచెందు మింక! సొంపుతో నరేశ్వరి, విశ్వభారమెల్ల! వెడలఁజేయ 126

క. ఈలోకమెల్ల నీచే, వాలాయము మేటిధర్మ! పద్ధతికిలదై
లీలను శేషస్థితితో, జాలఁగఁ బెంపారవలయు! సత్యచరిత్రా 127

క. ఈశానేంద్రాదిసురా, ధీశులు మతి నేను యోగిబృందము సత్యా
వేశులు నగుసనకాది ము, నీశులు నినుఁ గానఁజాల! మెన్నటి కథవా! 128

క. మాయాపటసంవీతుఁడ, వై యెవ్వు డీలోకమందు! యత్నముతో నీ
వేయెడ నుందువు సత్యము, మాయామయలోకనాథ! మాధవ! హరి! 129

సీ. తద్దయు నీప్రసాదములేక చూచునె నిను నెవ్వఁడైనను! నిఖలనాథ
మీతిమీఱిన నెవ్వని! చే నీవు పూజింపఁబడి సుప్రసన్నభావంబుతోడ
భాసిల్లెదవొ యట్టివాఁడె నిఁ గాంచును దేవ! పరుం డెట్లు! తివిరి నిన్నుఁ
గనుఁగొననేర్చు నాఘనతరనందీశ్వరేశ్వరేశానసురేవినుత
తే. పృథులలోచన వామనవిశ్వరూప, మొనసి యీవిశ్వసంభవమునకు నీవు
పెంపుచెందుము నే నిన్ను! వేఁడ నెంత, వాఁడఁగరుణించి ప్రోవుము! పద్మనాభ. 130

ఆ. ఈరీతి నిన్నుతింపఁగాఁబడి హృషీకేశుండు నౌ వామనా
కారస్వామి సరస్వతీశ్వరునితోఁ! గౌతూహలం బొత్తఁ బెం
పారఁ భావగభీరమై తనరుచుఁ! హారిష్యంతియూరూఫల
శ్రీరమ్యం బగువాక్యముఁ బలికె విస్తరంబుఁ గావించుచుఁ. 131

వామనుఁడు బ్రహ్మతో నింద్రునకుఁ త్రిభువనముల నిచ్చు నని పలుకుట.

సీ. అనఘ! నీచేత నింద్రాదులచేతనుఁ గశ్యపుచేతనుఁ! గడఁగి మున్ను
వినుతుఁడనై తగువేడ్కతో నీకె చీనాథునకును భువనత్రయంబు
నిడునట్టిపంతంబు! నేఁ జేసితిని మఱిక్కన్నన నదితి నన్నడిమిఁ బోగడ
హితకంటకంబు నై! యలరుఁ త్రైలోక్యంబుఁ నిడఁగల నింద్రున! కేనటంచుఁ
తే. గశ్యపునిరాణితోడనుఁ! గౌతుకమునఁ, జెప్పితినిఁ దదివ్రథంబుఁగఁ! జేయఁగలను
నాకపతిలోకనాథుఁడై! నలిఁజెలంగఁ, గలఁడు చెప్పితి నిజ మిదిగాకనుఁడుమీరు.

క. అని వామనుండు పలికిన, విని వేదుకనొంది రఖలవిబుధులు పిదపఁ

వనజాసనుండు కృష్ణా, జినము నిడెఁ శౌరి కపుడు ! చిత్తంబలరఁ 133

క. భగవంతుఁ డగుబృహస్పతి, సగుణా కారంబుతోడఁ ! జరియించెడి యా
జగదీశ్వరునకు జందెము, నగణితభక్తితోడ ! నర్పించె మునీ! 134

తే బ్రహ్మసుతుఁ డౌమరీచి నారాయణునకు
నిచ్చెఁ బాలాశదండంబు ! నెలమివారి
వూర్ణ మగుకుండికిను ముదమున వసిష్ఠ
సంయమి యొసంగె వామనస్వామి కపుడు 135

క. ఆంగిరసుం డాచక్రకిఁ, బొంగి యొసఁగె నంబరంబుఁ ! బొలుపగుకుశలఁ
రంగుఁగి నొనఁగెఁ బులహుఁడ, భంగాసన మాపులస్త్యవరమునియిచ్చెన్. 136

క. ప్రణవోచ్చారణగురుధూ, షణు లగుదేవతలు సాంఖ్యసద్యోగోక్తుల్
గణనార్హసకలశాస్త్రము, లణిమాదులు గొలిచియుండె ! నాహరి నంతన్ 137

తే అఖలదేవమయుండు మాయావటుండు
జటియు నైనట్టి మాధవస్వామి నొడుగు
గుండికనుదండమునుఁ బూని ! గండు మిగిలి
పోయి బలిదానవాధ్వర ! భూమిఁ జేర. 138

క. ఏయేభూస్థలములలో, శ్రీయుతుఁడు పదమ్ము పెట్టి ! చెలువునఁ జనె నా
తోయమునఁ బుడమిగర్తము, నాయాచోటులను గనియె ! నతిపీడితయై. 139

చ జడగతితోడ వామనుఁడు ! సంతసమొందుచు మెల్లమెల్లఁగా
నడుచుచు నద్రిసాగర వనప్రకటావని నెల్ల శక్తితో
వడిఁబలియింపఁజేసె సురవంద్యుఁడు నా గురుఁ డంత మార్గమా
గడుఁ దమిఁజూపసాఁగె మదిఁ ! గౌతుక మొప్పుచు నుండ నాయెడఁ. 140

క. కాలాత్ముఁ డైనశ్రీహరి,లీలాగతి జగతియందు ! లీల నొబ్బవఁ
లీలావినోదమునకై, వాలాయము సంచరించు ! వైఖరితోఁ జెఁ 141

ఆ. మేటిసర్వమఖము ! మించినశేషుండు,బలిభవంబు విడిచి ! వచ్చి దేవ
దేవుఁడైన వాసుదేవునకునుఁ దోడు, పాటుమాపె భక్తి ! పరిఢవిల్ల 142

ఆ. పన్నగేశ్వరుండు ! బలిసద్మమననుండి, వెడలివచ్చినట్టి ! పృథ్వి కపుడు
కలిగె సుప్రసిద్ధి గాన తద్దర్శన, మహిభయంబు బాపు ! ననఘులార! 143

ఉ అంతట సూపరివృతవనాన్వితసంశుభభావనిర్భయో
వంతుఁడు నా బలీశ్వరుఁడు ! వావిరి గన్గొని సర్వవిద్యలఁ
మంతువహించు శుక్రుఁ గని ! మన్ననచేసి వినమ్రపాణియై
పంతుగ మ్రొక్కి పల్కె మదిఁ ! బల్మఱు వింతే జనింపుచుండఁగఁ 144

సీ. ఆచార్య! నగకాననాభ్ధియుతంబు నై క్రాలుచుండినభూమి ! కిలఁతఁజెంది

దేనివలనజ్వలత్త్రైలోక్యాగ్ని లాసురసంవిభాగంబుల సంగ్రహింప
నొల్లకున్నవటంచు ననుభేదమున నాడ వివులాత్ముండును వేదవిదుండు నైన
కావ్యుఁ డంతటఁ జెడ్డకాలంబు థ్యానించి పలికె దైత్యేశుఁడాబలినిఁ గాంచి
ఆ. విశ్వకారణుండు విశ్వేశుఁ డగుహరి, పుణ్యుఁ డైనకశ్యపుని నిశాంత
మందుఁ బుట్టె వామనాకారమున మహా, దీప్తి గిక్కులందుఁ దేజరిల్ల. 145

బలి శుక్రుడు వామనునిరాక చెప్పుట.

మ పరమాత్ముండును సుస్థిరుండు నగుచుఁ భాసిల్లు నాశౌరి యీ
తరుణం బందుఁ ద్వదధ్వరంబునను నిత్యప్రాభవోత్కర్షచే
తరహిం నచ్చుచు నున్నవాఁడు నిజ మాదైత్యారివిన్యస్తస
చ్చరణక్షేపముఁజేసి యీధరణికిఁ సంధిల్లె దుఃఖం బొగిఁ 146

క కులగిరులు తిరుగఁజొచ్చెఁ, గలఁతఁ బెంపారసాగెఁ గండులు చెడఁగ్రై
మలఁగఁ జేసెను వీర్యము, నిలఁగలదైత్యులకు దానవేశ్వర యంచున్ 147

లే సకలభూతాధిపతియునీశ్వరుఁడునగుచు
వాసిఁగనిసొంపుఁజెందునీవామనేశుఁ
దాల్పనసమర్థయగుచుండుధరణియిప్పు
దానవేశ్వర! సత్యముతలఁచిచూడ 148

వ సురాసురగంధర్వయక్షరాక్షసకిన్నరోరగం బగుత్రిజగత్ప్రతిష్ఠానిచే ధరింపఁబడు
చున్నది జలాగ్నిపవనాకాశవేదనరమహాసురనికరమును విశ్వంభర వహించుచు
న్నది కార్యకారకభావముల నెట్టిజగత్తు పీడింపఁబడెనట్లు భువనప్రదుఁడగు
మాయావామనుని కీర్తి దుస్త్యజ మైయుండుఁ, దత్సన్నిధానమునుండి
దేవోత్తము లిపుడు భాగహరు లైరి త్రైలోక్యాగ్ని లిట దైత్యభాగములఁ గై
కొనిన వయ్యె ననిభార్గవుం డాడిన విని హృష్టరోమాంకుఁడై బలిచక్రవర్తి
శుక్రునకిట్లనియె 149

ఉ భూసురవర్య! మత్పవనభూమికి యజ్ఞవిభుండు నైన శ్రీ
వాసుఁడు తానె సత్కరుణవచ్చిన నాకధికుండు నైన వాఁ
డీ సకలలోర్వలో నరయ నెక్కడలేఁడు విశేషపుణ్యముం
జేసినవాఁడ నాదు మతి శ్లాఘ్యుఁడ ధన్యుఁడ నాదుఁ జూడఁగన్ 150

మ. నిరతోద్యుక్తులు నైన యోగివరులే నిత్యేశ్వరుఁ జూడ సు
స్థిరచిత్తంబులఁ గోరుచుందురొ దయాసింధుండు నిశ్శోకుఁడున్
బరమాత్ముండును మేటిభాగ్యుఁడు జగద్బాంధుండునౌ నావహా
పురుషుండీయెడ రాఁగలండొ దయనా పుణ్యాధ్వరంబుం గనన్ 151

క. ఆకాశ్య! నాచే నిపు డే,కార్యము చేయంగఁదగునొ కరుణామతి నా
కార్యముఁ బలుకుము చెచ్చెలి, కార్యులు నిను మెచ్చుచుండ నతిహర్షమునన్,

మ మునులారా! బలిదానవుం డిటుల సమ్మోదంబుతోఁబల్కఁ గ
న్నన భాషించెను శుక్రుఁ డాఘునునిఁగోనక్తంచరేశా! సుర
ఘనుఁడో దేవుఁడె పాటిగా నవనభాగప్రాప్తి యాచింతు రీ
దనుజవ్రాతము దానిబొందునటు లాత్పర్యంబునఁ జేయనా. 153

ఆ సత్వసంస్థుఁ డగుచు నరవి నీతఁడు స్థితి, పాలనం బొనర్చి ప్రాక్షినట్లి
విడుచుదానిఁ దుదను విడువక భక్తింపుఁ, దానె రౌద్రవృత్తి దనుజనాథ!

తే. అసుర నీచేత వంచితుఁ లైరి సురలు
మేర దప్పక విష్ణుండు మెలయుచుండుఁ
దివిరి దీనినిఁ జక్కఁగఁ దెలిసి చిత్త
గతముఁ గావింప నగుచుండుఁ గడిమి నిపుడు 155

సీ కృతకృత్యుఁ డును మహాకీర్తికాముఁడు దేవకార్యకరుండు నై క్రాలునట్టి
వానమనగు స్వల్పవస్తు విచ్చుటయందుఁ బ్రతినవహించుట పాడికాదు
సరసఁ జెప్పంగను సాధుచాక్యము నఁ సుధాయోదనమునై సొంపునొందు
దేవభూత్యర్థమై కృష్ణసంకల్పవృత్తితో యాచించువాఁడునై యలరువిష్ణుఁ
ఆ డేనయైన నిన్నుఁ బ్రభుఁవాంఛితోఁగోర, దేవ నీకు నాసఁగు దివ్యశక్తి
నాకు లేదటంచు నలినేక్షణునితోడఁ, బలుకఁదగును నీవు భవ్యచరిత! 156

క. మునులారా! యిట్లు శుక్రుఁడు, పనిఁగొని బోధింప దైత్య పతియౌబలి క్ర
న్నన బల్కె దైత్యగురునిఁ, గని నయ భయ వినయవచన కలితుండగుచున్.

బలి శుక్రునితో వామనునకు దాన మిచ్చెదనని చెప్పుట.

మ అనఘా! నే బరయాచకుండ నగుచుఁ బ్రాయత్నంబునో లేదటం
చని యేతీరున జెప్పదున్ సకల పాపాలిప్రకాశుండు పా
వనదేవేశుఁడు దివ్యతేజుఁడు జగద్భాకుండు నా చక్రిన్
గనిలేదయ్య! యటంచు జెప్పఁగలనే కర్జంబె యూహింపఁగన్ 158

తే సరవి నానావ్రతోపవాసములనెట్టి
శౌరిసంప్రీతి నొందునొ సంతతంబు
విభుఁడు గోవిందుఁడైన శ్రీ విష్ణుదాత్త
హాస్యమునుఁ జూచి సంతోష మావహిల్లఁ. 159

క. దనుజేశ! నాకు నిమ్మని, ననుఁ గని భాషింపఁగదిగినఁ దానిని మిం
చినమేటివిభవమున్నది, ఘనతర వసుకీర్తి కాదె క్రవ్యాదగురూ! 160

ఉ. శౌచగుణాబులుఁ గలిగి సజ్జనులే హరితుష్టికై సదా
లోచనకర్ణ జన్మముల లోలతఁ దారొనరించుచుండు రా
ధీవతురుండు నైన హరి కెంపున మత్సవనంబుఁ జేరినఁ
జూచి యిసంగు మీవనుచు సొంపునఁ బల్కినఁ జాలు భార్గవా! 161

ఆ. వేది దత్తమగుచు నెసఁగు నాచే దాని, భావ మలర జక్రిపాలిఁ గొనిన
నది సుకర్మ మగుచు నలరు నాతపమని,సాధుకృతము నగును జగతిలోన 162

ఉ. శ్రీదయితుండు కేశవుఁడు,శ్రీకరుఁడౌ పరమేశుఁ గూర్చి నే
నాదట లేక లేదనుచు నక్కట! యొట్లు వచింపనేర్తు నీ
వాదము చాలుఁ జేయఁగలఁ బ్రాణవినాశము నిక్కమంతటన్
లేదనుళబ్ద మెక్కడను లే కిలఁబోవును నాకు భార్గవా! 163

చ. క్రతుపతి యీ జనార్దనుఁడు శాతుకిమై చనుదెంచి ప్రేమ నీ
క్రతువున నన్ను నిమ్మనుచుఁ గ్రన్ననఁ బల్కిన నేను దన్మనో
గత మగుఁగాఁకఁ దీర్తు నిట గ్రక్కున సందియ మేమిలేదు స
మ్మతిని వచించితి న్నిజము మాన్యులు మేలని యొంచిచూడఁగన్. 164

శా. ఎనోవిందుఁడు వచ్చి నిల్చి తమి నన్నాసించి యిమ్మంచుబల్
కాగారూఢినిఁ బల్కినేని నిజమూర్ధం బైన నేమైన నా
భోగాధీశునికేనిఁడన్ గలను సమ్మోదంబుతో నీయఁడన్
భోగాధిక్యత దీనికన్నఁ గలదే బుద్ధి న్వివారించినన్ 165

సీ. దానవాచార్య! సంతతము యాచించెడువారికి లేదని పలుక నెపుడు
నాశములేనట్టి నారాయణుఁడు రాఁగ నరసిలేదని యొట్లు లాడఁగలను
దానంబు బాధకుఁ దావలం బగుచుండు నది ధీరులకు శ్లాఘ్యమగుచునుండు
నేదాన మిలలోన నెట్టికష్టము లేనిదై విలసిల్లునో యట్టిదాన
ఆ మంగబలమువంటి దనిచెప్పఁ బడునాదు
రాజ్యమందు విత్తరహితుఁ డైన
వాఁడు లేవులుఁ గొనినవాఁడు దరిద్రుఁడై
వెలయువాఁడు లేఁడు వెదకిచూడ 166

తే భీతుఁ డైనట్టివాఁడును బృథులభూష
వర్జితుఁడు నై చెలంగెడువాఁడు సుప్ర
సాదరహితుఁడు నగునట్టి జనుఁడు లేఁడు
మఱియు నారాజ్యమందున మాన్యచరిత! 167

తే ఓమహాభాగ! తృప్తితో నొనరి తుష్టి
కలిగి హృష్టతతో నొప్పి క్రాలుచుండు
సకలమానవనికరము సతతమేనుఁ
చాన సుఖనై మెలంగుదు థాత్రియందు. 168

వ మునిశార్దూలా! నాకొట్లు దానఫలంబు నుపదేశించితివా నేనట్లు విశిష్టదానఫలంబు
గొందితి నిపు డీబీజశ్రేష్ఠ మగుదానబీజము వ్యర్థంబయిన నీక మహాపాత్రుఁ

డగుజనార్దనునియం దది నాచే నెట్లు పొందింపంబడినదగు నా కది సముకూడె
నేని వేలుపులు సంతుష్టులగుదురు. నాయందది యనుగ్రహమువలనఁ బరుఁడు
కాని హరిజన్మమున నారాధితుండగు నిజము తదారాధనమున నాగోవిందుఁడు
తుష్టినొందఁగలఁడు సంశయములేదు తద్దర్శనము నాకు నుపకారియగు నట్లా
హరి హర్షితుఁడుకాక కోపమున వచ్చి దేవభాగనిరోధకుఁడ నగుననున్నఁ జంపఁ
గమకించెనేని హరివలనఁ గలుగుమృతి కొనియాడఁదగినదగు నాహృషీకేశుఁడు
ననుఁ జంపుట కెట్లు రాఁగలఁడు? మునిశ్రేష్ఠా! దీని నీ వెఱింగి జగన్నాథుఁ
డగునారాయణుఁడు సముపస్థితుఁ డగుచుండ దాన విష్ణుపరుఁడ వయిన నీచేత
నాలోచింపఁదగినది కాదే యని భాషించుతఱి 169

వామనదేవుఁడు బలియజ్ఞశాల కేతెంచుట

క. మునులార! వినుఁడు నుడివెద, వనజభవోద్భవుఁడు నైన వామనుఁ డంతన్
మునిసృష్టిసురక్షయుతుఁ డై, దనుజేశుని యజ్ఞభూమి దరియం జొచ్చెన్ 170

క. వనమాలి రాకడం దమిఁ, గని స్వీయపురోహితుండు ఘనుఁడగు నాతం
క్రునితోడ మఱల బలివిభుఁ, డనె విజ్ఞులు సంతసింప నలివర్ష ముతోన్ 171

వ. మహాత్మా! శ్రీహరి యేకారణమున ననుఁ యాచింప నాత్మ నెంచివచ్చెఁ? నాహరి
సకలచేతస్సాక్షిగాఁ సకలభూతమయుండును చింత్యుఁడు నైయుండి మాయా
వామనరూపియై నాగృహంబున కెట్లేతెంచె నని పలుకునెడ 172

తే యజ్ఞవాటంబుఁ జేరినహరినిఁ గాంచి, దత్ప్రభావంబువలనఁ దత్కాంతివలన
విగతవీర్యులు నై దైత్యవిభులు కలఁతఁ, జెంది రాలోనఁ దాపసశ్రేష్ఠ లలర

సీ గాధిపుత్ర వసిష్ఠగర్గాది లగుమునుల్మతిగొంద తైనట్టి మానివరులు
సవనంబునందుండి జడిసిరి బలి తనపుట్టుక సఫలమై పొనరె ననుచుఁ
దలఁచె చిమ్మటఁ గలంతనుఁ జెందియున్నట్టి మనుజుఁ డొక్కండైనమాటలాడ
కుండి వేత్రోజ్జుఁగా నురుభక్తి నర్చించె దేవదేవేశునిఁ దివిరి పిదప

ఆ దేవదేవవిభుఁడు దివ్యవామనరూప, ధరుఁడు నైన శౌరి తాపసులను
నమ్రుఁ డైనబలిని నలియజ్ఞకర్మాధి, కారయుతులయతులఁ గాంచి మఱియు

చ. ధనికుల యాజకాధ్వరసదస్యసవాన్నులఁ గాంచి వేర్కొనఁ
వని సవనస్థు లైనమునివ్రులు సభ్యులు సర్వపాత్రుఁడై
తనరెడువామనేశ్వరునిఁ దత్క్షణమే వినుతించి మేలుమే
లనుచు వచించి రంద అపరిమాలనచేయుచుఁ బల్కి రాయెడన్ 175

ఉ. ఆదనుజేశుఁ డంతఁ బులకాంకితగాత్రుఁడు నై కరంబునన్
మోదమునొడ నర్ఘ్యవరముం గొని శ్రీహరిఁ బూజచేసి ని

ఖేదతఁ జెంది సంస్తుతినిఁ గీర్తితభక్తి నొనర్చి మించి త
త్పాదములందు శీర్షమునుఁ దాల్చి నమస్కృతి యిట్లనెన్ 176

క వదుగా! యెవ్వఁడ వెవ్వరి!, బుధుతవో? రావేది నీకుఁ? బురుణింపుమనీ
నడవడికఁ జూడ వెడఁదా, కడలేరెను నేఁడు నాదు క్రతువుగులంబున్ 177

ఖ శ్రీరమణీవరశిష్టా, చార కృపాధారభూరిసత్యవివారా!
నీరాకను నాజన్మము, ధారణి సఫలంబు నయ్యె ధన్యుఁడ నైతిన్ 178

మ వరరత్నంబులొ కన్యలో గృహములో వస్త్రంబులో గోవులో
కరులో మూడలొ మేడలో వనులలో గ్రామంబులో సొమ్ములో
హరులో దివ్యరథంబులో కనకశయ్యాస్థానులో భూములో
ధరణీభాగమొ కాక యే మడిగెదో? ధన్యాత్మగణ్యా! తమిన్ 179

క. అనఘా!, వినుఁ నీకేయది, మనసున కెన యగునొ దాని? మమతఁ దలిర్పన్
మనసార నిడెద నియ్యెడఁ, గొనినను బాలించుటొప్పుఁ? గురుదయతోడన్ 180

వ ఇట్లు నిలింపవైరి లెంపుపెంపుసొంపున నింపుగఁ బలికిన విని హర్షించి భగవంతుఁ
డైనవామనుఁడు ప్రమోదగర్భితములును సస్మితగంభీరములు నగుమాటలతో
నిట్లనియె 181

క. పావకశరణార్ఘంబున, నీ వసుధఁ బదత్రయమ్ము? నతిహర్షముతో
భావించి నాకు నొసఁగుము, భూవర! సత్కీర్తి వచ్చుఁ? బుణ్యము కలుఁగున్.

ఆ. బంటివాఁడఁగాన? నొకటి రెండడుగుల, మేర పుడమిచాలుఁ? గోరినట్టి
వారి కిడుము రత్నవసుధాదులనుఁ బేర్మి, దానతోమసాంద్ర? దానవేంద్ర.

సీ. మునులార! వామనమూర్తి యిట్లనుఁ బలుకఁ బాలించి? బలివిభుండు
నలినాక్ష్యుత! మూఁడుపదములచే నెట్లు యోజింపనీకుఁ బ్రయోజనంబు
వఱలును శతలక్షపదమాత్రమైనను యాచింప నగునని? యసురవిభుఁడు
చెప్పిన విని నవ్వి? శ్రీశుఁడు పలికెను, దానవేశ్వర పదత్రయముఁ గోరి

తే. నేఁ గృతార్థుఁడ నైతిని? నిజము చాలు
నఖలవిత్తాదులనుఁ బర? యాచకులకు
నిచ్ఛ మున్నట్టి తీరున? నిమ్ము నీకు
దానిచే మోక్ష మొనఁగూడు? ధరను మిగుల. 184

వ అని యమ్మానవకుండు పలికిన గృహమేధి యిట్లనియె. 185

మ. వసుధాభాగము వేడితో యువతుల? నాక్రించితో వేడ్కలో
వసునాగాశ్వమణిప్రవాళజగతీ? స్వీకృతుల? గోరితో
పసిబాలుండవు గోరనేరవు మహా? భాగ్యంబు నాచెంత సొం
పొసలారఁ గని కొంచె మిమ్మనుచు నీ? వెట్లార్థ్యభావించితో.

వ. అసిన మొగంబునఁ బిలుననగవు నిగనిగఁగుల్క మాయామానవకుఁడు బాణజన
కున కిట్లనియె 187

ఉ. దానవనాథ! నా కిపుడు ధ్రండమొ ముంబియొ యాతపత్ర మో
మానిత మైనకుండికయొ ధ్రమానము నీభువనాశ్వి త్తముల్
మానిను లేల భూషణవిధ్రమానము లేల పదత్రయంబు స
మ్మాన మొనర్చి యిచ్చుటయొ ధ్ర మంచిది, మేరు వాసంగిన ట్లగుఁ 188

తే ఇట్లు పలికెడు సర్వేశ్వ్రరేశుఁడైన
వామనునిమాట లాలించి ధ్ర బలివిభుండు
మోద మొప్ప పదత్రయధ్రమ్మును నొసంగె
శ్రీశునకు దివ్యసత్కృపా ధ్రవేశునకును 189

క. బలిదత్తజలము కరమున, సలలితగతిఁబడిన జూచి ధ్ర సంతసపడి స
భ్యులుఁ చూచుచుండఁ గడిమిఁ, బలనుఁగ నావామనుండ ధ్ర వామనతనుఁడై

వామనమూర్తి విశ్వరూపంబు ధరించుట

ళా ఇంతింతై పరికింపఁగాఁ బుడమిపై నింతై ప్రభోత్కర్షచే
నంతై పుష్కరవీథిమీఁదఁ దమినల్లంతై నిశాధీశుపై
నంతై సూర్యునికంతయై ధ్రువునిపై ధ్ర నంతై మహాలోకమం
దంతై దివ్యపదోన్నతుం డగుచు ధ్ర బ్రహ్మాండాంతగుఁడై వెసఁ 191

తే మానివరులార! వినుఁడు శ్రీమాధవుండు
పద్మలోచనుఁ డగునట్టి ధ్ర వామనుండు
నిఖలదేవమయంబు నై ధ్ర నెగడు విశ్వ
రూపమునుఁ జూపెఁ జెప్పెద ధ్ర రూఢిదాని 192

వ. ఇట్లు కేశవుండు త్రిగుణమయం బగువిశ్వాకారంబుఁ దాల్చి విశ్వంబును గగ
నంబును నాకతలంబును భువనాభోగంబులును సకలంబునుఁ దానై కలసి
మెలసి భూలోకంబు నతిక్రమించి భువర్లోకంబుఁ దాటి సువర్లోకంబునకుఁ
బోడనై మహర్లోకంబుఁ దలఁకడచి జనలోకమున కుచ్ఛ్రయుండై తపోలోక
మునకు మీఁదై సత్యవిష్టపమునకంటె సొన్నత్యమును వహించి బ్రహ్మాండ
ముల నిండి మహాదేహుండై నయనంబులఁ జంద్రసూర్యులును, శీర్షంబున
స్వర్గంబునుఁ, బాదంబుల భూమియు, బాహాంగుళులఁ దిశాచంబులునుఁ, గరాం
గుళుల గుహ్యకులును, జానువుల విశ్వేదేవులును, జంఘుల నమరోత్తము లగు
సాధ్యులు, నంగంబుల వసురోదేవతలును, దృష్టి నఖిలనక్షత్రములునుఁ, గేశ
ముల సూర్యకిరణములునుఁ, దారకల రోమకూపములును, రోమముల మహా
ఋలును, గరముల విశ్వక్కులునుఁ, జెవులం దిగశ్వినులును, ఘ్రాణంబున వి

బలుఁ డగుపవనుఁడునుఁ, బ్రసాదంబున జంద్రుండును, మనసున ధర్మంబును, వాక్కున సత్యంబును, జిహ్వయందు వాగ్దేవియుఁ, గంఠంబున దేవమాత యగునదితియు, బలంబున విద్యలును, మైత్రంబున స్వర్గద్వారమునుఁ, గను బొమలం దృష్టిపూషులును, ముఖంబున వహ్నియు, వృషణంబులఁ బ్రజాపతులును, హృదయంబునఁ బరమేష్ఠియుఁ, బుంస్త్వమునఁ గశ్యపమునియుఁ, బృష్టంబున నష్టవసువులును, సకలసంధుల మరుద్గణంబును,వక్షస్థలంబున నేకాదశరుద్రులును, దైర్ఘ్యంబున మహార్ణవంబులునుఁ, గుక్షినిం గంధర్వులునుఁ, గటితటంబున రమామేధాకాంతిధృతిసర్వవిద్యలునుఁ, దేజస్సునఁ దపోమహత్తులును, శరీరకుహుల నధికబలు లగుదేవతలుఁ, గాంతిం బళుబంధాగ్రజన్మచేష్టితములునుఁ గలవాఁడై శంఖచక్రగదాశార్ఙ్గదండఖడ్గాద్యాయుధతూణీరచారు

విరాజితుఁడునుఁ, గిరీటమకరకుండలకేయూరహారకౌస్తుభమణివనమాలాంబర కంకణవిభ్రాజితుండును, నసమానతేజోవిలసితుఁడును, సునందనాదిపరిచరవాహినీవృతుండునై బ్రహ్మాండంబు తనమేని కప్పాలెఱింగునపుండు విజృంభించునెడ

సీ. గురుబలు లైనట్టిఘోరదైత్యేంద్రులు దేవమయంబునై తేజరిల్లు
తద్విష్ణురూపంబు దర్శించి దహనునిఁగన్న పతులరీతిఁ గదలఁజాల
కుండి రంతట రాహుసోత్తముఁ డగుచిత్తురుఁడు కోపమున లేచిరూఢినయనుఁ
డై రెండుతోఁబల నాకేశవునిచరణాంగుష్ఠమునుఁబట్ట నాగ్రహించి

ఆ. చక్రి వానిమెడను జరణాంగుళంబునఁ, దునిమి మించి సర్వదుష్టదైత్య
దానవులనుఁ జంపి ధారణి నంతట, నిండి వెలిఁగె నంత నేర్పుమిగుల. 194

చ. సురపరిపాలనక్రియను సొంపిలుచక్రికిఁ జంద్రభాస్కరుల్
ధరణిని మించిపోవులతఁ దద్దయుఁ గన్నొన వీడుసంస్థులై
పరఁగుచు వెల్లి రంతట నభంబును దాఁటఁగ సప్తదేశము
గరకరిఁబోంది రందుపయిఁ గ్రాలినజానుగు లైరి చెచ్చెఱన్. 195

చ. సరవి నురుక్రముండు నగుశౌరి సనుస్తము నాక్రమించి భీ
కరు లగుదైత్యులన్ దునిమి శాంతుకిఁ జేయ భువనత్రయంబు ని
ర్జరపతి కిచ్చి విస్తృతధరాస్థలికిం దగఁగ్రిందఁ బొందికన్
బరఁగు రసాతలంబు నిడెఁ బాలిని దానవచక్రవర్తికిన్. 196

వామనమూర్తి బలిని పాతాళమం దుండుమని చెప్పుట

క. సుగుణాఢ్యుఁడు ప్రభవిష్ణుఁడు, ఖగవాహనుఁ డఖిలసాధ్యఁ గణపతి యగు శ్రీ
భగవానుఁ డంత బలివిభు సుగమస్థితిఁ జూచి పలికెఁ సొంపెసారఁగ. 197

తే. దైత్యనాయక! నీచేత దత్తమైనజలము నేఁ గొన్న హేతువు వలన నీకుఁ
గల్పపరిమాణవిలసితకాల మొనరఁ, గలదు వినుమింకఁ జెప్పెదఁ గౌతుకమున

క. వైవస్వతమనుకాలము, పోవఁగ సావర్ణిమనువు పొడమినవేళన్
దేవతలకు నీ వధిపుఁడ, వై వాసిఁ గాంచఁగలవు భాస్వల్కీర్తిన్ 199

తే అసురనాయక! నేఁడొల్లి యధికభక్తి
నర్చితుఁడ నైతి సురలచే నందువలనఁ
బంచసప్తియుగము లవఁకు నీదు
రాజ్య మొసగితి నిర్జర రాజునకిట 200

క ఏవారు రిపులొ సురపతి, కావైరులు ధాత్రిపై నిరయంతస్థ్యులు స
ద్భావులు నగుదురు నాచే, వావిరి నిఁకమీఁద దైత్యవర యోడింపన్. 201

క. దనుజేశ! సుతల మగుచున్, బొనరెడి పాతాళలోకమున మద్వచనం
బునుఁ గొని యానతి మీఁఅక, ఘనతన్ వర్తించుచుండు భూనయశో మలరన్

సీ. ప్రాసాదశతములఁ భాసిల్లి ప్రోత్ఫుల్లపంకజకాసారవనవృక్ష
శుద్ధసరిత్తటశోభిత మగునట్టి పాతాళభూమినిఁ బరమగంధ
సహితుఁడవును రూపసంపన్నుఁడవును భర్మరతోన్నభూషణరాజితుఁడవు
చందనస్రగ్విచ్చ్ఛారుగాత్రుండవు గానన్నృత్యానందగాఢతోష,
తే. భరితచిత్తుండవై శతభామినీయుతుండవై విప్రనిర్జరస్తోమమునకు
బాధ యొనరింప కీ వెంతవఱకు నుందు,వంతపర్యంత మతిభోగ మనుభవింపు

చ ఎపు డమరాగ్రజన్ములకు నీవు విరోధముసేయ నెంతువో
కపటమనంబుతో నపుడె గ్రక్కునఁ ద్రాళ్లకుఁ జిక్కి సృక్కి దుఃఖగతి నొంది వేసటనుఁ గ్రాలుచు దారుణకర్మకుండ వై
చపలత నొందఁ గాఁగలవు సత్యము దానవదైత్యశేఖరా! 204

క వనమాలి యిట్లుపలికిన, విని తేవాతేవడుచు దైత్యవిభుఁ డాశౌరిన్
గని కేల్మోచి వచించెను, వనజోదరసద్విచార! భావవిదూర! 205

క. పాతాళంబున నశనము,చేతఁ ప్రీతిదము నగుచుఁ జెలఁగెడిభోగం
బాతతసత్కీర్తులకగతి, చేతను సమకూరు నాకు చింతింపంగన్ 206

ఆ. అనఘ దానివలన నాప్యాయితుఁడఁగాక, భక్తితోడ నెపుడు భావమందు
దలఁతు నిన్ను మించు దానవేశుఁడు వేఱ, నాలకించి శ్రీశుఁడనియె మరల.

క. క్రవ్యాదనాథ! సతతము, దివ్యాన్నము నిత్యభోగతృప్తియు నట నీ
కవ్యవహితమై పొనరున్, గ్రవ్యాదులు యుష్మదాజ్ఞ గ్రాలుదు రోలిన్. 208

సీ అవిధిదత్తంబులై యలరుదానంబులు విప్రవిహీనమై వెలయు శ్రాద్ధ
ములు గతశ్రద్ధతో మొనయు హవ్యంబు లదత్తఫలమైన యధ్వరము లవిధి

కృతములౌ క్రియలును గ సతమున వ్రతములౌ సదధీతములుగతో జలవిహీన
పూజలదర్భలై గ పాసఁగుసతాకార్యంబు రాజ్యము లేక పెంపారుహోమ
ఆ సమితి నీకు ఫలము గ సరవి నీయనుఁగల
వెపు దెవండు భక్తి గ నిట్టిచోటు
నాశ్రయించి కొన్నిగయూక్రియలనుఁ జేయఁ
నేర్చెనేని వాఁడు గ నిశ్చయముగ 209

తే అసురభాగుఁడు కాఁ డెపుడైన బుడమి
వినుము భవ్యాశ్రయంబునై గ విపులపుణ్య
మైనవిష్ణుపదప్రద గ మందె వందు
స్నానమొనరించి సద్భక్తి గ సహితుఁ డగుచు 210

వ విధికృతము లగువ్రతంబులను శ్రాద్ధములను సత్క్రియలను జేయునో వాని కవన్నియు నక్షయములై పొనరఁగలవు, సందియములేదు జ్యేష్ఠశుక్లద్వాదశి యం దుపవసించి ద్వాదశియందు విష్ణుపదంబున స్నానుఁడై వామనుని దర్శించి తనశక్తికొలఁది దాన మొనర్చినవాఁడు పరమపదంబు నొందఁగలఁ డనిచెప్పి మరల నిట్లనియె 211

క నొప్పులు వ్యాధులు బాధలు, తప్పులు లేకుండఁగలవు గ తథ్యము తమి నీ
విప్పుడు చను మచటికి సాం, పొప్పు నటం చనుచుఁ జెప్పె గయురుతోమమునన్

వామనుఁ డదృశ్యుం డగుట

క బలి కీవరమునుఁ ద్రిభువనములు శక్రున కిచ్చి రూపుమును దాచి జనం
బులకు నదృశ్యుం డయ్యెను, జలరుహనాభుండు చూడ గ సంయములా రఁ! 213

క సురపతి ముల్లోకంబులఁ, బొరిఁబొరి బూజ్యుండు నగుచు గ భువనంబుల భా
సురమతి నేలెను నిర్జర, పరులందఱు మ్రొక్కుచుండ గ బ్రస్తుతిసేయఁ 214

క బలిపాతాళభువంబును, సలలితగతి నాశ్రయించి గ జలజాక్షుఁడు నా
వనమాలిని మఱిలోపల, దలఁచుచు వర్తించుచుండె గ దానవులారా! 215

క ఇటు లేతన్మాహాత్మ్యము, బటుభక్తి వచింపఁబడెను గ వసుధ నెవం డా
దట నాలించునొ కిల్బిష, పటలం బాతనికిఁ బోయి గ భద్రం బొనరుఁ 216

సీ బలిచక్రవర్తికిఁ గ బ్రహ్లాదునకుఁగల్గినట్టిసంవాదంబు గ హరికి బలికిఁ
బొసఁగినమంత్రితంబును విష్ణుబలి కథితంబుఁ దలంచిన గ ధన్యవితతి,
నాధులు వ్యాధులుగనితీయకష్టము ల్సొందవు రాజ్యంబు గ మీఁదినిఁ గోలు
పడినవారికి రాజ్యపదమొనఁగూడును గలుషమడంగు నీకథను వినిన
ఆ భూమిసురుఁడు వేదగమును- బార్థివుఁడు భూమి
వైశ్యుఁ డధికవిత్తభాగ్యములను

శూద్రవరులు విపులసుఖతతులను వేడ్కఁ
బొందుచుందు రెపుడు భూతలమున. 217

క. అనియిట్లు రోమహర్షణ, ముని వామనుదివ్యచరితమునుఁ జెప్పిన వే
డ్కను నాలకించి ఋషివరు, లని రాసంయమినిఁ జూచి యతిశయభక్తిన్.

సరస్వతీనది జన్మక్రమము.

తే పరమసరిదాఖ్యయును మహాభాగ యైన
యీసరస్వతి భూమిపై నెట్లు పుట్టె
మొనసి యిట్లు కురుక్షేత్రమునకు నేఁగె
మాకు దయతోడఁ దెలుపుము మాన్యచరిత 219

సీ వసుధలో నాయది బ్రహ్మసరోవరమునుఁ బొంది పార్శ్వస్థముఖ్యతీర్థ
యగుచు సంతతము దృశ్యాదృశ్యయై యిట్లు యాదసాంపతిదిశనకుచుండు
బ్రహ్మవిద్వర! యిట్టి భవ్యతీర్థప్రభానమునెల్ల వివరించి పలుకుమనుచుఁ
బ్రార్థింప లోమహర్షణుఁ డాజి వారితో మునులార! శాశ్వతమునఁ జెలంగి
తే యాపగావర్యయై తనరారునట్టి, యీసరస్వతి జనియించె నెలమిఁ బ్లక్ష
శాఖయందునఁ దనుభక్తిసంస్మరించు, వారిదురితంబులనుఁ బాపవసుధమీఁద
తే ఆమహానది శైలసహస్రములను, రయము మీఱఁగ భేదించి రమ్యపుణ్య
వారియై వైతరణిమిశ్రితవనమునందుఁ, దివ్యగమనమునం బొచ్చెఁ దేజరిల్ల
క జనగిఁగనుఁగొని పొరిఁబొరి, నానందము పొడమఁజుండ నపు డలిభక్తిన్
మానక మ్రొక్కి మృకండుని, సూనుండు నుతింపఁదొడఁగె సుస్థిరమతియై

మార్కండేయుఁడు సరస్వతీనదిని స్తుతించుట.

క ఓదేవి! నీవు శుభదవు, వేదారణి వమలమతివి విస్తృతపుణ్యా
పాదకవు, లోకమాతవు, సాదరగుణమణివి, సత్యచరితవు జగతిన్. 223

క ఏపద మేపదసత్తై, ప్రాపగునో మోక్షబోధపదవికి నది యు
ద్దీపించును నీయందు న, కూపారజలంబు మాడ్కిఁ గామరొప్పంగన్ 224

తే అంబ! నీయందు నతఁడుఁ డైనబ్రహ్మ
ముఖ్యరముకాని దగువిశ్వ మధివసించు
నగ్నిహోత్రుఁడు దారువునందు గంధ
మవని యందుండుచందాన నరయ నెపుడు. 225

సీ దేవి యొక్కఁడ స్థిరాస్థిరలసత్ప్రాణవాఙ్మనస్థానగతియు సర్వంబు మిగుల
కలదు లేదనునది కలదో చూడఁగ నట మూర్త్రయస్తుసమ్మానమైన
భువనత్రయంబులు మూఁడువేదంబులు కళలు మూఁడునుఁ బావకత్రయస్తు
మూఁడుజ్యోతిస్సులుమూఁడువర్ణంబులు మూఁడుధర్మంబులుమూఁడుగుణము

తే. లఖలభూతులు వేదత్రయమ్ము మూఁడు
ధాతువులు పితృతతియవస్థలునుమూఁడు
వలరు నదియొల్ల నీరూప మిగుచునుండు
నవని నిన్నెన్న నాతరమా నె యరయ 225

తే అబ్జయోనికి నాద్యముగా నిన్న, దృష్టులై శాశ్వతంబులై తివిరి సోమ
పాకసంస్థితికలవియైబహుమానిన్న, తంబులై యేవి వెలయునో ధాత్రిమీఁద.

క. వానిని విజ్ఞులు నిత్యము, మానసమున నిన్నుఁ దలఁచి మమతదలిర్పఁ
గానలిఁ జేయుచు నుందు ర, నూనం బగుభక్తితోడ నురుతోషులు నై. 228

క నినుఁ దలఁచుచు సీయంచలి, వనముం దే వాఁడు క్రుంకి భక్తియుతుం డై
లనపితరులకుఁ దిలోదక, మును విడుచుకొ వాఁడు మిగులఁబుణ్యుఁడుకాఁడే.

సీ. నిర్దేశ్యరహితమై నిత్యమెయర్థమాత్రాశ్రితమై దివ్య మైనదగుచుఁ
బరమమై యవిభాగ్యభగ్నమై పరిణామరహితమై తనరారుచుట్టి యిట్టి
నీరూపు మెన్నంగ నేనుశక్తుండనే యన్యుఁడు శక్తుఁడే యభినుతింప
నరయఁ దాలోష్ఠజాన్వాదులలోనఁ నిత్య మేది చెప్పంబడె నెలమి నద్ది
ఆ పద్మనాభ దివ్యపారమేశ్వరీమృడయోని, భాస్కరాబ్జయోని పద్మభవుని
వజ్రిదేవవహ్ని వాయుగంధర్వులు, దివ్యకాంతిచయము దిశలు మతియు

వ. విశ్వాలయంబు, విశ్వరూపంబు, మహేశ్వరలక్ష్యంబు, సాంఖ్యవేదాంతవేద్యోక్తం
బు, బహుళాభాస్థిరీకృతంబు, సదసత్తులును, నొకటియైయుండి వెక్కురూప
ములు నొంది వెండియు నొకటెనరికము, భావభేదసమాశ్రితంబు, నామరహి
తంబు, షడ్గుణాఖ్యంబు, బహునామవిలసితంబుఁ, ద్రిగుణాశ్రయంబు, నానా
శక్తివిభావజ్ఞంబు, నానాశక్తివిభావకంబు, సుఖాతిశయసుఖకరంబు, నిష్క
లంబు, సకలంబు, సమస్తలోకంబు, దైవ్యక్తాదైవ్యక్తవ్యవస్థితియు నీయందు
వ్యాప్తంబైయుండు నాశేయుతస్థూల సూక్ష్మపదార్థములకును భూమ్యాకా
శపరభాగములందెల్ల నశించువానికి నీవు దృశ్యవై రాజిల్లుదువు సతత మేది
విరూపమో సకలరూపమైన దెయ్యదియో భూతములం దల్పమైనకర్మ మేది
యో శ్రుతిలేఖలం దేగి సుస్థిరాధారసహితమయ్యెనో తత్సర్వంబు నీరూపమై
రాణించు ననిగొనియాడుచున్న మహత్తుఁ డగుమార్కండేయమహామునిం
గాంచి విష్ణుజిహ్వయైన సరస్వతీనది యిట్లనియె 231

క మునినాథ! నన్ను నేస్థల, మునుఁ బొందింపంగఁగలవొ భువి నే నాచో
టునిఁ జూచి రాఁగలం దను, ననిశవతండ్రితను నగుచు నతిశయకీర్తిన్ 232

క అని యాదేవి వచించిన, విని మార్కండేయమౌని విభుఁడపు డాదే
వినిఁ జూచి సారెసారెకు, వినుతించి నమస్కరించి వేడుకఁ బలికెన్ 233

తే. మొదటిఁ బొల నబ్జయోనిచే నొనయుదాని
కవలనాగవ్రాదంబు చెంగాపారుదాని
కవ్వలనుఁ బుణ్యకర్తఁడౌ నకుంఠమునిచే
చేత నాకృష్ట మగుకురుక్షేత్ర మొప్పు. 234

సరస్వతి కురుక్షేత్రమునుఁ బొంది ప్రవహించుట.

క. ఓయమ్మ! దానినడుమునుఁ, బాయని దగుభూమియందుఁ బ్రవహించుచుఁ బొ
మ్మా యనులమునినజలయుత, వై యిపు డమరాళు లెల్ల నానందింపన్. 235

క. మునివరులార! మృకండుని, తనయుం డీరీతిఁ బల్కఁ దద్దయుఁ బేర్మిం
జనె నది వెల్లువతోఁగల, సిన చే తత్క్షేత్రమందుఁ జెలువము మీఱన్ 236

సీ. పుణ్యతోయయు మహాపుణ్యదాయిని యైనయాసరస్వతి యట నమరునట్టి
రంతుకమునుఁ బొంగిరమణ నంతనె కురుక్షేత్ర మెల్లనుఁ దాటిగాఁ జెలువుమిగిలి
పడమటికడఁ గూర్చి ప్రవహింపుచున్నది యచ్చోట మానిసేవ్యములు నైన
తీర్థసమ్రము లేజరిల్లుచునుండు, బ్రహ్మప్రసాదంబువలనవానిఁ

తే. దెలియఁజెప్పెద వినుఁడు తత్తీర్థరాజ
తతిఁ దలంచుట పుణ్యంబు దర్శనంబు
పాపనాశంబు స్నానంబు భద్రదంబు
వృజినకర్ములకైననుఁ బృథివియందు. 237

కురుక్షేత్రతీర్థప్రశంస.

మ ధరపై నెవ్వరు తీర్థదేవతలఁ బ్రత్తం బందు థ్యానింతురో
కర మావేల్పులఁ దృప్తిచేయుదురో యాగాంతీంచుచున్ శ్రద్ధ నా
వరతీర్థంబులయందు స్నాతు లగుచు న్వ్రక్తింతురో వారు సు
స్థిరకైవల్యముఁ జెందుచుందురు మహాదీప్తి న్విజృంభించుచున్ 238

క సకలావస్థగుఁడైన, బ్రకటాశుచి యైన శౌచపరివృతుఁ డైన
సకలేశు నెవఁడు తలఁచునొ, వికలుషుఁ డతఁ డంతరమున వెలుపల నరయన్

క. వనజాతునిసంస్మరణము, ఘనభవనగవజ్ర మగుచుఁ గ్రాలుచు నుండున్
మనుజుం డనిశము దానిని, మనసునఁ దలపోయవలయు మాటికి భక్తిన్ 240

సీ. శ్రేష్ఠంబునౌ కురుక్షేత్రంబుఁ గూర్చి నే బోఁగలవాఁడ నాభూవి యందు
నివసించుచున్నాఁడ నిజమని యిటువంటిమాటఁ బల్కినవాఁడు మహితపాప
రహితుండు నౌ గయాశ్రాద్ధంబు సోగ్రహ మరణంబు కిడిమి బ్రహ్మాంబునందుఁ
బొనరు సుజ్ఞానంబు పుణ్యకురుక్షేత్రమున నుంట నీనాల్గుముక్తివిధము

ఆ. లనుచు బుధులు పల్కఁ గమలతీర్థసరస్వ, తీనదీద్వయద్వితీతరంగి
ణులకు నడుమ నెట్టి నెలవు రాజిల్లునో, దాని మానివరులు థాత్రియందు

వ. దేవనిర్మితం బగుబ్రహ్మావర్తదేశం బని వక్కాణింతురు మనుజుఁడు దూరగ
తుఁడయ్యెనుఁ జిత్తమందుఁ గురుక్షేత్రమునకుఁ బోఁగలననియు నట నివసిం
చుచుండెద ననియు భాషించిన నఘుకహితుం డగు కురుక్షేత్రసరస్వతీతటవా
సునకు బ్రహ్మమయజ్ఞానంబు సంభవింపఁగలదు నిస్సంశయమని మరల నిట్లనియె.

క సురసిద్ధసాధ్యపన్నగ, గరుడోరగమానినాథ గంధర్వాదుల్
కురుజాంగలదేశంబును, నిరతము సేవించుచుండ్రు నిర్మలమతులై. 243

క. మునివరులారా! తత్పే, వనమున బుధుఁ డాత్మయందు బ్రహ్మంబును వే
డ్కనుఁగాంచుచుండునిత్యము,ఘుఁడుపక్వతరహితుఁడగుచుఁగదలనిపూర్ణున్. 244

వ అస్థిరం బగుమనుష్యశరీరముఁ జెంది మోక్షమునుఁ గోరుమానవులు పాపకర్మ
లయ్యు నియతాత్ములై నివసించువారు బహుజన్మసంభవదుష్కృతములఁ బాసి
పరిశుద్ధులై శాశ్వతుఁడును హృత్పద్మసంస్థితుఁడు నగుపరమేశ్వరునిఁ గాంచు
చుందురు బ్రహ్మవేది కురుక్షేత్రములను వానిచెంతనుండు పుణ్యసరోవరంబు
లను సేవించుపురుషులు పరమపదప్రాప్తులగుదురు 245

సీ రమ్యనక్షత్రతారాగ్రహారాళికిఁ గాలమునఁ గల్గుఁ గడిమిఁ బతన
భయము కురుక్షేత్రభవ్యస్థలంబునఁ జచ్చినవారికిఁ జగతిఁ బతన
సాధ్వసం బొగి లేదు సరవి నేస్థలమందు బ్రహ్మాదులును మునిప్రవరు లమర
సత్తము ల్గంధర్వసాధ్యయక్షాదులు స్నానాభిలాషము సంతతంబు

తే వెలయ నుందురో నిత్యము వేడ్క నచటి
కరిగి స్థాణుహ్రదంబున నధికభక్తి
కలితుఁడై మున్ను మానవుఁగణ్యుఁ డాత్మ
కామమునుఁ జెందు నిక్కము కలదె శంక? 246

తే జనుఁడు నియతుంబువలనఁ గాసారమునకు
మ్రొక్కి పలుమాఱు రంతకుమునను గ్రుంకి
భక్తియుక్తుండు నై సరస్వతినిఁ జేరి
పాపములఁ బాపుమని మ్రొక్కి వాంఛ మునిఁగి. 247

వ. పుష్పధూపనై వేద్యము లిచ్చి యక్షేంద్రా, నీప్రసాదమువలన నే నీస్థలంబున
రాజిల్లు వనకాసారనదీతీర్థంబుల సేవించుటకై చనుచున్నాఁడ ననిశము విష్ణు
మొనర్పకు మని నయభయవినయభక్తులతోఁ బ్రార్థించి పలుకనగు 248

చ అని యిటు రోమహర్షణుఁడు హర్షముతో వచియింప మౌను లా
మునిఁ గని పల్క రత్యధికపుణ్యము లౌ నదులేఁటిన్నవా
వనముల నేఁటిఁ సకలపావనతీర్థములం దదీయగా
నానఫలమెల్లఁ జెప్పుము; దయారస మాత్మఁ జెలంగ నియ్యెడన్ 249

ఆ విబుధవర్య! యిట్టి విధులచే నేతీర్థ, మునకు నెట్టిఫలము మొనయుచుండు

నట్టిఫలము మాకు ని నతిక్రమ భాషింపు, మనఁగ బల్కి కోపహర్షణుండు

కురుక్షేత్రవనన ప్రశంస.

క మునులారా! కురుక్షేత్రం, బున నుండినవనులనావ ములఁ జెప్పెద వా
నిని వినుఁడవి కిల్బిషనా, శనఁరములు పుణ్యదములు ని జగతిఁ గానన్ 251

వ కామ్యవనంబు, దేవమాతృవనంబు, వ్యాసవనంబు, నలకసూర్యవనంబులు,మధు
వనంబు, పుణ్యశీతవనం బని యి ల్లీడువనంబు లుండు నవి శ్రేష్ఠంబు లైనవియుఁ
బాపహరంబు లైనవియు నై విలసిల్లుచుండు నదీనామములఁ బలికెద నాలిం
పు ఁ, సరస్వతీ, వైతరణీ, గంగా, లమ్బు, కౌశికీ, దృషద్వతీ, హిరణ్వతీనామం
బుల నేడునదులు కిల వవి సుధాజలశ్రేష్ఠంబులుఁ బాపహారంబులుఁ బుణ్యప్రదం
బులై యుండు వానియందు సరస్వతీనది సదా జలప్రవాహాయై యొప్పుచుండును
వర్షాకాలమందుఁ బ్రవహించునదియై తక్కినదులు ప్రకాశించుచుండు నాన
దులందలిజలంబు ప్రావృట్కాలమునఁ బుణ్యదంబని చెప్పంబడె నీనదులన్నిటికి
నొకగతియైనను రజోదోషంబు లేదీనదీవరంబులు తీర్థమాహాత్మ్యమువలనఁ
బుణ్యదాయకములై రాజిల్లుచుండు సంయములారా ! పంకపారమగుమహాతీర్థ
గమనస్మరణస్నానఫలంబుల నాలింపుఁడు 252

ఆ కడుఁగి మొదట రంతుకంబునుఁ గని నరుఁ
డధికబలుఁడు నైన ని యతమనసును
జేతు లెత్తి మ్రొక్కి ని స్థిరమతి యై తీర్థ
యాత్ర మొదలుపెట్ట ని నగునుఁ బూన్కి 253

తీర్థప్రశంసక్రమము.

సీ. అంతట నిర్మల ని మైనమనంబున నతిపవనంబున ని కరుగవలయు
నతిచే నేచోట ని నాచరింపంబడె బుత్రవాంఛారతి ధూతపము
నలి మాఱి నచ్చట ని నరుఁడు స్నాన మొనర్చి నిర్జరనూతియై ని నెగడు నదితీఁ
బూజించి దోషమూహవర్జితుఁ డైన పుత్రుని శూరునిఁ ని లొందు భాస
తే మానవవితతుల్యవిమానమెక్కి, కాంతితోడుత సర్వలోకంబులందు
నిచ్చానిచ్చనతీరున ని ముచ్చటలరఁ, జనును జని లేక క్రమ్మఱ ని సంతసమున.254

చ పరమమునీంద్రులారా! వరభక్తినిఁ బిమ్మట దానిమాటి శ్రీ
హరికి సమీపభాగతల ని మైనదటం చని వన్నెకెక్కి యీ
స్థిరను సుపుణ్యదాయకము ని శ్రేష్ఠము నౌ హరివాసభూమికిఁ
నిరుపమకీర్తి నేఁగ నగు ని నిశ్చయనూర్గము నాత్త నెన్నుచున్ 255

క విమలస్నానజలంబున, సమధికమతి మానవుండు ని స్నాతుండయి తె
ద్వివమలోకుఁ గాంచి నాక, ప్రమథాధిపవిష్టపములఁ ని బరువడి సెందున్. 255

క. పరమేశుని బలరాముని, బొరి నేకాదశినిఁ గాంచు నపురుషుఁడు కలిదు
స్తరపాపజనితదోషో, త్కరగహితుం డగును నిజము నా కాశ్యపియందున్ 257

సీ. మునులార! పిమ్మటమూఁడులోకములందుఁ బారిప్లవాఖ్యతోఁ బ్రబలుచుండు
నట్టితీర్థమునకు నరిగి మహాభక్తి నాతీర్థమునఁ గ్రుంకి యమరనిచయ
కలితుఁ డౌ పరమేష్ఠిఁ గాంచినపురుషుఁడు బ్రహ్మయజ్ఞఫలంబుఁబడయు నచట
రాజిల్లుచున్నది రహిఁ గౌశికీతీర్థసంభవం బైనట్టి సంగమంబు
ఆ సరవి దానియందు స్నాతుఁ డైననరుండు
తిరము నగుచు మిగులఁ దేజరిల్లు
పరమపదముఁజేరి బహుసుఖయుక్తుఁడు నై
వెలయుచుండు నెన్ని వేఁడ్కతోడ 258

క. వినుఁ డడవియందుఁ జేసిన, ఘనదోషము లెల్లఁ బోవుఁగడువడితోఁ ద
ద్వనగాహనమాత్రం బగు, మనుజునకు నిజంబుగానుఁమహిపై జూడన్ 259

తే. అంత దక్షాశ్రమంబున నరిగి దక్ష
వాసనాధుఁడు పార్వతీపతియు నైన
భవునిఁ గని సైంధవాధ్వరోపలముఁ జెంది
పుణ్యశీలుండు నగుచుండు భువి నరుండు 260

క. మనుజుం డంతట శాలూ, కినతీర్థముఁ జేరి మునిఁగి నిరిఖానిత్యుఁ డౌ
వనజాతుఁ గొలిచి మదివలఁ, చినలోకము నొందు నఘముఁ జేవిరహితుఁ డైన.

తే. ఆజ్యదధిసంయుతేంబుభవ్యంబునైన, నాగతీర్థవరంబునఁనరుఁడు మునిఁగి
భుజగభయవర్జితుండునై భూమివీఁడ, నతత మొప్పారుచుండునుసంతసమున.

వ. విప్రేంద్రులార! దాని కవ్వల నరణోద్ధారకంతుకం బనుశివవరతీర్థంబు కల దచ
టికిఁ బోనగు నాతీర్థము దొకరేయి మునింగి తత్తీర్థస్థితుఁడును ద్వితీయద్వార
పాలకుఁ డగుయక్షునిఁ బూన్కిఁ బూజించి బ్రాహ్మణుల భిఁపఁజేసి మ్రొక్కి
యక్షేంద్రాభవదనుగ్రహమువలన నే నఖలకలుషవర్జితుండ నైతి నాచే నివుడే
ఫలసిద్ధిఁ బొరఁబడెనో దాని సంసారమందుఁ బొందుగఁ జెందుచున్నాఁడ గటా
ఓంపు మని యిట్లు యక్షునిఁ బ్రార్థించి క్రన్నన బంచనదంబుఁగూర్చి పోనగు
నాస్థలంబునఁ దొల్లి భక్తలోకవశంకరుఁ డగుశంకరుఁడు పెక్కుపరక్కసులకు
వెఱపునుఁ బుట్టించునదుల నైదింటిని నిర్మించె నందుచే నఖలసమయములం
దాతీర్థము పంచనదం బని చెప్పంబడును రుద్రునిచే నెచ్చోటఁ గోటితీర్థములు
స్నష్టింపఁబడె నాచోటు త్రిలోక్యవిఖ్యాత మగుకోటితీర్థ మని పలుకంబడు.
దానియందు మనుజుఁడు స్నానముఁచేసి కోటీశ్వరుఁ డగుగరళకంఠుఁ గాంచి
సతతశ్రద్ధాగర్భుఁ డై పంచయజ్ఞఫలప్రాప్తుం డగు నట నఖలదేవతలచే వామన
దేవుఁడు సుప్రతిష్ఠితుఁడయ్యె నాతీర్థంబున మునింగినవాఁ డగ్నిష్టోమఫలంబు

సెందు నశ్వినతీర్థమున స్నాతుఁడైనమానవుఁడు శ్రద్ధాసమన్వితుఁడును, జితేంద్రి
యుండును, రూపవంతుండును, భాగ్యవంతుఁడును, యశోవంతుండు నగు
చుండును 253

ఆ విష్ణురచిత మగుచు నవిఖ్యాతిఁగాంచిన,వరవరాహతీర్థ మవారియందు
నరుఁడు శ్రద్ధతోడనలిఁ గ్రుంకి విమలుఁడై, చనును బరమగతికిఁ జాలుదీప్తి.

ఉ చందురుఁ డెట్టిచోట మును సాహస మొప్పఁ దపం బొనర్చి పెం
పొందినరోగము న్విడిచి మోదముచెందెనొ యట్టిభూమిలో
సుందరుఁడైనచందురుని శోభనతీర్థము వెల్లు దానికిఁ
బొందుఁగ నేఁగ నా నరుఁడు పూర్ణపుభక్తి చెలంగుచుండఁగన్ 255

సీ ఆశుభతీర్థంబునందు స్నాతుఁడై సోమేశ్వరునిభక్తి జూచి రాజ
సూయాధ్వరఫలంబు సుభగు లెన్నఁగఁ బొంది లెవులును విడనాడిదీప్తినలరి
దోషవర్జితుఁడు నైఋతిహిరణ్యాంశులోకంబుఁ జేరి చంద్రునిఁ గూడిచెలువ మమర
లలినొప్పుచుండు జ్వాలామాలనాథునిభూతచయేశునిఁ బూజచేసి

ఆ పురుషుఁడవని మరలఁ బుట్టఁడు వినుఁ డేక హంసతీర్థమందు నధికభక్తి
మునిఁగినట్టి నరుఁడు భూమిధేను సహస్రఫలము నొందు మానిభవ్యులార!

క. కృతశౌచతీర్థసేవను, హితమతిఁ గావించు నరుఁడు కృతశౌచుం డా
తతపుండరీకఫలగుఁడు, సతతానందుండు నగుచు జగతిఁ జరించున్. 267

ఆ. హరునివాస మగుచు నలరు ముంజవటంబు
నందు నొక్కరాత్రి నతులభక్తి
నుపవసించు మనుజుఁ డుర్వి గాణాపత్య
మతగతుండు నగును మాన్యులెన్న 268

వ మాసేంద్రులారా! ఆతీర్థంబునందె మహాభాగయు భువనప్రసిద్ధయు నగు
యమునికల దాచోటున కరిగి తజ్జలంబునఁ గ్రుంకినఁ బాపహరంబగు నంతట
బుణ్యాకరం బగుకుశతీర్థద్వారముఁ జేరి దానికి నమస్కరించి భూసురుల
భుజింపఁజేయనగు. 269

ఉ అంతట జామదగ్న్యకృతమోహ్వకపుష్కరతీర్థభూతలా
భ్యంతరసీమఁ జేరి కడుమోదమత్తముతోఁ బితృపూజచేసి య
త్యంతకృతార్థుఁడై పురుషుఁ డశ్వమఖోరుఫలంబు నొంది తా
మంతువహించువాఁడును సమంజసభాగ్యుఁడు నౌను ధాత్రిపై 270

క పూనిక నెవఁ డటఁ గన్యా, దానముఁ గార్తికమునందుఁ దదుగనిప్రీతిన్
మానుగఁ జేయునొ దేవత,లానరునకు నిత్తు రాత్మ నలరినఫలమున్ 271

క నెఱదానము లేమైనన్, గఱిగొఱలేకుండఁ జేసి గణ్యులు మెచ్చన్
నెఱనెఱ పరలోకంబున, గఱువతనం బొప్ప నెప్డుక్రాలుచునుండున్ 272

సీ. అనిశ మచ్చట మహాయతుఁడౌ కపిలుండు ద్వారపాలకుఁడునై స్వయముగాని
వెలయుచు దుష్కృతవిఘ్నంబుఁ గావించి దుర్గలినెడఁబాపితోంగలించి
మెలయునులూఖలమేఖల యనుమహాయతీనిభార్య ద్వయీయతని కొప్ప
నది దుందుభినిఁగొట్టి యనిశోముఁ దిరుగాడు చుండిసపుత్ర ద్వయీయొనరు పాప
ఆ విషయజనిత ద్వనవెలఁది నొక్కఁ తెఁ బొడఁ, గాంచి కనలి భేరుఁగడిమిఁ గొట్టి
పలికె భామ! నీవు వస్తుపుత్రేప్పతా, న్వితవు నైనయొడల వినుము పేర్చి 273
ఆ భూతవేశ్మమందుఁ బొరిఁ గ్రుంకి యచ్యుత
స్థానమున వసించి దధిని శకట
కూబరమునఁ గుడిచి కుడివెట్ట కిటనుండు
మనుచుఁ నీకుఁ బగటియందు నేను 274
క. పలికితి నీ వారితెఁ, మలయుము కాదనుచు రాత్రి మరలివేనిఁ
బొలయఁ జేసెద నిక్కను, కలికిరొ యని నుడువ నాపెఁకంపించి వెనన్ 275
మ కరమా యతీనిఁ జూచి మ్రొక్కి వినుతుఁ బ్లావించి యోదేవి నఁ
గరుణం జూడుము కోప మేలను మహాకౌతూహలం బొప్పఁ ద
త్పరనై యొయొడఁ బ్రోవు మీవనుచు వే నాంజీంచి దీనోక్త ద్వయి
వరభక్తి న్వినుతింప యతీని దయఁ భాసించె నాబోఁటితోన్ 276
క. మానిని యల్పంబైనను, భానుగ్రహణంబు కలిగి భాసిల్లుతతిఁ
మానుగ సరస్వతీస, మ్మానితజలమందు గ్రుంకి మలరహితవు నై 277
ఆ. సకల సిద్ధసాధ్య చారణగంధర్వ, రాజిరాజితంబు రమ్యభోగ
వాసమైన నాకభాసురలోకంబుఁ, జేరఁగల వటంచుఁ జెప్పి చనియె 278

పరశురామలీలావర్ణనము

క అని యిట్లు రోమహర్షణ, మునివర్యుం డాడి మాని ముఖ్యులతోఁ గ్ర
న్ననఁ బల్కెఁ దద్ధవరమహి, మను భక్తిచెలంగ నపుడు పరితోత్సుకుఁడై
క ఘనభక్తిని రామప్రభ, మున కెలమిఁ బోవ నగును ముందుపటుఁ జేయో
వినుతుఁడు జమదగ్ని మహా, మునిసుతుఁ డౌ రాముఁ డవని పులఁబటి వెసన్,
చ. తనువులఁ బిల్చి తద్రుధిరధారలతోడఁ బ్రపూరితంబు లై
మొనయు హ్రదంబు లైదిటినిఁ బొందుగఁ నందొనరించె నంచు నే
వినితిని నాఘనుండు పితృబృందము నాదృతివిఁ ఆ దీక్షతోఁ
దనియఁగఁ జేయ వా రతిముదంబును జెందినమానసంబులన్ 281
ఉ రాముని జూచి పల్కిరి పరాజితభార్గవరామ! సన్మహో
ద్దామ! జనాభిరామ! గుణధామ! జగన్నుతనామ! రామ నీ
భీమపరాక్రమస్థితికిఁ బ్రేమకు భక్తికి సారెసారెకుఁ
మేము విశేషమోదమున మించినవారము నైతి మీయొడన్, 282

ఉ భూరియశోభిరామ! మదిఁ బొంగుచు నెట్టివరంబు నిత్తఁజీ
నోరెదో దానిఁ గైకొనుము కూడు శుభంబు ధరిత్రి నీకు సాం
పారఁగ నంచు వా రిటుల నబ్జ లసత్ప్రభవాధ్యుఁడు న్మహో
దారుఁడు నైనవాఁడు ముఖరంబు నిజాత్మనుఁ జెంపునొందఁగన్. 283

క వినువీథియందు నుండెడి, తనపితరులతోడఁ బల్కుఁ నెద్దయు భక్తిఁ
ఘనులార! మీరు తృప్తిఁ, బొనరినవా రైతిరేని నిది బుధు లగ్గింపన్ 284

సీ కూరిమి నీతోఁ గ్రొక్కి నొనసాఁగఁ జేయుఁడు భవదనుగ్రహమున నవని మరలఁ
బటుతపస్సిద్ధినిఁ బడయఁగోరెద రోమభూతుఁడ నైన నాచేత గాత్ర
ముత్పాదితంబు నై యొప్పారె నందుచే భవ్యయుష్మత్ప్రభావమునఁ బాప
రహితుఁడ నై నేను నాణింప నగు నీవ్రసంబులు తీర్థభూతంబు లగుచుఁ
ఆ బుడమి వన్నెకెక్కి పొలుపారఁగల నని, రాముఁ డాడినట్టి రమ్యశుభద
భాషణముల శ్రోత్రపాత్రంబుఁగా విని, పితరు లతని కనిరి ప్రీతు లగుచు.

క అనఘా! పితృవర్గముపైఁ, దనరిన సద్భక్తివలనఁ దద్దయు మెచ్చఁ
ఘనమైన దగుచు నీతప, మనయను సొంపారుచుండు నవనీస్థలిపై. 286

ఆ తనయ! కోపతాపరహితుండ వై ననీ, చేత నేనివలనఁ జెనకి తీవ్ర
మొగిని భూరిశోణితోత్పాదితం బయ్యె, దానఁ బాపముక్తి తనరు నీకు 287

క ఆరాజులు గర్వితులై, ఘోరాటినిఁ గూలి రాత్మ నొరుకర్మములఁ
దారుణ నీవ్రదములు సెం, పారం గల విష్ణు పాపహారతీర్థములై 288

ఆ సంశయంబులేదు నీచాలవెలుంగు నీ, మదుఁగులఁ జెవండు మహితభక్తి
వెలయుఁ గ్రుంకి తనదుపితరులకునుఁ దృప్తిఁ, గలుఁగఁజేయఁగలడొగాధభక్తి.

చ అనిశమ్ము వానికిం బితరు లాత్మఁ జెవంగుఫలంబు సర్వశో
భనకరసుస్థిరామరనివాసముఁ జేర్మి నొసంగ నేర్తు రి
ట్లని శ్వేజవహ్ని లాతనికి నాయొడఁ గోరినకోర్కె లిచ్చి పెం
పున వినుతించి మాయ మయిపోయిరి తాపసులార! యత్నతిన్. 290

క ఇటు లీరామ్రదములు, పటుపుణ్యాకరంబు లగుచు భాసిల్లె ధరన్
వటుఁడు శుచివ్రతుఁడై యా, పటుపుణ్యహ్రదములందు భక్తిచెలంగన్.

తే స్నాతుఁడై రాముఁ బూజించిచాలమేటి, పసిడిఁజెందును సంయతవ్రతుఁడు తీర్థ
సేవి యైనట్టిపురుషుండు శిష్టవంశ, మూల మనుతీర్థరాజంబుఁ బొందిప్రీతి

క మునిఁగి సమూలనిజాన్వయ, మును సరళం బుద్ధరించుఁ బొరి సతీక్తిన్
గనఁగా యశోవణాఖ్యను, బొనరెడుతీర్థంబుఁ జేరి పురుషుం డందున్ 293

ఆ మునిఁగి శాస్త్రశుద్ధిఁబొంది వినిర్మల, కాయుఁ డగుచు మగలఁ గాశ్యపినిఁ
జేరకుండునట్టి చిరపుణ్యలోకంబు, నందు వెలయుచుండు ననఘులార! 294

సీ తీర్థతత్పరులునై / దీపించుసిద్ధులు తీర్థంబులం దొగిఁ / దిరిగి యిచట
సొంపారుతత్కాయ/శోధనతీర్థంబుఁ జేరక వారెంత/సేపు దనుక
నుందురో యందాక / నురుభక్తిసంయత మగునాత్మఁ దత్తీర్థమందుఁ గాయ
మును ముంచి క్రమ్మఱి / బుడమికి రానట్టి పరమపదస్థితిఁ / బడయుచుండు
నంతటఁ బ్రభవిష్ణుఁ / డైనవిష్ణునిచేత నెట సర్వలోకంబు / లెలమినుద్ధృ
తే. తంబు లయ్యెనో యచ్చోటఁ / దనరి మూఁడు,
భువనములలోన విఖ్యాతిఁ / బొందినట్టి
విష్టపోద్ధారతీర్థంబు / వేఱుఁ జేర
వలయు మునిచంద్రులార! సద్భక్తిగదుర. 295

మ. హరి నామస్మరణాత్మమా మతసుతో / నాతీర్థవర్యంబునఁ
బురుషశ్రేష్ఠుఁడు క్రుంకి శాశ్వతుఁడునై / పొల్వారు మానాథశం
కరులఁ గూర్చి నమస్కరించి వినుతు / ల్గావించి నిష్కర్షుఁడై
సురలగ్గింపఁగ ముక్తికొందును లసచ్ఛోభోన్నతిన్నిత్యమున్. 296

శా శ్రీలక్ష్మీపతిచెంతఁ జేర్చువఁ డయి / చెన్నారి భవ్యంబు నా
సాలగ్రామసమాఖ్యతీర్థమునకుఁ / సచ్ఛీలుఁడై మానవుం
డోలిఁ జేరఁగనా తదీయజలమం / దుత్సాహియై క్రుంకి పా
పాలిం బోవిడనాడి ముక్తికరదీ/వ్యల్లోకమండొ ధరన్ 297

చ అనిశము లోకవిశ్రుతము/నైన కపిలహ్రదనామయుక్తమై
తనరినతీర్థమున్ననుజ/తల్లజుఁ డంతటఁ జేరి దానిలో
మునిఁగి పవిత్రు లైనపితృ/పుంగవులఁ ద్రిదశేశమానులఁ
దనిపి సహస్రగోఫలముఁ / దద్దయు నొందును నిశ్చయంబుగన్. 298

మ వరగాత్రాశ్రితుఁడై మహాబిబుధుఁడై / వాగీశముఖ్యామరో
త్కరసంసేవితుఁడై జగచ్ఛుభదుఁడై / తద్భూమిసంవాసుఁడై
వరదుండై తనరారుచున్నకపిలుఁ / బాదాప్పదర్శించి దు
స్తరపాపంబులఁ బాసి ముక్తినిఁ గనుఁ / జారుప్రభోత్కర్షతోన్ 299

సీ. భానుతీర్థమునకు / భక్తితోఁ జని క్రుంకి మనుజుఁడు నియమితమానసమున
నశనవర్జితుఁడు నై / యలరుచు దేవతాపితృవర్గమునకును/వితతతుష్టిఁ
గావించి దశశతకరదేవుఁడును జగత్త్రయవిశ్రుతుండు నౌ / తరణిఁ జూచి
పురుషుఁ డగ్నిష్టోమ/పూర్ణఫలుండునై కమలమిత్రభవంబుఁ / గాంచి జ్ఞాన
తే కలితుఁడై ముక్తిఁ జెందునుఁ / గ్రమముతోడఁ
దీర్ఘసేవాభిలాషతోఁ / దివురువాఁడు
పౌరి భవానీవనంజేరి / భూరిభక్తి
నచట నభిషేక మొనరించి / హర్ష మొదవ 300

క. గోకోటిదానఫలమునుఁ, బ్రాకటముగఁ బొంది కీర్తి భాసిల్లి లతో
లోకమున కేఁగి సుఖమ్మై, వీఁక న్వర్తించుచుండు విస్తృతదీప్తిన్ 301

ఆ. ధాత సుధనుఁ దొల్లి త్రాని లేల్పఁగ దాని
వలన సురభికలిగి బలిభువంబు
నాశ్రయించి యచట నలరారుచుండఁ ద
ద్ధామధేనువునకుఁ గాంతి నిగుడ 302

లే. తల్లులై లోకమాతలై ధర్మరూప, కలిత లైనట్టి సురభులు కడిమిఁబుట్టి
వానిచేఁ దత్సమస్తంబు వ్యాప్తమొయ్య, సందు లేకుండ మునికులచంద్రులార! 303

క. సవకరుఁ డైనవిరించికి, నవిదితమగుఁగాను కామ్యతనులు నై
లివిరి విగి పిలువఁ గన్నన, వివరంబును వెడలివచ్చి వెలిఁ దిరుగాడున్. 304

క. ఆరంధ్రద్వారంబున, వారుణవదనుండు భక్తవత్సలతను వి
స్తారకృపాసాగరుఁ డౌ, హారంబుఁడు స్వేచ్ఛవిహితమతి నుండున్ 305

క. నరుఁ డాగణతతిఁ గని దు, ర్భరదారుణపాపసంఘపరివృతుఁ డగుచున్
బరఁగి బలవిషయుఁడై సు, స్థిరలోకమహావిభూతిఁ జెంది సుఖంచున్ 306

ఉ. ముక్తికరంబునై వెలసి పొల్పెసలారెడిసంగిని న్మహా
సక్తినిఁ జేరి తద్విమలచారుజలోత్కరతీర్థమందు స
ద్భక్తినిఁ గ్రుంకి శ్రీలనయపౌత్ర సమస్తసుభోగవేదికా
యుక్తుఁడు నై జనుం డధికభోగ్యుఁడు నై కను ముక్తివాసమున్ 307

క. బ్రహ్మవక్త్రోదమునం, బ్రహ్మార్పణ మనుచు నరుఁడు భక్తి న్మనుఁగన్
బ్రహ్మజ్ఞానియు నై స, ద్బ్రహ్మాంబునుఁ గాంచుఁ గాంచుఁ బ్రాణచ్యుతుఁడై 308

ఆ. విప్రులార! పిదప విపులసరస్వతి, ద్వారపాల మనుచు వన్నెకెక్కి
నట్టిరంతుకమున కరుగనొనట మవా, యుఁనాథుతీర్థ మమరు నెలమి 309

శా. ఆతీర్థంబునఁ గ్రుంకి బంధురనిరాహారుండు నై జ్ఞానమూ
ర్ణితఁ బ్రీతిఁగ నొంది నిర్మలుఁడు నై చెల్వొందుచున్ యుష్మదం
ఘ్రీతాధీశుమవాప్రసాదమునఁ బంకవ్రాతముఁ బాసి వి
ఖ్యాతిం గామితకార్యసిద్ధిఁ బడయున్ ఘనాఢ్యుఁ డేపారఁగన్ 310

సీ. అంతటమునినుత మైనబ్రహ్మావర్తమునకుఁ బోనగునట్టి ముఖ్యతీర్థ
జలమందు జలకంబు సల్పి మర్త్యుఁడు పరబ్రహ్మంబు జెందునుఁ బాపి నంత
మిగుల శ్రేష్ఠంబునై మించుసు తీర్థకమునుఁ గూర్చి పోనగుఁ బురుషుఁ డందు
నిత్యముఁ బితరులు నిఖలామరులఁగొడి వర్తించుచుందురు వాంఛతోడ
ఆ. నచటఁ బైతృదైవకార్యనయం దతి, హర్ష మొప్ప నిర్మలాభిషేక
మును నొనర్చెనేని పొరిబాశ్వతాశ్వమే, ధంబు నొంది పైతృతతినిఁ దనుపు

క క్రమ్మఱి మనుజుఁ డవంతికి, సమ్మతితోఁ బోయి మిగుల శ్రద్ధాన్వితుఁ డై
పమ్మిన కామేశ్వరతీ, ర్థమ్మున సుస్నాతుఁ డగుచుఁ దగువసుధితిన్ 312

చ. సమధికరోగముక్తుఁడయి చయ్యన బ్రహ్మము నొందు మాత్మతీ
ర్థమున సుభక్తితో మునిఁగి రమ్యతనూజుల నిత్యలక్ష్మినిఁ
విమలపదోన్నతిఁ గనును వేడ్క నరుండు నిజమ్ము పుణ్యస
త్తము లరు దందుచుండ ఘనతాపసనాయకులార! యారయన్ 313

క. అంతట నియతాశనుఁ డై,సంతతనియమంబుతోడ జనుఁ డురుదీక్షా
వంతుం డై సీతావన, సంతర్పణభూమిఁ జేర జనునా భక్తిన్. 314

క సచ్ఛరితులార! వినుఁడీ, హెచ్చగుమోదంబు మిగుల హితమతులై మీ
జిచ్ఛోట నుండుతీర్థం, బెచ్ఛోటను లేదు చూడఁ బృథ్వీస్థలిపై 315

క. జనుఁ డట్టి తీర్థదర్శన,మున నిరువదియొక్కతరముఁ బొందినజనులఁ
దనిపినవాఁ డై కీర్తిని, గను నిజముగ ధాత్రియందుఁ ఘనులు నుతింపన్. 316

క మనుజుం డొకతతీఁ గేశము,లను దానందడుపఁ బెట్టు లావగుదురితం
బును బాసి పూతుఁ డగునా, పనితప్పకచేయవలయు భావింపంగన్ 317

క. శ్వవిలోమాపహమని యీ,భువిపై బ్రఖ్యాతితోడఁ బొదలెడితీర్థం
బవగీర్ణ మగుచు శ్వజమ్యగ, నివహంబులవలన నెవుడు నెగడుచు నుండున్.

తే. భూమిసురులార! సంతతపుణ్యకరము
నై ప్రకాశించు తత్తీర్థ మందుఁ బ్రాణ
ముల నిరోధించి నిజరోమములను ద్విజులు
పెలికి పూతాత్ములై కాంక్ష విమలగతిని 319

సీ మునులార! యచ్ఛోట ముజ్జగంబులవన్నె నలరిన నైనదశాశ్వమేధి
కం బనుతీర్థంబు కలదు దానిజలంబునందు సద్భక్తినిఁజెంది మనుజ
వరుఁడు మునింగి తత్ఫలఁగుఁ డై చెలువొందు నంత జగత్త్రయమందు వాసిఁ
దివిరెడి మానుషతీర్థంబునకు నేఁగ నగును శ్రద్ధాయుక్తుఁ డగుచు దాని

ఆ. దర్శనంబువలన దద్దయుఁ గిల్బిష, వితతిచేతఁ దాను విడువఁబడిన
వాఁడు నగునుఁ దత్ప్రభావంబు వినిపింతు,వినుఁడు వేడ్కతోడ వీనులలర.

మానుష తీర్థప్రభావము.

ఆ. వివిధలుబ్ధకాస్త్ర విహతితోఁ గృష్ణమృ,గంబు లార్తిఁజెంది గణ్యమగుచు
రూఢినుండు నాసరోవరంబునఁ గ్రుంకి, భూమిసురులు నగుచుఁ బొనరుచుండ

క. సకలకిరాతులు తద్ద్విజ, నికరంబుల నడిగి రంత నిజశేరములచేఁ
గవికలై మృగగణములు, చకితస్థలి నెచటి కరిగె సంయములారా. 322

చ. వడిఁగొని తన్మృగావళులు వచ్చి కలంకును జేరి నీటిలోఁ
బడి వెడ మున్నినేమొ చెడి వానిగతి న్వివరించి సత్కృపఁ

వడి నుడువఁగ దగుఁ గడిమి ।। బొడబులారా! యటన్న వార లా
చెడుఁగులఁ జూచి యిట్లనిరి ।। చిత్తము లత్తఱి సత్తు నొందఁగన్ 323

ఆ. మేటిబోయలార! ।। మే మామృగములము, రవ్యమైన మీసారస్సనందు
మునిఁగి తత్ప్రభావమున మానుషత్వంబు,నందినట్టి వార ।। మైతి మవని 324

క. ఆకారణమున మీ రిపు,డీకాసారంబునందుఁ ।। బృథుమానసముం
గైకొని క్రుంకి విమత్సర,ధీకలితులు నై విశేషతీర్థప్రజయిన్. 325

ఆ పాపముక్తు లగుచు ।। భాసిల్లఁగలరన, నంత దానియందు ।। నాకిరాతు
లపుడు మునిఁగి నిర్మలాత్ములై నాకలో,కమున కరిగి రతుల ।। కాతుకమున

క మానసీంద్రులార! రొవ్వరు, మానుషతీర్థప్రభావమానితగాధన్
మానుగ విందురో మోక్ష,స్థానంబున కేగి వారు ।। తను నుందురొగిన్. 326

వ ఇట్లు రోమహర్షణుండు మానుషతీర్థప్రభావంబు వక్కాణించిన విని మునులు
సంతసించి మునీంద్రా! కురుక్షేత్రవిలసితశేషతీర్థమహిమముల భాషింపు
మనుటయు. 327

కుసుమవిచిత్రవృత్తము:—

కరిపతిపాలా ।। కర్బురచేలా, పరజనపాలా ।। భవహరనామా
పరశివధామా ।। భవనుతనామా, శరధిగభీరా ।। చతురవిహారా! 328

క పరమేశ్వర కరుణాకర, గురుడోరగసిద్ధసాధ్యగంధర్వమునీ
శ్వరనుతసుందరమందిర, శరణాగతపాల రామ ।। చంద్రనృపాలా! 329

ద్రుతవిలంబితము వారవిరించి సురాధికభావనా, ధరణిపాలన ।। దానవనాశనా!
మురనిశాచర ।। పుంగవశోషణా, సురవిభూషణ ।। సుందరభూషణా! 330

గద్య ఇది శ్రీరామకృష్ణానుమాసాదితకవితాప్రభవ హరితసకులాన్వయప్రభవ
రామవర్ధులవంశోద్భవసాగరసుధాకర కొండయకుమార బుధజనవిధేయ కొం
డయనామధేయప్రణీతమగు తెలుఁగు వామనపురాణవందుఁ జతుర్థస్కంధము.

శ్రీ ర స్తు

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రాయనమః

తెలుఁగు వామనపురాణము

పంచమ స్కంధము



సీతాహృత్పద్మకోమల
భాసుతాపనదివ్యభాస్కరనిత్య
వాస మహోన్నత శివకర
దాసావనతీవ్రకామ దశరథరామా! 1

కోమలవర్ణాంచిత మనులకు తురుష్కేంద్రతీర్థ మహిమాంశకట్ట

క. విన నానా నారదునిం, గోనుఁడైన పుల స్త్యునిం గమసీయగతిం
వినిపించినట్లు మునులకు, ననితరమతిఁ బల్కి రోమహర్షణుఁ డెలసిన్ 2

సీ. ద్విజులార! మానుషతీర్థంబునకు ముందు నాఁగా నామవిఖ్యాతితోడ
వెలసి బ్రాహ్మణసమేవిత మైన నది కోసుదవ్వునదీప్రితోరదనరు నచట
నాజ్యపరిప్లుతమై తీరసిద్ధపూ ర్ణామాకథాస్థాంబు సరవి సగ్గ
జన్మల కెవ్వరు సంప్రీతి నిత్తురో పాపంబు లే దట్టివారికెప్పు
తే. డాపగా నదిఁ బొందియుం దతులభక్తిఁ
జెలఁగి యెవ్వరు శ్రాద్ధంబు చేయఁగలరొ
వార లాత్మమనోరథ ఫలనమేతు
లై ప్రకాశింపఁగలరు సాల్యమ్ము ధాత్రి 3

క. వినుఁ డాపురుషుని పితరులు, మునమందుఁ దలంచుచుండ్రు ముహి మద్వంశం
బునఁ బుత్రుఁడొ పౌత్రుండో, జనియింపంగలఁ డటంచు సంయమి లారా! 4

మ. విదితశ్రద్ధ చెలంగ నేజనులు సద్వృత్తంబుతోనాపగా
నదికిం బోయి తిలోదకంబుల వము న్నా దేయకీలాలమం
దుఁ దమిం బ్రీతులఁ గానుఁ జేయుదురొ దోర్దండా దానిఁ మేము తృ
ప్తిఁ దగఁ జెందెద మాత్మవంశలతవృద్ధిం గోరుచు న్నిత్యమున్ 5

చ మనుజవరుండు భాద్రపదమాసమునం దసితాఖ్య పక్షమం
దెనయుచతుర్దశీతిథినిఁ వ్యాప్తుఁడునై యపరాహ్ణసంజ్ఞమై

గనఁబడువేళఁ బిండములఁ గ్రన్నన నిచ్చినవాఁడు కిల్బిషం
బును నెడఁబాసి మోక్షమునుఁ బొందునుఁ దాపసులార! యెంతయున్ 6

క బ్రహ్మోదుంబర మనుచుం, బ్రహ్మజ్ఞులచేత నెన్నఁబడి ముఖ్యంబౌ
బ్రహ్మస్థానమునకుఁ దా, బ్రహ్మజ్ఞుం డరుగవలయుఁ భక్తి దలిర్పన్ 7

తే అచటఁ బ్రహ్మర్షికుండంబు నఁ లచరుచుండు
వానిజలమందుఁ గ్రుంకినఁ మానవునకు
సోమఫలము లభించును నఁ సుభగ! సప్త
పరమమునిసుప్రసాదంబుఁవలన మిగుల 8

వ ముసీంద్రులార! దానివిచారంబు నుడివెద సావధానచిత్తులై వినుఁడు 9

సీ గౌతమ జమదగ్ని నఁ గాధిపుత్ర వసిష్ఠ కశ్యపాత్రిముసీంద్రఘనులు భవ్యుఁ
డైనభరద్వాజఁమూసీంద్రుఁ డీయేడు రనోన్యముగఁ జేరి నఁ యచటనట్టి
విపులకుండంబుఁగాఁవించిరి దానికి సరియైనకుండంబు నఁ జగతిలేదు
మునిసేవితమ్మునై నఁ మొనయుకతమ్మున నఁ రహిని బ్రహ్మోదుంబరం బటంచుఁ 10

ఆ బలుకఁబడెను దీర్ఘవర్యమా తత్తీర్థ, మందు మునిఁగి నరుఁడు నఁ వ్యక్తజన్మ
రహితుఁ డైననలువ నఁ రమ్యలోకము చెందుఁ, బంత దీనియందుఁ జేయఁదగదు

ళా ఆరమ్యస్థలమందుఁ దైత్యగణతృఁ ప్తార్థార్థుఁడై యెవ్వఁ డిం
పారఁ ధూసురుఁ దృప్తిఁజేయఁ గలఁడో నఁ బాగొప్ప సంప్రీతులై
కారుణ్యంబునఁ దత్పితృప్రభులు వేఁడ్క నాతనికి నిత్యవి
స్తారాభీష్టము నీయఁగాఁ గలరు నిశ్శంకాత్ములై యెప్పుడున్ 11

తే జనుఁడు సప్తర్షులనుఁ గూర్చిచాలభక్తి, చెలఁగి వేర్వేఱ స్నానంబుఁచేసెనేని
తత్ప్రసాదంబువలన సత్యంబుగాను, సప్తలోకేశ్వరుండగుఁసరవి నచట 12

సీ విగతకల్మషులార! నఁ వృద్ధకేదారసంజ్ఞితుఁ డైనదేవుండు నఁ చెలఁగు వేడ్క
నలితీర్థిస్వయముగా నఁ నలరు నాస్థలమందు నఖలపాతకభగ్న నఁ మైనరగుచుఁ
గపిలాఖ్యతీర్థంబు నఁ కాలువిశ్రుతమునై తత్తీర్థమందు సద్భక్తిఁ గ్రుంకి
మనుజుఁడు దండిసమన్వితుఁడై రుద్రు నర్చించి మరుగుపా నఁ టమరఁబోయి

తే. వలిమలల్లునిలోకంబుఁ నఁ బడసి మెఱయు
నట మనుష్యుండు స్నాతుఁడై నఁ యధికభక్తి
తర్పణముసేసి చొలకత్రయముఁ ద్రావి
భవునకుని మ్రొక్కి కేదారఫలము నొందు. 13

ఆ భక్తి చైత్రశుక్లపక్షచతుర్దశి, వాసరమునసచట నఁ భవుని గూర్చి
మోద మొప్ప శ్రాద్ధమునుఁ జెట్టుమనుజుఁడు, పరమగతికి నేగఁబాలి నెగడు.

క భద్రయు దుర్గయు భవ్యయు, నిద్రయు మాయయు సనాతనియు నాయాశ్రీ
రుద్రాణిదీప్తితో నే, భద్రస్థలమందుఁ గలదో నఁ భావం బలరన్. 15

తే. అట్టికాలాస్యతీర్థంబునందు నరుఁడు, మునిఁగి తత్తీరమందునఁ గొదలుదుర్గఁ
గాంచి దుర్గమసంసారగహన మెల్లఁ, దాఁటి ముక్తిని జెందును మేటిదిపి

ఉ. అంతఁ ద్రిలోకవిశ్రుతము నాసరకం బనుతీర్థముఁ గనఁ
సంతసమొప్ప నేఁగ నగుసంతతదుర్లభ మైనదానియం
దంతము లేనిభక్తి నరుఁ డాదటఁ గృష్ణచతుర్దశీతిథిఁ
గంతు విరోధిఁ గాంచి కఱకంరిపదంబును జెందుఁ గాంతిలోఁ 17

ఆ. మూఁడుకోట్లతీర్థములు సరికిం బందు, రూఢి నుండునల్లి రుద్రకోటి
దానినడుమ మిగులఁ దనరుకూపంబున, నలరునట్టి సరసియందు జనుఁడు 18

ఉ శంకరకోటినిం దలఁచి స్నాతుఁడునై శివకోటిపూజని
శ్శంకనుఁజేసి రుద్రుల ప్రసాదమునఁ గతస్వదోషుఁడై
పొంకముతోడ నైంద్రవరపుణ్యవిమానమునెక్కి దీప్తితో
సంకలితుండు నై భవుని చారుపదోన్నతి నొందు నెంతయుఁ 19

తే పురుషుఁ డొక్కఁడ దర్శనమున విముక్తి
నందునో తత్సలం బందు నఘువారంబు
నా యిడాస్పదతీర్థ మొప్పారు దాని
యందు సుస్నాతుఁ డగుచు నత్యంతభక్తి 20

క దేవర్షి చితరుల గురు, భావంబునఁ బూజచేసి పటుదుర్గతినిఁ
బోవిడిచి చిత్తచింతిత, పావనఫలమెల్లఁ గొందు భాసురలీలన్. 21

క. సకలాఘనాశకరమా, ప్రకటితకేదారతీర్థవరమందు నరుం
డకలంకమతిని మునిఁగియు, సకలప్రదానఫలము సరవిఁ జెందున్ 22

ఆ. అచటదుర్లభంబు నగునట్టికింరూప, తీర్థ మొకటి కలదు లివిరిదాని
యందు భక్తిమునిఁగినట్టి పూరుషుఁ డఖి, లాధ్వరములఫలమునందు నిజము

భువనవిశ్రుతతీర్థప్రభావము

సీ. మునులార! సరకాఖ్యపుణ్యతీర్థమునకు ముందఱి నందమై భువనవిశ్రు
తం బనుతీర్థంబు తనరు రూఢిఁగ దానిభవమఖిలాఘుని వారణంబు
నై భువియందు విఖ్యాతమా నట నారసింహాకృతినిఁ బూని చేవ నలరు
రక్కసుఁ గూల్చి లి ర్యగ్యోనిసంస్థితుఁ డై హరి హరిభామలందు భూరి

ఆ. రతినిఁ జెందిశుండ రహి నంతగంధర్వ
సహితు లగుచు దేవ చయములోలి
వరదుఁ డైనహరుని వావిరి నర్చించి
ప్రణుతకాయు లగుచుఁ బలికి రపుడు 24

క దేవా! నరహరియై హరి, భావం బలరార సింహభామాగణసం
భావితరతిచిత్తంబున, వావిరి వర్తించు చున్నవాఁ డతిలీల 25

చ. అని యిటు లాతతో నిబుధులాడ మహాత్ముఁడు నైనశంకరుం
డనితరశక్తితోడ శరభాకృతిఁ బూని మృగేంద్రరూపముం
దనరెడిమాధవుఁ గనుసి ధారుణయుద్ధము వేయు మేటిహా
యనములవాఁకిఁ జేసెఁ బటుయత్నము పెంపెసలారుచుండఁగన్ 26

ఉ లాఁపసులారఁ గయ్యమును దర్పముతో నలిరేఁగిచేయు శ్రీ
వాసపురారు లంతట విభాసితతద్గిదమధ్యపాతులై
వేఁటపాటుతో జనిరి వేగమె తత్తటమందు వేదవి
న్యాసుఁడు మౌనిపుంగవుఁడు నా కలహాశనుఁ డుండి పొంగుచున్. 27

ఆ రావిచెట్టు మొదట రహినుండి తద్ధ్యాన
కలితుఁ డగుచు నాల్గు కరము లొప్పు
హరిని లింగరూపుఁ డైయున్నశంభునిఁ
గాంచి పొగడఁదొడఁగెఁ గాఢభక్తి 28

సీ దేవు డౌ నారసగు వ్యక్తరామంబు ప్రభవిష్ణుఁడైలీలఁ బరిఢవిల్లు
వాసుదేవున కభినందు మంబికాధవునకు మోహరుగ్ధర్మకాల
భరితస్థితుం డగుబ్రహ్మదశేషుఁడునకు జోత నిత్యుఁడనాథనాథుఁ
డును వరబహురూపుఁడును దేవదేవుఁడౌహరునకు మోదు విశ్వాత్ముఁడైన

తే హరికిఁ జేకూర్పు సంసిద్ధుఁ డైనపార్వ
తీశునకుఁ దేజె విజ్ఞాన హేతుభూతుఁ
డగుచు సర్వంబు వ్యాపించునట్టి కృష్ణ
దేవునికి గొల్పు నిక్కము భావ మలర. 29

మ పురుషశ్రేష్ఠులు నైన మిమ్ముఁ గని నేఁ బుణ్యుండనై ధన్యతన్
గరమొప్పారితి నస్మదాశ్రమము బోల్ననాఁబు నయ్యెన్ భవ
త్కరుణా శుద్ధమునై సుపుణ్యచయమై తళ్కొత్తె నాజన్మ మీ
తరుణం బందును దీని వివ్వల జగద్గాఢవ్యథిన్ జూడఁగన్ 30

ఆ ఇటకు నెవఁడు వచ్చి హితబుద్ధిమై క్రుంకి
పావనాత్ముఁ డగుచు భక్తి శైల్య
గణము దృప్తిచేయఁగలుగునో కాఁగల
దింద్రబుద్ధివాని కివమునందు 31

చ చలదళవృక్షమూలమున సంతతమేనువసించుచుండు ని
శ్చలమతి దాని కేనగుఁడు సన్నుతి మిన్నఁగఁజేసి కట్టినె
చ్చెలికిని గట్టుపల్లునకు శ్రేష్ఠపుభక్తిని మ్రొక్కఁగల్గునో
సలలితదీప్తితో నతఁడు సత్యపదంబున కేగు నారయన్ 32

క ఘనుఁ డైననారదుం డిటు, లనె నని భాషించి రోమహర్షణుఁ డెలమిన్

మునులను గన్గొని పలికెను, దనమది సంతోషవార్ధి నిం తద్దయు మునుఁగఁగా. 33

వ. విప్రేంద్రులార! పిదప నుత్తమనాగహ్రదమున కరుగవచ్చు నరుఁ డక్కడఁ దత్పుం డరీకజలమందు స్నాతుఁడై యాగఫలంబు నొందు నాతీర్థంబునఁ జైత్రశుక్ల దశమీవాసరంబునందుఁ జేసినస్నానపానజపశ్రాద్ధంబులు ముక్తిమార్గదంబు లై చెలయు, నచ్చోటునకె నిర్జరసేవితమగు త్రివిష్టపతీర్థంబు పాపనాశనియుఁ గలవు వాని నీటఁ గ్రుంకి శూలపాణియు వృషభకేతనుఁ డగుశంకరుని శంక లేక పూజించినమనుజుఁడు పాపరహితుఁడు నిర్మలాంతరంగుఁడై పరమగతి నొందు, నంత నుత్తమ మగురసావనతీర్థంబుఁ జేరు టొప్పు దానియందు భక్తి యుతుఁడై మునిఁగినవాఁడు భవ్యసిద్ధిఁబడయు నాస్థలమందె రాజిల్లునట్టి లేపర హితతీర్థమందుఁ జైత్రశుక్లచతుర్దశీవాసరంబునఁ గ్రుంకి యటనుండు పరశివు బూజించినవానికిఁ బాపలేశమైన నుండదు 34

సీ గంధర్వసహితులై క్రాలెడియమరులు సాధ్యులు సూనులు సరవివేయి
మేటివర్షంబులు మించునట్లుగ నొప్పతప మెటఁ జేసిరో తాల్మి నట్టి
ఫలకీవనంబున కిలమిఁ బోనగునరుఁ డట దృఢభక్తియందు నధికభక్తి
స్నాతుఁడై పితరులసంప్రీతి నొందించి వేల్పులఁబూజించి విశ్వవినుతుఁ
ఆ డైవసంతకాలసమం డైదుదినముల, ముగియునట్టి యాగసమునఁ దగుఫల
మధికపుణ్యాకరము నానాత్రిరాత్రఫలంబు నొందు నిజముసంబరమున. 35

క. చంద్రోపరాగమందును, జంద్రనిథియం దెవండు శ్రాద్ధము నటఁ ని
స్తంద్రపుభక్తి నొనర్చునొ, సాంద్రమతి న్వానిఫలముఁ జక్కఁగ వినుఁడీ. 36

తే పుణ్యాకరమైన గయయందు భూరిభక్తి
చెలఁగుచుండఁగ శ్రాద్ధంబుచేసి మిగులఁ
బితరులను దృప్తులంజేసి వెలయువాని
ఫలముఁజెందును నిత్యము భవ్యులార! 37

తే ఎట్లు గయయందు శ్రాద్ధంబుఁ బృథులబుద్ధి
తోడఁ గావించి పితరులఁ దుష్టిపఱచు
నట్లె ఫలకీవనంబున నమరునట్టి
వారు శ్రాద్ధంబుఁ జెట్టనా వాంఛతోడ 38

క. ఘనమగుఫలకీవనమును, జనుఁడెవ్వఁడుతలఁచెనేనిసంతృప్తులునై
తనరుదు రాతని పెదరులు, మనసున సందియము లేదు మతిమతిచూడన్. 39

చ. మునివరులార! యక్కడనె పుణ్యము గణ్యము దేవనుండితం
బును నగుతీర్థముం గలదు పూనికఁ దజ్జలమందుఁ గ్రుంకుస
జ్జనుఁడు సహస్రగోఫలముఁ జయ్యనఁ బొందును దేవభాతమం
దును గురుభక్తిఁ గ్రుంకిపితృతుష్టినొనర్చినపూరుషుండిలన్. 40

చ నిరలేము రాజసూయమును నిర్మలసాంఖ్యమునొందుఁ బిమ్మట
గురువరతీర్థమిశ్రకముఁ గూర్చి జనం దగు నందుఁ బూజ్యలై
బరఁగెడివ్యాసమౌని సుర భ్రాన్యఁడు నైనమరీచిగోసమై
కర మిట సర్వతీర్థములఁ గాలిఁగఁ జెప్పెను నేర్పుమీఱఁగన్. 41

క. ఏవాఁ డీతీర్థంబున, వావిరి సుస్నాతుఁ డగుచు వసుధం గలతీ
ర్థావిష్కృతఫల మెల్లను, భావం బలరఁగ వాఁడు పడయును బ్రాఙ్ఞిన్. 42

క. అంతట నియమగరాశన, వంతుండై వ్యాసమౌని వరవనమున క
ర్త్యంతమనోరథయుతుఁడై, సంతసమున నేఁగ నాను సంయములారా! 43

క. జనుఁ డట నుండుమనోజవ, మనుతీర్థమునందు మునిఁగి హతకల్మషుఁ డై
ఘనబుద్ధి నొనరు దేవుని, గని భావస్థితఫలంబుఁ గ్రక్కునఁ బడయున్. 44

క. భూవర! మధువనమునకుం, బోవలయుఁ శుచియు నగుచుఁ బురుషుం డందుఁ
దేవీతీర్థములకల దా, పావనతీర్థమున మున్ని పాపచ్యుతుఁడై. 45

తే పితరులను వేల్పుగములనుఁ బ్రీతినొందఁ
జేసి యాదేవి ముదలను శిరమునందుఁ
బూని కోనకోరెక్కలఁ బొంది లోక
విశ్రుతుండై చరించును వేడు కలర. 46

సీ. కమ్రపృషద్వతీకాశికీసంగమమందు నేపురుషుఁ డతులభక్తి
నెగడుచునుండఁగ నియమితాహారుఁ డై స్నాతుఁ డై గురుతరసర్వపాప
ముక్తుఁ డౌ నతఁ డంత మొనసి యొక్కఁ డొల్లి పుత్రశోకంబున భూరిదుఃఖ
హతుఁడు మహాస్తుఁడౌ వ్యాసుఁడు దేహంబు విడువను సమకట్టవిబుధులతనిఁ
తే జూచి వలదని భాషింప శోకమెల్ల, విడిచి లేచెనొ తద్వ్యాసవిమలభూమిఁ
జేరినట్టిమనుష్యుఁడు చిత్తమందుఁ, బుత్రశోకంబు నెప్పుడు పొందఁ డవని

తే. నరుఁడు కింద త్తరూపమువకునుఁ బోయి
పుణ్యబుద్ధిఁ దిలప్రస్థమును ద్విజన్మ
వరున కిడి నిర్మలాత్ముఁడై పరమసిద్ధిఁ
జెంది ముక్తిని జెందునుఁ జెలువ మమర 48

చ. అనిశము లోకదుర్లభము లౌ సుధినాన్నసరోవరంబులం
దనితరబుద్ధిఁ గ్రుంకి నరుఁ డరుగ్నిలోకమునందుఁ బిమ్మట
ఘనకృతపుణ్యతీర్థమునఁ గల్మషతతినిఁ జేరి తజ్జలం
బునఁ గడుశ్రద్ధతో మునిఁగి పూతుఁడు నై నివసించి కాంతతోన్ 49

క. పురహరునకు నభిషేకముఁ, గరమర్థి నొనర్చి పుష్పగణములతోడం
బొరిఁ బూజించి తురంగా, ధ్వరఫలముం జెందు నిజము రాజసులారా! 50

క. అట నొక్కకోటితీర్థము, పటుపుణ్యకరంబు నగుచు భాసిల్లును ద
త్తటమునఁ గోటీశ్వరుఁ డు, త్కటతేజస్తోముఁ డగుచుఁ గ్రాలుచు నుండున్.

ఆ కోటితీర్థమందుఁ గ్రుంకి కోటీశుని
బూజచేసి మనుజపుంగవుండు
కోటియాగఫలముఁ గుతుకంబుతో నొందు
మాన్యలెన్నుచుండ మౌనులార! 52

సీ. విశ్వేశ్వరుఁడు ప్రభవిష్ణుఁ డౌ వామనదేవుఁ డెక్కడ మున్ను ధృతిబలిర్వ
బలిరాజ్యముఁ గొని పాకశాసనునకు నాఁబంట్యమొసఁగి నిశ్చాదరమున
వామనకమునకు వాంఛతోఁ జని విష్ణుపదమందు మునిఁగి యావామనుఁడు
సంప్రీతితోఁ బూజ సలిపినమనుజుఁడు బవాశపాపాళుల వాసి ముక్తిఁ

ఆ. గాంచుఁ బిదప విగతకలుషమౌ జ్యేష్ఠాశ్ర
మంబు కలదు దాని మానవుండు
పావనాత్ముఁ డగుచుఁ బరికించి ముక్తికి
నరుగు; వలదు సందియమ్ము మీకు 53

ఆ. జ్యేష్ఠమాససంస్థసితఏకాదశీరుద్ర, వానరమున నరుఁడు పరమభక్తి
తనర నుపవసించి ద్వాదశినిం గ్రుంకి, మనుజగణ్యుఁ డగును మౌనులార!

క. ముం దాచోటున శ్రీహరి, పొందికతో నిలిచె విప్రపుంగవులను వా
రందఱు దీటొగొరవ, వందితులు రమేశ! తుష్టిపరు లరయంగన్ 55

తే ఆదివ్యజన్మలకొఱకు నై యాచరింపఁ, బడినసచ్ఛిద్రములు దాన పంక్తు లెంత
దనుక మన్వంతరస్థితిఁ దనరుచుండు, నంతవఱ కక్షయంబులై యమరఁగలవు.

క మునులార! కోటితీర్థం, బనునది కల దొకటి దానియందు సభక్తిం
మునిఁగి మఖకోటిఫలము, జనుఁ డొందును నిజముగాను సంతస మలరన్.

క. కర మట నుండెడుకోటీ, శ్వరుఁ డైనమహేశుఁ జూచి పాపచ్యుతుఁడై
నరుఁ డాశంకరుకృపణో, ద్ధరణాపత్యమతముఁ బొందును ధాత్రిన్. 58

క. ఆరమ్యస్థలగతమౌ, సూరనితీర్థంబునందు సుజనుఁడు భక్తిం
జేరి మునింగి విభాకరు, సారపదంబునకు నేఁగుజను లరుదందన్. 59

సీ సంయమీశ్వరులార! సర్వవర్ణాశ్రమజనతారణమునై చక్రితేత
నొకతీర్థ మచ్చోట నొనరింపఁబడెఁ దొల్లి బ్రాహ్మణక్షత్రియవైశ్యశూద్ర
జాతిసంభూతులై జనులును స్త్రీలును వర్ణివానప్రస్థవరులు యతులు
గృహమేధులందఱుపృథువాంఛఁ దత్తీర్థమునుఁ బొందిస్నాతులై మోక్షపదము

తే గాంచుచుందురు మనుజుఁడు కలుషహరణ
మగుచుఁ బెంపారు తత్తారకాఖ్యతీర్థ

వరమునకు నేఁగి మునిఁగి నిర్వదియొకండు
లొలములనుఁ దన్పి ముక్తికి నెలమి జనును 60

తే వరకురుక్షేత్రమును దివ్యవామనేశు
నాత్మ నెన్నునొ దూరస్థుఁ డయ్యు నెవ్వఁ
డట్టినరుఁ డండు ముక్తిని నచట వెలయు
వాఁడు సుగతినిఁ బొందఁడె పలుకనేల. 61

వాయుతీర్థప్రభావము.

చ కరువలి పుత్రశోకమునఁ గ్రక్కునఁ దాఁగినఁ జూచి వేల్పులా
వరదుఁడు నా విరించియును వచ్చిసమీరుని వేఁడ మెచ్చి దు
ర్భర మగుదుఃఖము న్విడిచి భక్తిమన్వితుఁడై విధాతనూ
బొరి నెట సన్నుతించె గురుబుద్ధిని నాయెడ నుండునట్టిదా. 62

క లెమ్మెరమడుఁగునఁ బురుషుఁడు, సమ్మతితో మునిఁగి మేటిశేంభునిఁ గని పా
పమ్ముల వెడలందోచి ర, యమ్మున శివలోకమునకు నరుగును దీప్తిన్ 63

క హనుమద్దేవుం డెక్కడ, మును గంధర్వాదిదేవముఖ్యులచేతఁ
ఘనముగఁ బ్రకటీకృతుఁడై, తనరెనొ యాతీర్థమందుఁ దరుగనిపూన్కిన్ 64

క మునిఁగి నరుం డమృతత్వము, ననిశమ్ము గైకొనును నిశ్చయము కావున దా
నిని నేఁగు టొప్పు నది శివ, హనుమత్ప్రాణంబు నగుచు సమరుటవలనన్ 65

ఉ పిమ్మట శాలిహోత్రుఁ డనుపేరఁ జెలంగెడుతేని తీర్థరా
డమ్మున కేగ నా నదియు సర్వజగత్తులయందు విశ్రుతిఁ
బమ్మినదై వెలుంగు నతివాంఛ చెలంగుచు నుండ దానియం
దిమ్ముగఁ గ్రుంకి పాపముల నెల్లను బాయు నరుండు ధాత్రిపై. 66

ఆ భువనవిదితి మగుచుఁ బొరినరస్వతిని శ్రీ, కుంజతీర్థ మొందు కూడి యుండు
దాని నీటఁ గ్రుంకి మానవుఁ డిధర్వర, ఫలము నొందు నిజము భావ మలర

తే. నరుఁడు నైమిషకుంజంబునకును చిదపఁ
బోయి తత్తీర్థమునఁ గ్రుంకి పూతుఁ డగుచు
నైమిషంబున మునిఁగిన నరునిఫలముఁ
జెందు సత్యము పలుసార్లు చప్పనేల 68

వేదవతీతీర్థమహిమము.

ఉ వేదవతీనిషేవితము విస్తృతపాపహరంబు పుణ్యసం
పాదక మైనతీర్థ మట భాసిలు నొక్కట తొల్లి యక్కడ
మోదముతోడ వేదవతి పూర్ణపుభక్తి నిజేశుఁగా మదిఁ
శ్రీదయితుఁ మది న్నిలిపి సేయుచునుండెఁ దపంబు నిష్ఠతోన్ 69

క. భూమినిఁ దిరుగుచు రావణుఁ, డామానిని యున్నచోటి కరుదెంచి మహా
ప్రేమమున దానిఁగని పటు, కామాతురుఁ డగుచుఁ బట్టఁగా గమకింపన్

తే. వేదవతి వానితో ననె విశ్వవిభుఁడు, నైనశౌరిని విభునిఁగా నాత్మ నెంచి
వివులమైనట్టి తపముఁ గావించుచున్న, దాన ననుఁగోర ధర్మమె దానవేంద్ర!

క అనిపల్క దైత్యుఁ డాగ్రహ, మున నాపూఁబోఁడికేశములఁ గరములతో
డనుఁ బట్టి లాగ శోకము, మనమునఁ బెనుఁగాడుచుండి మహితోద్ధతితోన్.

క. వాని వధించుట కసుసం, ధానంబుల నిడిచి జనకుధరణిపుగృహామం
దానలినాక్షి జనించెను, మానితసీతాఖ్యఁ బొడమి మాన్యులు మెచ్చన్ 73

తే ఆపతివ్రత రాముని కాత్మపత్ని, యై వనంబున నుండె వైదేహ్యప్రభుండు
నైనరావణుఁ డాత్మనాశైకకాంక్ష, నాలతాంగినిఁ గైకొని యరిగెఁ బురికి.

సీ అంత రాముఁడు గావఱాసురు ననిఁ జూచ్చి సంతోషమున విభీషణుని లంక
కును రాజుఁ గావించి కులసతియౌ సీతఁ గైకొనివానరకులితుఁ డగుచు
సాకేతపురిఁ జేరి సకలసుఖస్థితి నిజరాజ్యమును నేలె సీటుగుల్క
నట్టితీర్థమునందు నవగాహనుఁ డగువాఁడు పరమకన్యాయజ్ఞఫలమునొంది

ఆ కాయశుద్ధిఁ జెంగి కలుషమ్ములను బాసి, పరమపదముఁ జేరి ఖాసమానుఁ
డగుచు జన్మరహితుఁ డై విలసిల్లును, బరమమానవులు ప్రస్తుతింప. 75

క. మానీంద్రులార! బ్రహ్మ, స్థానంబున నొద్దుఁ జెలమి స్నాతుం డగుచుఁ
మానుగ బ్రాహ్మణ్యంబు న, నూనస్థితి జెందు మేటి యయ్యెవ మొదవన్ 76

క. సమమతి విప్రుం డాతీ,ర్థమునందుఁ గ్రుంకి పాపరహితుఁ డగుచుఁ
విమలపదంబున కరుగును, సుమనస్తతియొల్లఁబొగడ సుస్థిరదీప్తిన్ 77

క మునిచంద్రులార! వినుఁడీ,జనుఁ డటమీఁదటను మూఁడుజగములయందుఁ
ఘనతఁ జెందినదగునో, మునితీర్థముఁ జేర నోను ముద మొప్పారన్ 78

క. ద్విజరాజు తపము మున్నెట, సుజనులు మెచ్చంగఁజేసి సొంపెసలారఁ
ద్విజరాజ్యముఁ గైకొనె నా,రజనీ,తి దైవతీర్థరాజమునందున్. 79

ఆ. జగతిఁ గార్తికమునఁ జక్కఁగ వామనుఁ
బూజచేయ ముక్తి పొసఁగినట్లు
వేడ్క నట మునింగి పితృతుష్టిఁ గావించి
పురుషుఁ డములుఁ డగుచుఁ బోవు దివికి 80

సప్తసారస్వతతీర్థమహిమ.

క. ఏడుసరస్వతు లొక్కఁడఁ, గూడినవై పాఱుచుండుఁ గుంభిని వడిఁగా
నాడ జగత్త్రయదుర్లభ, మై డంబగుతీర్థ మొండు పారువుగ నుండున్. 81

వ. ఋషులారా! యది సప్తసారస్వతం బని పేర్కొనఁబడు సుప్రభయుఁ, గాంచ

నాశీయు, విశాలయు, మనోహరయు, విమలోదకయు, సరిత్తోయయు, సువర్ణయు, ననునామంబులతో నేడు శ్రీలింగముల సరస్వతీనది రాజిల్లును నొకతీ మునులందఱు పుష్కరస్థుఁడై యుండు నలువంజూచి నమస్కరించి మహాత్మా! సరిద్వరయగుసరస్వతీనదిపురఃస్థితియై కనఁబడదు ఈజన్ము ఫలదాయకమైనది కాదని పలికిన నమ్మునులమాటల విని భగవంతుఁడగు ద్రుహిణుఁడు సంతసించి మనంబున ఘనంబుగ సరస్వతినిఁ దలంప నది పుష్కరస్థితుఁడును సవికరుఁడగుతమ్మిచూపిచేఁ బిలువఁబడినదై సుప్రభ యనుపేరున నటఁ బ్రభవించుచు వాసికెక్కి నంత నతివేగమునఁ బ్రాచిసరస్వతినిఁ గాంచి మునులు సంతసించి మేలుమే ఒని తలఁచుచుఁ బరమేష్ఠిని వినుతించిరి ఇట్లు నదీవర్య యగు సరస్వతి పుష్కరస్థితయై కురుక్షేత్రమునకు మహత్తుఁ డైనమార్కండేయునిచేఁ జేఁబడె నని పులస్త్యుఁడు చెప్పె మరల నిట్లనియె. 82

క. నారద! నైమిశమునఁ బెం,పారుచు నున్నట్టి శౌనకాదిమహర్షుల్
కూరిమి నడిగిరి మనసా,ప్పారగ నత్తతిని రోమహర్షణుఁ గనుచున్ 83

క మునినాథ! సత్పథంబున, నయము వర్తించు మాకు నిధ్వరమందుం
దన రెడుసత్ఫల మెట్లగు,వినుపింపు మటంచుఁ బలుక నవెడుకి లూరన్ 84

తే ఆమహాభాగుఁ డంతట నఖిలమునుల
కెలమి నభివందన మొనర్చి యొట సరస్వ
తీపుని చెలంగునో యట్టి దివ్యభూమి
యందు గురుయజ్ఞఫలము పెంపొందు మిగుల. 85

క అని యిట్లు రోమహర్షణు,డన బహుళాశ్మాయవేత్త లైనమునీంద్రుల్
వినివచ్చి యాసరస్వతి,ననితరమతిఁ దలఁచి రప్పు డాస్థలమందున్. 86

ఉ అంతట సత్రయాజికులు నైననుమీంద్రులచేత నద్ది బ
ల్మంతుఁగ ఖ్యాతయై సకలమానులఁ బ్లావనహేతువై తమిఁ
సంతసమొప్ప నైమిశవిశాలమహాస్థలమందుఁ బాతెన
ల్యంతరయమ్ముతోడఁ గనకాఖ్య సమాఖ్యచెలంగు చుండన్. 87

ఆ. భూరితేజుఁ డగుచుఁ బొల్చారు మంకణ
మౌని పుణ్యతోయమహిత యగుచు
రహిఁ జెలంగు నాసరస్వతీనది కురు
క్షేత్రమునకు భక్తిఁ జెర్చె నంత. 88

సీ. యాజికుం డగుగయుఁ డడరు మహాధ్వరమందు సరిచ్ఛ్రేష్ఠయౌ సరస్వతినిఁ దలంచిన నది దీప్తితో నొగి సంస్తుతవ్రతులు నౌ సకలమానులానటికిని విశాలాఖ్యనుఁ జెట్టిరి మాన్యుఁడౌ మంకణమౌనిచేత నంత నావహాంతరమై యామహానది కురుక్షేత్రంబునకువచ్చెఁ జెలువ మమర

తే దీవ్యదుత్తరకోసలదివ్యభాగ
ధర్మదేశంబునందు నుద్దాలకాఖ్య
మౌని సద్భక్తితోఁ దనమదిని మిగులఁ
దలఁచి ప్రార్థింప నంత సంతసము చెలఁగ 89

క సరిదాభ్యయైన యానది, కరమాదేశంబు మౌనిహితమునఁ జొచ్చెఁ
బొరివల్క లాజినాన్విత,వరమునిపూజితయు నగుచు భాసురదీప్తిన్ 90

తే అనఘ! కేదారమం దెద్ది యఘనివార
కంబునై యొప్పుచుండునో కడఁగి యాస
రస్వతీనది మునిసుగరాజసేవ్య
మైనదని యున్నఁదగినదా నాత్మలోన 91

తే. ఆముసీంద్రుఁడు సద్భక్తి యతిశయిల్లఁ
బురహరుం డగుపరమేశుఁ బూజచేసి
దానినంతఁ గురుక్షేత్ర ధర్మభూమిఁ
జేర్చె మానులు మేలునుఁ జెందుకొఱకు 92

క. ధీరతదమ్ముఁడు గంగా, ద్వారంబున మఖ మొనర్చుతఱి గురుభక్తిం
గోరి సరస్వతిఁ దలఁప న, వారితగతి నది చెలంగి వచ్చెనుఁ జేర్మిన్ 93

క మనసార దమ్ముఁ డానఁడు, గని యిది విసులోద యనుచు గణుతించెను దా
నినిఁ గొని మంకణుఁ డాకురు, జనపతివాసంబునకును సరవినిఁ జేర్చెన్ 94

క సారకురుక్షేత్రంబున భూరమణుం డైనకురువు పూని యజింపఁ
సారె సరస్వతిఁ దలఁచిన, గారవమున నద్ది వచ్చె గమనీయరతిన్ 95

క. సౌరిది న్మార్కండముసీ, శ్వరుఁ డానది నంత వేఁడి సరసీదివ్యాం
తరగతఁ జేసెను నిర్జర, వరు లానందించుచుండఁ బరమోత్కంఠన్ 96

సీ. ప్రబలతపోభాగ్యబంధురుండై యొప్పి మంకణుం డనుపేర మహిని వెలయు
ముని సారస్వతాముండు పుణ్యతోయములతో రాణించునట్టి సరస్వతిని స
భక్తితోఁ బ్రార్థించి పావనస్తసారస్వతంబున సిద్ధిరమణ నొంది
సర్వలోకములందు సంపూజ్యుఁడై ముక్తిపదమందు భాసిల్లెఁ బ్రాఢికుల్క
తే. నట్టి దాతీర్థరాజ మటంచు రోమ
హర్షణుఁడు పల్క మునిచంద్ర లాలకించి
సంతసించుచు నామౌనిచంద్రుతోడఁ
బల్క రాయిడ సంతోషభరితు లగుచు 97

మంకణమునిచరితము.

క. మునిచంద్ర! మంకణుం డె, వ్వనివలనఁ బుట్టి నెట్లు వరసిద్ధుం డ
య్యెను నర్కుఁడై శ్రీశం, భునివారితుఁడయ్యి నెట్లు భూస్థలమందున్. 98

క. వినుఁ డారద! బుధివర్యులు, మనమునఁ దమి నిట్లు పలుక నమహితశ్రద్ధన్
మునినాథుఁ డంత వారిన్, గని భాషింపంగఁ దొడఁగెఁ గమ్రోక్తులతోన్.99

క. మాసీంద్రులార! వినుఁ డీ, మానసమున సంభవించె మంకణుఁ డనుస
త్సూనుఁడు కశ్యపునకు బుధు, లానందము చెందుచుండ నతిశయదీప్తిన్.100

క. సునిశితమతి యగుమంకణ, మునివర్యుఁడు వల్కలముల ముదమునఁ గొని వా
రినిఁ గ్రుంకుకొఱకు నై తమిఁ, దనమదిఁ దలఁపోయుచున్న తరుణమునందున్.

ఆ. ఇష్టదర్శనముల నింపారు రంభాది, వారకాంతలెల్ల వస్త్రహీన
లగుచు మునుఁగుచుండి రట ననిందితలు నై, భవ్యరూపలగుచుఁ బ్రాలివచ్చి

ఉ. మంకణుఁ డంత వారిఁ గని మన్మథబాణకిఁ బిక్కి సిక్కి బల్
సంకటపాటున న్వెలయఁ జయ్యన నాతనివీర్య మడ్డొడ్డ
లంకెయు లేక వేగ సలిలంబున జారిపడంగఁ జూచి ని
శ్శంకను దానిలుబ్ధకుఁడు సంతస మొప్ప గ్రహించి పేర్మితోన్ 103

చ. కలశజలంబులోన నిడఁగ్రక్కున నద్ది తదీయకుంభమం
దలరుచు సప్తభాగములుగ్నై చనె నందె మహర్షి సప్తకం
బెలమిఁజనించె నామునులగ్నెల్ల మరుత్తులఁగాఁగ మీమదిన్
దెలియుఁడు తక్కుమారులనుఁ దెల్పెద వేడ్క వినుండు భక్తితోన్ 104

వ. వాయువేగ, వాయుబల, వాయుహా, వాయుమండల, వాయుశాల, వాయు
చక్ర, వాయువీర్య్య లని పేరొక్కనంబడుదురు. 105

క. ఘనమతులు వీరె యీమని, తనయులు గురుబలులు భూరిధైర్యులు ఘనిన్
బనిఁ గొని సర్వచరాచర, మునుఁ దాల్చుచు నుండ్రు నిత్యయమును దృఢశక్తిన్

క. మును గుశల మొనలతోడను, మొనసె న్మంకణునిహస్తమునఁ గాయము దా
ననె వేగ సంభవించెను, ఘనశాకరసంబు చిత్రకరముగ నంతన్. 107

క. ఆరసమును మంకణుఁ డిం, పారం గని యాడసాగె నంతట సగ్వం
బారితి నృత్యమును వి, స్తారగతిన్ జేయఁదొడఁగె నత్యుత్సవతన్ 108

ఉ. అమ్మునివీర్యమోహితము నై కడువేడుకతోడ నాడు స
ర్వమ్మునుఁ జూచి దేవలులు బ్రహ్మయు దివ్యతపఃప్రభావచి
త్తమ్ములు కల్గు మౌనులును దద్దయు నాయెడ నమ్మసీంద్రకా
ర్యమ్మునుఁ బార్వతీపతికి నంతయుఁ దెల్పి వచించి యాదృతిన్ 109

సీ. దేవ మహాదేవ! నవ్యదయాభావ! యిమ్మునినృత్యంబు నింకఁ జేయ
కలయ నట్లు లానర్పఁ నర్హుం డవనివేడ నంతట శర్వుండు వార్షయుక్త
మానసుం డైనట్టి మంకణుఁ గని పల్కె నమరహితంబును నాత్మఁ గోరి
మునివర్య! సత్పథమునసుండి లేసిసై యిసఁగెడు నీకేల యిట్టివర్ష

తే. మనిన నతఁ డామహేశుతోనాది నేమఁ, గాన నైలని నాదను కరమునందు
జారసాగెను శాకరసంబుదానిఁ, గాంచి గురుహర్షయుతుఁడనై క్రాలి తభవ.

చ అన విని భూరికాంతియుతుఁ డై డొ శివుఁ గమ్మునిరాగమోహితుం
గను వడిఁ జేసి పల్కె మునిగణ్య! విచిత్రము నేనుఁ జెంద నీ
వనితెరబుద్ధి నన్నుఁ గనుమా కనులార నటంచు నిట్టు లా
మునివరుతోఁడఁ బల్కె సురపుంగవు లందఱు చూచుచుండఁగన్ 111

క అంగుళ్యగ్రముతోఁ దన, యంగుళినిఁ గొట్టి నట్టి డాతితివలనఁ
మంగళహితుసమభస్మము, రంగారుచు వెడలె మూనిరత్నములారా! 112

క అంతట దానినిఁ గని ముని, కాంతుం డగుమంకణుండు కడుసి గ్గఁరఁ
భ్రాంతినిఁ జెంది మ్రుడానీ, కాంతునిపదములకు నెరఁగి గణుతించి యనెన్.

క. ఫాలాక్ష భక్తరక్షా, శూలాయుధహస్త దేవ సారిది నీచే
నీలీలఁ జూడమె నన్యుని, చే లలి నిటులైనయాత్మఁ జింతింపంగన్ 114

ఆ శూలహస్త నీవు చూడఁజరాచర, సహిత మగుచు వెలయు జగతి కెలమి
గివ్యగురుఁడ వగుచు దీపించుచున్నావు, మేటికాంతి దిశల నించి వెలుఁగ.

క ఆనఘ! త్వదాశ్రయు లగుచుం, గనఁబడుచున్నారు దేవగంధర్వాబ్జా
సనకిన్న రాదు లఖిలం, బనిశము నీవగుచునుందు వాత్మఁ దలంపన్ 115

క. గురుఁడవు కారయితవు మఱి, వరకర్తవు వేల్పులకును వారంబు నీ
కరుణకుఁ బాత్రులు నై భయ, విరహితులై మోదమునను వెలసిరి భర్గా!

క సురదైత్యనాథ! మత్కృత, గురుతపము విశేషవృద్ధిఁ గొనువడియో నీ
కరుణ నటంచని మునిపతి, పరమేశ్వరు నిట్లు పొగడి ప్రణతుం డయ్యెన్ 118

ఉ అంతట శంభుఁ డామునికులాంబుధిచంద్రునితోఁడఁ బల్కె బల్
సంతస మొప్పుచిత్తమునఁ జక్కఁగ నీతప మిర్వులోన న
త్యంతము పెంపుచెందు సతతంబు మదీయకృపారసంబుతో
సంతత మేను నిం గలసి సంయమిచంద్ర! వసింతు నిక్కడన్ 119

తే. సత్తసారస్వతంబున స్నాతుఁడైన
పురుషునకు దుర్లభంబు నై పొసఁగునట్టి
కార్య మేమాత్రమైనను గానరాదు
నాకభూలోకములయం దనారతంబు 120

క సారస్వతతీర్థంబున, నోరికతోఁ గ్రుంకునరులు గురుమోదమునన్
సారస్వతలోకోన్నత, సారస్థితి నొందఁగలరు చతురులు మెచ్చన్ 121

క గురుపాపంబుల నెల్లను, బరువడిఁ జెండాడి కీర్తిపరివృతు లగుచున్
బరమేశానుగ్రహమున, వరుఁ డొందును బరమపదము నాకులు మెచ్చన్.

కోశనతీర్థమహిమ.

క. మునులార! తొల్లి యొక్కఁడ, దనుజాచార్యుండు సిద్ధిఁ బ్రదరిగ్రహార్హం
బును జెందె నట్టికానా, శనతీర్థముఁ జేర నాను బనుఁ డటమీఁదన్ 123

సీ శ్రద్ధాసమేతుఁడై బనుఁ డాకురుక్షేత్రపుణ్యభూమినిఁ జేరి భూరిజన్మ
సంభవాల్పిమచయవర్జితుండు నై వజిలి పరబ్రహ్మపదము నొంది
మరలి రాకడలేక మలయు రహోదరనాముఁడౌ మునికులనాథు డొకఁడు
సరవిఁ దీర్థమేహత్త్వసందర్శనంబున నధికశిరోగ్రస్తుఁడయ్యె ననఁగ
తే మాను లంతటఁ బల్కిరి మాననీయుఁ
డౌరహోదరుఁ డేమాడ్కి నవని మస్త
కాశిరుం డయ్యె నెట్లు మోక్షంబుఁ జెందె
నట్టితీర్థప్రభావంబు నధికభక్తి 124

క. వినఁ గోరుచున్నవారము, ఘనదయఁ బల్కుము ముసీంద్రగణ్యా! యని యా
మునులాడ రోమహర్షణుఁ, డనె నామునివరులతోడ నానందితుఁడై. 125

కోశనతీర్థప్రభావము.

క. ఘనులార! దండకావన, మునఁ దొల్లి మహాత్ముఁ డధికపుణ్యుఁడు సీతా
వనితాపతి యగురామునకు, జనకాజ్ఞను దలనుదాల్చి సాహస మొప్పన్

క. కనలుచు శరములతోఁ బటు, దనుజులబాధించె నట్టిదానవతతియం
దును దుష్టుం డగునొకదితి, జనితల శితధార నొప్ప సురియగా చెలుచన్.

క దురమునఁ దెగి పుడమినిఁ బడు, తరుణమున రహోదరాఖ్యతాపసుమెడపై
సారిది యదృచ్ఛబడి త, చ్ఛిర మమ్మునిశల్యములను శ్వేదించి వడిన్ 128

చ కరకరిఁ బొచ్చె నంతే మునిగణ్యుఁడు తత్పటులగ్ని భారతం
ధరఁ దిరుగాడలేక గురుదారుణదుఃఖముతోడఁ దీర్థభా
సురచిరపుణ్యపద్మములఁ జోటులఁజేరుచుఁ దత్ప్రవంబుతోఁ
గరమపు డార్తిఁజెందుచునుఁ గాసిలెఁ దాపసులార! యయ్యెడన్ 129

మ. ధరయందుం గలసర్వతీర్థములలోఁ దాఁబొచ్చి సుస్నాతుఁడై
పొరిఁ దత్పట్టము నీఁగలేక పిదపఁ బుణ్యాత్ములుఁ గణ్యులుఁ
బరతత్త్వజ్ఞులు భావితాత్మకులు నై భాసిల్లు మాసీంద్రులఁ
దరిశింపఁ జని వారితోడ బలికెఁ దన్మస్తకత్వస్థితిన్. 130

ఉ. అంతట మాను లాతనికి నత్తఱి. జెప్పిరి మానివర్య! నీ
కింత దురంతచింత వల దింతట నాశవసంబు సూర్చి య
త్యంతము భక్తి నేఁగు మన నమ్మునినాథుఁడు వారిమాటలఁ
బంతువహించుచిత్తమునఁ బాఁతొరవ న్వని వేఁకమీఱఁగన్. 131

మచని తత్తీర్థజలంబులో మునుఁగఁ దగఁ బ్రాచీనకోదకస్పర్శచే
తనుఁ దన్మూర్ధము జారి పుణ్యజలసమృద్ధ్యం బందుఁ గాలె న్మహా
నినదం బేర్పడ నంతట న్వీరజుఁడై నిర్ధూతపాపుండు నై
ఘనసంశుద్ధుడు నై రహోదరుఁడు వేడ్కన్ జెందుచున్ జెచ్చెలిన్ 132

తే. ఆశ్రమంబున కరుదెంచి యఖలమునుల
కఖలమునుఁ దెల్ప నమ్మును లంచ నిమితే
పుణ్యతీర్థమవా త్వంబుఁ బూర్ణభక్తి
తనర నాలించి యరుదెంచి రానికపుడు. 133

వ కపాలమోచనతీర్థం బనునామ మొనర్చిరి తత్పలమందె దివ్య మగువిశ్వామి
త్రతీర్థంబు కలదు మున్ను గాధిసూనుఁ డగువిశ్వామిత్రుఁ డక్కడ వసిష్ఠము
నీంద్రునితో ద్వేషించి ఘోరతపం బొనర్చి బ్రాహ్మణ్యముఁ జెందె నట్టితీర్థమున
మునింగిన నరుఁడు నిక్కముగ బ్రాహ్మణ్యము నొందు విప్రుఁ డట నవగాహ
నుంజైన శుద్ధాత్ముఁడై పరమపదంబుఁ బొందుఁ బిమ్మటఁ బురుషుఁడు నియతుం
డును నియమితాశనుండై పృథూదకతీర్థంబున కేగ నతఁ డాప్రభావంబును
వక్కాణించెద వినుం డని చెప్పఁదొడంగె 134

పృథూదకతీర్థమహిమ

సీ మున్నొబుషంగనామకుం డగుమునివరుఁ డాపృథూదకతీర్థమందు మునిగి
జాతిస్మరుండు నై సతతగంగాద్వారసంస్థితి నొప్పారి జగతి సిద్ధుఁ
డగుచు నంతటఁ దన కంత్యకాలము రాఁగ సర్వతీర్థంబులఁ జాలఁ దలఁచి
మునిగణ్యు లైనట్టి పుత్త్రుల కనె సరస్వతి కుత్తరిష్టమై వఱలునదియు
తే నా పృథూదకమం దెవ్వఁడాత్మతనువు
విడుచునో జప్యమానుఁడై విపులభక్తిఁ
జెలఁగునో యట్టిమనుజుని కెలమి మరణ
గతియు నెండియుఁ మునులార! కలుగఁబోదు. 135

ఆ. బ్రహ్మతేజోనిధులకటి భాసిలు నక్కడఁ, దత్ప్రభావమెన్నఁ దరముకాదు
భక్తితోడనేనుఁ బాటించిచెప్పెద, నాలకింపుఁడిప్పు డాదరమున 136

సీ మునులార! పరమేష్ఠిమున్నెటఁబనిబూని దివ్యసరస్వతీతీరమందుఁ
గడఁగునట్టిపృథూదకమ్మును శ్రద్ధతో నాశ్రయించినవాఁడు నగుచునాల్గు
లోములవారినిఁ గోరిసృష్టించునిమిత్తమైవిజ్ఞానమిశ్రితుండు
నయ్యుండ నాలోనవ్యక్తసంభవుఁడలఘుయోగసమాధికతితుఁడాధ్యుఁ
తే డైనపరమేష్ఠిముఖమందు నగ్రజన్మ
నిరతమెల్లను భుజముల నృపులు మోడల

యందువైశ్యులు పాదము ¦ లందుశూద్ర
గణముపుట్టెను దోద్దోడఁ ¦ గాంతి మిగుల 137

క. చాతుర్వర్ణ్యముఁ గని వి,ఖ్యాతినిఁ జెన్నొందు నలువ ¦ హర్షముతో నా
జాతులకునుఁ జతురాశ్రమ, రీతులఁ గల్పించె నంతఁ ¦ బ్రీతిని ధాత్రిన్ 138

ఆ మానులార! యిట్లు ¦ మహిం బ్రహ్మయోనియం, చనెడు సంజ్ఞ నొప్పు ¦ నట్టిదైన
తీర్థవరము సుప్రతిష్ఠితమయ్యె మోహముంబుఁ గోరునట్టి ¦ జనుఁడు భక్తి. 139

క ఘనబుద్ధి నాజలంబున, మునిఁగి విశుద్ధాత్ముఁ డగుచుఁ ¦ బూర్ణానందా
బ్ధినిఁ దేలి వెండి యో నింగన కనిశము ముక్తినొంది ¦ క్రాలుచు నుండున్

మ బకదాల్భ్యుండు కృపాలధర్షితుఁడు నై ¦ వైరంబునఁ బ్రాహ్మణ
ప్రకటశ్రేణినిఁ గూడి యొక్కఁడను రాత్రిచ్ఛేదముం జేసి మా
టికి హోమం బొనరింప రాజు మునిథాటిం గాంచె నాభూమియం
దొకతీర్థం బవకీర్ణనామయుతమై ¦ యొప్పారునం చాడినన్. 141

అవకీర్ణతీర్థ మాహాత్మ్యము

క. విని శాపనేంద్రు లామునిఁ, గని రక్కడ నెట్టులో లి ¦ నవకీర్ణాఖ్యం
దనరినతీర్థము సుస్థిర,తను నిలుపఁ బడినదగుచుఁ ¦ దద్దయు నొప్పెన్ 142

క. ధృతరాష్ట్రవిభుఁడు తన్మని, పతినేలఁ దిరస్కరించె ¦ బలుకుము కరుణా
యుతమతివై యన వారికి,నతిముదమునఁబల్కె రోమహర్షణుఁ డెలమిన్ 143

క మును దక్షాధ్వరార్థమై యే,మునిచంద్రులు నైమిషమునఁ ¦ బూనికతోడఁ
జనిరోయామునులందొక,ముని యగుబకదాల్భ్యుఁడంతఁ ¦ బూర్ణస్పృహతోన్

క. ధృతరాష్ట్రనావ విభుఁ గని,కుతలేశా! నీకు శుభము ¦ కూడును వడి నీ
వతిదయ మాకిడు శ్రద్ధం, గ్రతుదక్షిణలొసఁగు ధనము ¦ గణ్యులు మెచ్చన్

శా మానీంద్రుం డిటు వేఁడఁజూచి కిడుదుఁ ¦ క్తార్థోక్తులన్ బల్కి యా
భూనాథుండు తిరస్కరింప నతఁ డాభూపాలు నిందాస్తితో
దీనాత్ముండయి వచ్చి కోపము మదిన్ ¦ దీవ్రస్థితిన్ జెందఁగా
నానారీతుల నంత మాంసముల నెన్నన్ బట్టి యుత్కంఠమై 145

మ. అవకీర్ణాఖ్యఁ జెలంగి పాపహరమై ¦ హర్షోన్నిదుచుఁ దేవతా
కవిసంసేవ్యము నా పృథూదకమవగాహ్యోరుతీర్థంబునం
దవనీనాథునిదైనరాత్రమును స్వాహాయంచు హోమంబుచే
సె వడి స్నానవిధుండు దీక్షితరమై ¦ చిత్తంబులోఁ జెన్లొనన్. 147

ఉ. అంతట యజ్ఞకర్మమున ¦ నాలనిరాత్రము సంభవంబు నై
సంతతసంప్రవృత్తి నటఁగాల వెలుంగఁ దదీయదేహమ
త్యంతము భగ్నమయ్యెఁ గలుషాతిశయంబున నంతమేదినీ
కాంతుఁడు విప్రచేష్టితము ¦ గాఢముగా మదిలోఁ దలంచుచున్. 149

క. వారక సపురోహితుఁడై, భూరమణుఁడు సర్వరత్నపూగంబులవి
స్తారధనంబులఁ గొని పెం,పారెడిసద్భక్తి చిత్తమందుఁ బిగుర్పన్ 149

సీ. అవకీర్ణతీర్థమం దలరెడిబకదాల్భ్యదివ్యనూసీంద్రునిఁ దేర్పఁ నేఁగి
భక్తితోఁ బ్రణమిల్లి బహువిధంబుల వేఁడ మునినాథుఁ డంతఁ బ్రమోదితాత్ముఁ
డగుచు నాసృపతితో నని భూతలాధీశ జ్ఞానయుతుండు నా జనునిచేత
ధరణీసురేంద్రులు ధర నవమంతవ్య లగ్రజన్ముండు భంగాత్ముఁడైనఁ
తే బుడమిఁ బురుమత్రయమ్ముతోఁ బోలునట్టి
వంశమును నాశ మొనరించు వడిని ననుచు
మౌని యీరీతి రాజుతో మాటలాడి
కోపమును వీడి ముదమునఁ గూడి యపుడు 150

ఉ రాజపితంబుఁ గోరి మునిరాజు వినాశము నొందియున్న త
ద్రాజసుగోత్రసంభవులఁ దద్దయు నాజ్యపయస్సుల నెసఁగ
రాజితజీవయుక్తులయి రాజిలున ట్లొనరించె దేవలా
రాధ్యయు రాజసత్తములు రమ్యమతిన్ దనరారఁ గ్రమ్మఱన్ 151

క. మునులార! దానియందుం, జనుఁడు జితేంద్రియత నొప్పి నైష్ఠాన్వితుఁడై
మునిఁగి మనస్సునఁగలిగిన, ఘనఫలమునుఁ జెందు నిజము శౌతుక మమరన్.

ఉ అక్కడ నొక్కతీర్థము యయాతిసమాఖ్యఁ జెలంగుచుండు బ
ల్మక్కువ నేసరిద్వరము మాన్యుఁడు నా మఖకర్త యొక్కడఁ
జక్కనిలేని నిచ్చె నట స్నానమొనర్చినమానవోత్తముం
డక్కజమైనపాపముల నన్నిటి నాశముచేసి యుంతటన్ 153

క. సురకిన్నరాదు లాతనిఁ, బరిపరివిధములనుఁ బొగడ బహుతోషముతోఁ
బొరి దివ్యసైంధవాధ్వర,గురుస్థలమునుఁ జెంగి మేటిగుణుఁడై వెలయున్ 154

క మునులార! యట మధువ్రత, మనుతీర్థము కలదు దానియందును శ్రద్ధన్
మునిఁగి పితృగణము మధువునఁ, దనుప నగు న్స్నానవుండు తజ్జగతిన్.

వ. అట వసిష్ఠోద్వాహసంజ్ఞిత మగుమేటితీర్థము కలదు దానియందు భక్తియుక్తుఁడై
మనుజుఁడు స్నాతుఁడై వాసిష్ఠలోకము నొందునని చెప్పిన విని శౌనకాదిఋషులు
రోమహర్షణముని కిట్లనిరి. 155

అరుణదరస్వతీనదీప్రభావము.

సీ. భవ్యవసిష్ఠాపవాహాఖ్య యది గురుపెగంబు కలగినయై వెలసె నెట్లు
సరిదాఖ్య యగుసరస్వతి యేల మునినాథుఁడగువసిష్ఠునిఁగానియరిగెనను చు
ఖ్యాపించుమునులతోఁ బలికె నంతట రోమహర్షణుఁ డతిమోదమమరఁబొల్లి
మునులార! రాజర్షిముఖ్యుఁడై వెలయువిశ్వామిత్రునకుఁదపోఖ్యుఁడగుచు

తే నెసఁగునట్టి వసిష్ఠము/నీంద్రునకునూఁ
బటుతపస్సంపన్నుఁ బుట్టె/ బహుళ మగుచు
వఱలు వైరంబు కృతమందు/ స్వర్ణవిధిని
మానసంబున గురుఁడితి/ మలయుచుండ 157

క ముసులార! స్థాణుతీర్థం, బున నుండువసిష్ఠమౌని/ పుణ్యాశ్రమ మా
ఘనవాసమునకుఁ బట్టిమ, మున గాధిసుతోటజంబు/ పొదలు స్థిప్తిన్. 158

తే మద్గురైశ్వర్యముల నొప్ప/ శంకరుండు, పొరి సరస్వతి నెక్కడఁ/ బూజచేసి
భక్తి చెన్నార నాఁగరి/స్వతిని లింగ,రూపమున నిల్పె నాయెడ/రూఢి నిగుడ

క మునిచంద్రుఁ డౌవసిష్ఠుం, డనితర మగుబుద్ధి వెలయ/ నతిదారుణమై
పొనరెడితెపస్సుతో/ నటఁ, బనిఁ గొని వర్తించుచుండె/ భాస్వద్దీప్తిన్. 160

ఆ. గాధితనయుఁ డగుచుఁ/ గ్రాలు విశ్వామిత్రుఁ, డావసిష్ఠమౌని/ పైనభీష్మ
తపముతోడ విగతమదుఁడై వరసర, స్వతినిఁ బిలిచి యిట్లు/ పలికెఁ గినిసి

క. మునిసింహుఁ డగువసిష్ఠుని, ఘనవేగముతోడ నీవు/ కాకొని రా వ
చ్చినచోనినాథు నిట నే, చని చంపంగలను నిజము/ సరిదాఢ్య! యనన్ 162

సీ. అమ్మునిమాటల/ నాలించి సరిదాఢ్యయౌ సరస్వతి విహ్వలాత్మ యయ్యె
నట్లు వ్యవస్థితి/ నలరి కంపముతోడ నవయు సరస్వతీనదినిఁ గోప
మడరుచు నుండ విశ్వామిత్రుఁ డంతటఁ గని వసిష్ఠుని నాదుకడను నీవు
చేర్చ నా నని యిట్లు/ చెప్పిన విని ధునీవరయౌ సరస్వతి/ వడిని మాని

తే. సత్తముఁడు నా వసిష్ఠునిసరస కరిగి, నిలిచి దుఃఖించుచునుఁ గండ్లఁ/ నీరు వెడల
గాధిసుతుఁడాడినట్టివాక్యములనెల్లఁ, బలికెమైత్రావరుణితోడ/ భయముదోఁప.

ఉ అంత వివర్ణయై తనరి/ యత్యధికం బగుశోక మొప్ప వే
వంతనుఁ బిక్కి సిక్కి కృశ/బాంధుర యైనసరస్వతీనదిన్
బంతువహించు చిత్తమునఁ/ బాలి వసిష్ఠుఁడు చూచి దేవి! నీ
కింత దురంతచింత వల/ దిత్తఱి నన్నుఁ గ్రహించి దీఱుతోన్. 164

క. ఆవిశ్వామిత్రునికడ, కీవు వెసఁ బోరు మనుచు/ నిట్లాడఁ గృపా
భావయుతుఁ డౌ వసిష్ఠుని, పావనవాక్యముల నెల్ల/ భక్తి న్విసులన్. 165

క. ఆనది విని తత్థ్యానము, నానిక లేకుండ ముంచె/ నచ్చెరు వొలయన్
మానసజలప్రవాహము, చే నమ్మునినాథు డంతఁ/ జెడనట్టిమతిన్. 166

క కూలాపహారమునఁ గడుఁ, దాలిమికలపూనికనుండి/ తగఁబ్లావితుఁడై
లాలితమగుగురుపుష్కర,బాలసర్వతిని వేడ/ సమకట్టెఁ దమిన్. 167

ఆ. దేవి! నీవు బ్రహ్మ/దివ్యసరస్సున, సరవి నుండు వెపుడు/ సంతసమున
సకలజగము నీదు/జలముతో వ్యాప్తమై, మేటిభోగములను/ మించియుండు.

క. కామగవైజలమును గురు,దీమాతేములండు మిగుల నృష్టింతువు నీ
వేమహిఁ గలిగినజలములు, మేము వహించెదము నిన్ను నిమించినభక్తిన్.169

క కాంతిస్వాహాస్వధలును, శాంతిక్షమలును సుపుష్టిసద్వాణీమే
ధాంతస్థైర్యకీర్తులు, దాంతిజగత్సిద్ధు లీవె ధర్మాకారా! 170

ఆ సకలదివ్యభూతసముదాయమంతు వా, ణీస్వరూపమునన్నె నెగడి మిగుల
వన్నె నలరుపట్టి భవ్యాత్మ వటుకాన, నిన్నుఁ బొగడఁజాల నేను దేవి! 171

చ. భగవతి యీ సరస్వతిని భక్తిని నిట్లు వసిష్ఠుఁ డత్తతిన్
బొగడిన నద్ది యత్తపసిఁ బొంపిరిఁ దాల్చి కృపాత్తదత్తయై
సుగమన మొప్ప గాధివరసూనుని వాసముఁ జేర్చి తాపసేం
ద్రుగడనచేసి తెల్వి మది తొట్రిల నాతనితోడ నయ్యెడన్ 172

సీ. అంత విశ్వామిత్రుఁ డాసరస్వతిచేత నానీతుఁడై యలరారునట్టి
వరవసిష్ఠునిఁ గాంచి బహుళోపకల్పితుఁడై కడిమి వసిష్ఠాంతరమునైన
విలసదాయుధమును వ్యయ మునొగించుతలఁ రోషయుతుఁడు నైతనరునట్టి
గాధిపుత్రునిఁ జూచి కళవళపడి సరిద్వరయౌ సరస్వతి బ్రహ్మహత్య
ఆ. భయమున న్వసిష్ఠు వారిమధ్యముతోఁ వ
హించి యుభయమునుల కింపు నిచ్చు
నట్టి భాషణముల నాడి యారాజర్షి
నవుడు మోసపుచ్చి యలరుచుండ 173

క పిమ్మట విశ్వామిత్రుఁడు, నెమ్మనమున నీటనుండి నెగడు వసిష్ఠు
బమ్మినఁ గిన్కఁ గని ర, క్తమ్మగుకనుదోయి చెలఁగ ననె నాతతోఁ. 174

క సరిదాఢ్య! నీవు న న్నీ, తరుణంబున మోసపుచ్చి తంత్రముతోడ
గర మరిగినకతమున నె, త్తుకు దాల్చి సుగాధిగణము తోఁ జేరి వెసఁ. 175

తే. ఉరుతరార్తిని మెలఁగుము యుర్వి ననిన
నామహానది తచ్ఛప్త యగుచు నొక్క
వత్సరముఁ దాల్చి రక్తాత్తవారి నధిక
తరమనోవ్యథతోడనుఁ దల్లడిలుచు. 176

ఉ. పిమ్మట వేల్పుబానిసలు వేల్పులు సిద్ధులు మానిసాధ్యసం
ఘమ్ము సరస్వతీనదినిఁ గన్గొని హా! యని శోకయుక్తచి
త్తమ్ములనుండి రంత శివదమ్ము మనోజ్ఞము నైననాసుతీ
ర్థమ్మున శోణితమ్ము కడు రాబలెఁ దాపసులార! యంతటన్. 177

శా. నానాభూతపిశాచరాక్షసులు విన్నాణంబుతో నాయెడన్
దానిం జేరి విశేషకాంక్ష చెలఁగన్ దద్రక్తముఁ ద్రావి సం

థానత్వస్థితినుండి స్వర్గజితుచందం బొప్పవే యాదుచు
గానంబు న్వడిఁజేసి నవ్వరి మహాకాతూహలోత్కర్షతో 178

సీ. మహితాస్త్రశాస్త్రాల! పిమ్మటఁ గొంతతతిని బరమమునీంద్రులు వరసరస్వ
తీపుణియందొగిఁ దీర్ఘయాగ్రను సల్ప యోచించి చని శతయోజనములఁ
బరఁగు దవ్వునకుండి వచ్చి ఘోర సురపీతన్నై పటుతరకీటి నలరి
నలికుండు నామహానదిఁ గాంచి మదికుండు దానిని రక్షింపఁదలఁచి మిగుల
లే యత్నమునుఁ జేసి పిదఁ మహావ్రతోరు
దీక్షితులు భూరిసుభగులై లేజగిల్లు
నిమ్మునీంద్రులు తుటుములై యాపగాస్థ
యా సరస్వతినో నని రాశ్రయించి 179

క. సరిదాఖ్య! శోణితంబుఁ, గరము వహించితివి వింత కారణ మేమో
గురుదుఃఖకలిత వగు నిను వరుసగ నిటు పలుకుచున్నవార మనంగఁ 180

క విని యది విశ్వామిత్రుని, ఘనచేష్టితమును వచింపఁ గనివళపడి యా
మునులు సరస్వతియం దొగి, మనము దయారసముతోడ మతిమతి వెలయన్.

ఆ అరుణపుణ్యతోయభరితయై సర్వసా, పములనెల్ల మిగులఁ బాపజాలి
రమణఁగుల్కు నాసరస్వతిఁ బుణ్యజ, లాఢ్యఁ జేసి రప్పు డాధ్యులార! 182

ఉ. అంతట నానదీ న్వెలయునట్టి జలంబును దైత్యదానవుల్
వింత జనించుచుండఁ గని వేపటకొందుచు వా! యటంచు బ
ల్చింతను సర్వమానులను జెచ్చెఱఁ జేరి నమస్కరించి య
త్యంతవినమ్రభావముల నాడిరి మాటికి మాటికిఁ దగన్ 183

క మేమెల్ల నిత్తతీని తుధచేమలసితి మిందు దుష్టచిత్తులము మహా
భీములము ధర్మనాశన,థాములము సుశాశ్వతులము రాక్షసులారా 184

ఆ. కలుషకర్మములనుఁ గావించి చెడుబుద్ధి, నలరునట్టి వార మైతి మెట్టు
లట్టు భవదనుగ్రహంబున మాఁడ్డి,కామకరయుఁ గాక క్రాల నగును. 185

క ఏకరణి బ్రహ్మరాక్షసు, లీకాశ్యపివృద్ధికోడ నెసఁగిరో యట్లే
మాకుఁగఁ బట్టుము వృద్ధిం, జేకొనుదీకాఁక చెలఁగు తీతి మ్మాదయతోన్.

ఆ సారిది రాజవైశ్యశూద్రులం దెవ తీర్చె, పాపకర్ములను బ్రాహ్మణులకుఁ
జేసిరేని వారు శీఘ్రమె దైత్యులై, సంభవింపఁగలరు జగతియందు. 187

క. గురుజననీజనకులతో, నిరతము ద్వేషించునట్టి నీచజనంబుల్
ధరబ్రహ్మరాక్షసులు నై, తిరుగాడుచు నుందు రెవ్వరు ధీవరులారా! 188

క. చెడిపలఁగినాడినవారునుఁ, గడుదయతో లోకములనుఁ గావనిజనులుఁ
బుడమిని రక్కసు లగుచుఁ, దొడఁబడుదురు నిజము మేటిదుఃఖముతోడన్.

క. అని యిట్లు దైత్యదానవు, లనితర మగుబుద్ధితోడ నాడినయుడిలన్
విని యామానులు వానిన్, గని కరుణాశీలు రగుచుఁ గడుఖేదమునన్ 190

సీ అన్యోన్యవేదనాయత్తచిత్తంబుల నలరారి కీటకుశావపన్న
మైయశిష్టాశిత మై కేశములఁగూడి శ్వాసదూషితము నై శ్వసనధూళి
కలితమా కూడుఁ గుత్సితసభాగమై యొప్పు నాకారణంబున నవని వానిఁ
దెలిసి విచారింపుండు తినఁగూడ దట్టియన్నంబునుఁ దినినట్టినరులు రక్క
తే సులను భక్షించువారు నై యిట్లు నుండు
రనుచు నాదివ్యతీర్థము నంత మిగుల
సొరిది శోధించి రంతస్స్తోమమునకు
మోక్ష మొప్పారుఁగాఁ బొమ్మ నై మొనసి పిదప 191

క పొంగారుచిత్తముల మునిపుంగవు లట సంగమంబుఁ బొందికతోడన్
రంగుగఁ గల్పించిరి గురు, సంగతి దీపింప మేటిసంయములారా! 192

తే అరుణరూపసరస్వతి నమరునట్టి
దివ్యసంగమమున మూఁడుదినములందుఁ
బస్తుతో నుండి స్నాతుఁడై వజిలిపురుషుఁ
డఖలకిల్బిషరహితుఁడై యలరు నిజము 193

క కలియుగము ఘోరమగుచు, న్వెలయ నధర్మంబు మించి వెలుఁగుచు నుండన్
లలితారుణసంగమమునఁ, గలజలమున మునిఁగి నరుఁడు కాంచును ముక్తిన్.

క అనిచెప్ప సర్వదనుజులు, ఘనభక్తి న్మునిఁగి విగతకల్మషులై స్వ
ర్వనితలఁ గూడి యధేచ్ఛన్, జనిరి లసద్వస్త్రహారసంయుతు లగుచున్ 195

ఆ మునులు నాల్గుసంద్రముల నట నిర్మించి, రధికభక్తి వానియందు నరుఁడు
వేఱువేఱ మునిఁగి వేయిగోవుల నిచ్చు, ఫలముఁ జెందుఁ బుడమి భవ్యకీర్తి.

క ఆతీర్థముందుఁ జేసిన, దా తప మత్యల్పమగుచు నలరిన నది వి
ఖ్యాతినిఁ బరిపూర్ణంబై, భూతలమున వెలయుఁ బాపపురుషులకైనన్ 197

క. మునులార! లక్షతీర్థం, బున మఱి శతికాఖ్యతీర్థమున మునిఁగినవాఁ
డనఘుండై శతయోధన, మును నిచ్చినఫలముఁ జెందు బుధు లగ్గింపన్ 198

చ. అమల సరస్వతీతటమునందు హిమాంశునితీర్థముండుఁ ద
ద్విమలజలంబులో జనుఁడు విస్తృతభక్తినిఁ గ్రుంకి రాజసూ
యమఖఫలంబు నొందు నరుఁ డింతటఁ బూనికతో జితేంద్రియ
త్వమునను రేణుకాష్టకముఁ బద్ధయు శ్రద్ధనుఁ జేరి యక్కడన్ 199

క జననినిఁ గొలువంగలిగెడు, ఘనఫలమునుఁ జెందు విప్రగణసేవితమై
తనరు ఋణమోచనంబున, మునిఁగి కుమారుని భజించి మోక్షము నొందున్.

క జనుఁ డోజస్సనుతీర్థం, బున మునిఁగి యశో।ప్రదీప్తిఁ బొల్వారుచు స్కం
దునిపురిఁ జేరి సుఖోన్నతిఁ, దనరారుచు నుండు విప్ర।తల్లజులారా! 201

ఆ. మనుజుఁ డెలమిఁ జైత్ర।మాస పాండురపక్ష, షష్ఠి దివసమందు।శ్రాద్ధమును స
భక్తితోడఁ జేసి।పరమగయాశ్రాద్ధ, పుణ్యఫలమునందుఁ।బుడమి నిజము.

ఉ అనిలుఁడు పూన్కి సన్నివాతి।యం చెటు శ్రాద్ధముఁ దొల్లి చేయఁగాఁ
బనిఁగొని పల్కి నట్లె గురు।భక్తి నెనంగొని పెంపుసెంద స
జ్జనుఁ డట నాచరింప నగు।శ్రాద్ధముఁ జైత్రికశుద్ధపక్షిని
న్మన మలరారఁ జెద్దలకు।మానగుబుద్ధి జనింపుచుండఁగన్ 203

ఆ మునుఁగ శక్తుఁడేని।వినుఁ డామహాత్ముని, పితరులకును నిగులఁ।బ్రీతి నొసఁగి
యుదయంబు నగుచు।నలరు నాజలమంతఁ, దాఁసేంద్రులార!।తథ్య మరయ.

సీ పొలుపొంద వినుఁ డట।ముజ్జగంబులయందు నధికవిఖ్యాతితో।నలరు పంచ
వటి యనుతీర్థంబు।భాసిల్లు నెట మహాశివుఁడు ముదంబునఁ।జెలఁగి దివ్య
మూర్తిధరుండు నై।మొనసె నాస్థలమందుఁ దివిరి సుస్నాతుఁడై।దేవదేవుఁ
డగుమహేశునిభక్తి।నర్చించి మనుజుఁడు మహితగాణాపత్య।మతము నొంది

తే. దేవతలఁగూడి నిత్యముఁ।జేజరిల్లుఁ
బురుషుఁ డంతట ముల్లోక।ములఁ బ్రసిద్ధిఁ
బొందినట్టి కురుక్షేత్ర।మునకు నేఁగ
వలయు నెటఁ దొల్లి కురురాజు।భక్తితోడ 205

కురుతీర్థప్రభావము.

తే క్షేత్రమును దున్ను।కొఱకు నై।స్థిరతకార్తుఁ
డగుచు నతిఘోర మగుచుఁ।జెంగొపారునట్టి
తపముఁ గావించె నాఘోర।తపమువలన
నింద్రుఁ డతితుష్టుఁ డై వచ్చి।యిట్టు లనియె. 206

క శ్రీనాథ! యీతపంబున, నతితుష్టుఁడ నైతి నెవ్వ।రతిభక్తితత
క్రతు వగుయజ్ఞము నిట స, మ్మతిఁ జేయంగలరో వారు।మాన్యులు మెచ్చన్.

చ కలుషహరంబు నై పరఁగి।గణ్యతఁ గాంచిన ధర్మనిష్టపం
బులఁ గడుఁ జెందఁగా గలరు।భూస్థలిపై నని చెప్పి నవ్వుచున్
బలరిపుఁ డైనయింద్రుఁడు దివంబునుఁ జేరి నృపాలునిం గనం
బలుమరు వచ్చివచ్చి తమిఁ।బల్కుచుఁ బల్కుచు హర్ష మొప్పఁగన్ 208

ఆ. పోయివచ్చుచుండి।భూపాలకృతతపో
దారుణాగ్నిచేత।దగ్ధ మగుచు
నెప్పు డాత్మగాత్ర।మెసఁగె నప్పుడు శక్రుఁ
డనియె నృపునితోడ।నాదరమున 209

క. జననాథ! నీకు నెయ్యది, ఘనతీర్థితము నగుచుఁ గ్రాలెనో దానిఁ
వినిపింపు మనిన శక్రునిఁ, గని యాకురురాజు పలికెఁ గాంభీర్యమునన్ 210

క పురుహూత! యేమనుష్యులు, ధర నీతీర్థంబునందుఁ దనుగనిశ్రద్ధా
గరము వసింతురో వా రా, పరమాత్మగృహంబుఁ జెంది వఱలుదురు తగన్.

మత్తకోకిల. పంచపాతకదూషితుండయి వాసిఁ గాంచినమానవుల్
వంచితాత్ములు నై వికల్మషవాంఛ నుండినవార లీ
మంచితీర్థమునందు స్నానము మానితం బగుబుద్ధితో
మించిచేయఁగ ముక్తిఁగాంతురు మేఘువాహనదీప్తియై 212

క జననాథుఁ డిట్లు ఎలికిన, విని యట్లా నను చు దేవవిభుఁ డాడి నృపా
లునిఁ బ్రస్తుతించి యంతటఁ, జనె ముద మొప్పారుచుండ స్వర్గంబునకున్.

క మునులార! పుణ్యతమమై, తనరు కురుక్షేత్రమందుఁ దళుక్కెత్తిడిదై
యొనరు కురుతీర్థము గని, ఘనమోక్షము జెందు నరుఁడు గతకల్మషుఁడై.

క కురురాజతీర్థజలమునఁ, బురుషుండు మునింగి పాపముక్తుం డైయా
ధరణీశానుజ్ఞను గురు, తరపరమపదంబు నొందుఁ దజ్జలు మెచ్చన్. 215

వ విప్రేంద్రులార! పిదప ననరకతీర్థమునకు నేఁగ నగు; నెట నలువ ప్రాగ్భాగమం
దును, వలిమలల్లుఁడు దక్షిణమందును, ముక్కంటివెలఁది పడమటికడను, వెన్నుం
డు త్తరఁపుతట్టుననుండిరో తన్మధ్యస్థలమందు నరకతీర్థంబు త్రిభువనదుర్లభంబయి
రాజిల్లు నెట్టితీర్థంబునఁ గ్రుంకినపురుషులు పంకరహితు లగుదు రట్టి నరకపుణ్య
తీర్థమున వైశాఖమాస శుభదాష్టమి సంప్రాప్త మగుతఱి నరుండు మునింగి
విగతపాపుఁడై రత్నసంయుక్తకరకములతో నమరులసంప్రీతులఁ జేయనగు.
మఱియుఁ జతుర్భాగకలిత మగుకనకము నపూపపూర్ణ మగుబంగారుకలశమును
సకలదుష్కృతహారము లగు, మఱి రెండుకలశముల నధికభక్తి నగ్రజన్ముల కిడ
వలయుఁ; నిట్టి విధానమున నెవ్వఁ డట ముణుంగునో వాఁ డఖలపాపములఁ
బాసి పరమపదంబు జెందు, నన్యస్థలమందైన నెప్పుడు మంగళమ్మ సంభవింపఁ
గలదో యాకాలమం దాతీర్థముఁ దలఁచిచేసినకృత్యము శాశ్వతపదకరమై
యుండు. సర్వతీర్థములలో నేతీర్థమం దాయెడ నెవఁడు మునుంగునో యట్టిఁడు
సర్వదేవానుజ్ఞాతుఁ డై శాశ్వతస్థానగతుం డగునని చెప్పి మఱల నిట్లనియె.216

లే దేనిఁ జెందినమాత్రమె దృఢతరాఘ
ముక్తుఁ డై మర్త్యుఁ డొప్పారు భూమినట్టి
పాపనాశనకరకామ్యవనమునకును
భక్తి జనుఁ డంత నేఁగ నా భవ్యమతిని 217

చ మునివరులార! యావిమలపుణ్యవనంబున వేఁడివేల్పుచే
ఘనుఁ డగుపూషుఁ డింపు చెలఁగఁగ బ్రకటస్థితుఁ డయ్యె నట్టిభా

నుని వరదర్శనంబున మానుష్యుఁడు నిర్గతపాపజాలుఁడై
తేనరుచు ముక్తినొందు బుధశ్రేష్ఠజలందఱుఁ బ్రస్తుతింపఁగన్ 218

ఆ. మానులార! దివ్యసూర్యవారం
బరుగుదెంచుచుండ నాసుతీర్థ
మందు మునిఁగి నిర్మలాత్ముఁడై మదిలోన
వెలయుతోరెక్క నొందు నేడ్క నగుదు 219

ఉ నారద! రోమహర్షణుఁడు నర్మిలి నిట్లు వచింప మౌను ల
త్యాదరబుద్ధితోఁ బసుపు డాడిరి కామ్యకపూర్వమందు సొం
పారెడికుంజరంబు త్రిదశార్చితమై చెలువొందునట్టి పు
ణ్యాకరతీర్థసంభవము నాదటఁ బల్కుము మానిశేఖరా! 220

క అని పల్క రోమహర్షణుఁ, డనె నోమునులార! మీరు హర్షముతోడ
వినుఁడు వచించెద నే ద, ద్భవనవరతీర్థప్రభావకథ నింపారన్ 221

క మునిచరితంబుల నెల్లను, వినినట్టినరుండు పాపవితతులవడి నా
శన మొనరించి పుణ్యుం డై, మనుచు ధరాభాగమందు మాన్యులు మెచ్చన్

క మును లెవ్వా రొగి నైమిష, మున నుండిరొ యట్టి మానిపుంగవు లెల్లన్
మొనసి కురుక్షేత్రస్థలఁ, మునుఁ జేరినవాఁడ నగుచు ముద మొదవంగన్.

సీ. స్నానార్థమై సరస్వతిలోఁ బ్రవేశంబు నందఁజాలనివారు నగుచు నంత
యజ్ఞోపవీతియై యలరు తీర్థంబునుఁ గల్పించి, రన్యులై క్రాలుమాను
లటఁ బ్రవేశము నొందరైరి సద్రంతుకాశ్రమముననుండియుఁ జక్రతీర్థ
మెందాఁక వెలసెనో యందాఁక వరవిప్రగణపూర్ణమై యది క్రాలఁ జూచి

తే. దివ్యమైనసరస్వతీదేవి సకల
విప్రులకుఁ గుండములఁ దమి వెలయఁజేసి
భూరిహితసంస్థయై పోయెఁ బూర్ణబుద్ధి
వారిపతిమార్గమునుఁ గూర్చి భాసురముగ 224

తే భక్తి నెవ్వఁడు పూర్వప్రవాహమందు
స్నాన మొనరించునో యట్టిజనుఁడు విష్ణు
పదిని మునిఁగినఫలమునుఁ బడసి ధర్మ
మహితుఁడై ముక్తినొందును మానులార! 225

క. సరిదాఢ్య మైనవర్మద, కర మావాఁకకును జమునిఁకడ వెల్లువయం
దు రహించు పశ్చిమాళా, వరభాగమునందు యమున వఱలును దీప్తిన్ 225

క. మానుగ సింధువు వెలయును, వానిను విభాగమునఁ బ్రవాహయునై యి
ట్లానదిపుణ్యము నగుచుఁ, గానంబడు దానియందుఁ గడుభక్తమెయిన్ 227

క. మనమున మాధవుఁ దలఁచుచు, మునిగినవరుఁ డఖలతీర్థములఁ స్నాతుండై

లనరెడు మనుజునిఫలమునుఁ, గను నిక్కముథార్థియందుఁ గమనీయగతిన్

కామవిహారతీర్థమహిమము

ఉ సంతతమన్నిలోకముల నన్నుతి మిన్నగఁ జెందినట్టి కై
కంతువిహారనామమునఁ గ్రాలినతీర్థముఁ జూర్చి యంతటన్
సంతసకట్టి పోనగును సర్వసుపర్వులుఁగూడి పార్వతీ
కాంతునిఁ జూచుకోర్కె మది గాఢమునై చెలువొందుచుండఁగన్ 229

తే. వచ్చి గౌరీయుతుండు నైనవలి శివునిఁ, గానఁజాలనివారు నై కడిమిభక్తి
నామహాదేవనంగణాధీశులఁ, సంస్తుతించిరి గురుభక్తి సహితులగుచు

ఉ అంతేఁ బ్రసన్నుఁడై సురలఁ నందఱిఁ గన్గొని నంది దేవుఁ డ
త్యంతముదంబు పెంపెసఁగ నయ్యెడ నోసురారి ! పార్వతీ
కాంతనుఁగూడి శంకరుఁడు కామవిహారసతీర్థభూతలా
భ్యంతరమందుఁ గ్రీడ నలరారుచు నుండె నటంచుఁ జెప్పినన్ 231

శా. ఆవాక్యంబుల సర్వదేవతలు ప్రశస్యాసక్తి నాలించి బల్
కీవిగ్రుల్కు నిజాంగనావితతి మేళించేకూర రప్పించి స
ద్భావానందముతోఁ జరింపఁ గని దేవవ్రాతఖేలావినో
దావాప్తిఁ దనివోయి శంభుఁ డనె నవ్యాకాంక్షఁ నిట్లత్తఱిన్ 232

క జనుఁడు మనోజనిహారా, ఖ్యను భాసిలు నిట్టి తీర్థమందుఁ శ్రద్ధ
న్మునిఁగి ధనధాన్యయుతుఁ డై, జనసంబును జెందునను సంయమురాఁ!

క జనుఁ డట్టి తీర్థమందు, న్మునిఁగి దురంతాఘరాశిఁ ముక్తుం డై త
న్మనసిజవైరిపదంబునుఁ, గను సత్యము సర్వబుధులు గణుతింప ధరన్ 234

సీ అంత దుర్గాసేవ్య మగుచు శ్రేష్ఠంబు నై మొనయు దుర్గాతీర్థమునకు నేఁగ
నను నెక్కడ జనుండుయత్నంబుతోఁ గ్రుంకి పెఱుల బూజించిపృథులదుర్గ
లినిఁ జెందఁడో యట్టి దివ్యస్థలం బందె భువనప్రశస్తినిఁ బొంది దీప్తిఁ
దనరు సరస్వతీతటము తద్దర్శనమున ముక్తి చేకూరుఁ బురుషునకును

తే బుడమి నెవఁ డక్కడను శ్రద్ధఁ బొదవి భక్తి
నోడ వేల్పులఁ బితరులఁ గూర్చిఁజెందఁ
జేయునో వానికృత్యంబు చెడని దగుచుఁ
బితృహితామలతీర్థమై వెలయుచుండు. 235

వ మునిశ్రేష్ఠులార! వినుఁ డీస్థలంబున దేవమార్గప్రతిష్ఠకొఱకుఁ బ్రాచీసరస్వతి
నిర్ఝరమార్గనిర్గత యై వెలసె, నట్టిపుణ్యస్థలమందుఁ దలిదండ్రులను విప్రులను
జంపినవాఁడును గురుతల్పగుఁడు నగుచు నుజ్జాడు మునింగి ఘోరకలుషరహి
తుండగు, నా ప్రాచీసరస్వతి దుష్కృతకర్ములకైనఁ బుణ్యము నిచ్చునది యై

రాజిల్లుచుండు నట్టిప్రాక్సరస్వతిఁ జేరి త్రిరాత్రదీక్షతోఁ దజ్జలమందుఁ స్నుంకిన
పురుషులగాత్రములందుఁ బాపలేశమైన నుండదు. 235

క నకుఁడును నారాయణుఁడునుఁ, బరమేష్ఠియు దేవరాజభవ్యమునీంద్రుల్
పురహరుఁడు చంద్రసూర్యులు, కరమానది నెపుడు గొలిచి రిక్రాలుదురోలిన్.

తే వసుధ నెవ్వరు ప్రాక్సరస్వతిని భక్తిఁ
జేరి స్నానంబు తమిమీఱఁ జేయఁగలరొ
వారి కినామందుఁ బరమందు రి వాస్తవముగ
లేదు దుర్లభ మగుపని రి లేశమైన. 238

క ఆకారణమున నానది, పాకారిప్రముఖదేవసంసదనేవ్యం బౌ
వీఁక నొగి దానిఁ బంచమి, నేకాత్మఁ గొలువ లక్ష్మి రి యొసఁగు నరునకున్. 239

ఉ ఎక్కడ భార్గవుండు పరమేళు భజించి సుసిద్ధి నొందె ము
న్నక్కడ లోకదుర్లభము రి నా కవితీర్థము వెల్లుఁ బూరుషుం
డక్కడ కోడ దానిఁ గని రి నంత గ్రహాంతరపూజ్యుఁడౌను సొం
పెక్కి వెలింగె ని ట్లది ముచీంద్రుఁడు నా కవిచేత ధాత్రిపై. 240

ఆ. శ్రద్ధధాను లగుచు రి జనుఁ డట్టితీర్థంబు
దివ్యభక్తిఁ గొలిచి రి దీప్తిముక్తి
కరుగు నిజము శ్రద్ధ రి నట శ్రాద్ధ మొనరింప
వేడ్కనుండు రతని రి పితరు లెల్ల. 241

సీ. ఉపవాసయుక్తులై రియుండి యేమనుజులు చైత్రమాసంబునఁ రి జెలఁగు బహుళ
పక్షచతుర్దశి రి భవ్యావ్యయావాసరంబులయందు మరి ర్యాదతోడ
పరఁగు చతుస్సాగరబ్రహ్మతీర్థంబును భక్తి సేవింతురో రి వారు మిగుల
సూక్ష్మమై యతి రానిచోటుఁ గన్గొనుచుందురట నుండునట్టి సర్వాస్రలింగ

తే. రాజితం బగుశంభుతీర్థమ్ముఁ జేరి
పురుష లట స్థాణువటము సంపూర్ణమతినిఁ
గాంచి కిల్బిషదూరులై రి క్రాలి కాంతి
మహితులై వెల్లుచుందురు రి మానులార! 242

క. వనవాసనపుత్రా! యిటు, లనగా విని వేడ్క శౌనకాదిమహర్షుల్
ఘనుఁ డైనరోమహర్షణుఁ,గని పల్కిరి భక్తిమిగులఁ రి గ్రాలుచు నుండన్ 243

క మునినాథ! లింగదర్శన, మునఁ దర్పణదర్శనమువలనఁ రి బొదలెడిపుణ్యం
బును లోకవిశ్రుతాఖల, ఘనసరసీపుణ్యఫలముఁ రి గడక న్మతీయున్ 244

తే పాంసుతతిపూరితలేంబు నై రి పరఁగునట్టి
సన్నివాశాఖ్యకాసార రి సంభవంబు

నాఁడు మని చేడఁ నారోమహర్షణుండు
పలుకసాఁగెను దత్పభావములఁ బేర్మి 245

మార్కండేయుఁడు తీర్థలింగప్రభావముల నెఱుఁగుట

సీ మానవుం డెట్టి వామనపురాణము విని వామనానుగ్రహపాత్రుఁ డగుచు
నైవల్యమునుఁ జేరుగలుగునట్టిది వినుఁ డెనయ మార్కండేయమునిసభక్తి
సరసిజాసనసుతుల్ సత్తపోధనులుమహత్తులౌ వాలఖిల్యాదిమునులఁ
గలిసి స్థాణువటంబు నకడఁజెలంగు సనత్కుమారునిఁ గనఁజేసి మహితవినయ
తే సహితుఁడై నిల్చి సకలశాస్త్రప్రవీణు, పంకజాసనవరసుత! పరమయోగ
భోగదివ్య సదానందపుణ్యకింద, నవ్యగుణవారదివ్యసనత్కుమార! 246

చ. పురుషుఁడు చూచినంతటనె పుణ్యము నిచ్చెడునట్టిదై నిరం
తరమును గృహ్యదృశ్యములఁ దద్దయు నొప్పెడితీర్థపుంజముల్
బరువడిస్థాణుసన్నిధినిఁ బ్రత్యేకలింగవిశిష్టపుణ్యముల్
వరవటపుణ్యసంభవము వావిరి బ్రహ్మకుమార! పల్కుమా 247

తే లెలుపుఁ డద్దాని వలఁగొని తిరిగినంద
వలనఁ గలిగెడుపుణ్యంబు భవ్యతీర్థ
గావాన మొనర్చినందునఁ గలుగునట్టి
పుణ్యమును దేవతలఁజూడఁబోసగు శుభము. 248

సీ. దేవదేవుండు నై దీపించు భవుఁ డేల సరసీగతుండయ్యె శక్రుఁ డెందు
లోఁబడు వెండియు నట్టిలోలునుఁ బాసినఁగప్పె స్థాణుచక్రవీందుచంద్రతీర్థ
ములఁ గలమావాత్స్యములను మానాయక చక్రి గుప్తోన్నతస్థానములను
సరిదాఢ్య యగుసరస్వతిముందుఁ గలప్రభావంబునంతయునాకుబలుకుమీవు
ఆ. దేవదేవయ్యు బ్రహ్మదేవునికరుణతో, దేవదేవుమహిమ మెలిసినట్టి
వాఁడ వందువలన వాంఛతో నిన్నిపు, డడిగినాఁడ నేమహర్షివర్య! 249

క. పనిఁగొని మార్కండేయుఁడు, వినయంబున నిట్టు పలుక విని బ్రహ్మసుతుం
డు నయినసనత్కుమారుఁడు, విని తీర్థాసక్తబుద్ధి వెలయుచునుండన్ 250

క. ఘనభక్తినిఁ బర్యంకం, బును వదలి మహీతలంబుఁగూర్చి మ్రొక్కి శతానం
దునిచేత నెద్ది వినఁబడె, మును దానినిఁ జెప్పఁదొడగె మునివరులారా! 251

క. వరదుం డీశానుఁడు పుర, హరుఁ డిగుచున్నట్టి యామహాదేవునకుం
బొరి మ్రొక్కి బ్రహ్మభాషిత, వరతీర్థోత్పత్తి నేనుఁ బలికెద భక్తిన్. 252

సనత్కుమారుఁడు మార్కండేయునకు సృష్టితీర్థలింగప్రభావములఁ జెప్పుట.

ఆ. అనఘ! వినుము దారుణార్ణవంబునఁ జరా, చరయుతంబు నైన జగతియెల్ల
నాశమై చెలంగ నరబీజసంభవ, కరమహోండ మొకటి క్రాలెఁ దొల్లి. 253

క ఆయుండం బిటులుండనుఁ, దోయజసంభవుఁడు నైన ప్రహ్లాదుం డోర్వఁ
వేయియుగంబులదాఁకనుఁ, బాయని సుఖనిద్ర నొంది పాలి న్మతియున్ 254

తే. మేల్కొనె రజోగుణంబున మించినట్టి
వాఁడునుఁ బ్రపంచమునుఁ జేయు వాంఛతోడ
నలరునట్టి విరించికి నపుడు శూన్య
మైనలోకంబు కనుఁబడె నంతె నతఁడు 255

క గురుసతోక్తైకంబునఁ, బరఁగి సమస్తంబు లోభువనములయం దా
తరుణంబునఁ బుట్టింపనుఁ, గరమాత్మఁ దలంచె సారె గణ్యముసీంద్రా.! 256

సీ అనఘ సృష్టించెడు నది రజోగుణమగు; నఖలంబుఁ బాలించు నట్టిదైన
గుణము సత్వం బని కొనియాడఁబడుచుండు సర్వలోకంబులు సమయఁజేసి
మలయుగుణమ్ము తామస్సగుఁ దద్గుణవ్యతిరిక్తుఁ డైనట్టివాఁడు దేవుఁ
డతఁడె సర్వంబును వ్యాపించుపురుషుఁ డౌ, ననిచెప్పఁబడుచుండునతనివలన
ఆ. బీజసంజ్ఞ నొప్పి వెలయు నీసర్వంబు
కడిమి వ్యాప్తమగుచుఁ గ్రాలుచుండు
నతఁడె నలువ విష్ణుఁ డతఁడె నిత్యుండైన
శంకరుం డతండె సత్య మరయ. 257

క మునినాథ! వేకనిశ్చితుఁ, డనఘుం డగుచక్రి నాత్మయందుఁ గనుస
జ్జనుఁడు గుణరహితుఁ డౌ శ్రీవనమాలియు నై చెలంగు భాస్వద్దీప్తిన్ 258

క వరదుఁడు మహాత్ముఁ డగుశ్రీ, హరిఁ దెలిసిననరుఁడు చిత్తమం దఖలంబుఁ
బొరిఁ గని మోక్షవిదుం డై, నిరతానందుండు నగుచు నెగడుఁ ధాత్రిన్.

తే. ఎవరిచిత్త మనంతమై యొనరునందు
నడరునో యట్టిపురుషుల కాశ్రమాద్య
సకలతీర్థాలతోఁ బ్రయోజనము లేదు
తథ్య మిది యని నీమదిఁ దలఁచుటొప్పు 260

మ అనఘా! సంయమపుణ్యతీర్థములతో నీ వారొందిన సౌఖ్యామృతం
బున సొంపొందిన శమాదిసంయుతయు నై పొల్పారుహృద్భాగినిన్
దనివోవంగను గ్రుంకి పూతుఁ డగుచున్ దథ్యోక్తుఁడవుండు నీ
రున నా నెన్నఁడు శుద్ధుఁడౌనె చెపుమా రూఢి నీవిచారించినన్ 261

తే ఆత్మసంబోధసుఖమందు నరయ నరుని
కట్టిపని సుప్రతిష్ఠమై యొసఁగుతీరు
లరయ సుజ్ఞేయ మనిపల్కి కట్టిదానిఁ
బొంది వాంఛల విడుచునుఁ బురుషుఁ డవని. 262

సీ. తాపసోత్తమ! యిట్టిధనము విప్రునికేక సమసత్యములతోడ సంతతంబు
కలుగకుండినయెడఁ గడువడి నాతనిశీలసంస్థితు లెల్లఁ జెడును సర్వ
శిష్టకార్యములందుఁ జెలువొందును పరమ మంతే దండవిధానమందు నార్జ
వంబు వినష్టమో వానిఁ గాంచునటంచు బ్రహ్మదేవరచెప్పెఁ బ్రాచీదాని
తే జెప్పితిని నీకు నేను సంక్షేపముగను
బరమపదమును నీవింకఁ బడయఁగలవు
సంశయము లేదు నామాట సత్య మనుచు
నాత్మలోపలఁ దలపోయ నగును బ్రీతి 253

బ్రహ్మసంభవము.

క వనజాజన్మము నిత్తఱి, విను నారాయణునిఁగార్చి విపులంబగుచుఁ
దనరెడి యీశ్లోకం బిట్టననయము దృష్టాంతమగుచు హరువును గాంచున్.

క. అప్పులె నారము లనఁ బడు, నప్పులె నరసుతులు వానియయం దీఱుఁడు సొం
పొప్పఁ శయనించుకతమున, నెప్పుడు నారాయణాఖ్య యొసఁగెఁ దనికిన్ 255

క ఆతేటనీటినడుమనుఁ, బాతరలాడెడుజగంబుఁ బరికించి బుధ
జ్ఞాతుఁ డగుచక్రియండము, నా తతి భేదింపఁ బ్రణవ మటఁ గల్లెమునీ 1256

తే. అంత నుద్ధతిదానిచే నలరె భూసు
శబ్ద మతిముతి నద్దాన సంభవించె
భువము మతిదానిచే స్వంబు పుట్టె నిట్లు
భూర్భువస్సువయనుసంజ్ఞ పొలువు మిగిలి. 257

వ మార్కండేయ! దానియందు సవితృవరేణ్య మగుతేజస్సుగలిగి భూనిర్జల జలంబు శోషింపఁజేసె మిగిలిననీరు గర్భపిండాకృతినిఁ దాల్చె నాపిండమున నీరుబుగ్గ జనించి పిదప గట్టిపడి సకలభూతధారిణి యగుధరణియయ్యెఁ; దదండస్థానమందు నాకకోలను సన్నిహితమయ్యెఁ, బూర్వోక్తతేజస్సు సూర్యుఁడుగ నేర్పడె నని చెప్పుదురు అండమధ్యమందు లోకపితామహుం డగుసలువ సంజాతుఁడయ్యె మాపి కొండలయ్యె గర్భోదకము నానావిధనదీసముద్రంబు లయ్యె, బ్రహ్మ నాభిస్థానమువలన నిర్గమించినతేటనీటితో నమ్మహాకాసారంబు నిండింపంబడెఁ, దత్సరోమధ్యమందు స్థాణురూపమును వహించి మహామనస్సున నుండువటవృక్షము కలదు దానినుండి బ్రాహ్మణక్షత్రియ వైశ్యులుద్భవించిరి బ్రాహ్మణులవలన శూద్రులు పుట్టిరి పరఁగఁడి సృష్టివాంఛాపరుండును సంతతావ్యక్తజన్ముఁ డగుపరమేష్ఠికి మానసోద్భవులును నిర్మలాకారులు నూర్ధ్వరేతులగువాలఖిల్యాదు లప్రాదశేసహస్రంబులు సంభవించిరి బ్రహ్మఅ నఖలలోకనిర్మాణకౌతూహలుం డగువిరించికి మనోద్భవులగుసనకాదిమానసులు కలిగిరి మరల సృష్టించితాపరుఁ డగువిధాతకు సప్తర్షులు జనించి ప్రజాపతు

లైరి. పునశ్చింతుఁడును రజోమోహితుఁ డగునిధికి జపతపస్సాధ్యాయ
సంపన్ను లగుతాపసోత్తము లుద్భవించి సంతతవ్రతోపవాసకృశీభూతగాత్ర
లగుచు వారు పరమేశ్వరార్చనాసక్తులై వేయిదివ్యసంవత్సరములు కడచుదాఁక
భక్తలోకవశంకరుఁ డగుశంకరునిఁగూర్చి ఘోరతపం బొనరించిరి, కాని తత్త
పంబువలన భవుఁడు సంతుష్టుఁడు కాకుండె, నిట్లు కొంతకాల మరుగునెడ 268

ఉ గౌరినిఁ గూడి శంకరుఁడు గాతుకయై వినువీథియందు నిం
పారఁ జరించుచుండునెడ నంబికవారితపంబు గాంచి వి
స్తారముగాఁగ భేదపడి సత్కృపకల్గి నిజేశుఁడౌ శివు
న్సారెకుఁ బ్రస్తుతించుచుఁ బ్రసన్ననిఁజేసి వచించె భక్తితోన్ 269

సీ. భాస్వదున్నతదారువనతలాశ్రయులు నై తాపసోత్తములెల్లఁ దల్లడిల్లి
రయ్యయో కనుఁగొను మధికతపోనిష్ఠతోనుండువారికి దుష్కృతంబు
పారంబు లే కెట్లు భాసిల్లు శుష్కశల్యస్థాణుశోభితు లగుచు మాని
శిష్టు లిప్పటికైన సిద్ధినిఁ జెందరు కారణం బేమొకో కానఁబాల
తే నైతి నాకొఱకై యిపు డైనవారి, కిమ్ము క్లేశమ్ము శుభ్రము చెలయ
భక్తమందార! నతజనపాపదూర!, సర్వభూతాత్మసంచార! సర్వవార! 270

చ. అనియిటు వేఁడుచున్నఁ గరిజాత్మజమాటల నాలకించి దు
ర్జనహరుఁడు స్మనోజ్ఞతరచంద్రమయూఖవిరాజితుండు స
జ్జనయుతుఁ డైనశంకరుఁడు సంతసమాత్మఁ జెనంగి వేఁడఁగా
దనసతిఁ బ్రీతిమీఱఁగనుఁదద్దయుఁ గన్గొని పల్కెఁ దాపసా! 271

తే ధర్మగతి చూడ గహనమై తనరుచుంట, దానితత్త్వంబుఁ గనలేవు ధర్మదూర
లధికమూఢులు కోపకాలమాత్మచిత్త, కలితు లీమాను లోదేవి! కనుగొనంగ. 272

మ అన దాని న్వని ప్రాణనాయకునితో నాదేవి భాషించె నో
భువనదేవేశ్వర! నీపదాంబుజములఁ గాంక్షించి సేవించు నా
కునుఁ దచ్చిత్తము జూచువేళ్ల మిగులఁ గ్రూడైన్మది దానిసొం
పొనరం జూచెదమన ట్లొనర్పుము పవిత్రోత్కృష్టచిత్తాయనా 273

తే దేవమునిరాజ! పార్వతీదేవిచేత, నిట్లు పలుకంగఁబడి భవుఁ డెలమిమొగము
నందుఁ బిలుపవ్వ సొంపెస లారుచుండఁ, బలికెఁ దత్తతి సంతోషభరితమతిని. 274

క ఇట మెలఁగుము మునినాథులు, పటుతప మొనరించు భూమిభాగంబునకున్
దటుకునఁ జని తద్దలి నీ, కట: జూపెద జూడుమిప్పు డగఁగా! వేర్మిన్ 275

భవుఁడు మునియాశ్రమమున దారువనస్థమునిభార్యలకడ శోభిల్లుట.

ఆ. ఇట్లు భవుఁడు చెప్పఁ బృథులతరసంతోష
భరితచిత్త యగుచుఁ బాలి నతనిఁ

లొమ్మటించుఁ బలికె భువనేశ్వరియు నగు
చండికాంబ యపుడు సంయమీంద్ర! 276

ఉ. అంతట శంభుదేవుఁడు కృతాగ్నిగృహక్రియలు న్నిరంతరా
త్యంతతపోధురంధరులహస్కరతేజులు భావమార్గవి
శ్రాంతులు కాష్ఠలోష్ఠచయసన్నిభులున్ గురుదారసద్వనా
భ్యంతరవాసులౌ మునుల నారసి నేర్పు చెలంగుచుండఁగన్ 277

సీ. సకలలోకేశుఁడై చాల వెలింగెడివలిమల్లుఁడు దిగంబరుఁడు భో
వాఁడును రీతిఁ వర్తించువాఁడు నై సర్వాంగములయందు సొరు చెలయ
సిగయందు వనమాల చెన్నారఁ గరమున భిక్షాకపాలంబుఁ బ్రీతిఁ దాల్చి
తివిరియాశ్రమభూమిఁదిరుగాడుచును మానిపర్ణశాలలఁగూర్చి పరఁగనేఁగి
ఆ. ధర్మయువతులార! దయతోడ భిక్షమ్ము, నిడుఁడు నాకు ననుచు నిట్లు పలికి
వేడ్క నటఁ జరించిపిదప నాశ్రమభూమి, భాగమునకుఁబోయెఁబరమమౌని! 278

ఆ. అంత బ్రహ్మవాదు లైనమునీంద్రుల, లెఱవ లాశ్రమమునఁ దిరుగు కుటిల
రుద్రు జూచి తత్స్వరూపసకాతుకి, హర్షమోహితాత్మ లై కడంగి 279

క. ఓయమ్మరొ! యీభిక్షుని, నీయెడఁ గనుఁగొనెద మనుచు నీతిరున నా
తోయజనేత్రలు గుములై, పాయనితెమి నొకినొకరు పలికిరి మౌనీ! 280

క. మునివనితె లిట్టులాడుచు, ఘనముగ ఫలమూలములనుఁ గరకమలములం
దునుఁ దాల్చి వేర్మి బిచ్చముఁ,గొనుమని భాషించి రతనిఁగూర్చి యలరుచున్.

తే. అంత భిక్షాకపాలంబు హరుఁడు చాచి
బిచ్చమును సాదరంబునఁ బెట్టుఁ డోత
పస్వినీతులార! మీకింక భద్రము లొనఁ
గూడు ననుచును బలికెతాఁ గూర్మి జెలఁగ 282

క. చేవేళ్కుఁ డైనశంభుఁడు, వావిరి శివచేతఁ జూడఁ బడి వాసితాస్యుం
డై వేడ్కతోడ నుండఁగ, నావేళఁ గపాలమందు నధికప్రీతిన్ 283

క. ఆయువిదలు బిచ్చము నిడి, కాయజకోలలకు జిక్కి కళవళపడుచుఁ
బేయువిధమ్ముల నాముని, నాయకుతో నిట్టు లనిరి నమ్రోక్తులతోన్. 284

సీ. విమలాత్మ! యీవ్రతవిధి యెట్టిదై యుండు? సేవితంబయ్యెనీచేత నిద్ధి
ళావింపఁజిత్రమైపరఁగ నగ్నంబగుచిహ్నంబు చేతనుఁజెలఁగుచుండి
మానితవరవనమాలను లలిమీఱఁ దాల్చి సుందరుఁడగుతఁడవగుచు
నలరెద విది ధర్మమగునె నీవేమని తలఁచెదవో దానిఁదథ్య మొప్ప
ఆ. నాడు మనుచునిట్టినాపాలంతులు పల్క, వాసిలవకనుఁడగుచునపుడు కుటిల
మానసైనచంద్రమౌళి యంతట ముని, సతులతోడఁబలికెసంతసమున 285

క. వినుఁడిది నాకునుగు ప్తం, బునుసూత్త్రంబైన వ్రతము గ్ధువిష్ణు మిగులఁ
వినిపింపరాదు దోసం, బొనఁగాఁడును యువతులార! గ యూహింప మదిన్ 286

మునిపత్నులు హరుని మోహించుట

క. పెక్కండ్రిటనాలించెద, రక్కడ నీవ్రతవిధాన గ్మూఁడుటకెట్లో
నక్కజ మరసిన మీనుడు, లిక్కడనుండకయు మీర గ్లేగుఁడు వడిమై 287

క మానుగ నిటు లావేళను, సూనాస్త్రునివైరిచేత గ్సురుచిరగతిన
మ్మానినులు పలుకఁబడి త, న్మానినిఁ గని పల్కి రంత గ్మమత చిగుర్పన్ 288

చ. మునివర! మేముపోఁగలము గ్మోదము మిక్కిలిఁగల్గెఁ గ్రమ్మఱఁ
గనికర ముంచి మాకడకుఁ గ్రక్కున రమ్మనిపల్కియావిఁ
నన లతనిఁ గరాబ్జములఁ గ్నాఁడె గ్రహించిరి వారియందు సాం
పున నొకపోటి కంరమునఁ గ్బుప్పళి గ్నిత యయ్యె నంతటన్. 289

తే మదనతప్తరయురయ్యెను గ్మగువ యొకతె
జానువుల నొక్కచేడియ గ్చరణముల నొ
క్కర్తు కటిరంధ్రమందొక గ్కలికి కేళ
ముల నొకవెలంది లలితయై గ్వెలసె ననఘ 290

ఉ. అంతట మాను లాత్మసతు గ్లాయిడఁ జెందు కలంతఁ జూచి బ
ల్వంతనుఁ గుంది చంపుఁ డని గ్పల్కుచు శాలను గజ్జల న్వెసఁ
బంతముతోఁ గరంబులనుఁ గ్బాసుగఁ బూని మహత్తుఁడౌనుమా
కాంతునియూర్ధ్వలింగమునుఁ గ్గాశ్యపఁ గూల్చిరి కోపయుక్తులై 291

ఆ. అనఘ భీషణంబు గ్నగులింగ మవనిపైఁ, బడిన దగుచునుండ గ్భర్గుఁ డఖిల
మానివరులు చూడ గ్మాయమై కైలాస, గిరినిఁ జేరె నంత గ్గిరిజఁ గూడి.

ద. ఘనశివలింగపుష్ప మిలఁ గ్రక్కునఁ గూలఁగ భావితాత్ములై
తనరెడిమానినాథులకు గ్దారుణ మైనకలంతపుట్టి దా
నిని బొరి నాముసీంద్రులు మ గ్నీషలయందు నెఱిఁగి వ్యాకులం
బునుఁ గలవారునై వనటఁ గ్బొందుచు నుండిరి మానిశేఖరా! 293

తే. వారియం దొక్కతాపసవరుఁడు పలికె, నామతాపసేంద్రుని గ్దైనదివ్య
భావము మనము లెరియని గ్వార మైతి, మందుచే నిట్టికష్ట మొగ్పారె మిగుల.

క. మన మిర్తతీ గురుభక్తినిఁ, బొనరుచుఁ బరమేష్ఠి శరణ గ్మున కేగుద మా
వనవాసనుండు కనికర, మున నానినిఁ దెలియఁగలఁడు గ్మునివరులారా! 295

వ అని వచ్చాణించె నంత 296

ఆ వార లిట్టు చెప్పఁ గ్బడినవారై జలేం, ద్రియులు నగుచువెడలి గ్త్రిదశవర్గ
సేవితంబు నగుచుఁ గ్జెల్వొందుశైత్యతి, భవనవరముఁ జేరి గ్భక్తితోడ 297

చ. కరయుగ్మంబులు మోడ్చి మ్రొక్కి వినుతిం జ్ఞానంచుచున్ సిగ్గుతో
శిరము ల్వంచి నటించుచుండిరి మహాసృష్టీశుఁడౌ బ్రహ్మ దు
స్తరశోకంబున నున్నతన్మునుల నంతర్జాచి డెందంబులో
మొరి మోచించి వచించెఁ జిత్రమనుచున్ బొంకము లౌ మాటలన్ 293

బ్రహ్మ మునుఁకు వేదాంతవిధి చెప్పుట.

క. మునులారా! మీరు దుష్టులు, ఘనరోషావేశచిత్తకలితులు ధర్మం
బును మతియేసత్కార్యం, బునుఁ దెలిసినవారు కారు సూక్ష్మత్వమునన్

సీ. దారుణకర్ములై తనరెడు మునులార! బుధుఁ డెట్టిధర్మంబు బుద్ధి నెఱిఁగి
పుణ్యఫలంబునుఁ బొందునో మొనసి తద్ధర్మస్వమును మీరుఁ దాల్మి వినుఁడు
దేవోత్తమం దెట్టిదేవుఁ డవ్యయుఁడు నై నీపించుచుండునో తివిరి యట్ట
వాఁ డనాదివిభుండు వాఁడె సుస్థాణుండు సారిది నాతఁడె పృథక్కూచితుండు

ఆ. మంచివన్నె నుండు నతఁ డుపబర్హణం
చేతఁ దాల్పఁబడిన రీతి దన్న
యాత్ముఁ డాత్మకృతుఁడు నై మనోభేదంబు
నాశ్రయించి కర్మ మలరు మిగుల 300

వ. అంతఁ గర్మవశంబున నఖలస్వర్గనరకభోగంబుల ననుభవించుచుండు, బుద్ధిశాలి యగువాఁ డట్టిమనస్సును జ్ఞానయోగోపక్రమములతో నిరోధింపనది నిర్మలం బగుచుండి నంతర్యాత్ముఁడు తనంతనె వ్యాకులకలితుం డగుచుఁ గాయక్లేశము లతో బాధితుఁడు కాకుండును సతత మెవనిచిత్తము సంశుద్ధినొందకుండునో వాఁడు సంశుద్ధుఁడు కాఁడు మనుజులు కార్యనియతిలోఁబడి పాటుపడుచుఁ బాపప్రకీర్తులయ్యెదరు గురుకలుషయుక్త మగుమేను సర్వరంబుగ శుద్ధి నొందదు. వినుఁ డాకారణంబున లోకములందు సత్పునర్వర్తనము మేటిత్రోవయై యుండు. నీవర్ణాశ్రమవిభాగంబు లోకాధ్యక్షునిచే నేర్పరుపఁబడె. మోహా ప్రభావమెల్ల నివ్వానోత్తమభాగినులకు నిమిత్తమైయుండు మీరు కామక్రోధములచేఁ దిరస్కరింపఁబడి యాశ్రమముల మెలఁగుచున్నారు జ్ఞానులకు నాశ్రమమె గృహంబై యుండు. మోహగరహితులకు గృహమాశ్రమమై యొప్పు నని చెప్పి వెండియు నిట్లనియె 301

సీ. ఎలమిఁ దపఃకామమెట్టఁ బోలంతులమీఁదివలఁ బెట మీఘోరభవాగ్నికోప
మెట సమంజసమగునే మీరుఁ బరమాత్ముఁ జూడంగఁజాలరు సారిది కోప
కలితుఁ డౌ జనుఁ డేది కావించినను మతి జనులకే మిడినను సంతతంబు
మొనసియొయ్యదివోమొనరించిననదంతయునునిష్ఫలంబునై తనరియిహము

ఆ. నందు వెలయుచుండు నినశ్యము వానికిఁ
నోప మెవరికైన నూఁడ దెవుడు
మిగులఁ గోపమునను మించిన రందునఁ
దపము చెడియె నిజము తలఁచిచూడ. 302

వ. ఇట్లు వనవాసనుండు పులుక నయ్యెడ 303

క మునులు పరమేష్ఠిమాటల, విని సర్వులు సంతసించి వినుతించుచుఁ గ
న్నన నడిగిరి జనులకు శివ, మునుఁ గల్లడికారణంబు మునికులచంద్రా! 304

క మన మిపుడు శూలపాణియు, మునిరహితుఁడు గాఁ జెలంగు ముక్కంటిగ్భహం
బున కేగుద మాదేవుని, ఘనకృపణోఁ బూర్వరీతిఁగాఁగల మనుచున్ 305

తే. ఇట్లు భాషించి బుషులు వాణీశయుక్తు
లగుచుఁ గైలాసగిరిఁజేరి యార్యుఁ గదిసి
హర్ష మొప్ప సుఖాసీనుఁ డైనహరునిఁ
శోభనాకారుఁ జూచిరి చూడ్కు లలర 306

క లోకపితామహుఁ డగువా, ణీకాంతుం డంతఁ బ్రభుఁడు నిత్యుఁడు త్రిజగ
చ్ఛ్రీకరుఁ డమరేశుఁడు సు, శ్లోకుం డగుభవునిఁ బొగడఁ జొచ్చె నభక్తిన్.

బ్రహ్మ భవుని నుతించుట.

క. పురహర కరుణాసాగర, వరద మహాదేవ దేవ భర్గానంతా
సురుచిరపినాకహస్తా, పరమస్థాణుస్వరూప భవ! జోత తమిన్. 308

ఉ. సంతతతారకుండవయి శాంతుఁడవై భువనేశ్వరుండ వై
మంతు వహించు చిత్తమున మానితభక్తులకెల్లఁ దెల్వి న
త్యంత మొసంగునట్టి పురుషాధ్యుఁడ వీ వాకరుండవే యుమా
కాంతుఁడ నీకు మ్రొక్కెదను గాధదయారస మొప్ప నేలుమా 309

ఆ విగతఘోరపాప విధ్వస్తబుధపాప, మానసాబ్జశయన మంజుసదన
భవాభీర్ఘ్నకోప భాసురసద్రూప, వనజగర్భ! నీకు వందనంబు. 310

మత్తకోకిల శూరనాయక భద్రదాయక సుందరోజ్వలమాయికా
సూరిపాలన దుష్టనాశన సూక్ష్మభావనపావనా
సారశూలకరా మహేశ్వర సత్యమార్గసుఖోత్కరా
గౌరి మ్రొక్కెద నీకు భక్తినిఁ గూర్మిన న్బాలింపుమా 311

సీ. శ్రీపార్వతీసతీ చిత్తాబ్జసంచార! చారణాదిసురాళి సతత వినుత
చరణ! రణోజ్వలసాహసచాతుర్య! తుర్యమూర్తా వేళ కోమసుకర!
కరశూలవిధ్వస్తకర్బురగణ! గణనాయకప్రమథజనప్రయుక్త!
యుక్తసంబోధసుధాయోగదివ్యాలయ! లయకాలకాల! కాలప్రకృష్ట

ఆ గర్వభంగ! భంగకలితకంధిగభీర,! భీరుకావనాధ్యక్షవీర! వీర
భద్ర! భద్రరూప! కాపాలింపు మీవేళ, గరుణతోడ మమ్ముఁగరళకంఠ! 312

క జేవా! నీదాసులమై, వావిరి వర్తించుచున్నవారము కానఁ
భావించి ప్రోవు మని యిటు, లావనజజమానులాడి రతులితభక్తిన్ 313

క. ఓ మార్కండేయా! భవుఁ, డీనూడిక్ నుతింపఁబడుచుఁ బృథుతోమముతో
నామానివరుల కిట్లనె, సామంజసభణితివలనఁ జతురులు మెచ్చన్ 314

క మునులారా! చనుఁడు క్రమ్మఱ, ననితర మగుసుఖము నెల్ల నాలింగమె మీ
కొనకూర్చఁగలదు నా వా, క్కును శిష్యుఁడె వినుఁడు శ్రద్ధతోమరొప్పంగన్.

క లింగప్రతిష్ఠయందుఁ, బొంగారెను ప్రీతి నాకుఁ బుష్టినిఁ దగఁ ద
ల్సంగతినిఁ జేయఁ బవనువర, మంగళ మగు సందియమ్ముఁగూనుఁడు మతులన్.

ఆ అధికభక్తియుక్తు లౌనట్టిపురుషులు, నాదులింగపూజ నలినిఁ జేయ
గలరొ యట్టిజనుల కిల నసాధ్యము లేవ, మైన లే దొకప్ర కైన నరయ

క మనసార సర్వదుష్కృత, మునుఁ జేసిన నరునికైనఁ బూర్వజ్ఞానం
బనయము నిర్మలమౌ నా, భునలింగార్చనముతోడఁ గాశ్యపిలోనన్ 318

ఉ. పాతకలింగకారణము కబంధురవాంఛనుఁజేసి భూమిపై
ఖ్యాతినిఁ గాంచు సన్నివతియం దలరారెడిదా కొలంకులో
నీతతి నిల్పుఁ డావెనుక కనేక్షేత్రమై హృదయస్థవాంఛలఁ
బాతరలాడఁబొందఁగలవాను మునీశ్వరులార! మీరిలన్ 319

సీ ఆది భువనత్రయమందు వేల్పులకెల్లఁ బూజనీయంబునై కపాసఁగి వెండి
తివిరి స్థానీశ్వరస్థితమైనకతమున స్థానీశ్వరుండని కజగతిఁ జెప్పఁ
బడుచుండు నాస్థాణుఁ కబటుభక్తి నిత్యమేజనులు తలంతురొ కసర్వపాప
నిర్ముక్తులై వారు కనగడుచు నుందురు కైవల్యకాములై కక్రాలు నరులు

ఆ దానిఁ జూడ నమలతనులౌదు రని యిట్లు
శంభుఁ డాడ మునులు కసంతసించి
దారువనిఁ జెలంగు కదర్పకారాతిలిం
గంబుఁ దెచ్చుకొఱకు కకడఁగి రపుడు 320

క ఆలింగముఁ గదలింపను, జాలక దేవతలు మునులు కచతురాననుఁడి
వ్యాలయమునకునుఁ బోయిరి, వాలాయం బైనపాటు కవర్తింప వెసన్. 321

వ. అంత. 322

క సుగుడియు నగుదుగినుఁడు బలు, వగతోడను భ్రాంతితోడ కవలదువారై
పాగలెడివేల్పులమానుల, దిగులుగ నని యిట్టులాడ కదివ్యమునీంద్రా! 323

ఆ దేవదేవుఁడైన శివశంభునిచేత, లింగ మవనిమీఁద లీలవ్రాలె
నట్టిదానిఁ దాల్చ నసమర్థ లైతి రా, పాటు లోడ నేమి పరిభవిల్లు 324
క చనుమంద మా కాహార, మున వేల్పుల నెల్లఁ గూడి పురిహరుశరణం
బును బొందుద మాదేవుఁడు, కినికిరమునఁ దాన చేర్చుగలఁ డటఁ దానిన్.
చ. ఇటుల వచింప నిర్జరములు నీళ్లు బమ్మనుఁగూడి యంత భూ
ర్జటిఁ గనుకొ ర్కెతో రజతశైలముఁ జేరి సమస్తఘోరసం
కటహరుఁ డైనశంకరునిఁ గానకి డెందములందుఁ జెద్దవే
సట బటువై పెనంగొన విచారముతో నని రబ్జయోనితోన్ 326
క దేవా! శంభుం డెక్కడ, వావిరినున్నాఁ డనంగ వనజజుఁ డంతన్
దేవేశుఁ డా మహేశ్వరు, భావంబున నెఱుఁగ నరసి భవుఁగని పలికెన్ 327
ఉ టమునులార! యీశుఁడు నహోన్నతహాస్తిశరీరుఁడై మునిస్తోమము సన్నుతింపఁ గడుతోషముతో సరసీతటస్థమౌ
భూమిని నున్నవాఁ డనఁగఁ బూర్ణపుభక్తిని ధాతఁగూడి వా
రామహిశాత్తు జూడ మతులందుఁ దలంచుచుఁ బోయి భక్తితోన్ 328
ఆ స్వయముగా భవుండు భాసిల్లు పుణ్యధా, సారతటముఁ జేరి సకలమైన
వాసములను వెదకి భర్గునిఁ గనలేక, భూరిచింతతోడఁ బొగిలి పిదప 329

— బ్రహ్మాదినుతులు శివుని వెదకుట. —

క పరమేష్ఠిఁ గలిసి యంతటఁ, బరమేశ్వరు నరసి యరసి భాస్వత్కుండిన్
గరమున దాల్చి ముదంబునఁ, బరగెడి శివఁ జూచి ప్రీతిపరివృతు లగుచున్.
చ పరిపరి మ్రొక్కి యోజనని భావజగర్వతమఃపతంగుఁడుగా
సురపతియుఁ సదాసముఁడు సుందరవేషుఁడు దేవదేవుఁడౌ
హరుఁ డెట మాకుఁ గన్పడును హర్షముతో వచియింపు మావిభుఁ
వివిధ నతట నెవ్వరికి వేసటఁ జెందితి మంచు బల్కినన్ 331
ఉ అంతఁ గృపాసమన్వితయు నై పరమేశ్వరి వారిఁ గాంచి శ్రీ
కంతువిరోధి నిత్తఱినిఁ గన్గొనఁజాలుదు రీస్థలంబునన్
జింతిల నేల మీరమృతసేవను లై యటమీఁద శంభునిన్
బంతుఁగ నాత్మలం దెలిసి వర్తిలఁగల్గుదు రింపుపెంపునన్. 332
క. ఈ విధమునఁ బరమేశ్వరి, భావం బలరారుచుండఁ బల్కిన విని యా
దేవమునీంద్రస్తోమము, లావచనంబులను మిగుల నాలించి లగన్ 333
ఆ కూరుచుండి వేడ్క కొమరారఁ దచ్ఛుచి
సుధనుఁ ద్రావి పిదప సొంపుతోఁ సు
భాసనాత్తు లగుచు నంబికఁ బొడగాంచి
భక్తితోడ నిట్లు పలికి రపుడు. 334

క. ఓయంబ! శంభుఁడిత్తఱి, నేయెడ నున్నాఁడొ చెపుము నీయెటనుండియు నీ
తోయమున దంతిరూపున, నీయెదుటికి వచ్చునన నుమాదేవి దయన్. 335

క. సగసీమధ్యగతుండై, పరమేశునిఁ జూప దేవిపరమును లంతన్
గరిరూపమున వెలింగెడి, పురహరు గని వెఱఁగు గులకి శొంగారంగన్ 336

సీ. శక్రాదిసురులును సంయమీశ్వరులంత గమలసంభవు నగ్రగతునిఁజేసి
భక్తినిఁ బ్రస్తుతిచేసి భవానీ నిచేత నిష్టమూ లింగంబు ముజ్జగంబు
లందు నంగీతమయ్యె నిద్దానిఁ జెప్పుటయందు శక్తుం డెవ్వఁడనుచు తలఁప
నని యిట్లు బ్రహ్మాదులు లాలించి నినాగరూపంబుతో నున్నరుద్రుఁ డధిక

ఆ. దయ నిసుగ్గ నంతఁ దాపసులనుఁగాంచి, దారువనతలంబుఁ దరియఁ జొచ్చి
నిజకరంబువలన నిత్యలింగము లీల, బూని యధికముదము పొంగుచుండ 337

చ. వరుసనివంగితుండు నయి పచ్చి సరోవరపశ్చిమస్థలిన్
దిరముగ దాని నిల్పఁ గడుపేర్చి చెలంగుచునుండ నంత ని
ర్జరులు మునీంద్ర లాత్మగతిసత్ఫలముల్ గని పొంగిపొంగి శం
కరుని నుతింపసాగిరి సకౌతుకయుక్తులు నయ్యె నోమునీ! 338

బ్రహ్మాదిసురసమూహము హరునిఁ బొగడుట.

క. శ్రీపార్వతీమనోహర, పాపాసునుహీధ్రనిదుర! భవహర! నానా
రూపధర! జగత్పాలక, తాపత్రయదమన! భక్తతత్పర! ధీర! 339

సీ. బ్రహ్మాదిమస్తక బహుబాలలాక్షాబ్జనయన మోత్రిపురవినాశ యీశ!
హృషీకేశ! పవనేశ! హిమతథామగుణధామ సర్వమఖసుతేశ సాగరేశ
చంద్రార్ధధర భక్తజనవత్సలవి భగ్న, యోగనిరంత రయోగభోగ
పరమూర్త్మ వనజ భవరమాకారణపరబ్రహ్మతేజోధామ భద్రనామ

ఆ. వాసుకిభుజగవరభాసురవిగ్రహ, సర్వమంగళార్ధసహిత ఖడ్గ
చర్మధరపవిత్ర సర్వలోకైకర్త్ర, ప్రశస్తసత్య ధర్మనిపుణ 340

వ. నీలకంఠ, జటాధర, లోకసాక్షీ, భగవంత, సర్వజ్ఞ, క్షేత్రజ్ఞ, జ్ఞేయ, మహాజ్ఞానాంక, మహావిభూతికర, మహాక్షేత్రజ్ఞ, మహాపురుష, సదాశివదేవ, సదాశివ, పరమేశాన, దుర్విజ్ఞేయ, మహాయోగీశ్వర, త్రిసేవ్య, మహాత్మ, పరంజ్యోతిరూప, ఓంకార, వషట్కార, స్వాహాకార, స్వధాకార, సర్వగత, సర్వదర్శన, సర్వశక్త, సర్వదేవ, హవధామ, సంశోవర్త, వరాగ్నిస్తోమాత్మక, పవిత్ర, మహాపవిత్ర, మహామేఘ, మహాకాల, మహాకాముక, హిరణ్యవాహ, హిరణ్యవీర్య, హిరణ్యనాభ, హిరణ్యాగ్రకేశ, సర్వాగ్రనాకాగ్ర, జ్ఞానసాగర, హరికేశ యన, జటాధర, పినాకధర, రక్షింపు మని వేడి కతీయు నిట్లు పొగడిరి 341

దండకము శ్రీమన్మహాదేవదేవా, మహాకాశ, రూపాభివేశా, భవానీశ, సర్వేశ, వాణీశ, చంద్రాగ్నినేత్రా, లసద్భస్మగాత్రా, రమానాథమిత్రా, బుధస్తోత్రపా

త్రా, పరంధామనిష్కామసంపూర్ణకామా, నిరాకార, నిత్యోదయా, శర్వ, సర్వేశ్వరా, సంతశానంతమౌనీ, సమస్తోరుభూతాధివాసా, మనోవాస, సచ్ఛ ర్మవాసా, నిరాభాస, సత్యస్వరూపా, దురారాధ్య, సర్వజ్ఞ, సంప్రార్థ్య, సం వర్త, సంకర్షణా, హంసరూపా, మహాహంసరూపా, మహారాత్రికా, సర్వదేవా ర్చితా, ముంజికేశా, సురేశా, మహాయజ్ఞసంస్తుత్య, భద్రాత్మకా, శూలహస్తా, దురంతోరుసంసారదూరా, వహ్నివీర, కైలాససంచార, భక్తార్తిహారా, మహా ధీర, సాకార, ఘోరారిసంహార, మౌనీంద్రహృత్పద్మసంచార, నిత్యేశ్వరా, యాజికా, సర్వయజ్ఞేశ్వరా, యజ్ఞకర్త్రా, త్రినేత్రా, స్వయంభూస్వరూపేశ, యుష్మత్పరిభావం బచింత్యం బజం బప్రఖండం బవాచ్యం బభేద్యంబు నై యుం డు, నీలోకజాలంబులకు ధాతృరూపంబుతో సృష్టిఁ గాంచి విష్ణుస్వరూపంబు నొ వృద్ధినొందించి కాలాగ్నిరుద్రోరురూపంబుతో నాశము జేసి కైవల్యా రూపాభిరాముండ వౌ నిన్నుఁ బ్రార్థింపఁగా శక్తులఁ గాము నాగేంద్రభూ షా, నదాభ్వస్తదోషా, సుధాతుల్యభాషా! నమస్తే నమస్తే నమః. 342

తే ఇట్లు బ్రహ్మాదిదేవముఖీంద్రులెల్ల
భక్తితో వేఁడ భవ్యుఁడంతఁ బరమతుష్టి
మాస్థిరూపంబు విడిచి సాంబాపరలింగ
సన్నిధానంబుఁ గావించి సరవి నపుడు. 343

హరుఁడు స్థాణులింగమగుఁడై తల్లింగతీర్థమహిమఁ బఱతుట

సీ బ్రహ్మపుత్రోగమఖీబర్హిర్ముఖులఁజూర్చి నుపహితమౌనీంద్రసామజ్ఞమునను
బలికె దీర్ఘప్రభావంబుఁ గొంగట నుండినట్టి యీవరసరస్సధికపుణ్య
దాయకం బని చెప్పఁగాకయు మతీ మన్ని వేతితమున మోక్షసంసిద్ధి నిచ్చు
నిట నెట్టివాఁడైన నీలింగసర్శనమునఁ గాంచుచుండుఁగ మొనసి పరమ
ఆ పదసుఖంబు మిగులఁ బ్రతిదివసం బందు
నద్ధిదాక నుండుఁగట్టి సరసి
నక్కడఁ దెలమి నడుమ నలరార స్థాణుతీ
ర్థంబుఁ బొందు నిజము సమ్యదీప్తి 344

క ఈనుతిచేతను సతతం, బెనయు భక్తితోడ నొప్పి యింపుతలిర్పఁ
గా నన్నుఁ బొగడఁగలఁడో, వానికి సులభుండ శేంకరవల దిక మీకున్ 345

చ అని భగవంతుఁ డౌ గిరిశుఁ డాదట నిట్లని యంత వారికిఁ
గనులకుఁ గానరాక చనఁ గ్రక్కున నక్కొండ బ్రహ్మదేవుఁడున్
మునులును సర్వదేవతలు పొందుగ శర్వునిఁ బ్రస్తుతించుచున్
జనిరి నిజాలయంబులకు సంతసమొప్పుచు నుండ నోమునీ! 345

ఉ అంతట నాకలోకము జనావళిలోఁ గడు మిక్కిలంబునై
సంతత మొప్పెఁ దన్మహిమఁ జాలఁ గనుంగొని నట్టిపూరుషుల్

వంతలనెల్లఁ బోవిడిచి వాసవులోకము నొందుచుండి ర
త్యంతము దానిఁజూచి సురలందఱు తల్లడపాటునొ వెఱఁ 347

క. పరమేష్ఠి శేరణుఁ జొచ్చినఁ, గరుణఁ బద్మజుఁడు వారిఁ గనుఁగొని యోని
ర్జరులార! యేల యి చ్చటి, కరుదెంచితి రనుచుఁ బలుక నాలించి వడిఁ 348

క సుర లిట్లని పల్కిరి యో,సరసిజభవ! మర్త్యులెల్ల స్వర్గంబున నిం
డిరి వారివలన భీతిరు, నిరతము గల్గెడిని దీర్పు నేర్పున దానిఁ 349

చ ఆనవుఁడు పద్మజుం డనిరొ నయ్యమరావళికెల్ల ముఖ్యుఁడై
తనరు పురందరుం గనుచు ధాగణి పాంసువుచేతఁ దీర్ధ మొ
య్యన నమరించుఁగాఁడి హిత మారసి పూడ్చు మనంగ నిం(ద్రుఁ డే
పున ఘనపాంసువగ్నమున పూడఁగఁజేసెను దీర్థ మత్తఱిఁ 350

క దానికిఁ దోడ్పడిదివిజులు, మానితతీర్థంబు నట్టి మహి బ్రుంగంగా
నూనిన శ్రద్ధం జేయఁగ, దానిం గని వారుఁడు క్రోధపరాతుం డై 351

క కర మడ్డ మిడియొ దానిని, ధరఁ బడకుండంగ నిల్పి తత్తీర్థమునఁ బా
హారలింగము పటపృష్ఠము, నుసుశె ్కిం గాచి మూను లోహా యనఁగన్ 352

సి కాపున నత్యంత పావనం బయ్యె నాతీర్థము భవపాదతీర్థ మగుట
నందు స్నానముఁజేయ నఖలతీర్థంబులఁ గ్రుంకినయట్టు లగుఁ నిజంబు
న్యగ్రోధలింగవ ధ్యఖ్యోనిశ్రాద్ధంబుఁ జేసినఁ జితరులు చి త్తృప్తి
గాంతురు, దుర్లభకాండులఁ గూర్తురు, పాంసువర్షముఁ గాంచిపరమ మూను

ఆ లందు నవయవములనభిషిక్తములఁజేసి, కొని పవిత్రు లగుచుఁజనుల కెపుడుఁ
బొందరానిపదవిఁ బొందిరి ఁరమేష్ఠి, యవ్విధం చెతింగి యద్భుతగతి 353

వ శిలామయలింగం బాపాంసుతలంబున నిలిపి యధేచ్ఛ నరిగె 354

క హరుతేజంబున లింగం, బురుతరతేజమున వెల్గ నొగి సద్దానీ
నరులు స్పృశియించి విచ్యుత, దురితులు నై పరమపదముఁదోచ్చఁ జెందఁ

ఆ బ్రహ్మదేవ! వినుము పరువడిఁ దల్లింగ, దర్శనంబువలన ధాత్రియందు
సకలమైనభూతచయములు ముక్తినిఁ, జెందుచున్న విపుడు చెప్పనేల? 356

క. అన విని భగవంతుం డౌ, వనజజుఁ డమరులకు హితము వాటిల్లుటకై
యొనరించె నేడులింగము, లనుఁ బైపై దానియందు లాలితతేజా! 357

ఆ అంత మోక్షవాంఛ నలరు సర్వులు పాంసు సేవఁజేసి పరమసిద్ధి కలిగి
రనిలుఁ డట్టి ధూళి నాకుకుహేస్థంబుఁ, జేర్చె దానివలన తీరిన మిగుల

చ. గురుతరపాపయుక్తులయి క్రుమ్మలునట్టి జనంబులెల్ల శ్రీ
కర మగుశేంభులోకమును గాంతురు నిత్యముఁ దెల్విఁ దెల్వి లే
ని రమణికిఁ మానుష్యనకు మించినపాపము స్థాణుతీర్థమున్
బొరిఁ గనినంతమాత్రమునఁ బోవును నిక్కము మానిశేఖరా! 359

క. వినుఁ లింగదర్శనముచే, తెనువటనుఁ భక్తి నొనరఁ ఫలంబుచేతఁ
పొనరు న్యూనత్వము జనులకు, వినుమున నంశేయ మువలదు ఫలాన్యచరిత్రా! 360

ఆ సతత మట్టిదాని ఫసన్నిధినుండిన, జలములోఁ మునుంగు జనుఁడు బుద్ధి
నలయ ఫలము నొందు ఫనట్టజలంబుల, వలన నెవఁడు భక్తి ఫ యజలుచుండె 361

వ పితృతర్పణముఁ గావించునోవాఁడు ప్రతిజలంబందువువలన ననంతఫలంబు నొందు
నెవఁడేని స్థాణులింగపశ్చిమంబునఁ గృష్ణతిలలుఁ శ్రద్ధఁగలిగి శ్రాద్ధము పెట్టునో
యాపురుషుఁడు తనపెతృల మూఁడుయుగంబులదినుకి సంతోషపెట్టినవాఁ
డగు నింతియకాదు మన్వంతరలింగస్థితు లెందాఁక వెలయు నంతదనుకి నతని
పితృదేవతలు తన్నిర్మలోదకముఁ ద్రావుచుండుదు కృతయుగంబున సన్నిహిత
తీర్థము, త్రేతాయుగమందు వాయుహ్రదంబు, ద్వాపరమధ్యంబున రుద్రకర
తీర్థము పుణ్యతమంబులై యుండుఁ, గలితబహుళచతుర్థాశయందు నరుఁ డా
రుద్రతీర్థమున మునింగి పరమపదంబుఁ జెందుఁ బిప్పటమూలమున లేచి వసించి
పరమేశ్వరుని ధ్యానించినమనుజుఁడు తత్ప్రసాదమువలన నాత్మగతఫలంబుఁ
జెందు నని చెప్పి వెండియు నిట్లనియె 362

స్థాణులింగాది తీర్థాన్యలింగప్రతిష్ఠావర్ణనము.

సి భవ్యవటోత్తరపార్శ్వభాగంబున నఖలకామ్యదాయకము నగుచు
మొనయు మహాలింగమునుఁ దక్షుఁడు నిల్పె నాపటంబునకు నింద్రాది విశ్వ
కర్మకృతం బగుఘనలింగ మొప్పారు నది పిశ్చమనాంతరమై చెలంగు
దానిఁ జూచినవాఁడు ఫ తద్దయ సంసిద్ధి బొందు నక్కడ మహాపుణ్యలింగ
తే. భాసురాకారమున సరస్వతి తెనుఁగు, నాచనాన్వయుఁడని మ్రొక్కినట్టి జనుఁడు
పొందుచుండును మేధనుఫ భూమిలోన, మానికులచంద్ర సద్గుణావహితసాంద్ర! 363

ఉ. వనజజుఁ డు దానిపార్శ్వం, బున నిల్పెను వ్యాఘ్రలింగమునుఁ బూనికతో
జనుఁ కట్టలింగదర్శన, మునఁ జెందునుఁ బరమపదము ఫ మోదం బలరఁ 364

క వినుఁ మాస్థాణువటంబునుఁ, గని వలఁగొని నట్టజనుఁడు ఫ కాశ్యపి నెల్లఁ
బని గొని తిరిగినవాఁ డగు, మునినాథా! నిజము నిజము ఫ బుద్ధినిఁ దలఁపఁ.

సి సంయమీశ్వరులార! ఫ స్థాణువటోత్తరమున శుక్లతీర్థంబు ఫ పొడలుచుండుఁ
దత్పూర్వదిశయందుఁ ఫ దనరుఁ బుష్కరతీర్థ ముద్దానికిని బశ్చిమాశయందుఁ
దక్షతీర్థం బొప్పు ఫ స్థాణుతీర్థంబున కిప్పతిదిక్కున ఫ నలరు నకుల
గణతీర్థ మివి పుణ్యఫ కరనులు వీనికి నమరు స్థాణుండుండు ఫ నవ్యదీప్తి
తే నష్టమిని ద్వాదశిని నెఫ్వఁ ఫడధికభక్తి
మెనసి యీతీర్థములయందు ఫ మునిఁగి స్థాణు
దర్శనముఁ జేయునో వాఁడు ఫ స్థాణుదయనుఁ
బరమపదమును జెందును ఫ భాసురముగ. 366

క వారుపార్శ్వంబునఁ బార్వతి, పరమం బగులింగమూర్తి భాసిల్లునుఁద
ద్వరలింగదర్శనంబున, బురుషునకును మోక్షమబ్బు బుణ్యనిధానా! 367

వ స్థాణు పశ్చిమభాగమందు నకులీశ్వరుండు కలఁడామహేశునిఁ బూనికఁ బర్చిం
చినపురుషుఁడు సర్వపాపముక్తుండగుఁ, దద్దక్షిణదిశయందు రుద్రకరతీర్థముండు,
దానిలో మునింగినవాఁడు కృతసంస్తోత్రుఁడగుఁ దానికుత్తరదిశయందు
మహత్తరుఁడగు రావణాసురుని చేఁ బ్రతిష్ఠింపఁబడినదియు గోకర్ణాఖ్యకలిగిన ము
వలింగము వెలయు నక్కడ నాపాశుపశుక్లచతుర్దశియందు సోపవాసుఁడై స
జ్జుఁడు స్నాతుఁడై సకలకలుషవాహంబగు, నక్కడనె మేఘనాదుఁడు సిద్ధిదలిం
గముఁ బ్రతిష్ఠచేసె నట్టిలింగముఁ బ్రయత్నమునఁ బూజించినమానవుఁడు సిరిఁ
జెందు దానికిఁ బడమరదెసయందుఁ గుంభకర్ణునిచే స్థాపింపఁబడిన వ్యక్తలింగ
మొప్పారుఁ, దల్లింగమును జ్యేష్ఠశుద్ధాష్టమివాసరంబున నువవాసయుతుఁడై
యర్చించి వసించుపురుషుఁడు సకలాధ్వరఫలంబు నొందు నందియమ్ము వెలదు
సతత మాలింగములు మునిసాధ్యాగిర్యవసుమరుద్వహ్ని భాస్కరాదులచేఁ
బ్రయత్నపూర్వకంబున నర్చింపఁబడుచుండు ననిఁ బల్క వెండియు ని ట్లనియె 368

క పెఱవా రగు మతిఁ బొందఁకు, మెఱుఁగనిచి త్తములతోఁ బ్రస్థాణ్వీశ్వరునిఁ
నెఱి నిల్పి పరమపదవికి, నెఱిఁదప్పకఁ జనిరి వేడ్క నిష్పంకులు నై 369

తే. దేవదేవుఁడు శూలియు నవ్యవాసుఁ, డౌ మహేశునిసన్నిధియందు నెట్టి
లింగ ముండునో దానికి లీలఁబార్శ్వ, గతయునై లింగరూపుతోఁ గ్రాలుదుర్గ.

క. మానితగోకర్ణము గను, మానవునకుఁ బుణ్యఫలము మహిఁ జెంపారుఁ
మానుగఁ గోరియుఁ గోరక, దానుర్వి జేయుపాపతతులు నశించున్. 371

క వరదుఁడు వాపనిదూరుఁడు, కరుణాకరుఁ డైనభవుని గాంక్షను గొలువఁ
గురితములు సమసిపోవును, బరమపదంబును లభించుఁ బరమమునీంద్రా!

సీ బ్రహ్మచర్యనుతోడఁ బరఁగి కౌమారంబునం బెట్టిపుణ్యా మొప్పారునట్టి
మహితపుణ్యంబు కుమారేశ్వరునిభక్తిఁ బూజించినందునఁబొసఁగుమతియుఁ
దత్ప్రసాదంబునఁ దద్దయుఁ గోరినభవరూపసౌభాగ్యతతులు వెలయు
దానికుత్తరమందు దైత్యేశుఁడౌ విభీషణుఁ డొక్క లింగంబు సరవి నిల్పి

తే భక్తి దానినిఁ బూజించి ప్రాణమరుఁ
డజరుఁడై వెల్లు నాపాశుపనుఁడు శుక్ల
పక్షమం దష్టమిని భక్తిభవునిఁ బూజ
చేసి యమృతత్వమును జెందు శిష్టచరిత! 373

క ఆలింగమునకుఁ దూర్పున, లీల బూర్ణేశితాఖ్యలింగము వెలయుఁ
లించుమతిని మనుజుఁడు, వాలాయము దానిఁ గొలిచి వాంఛలఁ గాందున్

తే. దుష్టదానవు లైనట్టి దూషణత్రిశిరులు సద్భక్తితో నట శివుని నిల్పి

పూజచేసి మనోభీష్టములను జెంది, సంతతంబున నలరిరి ఫ్రహ్లాదులమున 375

చ. పరమునీంద్ర! చైత్రసితపక్షమునందు మనుష్యుఁ డక్కడ
వివిధనిఁ గొల్చెనేని కడుఁ వేడుక వానికి నామహత్తు లా
పురహరు లాత్మలో వెలయు ఫూర్ణఫలంబులనెల్ల నిత్యము
బొరిఁబొరి నిచ్చి కాచెదరు ఫభూరిసుఖాత్మునిఁ జేసి చెచ్చెఅక్ 376

వ స్థాణువటప్రాగ్భాగమందు హస్తిపాదేశ్వరుండు కలఁడు. నరుఁ డాశంకరుని దర్శించి జన్మాంతరకలుషహితుండగుఁ, దక్షిణాశాశయందు హాటకేశ్వరుని ప్రతిష్ఠితలింగ మొకటి కలదు అట్టిలింగమునకుఁ బూనికతో నమస్కరించిన పూరుషుఁడు పరమసిద్ధిఁ జెందు నట్టిలింగమునకు దక్షిణపార్శ్వంబందు నమ్మునివరుని నడబావి కలదు దానియందుఁ త్రైలోక్యఖ్యాతం బగులింగ ముండు నది మహత్తుఁడును గాలరూపుఁ డగురుద్రునిచేఁ బ్రతిష్ఠింపఁబడినదై సర్వపాపంబుల నశింపఁజేయునదియు శివంకరమైనదియు భుక్తిముక్తిఫలప్రదంబై రాజిల్లును. తెల్లగదర్శనంబువలన నరునికి నగ్నిష్టోమాతిరాత్రఫలంబులభించు, దానికిఁ బఱమరదెనన సిద్ధలింగము కలదు సతత మది సర్వసిద్ధిప్రదాయకి మగుసిద్ధేశ్వరలింగ మని వన్నెకెక్కుచుండుఁ దక్షిణాశాభాగమందు మార్కండేయప్రతిష్ఠితలింగము చెలఁగు, దానిదర్శనము సిద్ధిదాయకం బయియుండు నాలింగమునకుఁ బ్రాగ్దిక్కున సూర్యప్రతిష్ఠితలింగ మొప్పారునది సకలకలుషహర మగుదివ్యలింగ మని పేర్కొనంబడుఁ; చిత్రాంగదుం డనుగంధర్వుఁడు వేల్పువెల్లాటకత్తెలలో మేటి యగురంభయుఁ బరస్పరానురాగమున స్థాణుదర్శనంబుఁ గోరివచ్చి తన్మహేశ్వరునిఁ గని భక్తి నర్చించి పిదప ననోన్యానురాగులై తత్ప్రసాదమందు రెండుమహేశ్వరలింగములఁ బ్రతిష్ఠచేసిరి వానిఁ జూచిన మనుజులు సుభగులు దర్శనీయులు సత్కులంబుఁ బొందుదురని పలికి నిత్కుమారుఁడు వెండియు నిట్లని వక్కాణించె 377

క మునివర! దానికి దక్షిణ, మునఁ బురుహూతుండు నిల్పె ఫ బురహరలింగం
బును నరుఁడు తత్ప్రసాదం, బున నాత్మేప్సితము నొందుఁ ఫ బుధు లుల్లసిల్ల

శా పారాశర్యమునీశ్వరుం డట శివున్ ఫ ర్ప్రార్థించి దర్శించి వి
స్తారోదారకవిత్వము బడసె వేదవ్యాసమౌనీంద్రుఁ డిం
పారంగా భవు వేఁడి తత్కృపను సర్వజ్ఞత్వము బ్రహ్మ వి
ద్యారజ్ఞానము నొంది వేడ్క నలరెఁ ఫ త్కుమారుండు న్నతిన్ 379

తే స్థాణు పశ్చిమభక్తుఁడ ఫ దనరుచుండు, హిమవదీశ్వరలింగమఫహీనదీప్తి
బాణ్యాకరులకు నాయఁగ ఫ పూర్ణసిద్ధి, దాయకం బై చెలంగునుఁ ఫ దాపసేంద్ర!

క. వినుఁ దానికిఁ బడమరఁ గను, వినుతుం డగుకార్తవీర్యఫవిభుఁ డురుభక్తిఁ
దనరుచు నొకశివలింగం, బును నిల్పినవాఁడు నయ్యెఁ ఫ బూర్ణేచ్ఛుండై. 381

సీ. ఆద్ది సకలపాప హారమై చెలంగును
నరుఁడు దానిదర్శనమున విగత
పాపుఁ డగుచు వెలసి భాసురదీప్తితోఁ
బరమశివునిపదముఁ బడయునపుడె 382

క అనఘా! దానికి నుత్తర,మున నిల్పి సుపార్శ్వ డొక్కపురహరులింగం
బును దాని నొలిచి శ్వసనుని,తనయుఁడు సంసిద్ధినొందెఁ బత్క్రమవలనన్

సీ. మునినాథ! తల్లింగమ్ముకు దూర్పునఁ బ్రభవిష్ణుఁడౌ విష్ణుండు విపులశక్తి
దనుజభంజనుఁడు సుదర్శనుం డంగుశివుఁ జక్రాంతరంబు సగనినిల్పి
పూజించె మున్నుఁ దత్పూర్వభాగం బందు వాసవవరుణులు భవ్యతరము
లగులింగముల నెంటి నటనిల్పి రవిసర్వకామప్రదంబుఁ లై క్రాలుచుండు-

తే దత్త్వకగ్గసు లైనట్టి తాపసులు స,రస్వతీశ్వర శంకరాఖ్యలింగ
ములను నిల్పిరి వానికి భూమిలోన,సంఖ్య లేకుండు నిజముగ సంతతంబు

క. మునివర! యోఘవతీన , తనరునొ యొందాఁక ధరణిఁ దదుదీచిగ్గ
గన స్థాణునికినిఁ బశ్చిమ, మున లింగను లొక్కకోటి పొదలుచు నుండున్

క. దానికిఁ బూర్వస్థలమున, మానితు లగువాలఖల్యమౌనీశులు సు
జ్ఞానఫలసిద్ధికొఱకు భ,వానీపతిలింగకోటిఁ బరమప్రీతిన్ 386

తే సన్నిహితదివ్యవారకా సారభూమి
దాఁక నిలిపిరి స్థాణ్వీశు దక్షిణమున
యక్షగంధర్వకిన్నరు ల్భక్తిని లింగ
ముల నసంఖ్యాకముల నిల్పి రెలమి మౌనీ! 387

క పోడిమి నొప్పిన వసుచ్ఛ, మూఁడున్నరకోటిలింగములు పొందికతో
నాడఁగల వనుచు శ్వసనుం డాడె బుధేంద్రులు వినంగ నతిహర్షమునన్ 388

తే సంఖ్య లేనట్టి లింగము ల్భాస్వదేవ
భవ్యవాసాశ్రయంబు లై పరఁగుచుండుఁ
గావి దీనిని మగిలోనఁ దెలిసి స్థాణు
నాశ్రయింపంగ నౌ నరుఁ డవనిఁ బూన్కి 389

క కారణ మేమన స్థాణుని, సారానుగ్రహముతోడఁ జనుఁ డాత్మనుఁ బెం
పారుఁగలంబునుఁ జెందును,భారము లేకుండ మౌనివర! ధాత్రిపయిన్ 390

తే. గోరెక్క కలిగినమానవు లోకరెక్కలేని
పురుషు లాస్థాణుమందిరమునకుఁ జేరి
రేని నిర్ముక్తపాపులై యీశులోక
మందు భాసిల్లుచుందురు హర్షమొప్ప 391

సీ. వర్ణితమధుమాసపాండునక్షత్రతిథియందు | యోగ్యశుక్ర
చంద్రార్కయుతయోగసత్పుణ్యావాసమందు లోకేశ్వరుఁ | డైననలువ
కడుభక్తస్థాణులింగము నిల్పెము న్నటఁ బిరకాలముననుండి | సిద్ధసాధ్య
మునిపూజితంబు నై | భువి నరి యొప్పారె నాకాలమున నరు | లశేషహీను
ఆ లగుచు శ్రద్ధతోడ | నాస్థాణులింగమ్ముఁ,బూజచేసిరేని | పురహరుండు
పరమకయకు ముగులఁబోత్రులై యుండుగు, నంచితమ్ములేదు | సంశయమిశ.

క మనుజాంతకమారూఢం, దనమనమునఁ దెలిసి భక్తితత్పరుఁ డగుచున్
దనరి ప్రదక్షిణమునుఁ జేసిన వినుమాఘునిస్ఖలముఁ | బిత్తం బలరన్. 398

క నరి చతుర్దిపతినగకానన, వరిపృథ్వీపతుక్తవసుమతి నెల్లన్
దిరిగి కడుఁ బూన్కి వలఁగొను, నరుషలమును జెందు మూని | నాయకకీర్తిన్.

క పరమేశ్వరపదసేవా, పరులౌ సజ్జనులు విగతపాపులు నై దు
ర్భరసంసారసముద్రము,బొరి దాటుదు రంత్యకాలమున నుకుదీప్తిన్. 395

క. అనిన ముఁ దన్నుఁ దలంచెడి, మనుజుల సత్కారుఁగాతొ నుమాపతి ప్రోచుఁ
గనుక సముస్థజనంబులు, మనసిజహరుఁ దలచు టొప్పు | మాటికి భక్తిన్ 396

క లలితాంబరమాశివనితో, జ్వలసురవేశ్మాదులెల్లఁ | జర్చింపంగాఁ
గలలోఁ గన్నపదార్థం,బులవలె నస్థిరము లగుచుఁ | బొల్వారు ధరన్. 397

తే అగధు! సంసారనాగరమందు మునిఁగి,శోకవ్యాధి దలఁపక నిత్యంబు | సంతసమున
విష్ణుసీఁగుచు నున్నారు | వెఱ్ఱిమనుజు,లకట! వారలకిష్ట మే | మని వచింతు.

వ ఇట్లు సనత్కుమారుఁడు భాషింప నాకర్ణించి మార్కండేయుండు తరువాత
వృత్తాంతంబుఁ బలుకు మని యడుగుటయు 399

క నిరుపమమందర మంతత, కరుణాకర పరమధీర | భాసురగాత్రా
పరమసుఖాకర మురవార, నిగమాగమసత్ప్రచార | నిఖిలోద్ధారా 100

చ పురహరచాపఖండన | విభూషణ సంతతి గాత్రఖండనా
వరసురసిద్ధసాధ్యనుని | వర్యముఖోత్కర నిత్యభావనా
ధరణిసుతా మనస్సదన | దారుణరాక్షసచక్రభేదనా
నరపతిసన్నిధానభవ | నాశన భాస్కరవంశపావనా 401

మందాక్రాంతవృత్తము సరస్వతీతా సకలవినుతా | సర్వవాక్యాధిపూతా
సరస్వత్థారా సుగుణనికరా | సర్వకీర్వాణధీతా
సరస్వత్ధీనా సరసవచనా | సర్వవిశ్వప్రథానా
సరస్వచ్చారా సమధిచతురా | సర్వకార్యప్రచారా 402

గద్య. ఇది శ్రీరామచంద్రకరుణాసమాసాదితకవితాప్రాభవ, హారితసకులాన్వయ ప్రభవ, రామవజ్ఝలవంశకుముదసాగర సుధాకర కొండయసుమార బుధజనవిధేయ కొండయనామధేయప్రణీతం బగు శ్రీలింగపురాణమందుఁ బంచమ స్కంధము.

శ్రీ రస్తు

శ్రీసీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత శ్రీరామచంద్రాయ నమః.

తెలుఁగు వామనపురాణము

పంచమస్కంధము



రఘువరకులసోమా!
సోమాభిదగీశ వినుత సుందరనామా!
నామావశేషితాసుర
ధామా ధామాభిరామ దశరథతనూజా! 1

తే అవధరింపుము రామచంద్రా! సనత్కు-
మారుతోడ మృకండకుసూరుఁ డనియె
దాక్షేశ్వర స్థాణుతీర్థప్రభావ
మును విన్న గోరుచున్నాఁడఁ బూర్ణభక్తి 2

క. ధారణిపై నఖలాఘని, వారక మగుసిద్ధి నొందఁబడె నెన్వనిచే
నారమ్యపుణ్య సుస్థలి, గారవమునఁ దెలుపు నిపుకు కరుణాసింధూ! 3

సీ. ఇట్లు మార్కండేయుఁడెలమిఁ బ్రార్థించినమాన్యుఁడైనసనత్కుమారుఁడనియె
మునిచంద్ర యేతీర్థముఖ్యప్రభావంబుఁ బురుషుఁ డాకర్ణించిభూరిపాప
ముక్తుఁడై చెలఁగునో యెనసి యాస్థాణుతీర్థప్రభావం బెల్లఁ దాత్మవినుము
సర్వచరాచరసహితప్రపంచ మంతయు నారిమయము నై తనరుచుండ

ఆ. విష్ణు నాభినుండి విశ్వకరుం డిగు, బ్రహ్మ కలిగె నతనివలన నవ్య
పురుషు డా మరీచి పుట్టె నాతనికిఁ గ, శ్యపుఁడు సంభవించెఁజగము లెన్న

క ఆకశ్యపునకుఁ గల్లె వి, భాకరు డాతనికిఁ గల్లెఁ బ్రభతో మనువా
శీకరుఁ డొకతతిఁ దుమ్మిర, నాకస్మికముఁ గను మొగముఁ గందు ముసీంద్రా! 5

క చతురంత లైనపుడమికి, పతియు సుధర్మావనుండు భవహారుఁ డగుభూ
పతి యొకఁడు కలిగె దీప్తి, ప్రతనరపతి యనెడివేర ప్రోజీస్థలిపై 6

తే భయకరయుఁ గాలపుత్రియు భయసమాహ్వ
యాన్వితేయు నై చెలంగెడి యతివ వాని

నెలఁతకై యొప్పె మృత్యుసంన్నిధివలనను
విబుధులెల్లనుఁ గనుఁగొని ? వింత నొంది 7

శుకసుకుఁ డగుటేనునిచరితము

ఉ. దానికిఁ బుట్టె వేదములఁ ? బద్ధయు నింది నొనర్పువాఁడు దు
ర్జ్ఞానసుఁ డైనవేనుఁ డనుమాంవనాయకుఁ డొక్కఁ డామహీ
జానియు నా శ్రుతుండు నిజజాతుఁడు దుష్టజనాభిరాముఁ డౌ
వేనునిఁ జూచి చింత మరి ? వేఁ ప్రమునై వెలుఁగొందుచుండఁగన్ 8

క. ఘోరవనిఁ జేరి యక్కడ, దారుణతఁ మాచరించి ? భర్తృద్ధతితో
సారెకు రోదసి నెల్ల న, పారంబుగ నిండఁజేసి ? ప్రాజ్ఞులు మెచ్చన్ 9

మ. పునరావృత్తి విహీనమైనపదముఁ ? బొందె న్మహాదీప్తి గ్ర
న్ననవేనుండు సమస్తరాజ్యమునకు ? న్నాథుండు నై సర్వప
త్తనజాలంబులఁ బాడుచేసి శ్రుతినిం ? దాతస్పశుం డై మనో
జనులఁ గాతీయపెట్టె దుష్టమతితో ? శ్రుభాగమం దంతటన్ 10

చ అరదము నెక్కి భూగగనసీమం దతఁ డొక్కఁడె యొంటిపాటునం
దిరుగుచు దుష్టకార్యములఁ ? దెంపున జేయుచుఁ గ్రాలి మత్తసిం
ధురగతి విశ్వవీఁగుచును ? దూషితవర్తనయుక్తితోఁ జనో
త్కరములఁ జూచి పల్కెఁబటు ? ధైర్యము మీఱఁ గ్రమక్రమంబునన్ 11

క. అవ్యయగతి నే నుడివెద, సువ్యక్తస్థితిని వినుఁడు ? సొంపార *నయ
ష్టవ్య మదాతవ్య మహో, తవ్యము భూదేవదేవ ? తతి కెపుడు ధరన్ 12

క. నే నొకఁడ నీజగంబున, మానుగఁ బూజ్యుండ మీకు ? మతి యందఱకున్
మానితుఁడ సిద్ధకిన్నర, దానవసురసేవితుండఁ ? దథ్యం బరయన్ 13

క. నాచేఁ బాలితు లగుచున్, భూచక్రమునందు సుఖము ? బొందుదు రమినే
సూచించుపలుకు నాత్మల, వాచస్పతివాక్య మనుచు ? బావింపఁదగున్ 14

క. ఏకడ నైనఁ బ్రాపై, వీక న్వరియించుచుంట ? విబుధులలోనన్
నాకంబె నన్యదైవము, మీ కెక్కడఁ గలఁడు చూడ ? మేదినియందున్ 15

క అని యీకైవడి వేనుఁడు, జనులకు బోధింప సకల ? సంయము లాదు
ష్టునిభాషణంబు విని తమ, మనసులు చింతాబ్ధి మునిఁగి ? మల్లడి సెందన్. 16

క కనలి పరస్పరమున నా, జననాథుని చెంతఁ జేరి ? సరసోక్తుల ని
ట్లనిరి ప్రమాణము ధర్మం, బున కామ్నాయంబు కాదె ? భువనాధీశా! 17

క ఆకారణమున జన్నము, నాకేశ ప్రముఖదేవ ? నాథుల కెలమిన్
లోకముల సుప్రతిష్ఠిత, మై కడువిలసిల్లుచుండు ? నతిశోభనమై 18

---

* అయష్టవ్యము = దేవతలనేవింపరాదు. అదాతవ్యము = బీదసాదులకేదరాదు. అహో తవ్యము = యజ్ఞాదులందుదేవతోద్దేశంబున హోమములుచేయఁదగదు.

సీ అవనీశ నాకస్థు ఁ డైనసుఁదర్వులు మఖములు లే కెట్లు ఁ మహితతోష
సంయుక్తు లగుదురు ఁ నంతతగతమార్గు లై వేల్పు లఖలసఁపత్యభివృద్ధిఁ
గావింపకుందురు ఁ క్రతునిర్జరులచేఁ బసుధయెల్ల భరింపఁ బడుచు నుండు
నని యిట్లు మానీంద్రు ఁ లాడినవాక్కుల నాలించి వేనుఁ డగ్గ్యాగ్రహాత్త
లే సహితుఁ డై క్రోధకృష్టిశో ఁ కలమూని
వరులఁ గన్గొని భూసురవరుల కెప్ప
డైన నిడఁగూడ దమిరుల ఁ కిధ్వరములుఁ
జేయఁ దగదని పలుమారుఁ ఁ జెప్పుచుండె 19

ఆ. అంత సర్వమానుఁ ఁ లతికోపభరితుఁ డై, వజ్రయుక్తభూరి ఁ పరమమంత్ర
కుశలవలన వేనుఁకుంభినీశునిగత, వీవుఁ జేసి రపుడు ఁ చిత్ర మొదవ 20

ఉ పిమ్మట సర్వలోకి మతిభీతి నరాజకమై తమస్సుతోఁ
గ్రమ్మిన దయ్యె మానవులఁ ఁ గొతుకి మొప్పుగ దస్యులెల్ల వే
గమ్మున నొవ్వఁజేయఁ గని ఁ గాంక్షభయంబున వారు మానసం
ఘమ్ముల ప్రాపుఁజేరి తమఁకిష్టపురీతులఁ జెప్పి రంతటన్ 21

మ మును లావేనుని వామహస్తమును బల్మోనిక్ మన్థింపఁ జనిం
చెను వ్రాస్వాంగుడు నైనపూరుషుఁడు ప్రాస్తేరంబుఁగాఁ దత్కరం
బున వానిం గని సర్వమానివరులో ఁ మూఢాత్మ! భూభాగమం
దు నిషాదుండవె యీవు వీ వనుచు దోఁట్రో బల్కి రో తాపసా! 22

క ఆకారణమున వేనుని, డా కిల్మషమున జనించి ఁ రధిరోద్దతుఁ డై
భీకరరూపనిషాదు ల, నేకులు తత్కాలముందుఁ ఁ బుట్టిరి వైపై. 23

సీ అంత మానీశ్వరు ఁ లాన్నపుఁతీవ్రహస్తంబుఁ బలుమాఱు ఁ లదిమి త్రచ్చ
దివ్యమహీధ్రప్రతీకాశుఁడును ధనుర్బాణాంకితాయతఁబాహుఁ డతుల
చక్రధ్వజోత్కరసహితుఁ డై ఎడమయొకపురుషుండు పుట్టె నాఁభిజమువలన
వానిఁ గన్గొని వాసవప్రముఖామరు ల్పుడమి కాసుజనుని ఁ భూమిపాలుఁ
ఆ. డైన రాజుఁగాఁగ ఁ నభిషిక్తుఁజేసిన, నావిభుండు భూమి ఁ నంత ధర్మ
రతుఁడు నగుచు మిగులఁ ఁ రంజింపఁజేసెను, సకలజనులు చూచి ఁ సంతసిల్ల. 24

చ జనకవిరంజితంబు నయి ఁ చాలఁ గలంగెడి రాజ్యమెల్ల నా
జనపలిపాలితం బగుచు ఁ సంతతభూరిసుభాకరస్థితిఁ
దనరెను వెండి యాతనికి ఁ థారుణరంజనుఁ డొంటచేత రా
జనురమణీయశబ్దము రఁయంబున నిక్కులఁ బర్వె దీప్తితోఁ 25

సీ. అవైన్యపార్థివుఁ ఁ డఖలరాజ్యము నొందినట్టివాఁడై యుండి ఁ యధికభక్తి
బింబించె నీరీతి ఁ జితిని ఎజ్జనకుఁ డుధర్మ్యుఁడును సక్తఁతంతు నాళ
కరుఁడు నై వర్తించెఁగడిమి నాతని కెట్లు లాముష్మికసుభావఁహాంబు నగుచు

దనఁ దెడినిం జేయఁగదగియుండు నని మఱిఁ దలఁపోయుచుండిన నతనినిఁ దనదు
ఆ కడకు నారదుండు నికరమర్థి రాఁజూచి, హర్ష మొప్ప నతని నీ కాసనంబు
నిడి నమస్కరించి నృపుభక్తి ననె ముని, వంశదీప! వినుము పరమదయను
వ మునీంద్రా! నీవు సకలలోకశుభాశుభము నెఱిఁగినవాఁడవు, నాతండ్రి యగు
వేనుఁడు దురాచారుఁడును దేవబ్రాహ్మణద్వేషకుఁడును స్వధర్మరహితుఁడై
వెలసి పరలోకగతుండయ్యె ననవిని నారదుం డిపుఁ డాత్మజ్ఞాననేత్రమున నా
మహీపాలునిగతి నెఱిఁగి పిదప రాజేంద్రున కిట్లనెఁ; భవజ్జనకుఁ డగువేనుఁడు
ప్లేచ్ఛులనతుమఁ బుట్టి తీయకుష్ఠ కోగిములతోఁబీడింపఁబడుచున్న వాఁడయ్యె
అని యిట్లు మహోత్సుఁ డైననారదుఁ డాడి నావాక్యము నాలించి నృపలలాముఁ
డు మిగుల వగచి నాచేఁ గార్య మెట్లు చేయఁదగిన దగు నని కొంతవనుక నా
లోచించు నుండ నామహోత్సునకు లోకిమం దెనఁడు భయమువలనఁ బిత్రరథ
ణముఁ గావించునో యట్టినరుఁడు సుపుత్రుఁడుకాని తక్కినవాఁడు కాఁ డను
బుద్ధి బొడమె, నంత నారాజు నిజమనోగతభావంబు నారదునకు విన్నవించిన
నామునివర్యుఁడు హర్షించి పృథ్వీశ్వరు గాంచి రాజవర్య! నీ వాతనికళేబరము
తీర్థములయందుఁ బవిత్ర మైనదానిఁగఁ జేయుము; మహాతీర్థ మగుసన్నిహిత
సరస్సునకుఁ బొమ్మని చెప్పి నారదుం డరిగె నంత నృపాలుఁ డమ్మునినాథువచన
మును విని యాచేశమునకు నేఁగ నరసి గమనోన్ముఖుండై చని యట కుష్ఠరో
గయుతశరీరుఁ గృశించుచున్నతండ్రిం గని కన్నుల మనంబున ఘనం
బగుశోకంబు వ్యాప్తంబై మిన్నందుకొనఁ బొగులుచు నమస్కరించి ప్లే
చ్ఛులం జూచి. 27

సీ. అయ్యయో ప్లేచ్ఛులా! నా నేడు నాతండ్రి కెంతకష్టమువచ్చె? నేమి యందు
నతని నాగృహమునఁ? కెలమిఁ గైకొని పోయి గతరోగునిఁగ జేయఁగల నటంచు
దలఁపుఁడీ మీరని నీ ధరణీశుఁ డాడినఁ బ్రణతసామ్రాజ్యులై పరఁగి ప్లేచ్ఛు
లంద ఱాపురుషు దివ్యాకరుఁ గొనిపోయి యట్లే సీకుఁదెలిసినఁ దానిఁ జేయు
ఆ. మన నలండు వేడ్క నీ నంతటఁ బల్లకి
మోయఁ జాలినట్టి నీ పురుషవరుల
సొరిఁ దలిచి దివ్యసుగళోత్సుల్కము నిడి సుఖ
గతిని జనకుఁ జేర్చు నీ కడమ రాజ్య 28

క అని యిటుల దయాపరుఁడౌ, జననాథుఁడు పల్క నతని నీ సరసపువాక్యం
బును విని ప్లేచ్ఛులు వేనుని, ఘనశిబికాహాలు లగుచుఁ గిడువడితోడఁ. 29

తే. భూరిపుణ్యాకరుఁ డౌత్రిభూమి కరిగి
సరవి నట నుండునట్టిదా నీ స్థాణుతీర్థ
వర్యముఁ దాఁటి యవ్వలి నీ వసుధ కేఁగి
రట్టిరొడ వేనసుతుఁడు మీ నీథ్యాహ్వమందు 30

క. తనజనకుని నాతీర్థం, బున భక్తిం స్నుంచుటకును బుద్ధిం చలంపఁ
గని వాయుదేవుఁ డాకస, మున నుండి వచించె నిట్లు భూపతి వినఁగన్. 31

ఉ. తండ్రి! సాహసము సీ, వితతిఁ గాపింపవలదు వైసుతిరస్కృద్ధా
జాతోత్కర్షను దీనినిఁ, జేతఃప్రతిఁ గనుఁబ్రోవు శివమగు నీకున్ 32

సీ. వినవయ్య యీతఁడు విపులదారుణపాపసంహతితోడిసు జాల వెలసె
నామ్నాయనింద యత్యధికపాపం బగుదానికిఁ దుదలేదు తలఁప నట్టి
కలుషాత్ము నీతనిఁ గడఁగి ముంచినయె నీపుణ్య తీర్థంబు నిపుడె చెఱుపఁ
గలఁడు నిశ్చయమని వరువలిఁ బింప నావాక్యములను నృపాత్మజుండు

తే. విని మహాశోక మాత్మలో వెలయ జనకు
దుఃఖమునుఁ జూచి గురుతరదుఃఖహేతుఁ
డగుచుఁ నివ్వెఱపాటుతో హా యటంచుఁ
బలుక సాగెను భక్తితోఁ బటిమవాని! 33

మ. ధరపై నీతఁడు ఘోరపాపయుతుఁడై తానుండె నీకాలమం
దరయన్నాకపురస్థు లెట్లిపుడు ప్రాయశ్చిత్తముల్ సత్కృపా
కరులై నాకు వచింపఁగాఁ గలరొ నేఁ గావించెదఁ దానిసు
స్థిరచిత్తస్థితి నంచు వేఁడ విబుధుల్ ప్రీత్యంబులం బొంగుచున్ 34

వా. ఆరాజన్యునితోఁడ బల్కిరి మహీపాలా! సర్వతీర్థంబులన్
సారెఁ మున్ని వికుంఠవాసిఁ గొనుచున్ సద్భక్తియుక్తుండ వై
చేరఁ వచ్చి సమస్తపాపములు నిశ్శేషంబులౌ దాఁకఁ జ
న్నారంగా నభిషిక్తుఁ జేయు మిఁక డాఁ నత్యంతపూతుండిలన్ 35

చ. అనఘ! సరస్వతీజలములం గతిభక్తినిఁ గ్రుంకి ముక్తికిఁ
జను నితఁ డాత్మపోషణుఁ డసత్యచరిత్రుఁడు నై సురద్రోహమున్
బనిఁగొని నిందచేసి గురుపాపనివృత్తుఁడు నై ధరాస్థలిం
దనరుటచేత నెన్నటికిఁ దద్దయు నిర్మలుఁ డౌనె చూడఁగన్ 36

సీ. నరపాల! యాకారణంబున నీవు డితని నుద్దేశించి పృథులభక్తి
మొనసితీర్థములందు మునిగి యాజలములచే వీని నభిషిక్తుఁ జేయు మవలఁ
గతకల్మషుండు కాఁగలఁ డని భాషింప నాలించి యతనికిఁ నాశ్రమంబుఁ
నిర్మించి నృపుఁ డంతఁ నిజపితృలోకు నై తీర్థయాత్రకుఁ జని దినదినంబుఁ

తే. తీర్థములఁ గ్రుంకి యాతీర్థదివ్యపుణ్య, వారితో నాత్మజనకు నావారఁగాఁగ
స్నాతునిగఁ జేసె నత్యంతకౌతుకమున, తాపసామలకులచంద్ర! ధర్మసాంద్ర!.

ఋష్యశృంగ కథ.

ఆ. అట్టితరుణమందు నచ్చోటి కొకకొన, కంబు వచ్చె దానికథను వినుము
పూర్వమందు స్థాణుపుణ్యమతంబున, నద్ది ధర్మకర్త యగుచు నుండు. 38

క. అనిశము పరిగ్రహంబై, తనరెడివిత్తంబు దేవతాధనసంతో
హంబును దమిరతి యొనర్చెడి, జనుఁ డై విలసిల్లి మతిగయు జగములకెల్లన్. 39

క సరసప్రియుఁ డై నిర్జర, వరకార్యరతిఁ జెలంగువాఁడును నై సు
స్థిరబుద్ధితోఁ జనఁ దఁడిట, బొరిఁబొరి వర్తించుచుండెఁ బుణ్యనిధానా! 40

తే ధర్మమార్గస్థితుండు నై తనరి పెద్ద, కాల మీమాడ్కి నాతండు క్రాలుచుండ
నతని కాయెడి దేవతాపహర, ణిసమా చిత్త మొప్పారెఁగడిమి మానిఁ!.

ఉ. అంతనె వాఁ డధర్మమున నెట్టి ధరాస్థలిఁ గూలి శ్యామలా
కాంతుని చెంగట న్నిలువఁ గౌర్యముతోడ నతండు కోప మ
త్యంతరయంబునఁ బెకుగ నాతనిఁ గన్గొని యోదురాత్మ! నీ
వింతటఁ గుక్కవై పుటిగి పృథ్వి జనింపు మటంచుఁ బల్కినన్ 42

సీ. సంయమిశ్రేష్ఠ! వాఁడు నీ సౌగంధికారణ్యమున సారమేయమై పుడమిఁబుట్టి
పెద్దకాలం బటఁ బ్రీతితో విహరించి తద్దయు శోకయుతాధములవలన
నంతఁ బరిత్యక్తఁ డయి పరిభూతితో వెలయుచు నాకుక్క విపులశోక
మునఁ బొగలుచు దైన్యతాపుణ్యవనంబును విడిచి వేగంబున విమలపుణ్య

ఆ సన్నిహత్యనామసరసికిఁ జని నంత, మాత్రముననె స్థాణుమహితవీర్య
శక్తి నధికకామసంహిత యై యసర, స్వతినిఁ గ్రుంకి విగతపాప యగుచు

క. అనఘ! భక్తుణలోభ, మ్మున నాశునకంబు మిగులఁ బొగలుచు స్థాణ్వీ
శుని దైనపుణ్యమరమున, కును జనె నాకాలమందు ఘోరపుఁ దృష్ణన్. 44

ఆ భయముతోడఁ గూడివచ్చినకుక్కను, వేనుఁ డప్పు డంటి వేగస్థాణు
భవ్యతీర్థమందు భక్తితో స్నానంబు, చేసె నట్టితటినిఁ బిత్తశుద్ధి 45

చ పలితుఁడు నయ్యె నాతఁ డతిపావనపుణ్యచపూర్వతీర్థబిం
దుతలిని సంప్లుతుండు నయి దోషనిముక్తినిఁ జెందెఁ నామహీ
పతిలనుజాతవారివరబంధురశీకరసిక్త యై విర
క్తత సువిలోకనత్వమునఁ గ్రాలినచయ్యెను కుక్కపం బటన్ 46

ఆ. వేనుఁ డవుఁడె స్థాణువిపులప్రభావంబు, తోడఁ బుత్రకారితుండు భవ్య
తనుఁడునై చెలంగి స్థాణునకును మ్రొక్కి, సన్నుతింపఁ దొడఁగెసత్యనియతి.

వేనుఁడు స్థాణునిఁ బొగడుట

క. ఈశ నచంద్రభూషా, ధీశా లోకేశ పార్శ్వతీరమణీశా!
కేశవనుత మహాదే, వా శంకర సత్యనికరవందన మభవా!. 48

సీ. సర్వశ్రుతివినాశ సర్వదేవాధీశ బలవైరిసంహార పరమఘోర
సర్వదైత్యామరసంఘసంపూజిత రాజరాజప్రియతరమ్యకేయ
చారుసహస్రలోచన విరూపాక్ష నేత్రత్రయ నీవు సర్వంబు నగుచు
బహుపాదబహునేత్ర బహుశీర్షముఖుఁడ వై వేదమయస్థితి వెలయుచున్న

ఆ వాఁడవద్ధి సదనావరద మహాకర్ణ, శంకుకర్ణ నాగచటులనాథ
కర్ణ కుంభకర్ణ కరకర్ణ గోకర్ణ, వందనంబునీకు వంద్యవంద్య! 49

క. శతదశపటుశీర్షంబుల, శతదశపాదాంబకముల సర్వస్థలమం
దతిదీప్తి వెలయు నీకును, సతతము మ్రొక్కెదను భక్తి సర్పాభరణా! 50

క దేవా! గాయత్రీముఖ, దేవీచక్రంబు నిన్ను దృఢతరభక్తిం
భావించి పాడుచుండును, భావంబులరాచుండఁ బ్రత్యహమందున్. 51

క హరిదశ్వాయననిరతులు, సురనాథుని పూర్ధ్వకుండు సురుచిరలీలా
గరము వసించుచు నుండెడి, వరమేమిని గాఁ దలంతు పటుభక్తినినున్. 52

ఆ భూరిరూప! నీకుఁ గూర్తియం చబ్జభూ, సర్వదేవచయము సరవి నెపుడు
గోష్పభూమియందుఁ గొనబోవ్ల గోవుల, వలె వసించుచుండు బాలి మెఱసి

సీ. భగవానుఁడా! నీదు భవ్యకాయంబున వాణీశగురుసూర్యావరుణ సోము
పద్మనాభాగ్నుల బలుకార్యకారణ నిత్కృయోన్నతహేతు సర్వవిశ్వ
సంభవలయవృద్ధి సకలతులను ద్వైతంబును సర్వభూతముల నెల్లఁ
గనుగొంటి భవశర్వ వరదోగ్రబలరూప పాపాంధకాసుర ప్రాణహరణ

తే. దేవలోకేశ త్రిజట త్రిశీర్షశూలసక్తకర పురసంహార సర్వనార
వాసుదేవ త్రినేత్ర విశ్వావ్యవంద, నంబొనర్చెద నీకు నే నాగభూష! 54

క డిండిమయుతకరయుగళా, దండాంతసుపింఛముండ దారుణ విలసో
ద్దండపరాక్రమ పటుతరు, చండాఖలజన్మహేతు సమధికఖ్యాతా! 55

క. శ్వేతోర్ధ్వకేశదంష్ట్రా, పాతకవర విక్రియశరూప్యపాటలసీలా
జాతాప్రతిరూప శివా, చేతోభవహరణ వినుతి సేసెద భక్తిన్ 56

క నిజరూపధ్వజమాలా, సుజనాకృసూర్యసూర్య సుందరమాలా
కుజనవిదూరశుభప్రద, రజనీకర చూడ ఘోరరాక్షసమథనా! 57

క నానాభిరామపటుతర, మానితగజచాజకాజ మంజులతేజో
ధాన వృషాంసగకుద్ధర, దీనావన నీకు జోత దృఢభక్తిమెయిన్ 58

క వరపర్ణాహారపుట గురు, కసుణాకర కనకవర్ణకనకాభ దయా
కర సంక్రందన సంస్తుత, నగచేవస్తుత్య వంద్యగము నీ కభవా! 59

క. సర్వస్తుతి సమ్యక్స్థిత, సర్వేశ్వర సర్వభూత సంఘశరీర
సర్వాదనహారణ మహా, సర్వశ్వోగ్రకేతు సంయుతదేవా 60

సీ. గతమాయ కృశనాశకటకటోత్థిత శివ ధామసారస్థిరధైర్యసదన
వరచండకుత్సిత వాదిత్రసంయుత నర్తనశీలవిశాలాకార
రమ్యనాట్యోపహార ప్రసక్తకమహాబలనాశపుత్రప్రథమకాల
గర్వసంక్షయరూప కాలసంహరహేమాచలజామ్యాదరయామలాబ్జ

తే. హంస దశకరనిత్యోగ్ర వారకపాల, సక్తహస్తవిభీషణ చారుచిత్య

భస్మవిప్రియబహుపిమారవారసతత, ధరయు హేశ్వర నీకు వందన మొనర్తు. 51

క. దేవా! వృషాంకహర్షణ, దేవేశ్వర పచపచాతిదీపిత భీమా
గోవాత్సల్యకటంకట, భావజ్ఞా భావదూర! వందనము తగన్. 52

క. ప్రాలేయ వ్రతధర సుర,జాల విరక్తాన్యభావసంహార మహా
శీలాజపమాలాభే, దాలఘుఖేదప్రభిన్నహార నతి నీకున్ 53

తే. ఘోరఘోరతరాఘోరఘోరరూప, శాంతతమశాంత భావశివశాలనేత్ర
యాగభాగప్రియైకమహాశరీర, నీకు నే మ్రొక్కుచున్నాడ నియతితోడ 54

తే దివ్యయమనియమాన్వితదేవ పంచ, సదనశుభాంగలుబ్ధ విస్తారభోగ
భాసురముద్రచిత్తోరుభద్రఘంట, వందనము నీకు కైలాసవాస మిగుల. 55

క. ఘంటాఘంటనిఘంటా, ఘంటామాలావిభూషకానితవేషా
పంటించక నన్నేలుము, మింటను డేడేలు నిన్ను మేలనిపొగడన్ 56

సీ హుంకార సతతే హుంహుంకారశుగణసంఘుట్టఘుట్ట విస్తారశూర
కిలకిల ప్రియపారశ్వత్తినస్మృతియ సమసమవేశ్మవృత్తశ్రేష్ఠ
సదన సద్గర్భ మాంసపుగాలకతరోరుతారకప్రవ్యాతసంహవనయాగ
యజ్ఞావాహవ్యయ యజ్ఞేశ హుంతవ్యతనతప్యనిరాశ వైత్యనాశ
తే తుండ నాయకభవతుండ తుండ్యభక్త, నాథ నానాన్నభోజనాన్నప్రదేశ
భక్తమందార నతజనపాపహార, వందనము నీకిదె సహస్రవదనభక్తి 57

క. పరమపహాస్రాభరణా, వరదసహస్రోద్యమాత్తభాస్వన్మూలా
గురువృద్ధబాల నీకొఅ, కరముడి వందన మొనర్తు నతులితభక్తిన్ 58

సీ. బాలానుచరగోత్ర బాలలీలావిలాసక్షోభణాధిక సత్యపాల
గంగాలులితకేశ కమనీయతరముండివాలస్థవిరబాలవారపాల
మట్కాస్థసంతుష్టసమధికత్రిక్రియానిరతనగ్న ప్రాణ నిపుణబాణ
బంధురాస్ఫోటన బహుధర్మకామార్థమోక్షకాధ్యాపకామురహారాప్త
తే సాంఖ్యయోగముఖామలసాంఖ్యముఖ్య, సాంఖ్యరూపాభిరామసుచారుసీమ
సకలపాతకహరనామసత్పథికామ, వామదేవ మహాదేవ వందనంబు 59

వ సర్వజ్ఞ, స్థవిరధరధర్త్ర, చక్షుస్ప్రధరధ, నీలోస్తరీయ, మాలిచికుర, త్ర్యంబ
కాంబికానాయక, వ్యక్తావ్యక్త, పరబ్రహ్మస్వరూప, తర్కాతర్క్య, తుష్టాతుష్ట
విచార, సర్వపాపవినాశ, కల్పసంధ్యావిలోకన, మహాసత్వ, మహాహస్త, మహా
బల, మహాభ్రధర, ప్రఖ్య, మహాకాల, మహాప్రభ, మేఘావర్త, చంద్రార్కేశ
నీకొఅకు నమస్కార మని వెండియు నిట్లని స్తుతించె 70

క అన్నము నీవభవాయా, యున్నము భక్షించువాడ వైయుండువు ప
క్వాన్నావనదహనా నీ, కున్నతమతి మ్రొక్కువాడ నుజ్వలభక్తిన్. 71

సీ భూమిని భేదించి / పుట్టులతాదులు మావితోఁ గలిగెడిమానవాదు
లండతోడ్భవములై / యలరు పక్ష్యాదులస్వేదోద్భవంబులై / చెలఁగు సూక్ష్మ
జీవు లీ వైయుండి / చెన్నారుచుందువు / సర్వచరాచరసహిత మైన
విశ్వంబుఁ బుట్టించి / వేడ్కతోఁ బాలించి విలయంబుఁ గావించువిభుఁడ వీవ

తే బ్రహ్మవేత్తలు నినుఁ బరబ్రహ్మ మనుచుఁ
గడిమి భాషింత్రు చిత్తంబులోఁ బెంపు బయల
వెలుఁగు విలసిల్లుచుండు నావెల్లు నీవు
వెలుఁగులకు వెల్లు నీవు నై / వెలయు భవవ! 72

చ పరమబుధేంద్రులెల్లనిను / బాదపఘట్టనహంమూర్ధగా
గరము వచింత్రు యాజకులు / గణ్యులు సజ్జనుఁగాను నిన్ను సు
స్థిరగతి నెంచి పల్కుదురు / శ్రేష్ఠతరోపనిషచ్ఛ్రుతీడ్యభా
సురనుతులన్ బరింపఁబడి / శోభిలుచుందువు నీవు శంకరా! 73

తే బ్రాహ్మణులు క్షత్త్రియులు వైశ్యశూద్రజాత, జలధరాశనినిగర్జితచంచలాబ్ద
పక్షియుగమాసనక్షత్ర / పటలవిగ్రహ, హాదు లీవని పల్కుదు / రార్య లభవ!

చ. గిరిపతిపుత్రికారమణ! / నీస్మృతివంద్య! ద్రుమాళిలోపలన్
వరవటవృక్ష మీవు పటుపర్వతశృంగకులయందుఁ బర్వతే
శ్వరుడవు సర్వఘోరమృగవారములోపల వ్యాఘ్ర మీవు నీ
వరయ విలేశయావళులయం దహికాజవు కోరి చూడఁగన్ 75

తే అబ్ధులం దీవు క్షీరాబ్ధి / వగుచు నుండు
వఖలమైనట్టి యంతరిక్షమందు దివ్య
కార్తకాభిఖ్యమంత్ర మై / క్రాలుచుండు
వనయ మీవన్ని చోటులయందు భర్గ 76

క ఆయుధములలో వజ్రం, బైయుండువు వ్రతములందు / నతిశయసత్య
ప్రాయుండవు బుధగేయా, మాయామహితాప్రమేయ / మంజులకాయా 77

సీ వైరక్తమాత్మమ / వ్యవసాయప్రాగభృతిజయాజయములు / సృష్ఠులలోభ
కామమోహాక్రోధఘనద్వైష్యములు నీవ చటులగదాశరశక్తిచాప
ములు నీవ భేత్తవు / మోక్షప్రదుండవు నేతవుఁ జేత్తవు / నిఖలహార్త
వగుచు మంతివ్యుఁడ / వై చెలంగెద వీవ దశలక్షణాన్వితధర్మపర్వ

తే తార్థకాసారసరిదరణ్యాబ్ధి పక్షి, రాశి బహుకర్మగుణగణాగంభకాల
పుష్టఫలదోషధీలతాపుంజజీవ, మనుఁడ వీ వోమహేశ! యు / మాసతీశ! 78

తే ప్రణవగాయత్త్రు లాదిత్యభద్రసిద్ధ, సాధ్యగంధర్వకిన్నరచారణాది
నిర్జరులు నీవె సర్వేశ / నిత్యవీర, పండితాస్తాబ్జభాస్కరభాగ్యనిధర! 79

వ కేవా, సిత, పీత, హరిత, లోహిత, కపోత, కాల, నీల, కపిల, కద్రుకృష్ణ
వర్ణంబులును, సర్వవర్ణావర్ణంబులును, వాసవాగ్నియమనిర్ఋతివరుణపవనధనేశే
శానాదిష్టదిక్పాలురును, నష్టాభ్రనుహంసోపద్రవంబులును, శిష్యులును, యజు
స్సావశేతుదీయంబులుఁ బవిత్రాతిపవిత్రంబులును, శుచ్యాతిశయశుభంబులుఁ ద్రి
జములందుఁ దున్నికిచెట్టును, సర్వశుభగుణాధార మగుముద్గంబునుఁ, బ్రాణంబు
లును రజస్తత్వతమోగుణంబులు సకలపతిస్వంబుఁ, బ్రాణాపానవ్యానోదాన
సమానవాయువులును, నిమేషోన్మేషజృంభితేక్షితములును, లోహితాంతిర్గతదృష్టి
యును, మహావక్త్రులును, మహేశ్వరులును, శుచిరోమంబులును, హరిశ్మశ్రు
లును, భవోద్భవకేశంబులును, మానజాలంబులును, జలౌకంబులుఁ, గాలశే
కిళాకిళలుఁ, గాలాకాలదుష్కాలశివకాలఁబులును, మృత్యువును, మృత్యు
కర్తయు, నధ్వరంబులుఁ, దద్విఘ్నకరులును, సంవర్తకాంతకసంవర్తబలాహకుం
టలును నీవై రాజిల్లుచుందువు మతీయ ఘంటధరుండవు, మహాఘంటివి, సంచ
రుండవు, మాతల్లివై యుందువు, శేతానంగయమదహనులకు దండచండిత్రిదం
డకరుండవు, మహేశ్వరా! చతుర్యుగంబులు, చతుర్వేగంబులు, చతుర్హోత్రం
బులు, భవద్రూపమయంబులై రాణించు, మహేశా! నీవు చతుర్హోత్రప్రవ
ర్తకుఁడవును, జతురాశ్రమనేతవును, జాతుర్వర్ణ్యకరుండవును, నిత్యలక్ష్మీప్రి
యుండవును, గణాధ్యక్షుండవును, గణాధిపుఁడవును, శోణితమాల్యవసనధరుం
డవును గిరికుఁడవును, గౌరికిఁబ్రియుండవును, శిల్పులలో శ్రేష్ఠశిల్పి వైనవాఁడ
వును, సర్వశిల్పప్రవర్తకుఁడవును, భగనేత్రాంశకుఁడవును, శంభుఁడవును,
బూష్ణోదంతనాశకుఁడవును, స్వాహాస్వధావషట్కారనమస్కారమయుండవు
నై రాణించు నీకు వందనం బని వేరొక్కని వెండియు నిట్లని స్తుతించె 80

సీ నిరూఢతపశ్చర్యా నిరూఢవ్రతానిశా తారక కారకాధార వీర
ఖాతవై నీవు సంఖ్యాతవై పరమవిఖ్యాతవై తరణి భూధరణపరుఁడ
వగుచు మహాదీప్తి నలరారుచుందువు సహస్రాక్షవంబులు సర్వతంబు
లతులితవ్రతచర్య లభవ నీవే కద భూతాత్మభూతేశ భూతభవ్య

తే భూతకరసంతతోద్భవ పూర్ణభావ, భూర్భువస్సురాత్మ ముక్తిధామ
భవ్యదంతి ధ్రువోన్నత పరమజాత, నిన్ను వర్ణింపఁజాలను నిఖిలనాథ! 81

తే దాంత సంభవదుర్దాంత దాంత శాంత, దీప్తిశాదీప్తితోద్భవ దివ్యభావ
కర్మికారసుప్రియగాఢమాయ, మాని జనకామ సమధిక మంజుసీమ! 82

క స్థూలాణుబిందుకాంతో, జాలయుగావర్తభూరిసంవర్తమహా
శీలాబ్జావర్తగురు, కాలహర సంప్రవర్తకప్రమథేశా! 83

క. శ్రీమహితనందివక్త్రా, భీమాస్యకమ్రవదన విమలాచరణా
సోమార్ధమకుట సర్వ, స్తోమాధికరాజరాజ సురుచిరతేజా! 84

క శేకునివి హిరణ్యాగర్భుఁడ, వకళంకుఁడ వీవు ధర్మవారణధ్వంసా
సకలగణోత్కటదుర్భట, సకలేశాదండితధరణ సత్యవిహారణా! 85

క సోనర్ద సోప్రణాళా, మానిత సోనాథరాజ మంజులవాహా
దీనావన బహు పావన, గానాభిజ్ఞ ప్రశస్త కలుషాహార్తా! 86

సీ సోవింకరణక సోమార్గార్గత్రిభువనావనాదిన పూర్ణగాన
సత్తమ సుస్థిర స్థాణుగూఢసోప పటుకోపదుర్విషవంశనాశ
దురతిక్రమానిశ దురత్యయనాధిక దుస్సహ దుర్ధృష్ణ దుష్ప్రకాశ
దుర్జయ దుర్దర్శ దుగిఖపినాశనభుజ్జగామయవహ్ని సోమతృష్ణ
తే లాదు లైట్టి రోగము లభవ నీవె, తన్ని వారకుఁడవు నీవెతలంచి చూడ
నాదివేవుండ వజరుండ వమరుండ, వచ్యుతుండవు నీవు సర్వాత్మవేశ! 87

చ. అని కరము ల్నమూహాములు వర్షము సత్క్రియలన్ని నీవు నై
తనరుదు వబ్జలోచన విరక్తిపద్మవనాలయా మహా
జననుత దండమాస్థ జయ సంభృత త్యక్తింబక దుష్టదూర పా
వన వరదోగ్రదంష్ట్రమునిభావన ప్రోవుము నన్ను సత్కృపన్ 88

క మరుదధిప నీవు సర్వా, మరపతివి యు సోమవానమపితుఁడవు సుధా
వరభోజనుఁడవు దేవే, శ్వరుఁడవు గణపతివి సత్యసంధుండవజా! 89

క శీరాజ్యవిపాగ్నిపవి, స్తార మధుచ్యుతకదంబ సస్మధుపజయా
ధార మధుచ్యుతనిస్తుల, వీరా బ్రహ్మస్వరూప విశ్వాధారా! 90

ఆ సకలభువనభోక్తసర్వలోకపితామ, హా హిరణ్యవీర్యకుత్స కార్య
పురుషులందు బుణ్యపురుషుండ వీవొంటి, డవె తగు నిచూడ భవవిరహిత! 91

ఆ. పుణ్యదేవ పున్నపుంసకస్త్రీమూర్తి, ధర గిరీశ బాలతరుణజీర్ణ
దంతవృద్ధరూప తతవిశ్వధరవిశ్వ, కార శూరఘోర కలుషహారణ! 92

క లోకంబుల సృష్టించెడి, లోకేశుఁడ వీవు సాధులోకార్చిత ని
న్నాకేశాదులు ప్రణతులు, నై కిడుపూజించుచుందు రనవరతంబున్. 93

తే. తరణి చంద్రులు నీకు నేత్రములు దేవ, పార్వతీదేవి నీకు సద్భార్య యగును
నీవు వైశ్వానరుండవు నీవు ధాత, ధాత వఖిలేశ పాలింపు దయను నన్ను.

సీ పురహరవాగ్బలమూలభూతయు నగు వాణి నీవాణియై వాణిఁగాంచె
రాత్రిందివములకు రహినిమిషోన్మేషకాలంబునకు నీవు కర్త వనఘు
పరమేష్ఠి గోవింద పరమమునీంద్రులు యాథార్థ్యముఁగను నిన్నయనట్టి
శక్తి లేకుందురు జనకోటి యెద్దాని వ్యాఖ్యించి గయిందునొ యట్టిమిమ
ఆ పారమందు నీవు భాసిల్లుచు నింతి, రంబు వంతె వగుచు రక్షణంబు
చేయు చుందు వధికశివమహాసుందర, సాధుహృదయలోల సత్యశీల 95

ఆ. సంయతేంద్రియులును । సత్వస్థు లపగత, భూరినిద్రు లైనబుధులు మోఁగ
రూపి నెవని హంసరూపుఁగాఁ గందురో, భక్తి నట్టి నీకు । వందనంబు 96

చ సురుచిరరూప! నీ తనువుఁ । జూచుట కెట్టి సుసూత్మవర్ష ముల్
పొరిఁబొరిఁ జాలకుండునో వి।మోహితభావనిరూపినట్టి శ్రీ
కరవరమూర్తుల న్నిగులఁ । గావుము నన్ను నిజాత్మజాత దమి
న్నిరతము నేలు తండ్రిగతి । నీవు కృపారస ముల్లసిల్లఁగన్ 97

క నే నిపుడు రక్షణీయుఁడ, మానుగ రక్షింపు మీవు । మానస మలరం
గా నన్ను; నీకు మ్రొక్కెద, దీనావన విశ్వభవన । దేవ మహేశా! 98

కి నీయందు భూరిభక్తి, న్బాయక వర్తించు చున్న । వాఁడ న్నీ
తోయంబున భగవానుఁడ, సాయమ్మొనరించి ప్రోవు । సాధులు మెచ్చన్ 99

సీ జడలతోడను మహాచటులదండముతోడఁ బొడవు నాలుకతోడ । భూరిభయద
ష్ట్రదంష్ట్రలతోడఁ । జెజరిల్లుచు జన్మమందు గణేశుఁడ । వైనరుద్ర
కాయ నీకును నమస్కార మేశర్వునికుంతల సకాంగకుటీభాగ
గతము లై ఒలధర । ఘుననదీచతురపాంపతు లుండునో యట్టి । వారి రూపుఁ
ఆ లైన హరున కిప్ప । డభివందనము యుగాం
తంబునందు భూతతతుల మ్రింగి
నీటి నడుమనుండు । నీరళాయియు నగుఁ
వామదేవునకును । వందనంబు 100

ఉ రాతిరియందు నే విభుఁడు । రాహుముఖంబునఁ జొచ్చి చంద్రునిఁ
ఖ్యాతిగ మ్రింగునో రయివఁడు । ఖండజమిత్రు గ్రసించుచు న్మహా
భీతిదగాఢరక్షకుఁడు । విస్మృతతేజుఁడు నై వెలింగె నా
భూతగణాధినాథునకు । మ్రొక్కెద భక్తి చెలంగుచుండఁగన్. 101

క. అనుపాలితగర్భములే, వనయం బెద్దాని కభవ్యవలనను రక్షిం
దనరెనో యాస్వాహాస్వధ, లనిశము మోదంబుతోడ । నలరు న్నిగులన్ 102

ఆ దివ్యదేవతా లగుచు । దీపించి యంగుష్ఠ, మాత్రులై చెలంగు । మాన్యు లెల్ల
భూతతతులఁ బ్రోచి । పూర్ణదయ న్నాకు, నధికతోషకారు । లగుదు రెపుడు.

సీ దేవ! ఒర్ణోద్యాన । ధిష్ణ్యనదీవృక్షమూలాశ్వరథవా స్తి । ముఖ్యవాస
సాగరకాంతార । సకలచతుష్పథరథ్యాసభాచత్వరములయందు
దిక్కు లయందు వి।దిక్కులయందునుఁ బంచభూతములందు । ఖాస్కరాబ్జ
మధ్యస్థలంబందు । మతిసూర్యచంద్రదీ।ధితులందు నిరతము । తివురునట్టి
ఆ భవ్యమతులకేను । బలుమరు మ్రొక్కెద, వికలరూపసంఖ్య । వెలసి మేరఁ
దప్పినట్టి రుద్రతతికి నిత్యం బేను, వంకనం బొనర్తు । వాంఛతోడ 104

ఆ శర్వ! నీవు సుప్రసన్నుఁడ వగు మింక, యుష్మదీయభావ।యుతుఁడ నగుటఁ

జేసి భద్ర మగును గా జెలఁగు నీయందు నా, వ్యాపయమానసంబు గలదిక భక్తి.
క ఘనముగ నిట్లు వేనుం, డనిశరమతి యగుచుఁ బొగడి గాయంతట విరమిం
చెను జితసర్వేంద్రియత, న్మునివర గతవాతదీపగముం బోలి ధరన్. 106

ఈశ్వరుఁడు వేనునకు వరంబు లిచ్చుట.

సీ త్రిభువనాధీశుఁడు గా దేవదేవుఁడు వాక్యవేత్తయా భవుఁ డంత గా వేనుతోడ
నాశ్వాసకరముగై గా యత్యుత్తమం బైనవాక్యంబుఁ బలికెను వ్రతమహీశ!
చిత్రమయ్యెను నీవు గా చేసినస్తుతితోడ నీయొజ కిప్పుడు గా నేను మదిని
సధికమోదంబున గా నలరితిఁ బలుమాట లేటికి నాకడ గా నీవు భూరి
తే కాలపర్యంత ముండి మగాత్మాయజుండ
వగుచు నీ వంతటను హిరణ్యాక్షుసద్మ
మందు నంధకదైత్యుండ గా వగుచుఁ బుట్టి
విబుధవైరత్వమున విష్ణుపీఁడి పెరిగి 107

క. సర్వామరనిందాకృత, వర్యంబై ఘోర మగుచు గా వర్తించెడిదా
పూర్వాధర్మముతో నని, వార్యుండవు గాకు వంతఁ గా బటుభక్తిమెయిన్. 108

ఆ భువనమాత యగుచుఁ గా బొల్చారు పార్వతీ
సతినిఁ జూచి కామపస్పృహాండ
వగుచు నెప్పు డవని గా నడరెదవో యట్టి
తరుణమందు నేను గా దర్ప మొప్ప 109

చ అరుదుగ ఘోరశూలమున గా నబ్దము లర్బుద మాతతి న్నినున్
ధరఁబడఁ గొట్టితోయఁగలఁ గా దద్దయు దాన సమస్తభూరిదు
ష్కరకలుషంబుల న్విడిచి గా క్రన్నన నన్ని భృంగిరూపున
బరఁగి గణేశ్వరుండ వయి గా వాసి వహింతువు నీవు భూవరా! 110

క మన్నిటిపుట్టుఁడ వగుచుఁ, బన్నగ సిద్ధాదిదేవపతులెల్ల నినున్
సన్నుతి నొనర్ప సిద్ధి, న్నిన్నఁగఁ బొందెదవు బుధులు గా మే లని పలుక. 111

క. భూవర! భవదుక్తస్తుతి, భావించి పఠించునట్టి గా భవ్యుండు మహా
భావుకమును దీర్ఘాయువు, వావిరిఁ జెందంగఁ గలఁడు గా వసుధాస్థలిపై 112

క. భగవంతుఁడ నగు నే నొగి, నగణితతేజోంబులందు గా నతిభవ్యుఁడ నై
పొగడొందుదీతి నీస్తవ, మగపడు నఖలస్తవంబులం దాధ్యంబై. 113

ము. ధనవిద్యాసుఖరాజ్యకీర్తులు యశోగాధర్మార్థసంభూతులుగా
ఘనమానాత్మజపౌత్రసంతతులు వేడ్కం గోరువా రీస్తవం
బును శ్రద్ధాయుతులై వినం దగును సంభూతార్తిదుఃఖంబులగా
వనట గా జెందినదీనమానవులు సద్భక్తిగా వినంగా నగుగా 114

తే. నృపతి కార్యవిముక్తు లై నెగడువారుఁ
దస్కరేశ్వరు భయమునఁ దల్లడిల్లు
మనుజులును స్తోత్రరాజంబు భక్తితభక్తిఁ
జదివి గతభీతు లగుదురు సంతతంబు. 115

క. వేనకృత స్తవము నిని, మానవుఁ డీమేనితోడి మహిపై దీప్తిం
మానితవర్ణశ్రేష్ఠుఁడు, నై నిర్మలమానసమున నలరును జుండీ 116

వాలాయంబు పఠించుచున్ సకలదేవప్రక్రియాసక్తుఁడై
శ్రీలోలుం డగుశౌరిఁ గూర్చి తపము నిష్టాత్ముఁ డై చేసి పా
పాలిన్ వేగమె పాసి పొందె విమలం బౌవిష్ణుసాయుజ్యమున్. 594

చ. మునివర! విప్రవక్త్రమునఁ బొల్పెసలారిన వాణిసత్కృపం
బొనరి వచించినట్టిదియుఁ బుణ్యకరం బగునట్టియీ స్తవం
బును దయ నీకుఁ జెప్పితినిఁ బూర్ణపు భక్తిని దీని నేజనుం
డనితరబుద్ధితోఁ జదువు నాతనిదుఃఖము లెల్లఁ బోయెడున్. 595

క. అని యిట్లు పులస్త్యుం డన, విని భక్తి మనంబులోన వెలయుఁగ వనజా
సనపుత్రుఁ డైననారద, మునివర్యుం డతని గాంచి పూనిక వచించెన్. 596

క. మునినాథ! నీవు చెప్పిన, వినుతస్తోత్రంబు నేను వింటిని గురుభ
క్తిని నాదురితంబులు నా, శన మయ్యెను బుణ్య ముబ్బె సంతస ములఁ బెన్. 597

వ. ఇట్లశీండు పలికి తరువాతి స్తవంబులు చెప్పుమనుటయు 598

చ. మురితలకాలవిత్ర! బహు పాప దుర్జనకానన వీతిహోత్ర! ని
ర్జరమునిపాత్ర! భూసురవర పైత్ర! వలాహకతుల్యగాత్ర! శం

కరవరమిత్రా! శాంతగుణ ! గణ్యచరిత్ర! పవిత్ర! దివ్యధా
స్కరకులదీప! సారకర ! చాప! మహేశ్వర! జానకీశ్వరా!. 599

ఉ. అంగజభంగసంగ ! పర ! మాంగ ! నిశాటవిపత్ప్రరంపరో
త్తుంగ! నిరానుషంగ! బుధ ! తోషణధామరంగ! జీవరా
చంగ ! కృపాంతరంగ ! కలుషప్రకరోత్కట ఘోరమూర్తిమూ
లంగ ! ధరాత్మజాహృదయ ! రామరదీపితభృంగ ! రాఘవా !. 600

మూనిసీవృత్తము. సోమపురందరసాధ్యమునీశ్వర ! సూర్యముఖామరవంద్య! లస
ద్ధామ! మణిప్రకరాంచితకోటక ! ధామ! హిమాచలతోసమా!
భీమతరోన్నతరాహుసంచయ ! భీమపయోధరతుల్యతను
శ్యామ! నృపాలలలామ! బుధేశ్వర! ! సంతతమంగళ! రామవిభూ!. 601

గద్య. ఇది శ్రీరామకరుణాసమాసాదిత కవితాప్రాభవ వారితసకులాన్వయప్రభవ, రామవజ్జలవంశసాగరసుధాకర కొండయకుమార బుధజనవిధేయ కొండయ నామధేయప్రణీతమగు తెలుఁగువామనమహాపురాణమందుదశమస్కంధము.

శ్రీ ర స్తు.

శ్రీనీలాలక్ష్మణభారతీకళత్రుమ్నహనుమత్సమేత శ్రీరాఘవేంద్రాయ నమః.

తెలుఁగు వామనపురాణము.

ఏ కా ద శ స్క ం ధ ము



కరగుణగణమూలా!
పాకారిప్రముఖదేవవరగణపాలా!
భీకరదుర్జనకాలా!
ప్రాకటలీలావిశాల! శ్రీ వామనృపాలా! 1

క. అవధారు పులస్త్యమునీ, ప్రవరుఁడు నారదున కధిక శ్రీ బంధురపాటో
ద్భవదోషప్రశమనసం, స్తవముల రెండిటినిఁ దెల్ప శ్రీ సాగెను ప్రీతిన్. 2

శ్రీశ్వరకృతపాపప్రశమనస్తవము.

క. శ్రీరమ్యమందిరా! వి, స్తారయశోధారా! దురిత శ్రీ తలిసంహారా!
సారాచారవిచారా! నారాయణ నీకు వందనం బొనరింతున్. 3

దండకము. శ్రీమానసీ చిత్తచోరా నిరాకార భక్తాళిహృత్పద్మసంచార దేవాది దేవా జగన్నాథ దామోదరా వాసుదేవా మహాదేవ సత్యాభిరామా కృతావర్త యజ్ఞధ్వజానంత ధర్మధ్వజా ధర్మవాసా మహామూలవాసా మహానాథ కాలాధ్యనాథా మహావర్త వైకుంఠ కాలధ్వజైకాధ్య క్ష్యగా జయంతా లసత్పద్మగర్భా జలావాస శ్రీవాస శక్రంజయా సృష్టి గర్భా మహావాక్పతీశప్రియా కాలనేత్రా మహాకల్ప సర్వాత్మ సర్వేశ నిత్యేశ, నీలా మహానీల కాలాత్మ భూతాత్మ విష్ణూ వరేణ్యా వృషాంకా ధరాధార భద్రంజయా గోధ్వజా వృష్ణిమూలా బలాధ్యక్ష పద్మాక్ష వైరణ్యగర్భా గదాశంఖచక్రాన్వితా మానవాధ్యక్ష సామస్వరూపా భ్రమం సాత్మ సూత్రాత్మ వేదాత్మ కర్తాత్మ యజ్ఞేశ యజ్ఞాత్మ బ్రహ్మాభిధానా మహా నేమ, దివ్యావ్యయీకేశ శ్రీకేశవా పద్మనాభా మహాకేశ సన్మంత్రికేశా గు డాకేశ మృత్యుంజయా ద్వాదశాత్మానిరుద్ధా జగద్వీర దుష్టారిసంహార సంసారదూరా సదాచార స్వర్ణాద్రిధీరా పయోరాశిగంభీర వీరాధికేశా రమేశా నిరాశా నమస్తే నమస్తే నమః. 4

క. విజయా విష్వక్సేనా, సుజనాకర పురుషవర్య సుస్థిరవీర్యా
గజరాజవరద ధర్మ, వ్రజ రవిశశిదహనేత్ర రమ్యచరిత్రా. 6

క. సత్యవృషధ్వజసంతత, కాత్యాయన ముఖ్యమౌని గణసంస్తుత్యా
నిత్యకుశేశయచిత్రత, నిత్యజగత్పాల ధర్మ నిలయ నతియిదే. 9

క. భూరిపృథుశ్రవబాహుక, ల్పారమ్యాగార ధీర పాలా విమలా
సారార్ణవేషణా భూ, భారహరా సతతభూరి భావా! జోతల్ 7

తే. ఆదిమధ్యాంత రహిత సుఖాధినాథ, దివ్యదేవ శుచిశ్రవ దీప్తభావ
కాలకాల ధనంజయ గణ్యగణ్య, పరమశూరపురంజయ వందనంబు 8

సీ. కల్పనాముఖహరి గాఢోరుభీకర కాలపాండురచేల కాంతిజాల
వరకేళ పరమేళ పద్మజేళ జయేళ హర్షకారకభూత వంసరూప
కార్ష్ణధ్వజాధోక్షజ వామనామ భుచ్ఛేదకా సాహస్ర శీర్ష బ్రహ్మ
శీర్షసహస్రవిచిత్రసాహస్రనేత్ర ప్రభాకర కోటి తరణితుల్య
ఆ. బహుశీర్ష భూరి బలధర్మనేత్రమ, వాసునేత్ర దుష్ట హర సహస్ర
పాదకర సమస్త పాపనాశనకర, పరమశూర నీకు వందనంబు

తే. క్రతువరాహాస్రధారూప గరుడవాహ, విశ్వదేవ శివాత్మక విశ్వజనక
విశ్వరూప మహాదీప విగతకోప, పరమపూరుష! మ్రొక్కెద భక్తిమిగుల.

వ. నిర్వికారా! నిరాభాస! ప్రత్యగాత్మస్వరూపా! నీకు వందనములు 11

తే. చెలఁగి యీవిశ్వమెల్ల నీచేతఁ గల్పి
తంబు నయ్యుఁగదా వటుతరువు దాని
శాఖలును బల్లవంబులు సుకంధపత్ర
సముదయము నీవె మ్రొక్కెద సరసిజాక్ష! 12

చ. మొదలు ధరామరుల్ప్రపులు భోదెలు కొమ్మలు వైశ్యలంప్రిజాల్
పదిలము లైనపట్టులయి భాసిలుచుండు వటస్వరూప నీ
పదముల కేను మ్రొక్కెదను భారము లెల్లను బాపి నిత్యముఁ
ముదము చెలంగుచుండఁగను బ్రోవుము పాపహరా మహోత్కరా!. 13

సీ సాగ్నులై చెన్నారు సర్వవిప్రులు నీముఖంబునఁబుటుతరఁ కాండసహితు
లగునృపుల్ హస్తంబులం దుద్భవించిరి పారోక్షకులలములు వైశ్యగణము
పుట్టెను వరపదములు శూద్రులును నేత్రముల సూర్యుఁడునుమహాపుణ్యపదము
లందు భూమియుఁ బెన్నిలందు దిక్కులు నాభియం దంతరిక్షమ్ము నాత్మయందు
ఆ. నబ్దవైరి యసువులందుఁ దెమ్మెరలునుఁ, గోక్షివలన బ్రహ్మ కోపమునఁ బు
రారి శీర్షమందు సమ రపురం బుద్భవించె గాదె పరమ విశ్వరూపాని! 14

క. అనలుం డింద్రుం డానన, మున నోషధులందు రోమములు పశుపులం ది
ట్టునఁ బుట్టి నీకు విరటిరఁ, దనరిన నీకేను మ్రొక్కెఁదను బ్రోవుమా. 15

సీ. ప్రణవరూపుఁడ వీవె ! స్వాహావషట్కారవౌషట్సుధాస్వధా ! భద్రవాక్య
ములు నీస్వరూపమై ! మొనయు సర్వాకారుఁడవును నిరాకారుఁ ! డవును వీవె
భద్రహాసుఁడ వీవె ! పరదేవుఁడవు వేదమయుఁడవు బహుతీర్థమయుఁడ వీవె
యజ్ఞమయుండవు ! యజ్ఞపురుషుఁడవు యజ్ఞభాగభుజుండ ! వగుదు వట్టి
ఆ. నీకు వందనంబు ! నెఱి దశశతధార, భరుఁడ వీవు నూఱు ! ధార లొనరు
వాఁడ వైనసీకు ! వందనం బొనరింతు, బరమశూర! బ్రోవు ! కరుణమెఱయ.

వ భూర్భువస్సువస్స్వరూపుండవు, గోదామృతప్రదుండవు, బ్రహ్మధరుండవు, సర్వధ
రుండవు, బ్రహ్మణ్యుఁడవు, బరబ్రహ్మవు, శబ్దబ్రహ్మంబ వగునీకు నమస్కరిం
చెద. 17

ఉ. విద్యవు వేద్యరూపుఁడవు ! విచ్యుతసారుఁడ వీవు వందనీ
యాద్యుఁడ వజుఁడుండవు మహాత్ముఁడ వీవగు భూరి సద్గుణా
పాద్యసుబోధ్యభవ్యవహ ! పావనసర్వసుపూజ్యదేవతా
రాధ్యనిరామయా సకల ! రాజమహేశ్వర బ్రోవు మ్రొక్కెదన్ 18

సీ. బుద్ధియు హోమంబు ! పుణ్యంబు హవ్యంబు హవనయమానుండవు ! హోతవీవు
పాతవుఁ బోతవుఁ ! బూతవు హంతవు హవ్యమానుండ వీ ! వరయ నెపుడు
మా ర్తవు నీతియు ! నగ్న్యుండు విశ్వాహార్యుండు నీ వగుదువు ! రూఢిగాను
విశ్వాహాముండును ! విశ్వాహావుండును సృక్స్రువంబులు నీవె ! శిష్టచరిత
ఆ. యాజకుండ వీవె ! యజ్ఞేశ్వరుఁడ వీవె, యజ్ఞ మీవె సర్వ ! యాగఫలము
నీవె జ్ఞాన మీవె ! నిజముఁగా గోపాల, భర్మచేల! నీకు ! వందనంబు. 19

తే. యజ్ఞపాత్రారణేయుండ ! వగుదు వీవు
నీతిసుఖమోక్షములు నీవు ! నిఖల మీవు
భృతియు భోగంబు సత్యంబు ! దివ్యపదము
నీకు మ్రొక్కెద నన్నావు ! నిర్మలాత్మ!. 20

మ. యజమానుండవు నీద్యగణ్యుఁడవు భోగాగారూఢరథ్యుండ వీ
వజరాధ్యుండవు సర్వగుండ వతిహార్షత్తుండ వీ వోరువా
సుజనావాస మహేశ భద్రచరణా ! శోభాకరా శాలచ
క్రజనాధార నమస్కరింతు ననుఁ దీఱ్చుఁ బ్రోవుమా శ్రీహరి!. 21

క. ఒకటిగ మూఁటిగఁ జెక్కుఁగ, సకలంబును నిండినట్టి , చతురుండవు నీ
వకళంకుండవు జ్ఞాతవు, సుకరుండవు నీవు మిగుల ! సుజనాధారా!. 22

క. శ్లేయుండవు ధ్యాతవు ది, వ్యాయుధుఁడవు వరుఁడ వీవు ! హరిహరరూపా

పాయనభక్తితో నన్ని, తోయంబునఁ గావు ముఖుల ని మజ్జిపుపోరా. 23

క. దివ్యగుణా త్రివ్యాహవర, నిగమాంతవిచార శూర ని నిఖలాధారా
భగవాపా కపాలా భవ, విగతేశ్వర్యా నన్నుఁ బ్రోవు ని విపులకరుణాచేత. 24

క. రవిదంద్రసమా ప్రాభా, భవ గృహ్యాశాన మాని ని వర్యా భూర్యా
భుజనేళ మహాసేమా, భవహార వందన మొనర్తు ని భక్తిన్నిలున్. 25

క. విక్రమమైత్రాచరుణా, చక్రాయుధదవనభూత ని చమమూలవిభా
చక్రోర్ధ్వధరాచ్యుతని, ర్వక్రపరాక్రమ భవింతుఁ ని బాలింపు ననుస్. 26

క. ధీరుండవు శరనిధిగం, భీరుండవనేకసైన్య ని భీకరుఁడవు వి
స్తారకృపాకరుఁడవు నీ, వారయ నన్నేలుఁ గరుణ ని నలరి రమేశా! 27

వ: దేవా!, నీవు దివ్యాఁడవు, నూర్ధ్వకేశుఁడవు, నూర్ధ్వపీయ్యుండవు, మహాపాతకోప పాపహరుండవు, మహాభూతాద్యుండవు, మహాపురుషుండవు, మద్ద్వారకాపుండవుఁ, గ్రియమాణుండవు, నష్టరూపుండవుఁ, బాపరపితాఁడవుఁ, బ్రాగ్వంశకీడవాండవు, సోమయాపుఁడవు, నుద్ధారివు నై రాజిల్లుదువు మఱియు దీక్షయుఁ బురోడాశంబులు మహాజనంబులు నులూఖలారణులు నీవకావె పక్షీపాహానా! మ్రొక్కెద నక్షీణకరుణాకటాక్షపీయూషంబుల నీక్షణంబ నను రక్షింపుము 28

క. పరమేశ్వర కరుణాకర, వరసుందరమంది రా విభాకరవరచ
క్రరమేశ్వర పాపోత్కర, హర మ్రొక్కెద నన్నుఁ బ్రోవు ని ముఖలాధారా! 29

చ. మునివర చంద్రశేఖరుఁడు ని ము న్నొకదోమముచేతఁ బిక్కి బా
ధనుబడి కాశిఁ జేరి యటఁ ని దద్దయెలుంగు రమేశమంత్రమం
దనయగు దీక్ష నిల్పి పటు ని కల్మషహాం బగునట్టియీ స్తవం
బును బొనరించి శాంతిఁ గని ని పూర్ణసుఖంబున నుండె దీప్తితోన్. 30

చ. పురహరుచేతఁ జెప్పఁబడి ని పుణ్యద మై వెలుఁగొందునట్టి యీ
వరసుతి ధాత్రి నేవరుఁడు ని భక్తిఁ బఠించునో వాఁడు పాతకో
త్కరములఁ బాసి జీవగణ ని గణ్యుఁడు నై వారిలోకమందు ధా
సురతరశాంతిరూపమున ని శోభిలుచుండును సంతసంబునన్ 31

అగస్త్యకృత ద్వితీయపాపహరణస్తుతిః

క. విప్రా! యీక రెండవపా, పప్రశమనస్తవంబుఁ ని బలెఁద వినుమా
దీప్రమె యది పాపాళి, ప్రప్రథమమునందె యడఁచి ని పరమపదదమా 32

క. పారిణరూపా కూర్మా, కారా వాయశీర్షభక్ష ని గణపాల మహా
పీర త్రివిక్రమ విష్ణూ, సారేకు మ్రొక్కెదను గావు ని సంతోషమునన్. 33

క. ఈశానాచ్యుతుల వ్యాపీ, కేశకుమారులఁ గూర్చి ని క్లిష్టంచెద శ్రీ
శా శాంతా నారాయణ, పాశిముఖామరగుసేవ్య ని పద ప్రోవ్ర దయన్. 34

సీ. నవ్యజలధరశ్యాముఁడై నారసింహాన కనురూపధారియు నామరహితుఁడు
నకు నఖండుఁడు మహాప్రకటుఁడు బ్రహ్మాండాలోఁ జొచ్చి యమపాలునకు నతీతుఁ
డనువిశ్వకర్మకు నతిభక్తి మ్రొక్కెఁడు బుండరీకాక్షుఁడు భూసురేంద్ర
సంతర్పియుఁ డను నారికి వారునకు భక్తి మ్రొక్కెఁడు బ్రజాపతియు నైన
తే. బత్సకును శూలపాణికిఁ బరమచక్ర, ధరునకును వీతవసవంభుఁ దాల్చివట్టి
విష్ణునకు స్వర్ణనేత్రుఁడు నితరగోప, పతియు నగుభావజారికి వందనంబు.

తే. అర్ధనారీశ్వరుండు బాహాపరిహారి, యైనశంభునకును గది యైనహరికి
నభవునకు దివ్యగోపాలుఁ డన్నతారి, యైనశివునకు మ్రొక్కెఁడ నధికభక్తి.

క. వరదుఁడు శ్యేష్ఠుండగు, మురహరునకు దివ్యపంచముఖుఁడును గౌరి
శ్వరుఁడుఁ గులేశయుఁ డగుశం, కరునకు-వందనమొనర్తుఁగడుఁబూనికొనియెన్.

సీ. జంబుకసహితుఁడు నశాంతుఁ డైనమృకండులసయునిగూర్చి వందనమొనర్తు
బడబాముఖుఁడైనపద్మాంశునకుఁ గార్తికేయునకును శంఖనిధిని నమస్కా
రింతు స్థాణుండును నబ్రీతుఁడౌ వారునకు మలహీనుఁ డౌ వనమాలీదేవ
నకును లాంగలమునఁ బ్రకటకీర్తి గను బలరాముసకు సిరిపతికి మ్రోత
తే. వేసికన్నులవానికి నవీతహోత్రు
నకు ద్రిసౌవర్ణుఁడను ధాత్రి నైజశక్తిఁ
దాల్చు దేవేశ్వరునకు వందన మొనర్తు
నేను సద్భక్తి మదిలోనఁ బూనియుండ. 38

తే. పరుఁడును ద్రిణాచికేతుఁ డౌ బ్రహ్మమునకుఁ
జంద్రధరుఁడుఁ గపర్దియు నగలరోగ
హరుఁడు నాశంభునకు నహార్పతికిఁ జంద్ర
నకును మ్రొక్కెద నిష్టభూతసంగ నేను. 39

ము. భుజవీర్యాధికుఁ డైనరుద్రునకు రక్షోవాంఛయాశాధికా
గజచాతుండును నాశహీనుఁడు జగద్గణ్యుండు నైనట్టిస్కం
దునకు న్మ్రొక్కెద భీమహింసల బుధిన నధోధోద ధావించుచున్
గజచాశ్వేశ్వరుఁ గూర్చి వేఁదెదను భక్తశ్రేణి మేల్మేలనన్. 40

ఆ. నిర్వహంసరూపనిధిశ్వేశ్వరాభిన్న, తత్పరా ముహేళ నైక్యనాళ
రుక్మకవచమాగధరూపేశ్వరా నేన, మస్కరింతు సీకు నమితభక్తి 41

క. భుజుపోత్తమఁడుఁ జతురుద్ధి, పరిపృతుఁడు సుధేశ్వరుండుఁ బరముండు మహా
రుజుభుపరి యయి తను మూ, వరునకు వందనమొనర్తు నాశనిహరాధిన్. 42

క. స్థిరుఁడై మునకును సుశ్రీ, కరుఁ డసితగ్రీవుఁ డధికగణ్యుఁడు శ్రీశం
భరుఁడుఁ గులటేశుఁ డనఘుఁడు, వరదుండను వినుతి నేను నలుగాముపాదన్.

తే. సారనయనుండు రుచ్యుఁడు శ్చక్రహస్తుఁ
డధికకీర్తిధనుండు మహాభుజాండుఁ
గదియుఁ గీర్తిప్రియుండు నాగకన్యశంసి
తుండు నగుకృష్ణు నేభక్తితోఁ దలంతు 44

సీ. శంకుకర్ణుండును సారబలుండును భద్రాక్షుఁడౌ వీరభద్రుఁ గొలుతు
వృషభధ్వజాండు మహాహేళుఁడు గురువిశ్వసఖుఁడు చంద్రాభుఁడు సారసప్రి
యుండు నువేంద్రుఁడుగోవిందనకును మ్రొక్కెదనేనుఁబ్రకటభక్తి
దళకరీశ్వరుండు సదానవారియుఁ గుందమాలాధరుండును మామనోజ్ఞ
ఆ. ఖాస్కరుఁడయి గృత్తివాసుఁడౌ కాలాగ్ని
రుద్రునకును నేను మ్రొక్కుచున్న
వాఁడ భాగధేయ పరమేష్ఠిని గుర
భక్తి నే నొనర్తు వందనంబు. 45

క. హారిహారము సహాస్రము, పరమం బగుశోకనదము భద్రాక్షుఁడ నై
నిరతము నామదిలోపలఁ, గరము స్మరించుచును మ్రొక్కి గణుతింతుఁ దదిన్.

క. గరుఁడాగస్త్యుల విష్ణుని, గురుఁడును బ్రహ్మోక్తి మయుఁడు ఘోరాగ్నిమహా
ర్కరహరుఁ డనుకపిలేశుని, వరభక్తిఁ దలంచి మ్రొక్కువాఁడను మిగులన్.

ఆ. కరచతుష్టయుండు గరుఁడవాహనుఁ డప్ర
లయుక్తుఁడును సహస్రధార్యకిరణుఁ
డజుఁడుఁ డపోమయాత్ముఁడు నగుధర్మ
పతికి నేనొనర్తు వందనంబు. 48

సీ. సర్వభూతగణుండును శాంతుఁడు సర్వలక్షణుఁడు నిర్మలుఁడు దుష్కరమహాభు
వారుఁ డజుఁడుండు నవ్యక్తుండు భవాబ్ధిపారుఁడైన వారికిని వందనంబు
నిర్గుణుండు విశిష్టనిలయుఁ డనాకారుఁ డజుఁడు నిరంజనుఁ డజుఁడుండు
పరమకరణ్యుఁ డోపంకజాతున కేను మ్రొక్కెద నిత్యము మొనయుపూని
ఆ. నసుచుఁ గుంభజాతుఁ డాదిసీప్రశ్నసం, స్తవము నిద్ధిఘోరపకలపాప
హారము పావనంబు నగు దీనిఁ జదివిన, వినినవారిచెల్ల వెలయు ముక్తి. 49

—ఇది పరిపూర్ణ వరుణోక్తివామనము సమాప్తము.—

క. మునివర! హిరణ్యకశిపుని, తనయుఁడు తీర్థములఁ గూర్చి భక్తిని బో
యినవెనుకఁ గురుక్షేత్రం, బును గన బలిచక్రవర్తి పోయెను బూనికన్.

ఉ. అత్తటి తుక్కుండు. 51

ఆ. అట్టిపుణ్యభూమియందున్నభూదేవ, వరులనెల్లఁ బిలువఁ బనుప నంత
నాలకించి భార్గవామంత్రితులు నయి, కాకుకంబు మతులఁ గ్రాలుచుండ. 52

సీ. కురుజాంగలస్థలిఁ గొమరారువారును దర్వీజ్ఞులను దపోధనులు నైన
కర్మపాత్రేయాది ఘనముఁను లేకెంచి తక్కునితోఁ గూడి సారిది ధనము
దెసయందు మిక్కిలిఁ జేబరిల్లు శరిద్ర్పవహినిఁ బోయి వేడ్క నలరి
యానదీజలమందు నాయొడ మున్గుచుఁ బితరుల వేల్పులఁ బ్రీతులుఁగను

ఆ. జేసి రవికరవిచ్యుతిఁ జెలఁగి పుణ్య
కరయు నైనట్టి కిరణాపగకు నికావ
లికిఁ జని యాజలంబందుఁ దివురు పూన్కి
మునిఁగి పిమ్మట వా రతిమోద మొప్ప. 53

క. వావిరి భూరిపయోష్ణీ, పావనజలమందుఁ గ్రుంకి బహువిస్మయసం
భావితనిజబింబమ్ముల, నావనమధ్యమునఁ గాంచి యయ్యొడ మూనిన్. 54

ఆ. నీటనుండి లేచి నెఱి దానిఁ గన్ననఁ, గాంచి వింతతోడఁ గ్రాలునట్టి
చిత్తసరణి వారు చెన్నారి స్నాతు లై, వారి విడిచి బయట వచ్చి పిదప.

చ. చనుచు నిజేచ్ఛయో యనుచు శంకను వారు పరస్పరంబుఁగా
మనములలోనఁ జింతిలుచు మాటికి మాటికి నాడుకొంచు నా
వినుతమహాస్థలి న్వీడిచి విస్తృతభక్తినిఁ బోయి దవ్వునఁ
వనచయశోభితంబునగు ఘాసురవాసముఁ గాంచి రాయొడన్. 56

సీ. అనిశ మాయదిఘనశీతలచును ఘనదళశ్యామమై పతులశ్రమను బాపు
నదియు నై యున్నది నదరుచు మిన్నంది సుమఫలవృక్షసంశోభితంబు
నగుచు దళార్ధభాగాలిసన్నిభము లౌచుక్కల మిక్కిలి సొంపుఁజెందు
వినువీథికైవడి వెడవెడ వెలసిల్లి రత్నోత్పలంబుల రహిఁ జెలంగి

ఆ. పద్మవనమువలెను ఘాసిలునట్టిఁ దు
శిష్టభూమి వారు చెన్నుమిగుల
నంచగుములు సరసి యందుఁ బొచ్చిన మూడ్కిఁ
జేరి రధిక తుష్టిచేవఁ గులుక. 57

వ. మునీంద్రా! వినుమా భూస్థలమందు ధర్మరూపమున జగదర్చితమగు చతుర్భుజ
నపాలవర్ణముల పుణ్యాశ్రమంబు కలదు దానికిఁ దూర్పుదెస మోఁదుగు
చెట్లతో నిండినదగు ధర్మాశ్రమంబును, దక్షినంపుకడ రంభాశోకవనయుతం
బగు కామ్యాశ్రమంబును, బడమరఁ బుణ్యవనాశ్రమంబు, ఉత్తరమందు తుంబు
స్ఫటికసన్నిభంబగు మోక్షాశ్రమంబును గలవు. ఆయాశ్రమంబులఁ గృత
త్రేతాద్వాపరకలియుగాంతములయందు నొకమోక్షకామియగు మహర్షి
నిర్మించె నద్దాని నాశరహితులగు భార్గవాదులు చూచి యంత. 58

చ. పరమజలప్రపూర్ణమయి ఘాసిలు నాస్థలమందు వా రొగిఁ
స్థిరరతి నిల్చి యక్కడఁ బ్రతిష్ఠితుఁ డాద్యుఁ డఖండనాముఁడున్

వరదుఁడు విశ్వక్సేనుండు నగు । వారిజనేత్రుని బ్రహ్మచర్యదు
ర్ధరగురుదేవాగనేవలను । భక్తినిఁ గొల్చుచునుండి రోమునీ! 59
చ. కిరమిటు శుక్రయుక్తులయి । గాధపురీశుఁడు వెలంగి యామునీ
శ్వరు లాగి నాల్గురూపముల । వర్తిలు మూవరుఁ బెద్దనిమ్మతోఁ
బరఁగి భణించుచుండ నట । భాసిలు మూనులు వైర్యభీకులై
యరిగి రఖండపర్వతము । లై సకలాశలఁ గూర్చి చెచ్చెఱన్. 60
తే. ఆత్మకుట్టమరీచిపాద్యన్యవిప్ర
వర్య లారీతి యమునాప్రవాహవారి
యందుఁ గ్రుంకి భయంబుచే । నలరి దక్షి
ణాభిముఖు లై రయంబున । నరిగి పిదప. 61
క. వినుకావంతిదేశం, బునకును జని యట వెలుంగుపురుషోత్తముచెం
తను నిలిచి నిర్భయస్థితిఁ, దనరారుచు నుండి రద్ధి । థారణియందున్. 62
క వారిసుప్రభావళ క్తి, స్ఫురణను జెన్నారుచుంట । సురవిద్వేషుల్
గురుభయమున నాచోట్ల, దిరుగనివారైరి మిగుల । ధృతిచెడి మూసి! 63
తే. వాలఖిల్యాదు లైనట్టి । బ్రహ్మచారు
లంద ఱాదైర్యభీతిఁ । నవళు లగుచుఁ
బుణ్యమగు రుద్రకోటిఁ । బోయి శంక
రాశ్రితస్థితి నుండిరి । హర్ష మొప్ప 64

తరువాత్ శుక్రుండు అలి హయగ్రీవ మొనర్చుట

క. వినుఁ డిట్లరిగి రసాదులు, చనఁ గవిభార్గవుల వాణి । సవవిధిలో ని
ల్పినవాఁ డై గురుకాంతిఁ, దనరెడి బలిదైత్యనాథుఁ । దన్ముఖుఁడున్. 65
సీ సవనదీక్షితుఁ జేసె । సవిధిఁ దానంతనె యాదైత్యవిభుఁడు శ్వే । తాంబరముల
వరశుక్లమాల్యలే । పనముల ధరియించి దివ్యమృగాజినా । దీప్తపుష్టుఁ
డై రహి బర్హిప । త్రాభిరామవిచిత్రకుండు నై వెల్గుచు । ఘోరవాణి
శంకరతురమయ । ఘనబాణముఖదైత్యగణసదస్యులతోడఁ । గడఁగుచుండ
ఆ. శుక్రువనితలందుఁ । బేరుఁగన్నదియును, సాబలీశుభార్య । యైనదియు ను
ర్వీదివ్యపుత్రి । యైనవింధ్యావళి, యాగకర్మదీక్ష । నలరె నంత. 66
ఉ. భాసురశుక్లవర్ణమున । బంధురశాశ్వలతూణబాల
వాసినిఁ గాంచునట్టి దను । వాణిని భూస్థలి సంచరింప సు
ల్లాసముతోడఁ బంపెఁ గవి । శ్లాఘ్యులు మెచ్చుగ దానివెంట వి
క్రాసగతిఁ జనఁ గడిమి । రాగిరి కారణనేత్రుఁ డాయెడన్. 67
మ. అనఘా! యామఖకుండ భార్గవునిచే । యజ్ఞాశ్వ ముర్వీపతిం
బొనరఁ స్తూతునెల ల్చనఁ । గడిమి నై । పొల్వారుచున్నట్టిల

జ్జను వైశ్వానరుఁ డుండ యుగ్మగతుఁ డై సప్తాశ్వుఁ డేపార దు
ర్జనులౌ రాక్షసులెల్లఁ బాఱికులు నై రాగిల్ల నావేళలోన. 68

వామనుఁడు దురయింప బలుఁడు స్తుతింపుట.

చ. సురజనయిత్రి వ్రాస్వతసుసుందరుఁడౌ పరమేశుఁ గాంచె నా
తరుణమునందుఁ బద్మజుఁడు శాపసవర్ణముఁ గూడి వచ్చి ని
ర్జరవరుఁడు వ్యపేశ్వరుఁడు స్త్రోధరుఁడు భృగవంతుఁ డౌరమా
వరుఁ గని మౌనియుక్తుఁడయి భక్తిని నిట్లు నుతించె నారదా! 69

క. శ్రీపురుషోత్తమ! పావన, పాపహరా! సత్యరూప! పరివృతకోపా
ద్దీపిత! విశ్వాకారా!, భూపా! మ్రొక్కెదను నీకుఁ బూర్ణపుభక్తిన్. 70

ఉ. వైరిగణేంధనప్రకటపావక! పాపమహాకరీంద్రదు
ర్వారమృగేంద్ర! లోకగణభావన! సారసలోచనా! మహో
దార! సమస్తవిష్టపవిధాయక! హాటకచేల! విశ్వరూ
పా! రమణీయ! వ్రాగహర! పావన! మ్రొక్కెద నీకు భక్తితోన్. 71

క. వరద! జనార్దన! ధర్తా, కర! సర్వాకార! ఘోర కలుషవిదూరా!
పరమేశ్వర! కరుణాకర, నరసఖ! నీపొజకు వందనం బొనరింతున్ 72

సీ. నీవు రక్షకుఁడవు నీవు గోప్తవు సర్వవిశ్వాత్మకుఁడవ నీవు విశ్వనాథ!
నీవు సర్వగుఁడవు నీ వవ్యయుండవు సర్వధారివి నీవు సర్వ మీవు
నీవు భూధరుఁడవు నీవు వర్ధితుఁడవు దేవపూజ్యుఁడ వీవు దేవదేవ
వర్ధిష్ణుఁడవు నీవు వాసుదేవుఁడ వీవు పరమపావననీవు వాసవునికిఁ
ఆ. గలిగినట్టిదైన కన్నీరు పోవఁగాఁ, జేయు మీవు సత్యశీలుఁడవు వి
ఖ్యాత నీవు సంవిధాతవు హంతవు, సకలమానిపాల సాధులోల! 73

ఆ. మోగి నీవు భూరిభోగశాయివి నీవు
సర్వ మీవు విబుధబాలవినుత
వారజనార్దనా! మహాలయ! గతాలయ!
నే నమస్కరింతు నీకు భక్తి. 74

క. అనఘా! దుగినుం డీవిధి, వినుతించిన సంతసించి విశ్వేశ్వరుఁ డి
ట్లనె నుపనయనము నే నా, కును జేయుము వేడ్క నిపుడు గుణరత్ననిధీ!.

వ. ఇట్లు పురాణపురుషుఁడు పలికిన విని మహామునివర్యులును దపోధనులు సనుధార
ద్వాజభార్గవస్వత్యులు భక్తి నాసన్నేశ్వరునకు జాతకర్మాదిక్రియల జరిపించి
రయ్యెడ వామనేశునికిఁ బలభేదుఁడు దండమును బలస్యుఁడు శ్వేతవస్త్ర
యుగ్మంబు నగస్త్యుఁడు మృగాజినంబును, భారద్వాజుండు మొలనూలును బ్రహ్మ
సుతుఁడు జగుభుఁడి మోదుమసుదండమును వారుణి జపమాలను, సంగిరసుఁడు

పట్టుగోచిని వేడి వెలుఁగు గొడుగును భృగుమహర్షి పాదరక్షలును భూరిశే
జస్వి యగుబృహస్పతి కమండలువును గ్రమక్రమంబున నొసఁగి రద్యోడ. 76

ఆ. భూతభావనుండు భూతేశ్వరుఁడు భగ
వంతుఁ డాద్యుఁ డఖిల వంద్యుఁ డైన
వరదుఁ డిట్లు లట్టి వారిచే నుపనీతుఁ
డగుచు దీప్తితోడ నలరుచుండి 77

సీ. తర్వక్షుఁ డౌభరద్వాజమహాముని వలన నంగిరసుని వలన నంత
సారమహాఖ్యాన సంభృతంబును మహోదార్ధ్యస్వరంబు గాంధర్వమైన
సామవేదంబును సక్రమంబుగ నొక్కనెలలోనఁ దెలిసి మనీషి యగుచు
వేదార్ణవస్థితి వెలసి లోకాచార వృత్యర్థ మై యిట్లు విమలబుద్ధి
ఆ. విద్దెలందు మిగులఁ బెద్దవాఁ డై సర్వ, శాస్త్రనైపుణమునఁ జాల నలరి
యవ్యయుండు నత్రియాత్ముఁడు దేవుఁ డౌ, వామనేశుఁ డంతఁ బాళి మెఱసి. 78

క. భుసుఁ డైనభరద్వాజున, కనెను మహోదయముతోడ నలకా రెడిదా
వినుతకురుక్షేత్రమునకుఁ, జనునట్టి యనుజ్ఞ నిడుము సంయమిచంద్రా!. 79

చ. బలి యటఁ బూర్ణదంబయిన వాజిమఖంబును జేయసాఁగె నా
స్థలమునఁ బర్వతేజముఁ జాల వెలుంగెను జూడు మెవ్వి మ
ల్లలితతరుహోమధర్మపటలప్రవితానము లయ్యెనో కనఁ
దెలియుదు వాని వన్నెటిని దీపితచిత్తమునందుఁ దాపసా!. 80

క. నీవెట్టఱుఁగుదువని మది, భావింపకు తెలియు దైత్యపతియా బలి యా
పావనకురువిభుభూమి, న్వావిరి సీమాడ్కి నున్నవాఁడని మానీ!. 81

క అని యిట్లు వామనుం డన, విని భారద్వాజుఁ డనియె విశ్వేశ్వరి యా
జ్ఞ నిడంగాఁ గూర్చుండుము, చనెదము మఱి బలి దిలీపుజన్నముఁ జూడన్.

క. ఏయేచోటులలో భవ, దీయాకారములు కలవొ తెలియుటకొఱ కీ
లోయమునఁ గోరెక్క పొడమెను, బాయనిదయ వానినెల్లఁ బలుకుము వారీ!. 83

క. నారద! యిట్లన వారి యనె, ధీరా! యేయనిపట్ల దీప్తిగ నే వి
స్తారాకారంబులఁ జెన్నారెదఁ జెప్పెదను వాని నాలింప నగున్. 84

సీ. వసుమతీపుష్కరపాకారవనినిధిస్వర్గసుస్థపర్వతము లస్మ
దనురూపకస్థితి నలరెడునవకారములతోడ నిత్యము మొనయుచుండు
నెవ్వరు దివ్యులై యిసఁగి రెవ్వరు భరఁ బొడమిరి జలమందుఁ బుష్కరమున
నెవ్వరుఁ దిరుగుదు రెవ్వి స్థావరము లా నెవరు భాస్కరవాసవేందువరుణా
ఆ. కాలదహనలోకపగణపాలవాణీశు, లైరి యట్టివార నందఱపగ
తాంగరతిఁ దనర్చినట్టినావలన భూ, పూరణంబు లొసఁగి రనఘు!.

క. ధర సన్నిహితులు నగుసీ, పురుషులు పుణ్యులు సమస్తమునిగర్భురని
ర్ధరపూజితు లగుదురు తత్క్షణమున దర్శనము కలుగుతలఁచి వారల వెసన్. 86

క. మునిచంద్ర! మానసవ్రత, మున నాతోడిరూప ముండు నీ భువినది సంస్మ
రణకీర్తనాదివిధితో, ననిశము సర్వాభునాళి నై విలసిల్లున్. 87

క. భువనమా కార్తకరూపము, పొనరుగ గౌశికసమాఖ్యఁ బొందిన నది చెం
తను భూరిపాపచయనా, శనకరమై యుద్ధి జగతిఁ జాల వెలుంగున్. 88

సీ. అనఘు! కృష్ణానదీతీరం బలకారును వాయుతీర్థమూర్తియు నీ హస్తినాపు
రంబుండు గోవిందరమ్యరూపంబుండు వెల్లుఁ గాంచిండిఁ ద్రైవిక్రమంబు
తనరును లింగభేదంబుండు భవవిభుమూర్తి భాసిలుచుండుఁ బుణ్యమైన
శౌచ కుబ్జామ్రల సన్నాథవములుండుఁ గేదారముండును గృష్ణమూర్ధ
తే. జార్ధరూపంబు మిగులఁ జెన్నారుచుండు
వటులు నారాయణాఖ్యరూపంబు బదరి
కాశ్రమంబున వారాహమందు దీప్త
వెలయు గరుడధ్వజంబు వీవేకధుర్య!. 89

క. వినుతజయేశ్వరరూపము, భువనవనువిలసిల్లు భద్రకర్ణమున విపా
శేను గాంతిమాఘ నిత్యము, దనరారు ద్విజప్రియంబు నీ ధరణిస్థలిపై. 90

క. పరఁగు నికావతిసన్నిధిఁ, బరమంబగురూపధారభాసిలుచుండుఁ
గురుదివ్యక్షేత్రంబున, సరవికురుధ్వజము వెలయుఁ జంచల్కీర్తిన్ 91

క. కృతశౌచమున నృసింహము, తతదీప్తిఁ జెలఁగు విశ్వకారయుఁ బుణ్యో
న్నతమగుసోకర్ణంబున, సతతము రాణించుచుండ నీ సరసగుణాఢ్యా!. 92

సీ. ప్రాచీనమందుఁ గపాలంబు వాసిల్లుఁ బుండరీకము వెల్లు నీ భూరివారి
పాంసపదంబుండు నీ హంసస్వరూపంబు పరఁగు విశాఖయూపమున నతిర
మ్యోప్తుఁ బయోష్ణియం నీ దొగి యమఖండంబు తమిఁ గుమారిలయుం నీ తీర్థ సలము
మణియుతీవ్రాసుండు నీ మానితమగు శంభుమూర్తియు బ్రహ్మాణ్యముఖ్యతీర్థ
ఆ. మునఁ బ్రజాపతియును నీ బొల్వారు సుధునదిఁ
జక్రధరము వెలయు నీ త్రిదశేంద్ర
మందు తూలహస్త నీ మనుమూర్తి నిత్యము
వెల్లుచుండు మిగుల నీ వితతికాంతి. 93

వ. మునీంద్రా! చౌచథపానువండు విష్ణ్వాఖ్యవలన భృగుతుంగక్షేత్రమందు సువర్ణ
నామమున నైదుపుంబునఁ బితవాసాభిధేయమున గయాస్థానమందు గోపిత,
గదాపాణి త్రిలోక్యనాథ సోప్రచార వరదకుశేశయాధిష్ఠానములవలన నేపా
రుచుండు; నాదతీరనగమునం దర్ధనారీశ్వర ముండు నుత్తరమున గోపాలము

రాజిల్లు. మహేంద్రగిరిమీఁద సోమపీథి వెలుగొందు. సహ్యపర్వతమున శైలం
కము బారియాత్రాద్రిపయిఁ బరాశరము గోకర్ణదేశమందు దభోధనదేశ
మను విశ్వమూర్తియు మలయకుక్షియందు భాగంధియు వింధ్యపాదమందు
సదాశివంబు నవంతివిషయమున ధిష్ణ్యాకారయు నిమధయం దమరేశ్వరంబుఁ
బాంచాలమందుఁ బాంచాలికస్వరూపంబు విలసిల్లు మఱియు. 94

చ. పరమపవిత్రోదయస్థలిని వాణిముఖంబగు మూర్తినొప్ప శ్రీ
కరఫలదప్రయాగమున గణ్యపదంబున మోగళాయిమై
పరఁగెడిమూర్తి వెల్లు మధుబంధురకాననభూస్థలంబులోఁ
గరము స్వయంభునామమునఁ గ్రాలుచు నుండును మానిశేఖరా! 95

తే అల్పగంధాఖ్యతోడఁ జెన్నారుపుష్క
రస్థలంబందు నిత్యము రమణఁ గాళి
యందు భూదేవకులగణ్య మగుచు నాది
శేషవాకార మలరారుఁ గీర్తి మిగుల 96

క. దానిని యివిముక్తం బని, మానవులు సమస్తదేవమాన్యులు పెద్దల్
మానులు నిత్యశ్రద్ధా, ధానులు నై సంతతంబుఁ దలఁతురు మిగులన్ 97

క. వసనిధి బడబాముఖమను, భువనేశ్వరనామంబునోడఁ గ్రాలుచు వసుపం
పనువెల్లుఁ బర్వకిరణా, ఖ్యను నిత్యము దీప్తితోడ గణ్యంబగుచున్ 93

ఆ. ధరణిపైఁ గుమారధారబహ్వీశసం, జ్ఞను జెలంగుచుండుఁ గార్తికేయ
మనెడిదేవుతోడ నలరు బర్వాణమందు, భాసమానమగుచు భద్రమూర్తి!.

క. వినుతంబగు కురుజాంగల, మున స్థాణుత్వంబుతోడ మొనయును దీప్తి
దనరెడిమోజస్సందున, మనసిజహరు మూర్తితోడ మానుగ నలరున్. 100

సీ. కిష్కింధపురియందుఁ గొరలెడినుసుజాలు వనమాలినంచు నగ్ని బ్రస్తుతింతు
శంఖగదాచక్రసహితమై శ్రీవర్ధనిహ్నేతమును పీరభీవ్య మగుచుఁ
గువలయారూఢమై గుణగణోదారాంగ మగుచు నర్మదయందు నలరుచుండు
నమలమాహిష్మతియందు హంసాశేష త్రినయన మూర్తులఁ జెలరిల్లు

ఆ. నర్బుదంబునందు నగుల త్రిసౌవర్ణ, మగుచు సూకరాఖ్య నలరు కొండ
యందు హస్తిధరంబు ననునట్టివేరుతోఁ, జాల వెలయుచుండు సంయమిశ్రేష్ఠ!.

వ. మఱియుఁ బ్రభాసతీర్థమందుఁ ద్రిణాచికేతు, కపర్ది, శశిశేఖరమూర్తులతో
మిగుల రంజిల్లుచుండు. 102

క. ఇనశశిధ్రువసనాయస్థితి, ననిశము సుదయాద్రినలరు హాటకకూటం
బున హైరణ్యాక్షము శర, వనమున స్కంధప్రకీర్తి భాసిలుచుండున్. 103

శ. భువనమగుచున్న మహాలయ, మున రుద్రాకారమునను భోక్తృపరాధీ

వినుతోత్తరకురుభూములు, ననఘుస్థితిఁ బద్మనాభ నామకుఁడుండు మునీ! 104

ఉ. వారిరిహాటకాఖ్యఁ గడువాసినిగాంచుచు నుండుసప్తగో
దావరియందు నిర్వ్యమొగిఁ దత్పులయందురుహంసనామసం
భావిత మైమహేశ్వరత భాసిలు శోణమహాస్థలంబులోఁ
బావనభర్మసల్కవచబంధురమూర్తిఁ జెలంగు నిర్వ్యమున్. 105

క. కుండినపురమందున్నది, నుండును నాసార్వణంబు నకురతరశో భా
మండితకుసుం భిల్లీవన, మండలికాలోకమూర్తి మానుగ వెల్లున్. 106

క. పురుషోత్తమంబు మంత్రోత్కరములలో వెల్లు విప్రగణ్యప్రియమా
వరవిశ్వమూర్తికాంతిఁ, బరఁగుఁ బ్లక్షావతరణవసుధాస్థలిపై 107

క. సుమహితసూర్యారకతీ, ర్థమునఁ జతుర్బాహుమూర్తి రహిమూధవవా
సమున సుధాపితేముఁదీ, ప్తము నై సంతేము మిగుల భాసిలుచుండున్.

క. యమునాతటమున శ్రీకం, కమును గిరివ్రజమునందు నడొక్కనుచుండుఁ
విమలంబగు పశుపతిరూ, పము సుస్థిరశోభతోడఁ బరమముసింద్రా! 109

సీ. దండకావనమందుఁ దనరువనస్పతిమూర్తియు రూఢిగా భూరిదీప్తి
కాలాంజరమునందు భూనభరనీలకంధరము రాజిలుచుండుఁ దద్దశరథ
వం దుత్తమస్థితి నలరుమహామూర్తి యరలిమహాలోక్యమందుఁ బాప
హారణ మైవెలుఁగొందు వాంసయుక్తంబురుశిష్టగోకర్ణదక్షిణమునందు

తే. శర్వముందుఁ బ్రజాముఖ చారుతీర్థ
వాసమున వాసుదేవంబు ప్రజ్వరిల్లు
దగ మహాగౌరవంబు వింధ్యస్థశిఖర
మందుఁ జెన్నారుచుండు నిర్వ్యంబుదీప్తి. 110

క. అనఘూక్తా! కంధస్థల, మున మధుసూదనము కూట భూధ్రశిఖరమం
దునఁ జక్రపాణి మూర్తియు, ననిశేముఁ జెన్నారుచుండునతిదీప్తమెయిన్. 111

వ లోహదండరుండు హృషీకేశముఁ గౌశలమున మహోదయము సురాష్ట్రదేశ
మందు మహావాసమూర్తియు నవరాష్ట్రమందు యశోధనరూపము దేవికానదీ
తీరమున భూధరమూర్తియు, విదేహయందుఁ గుశప్రియము గోమతియందు
భూదితగదిస్వరూపము శంఖద్వారమందు శంఖము సైంధవాటవియందు సునే
త్రంబు, శూరపురంబున శూరంబు, నహిరణ్యతియందు రుద్రాభ్యమూర్తియుఁ,
బ్రవిష్టపమున వీరభద్రము శంకుకర్ణస్థలంబున నీలాధరూపంబు శాలవనమందు
భీమాకారము భుటితమున విశ్వామిత్రమూర్తియుఁ, గైలాసమందు వృషభ
ధ్వజము, శుక్లప్రభాభాసితలంబునై ప్రకీర్తి నలరారుచుండును. 112

ఆ. మహిలశైలమున హిరణ్మప్రభ నేపారుఁ
గామమూర్తి యొకటి కడునలభ్య

పుణ్యతీర్థమండుఁ గొల్వారుగోమిత్ర
మొందు దీప్తితోడ నొప్పుచుండు. 113

క. మునినాయక! సింహళమునఁ, బొనరు నుపేంద్రంబొకండు గౌరీహృద్యం
బునఁ గుందమాలి వెలుఁగును, వినుతించె జగములందు విస్తృతకాంతిన్.

మ. బలిసద్మంబున వేయుశీర్షములతో నవ్వల్లి కాలాగ్నిసం
కలితంబై గజచర్మవస్త్రయుతమై కన్పట్టురూపంబు భా
సిలుచుండుఁ సురలంబుఁ నం దచలమై శిష్టోరుకూర్మాఖ్యను
జ్జ్వలమై ముక్తకరంబు నై వెలయుశ్వేతద్వీపి మోక్షాపహా!. 115

వ. వితలమునఁ బుంశ్చలాసనాకృతిగను, మహాతలమండు మహావృషశీర్షాకారం
బుగను, దలమున సహస్రశీర్షభుజంబుల నేపారి ముసలాకృష్టదానవంబులచు
సహస్రాఖ్య కలదిగను రసాతలమండు రౌద్రశీర్షమగుచు వారిశంకర మయం
బైనదిగను మస్తూర్తి రాణించుచుండు వినుము 115

సీ. భూతలంబండుఁ దనరుఁ గోకనదంబు వసుధవిూదను జక్రపాణియగుచు
నలరు భువర్లోకమండు గారుడమూర్తి భావించు స్వర్లోకమందు నవ్య
యంబు విష్ణుమయంబు నా మహర్లోకంబునందు దీప్తనగ్నస్వరూపమగుచునుండు
జనవిష్టపంబున సత్యాపిలాకృతి నలరుఁ దపోలోకమందు సప్త

ఆ. యుతము వాఙ్మయంబు సౌభాగ్యంబు నఖిలంబు
నైనమూర్తి వెలయు నఘనిలోకమందు బ్రహ్మస్వరూపమై
యస్మదీయమూర్తి యలరు వినుము!. 117

క. శైవమునందు సనాతన, మై వర్తిలు వైష్ణవంబు నందాద్యంబై
కేవలపరబ్రహ్మము, నై వానిరి వెలయుచుండు నతిదీప్తిమెయిన్. 118

ఆ. అనఘ! నిర్గుణంబు నందుఁ దపోమయ
మగుచు నప్రతర్క్యమై నిరాకృ
తిని మహోన్నతముగ నీపించు నామూర్తి
సంతతంబు సర్వసంధు లెన్న 119

సీ. అతుల జంబూద్వీపమండుఁ జతుర్ముఖ మొనరుఁ గుశద్వీపమునఁ గుశేశ
యంబు ప్లక్షద్వీపమందు ఖగేశ్వరవాహనంబనువేర నలులుఁ గ్రౌంచ
మంతోగి బ్రహ్మనాభాఖ్యతోఁ దనరారు శాల్మలద్వీప విశాలధామి
గరుడధ్వజంబు నై నీలాలు సహస్రాక్ష మనుచు శాకద్వీప నమరు నంతు

ఆ. వామనస్వరూప నాసిత మైయుండు
సర్వనగములందు నలవితథ

మైనసర్వభూములందు నామూర్తులు
బహుళీమగుచు మిగులఁ బ్రజ్వరిల్లు. 120

వ. ముసీంద్రా! శాలిగ్రామమున సకలము నేనై యున్నవాఁడ నిప్పు డాడినట్టి యీపుణ్యమహాలయంబులు సనాతనములు బ్రహ్మప్రదంబులు తేజోధికాములుఁ గీర్తనీయములుఁబాపనాశనంబులు నైయుండు ఈమహాస్థానములసంకీర్తనంబువలన నాస్థలస్థదేవతల సందర్శనంబువలన మనుజులు నిర్ధూతపాపు లైధర్మార్థసిద్ధిఁ బడసి దేవత్వమున మోక్షము నొందెదరు నీకు నేవసించునట్టి పుణ్యనివాసముల నన్నింటినిఁ జెప్పితి నింక మహాపురుఁడగు బలిచక్రవర్తి చేయుయజ్ఞమునకు దేవహితార్థమై పోదము లెమ్మని యిట్లు వాసుదేవుండు భారద్వాజమునిఁ బల్కి యంతట. 121

వామనుఁడు బలిసభకుమిఁ బ్రయాణమగుట.

క. కురుజాంగలమ్మునకు శ్రీ, ధరుఁ డామునినాథుతోడఁ దనరినవాఁడై
సురుచిరగమనస్థితితో, నరిగెను సంతోషమాత్మ నలర ముసీంద్రా. 122

ఆ వాసుదేవుఁ డపుడు వచ్చుచుండఁగ నంతఁ
బుడమి తిరుగసాగ భూధ్రసంఘ
మెగురఁ జొచ్చెఁ గడలు రెల్ల క్షుబ్ధము లయ్యె
గగనవిస్తృతములు గతుల దప్పె. 123

సీ. మధువిరోధియునైన మాసతీనాథుఁడు చనుదెంచి తెలిసినఁ శాంతినేమి
చేయకుండునె మహాక్షితిపుఁ డా బలిచేత నే బ్రదగ్గస్థితి నెగడితేని
యలుకతో నేమైన నాడఁడో యని జన్నమూకులముతోఁ జాలఁజెలఁగి
మఱియుఋత్విగ్యసన్మంత్రావంతులతోడ నలరుతదాసురి యావాంతులును
ఆ. భక్ష్యకులు దిక్షకేంద్ర వారప్రదత్తంబు
లై చెలంగుచున్న వైనవాని
నపుడు గోరకున్న వచ్చి నన్నులు వారి
భయముపలన నలరి భాగసరణి. 124

వ అంత. 125

క. మునివర దారుణరూపం, బున నలరెడునానిమిత్తమును గని బలి తా
క్రునితోఁ గృతాంజలియు నై, వినయంబున మ్రొక్కి పలికెవిస్తృతఁ దగుచున్.

చ. కరువలిచేతఁ గొట్టఁబడి కంపముఁ జెందెడిరంభమాడ్కి వి
స్తరగిరివృక్షజాలమునఁ జాల వెలింగెడిభూమి యేలొకో
పరువడి సంచలించె సుర వైరులభాగము శాంతరంబులం
గరువలిమ్రుచ్చిదుఃఖమున గైకొనఁ బూనరిదేల భార్గవా! 127

తే. అబ్ధు లేలాఁ తుబ్ధంబు ల య్యె మింటఁ
బూర్వవిధమునఁ జక్కఁలు ఁ బొడలవేల
దెసలు చీఁకట్ల నేలాఁ ఁ తేజరిల్లె
నెట్టిదోసంబుతో నిట్లు ఁ లెసఁగెఁ జెపుమ. 128

క. అని యాఁకైవడి బలివిభుఁ, డనునుడి విని శుక్రుఁ డంత ఁ నాహేతుపు నా
త్మను దెలిసి పలికె దైత్యా, వినిపించెద నీకు దాని ఁ వినుమా శ్రద్ధన్. 129

సీ. వసుదేవతనయుండు ఁ వచ్చుచున్నండున సీమంత్రవాతముల ఁ నిప్ప డన్ను
లాసఁగకున్నవి రాత్రిసో త్తములకు నట్టి శ్రీహరిపాదవి ఁ క్షేపమునను
నంతమై గిరియుతా ఁ క్రాంతమా భూమియు దిక్కులు కంపించెఁ ఁ దివిరిదాని
యండున్నమకరాల ఁయంబు లుద్వృత్తవేలా త్తంబు లగుచుఁ బెం ఁపారసాగె
ఆ. దితిజాలెల్ల విగత ఁ దీప్తు లైరని యిట్లు, పలికినట్టి శుక్రు ఁ శ్రామణముల
వని యతెండు ధర్మ ఁ విపులసత్కీర్తిహా, పథ్యసహిత మైన ఁపలుకు పలికె.

ఉ. భూసురవర్య! నాసవన ఁ భూమికి శ్రీహరి వచ్చెనేని నే
వాసిని ధర్మకామముల ఁ వర్ధిలు నేదనిఁ జేయనొ మనో
ల్లాసముతోడ నీయిడను ఁ లాలితరత్నసువర్ణవస్త్రస
ద్వాసములందు దేని నిడ ఁవచ్చునొ నాకు నెఱుంగఁ బల్క నా. 131

సీ. నిజహిత మైనదై ఁ నీరజాతునకును బథ్య మై తథ్యమై ఁ భద్రదంబు
నై ప్రియ మైనట్టి ఁదను నెట్టివాక్యంబుఁ బలుకనర్హ మొ దానిఁ బరమదయను
భాషింపుమా నీవు ఁ పల్కెడుచందానఁ జేనెద వేఱుగాఁ ఁ జేయవనుచు
బలివిభుఁ డీమాడ్కి ఁ వచియింప నాగురువాక్యంబు విని యంత ఁభార్గవుండు
తే. భూతభావ్యార్థముగఁ దన ఁ బుద్ధిఁ గొంత
దాఁక మోఁచించి నుడివె నో ఁ దైత్యనాథ
వేదబాహ్యాగ్యమార్గు లా ఁ విబుధవర్యు
లెల్ల నీచే బహిష్కృతి ఁ నెసఁగి రిపుడు. 132

చ. వినుము శ్రుతిప్రమాణముగ ఁ వేల్పులు యాగవిభాగదివ్యభో
జను లటుకాన వారికిని ఁ శౌరి హితం బొనరింపఁ బూని వ
చ్చెను సవనంబుఁ గూర్చి తమిఁ ఁ జెచ్చెఱ వచ్చెడు నాముఁ బారికే
ఘని శుభకార్యవచ్చనని ఁ పల్కితి వాస్థితి నాలకింపుమా. 133

ఉ. అనలినాయతాతునకు ఁ సధ్వరభూధనరత్నవాజిస
మ్మానితవస్త్రవాహనవి ఁమానము లైనఁ దృణాగ్రమైన నే
మైన నొసంగరాదు హితఁమాత్మునుడి మూరక నీవు పల్కఁగా
నా నెవఁ డీయ శక్తుఁ డను ఁ నారయ నీకు వరంబుఁ గాంతమై. 134

క. కారణ మేమున వినుమా, వారిజదళనేత్రకుక్షి వసనిధిభూజే
వారాహూడులు నిర్వ ము, వారితమగు దీప్తితోడ భాసిలుచుంటన్ 135

ఆ. ఇట్లు తక్కుఁ డాడినట్టివాక్యము నాతఁ, డాలకించి పలికె నర్థిజనుల
కెద్దియైన నిచ్చుశీలను నీమాట, యందు నామచిత్త మలర దిపుడు. 136

సీ. వినుఁ హీనవృత్తితో నెలసి కదా యర్థి చనుదెంచు యాచింప జగతియందు
నట్టిదావృత్తి నాశ్రయచ్యుతుఁ జేటికి వరుదెంచునట్లు జగన్నార్దనుండు
విష్టపేశుండైన విష్ణుఁ జేతేర లేదని యిట్లు పల్కుదు నట్టి విబుధ
సత్తమశ్రుతము నై చాల నాయది థార్థ్రిఁ జెన్నారునే నట్లుచెప్పఁగలనె

ఆ. కాన దానిఁ బల్కు గణ్య లౌవిప్రులయందు సాధుభావ మలరు టర్థ
మనును భూతివాంఛ నడరెడువానిచే, నద్ది నిజము దృశ్యమైనకతన 137

క. వినుఁ పూర్వాభ్యాసమున, వ్యనుజాలకందఱకు మోనిమధ్యగములు వా
క్తనుచిత్తములగు కర్మము, లొనఁగూడుచునుండు మిగుల నుర్వీస్థలిపై. 138

ఆ. మున్ను మలయగిరిని నొనసెడికోశకా, రాత్మజాని ప్రవృత్తి మనుపురాణ
గాథనెల్ల నీవు కరమర్థి వినకున్న, వాఁడ వేమొ చూడ భవ్యశీల. 139

చ. పరమమునీశ! యిట్లు బలి పల్కిన భార్గవుఁ డాడె నోమహా
సుకవర! కోశకారసుతు శోభనపుణ్యపురాణగాథను
స్థిరమతిఁ జెప్పుమా వినఁగఁ జెన్నలరారెను గోర్కి నాకు నీ
తరుణమునందన న్వని యతం డన నుక్కునితోడ నిట్లుగన్. 140

కోశకారసుతుఁ డనునిశాకథ వరికము.

క. దనుజాచార్యా! యాకథ, వినిపించెద నేను భక్తి వినుమా ప్రీతి
ఘనుఁడను ముద్గలమునికిని, దనయుం డొక్కఁడు జనించెఁ దజ్ఞులు మెచ్చన్.

ఆ. అతఁడు కోశకారుఁ డనువేర థాత్రిపై, నడరుచును దపోధనాన్వితుండు
ధీరవరుఁడు జ్ఞాన దీపితమూర్తియు, నై నిరంతరంబు నతిశోభిల్లు. 142

సీ. భర్మశీలయును వాఙ్న్యాయసుతయును భవ్యభావయుఁ బతివ్రతయు నైన
ధర్మిష్ఠనామసుందరి వానికిని సతి యయ్యె నాసతియందు నామహర్షి
పతికిని బ్రకృతితో బలిసి జడాకృతిఁ బొదలెడిసూనుండు పుట్టె నట్టి
బాలుఁడు మూర్ఖుని వలె నేను భాషింప కంధునిచందాన నసిశ మేది

తే. గనుఁగొనఁ డన్యు నంతటఁ గదిగినట్టి
వాఁడు నంధుండు మూర్ఖుండుఁ బండితుండు
నై నతనయునిఁ బొడఁగాంచి యతనితల్లి
యైనధర్మిష్ఠ యిట్లు యనుచు నపుడు. 145

క. ఆరయ నాఱవదినమున, ద్వారంబున వైచె నంతఁ బరుషయు మహా
చారయు శూర్పాఖ్యయు శిశు, వారిణియగు ధనుజధారు యాఁకోటి కొగిన్.

ఆ పారపీనుఁడైన ర స్వసుతునిఁ గొనివచ్చి, చూచి పిదప నాత్మసుతుని విడిచి
కోశకారు పుత్రుఁ ర గొని వేగ చనిఁ దన, విపులశైలగుహకు ర వేడ్క నపుడు.

క. అరుదెంచిరట్టి నిజసుం, దరి గని యామనువమగఁడు ర దర్పితుఁడు భుటో
దరనామధేయుఁ డగుక, ర్బురుఁ డాయెడఁ బలికె నిట్లు పుణ్యముసేంద్రా! 146

చ. వనితరొ మేము కెచ్చితివొ ర పల్కవె నీవన నాపె చెప్పె నో
దనుజవరేణ్య! నేను జని ర ధారణిలో విహరించి కోశకా
రునిసుతుఁ గాంచు నక్కడ వి రూపుఁడు నానిజపుత్రునుంచి చ
య్యనఁ జనుదెంచితిఁ గుతుక ర మాత్మఁ జెనంగొన నన్న వాఁడనెన్. 147

ఆ. అబల నీవు చేసి నట్టి యీపని శుభ, రంబు నగునె యిట్టి ధరణిదేవ
తనయుఁ డధికధర్మతత్త్వజ్ఞుఁ డలిగిన, శాప మొసఁగు మనకు ర నిశ్యముగను.

క. వినుమా నీవాకారణ, మున నీతని విడిచి విక్రయ మూర్తియు నగుచుం
డిన మఱియొకబాలునిఁ గై, కొని రా నీనేర్పుతోడఁ ర గొబ్బునఁ జెలియా!.

క. ఇటు లాదైత్యుఁడు పలికిన, బటుకార్శ్యయుఁ గామరూపపరివృత యగునా
కుటిలాసురి మింటికి దు, ర్ఘటగతితో నెగసిపోయెఁ ర గడువడి నంతన్ 150

ఆ. విప్రవరునిగృహము వెలి నిలువంబడి, నట్టిదైత్యసూనుఁ డానయమున
బాటనచ్చెలునుఁ జి ర పొరిఁబొరి నేడ్చిన, సరవి నారవంబుఁ ర జాల నేపు 151

వి ఆలించినట్టిదై ర యప్పు డాధర్మిష్ఠ ప్రాణనాథునిఁ జూచి ర బ్రాహ్మణేంద్ర
కుభళబ్రుఁడయ్యె నీసుతుఁడు చూడుమ యని పలికి నివ్వెఱపాటు ర వలమంది
రాంతరంబునసుండి రయరిగె వేగముతోడ వర్ణరూపాదులఁ ర బ్రబ్వరిల్లు
నిజసుతు బోలిక ర నెగడెడు నాబాలుఁ గని నవ్వి యాకోశకారుఁ డంత

ఆ. నాత్మసుతునిఁ గూర్చి ర యనెను భూతంబిటఁ, బోరి మనకు వెఱపు ర చెలఁగునట్టు
వసుధపై స్వరూపవంతుఁ డౌనొకబాలు, నునిచి చన నటంచు ర నువిద తలఁకు.

ము అని యాసైవడి భార్యతో నపుడు విస్రాధీశ్వరుం డాడి థా
త్రిని దర్పాన్వితపాజి గీచి యట నాదివ్యార్భకు న్మంత్రశ
క్తిని బంధించెను తూర్పునేత్రములతో ర దీపించుచున్నట్టి దా
దనుజస్త్రీ చనుదెంచి విప్రసుతు సదృశ్యంబు నాభూమిలోన్. 153

క. దూరమున పీడి మాయా, కారంబున నేగఁ గోశకారుండు సుతా
ధారుం డగుతనసూనునిఁ, గూరిమిఁ గైకొనెను వెన్క ర కొమరార ముసీ! 154

వ. తదనంతరంబున. 155

క. దనుజాంగన వచ్చినదై, తనతనయు గ్రహింపలేక ర తల్లటపాటొం
దినయటి నట్టిటు తిరుగుచుఁ, జనఁగాను నివ్వగను నెగడి ర విభుకడకు వడిన్ 156

వ. ఇని యత్తఱి. 157

క. తనతనయుం బొరిందినవి, ప్రునిదగువృత్తంబుఁ జెప్పె నీరూఢిగ నీ
తిని రక్కసి పోయినయెడఁ, దనసతికా విప్రవరుఁడు నీదనుజాత్మజునిన్. 158

ఆ. అర్పించి దూడతో నీనదరుసల్లనియావుసంబంధమై యిమ్ముగసద్రసోద
మునుగుపాలతో నీమజీ దధితో విప్రుఁ డాత్మజాతునిఁ బెంప నీధికతుష్టి
నాబాలురిద్దఱు నీహారువాంది యేడేండ్ల వయసుతో నలర నాబ్రాహ్మణుండు
కాంక్షమీఱఁగ నిళాకరదివాకరులను పేరులు వారికిఁ నీపెట్టి నంత

ఆ. నసురసుతుఁడు పగటిపయందు స్వపుత్రుఁడు, రాత్రివేళఁ గీర్తిఁ నీబ్రజ్వరిల్ల
నాద్విజుండు వారినీకపు డుపనయనంబు, వేదవిధి నొనర్చె నీవేఁకలర 159

క. వ్రతబంధమైనవేదము, సతతంబు దివాకరుండు నీచదివెను మాత్మో
న్నతిని నిళాకరుఁ డొగిఁనా, త్రుటిఁ బదువక మొనయుచుండెఁనోమరి యనుచున్. 160

క. జననీజనకులు బాంధవ, జనములు మలయస్థ లట్టినీజడబాలునిఁ గ
న్లోని నిందించిరి వసిగెడి, మనసులతోఁ బ్రత్యహంబు నీమానిలలామా. 161

క. కనుఁగొని జనకుఁడు రోషం, బున నిర్దలమైనకోపమునఁ ద్రోసి రయం
బునఁ బుత్రుమీఁద గురుశిలఁ, గనికర మిసుమంత లేక నీకడకఁ జనెన్ 162

క. అనిలేము వాఁడాకోపం, బునఁబడి యాచోటునందుఁ నీబొదలెడిశిలమీ
దను డేరి దుఃఖమాత్మను, చెనఁగొన వర్తిల్లుచుండి నీపిమ్మట ధృతితోన్. 163

ఆ. అట్టికూపమందు నీనాబాలుఁ దుళికిక, చెట్టునందుఁ గాచినట్టిపండ్ల
వాంఛ మెసవి బ్రతుకవర్షరంబులు పది, చనెను బిదప వానిజనని మాని.

క. గురుపాషాణముతోడను, బరివృత మై వెలయునట్టిబావికడకు నా
తరుణమున నేగి విస్మృత, తరగిరిసన్నిభముగాన నీతళితోడన్. 165

ఆ. పఱిపఁబడినవెద్దబావిని గనిదీని, యం చెవండు నిట్టిదైనగొప్ప
బండవైచె ననుచు నీబలారావ మేపార, ననఁగ నంతఁ గూపమందుఁ జెలయు.

మ. తనయుం డైననిళాకరుం డపుడు తద్దర్శోక్తి నాలించి మో
హనసీ! నాజనకుండు కూపమునఁ జంచచ్ఛక్తి నీబండవై
చె ననఁ భీతిలి యాచెలంది యనె బాల్పిత్రస్వరం బొప్ప నా
తని తెన్నాఁకెడివాఁడ నీచెవఁడవో నీతెంపొప్ప భాషింపుమా. 167

చ. అన విని వాఁడు పల్కె విను నీమంబు నిళాకరనామధేయ ధ
ర్తనయుఁడ నన్న నాకాకసుతప్రవరుండు దివాకరాఖ్యతోఁ
బొనరు నిళాచరుండనెడిపుత్రుఁడు లేఁడని యిట్టి పల్కు నా
వనితకుఁ బూర్వవృత్తమును నీవాఁడు సమస్తముఁ దెల్పె నాయెడన్ 168

క. తనసుతునికూట విని యా, వనితామణి యట్టిగొప్పపాషాణంబున్
దనచేత నెత్తి దూరం, బున వైచిన వాఁడు మోదమున నాహరిన్. 169

ఆ. వీడి వైకి వచ్చి వి స్మృతభక్తితోఁ, దల్లిపాదములకుఁ బద్మ మ్రొక్కి
నంత స్వానురూపుఁ బ డసుసుతుఁ గని యా మె, సంభ్రమించి వాని శ్రద్ధతోడ.

క. కొని బంధుజనులకడకుం, జనిపతితో నాత్మతనయుఁ జంగరిఁ నెల్ల
న్వినిపింప నాఁ డేలాఁ, తనకా రెను బాలమనుచుఁ బగ మఱి పల్కెన్.

క. మున్నెట్టిది పొసఁగెనొ నా, కున్నతమతిఁ బల్కుమాత్ర నొప్పారె ముదం
బున్న విని యామునీంద్రుని, చిన్నికుమారుండు భక్తి నిట్లనుచునుండన్.

కే. కోక కాఖ్యతోడను నొకుమునులు
జనకునకు సత్యసహితయోగమని కరఁడు
చిత్రమైనట్టి తనవార్త నెఱపి దాని
విన్నవించెద నాలింపు వివమలచరిత !. 173

సీ. జనక నామూఢాంధ్రజడకారణము విను దేవవ్యపాశ్రిదివ్యవిప్ర
మహితవంశంబందు నమూర్ఖ్యసతికేను బూర్వకాలంబునఁ బుట్టి పెరుగఁ
దండ్రి యంతట నన్ను ధర్మకామార్థమోక్షకరమైన వేదాంతశాస్త్ర
మును జతుర్వేదంబులను బురాణేతిహాసంబులఁ బదివింప నజ్ఞాని నగుచు

కే. బహుళవిద్యావిశారదప్రౌఢుండ, నగుచు గర్వంబుతోడ నే నలర దాన
విపులకల్మషుఁగతవివేకదీప్త, మానసంబుల నేపారి మగిడి దాన. 174

క. గురుమోహావార్ధిఁ బడి దుర్భరజడభావంబువలన నబహిర్ముఖినై
పరదారార్థగ్రహణము, నిరతముఁ గావించుచుంటి నే నతికాంక్షన్. 175

క. పరసతులఁ గూడినందునఁ, బరధనహరణంబువలన నబంధురపాపో
త్కరుఁడనయి చచ్చి యమకిం, కరబంధనమునకుఁ జిక్కి కాలునిపురికిన్. 176

క. చని రౌరవాఖ్యనారక, మునఁ బడి వెయ్యేండ్లదాఁక నొగులుచుఁ గష్టం
బున వెలసి భుక్తశేషఁగ, దనరుచు దోసంబు చెలఁగుఁ దేజి నోజనకా !. 177

ఆ కాననమున ఘోరకలుషి యామృగపతి
నగుచు నేను బుట్టి వ్యాకృచేష్ట
వలలి మొక్కఁ దేజిని నంబరంబునఁ బడి
నెగడువగను మిగులఁ బొగలుచుండ. 178

క. నరవిభుఁ డొక్కఁడు ననుఁ దన, పురి- జేర్చిన బోనులోనఁ బొరి స్రుక్కి వ్యథఁ
బరఁగుచు వ్యాధుస్థితితో, నిరతము వర్తించుచుంటి నిర్మలచిత్తా !. 179

క. కామార్థధర్మశాస్త్రము, శామనుజాధీశసద్మ నుంటఁ దెలియఁ
గావించి నేను వానిని, వేమఱు వినుచుండ నంత నవిభుఁ డొక్కఁడనిన్. 180

సీ. ఒక్కదోషతితోడ నొప్పి గదాపాణి యై పురిదెలుపరి నరిగి నపుడు
భయమును వేఁడితోఁ నెలఁగి రూపప్రతిమయు నై భుజోద్దిష్టసులయమట్టి

ధరణీశ్వరునిసతి । భవుఁడు పోయినచోఁ గనుఁగొనుటకును నాకడకు రాఁగ
నాజ్ఞాపింపఁగనఁగోక్కొనంతఁ బూర్వాభ్యాసమునఁ జెంపుసొంపెసఁగుబుద్ధియుండుఁ
తే. బంధకీయుఁ డండువలన నోపాలిఁ గాతు
శాస్త్రపద్ధతిఁ గానట్టిచానతోడ
నెగడుచతురోక్తులను గొన్నినీటుకులుకఁ
బలికితి వలపుమిన్నంద । వాని వినుము. 181

క. నవయౌవనసహితా ! పార్థివతనయా ! నిర్వ్యథభద్ర ! । దృఢనాదముతో
వావణించు పికమువలె నాకు వఱలు మనమొప్ప నీవు । కొంటివి భీరూ ! 182

క. వలరాజాచేతిచిలుకా !, పలుమఱు కంకుండు రేఁగి । బలువాడికోరం
బులతో నవ్వుచు నిత్తఱి, బలిమిఁ గాఁదించె నన్నుఁ । బాలింపు దయన్. 183

తే. ఇట్టు లేనన నామాట । నెలమి నడ్డి
యాలకించి ననుఁ గాంచి । వ్యాఘ్రిగణ్య
మునకు రతిమోహ మేలాగుఁ । బొనరు నన్న
నాచకోరాక్షితోడ నే । నప్పు డిట్లు 184

చ. అనితి సుమధ్య మా । విపులకూరయ వాకిఁ దీయు మీవు నే
మనమలరార రాఁగలను । మాట లికేటికి నన్న నాపె నఁ
గనియనె వ్యాఘ్రిమా పగటికాలమునం దొగి నెల్లవారుఁ గ
న్గానెదరు రేయి ద్వారమును । గూరిమిఁ దీసెద నంత స్వేచ్ఛమై. 185

వ. మనము సంతసమున రమింతమని. 186

క. పలికిన నేనాడితి నో, కలికీ ! నామాట వినుము । కాలక్షేపం
బలరుట కోర్వదు మది వా, కిఁ దెఱచిన దానవగుచుఁ । గెఱలెడికరుణన్.

ఉ. కట్టినకొద్దు కట్టులనుఁ । గ్రక్కునవీడఁగఁ జేయుమంత నే
దిట్టరి నై రమింప నరుఁ । దెంతు ననన్విని యద్ది ప్రీతితోఁ
జొట్టిన వాంఛచిత్తమున । శోభిలఁ బంజరమందు గట్టిగాఁ
జెట్టిన మాఁతవాఁకిని । వేడుకఁ దీసెను మెల్లమెల్లనన్. 188

క. అనఘా ద్వారముఁదెఱచిన, గని చెలుపలిచోటి కపుడె । కడువేగముతోఁ
జనుదెంచి నేను ఘనబల, మున నిగడాదిప్రహారములఁ ద్రుంచి రణిన్. 189

క. మొనసెడివలపున వడి నా, జనపతిసతిఁ బట్ట నమిలి । సత్త్వులు నగు నా
మనుజేశునిదూతలు ననుఁ, గని శరణము లొచ్చు నంతఁ । గార్యస్ఫూర్తిన్.

సీ. వచ్చి యత్తఱి నన్ను । వడిఁ బట్టుకొని పటుముద్గరంబులచేత । మోఁది మిగుల
కృంఖలంబులచేఁ । బృథుపాశములచేఁ గట్టనే వారిని । గాంచి మీరు
నన్నిట్లు చంపుట । న్యాయంబు కాదన్న నామాట నాథుఁ । బప్పు డెలమి
నాలించి వటవృక్ష । మంపు నన్బంధించి ఖండింప మృత్యు । వెంది । కాలపురికిఁ

తే. తోయి పితరు నరకగములఁ బరదారని
చేవణమునఁ జాలఁ జెంది వేయి
హాయనములదాఁక నటు బాధలం గుంది
భుక్తకేవకర్మమున ధరిత్రి. 191

తే. అఖలవిద్యావిశారదుం డై వెలుంగు
నన్ని వేళాఖ్యవిప్రగృహమున శ్వేత
ఖరము నై పుట్టి కెలవితోఁ గ్రాలి క్రీతి
నిత్యమూవాసమందున నెగడి నేను. 192

క. భూసురవనితావాహో, ద్భాసితవిధి నుంటి నొక్కగతజీని సుశాస్త్ర
భ్యాసకిశారదేశజయు నా, భూసురసతి కైన వసుధి నొంగాను మతిన్ 193

సీ. జనకాలయమునకుఁ జన నుదిఁ గోరఁ దత్పతిదానిఁ గన్గొని భాను యాఖ్య
రంబు నధిష్ఠించి రకిం నేగి పితృగృహమం దొకనెలదాఁక నధికతుష్టి
నుండి యా నై నట నొప్పారుచుండక రమ్మని పల్క నారమణి యిట్టు
పలికెతఁ బలుకఁగాఁబడి గతబంధన మేపారు నాయిండ నెక్కి వడిగ

ఆ. నెసఁగి యర్ధదూర మేగి నా నైనుండి
డిగ్గి యేటిలోనఁ దివురునీటి
యందుఁ గ్రుంకుచుండ నార్ద్రవస్త్రమున స
ర్వాంగసుందరమున నడరుచున్న 194

వ. ఆచిలుకలకొలికిని దిలకించి వలరాజవాడికోలలకుఁ దాళఁజాల కేనరిగి పట్ట నా
బిడ పుడమి వ్రాలె నంత. 195

క. కడుఁదమి నాకురమతి నై, యడరుచు నావెలఁదియిండ నక్యుర్ధరతి నా
యొడ వడిఁ బడ నాబిడ వెం, బడి వచ్చిననరుఁడు చూచి నటుతోపమునన్. 196

ఉ. హస్తముచేతఁ గట్టిఁ గొని యప్పుడె వాఁ డరుదెంచి కొట్ట నేఁ
ద్రస్తమనంబుతో నలరి నా వడి నిష్కడనాడి సోలి వి
ధ్వస్తముదంబున న్వాలసి నాసికరసూతిదిగాన నుండ నై
విస్తరమైనవేగమున నెల్లుచు నేగఁగ నంత నోమునీ! 197

తే. వాఁడిరసనంబు వెడవెడఁ బాఱుమర్మ
దంబులకుఁ బుట్టుకొనె నద్ది నిద్దఁ బ్రాణ
హానికరమైన కతన నద్ధాన నాఱు
నిళలు కడచెడివఱకు నేనిల్లి యంత. 198

క. నిరయప్రాప్తుఁడ నై యటఁ, బొరిగట్టము లనుభవించి నిముక్తుఁడ నై యా
తరుణమునఁ బిలుకరూపున, ధరనై జన్మించి గగనగతులమున నొగటిన్. 199

క. మునిములరఁ బిరుగుచుండం, గనుఁగొని యొకతోయవాఁడు నిగ్రక్కున నసుఁ నై

కొని పంజరాంతరంబున, నునిచి దయాహీనబుద్ధి నొప్పార ముసీ! 200

అ. భాగ్యశాలియైన వణిగాత్మజాని కస్మై
నంత నరేడు మేడ నడరు చెలుల
కడను నిలుప నేనుఁ గడుసర్వశాస్త్రార్థ
విదునిమాడ్కిఁ దోప వివరుఁబితి 201

క నెగడుచునుండిన నటఁ గల, ముగుదలు దాడిమఫలాన్నరసములతో నసుఁ బా
గుగఁ జెంచుచుండఁ జెరుగుచు,జగిలిగితో చెలయుచుంటిఁ జెలువము మాఱన్.

సీ. అంతట నొక్కనాఁ డబ్జరథాత్మీయు శుభయు సుశ్రోణియు సుందరాంగ
సహితయుఁ బృథులతరస్తనయు భాసురతనుమధ్యయుఁజంద్రాభ్యమహితయధిక
వల్గుహాసినియగు వణిజానికూఁతురు పంజరంబును గొని పాలి నన్నుఁ
గరమునఁ గైకొని ఘనినిజకుచయుగ్మమందుఁ బల్లమినుంచ నంత దానిఁ
తే. గలయ మది నెంచి రహిం మించి కడిమి లలిత
గతిని మాఁడికి వలపుతోఁ గ్రాలి చనుచు
హరణవానరబంధన మందుఁ బిక్క
యట మహోపాసమలినుండి యంత నీల్గి 203

క. కడుదారుణనారకమునఁ, బడి కష్టము ననుభవించి బహుదుర్గతితో
నడరి మము క్తస్థితిఁ బడఁ, బడి గోపతినగుచు నీచుభవనములోనన్. 204

చ. కలగి నొక్కనాఁ డతఁడు గాదిలి బండికి నన్నుఁ గట్టి సొం
పొలయ నిజాంగనామణిని వేడ్క నధిష్ఠితఁ జేసి కానన
స్థలినిఁ బోవుకొఱకు మదిఁ జాలవెలుంగఁగ మున్నుఁ బోవ నా
చిలుకలకొల్కి పృష్ఠమునఁ జెన్నలరారుచు నుండి యయ్యెడన్. 205

ఉ. గాన మొనర్చుచుఁ జనిన గాఢముదంబున నాలకించి నే
సూనశరాస్త్రజాలముల సోలుచు సంవ్యధితేంద్రియుండ నై
మానుగ వ్యత్యయస్థితిని మాటికి లాగుచు భూవిభ్రమా
ధానగతిఁ ధరాస్థలని జడ్డయు నాహవమంకె కూలితిన్. 206

తే. అపుడు నామెడఁగట్టినయట్టి పలుపు
తోడ నాచోట నొగిని బద్ధుండ నగుచుఁ
జచ్చి దుర్గతి వేయివత్సరము లుండి
జాలిసంస్మృతితో నిట్టిజగతియందు 207

మ. జనకా నీపరమాలయాంతరమునఁ జన్మించియే ముందుఁబు
ట్టినజన్మంబుల నానుపూర్వికముగా దొందంబులో సారెఁ బె
న్వనటఁ బంతిలుచుంటిఁ బూర్వజనితాభ్యాసాత్తసంసిద్ధిచే
తను శాస్త్రోక్తి జనించె నాకు నిపు డుద్దామస్థితిం దానొగిన్. 208

వ ఏప్రేంద్రా! జ్ఞానవిజ్ఞానసహితుఁడ నైయుండియు నేనాశాస్త్రోచితాగమోక్తులసర
ణి నెన్నఁడైన నొనర్పనైతి వినుఁ మనోవాక్కాయకర్మములవలనఁ జేసినభిక్ష
కలుషములు శుభాశుభంబులు స్వాధ్యాయశాస్త్ర జీవికములు వధబంధనాదు
లు పూర్వాఖ్యానసరణిఁ గలుగుచున్నవి పూర్వజంబగు జాతినిఁ దలఁచువాఁడు
సకలపంకనివృత్తి నొనర్పఁగలఁడు కానఁ గలుషముల నడంచి పుణ్యములఁ బెం
పొందించుట కొఱకు నరణ్యమునకు నేగెద నీవీదివాకరాఖ్యపుత్రుని గృహస్థ
ధర్మకుండు నిమ్మోగింపు మని యిట్లానిశాకరుఁడు భాషించి తలిదండ్రులకు
నమస్కరించి పుణ్యాద్యేశమైనదియు హరినివాసమగు బదర్యాశ్రమమున కరిగె
ననిచెప్పి వెండియు నిట్లనియె. 209

క. దనుజాచార్యా! యిట్లిల, దనరుఁ బురాఖ్యానసరణి నీ దానము ధర్మం
బును విత్తాదులు ధరఁ గల, మనుజాలకును సంతతంబు నీ మాటికిఁ జాడన్.

ఆ. కానఁ బూర్వమందుఁ గడిమి నాచే నశ్వ్య, సింపఁబడినదానిఁ జెప్పినాఁడ
నీకు నన్యగతిని నెగడెదుదానినిఁ, బలుకనైతి నిపుడు భక్తిమాఱి. 211

సీ. భార్గవా! దానతీర్థస్తోత్రయములు నన్నిదానాకంబులు మహోదారణాళు
ములు విమలజ్ఞానములు ధర్మకామార్థసిద్ధ్యయనంబులు నీ క్షితితలమునఁ
బొనరుఁ బూర్వాఖ్యానమునమానవులకెల్ల నన్యంబుగా నెన్నఁడైన నగునె
తలపోయ నని యిట్లు నీ కైలాసేశ్వరుండును బలవంతుఁ డైనట్టి నీ బలివిభుండు
ఆ. తనగురుండు ధర్మతత్పరుం డగు కవి, కపుడు చెప్పి నైటభారి మధుని
దారి యైనచక్రిఁ దలభక్తి సహితుఁడై, తలఁచుచుండె మిగుల నీ ధర్మబుద్ధి.

వామనుఁడు బలిసమక్షంబునఁ జేయుట.

ఆ. అనఘు! యట్టితరుణమందు శ్రీభగవంతుఁ, డైనవామనుండు నీ హర్ష మొప్ప
యజ్ఞవాటభూమి నీ కుదెంచి గట్టిగా, నాడె నొక్కమాట నీ ర్యె న్న.

సీ. ఓదైత్యపార్థివ! నీ యోంకారపూర్వంబు నైనవేదంబు లీయజ్ఞమందుఁ
గడిమిఁ దపోధనగణ్యరూపముతోడ వావదించుచున్నవి నీ యాగభవ్య
మైనట్టిదగువావాయజ్ఞ మేచందానఁ జేయ నా నారీతిఁ జేయుమనుచు
భాషించె నట్టియావాక్యంబు నాలించి వలయు దితీశుఁడా నీ బలి విభుండు

ఆ. పాద్యపాత్రుఁ డగుచుఁ జక్రియండినచోటి, కేగుదెంచి యంత నీ సీశ్వరుండు
దేవదేవుఁ డైన నీ దివ్యవామను వేద, విధిని బూజచేసి నీ వేడ్కఁ బలికె. 214

శా. దేవాధీశ్వర యేమి నీవడిగెదో నీ కెంబొప్ప నద్దానినే
భావానందముతోడ నిచ్చెద దయా నీ భాగిల్లి భాషింప నా
నీవన్న న్విని యంత నవ్యయుఁడుఁ బ్రహ్లేశుండు వైకుంఠుఁడుఁ
ధీవర్యుం దయానట్టివామనుఁడు బ్రహ్లీకించుకాంక్ష న్దనీ. 215

క. చిరకాలము నవ్యూచు బలిఁ, బరమతపోధనుఁడు నైన భారద్వాజా
గరమూలోకించుచు బలి, ధరణీశునితోడఁ బలికెఁ దాపసవర్యా. 216

క. బలినాయక! నాగురునకు, గలదగ్నిపరిగ్రహంబు భూనతరమై యా
జ్వలనునిఁ బారక్యస్థితి, నలరారెడిపుడమిఁ జెట్టఁ డాముని చూడన్. 217

క. ఆతాపసార్థమయి నే, నీతఱి యాచింపవలసె నిన్నున్నా
శేతఃప్రీతిఁ బవిత్రయ, భూతలమును మత్పరిమాణముగ నిడు భూపా 218

క. అని వామనుఁ డవుడీవిధ, మున నన నాదైత్యవిభుఁడు భుజసారుండుం
దనయుండగుబాణుని నిజ, వనితామణిఁ గాంచి యిట్టు పలికెను బ్రీతిన్ 219

ఉ. భూరిరమావిలాసమునఁ బొల్పెసలారెడి నన్నుఁ బ్రీతితోఁ
జేరి క్రమత్రయంబు నిడు చిత్తమురంజిలనంచు నేవిభుం
డారయఁ గోరివేఁడె ధరణీనాలఘుకాముఁడు నైన వామనా
కారునిచా ప్రమాణమొగిఁ గ్రాలెన కేవలమై విచిత్రతన్ 220

చ. వినుతము లైనపుణ్యముల వెల్లనివారును స్వల్పబద్ధు లా
జనులకుఁ బ్రాయముం ధనము భాంతిసుఖాదుల దుర్లభుండు నా
వసుజదళాతుచందమున వాగ్వనితాహృదయాబ్జవాంస యా
వసుజభవుం డొసంగఁ డిల భగ్నదయారసయుక్త బుద్ధితోన్. 221

ఆ ధనముఁ గోలుపోయి తల్లడిల్లెడివాని, కిడదు నలువ ధనము నెలమి దాత
నైననన్ను నేమినడుగఁ జేయక కొని, కిడుఁ బవిత్ర యేచ్ఛ నెలమి నార. 222

చ. పరమమునీశ్వరా యిటుల పల్కి జనార్దనుఁ జూచి దానవే
శ్వరుఁడు మహాత్ముఁడు న్విబుధ చక్రవిరోధియు నాబలీంద్రుఁ డా
తరుణమునందుఁ గ్రన్ననముదంబు మదిన్ బడిలంబు నై తమిన్
బరఁగుచునుండ నీకరణిఁ బల్కుఁ డొడంగెను దెంపుదెంపునన్. 223

మ. వరదా రాజ్యమొ భూములో కనకమో వజ్రంబులో సొమ్ములో
కరులో వస్త్రములో మహాధనములో కంబాములో మేడలో
హరులో గ్రామములో మణిప్రకరమో యా రామవాసంబులో
నిరయో లేక మతేమి నీమనసులోఁ జెల్వారె భాషింపుమా 224

మత్తకోకిల దేవతాధిప! నేను నీజగతిన్ విభుండనుదాతనై
వావిరిన్ వెలయంగ నీవిట వచ్చి నన్నుఁ బవిత్రయం
బీవసుంధర నిమ్మటంచని యడ్డినాఁడవు దానినే
నేవిధంబున నిత్తు నా కిపు చేడ్తెర మదిసి న్లాగిన్. 225

క. నాకుండినవసుధావర, నాకరసాతలములందు నవి లేని మదిం
జేకొని యొక్కటినైనన, యాకరుఁడవు నగుచుఁ గోరుమా మానాథా. 226

చ. అని యిటు లాదితిప్రవరుఁ డాడిన వామనమూ ర్తిపల్కి నో
దనుజవరేణ్య రర్థిహయ మిచ్చెదనంటి హిరణ్యముల న్మహార్థ రా
జనులకు నట్టు లీఁడగు విశాలయశస్సులరాదు నేను గో
రినదగు నీపదత్రయముఁ బ్రీతి నొసంగుము నాకు భూధవా. 227

క. దానిని హాటకగిరిఁగా, మానసమున నేఁ దలంతు మాటికి ననియ
ట్లా నారాయణుఁ డన నా, దానవనాథుండు భక్తి తలొగ్గంగన్. 228

క రంగారెడిదగుబంగరు, శృంగారవుగిన్నెఁ దాల్చి సిరిమగనికి ను
త్తుంగమతితోడ నాదితి, పుంగవుఁడు పదత్రయంబుఁ బొంగుచు నిచ్చెన్. 229

వామనుఁడు విశ్వరూపమెత్తుట.

తే. అంత బలిదత్తమైనతోయంబు హస్త
మందుఁ బడినంతమాత్రమె హర్షమత్త
నలర హరి ముజ్జగంబుల నాక్రమించు
పట్టిదగు విశ్వరూపంబు నవుడు దాల్చె 230

వ. ముసీంద్రా, వినుమా విశ్వరూపాభిరామపరణి ఖాషింతుఁ బాదమందు భూమి
యు, జంఘలఁ ద్రైలోక్యపూజితంబగు మిన్నును, చిక్కలందుఁ దపోసర్వంబు
లును, గటిప్రదేశమున విశ్వేదేవతలును, వస్తిమస్తకములఁ బ్రశస్తమరు
ద్గణంబులును, లింగమం దసంగుఁడును, వృషణములఁ బ్రజాపతియును, గుహ్య
మందు సప్తసాగరోన్నతమహావిశాలచతుర్దశభవనములును, ద్విపలోలందు
పదీభ్యంచంబులు నంతఃకుక్షియం దఖలాధ్వరక్రియామంత్రప్రపూర్ణాదులును,
బృష్ఠమం దష్టవసువులును, స్కంధమున రుద్రులును, భుజములందు నఖలదిక్కు
లును, హృదయమునఁ బరమేష్ఠియుఁ దదస్థుల వజ్రాయుధంబును, వక్షస్థల
మందు సుందరీమణులును, మనసందుఁ జందురుఁడును, గంఠమున దేవజననియ
గునట్టి యదితియుఁ, దద్వలయమందుఁ జతుష్షష్టివిద్యలును ముఖమున నగ్నియు
తులగువిప్రులును, దంతముల సంస్కారసూక్తధర్మా మార్థమోక్షశాస్త్రంబు
లును, లలాటమందుఁ బత్నియుఁ దెవులలో నశ్వినీదేవతలును, శ్వాసములందు
శ్వాసనులును, సర్వసంధుల మరుద్గణంబులును, జివ్వాను సరస్వతియు, నేత్రము
లందుఁ జంద్రసూర్యులును, రెప్పలలోఁ గృత్తికాదులును, భ్రూయుగ్మభాగ
మున విశాఖాదులును, రోమకూపములందు మహర్షినక్షత్రలోమరాసులును
గలిగి భూతభావనుండును భూతేశ్వరుఁడును భగవంతుఁడు నగువాసుదేవుఁ
డేకాదృశగుణంబులతో నొనరించి యొకపాదముతోడ స్థావరజంగమాత్మకమగు
జగంబు నాక్రమించి యుంట 231

ఉ. ఎన్నఁడు మిన్నుఁ బ్రాఁకివడి నేడ్రొఖ నద్భుత మైనమూ ర్తితో
నున్నతిఁ గన్నవామనుని నొయ్యన దక్కినవైఖనం గనఁ

వెన్నలతేటు చెన్నలరి వర్ధిల్లెను మిక్కిలి సవ్యసాచ్యుసం
పన్నుఁడు నై విఖ్యాతుఁడు వీరుఁడు పాలిని ఖ్యాతిఁ బ్రహ్లాదనందనా! 232

వ. అంతఁ దత్కాలమందు. 233

